పురాణములు

ఆంధ్ర స్కాందము-1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆంధ్ర స్కాందము

ప్రథమ భాగము

[వ్యాస మహాపురాణమునకు అనువాదము]

1 మాహేశ్వర ఖండములో

ఉపఖండములు.

కేదారఖండ - కౌమారికాఖండ - అరుణాచల మాహాత్మ్యములు.

రచయిత:

శ్రీ విద్వాన్ కల్లూరి వేంకటి సుబ్రహ్మణ్య దీక్షితులు

దుర్గా అగ్రహారం,

విజయవాడ - 2

ప్రకాశకులు:

శ్రీ జగద్గురుపీఠి వేంకటేశ్వర్లు

22-7-134 గిరివీథి,

సత్యనారాయణపురం

విజయవాడ - 2

[వెల రు. 5-00

శ్రీ కాంచీ కామకోటి కామాక్షీ పీఠాధీశ్వర జగద్గురు శంకరాచార్య
శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి శ్రీచరణులు.

—: స మ ర్ప ణ మ్ :—

శ్రీ కామకోటి పీఠేశ! శ్రీ శంకర! జగద్గురో!
ఆంధ్రస్కాంద మిదం పుష్పం గృహాణ కరుణానిధే!

కైలాసాచలనాథ దివ్యచరితం
కైవల్య సిద్ధి ప్రదం
గంభీ రాగమసార సంభృత మిదం
ఖండోపఖండాత్మకమ్
నానాధర్మ నిరూపకాద్భుతకథా
గాథాసుధా సుందరం
స్కాందం స్వాదుతరం త్వదాత్మక మిదం
త్వత్ప్రీతయే కల్ప్యతామ్

అపరాధశతం క్షమస్వ మే
పర మాపూరయ పూర్ణ భావతామ్
మమ సత్య మిదం వచ శ్శివం
శివ! భూయా త్సకలార్థ సుందరమ్.

—: అభినందనము :—

శ్రీశ్వర గౌరీశ్వర వా
గీశ్వర యోగీశ్వ రామరేశ్వర లోకా
ధీశ్వర భోగీశ్వర స
శ్వైశ్వర్యము వెంకటేశ్వ రైశ్వర్య మగుఁ.

స్కాందమ్మున దెనిఁగింపు మన్న గురువాక్య మిమ్మహత్వమ్మందఁ దీ
ర్పం దానై నను ధన్యుఁజేయు సఖు నంబాదివ్యపాదాబ్జ భ
క్తిం దీపై కనుముక్కుతీరున సుధాప్తిం వైన తేయుండు నా
గం దోడైన జగర్లపూడి కులభాగ్యశ్రీఁ బ్రశంసించెదన్.

అమృతమ్మే యిది స్కాంద శంభుకథ తానై తెచ్చి యందిచ్చి హా
ర్షమునం దేలిచె సోదరాంధ్రులను సాక్షాన్మాతృదైవంబు, గు
ప్తమనాటోప ఫలానుమేయము యశోవాంఛా విమూఢమ్ము పు
ణ్యము ధన్య మ్మది వెంకటేశ్వరసమాఖ్యమ్మెంతు మితత్వమున్.

సీ. ధాత్రిఁగౌండిన్య సగోత్రుఁడై కృతధర్మ
సూక్ష్మవిజ్ఞాన విస్ఫురణ మెఱసి
జనకుండు రాముఁ డౌటను ధర్మనిష్ఠలో
పితృభక్తిలోఁ దండ్రి పేరు నిల్పి
జనని రుక్మిణియౌట సంపత్సమృద్ధిలో
సత్వావృత్తిని దల్లి చాయ వడసి
వెంకటేశ్వరదేవు పేరౌట దుష్కాలి
కాలపూరుషు జుట్టు కత్తిరించి

ధరఁ జతుర్యుగ ధర్మపాదములు రూపు
గట్టి నన నొప్పుచుండు జగర్లపూడి
వంశతిలక మ్మహామహేశ్వర పదాబ్జ
భక్తిభరితుండు వెంకటేశ్వరుఁ డతండు.

శ్రీ వశిష్ఠులు మఱియు మిత్రావరుణులు
నెలమి గౌండిన్యులును వంశ ఋషులు గాగ
మానసగోత్రంబువాఁ డసామాన్యబాద
రాయణపురాణ సేవానుయాయి యయ్యె.

తనకు సనామముఁడై యొకఁడు తానును మాధవుఁడై యొకండు నా
కును దనకాప్త మిత్రులయి కొల్లగొనఁ సమపుణ్యభాగ మీ
యనుపమ బాదరాయణ మహర్షికృతంబు మహాపురాణ మా
యనఘుఁడు నాదు తెల్గు గురునాభరణమ్మొనరించె ముచ్చటఁ.

ఇంతకుమించి హర్షమిఁక నెయ్యది? యెప్పుడొ చేఁతగాక నా
యంతన వీడినట్టి యఖిలార్థ సమృద్ధ మహాపురాణ భా
షాంతరసంస్ఫుటీకరణ మం దిటు స్కాందము నెత్తికొంటి ని
శ్చింతగ వేంకటేశు కృపచేఁ బదునెన్మిది పూర్తియౌ నిఁకన్.

పేరైనన్ వలదంచు గుప్తముగ నీ విశ్వాతిశాయి ప్రభా
వారాధ్యంబగు జ్ఞానభిక్షయిడి యియ్యాంధ్రావనిఁ వ్యాససే
వారూపంబగు పుణ్యతీర్థమున నాప్లావింపగాఁ బూనుధీ
సారఁ పుత్రకళత్ర మిత్రములతో సర్వేశ్వరుం డోమితన్.

స్కాందాద్యద్భుతవాఙ్మయ మ్మదియు నాచంద్రార్కమై వీనులన్
విందై యురడిన యంతకాలము జగద్విఖ్యాతమై సచ్చిదా
నంద బ్రహ్మరాసానుభూతి వడయుం గా కస్మదాలంబమా
నిందుస్మేర కిరీటకోటిరుచిలో నీ పుణ్యనంశమ్మునఁ.

శ్రీ శ్రీ శ్రీ.

విషయసూచిక

౧. కేదారఖండము :—

దక్షుడు శివనింద సేయుట	...	5
దక్షయజ్ఞమునకు సతీదేవి యేగుట	...	7
వీరభద్రావతారము	...	11
వీరభద్రుండు విష్ణుప్రముఖులగు దేవతలతోఁబోరుట	...	15
బ్రహ్మకృత శివస్తుతి	...	18
హరనామ వైభవము	...	19
మహాకాలుని మూఢభక్తి – శివానుగ్రహము	...	20
దారుకావనలీల – లింగావిర్భావము గోవు – మొగలిపువ్వు సాక్ష్యము	...	22
శివాలయ సమ్మార్జనఫలము	...	24
శివభక్తులు	...	25
హాలహాల భక్షణలీల	...	28
ఇంద్రుని యీతిబాధలు	...	33
నహుషుడు	...	34
వృత్రాసురవధ	...	35
శివశతనామస్తోత్రము	...	37
వృత్రాసురుని పూర్వజన్మవృత్తాంతము	...	38
బలిపూర్వజన్మవృత్తాంతము	...	40
భవాని అవతారము	...	42
పార్వతితపస్సు	...	45
శివకల్యాణ ప్రసంగము	...	49
కల్యాణయాత్ర	...	52
కల్యాణలీల	...	54
కుమారోదయము	...	58
కుమారవిజయము	...	60
శివపారమ్యము - అద్వైతసిద్ధాంతము	...	61

శ్వేతుడను రాజుచరిత్ర ... 65
శివానుగ్రహము ... 67
వ్యాత్రక్రీడ ... 68
శబరీవిలాసము ... 70
శివరాజ్యాభిషేకము ... 72

౨. కౌమారికాఖండము :—

అర్జునుండు అప్సరసల శాపవిముక్తుల గావించుట ... 73
నరనారదసంవాదము. దానప్రశంస ... 78
మహీసాగరసంగమతీర్థప్రశంస ... 85
నారదధర్మవర్మ సంవాదము. దానమాహాత్మ్యము ... 89
నారదకృతబ్రాహ్మణ పరీక్ష ... 94
మహీసాగర సంగమతీర్థ ప్రశంస ... 103
ఇంద్రద్యుమ్నకథ ... 111
బిల్వదళ పూజాప్రభావము. ప్రాకారకర్ణుడను
ఉలూకము చరిత్ర ... 116
తారకాసుర విజృంభణము ... 138
ఉమామహేశ్వర ప్రణయలీల ... 144
విశ్వామిత్రకృత కుమారస్తోత్రము ... 152
కుమారప్రతిష్ఠిత ప్రతిజ్ఞేశ్వర- శక్తిభిద్రేశ్వర
లింగమాహాత్మ్యము ... 154
సప్తనాయుస్కంధములు ... 159
బభ్రు-రితీర్థ చరిత్ర ... 160
మహాకాలుడు కరంధమునికి ధర్మములు పెప్పుట ... 165
దివ్యశోధనలు ... 170
నందభద్రోపదేశము ... 175
సోమనాథ మాహాత్మ్యము ... 192
పాపకర్మఫలము ... 196
కోటితీర్థమహిమ. నారదక్షేత్రప్రశంస ... 199
అర్జున తీర్థయాత్రా సమాప్తి ... 201

బర్బరీకోపాఖ్యానము	...	202
బర్బరీకుండు కృష్ణునిచే నిహతుండగుట	...	215
బర్బరీకుని పూర్వజన్మవృత్తాంతము	...	216
ద్వాదశజ్యోతిర్లింగస్తోత్రము	...	220
3. అరుణాచల మాహాత్మ్యము పూర్వార్ధము :-	...	221
ఉమామహేశ్వరుల దాగుడుమూతలు	...	223
కామాక్షి యేకామ్రనాథుని సేవించుట	...	225
గౌతముడు అరుణాచలమహిమ నెప్పుట	...	228
అరుణగిరి ప్రదక్షిణమహిమ	...	235
మహిషాసుర విజృంభణము	...	237
మహిష సంహారము	...	238
పార్వతి అరుణాచలేశ్వరు నర్చించుట	...	243
గౌరి అరుణాచలేశ్వరుని వరములుకోరుట	...	247
3. అరుణాచల మాహాత్మ్యము ఉత్తరార్ధము :-	...	249
వివిధ శివతీర్థక్షేత్రములు	...	250
అరుణాచల సేవావిశేషము	...	259
తిథివారనక్షత్రమాసాదుల విశేష పూజావిధానము	...	260
ఉమామహేశ్వర విహారలీల	...	263
పార్వతి యరుణాచలమున దపమ్మునేయుట	...	264
అరుణాచలేశ్వర స్తుతి	...	269
ఈశ్వరానుగ్రహము	...	279
అరుణాచల ప్రదక్షిణ ప్రభావము. వజ్రాంగద చరిత్ర	...	272
కళాధర - కాంతిశాలు రను విద్యాధరులచరిత్ర	...	273
వజ్రాంగదుడు సిద్ధిపడయుట	...	275

—: o :—

గ ప్ ఁ ఁ ు త్ :

విద్వాన్, కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులు.

అవగాహనము

గురుప్రసాద సంలబ్ధ ప్రసాదగురుయోగతః
తనోమి తీర్థకల్పేషు పురాణే ష్వవగాహనమ్॥

అందమొప్పుకొఱకు మాఁడు నైదు మఱి యేనిఁ దొమ్మిదై మించియుఁ
బొందై నాలుగు నాఱు నన్నిదియునై తో తోరణ్యవామాంకతన్
బిందువ్యక్తదశ మన్నసంతమగు నా విశ్వాత్మభావమ్ము నా
నందబ్రహ్మ మునూమ మేశ్వరము ద్వంద్వ మ్మొంతు నద్వంద్వమున్.

శ్రీగురుకృపనుచి మఱుగిన తరుణాతఁ గొన్ని సంవత్సరములు వ్యాసవాణి నుపాసించు భాగ్యము నాకుఁ గల్గినది. ఇప్పటికిఁ బదునొకొండు పురాణములు సమగ్రముగా వినుటయంది శ్రీకాంచీకామకోటి జగద్గురు శంకరాచార్యస్వామినాథి చరణారవింద సన్నిధానమునందు సమర్పించుకొంటిని. ఈ కృషిలో నేనందిన ఫలము మనుభవైక గమ్యము. అతిరమ్యము.

ఋషుల భాషయు భావమును వేణాఢ్యవాసప్పము కానుపునే రమణీయము. ఒకమాఱు ఛాందస మనుకొన్న కథ యొకసారి యుక్తి శయోక్తియనుకొన్న సర్గము ఒకమాఱు పునరుక్తి యనుకొన్న పదము పారాయణము సేయుగాఁ జేయుగా నవ్యముగా నుచితముగా స్వభావోక్తిగాఁ గుదుఱుకొనుచుండును. ఒక్కశ్లోకము దానిలో సగము నందులోసగము ఒక్కపదము పదములో నక్షరము మూఁడ వ్యర్థముగాదు సాగకమే యను భావమిప్పుడు న న్నాశ్చర్యపఱించినది. "శ్లోకం శ్లోకార్ధమేవ వా" అని పురాణములలోని శ్లోకమో సగమో చదివినను వినినను వినిపించిన నసంతఫలమున్నదనుఫలశ్రుతి యుక్తిరహిత నిజమని యిప్పటి నాభావన. థర్మాదిపురుషార్థములు నాలుగును ప్రతికథలయందుఁ ప్రతిసృష్టియందు నొకదానితోనొకటి పెనవేసికొని సందడి సేయుచుండును. అందుచే నాద్యగ్రంథము లొకమాఱు చదివి విడువఁదగినవికావు. కేవల పఠనమాత్రముచే బుసినాఁటి హృదయము నందీయదు. భక్తిశ్రద్ధలతో సచంచల నిష్ఠతో నది యుపాసనీయము. ఉపాసనీయము. అప్పుడుగాని సత్య మందదు. ఇందులకొక చిన్న దృష్టాంతము చూపెద.

వ్యాసభగవానులు శిష్యులకుఁ బురాణకథలెన్నో చెప్పుచుం డిరి. వినోదముకొఱకెన్నో చిత్రములు సూపిరి. ఒకపుట్టములో సూర్యుఁడుదయాద్రి నధిష్ఠించె నని వర్ణించిరి. ఆవర్ణనము బహుపర్యా యములు విన్న దేయైనను శ్రోతలగు మహర్షుల కానాడొక వింత సంశయము కల్పించినది. అపుడు వారు "ప్రభూ! సూర్యుఁడొక పర్వతమున నుదయించి యొక పర్వతమునం దస్తమించునా? ఉద యాద్రి, అస్తాద్రియని మీరు సెలవిచ్చినారు. అవి యెక్కడఁ గలవు?" అని యడిగిరి. వ్యాసదేవు లించుక నవ్వి "నాయనా! సూర్యునికి నిజముగా నుదయాస్తమయములు లేనేలేవు. అది నిత్య ప్రకాశమైన బింబము. (అందుచేతనే యది నిత్య సత్య జ్యోతియైన బ్రహ్మపదార్థమునకుఁ బ్రతీకముగా నుపాస్యమైనది) తెల్లవారి మన దృష్టి కాబింబ మేబిందువు(Point) మీఁద నియతముగాఁ గన్పించునో ఎచట నస్తమించునో యీ బిందువు చలింపదు గాన దానిని (అచ లము) అని వాడుకచేసితిమి" అన్నారు. ఆ వాడుకనుబట్టియే భాషలో ఉదయాద్రి, అస్తాద్రి) అను నిట్టి పర్యాయపదము లనంతముగా సృష్టిం పఁబడినవి. ఇట్టి గాంభీర్యమే సప్తకులపర్వతములు, సప్తసముద్రము లగు మొదలగువానియెడల గల దను కొందును. ఇట్టిదే మఱియొక నిదర్శనముచూపెద.యమునికి కాలుఁడు అనుపేరుభాషలోఁ బ్రసిద్ధము. ఆకాలుఁడు సూర్యుని కుమారుఁడని పురాణములు తెలుపుచున్నవి. యమునికిని సూర్యునికిని గల యీ బాంధవ్యమును ఋషు లొకచోట నిట్లు వ్యాఖ్యానించిరి.సూర్యుని నడకనుబట్టికదా కాలగణనము.దినము, పక్షములు, మాసములు, సంవత్సరములు మొదలగు లెక్కలేర్పడినది. ఒక్కొక్కరోజు గడచినకొలది జీవుని యాయుర్దాయము సన్న గిలి కాలముచే గబళింపఁబడుట ప్రత్యక్షమే. కావున కాలము మృత్యు రూపము. అదే యముఁడు.అది సూర్యకర్తృకమగుటచే సూర్యుని కుమా రుఁడని చెప్పితిమని ఋషులన్నారు. ఈభావకల్పన కేవల భావముగా నుండక పోను పోను రవిపుత్రుడు యముడని యతుకుకొనిపోయి స్థిర పడినది. ఇట్టి చిత్రము లార్షగ్రంథములలో ననంతములు. అవి బహువారము పఠించి యన్వయించు కొనవలసినవి. అవి ఋషుల యనుగ్రహైకగమ్యములు. కావుననే "పురాణపారాయణము" అను

మాట ప్రసిద్ధికి వచ్చినది. అట్టి పారాయణము సేయుటకు ముందు బురాణములయందు భక్తిశ్రద్ధలు గలుగవలయును. వానికి విశ్వాసము మూలము. అట్టి విశ్వాసమును గలుగకుండ జేయఁగల సంశయ గ్రస్తమైన ఘట్టములు పురాణములలో నున్నమాటయు నిజమే. చూడుఁడు.

ధృతరాష్ట్రుఁడు యుద్ధమునఁజచ్చిన తనబిడ్డలను జూడవలెనని మోహముతో నేడ్చెను. వ్యాసభగవాను లాతనియెడ జాలివడి దివ్య దృష్టిని గటాక్షించిరి. ఆచూపుతో నతఁడు వారిని లోకాంతరమున జూచి యారాత్రి యెల్ల వారితో ముచ్చటలాడుచు గడపెనఁట. ఈకథ వైశంపాయనుడు చెప్పుచుండగా జనమేజయుం డంతటి యాస్తికుఁడు, "వ్యాసభగవానులు నాతండ్రిని గూడ నాకిపుడు చూపునేని యీమాటనమ్మెద"ననెను.. అప్పుడు వ్యాసభగవాను లక్కడఁ బ్రత్యక్షమై యతనికి దండ్రియగు పరీక్షిత్తును జూపిరి. ఇట్లే శ్రీరామచంద్రుఁడు దశరథునిజూచినట్లు రామాయణమం దున్నది. ఇట్టి దివ్యదృష్టితోనే వాల్మీకి శ్రీరామచంద్ర చరిత్రను గన్నారఁజూచి కావ్యము (వాసిన ట్లున్నది. అర్జునాదు లీ చూపు తోనే విశ్వరూపము నందర్శించినట్లున్నది. ఇట్లే కొన్నిఘట్టములందు దేవదుందుభులు మ్రోసినట్లు, దేవతలు పుష్పవర్షమును గురిపించి నట్లు పురాణవర్ణనములు కానిపించును. ఇవన్నియు నతీంద్రియ ద్రష్టలు ననిమాది సంపన్నులు నగు యోగుల యోగవిభూతులకు సంబంధించిన ఘట్టములు. ఇవి కించిద్జ్ఞులమును జర్మచక్షుష్కుల మున్నె గ్రహింపనేరక వెనుకనున్న వీపుగాక ముందున్న మనమొగము మనమే చూచుకొనలేని మనము వట్టి పుక్కిటిపురాణములని నెట్టి వేయుట యాత్మద్రోహమే కాగలదు. ఏమన;

దశరథాదులు నంతకుముందటిరాజులు స్వర్గమునకుఁ బ్రయాణ ములుసేసి యింద్రునికిఁ దోడ్పడినట్లు విందుము. నిన్న మొన్న యనగా ద్వాపరాంతమున (ఇప్పటికి రమారమి యైదు వేల సంవత్సరములకు ముందు) అర్జునుఁ డింద్రలోకమునకు వెళ్లినవార్తమన మెఱుఁగుదుము. నిన్నటిదాక యిది యబద్ధమను నిశ్చయములో మనముండగా,

చంద్రాది తేజోగోళములకు యాత్రసేయఁజూచు భౌతికవాదులు మనకు నేడు ప్రత్యక్షమగుచున్నారు. ఒకవేళ యిది యంత్రసాధ్యము కాన ప్రత్యక్షమని కొందరు వాదించినను వీనిద్వారా యనుమానించి యంత్రము, తంత్రము, మంత్రమునను మూఁటికిని ఫల మొక్కటి యనియు, నొకదానికంఁ నొకటి పోను పోను సూక్ష్మములనియు గుర్తించి కేవలాదిభౌతికవాదమునుండి, యాధిదైవికవాదమునకు దృష్టిని మరలించి పరిశోధనలుసేసి పురాణప్రోక్తములగు యోగుల యోగశక్తులాకోవకుఁ జేరిన వని నిర్ణయించు కొని వానిని బ్రత్యక్షముసేసికొనుట దరిద్రమనోరథముకానేరదు. ఇట్లు గడ్డ కట్టిన కేవలభౌతికయోగమున సిద్ధి గడించిన హిరణ్యకశిపుఁడు మొదలయినవారును మనపురాణములలోనే యున్నారు. వారిని తూలపారబట్టి యాధ్యాత్మికమైన యుపనిషద్జ్ఞానమును స్థాపించిన ప్రహ్లాదాదులు మన పురాణములోనే యున్నారు. కావున నీయుభయ విధ పరిశోధనసామగ్రిగాఁ బురాణవిజ్ఞానమును సంరక్షించుకొనుట మంచిది కాని భక్షింప జూచుట మంచిదికాదు.

ఇట్లని పురాణములలో నన్నివిషయములు మనస్సునకును దక్కుమనకు నందు ననరాదు. అందనివెన్నో కలవు. మానవుఁడెవఁడెంతపోయినను బంచభూతములు, వానికిఁ బుట్టిల్లగు మనస్సుదాకనే పోయి పరిశోధన సేయఁగల్గును. కాని యీమనస్సునకు మీది బుద్ధి తత్త్వము నందుకోలేఁడు. ఋషులుకూడ యీస్థాయి యొకటున్నదని గుర్తించి మనకు గుర్తుసేసిరేకాని యిదమిత్థమని దానినివారును మనకు స్పష్టముసేయరైరి. అట్టివిచిత్రఘట్టమొకటి పురాణములనుండిచూపెద.

బ్రహ్మ తానొకయాడుకూతురుం గని యామెను బొందినట్లును పురాణములం దున్నది. అహల్య నింద్రుడు గూడినట్లున్నది. ఇవి లౌకిక దృష్టికి విద్దూరమైన విషయములు. శౌనకాది మహర్షులే యీ ఘోరమేమని వ్యాసులవారినడిగిరి. వారిది "అతీంద్రియేంద్రియకము" అని పేరొక్కనిరి. ఈమాటకు వివరణమిది. మానవు లింద్రియములచేఁ దెలిసికొనునేర్తురు. ఋషు లతీంద్రియమైన దానిని మనస్సుచే (యోగశక్తిచే) దర్శింతురు. "ఋషిశ్చకిల దర్శనాత్" అనుటచే నట్టి దివ్య

దర్శనము కలవారికే ఋషిశబ్దము వర్తించును. అట్టి అతీంద్రియద్రష్టలగు ఋషులకుఁగూడ యందని దేవరహస్యము కావున దీనిని "అతీంద్రియేంద్రియకము"అని యొక విచిత్రమైన పరిభాషతోఁ బిలిచిరి. అనగా నింద్రియములు. మనస్సుకూడా యందుకోలేనిదియు, కేవల బుద్ధిగ్రాహ్యము, (విజ్ఞానైక గమ్యము) అగు విషయమనియు నిది మానవధర్మశాస్త్రము లను కొలబద్దతోఁ గొలువఁదగినది కాదనియు వ్యాసహృదయ మిూపేరుతోఁ గొంచె మావిష్కరింపఁబడినది. కావునఁ దత్త్వగంభీరమైన యిట్టి విషయములను బూఁచి పురాణము లప్రమాణములని యవిశ్వాసముచేఁ దూలనాడుదుమేని ఋషులయవ్యాజకృపకు దూరమై పోవుటకంటె మనకుదక్కిన దేదియు నుండదు.

ఉండకపోగా, ఆధిభౌతిక, ఆధిదైవికములతోఁ బాటు గ నాధ్యాత్మిక జ్ఞానమును, అనగా నుపనిషత్తు లను పాల్కడలిని దఱచి, నవనీతము ముద్దసేసి యందించినట్లు వ్యాసదేవులు పురాణము లందించిన మోక్షవిషయికమైన వేదాంతవిజ్ఞానమును బారవేసి కొన్నవారమగుదుము. పురాణవేదాంతబోధరీతియే యొక విలక్షణమైనది. చక్కని కథలలోఁ జక్కని నిదర్శనములతోఁ జక్కనిభాషలోఁ జక్కని భావములో మనసునకత్తుకొనిపోవునట్లు చేయఁబడిన యీ బోధ శాస్త్రవాదగ్రంథములలో ఖండనమండనాత్మకమహాయుద్ధరంగములలో నందదు.

పురాణములెందులకు? పురాణములకంటె మిన్న లగు వేదములే మనకున్నవిగదా? వానిలో మునిగితేలుద మనవచ్చును. కాని యిచ్చట నొకటి తెల్పవలసియున్నది.

వేదము ప్రభుసమ్మితము. శాసనరూపము, శాసనమెప్పుడును గతినమే. అది కారణవిచారణ కవకాశ మీయదు. ప్రత్యక్ష నిదర్శనముల నదిచూపదు. లాలించి బోధింపదు. మీఁదుమిక్కిలి ప్రత్యక్షమునకు ననుమానమునకు నందనిదానినే తెలిపెదనని కంకణముకట్టుకొన్నది, అందుచేతనే వేదశబ్దము నాయెడల సార్థకమనుచున్నది.

కేవల ప్రత్యక్షవాదులును గుతార్కికులునైన కలినరు లావేదముదరిదాపుల కేనిపోఁజాలరు. అందుచే జాలిగొని సాహసాన్ని

రాయణుఁడు వ్యాసులై వేదహృదయమునే యితిహాసపురాణముల మూలమున మనకందించిరి. మన కిందలి భాష భానము వేదముల కంటెఁ గొంచె మందుబాటులో నున్నది. నవరసభరితమగుటచే నాబాలగోపాలమునకు సేవనీయ మగుచున్నది. ఇట్లనుటచే వేదములను జిన్నపుచ్చుటయుం గానేరదు. వానికిఁగల యున్నతస్థాయి యుండనే యున్నది. గంగాదినదుల పుట్టినచోటు గూడ తీర్థమే. అయినను నది సూక్ష్మరూపమయి యుండును. అచట రసనమృద్ధి యంతగా నుండదు. అట మునిగిన గులకరాళ్లుతగులును. కొన్నివందల మైళ్లు క్రిందికి దిగి జాలువారి యొడ్డొరసి పారినపుడే నది స్నాన పానముల కుపకరించును. అదేరీతిగా జ్ఞానవిజ్ఞానములకు జనకస్థానము లుగా వేదములు మనకారాధ్యములేయైనను వాని యుపయోగము మాత్రము పురాణములతోనే. కావుననే "ఇతిహాసపురాణాభ్యాంవేదం సముపబృంహయేత్" ఇతిహాసపురాణములచే వేదార్థమును బోషించు కొనవలయు ననాన్నారు పెద్దలు.

అన్నిటికంటె బుద్ధిమంతు లొక్కటి యాలోచింపవలసినది. మనము పుడ్రసోపేతభోజనములు సేసి నీరసముగా మాట్లాడుదుము. రాలినపండుటాకులు, నీరు, గాలియు ననుసారాహారముచే నవసి యిళ్లువాకిళ్లు విడిచి గిరిగుహలలో డాగి శీతవాతాతపాదుల కోర్చి పూర్ణకాములైన ద్వైపాయనాది మహర్షులు నవరసభరితములగు మాటలు పల్కిరి. జ్ఞానవిజ్ఞానభాండారములగు మహాపురాణాదులను గ్రంథకోటులను శ్రమించి రచించి మన కనుగ్రహించిరి. ఇందులో వారికి స్వార్థ మేమున్నది? అట్టి ఋషిఋణమును జన్మకోటులకేని మనము తీర్చుకొనగలమే?

అది తీరుటకు వారిరచనలయందు, వారియందు నచంచల భక్తి శ్రద్ధా విశ్వాసములుగలిగి వాని నారాధించి, యుపాసించుటయొక్కటే మార్గము. స్వార్థపరత్వముచేతనైన మన మాపనిచేసినధన్యులమే.

త్రిసంధ్యము నష్టాదశమహాపురాణముల పేరైనఁ బఠించిన ననంతఫలము గల్గునను మాటయందలి యచంచలవిశ్వాసము తోనే ద్వైపాయన మహర్షి హృదయమున జాలెత్తిన యష్టాదశ

మహాపురాణ రసవాహినులలో నీదులాడితిని. నాతోడ నీడగు వెట్టివాం
ఁడింత విశాలదేశములోమఱికొందఱు లేకపోరను విశ్వాసమే న న్నియ
గాధపురాణవిజ్ఞానప్రచారమునకుఁ బురికొల్పినది. దానికిఁదగినట్లుగాఁ
గొందరు నాకు సహాయులుగా పాఠకులుగా లభించుచునేయున్నారు.

ఒకప్పుడు శ్రీవారు "స్కాందపురాణము సర్వపురాణ సార
సర్వస్వము సుమా" అని యనుగ్రహించుట విని దానియం దేకాగ్రత
వహించితిని. కాని యది యొక యగాధసముద్రము. అది మా హేశ్వర
ప్రముఖములగు నేడు ప్రధానఖండములును, వానిలో కేదార కౌమారి
కాదు లుపఖండములును గలిగి (సపాదలక్ష) లక్ష యిరువదియైదువేల
శ్లోకముల గ్రంథమై యున్నది. నానావిధ ధర్మగంభీరమైన
యా గ్రంథములో నొకఖండ మొకమారు చదివి యవగాహన చేసి
కొనుటకే రెండుమాసములు పట్టును. అట్టి కృషికి నేను బూనుకొన్నతఱి
గొంద రుదారులు నా కార్థికసహాయము చేయుటకు వాగ్దానము
చేసిరి. మా కుటుంబమునకు దరతరములనుండి యనుబంధము, ఆ పత
గలిగిన బ్రహ్మశ్రీ రేకపల్లి వర్షులు, బి. యె. బియల్ గారు (అమలా
పురము) ప్రప్రథమునఁ జిరకాలము క్రిందటనే నాకు నూటపదార్లు
పంపియున్నారు. ఆయన నాకిట్లభివందనీయులు.

శ్రీరాముండు భవానియై జనకజా శ్రీమాతయే శంకరుం
డై రామాయణమెల్ల శాక్తముగ నిత్యారాధ్యమై యాగమ
శ్రీ రూపించిన ముత్తయార్య సుకృత శ్రీ రేకపల్యాఖ్య వి
ద్యారాజీవభవాన్వవాయమున కాత్మైశ్వర్యమూఁ గావుతన్.
స్కాందపురాణమందుఁ దొలిఖండము వ్రాయగఁబూనినంత నా
యందలి ప్రీతి నూటపదియారులు పంపెను రేకపల్లి వం
శేందుఁడు వర్షులాహ్వాయ మహీసురుఁ డాతఁడు వంశ మెల్ల భా
లేందుకిరీటుసత్కృప నహీన రసోదయసిద్ధి నందుతన్.

ఇట్టి యుత్తముల నెందఱినో తృప్తిపరచుట యటుండగా,
గురువాక్యము చెల్లించుట యెట్లని చింతించుచుండగా నీనడుమ
"నారాయణీయము" అను కేరళ కవికృత సంస్కృత గ్రంథమును
వేయిపద్యములలో ననువదించి కేరళ గవర్నరు బ్రహ్మశ్రీ బూర్గుల

రామకృష్ణరావుమహాశయులయాలంబమున శ్రీ గు రు వా యూ ర్ నారాయణదేవునికి సమర్పించు పుణ్యమునకు ఫలముగా నా వెం టనే యీ స్కాందపురాణానువాదమును ముద్రించి సహాయపడుటకు బ్రహ్మశ్రీ జగర్లపూడి వెంకటేశ్వరులుగారి పరిచయము నా కప్రయ త్నముగ నప్రయత్నముగ లభించినది. వారితోడి రెండు మూడు మాటల లోనే నాకు సంపూర్ణ ప్రోత్సాహము సిద్ధించినది. సహజభక్తి భరిత మైన వారి హృదయము, తల్లిమాటలో తల్లిభాసలో వారికిగల యాదరము, సగోత్రుడనగుటచే నాపై వాత్సల్యము నామనసున కెంత యత్తుకొనిపోయినవో నేను జెప్పజాలను. నిండుమనసుతో వారు నాకీగ్రంథముద్రణమునకు సహాయులైరి. వారి సంకల్పశుద్ధి చేతనే యీ ప్రథమభాగముద్రణము విమానయానమునన డిచినది.

ఇందులకుఁ బ్రేరకులై వారికిని నాకును గడుంగూర్చు మిత్రు లయిన బ్రహ్మశ్రీ తీర్థాల వెంకటరామయ్యగారును, బ్రహ్మశ్రీ రాయ ప్రోలు సుందర మాధవరాయశర్మగారును, నీ పుణ్యమున సమభాగు లయి యున్నారు. బ్రహ్మశ్రీ కుందా నరసింహమూర్తిగారును పరమ సాత్త్వికభక్తి భరితమైన మనస్సుతో నిది యింత త్వరలో ముచ్చ టగా నచ్చొత్తి యిచ్చినారు.

వ్యాససేవలో నేండ్లతరబడి మునిగితేలి యడుగడుగున విష్ణు పరంపరకు గురియై నేను బడినపాటులు భగవంతునికే యెఱుక.అవన్ని యు మబ్బువిడినట్లు విడి విడిచిపెట్టిన యీపని మఱల కొన్నియేండ్లకు మాసగోత్రకుటుంబియై నా కగ్రసోదరుఁడనఁదగు శ్రీ వెంకటేశ్వర మహాశయుని పర్యవేక్షణమునం దీయందము పొంది నందులకునామన సెంత యానందనిర్భరమగుచున్నదో మాటలం జెప్పవలసినదికాదు.

కావున నా కధినేతయై యుమామహేశ్వరాత్మకమై యిందు చూడమగు ననన్మద్గురుదేవతాత్మకమగు నా దివ్య జ్యోతి కి జోహారుసేయుచు నీగ్రంథమును సమర్పించుకొనుచున్నాను. ఆజ్యోతి నుండి నాతోఁబాటుగ నీయందరికి నిఁకముం దీ గ్రంథమును జదివి యానందింపఁబోవు భక్తివిశ్వాసములుగల యందరకు పుణ్యపురంధ్రు లకు ననుగ్రహచంద్రికా ప్రసారమయి వ్యాసహృదయ మందుఁగాక యని యభిలషించుచున్నాము.

శ్రీ రస్తు
శ్రీ గురు భ్యో నమ:

ఆంధ్ర స్కాందము

1. మాహేశ్వరఖండములో కేదారఖండము.

—• అవతారిక •—

ఓంకారాత్మకమంగళాయతన మాతోన్మేషరమ్యమ్ము ని
శ్శంకాతంక నిరీహ నిర్మల మునిస్వాంతైకగమ్యమ్ము వా
మాంకవ్యాపృతశక్తికమ్మయిన బ్రహ్మానందచిద్బింబ మే
ణాంకాంకూరకళాభిరామమకుట మ్మాచార్యక మ్మొన్నెదన్. ౧

శ్రీగౌరీకుచవేదికామకరికాసిందూరరేఖాంకితా
భోగప్రస్ఫుటగంధసింధురముఖప్రోల్లాసి మందస్మిత
శ్రీగంభీరము సిద్ధిబుద్ధిలలనాశృంగారవారాంనిధి
ద్రాగుల్లాసకచంద్రరేఖమగు సాంద్రజ్యోతికిన్ మ్రొక్కెదన్. ౨

మణివీణాయితసుస్వరశ్రుతి రణన్మంజీరభూషాయిత
ప్రణతబ్రహ్మశిరోమణిప్రతతి శుంభత్తారహారాయితా
గణితవ్యాసపురాణసంతతికి రంగన్మేఖలాకింకిణీ
క్వణనాప్యాయితకావ్యసంతతికి వాక్కల్యాణికిన్ మ్రొక్కెదన్. ౩

వేదవ్యాసశుభావతారము మహావిజ్ఞానభాండారమున్
బాదుర్భూతకృపాప్రపూరము కలిప్రారంభసంరంభ ని
శ్శేభోజ్జృంభితసత్త్వసారము కృతిశ్రీకారమున్ శ్రీ శుక
ప్రాదుర్భూత సుధాకరోల్లసిత పారావారమున్ మ్రొక్కెదన్.

అనుకంపామృతశీతలాంచితకటాక్షోర్వజితాత్మీయమై
వినతబ్రహ్మముఖామరాధిపశిరోవీథీ లలన్మౌళిమో
హనమాణిక్యమరీచివీచినిచయోద్యత్పాద్యదివ్యాభిషే
చననీరాజన వందనాదివరివస్య మ్మొంతు నిష్టద్యుతిన్. ౪

శ్రీ కాంచీపుర కామకోటిపదరాజీవాంత రుద్బంభ్రమ
న్మూకాది భ్రమరోపగీత కవితా ముగ్ధానుభావమ్మునం
దేకాగ్రమేశకుటుంబినీరసధునీ హేరాళకల్లోలమా
లాకారస్మితరోచిలో హృదయ మాప్లావింతు నశ్రాంతమున్. ౬

పదమో యర్థమొ వామమో కుడియొ సంభావింప స్త్రీరూపమో
యది పుంరూపమొ శక్తియో మఱియు ద్రవ్యమ్మో నిరాకారమో
యుదితాకారమొ నిర్ణయమ్ముసకు రాకున్నట్టి తత్త్వమ్ము న
భ్యుదయాధాయక మక్షరాత్మమనులక్ష్యోన్మేష మే నెంచెదన్. ౭

హరియంచున్ హరుఁడంచుఁ గా దుభయథా వ్యక్తమ్ముటం చెవ్వరి
వ్వారిచిత్తమ్ముస కేది లక్ష్య మదిగాఁ బ్రాగ్జన్మజన్మాంతరా
దరలబ్ధ మ్మగు భావనాద్రఢిమచే దర్శింప సత్త్వాదిక
స్ఫురణం బెక్కగు మూర్తు; లన్నిటికిన్ మూలమ్ము జ్ఞానమ్మగున్.

"ఏకం సద్బహుధా వదంతి" యనగా నింపొందు నానావికా
రాకారమ్ముల దేవతావితతి నూహాపోహాలం జేసి జ్ఞా
నైకాలోకపరుల్ మహామతులు విద్యాతీర్థసుస్నాతులై
చేకోనేర్తురు ముక్తి నాగమవచస్సిద్ధాంతశుద్ధాంతముల్. ౯

మనసాదర్శము సూక్ష్మ; మందు బహుజన్మ ప్రాప్తకర్మ్మను బం
ధనమం దాడిన నాటకమ్ములవి సత్త్వమ్ముల్ రజమ్మున్ దమ
మ్మను నాయాగుణవర్ణలేపమున నానానామరూపక్రియా
ఘనవేషాభినయాన ముద్రవడి సంస్కారాఖ్య నావృత్తమౌ. ౧౦

అదియె స్వభావమన్న పలుకంది పునర్జననమ్మునందు మం
చిది యిదిచెడ్డ నా నభిరుచింగొని సాత్త్వికముఖ్యవృత్తులన్
బొదలును; దన్నిబంధనమపో శివకేశవ ముఖ్యభేద మ
య్యాదియు గురుప్రబోధమున నంతమగున్ బరమార్థ సత్త్వతన్. ౧౧

దానికిఁ దల్లితండ్రి గురు డైనతపర్గమునందు లక్ష్య సం
ధానము సేసియొక్కటియ, తక్కిన లక్ష్యములన్ని యండె యా
ధానముసేసి యర్చనవిధానమునందున స్థూలదేహమున్
బూనిచి సూక్ష్మదేహమును బూనిచి మంత్రజపాదులందునున్. ౧౨

సేన లొనర్చుచుఁ విధినిషేధములన్ నియమానుసారమై
భావము లొంగ సవ్విషయవాసన వాసనపేరఁ గాక యా
దేవత సుప్రసాదముగ దివ్యరసాదుల నింద్రియాళిసం
భావనసేసి భక్తియనుభావముతఁ సకలోపభోగియై. ౧౩

ప్రేమమునఁ దృప్తిసంది మనికి గాఢ విరక్తి లభించి కర్మబం
ధములు తమంతటఁ విడ నెనయఁగల గ్రంథ తెగఁ మహాప్రబో
ధము గడియించు నోపనిషదుల బది ద్వైతవిదూర మవ్యయ
మ్మనమలిన మాత్మరూప మనుభవ మమ్మనుజన్మమైన భద్రమునన్. ౧౪

కానుప నైనన్నైన్నవముఖప్రతిసిద్ధవిసర్గవృత్తులన్
భావము నంటనీక రసభావితు లౌచు మహానుభావు లో
భావుకులాఁ! కేవల శివప్రతిపాదకమైన వ్యాసవా
క్కావనమైన సాఁగి నదిసుచిపానము సేయుఁడు మాతృభాషలో. ౧౫

కన సాఁగి మ్మది సంహితాత్మక మనఁ ఖండోపఖండాత్మక
మ్మనగన్ రెండని పెద్దలందుము; ద్వితీయ మిమ్మన్ద తెన్గింతు; దా
నను మాహేశముఖంబుఁ బాగొడిఁ ఖండమ్ము లయ్యేడు; సఁ
దనికిఁ భాగ్యాలి తెల్పి నైసమదియుఁ ముగ్గోటిసంఖ్యాకముఁ॥ ౧౬

ఎనుబది యొక్కఁ జేయి నెనయించిన సారము శ్లోకసంఖ్య వ్యా
సునివలనన్ దనంతవిని సూతుఁడు శౌనక ముఖ్యమూనులన్
గని వినిపించెఁ దత్పురుషకల్ప చరిత్రమునుఁ బవిత్ర మీ
యనఘ మహాపురాణ సకలార్థ మెఱుంగుఁడు కోవిదుల్ భువిన్॥ ౧౭

ప్రథమాధ్యాయము

—♦ కథా ప్రారంభము ♦—

ఎవ్వనియాజ్ఞఁజేసి విధి యెల్ల జగమ్ము సృజించుచుండునో
యెవ్వని యాజ్ఞఁజేసి హరి యెల్ల జగమ్మును గాచుచుండునో
యెవ్వని యాజ్ఞఁజేసి హరుఁడెల్ల జగమ్ము హరించు రుద్రుఁడై
యవ్విభు శక్తివల్లభు ననాత్మసుదుర్లభు నెంతు శంభునిన్. ౧౮

అని వ్యాసభగవాను లిట్లనిరి. తీర్థముల కెల్ల ను త్తమతీర్థమును క్షేత్రముల కెల్ల ను త్తమక్షేత్రమునైన నైమిశారణ్యమున శౌనకాది తపోధనులు కర్మనిరతులై దీర్ఘసత్రయాగము నొనరించుచుండిరి. వారి సందర్శనముచేయ నుత్సుకుఁడై వ్యాసశిష్యుండు మహాతపస్వి మహా ప్రాజ్ఞుండగు లోమహుండను ముని యరుదెంచెను. వచ్చిన యమ్మునిం గని సత్రయాగమునందున్న మునులందరు పూజాద్రవ్యమ్ములం గొని యెదురేగి యర్ఘ్యపాద్యాదు లర్పించి యాతని సత్కరించిరి. మఱియును నమ్మహానుభావుని శివధర్మముం గూర్చి యిట్లు పృచ్ఛసేసిరి. ప్రాజ్ఞ శేఖరా! దేవదేవుండగు మహాదేవుని మహిమమ్మ మా కెఱిఁగింపుము. శివధ్యాన శివార్చనా విధానములతో నది వినవలతుము. శివాలయ సమార్జనమ్మున నేమిఫలము? శివాలయముల ప్రుగ్గులు పెట్టుటచేఁ గలుగు పుణ్యమెట్టిది? శివపూజనమును, శివసన్నిధాన మున నితిహాసపురాణ పఠనాదులను, వేదాధ్యయనమును జేయుట వలన, జేయించుటవలనను గలుగు పుణ్యమెట్టిదో సవిస్తరముగ మా కనుగ్రహింపవే యనిన లోమశమహాముని యిట్లు పలుకఁదొడంగెను. ఓ మునీంద్రులారా! శివమహిమ యష్టాదశపురాణము లందును గీర్తింపఁబడినది. అట్టి శివప్రభావ మొక్కఁ డెవ్వండేని తెలుపఁ జాలఁడు. 'శివ' యను రెండక్షరముముల నెవ్వ రుచ్చరింతురో వారికి స్వర్గమోక్షములు కరతలామలకములు. ఎల్ల వేల్పులకు వేల్పగు శంక రుండు మహోదారుఁడు. సర్వప్రదుం డగుటచేత నాతనికి "సర్వం" డను నామము చెల్లుచున్నది. సదాశివు నెవ్వ రర్చింతురో వారు

ధన్యులు. సదాశివసమాశ్రయమ్మునంగాక సంసారము తరింపఁ గోరువాఁడు మూర్ఖుఁడు. అట్టి శివద్వేషి మహాపాపి.

గరళము బ్రింగెను దక్షో
ధ్వరభంగమొనర్చెఁ గాలదహనముసేసెన్
ధరణీశు ముక్తుఁ జలికిని
హరుఁడు పరాత్పరుఁడు దుఃఖహరుఁడగు గురుఁడున్.

అనిన విని, ఋషులు, విషభక్షణమ్మునను దక్షాధ్వరధ్వంసము నమ్మహాదేవుఁ డొట్లొనరించెనో యాలీలలెల్ల వినఁ గుతూహలమయ్యెనఁట నాసతీయవేయను సూతుండు శౌనకాదిమహర్షుల కిట్లు పలుకఁ దొడంగెను.

— దక్షుడు శివనింద సేయుట —

దక్షప్రజాపతి యనున్న బ్రహ్మ యాదేశమ్మున దాక్షాయణిని శంకరునికిచ్చి వివాహము గావించెను. ఒకప్పు డా దక్షుఁడు తనంతట నైమిశారణ్యమున కేగి యందలి ఋషిబృందముచేఁ బూజితుఁడయ్యెను. సకల సురాసుర లాతనికిఁ బ్రత్యుత్థానాభివందనము లొనరించిరి కాని యటనున్న శివుఁడొనయు నొనరింపఁడయ్యెను. అందుల కతండు కినిసి "ఎల్లరు నెల్లయెడల విప్రవరులు సురాసురులు ననున్న నమస్కరింతురు. ఇమ్మహానుభావుండు దిగ్గనునట్లు భూతప్రేత పిశాచ పరివృతుండైన, శ్మశాన సంచారియై యుండి నాకు నమస్కరింపఁ డింద్రులకుఁ గాఁ డెన్నఁడు? పాషండులు, పాపశీలురు మదోన్మత్తులు విస్రునింజూచి ప్రొక్కరు. అట్టి దుష్టులు వధ్యులు, సజ్జనులకుఁ ద్యాజ్యులు కావున వీనిని శపింపఁబూనెదఁగాక యని మహాతపస్వి గానున దక్షుండు రోషోద్రిక్తుండై యిట్లనిం జూచుచుఁ, నిందున్న ద్విజోత్తములెల్లరు వినుఁడుగాక! నా వచనమ్ముల ననువర్తింతురుగాక! వీఁడు వర్ణబాహ్యుండయ్యు వర్ణపరుం డట్లు నటించుచున్నాఁడు. ఇట్టి ద్రుహిణుండు యజ్ఞబాహ్యుం డగుఁగాక! అనవిని శైలాదుండను నంది సత్వరుఁడై తపఃప్రభనట్లు శాపమ్మిచ్చిన దక్షుం

గని యిట్లనియె. ఎవ్వని నామస్మరణ మాత్రమున యజ్ఞమ్ములు సఫలమ్ము లగునో యట్టి నా స్వామిని మహేశ్వరుని యజ్ఞములనుండి వెలివేసితివఁటు. ఎవ్వని నామమంత్రమున యజ్ఞము దానము తపము వివిధతీర్థములు పరిపూతమ్ము లగునో యట్టి శంకరుఁ డటు యిప్పుడు శప్తుం డైనాఁడు! ఓరీ! దక్షా! వేదచాపల్యమున బ్రాహ్మణ బ్రువుండవగు నీచే నఖిల విశ్వపాలకుండు సర్వాత్ముండును గు మహాత్ముండు రుద్రుం డీతం డకట్టా! శప్తుం డయ్యెగదా! అకట్టకటా! యన నందీశ్వరు వాక్యమ్ముల దక్ష్ప్రజాపతి రోసమ్మొక్కి "రుద్రానుచరులగు మీరందరు వేదబాహ్యులై వేదమార్గములను విడిచి ఋషులచే వెలివేయఁబడి పాషండవాదులయి శిష్టాచారదూరులయి మద్యపాన రతులయి కాలముఖు లయ్యెదరుగాక" యని శివకింకరులను శపించెను. అయ్యెడ నందియుఁ గినుక వహించి, ఓ బ్రాహ్మణ! సాధువులగు శివ కింకరులను శపించితివి. ఇదిగో నేనును బ్రతిశాపమ్మిచ్చెద "మీరందరును వేదవాదరతులయి, యంతకు మించినది లేదనుచు, లోభమోహాదులఁ గూడి స్వర్గభోగరతులయి కామపరులయ్యెదరుగాక. వైదికపద్ధతిని శూద్రులచేత యాగములు సేయించుచు దానములు వట్టుచు దరిద్రు లయ్యెదరుగాక! మఱియు నిచటి విప్రులు కొందరు బ్రహ్మరక్కసుల్ను లయ్యెదరుగాక"యని నంది పలికెను. కుపితుఁడై నంది యిట్లు శపిం పఁగాఁ గని సదాశివుం డించుక నవ్వి జ్ఞాననిర్భరమును మధురమునుఁగ నిట్లనియె.

నందీ! బ్రాహ్మణులయెడఁ గినుక వహింపరాదు. వేదవాదరతు లగు విప్రులు గురువులు. వేదము మంత్రమయము సూక్తమయమ్ము నయియున్నది. సూక్తమున సర్వదేహుల యాత్మ ప్రతిష్ఠితమయినది. అట్టి యాత్మవిదు లనింద్యులు, వంద్యులు. నే నా యాత్మ స్వరూపుఁడను, వీఁడెవఁడు? నే నెవఁడను? నే నెక్కడ? ఏల విప్రులు శపింపఁ బడిరి? ప్రపంచరచనను ద్రోసిపుచ్చి జ్ఞానివై తత్త్వావబోధముచేఁ గోపము విడిచి స్వస్థుఁడవగుము. అని యిట్లు శంభునిచేఁ బ్రబోధితుం డైన శైలాదుండు వివేకపరముఁడై శివునితోఁగూడి పరమానంద పరిప్లుతుం

డయ్యెను. దక్షుండును రోషావిష్టుండై ఋషిపరివృతుండై స్వస్థానము చేరెను. అంతటినుండి యతడు శ్రద్ధారహితుండై శివభక్తుల నిందించుచు నారాధముండై ఋషికూటముల శర్వుని నిందించుచు నశాంతుండై సంచరించుచుండెను.

—: (అధ్యా. ౨) దక్షయజ్ఞమునకు సతీదేవి యేగుట :—

లోమశుండు శౌనకాది మహర్షుల కిట్లనియె. అవ్వల నొకప్పుడు దక్షుండు యజ్ఞదీక్షితుండై మహర్షులనెల్ల నాహ్వానించి యజ్ఞారంభము సేసెను. వసిష్ఠుడు నగస్త్యుడు కశ్యపుడు నత్రి వామదేవుడు భృగువు దధీచి వ్యాసభగవానుండు భరద్వాజుడు గౌతముడు, మున్నగ మహర్షు లెందరో యయ్యజ్ఞమున కేతెంచిరి. లోకపాలురు సకల సురగణములు విద్యాధర గంధర్వ కిన్నర కింపురుషాప్సరోగణములు నందుల కరుదెంచిరి. సత్యలోకమునుండి లోకపితామహుండగు బ్రహ్మము వైకుంఠమునుండి విష్ణువును గట కాహూతులై దయసేసిరి. ఇంద్రాణితో దేవేంద్రుడును వచ్చెను. రోహిణితో జంద్రుడును బత్నితో వరుణుడును వచ్చిరి. కుబేరుండు పుష్పకవిమాన మెక్కియు, నాయుదేవుండు లేడి నెక్కియు, నగ్ని మేషమ్ము నధిరోహించియు నిర్బుతి ప్రేతారూఢుండయ్యు నయ్యజ్ఞవాటమునకు వచ్చిరి. అనుపమప్రభావంబులు ప్రభావంతంబులు నగు భవనమ్ములను ద్వష్ట ప్రజాపతి నిర్మించియీయగా నమందానంద తుందిలులై యా బృందారక బృందము లందందు విడిది సేసిరి. భృగుప్రముఖులగు ఋషు లందు ఋత్విజులుగా వరింపబడి దీక్షాస్వీకార మొనర్చిరి. దక్షుండు ధర్మపత్నితోడ గృతకౌతుకమంగళుడై విప్రకృతస్వస్తివాచనుడై సుహృద్బంధుపరివృతుడై యనుపమతేజోవిశేషమున రాజిల్లెను. అంతట దధీచి యిట్లనియె. ఇదె సకలసురపాలురు మహర్షులు, లోకపాలురు మున్నగ నెల్లరును నీ యజ్ఞమునకు వచ్చియున్నారు. అయినను మహాత్ముడగు పినాకి యిచ్చటకురామి నీ యజ్ఞము

మిక్కిలి రాణింపకున్నది. మహాపండితులు సర్వమంగళమ్ము లెవ్వని వలనఁ బ్రవర్తించునని చెప్పిరో యట్టి సర్వమంగళామనోహరుండు పురాణపురుషుండు వృషభధ్వజుండు, నీలకంఠుండు, కపర్ది రామి నీయధ్వరం బంతగా నొప్పియుండదు. ఏ దేవుం డధిష్ఠింప నమంగళంబులేని మంగళమ్ములగునో, అట్టి త్ర్యంబకుండు లేకున్న నిమ్మఖంబు సమగ్రంబు గాదు. కావున బ్రహ్మేంద్రోపేంద్రాది బృందారక వర్గమ్ము సత్వరమ్మ చని దాక్షాయణీ సమేతంబుగ నవ్వీరూపాక్షు నాహ్వానించి తోడి తేవలయును. ఈశ్వరునిచే సర్వమును బవిత్రమ్మగును. యోగి యగు నా శంభునిచే సకలమును పరిపూతంబు కాఁగలదు. ఎవ్వని స్మరణమ్మున నామోచ్చారణంబున నఖిలంబు సమగ్రమ్మగునో, యట్టి దేవదేవుని సర్వప్రయత్నములచే రప్పింపవలయు ననిన విని దుర్బుద్ధియగు దక్షుండు పరిహసించుచు, "సనాతనమగు ధర్మమ్మెవ్వనియందుఁ బ్రతిష్ఠితమ్మయ్యెనో యవ్విష్ణుండ సకలదేవతలకు మూలమ్మ. ఎవ్వనియందు వేదములు, యజ్ఞమ్ములు, నఖిలకర్మమ్ములు ప్రతిష్ఠితము లయ్యెనో యట్టివిష్ణుదేవుం డిచ్చటికే తెంచియేయున్నాడు. సత్యలోకమునుండి బ్రహ్మయు సకలవేదోపనిషత్తులతో నాగమములతో నరుదెంచినవాఁడు. దేవేంద్రుం డఖిల దేవబృందమ్ముతో నిదె వచ్చినవాఁడు. పరమపావనులగు మహర్షులు మీ రెల్లరు దయచేసి యున్నారు. యజ్ఞోచితులు, శాంతులు, వేదవేదార్థ తత్త్వవిదులు దృఢవ్రతులు నగు వారెవ రెవరు గలరో యా మీరలందరు నిటనే యున్నారు. ఇట్టియెడ నా రుద్రునితో మనకుఁ బనియేమి ? బ్రహ్మ ప్రేరణమ్మున నా కన్నియను వాని కిచ్చితిని. వాఁడు కులీనుండు గాఁడు. బంధుమిత్రవిరహితుండు వినష్టుండు కష్టుండు భూతప్రేత పిశాచమ్ముల నాయకుండై, యహంభావమున మూఢుండును, స్తబ్ధుండును మహావ్రతుండు సమత్సరుండగు నా దుష్టుం డిట్టి యుత్తమ యజ్ఞకర్మంబున కయోగ్యుండు కావుననే నేను వానిని రావింపనైతిని. కావున నీవిఁక మారుమాట వలుకకుము. మీ రెల్లరు నా యజ్ఞమ్ము సఫలమ్ము గావింపుఁడు" అనెను. అంతట దధీచి "మహాత్ముండగు నా శంకరుఁ డిచట లేకుండుటచే ఋషివరులకు నమరులకు నిప్పు

డన్యాయంబు సంభవించినది. ఇచ్చటనున్న యందరకు నిపుడు ముప్పువాటిల్లక తప్పదు." అని తానొక్కండ యయ్యజ్ఞసదస్సునుండి వెడలి స్వాశ్రమమ్మున కేగెను. అమ్ముని యేగగా దక్షుండు పరిహసించుచు శివప్రియుండు వీరుండు నగు దధీచి లేచిపోయినాఁడు. ఆవేశపరులు, మందులు, మిథ్యావాదరతులు, కుమతులు, వేదదూరులు, దురాచారులు నగువా రీ కర్మమునందు వెలివేయఁదగి యుందురు. మీరందరు వేదవాదనిరతులు విష్ణుపరాయణులు గాన మీరే నా క్రతువును సఫలమ్ము సేయుదురుగాక! అన విని యిమ్మహర్షు లెల్లరు నా దేవయజనమ్ము నిర్వహించిరి.

ఇట్లుండ నక్కడ ధారాగృహంబగు గంధమాదనంబున విమానంబునఁ జెలిక త్తెలతోఁగూడి దాక్షాయణి విహరించుచు కందు కాది వివిధక్రీడలం దేలుచుండెను. అట్లాడుచుఁ బాడుచు నాలోన రోహిణీసహితుండై యజ్ఞమున కరుగుచున్న చంద్రుంజూచి, 'చెలీ! విజయా! ఈ చందమామ యెక్కడి కేగుచున్నాఁడో యడుగుమని దక్షయజ్ఞవృత్తాంత మామెవలనవిని యాదేవి సంభ్రమించి, మాతండ్రి నన్నేల జన్మంబునకుఁ బిలువనంపఁడు? మాయమ్మ నన్నేల మఱచినది? ఇందులకుఁ గారణ మేమ్మని శంకరు నిపుడపోయి యడిగెదఁగాక!' యని చెలిక త్తెల నచ్చటన యుండ నియమించి, యొక్కతయె యేతెంచి చండముండాదిప్రమథగణపరివృతుండై పేరోలగంబున్న త్రిలోచనునిం జూచెను. భృణుఁడు భృంగి నంది మహాకాలుఁడు మహాచండుఁడు ముండుఁడు, భూమ్రాక్షుఁడు, భూమ్రకేతుఁడు, భూమ్రపాదుఁడు మొదలగు రుద్రానుచరు లచట నుగ్రునిం గొలుచుచుండిరి. అందు గొందరు భయంకరులు రౌద్రులు, నైయుండిరి. కొందరు మొండెములుగా, గొందరు నేత్రహీనులుగాఁ గొందరు వక్త్రహీనులుగా నిట్లు వేలకొలదిగ నుండిరి. అందరును గృత్తివాసులును, నందరు జటాకలాప భూషితులును, నందరు రుద్రాక్ష భూషణులును, జితేంద్రియులు విరాగులు విషయవిముఖులునై యలరారుచుండిరి. పరమాసనమ్మున నుపవిష్టుండై యిట్లు లోకశంకరుఁడైన శంకరుఁడు దేవికి దర్శన మిచ్చెను. మనసు కుదురులేక సుదతి యట్లు సదాశివునిన్ధ్యానమ్ముఁ

జేరి, వల్లభునిచే నెనరున దిగిచి తొడపై నిలుపుకొనబడి, ప్రణ
యసంభరితమ్ములయిన వచనమ్ముల సబహుమానమ్ముగ "సుందరి!
నీరాకకుం గతమేమ్మిమి?" యని పలుకరింపంబడి యక్కలికి యిట్లనియె.

'నా తండ్రి యజ్ఞమ్మున కేగుటకు మీకేల యిష్టముగాదు? మిత్రులు మిత్రులంగలిసికొనుట ధర్మము. అది యుభయులకుఁ బ్రీతి వర్ధనమ్ము. నాపలు కాదరించి యిప్పుడు నాతండ్రి యజ్ఞవాటమునకు నీవనాహూతుండవయ్యు రావలయు' నన విని, శివుండు 'కల్యాణి! దక్షుని జన్నమ్మున కీ వేగవలదు. వానికి బహుమానపాత్రులగు సురాసుర కిన్నరులెల్లరు నమ్మఖంబునకు వచ్చియున్నారు. పిలువని పేరంట మరుగువా రెల్లరు మరణాధికంబగు నవమానమ్మునకుఁ బాత్రమ్ము లయ్యెదరు. పరులపంచల నాశ్రయించిన నింద్రుండేని కొంచెము కాకమానఁడు. కావున నీవు నీతండ్రిజన్నమ్మున కేగవలదు' అన విని యాసతి రోసమ్మెత్తి "యజ్ఞము సత్యరూపము. ఆ సత్యము నీరూపము. నాతండ్రి దుష్టుండై నిన్నుం బిలువండయ్యె, నగుంగాక! వానిభావమ్ము నరయందలంచెద నందులకైన నే నందు జనవలతుంగావున నాకనుజ్ఞ యీయవలయు. దేవాదిదేవుండవు జగత్పతివగు నీవు న న్నను గ్రహింపవలయు నన భగవంతుండగు రుద్రుండు, విజ్ఞాత నిఖిల మృక్కును సకలద్రష్టయుంగావున భూతభావనుండగు నమ్మహాను భావుండు సర్వసిద్ధిప్రదుండుగావున, "దేవీ! నామాట వెంబడి వెంటనే యటకేగిరమ్ము" అనిన దే తడవుగ నందినెక్కి దక్షనందిని నానాభర ణములందాల్చి యరువదివేల రుద్రగణములు వెంటరా బుట్టినింటికిం బయనమయ్యెను. అట్లరుగు నిజవల్లభ పరివారవైభవంబున కచ్చెరు వంది యనర్ఘంబులయిన భూషణమ్ము లమ్మోదిత కొసగి యనిచి, యవ్వలికథ విమర్శించి భగవంతుండుగావున శంభుడు పిత్రవమాన మునకుం గురియై యాసుందరి తిరిగిరాదని యని స్వప్నమ్మగు కైలాస గిరి కరిగి యం దధిష్ఠించి యుండెను.

—: (అధ్యా. 3) వీరభద్రావతారము :—

దాక్షాయణి దక్షునియజ్ఞవాటమున కరిగి వింతగొలుపు తండ్రి నివాసము జేరి ద్వారమునందు నందివాహనముం దిగి సకల దేవలోకముం గని తల్లినిం దండ్రిని దర్శించి క్రొక్కి నెచ్చెలులను దగ్గరి చుట్టముల సంభావించి ప్రస్తావోచితమ్ముగ మాటాడి "సర్వచరాచర ప్రపంచమ్ము నెవ్వనిచే బరిపూతమ్ముగు నట్టి పరమమంగళుండగు నీలగళుం డేమికతంబున నీచే నీ యజ్ఞమ్మున కాహూతుండు గాక పోయె? ద్రవ్యము నుంత్రము హవ్యము కవ్యమును యన్మయంబో యట్టి శంకరుండు లేనికతన సర్వము నపవిత్రంబ కాఁగలదు. తండ్రీ! శంభుండు లేకుండ యజ్ఞ మెట్లు ప్రవర్తించుచున్నది? బ్రహ్మాదులగు వీరెల్ల రెట్లు వచ్చిరి? భృగుమహర్షీ! నీ వెఱుంగవా? బుద్ధిశాలురు కద, కశ్యపా! అత్రీ! వశిష్ఠా! ఇంద్రా! ఒంటరివై యేమిచేయ వచ్చితివి? విష్ణూ! పరమేశ్వరుం డగు మహాదేవి నీవైన యెఱుంగవే? దేవదేవుని విక్రమమ్ము నీకైనఁ దెలియదటె బ్రహ్మా! మున్ను పంచ ముఖుండవై యుండి సదాశివునెడ గర్వముం జూపి యాయనచేఁ జతుర్ముఖుండవైతి వయ్యద్భుతమ్ము మఱచితివే? మునుపు దారుకా వనమున భిక్షాటనము సేయుతఱి మీరును మీ మిత్రులు నా శివుని శపించుటయు, నాతనిచే మీరు శపింపబడుటయు మీ రెట్లు మఱచితిరి? ఏ దేవు నవయవమాత్రమునఁ జరాచరజగమెల్ల నిండి యా క్షణమ లింగాకార మయ్యెనో యా స్వామి నెఱుంగరటె? లయమొన్నఁ రించునది యగుట లింగమని చెప్పంబడెఁ గదా! శూలివలనఁ గదా వేల్పు లెల్లరు నుదయించిరి. అట్టి వేదాంతగోచరుండగు దేవు నెఱుంగ లేరైతిరి. అన విని దక్షుండు కుపితుండై యేల పలుమాట లాడెదవు? దాన నిచ్చట నీకుఁ బ్రయోజనమ్ము గలుగదు. పొమ్ము. లేదా యుండుము. నీ వెంటుల కిట వచ్చితివి? నీ భర్త అమంగళుండు అశివుఁడు అకులీనుఁడు వేతబాహ్యుండు భూతప్రేతపిశాచములకు దొర. కల్యాణి! మధురభాషిణి! విను మందుచే నిందుఁ కాతఁడు పిలువఁ బడలేదు. పాపిష్ఠై మందమతినై యజ్ఞుఁడు నుద్ధతుఁడును దుష్టుఁడు నగు వానికి ని న్నిచ్చితిని. కావున నీ కాయమ్ము విడిచి స్వస్థతం గనుము. అని పలికిన లోకవంద్యురాలగు నా సతీదేవి

మివ్రల చింతించి "ఇంటికి మరలి యే నెట్లు పోయెద? ముక్కంటి మోమెట్లు గనుగొందు నేమని విన్నవింతునని మీమాంస యొనర్చుచు శివా! రుద్రా! యని కీర్తించుచు నవమానమున కోర్వలేక హుతాశనుం జొచ్చిన, దిగంతములెల్ల హాహాకారములు నిండె. అంత నచ్చట గణమ్ము లయుతద్వితయమ్ము మంచమ్ములక్కొక్కి శస్త్రములగొని వానిచే దమ్ము దామ ఛేదించుకొనియు, తమ శిరమ్ములం దామ వెలిగించి నీరాజనమ్మిచ్చియు భస్మమ్మయి పొలిసిరి. సతీదేవితోఁ గూడి యు య్యెల్లరు ననలంబున విలయమందిరి. అంతట నక్కడి ఋషులును, ఇంద్రాదిదేవతలు మరుద్గణంబులు విశ్వేదేవులు నశ్వినులు లోకపాలురు నెల్లరు తెల్లబోయిరి. కొందరు వరేణ్యుండగు విష్ణువును జుట్టుకొని ప్రార్థించిరి. ఆదురాత్మ యజ్ఞంబెల్ల నిట్లయ్యెను. బ్రహ్మబంధుండగు దక్షుని యీయ్యవస్థంగని ఋషులు బెదరిరి. నారదుం డింతలో నీవార్త సర్వమ్మును నెఱింగింపగా విని యీశ్వరుండు కోపించి యాసనమ్మునుండి యెగసి, జడనుబెరికి లోకసంహారకారకుండగు రుద్రుండు గావున నద్దాన గిరిశిఖరమ్మును గొట్టిన నాదెబ్బకు వీరభద్రుం డవతరించెను. భూతకోటిసమావృతయై యప్పుడ కాళియు నావిర్భవించెను. రుద్రుని కోపనిస్సృతంబగు నిశ్శ్వాసమ్మున జ్వరశతంబు పొడమె. సన్నిపాతములు పదమూడు జనించెను. రౌద్రపరాక్రముండగు రుద్రునింగని వీరభద్రుండు "ప్రభూ! నాకార్యమ్మేమి? వేగమ పొమ్ము! దక్షయజ్ఞమ్ము ధ్వంసము చేయుము" అనిన, నా దేవుని శాసనంబు శిరమ్మునం దాల్చి కాళికాళితోఁగూడి సర్వభూతములనుగమింప దక్షుని యజ్ఞభూమికింజనియె. అయ్యెడ నఖిలదుశ్శకునమ్ములు పొడసూపె. దక్షుండు వెఱగంది విష్ణుని శరణొందె. అతండును "నీకవశ్యము రక్షయీయదగినదే కాని ధర్మమెఱుంగక నీవీశ్వరు నవమానించితివి. అద్దాన నీ చేసినదియెల్ల విఫలము కాగలదు. అపూజ్యులను బూజించినను బూజ్యులఁ బూజింపకున్నను నచట దుర్భిక్షము చావు భయమ్ము నను మూఁడును గలుగును. కావున వృషధ్వజుండు సర్వదా సర్వథా మాననీయుఁడు. నీచే నవమానితుండైన యాతనివలన నీకిమ్మహాభయము దాపురించినది. ఇపుడు మేమెందులకు

బన్నికిరాము. నీదుర్జయమ్మ మమ్ము నిట్లు బెండొనరించెను. ఇంకిపుడు విచారింపవలసినదిలేదు." అనిన విని దక్షుండు చింతాక్రాంతుడై వెల వెలఁబోయి మాటాడలేక నిలువఁబడియుండెను. రుద్రప్రేరితుండై వీరభద్రుండు కాళి కాత్యాయని యీశాని చాముండ ముండమర్దిని భద్రకాళి భద్ర త్వరిత వైష్ణవియు ననునవదుర్గలం గూడి, భూత గణంబుం గలిసి, శాకినిడాకినులతో భూతప్రమథగుహ్యాకులతో నఱువదినాల్గుయోగినీచక్రమ్ములతో నయ్యజ్ఞవాటంబుపై నడచెను. రుద్రపార్షదులు రుద్రాకారులు నగు గణపరివారము వీరభద్రునితోఁ గదలిరి. వారందరు పంచవక్త్రులు నీలకంఠులు శస్త్రపాణులు ఛత్ర చామర సహితులు సర్వవిధవేషభూషణులై వేలకొలదిగ నెడలిరి. మఱియు నయ్యందరు పదిబాహువులు గలవారలు, త్రినేత్రులు, జటిలులు, అర్ధచంద్రధరులునై యెల్లెడ నవక్రపరాక్రములునై వృషభవాహనారూఢులై వీరభద్రస్వామి ననుగమించిరి. అమ్మహాబలుండు త్రినేత్రుండు సహస్రబాహుండునై నాగేంద్ర సంవృతుండై యజ్ఞవాటమ్మునకు వెడలెను. రెండువేల యుగమ్ములంగూడి (యుగము=కాడి) ప్రయుతప్రమాణంబులగు సింహములచే వహింపఁబడు రథంబు నత డెక్కెను. ఆ రథంబునకు బార్శ్వరక్షకములై కోరలనుక్కు మిగిలిన సింహమ్ములును పెద్దపులులును మొసళ్ళును మత్స్యమ్ములు నేనుంగులును సహస్రసంఖ్యాకమ్ములై నడచెను. ఆయరదంబుమీఁద వివిధ ఛత్రచామరములు ధరింపఁబడినవి. శంఖ భేరీ పటహ గోముఖ శృంగప్రముఖులయిన నాదమ్ముల దిక్కులు పిక్కటిల్లె. వేణుప్రముఖ మధురగానములు మృదంగనినదంబులు సెలంగె. బహువిధలాస్యమ్ము లొనర్చు వీరభద్రునిముందు నటీనటులు నడచిరి. యుద్ధ వాద్యములు మ్రోయింపఁబడెను. భువనత్రయమ్ము నానాడమ్మునఁ బ్రతిధ్వనించెను. రుద్రప్రేరితములై యిట్లు పెక్కుగణమ్ములు దక్షాధ్వర వాటమ్ము ధ్వంసముసేయుటకై యరుగునపుడు భూనభోంతరమెల్ల పెను ధూళి గ్రమ్మి యంధకారావృతంబయ్యె. పురగిరి సరి సరిద్వరతరు పరివృతంబుగ సప్తద్వీపవతియగు పృథ్వి చలించె. లోకభయంకరమ్మగు

నమ్మహాశ్చర్యమ్ము గని దేవదానవు లెగసి యెగసి యెత్తివచ్చు రుద్ర సేనం దిలకించిరి. కొంద రవనికిం దిగిరి. కొందరు గగనమ్మున నిలిచిరి. దిక్కులకును మూలలకుం బర్వెత్తిరి. అనంతము నట్టియమ్మగు నారుద్ర సేనం జూచి శస్త్రపాణులై యెదిరింతమని ఇంద్రాదులు తమతమ వాహనమ్ములం గదలిరి. దక్షుండు కంటనీరు గ్రుక్కుకొనుచు నవనిపై వ్రాలి "మీ యందరబలమ్ముం జూచికొని యజ్ఞారంభము సేసితిని. ఈ యాగ మాగము కాకుండ రక్షింప మీర ప్రమాణభూతులు. విష్ణూ! నీవ యజ్ఞపాలకుఁడవు. వేదగర్భమయిన ధర్మమున కీవ రక్షకుడవు. కావున నీవ యియ్యజ్ఞరక్ష గావింపుము" అనిన విని మధుసూదనుండు "నేను ధర్మరక్షకుండనుట నిజమే కాని యీధర్మమునకు మొదటనే వ్యతిక్రమమ్మేర్పడినది. యజ్ఞరూపుఁడగు సదాశివుని వెలివేసితివి కదా! నీమాహాత్మ్యంబు నీవ మఱచితివా? ఉగ్రకోపుండగు నుగ్రుని బారి నుండి నిన్ను దప్పింపగలవాఁడెవ్వఁడు? కర్మము నకర్మము వికర్మము నను భేద మ్మెరుంగవు. సేశ్వరమైన కర్మము సమర్థంబగు. నిరీశ్వరమైన కర్మమునకు ఫలప్రదాత యెవ్వఁడు? ఈశ్వరభక్తులు శాంతులు నైన వారి యాచరణమ్మునకు ఫల మీయీశ్వరుని వలన ననుగ్రహింపఁ బడును. నిరీశ్వరవాదులై కేవల కర్మాచరణమునకుం జొచ్చినవా రనంతకోటి యజ్ఞమ్ము లొనరించినను నిరయమునే యందుదురు. కర్మ పాశమ్ములఁ బునఃపునర్నిబద్ధులై జన్మపరంపర నందుచుఁ గేవల కర్మ ఫలు నరక మనుభవింతురు. పశుపాశ విమోచకుండగు పశుపతి నాశ్రయించినంగాక కృతార్థత గలుగదు.

శాంతులు సాధుపుంగవులు శంకరదివ్యపదారవింద వి
శ్రాంతు లనంతకోటి భవసంచిత పుణ్యసమాత్తభక్తి వి
శ్రాంతులు సత్త్వవృత్తి నొనరం బచరించెడి కర్మతంత్ర మ
య్యంతకు నంతకారియెకదా ఫలదాత యెఱుంగుమింతయున్.

అని ప్రబోధించెను.

-:(అ. ర) వీరభద్రుండు విష్ణుపర్యుఖులగు దేవతలతోఁబోరుట :-

విష్ణువచనంబులు విని దక్షుండు "మధుసూదన! వైదికకర్మమును విడిచి నేశ్వరభావ మెట్లు పొసఁగును? ధర్మమూలము వేదము గద! యన విష్ణుండు, "దక్షా! వేదములు త్రైగుణ్యవిషయములు వేదకర్మములు నిరీశ్వరము లగునేని సఫలములు కానేరవు" అనియె. ఇంద్రుఁడు పేంద్రు నపహసించి వజ్రముపూని సురలతో యుద్ధమునకు సన్నద్ధుం డయ్యెను. భృగుమహర్షి యుచ్చాటన కర్మమునకుం బూను కొనినంత సురగణములు ప్రమథగణములు పోరునకుం గడంగిరి. భృగుఁ డొనర్చిన యుచ్చాటనమంత్రబలమున దేవతలు జయశీలు రగుచుండిరి. వీరభద్రుం డదిచూచి భూతప్రేత పిశాచములు వెంబ డింప వృషభవాహనులైన శివానుచరులతో ద్రిశూలముం గొని చని పరసైన్యముల జెండాడెను. అమరులు తమలోఁ దామ కొట్టుకొని పాలిసిరి. ఇంద్రాది దిక్పాలు రప్పుడు బృహస్పతిని జయోపాయముం బ్రశ్నించిరి. దేవగురుండు "కర్మఫలము నొసంగుట కీశ్వరుండు గలఁడేని యాతఁడు కర్త నను గ్రహించును. అకర్త నను గ్రహించుట కీశ్వరుఁడును జాలఁడు. మంత్రౌషధులుగాని యాభిచారములుగాని లౌకికకర్మలుగాని, వేదమీమాంసాదులుగాని యీశ్వరు నెఱింగింప నేరవు. భక్తి పరమశాంతి తృప్తి యనువానిచేతనే సదాశివు డెఱుంగ బడును. సుఖదుఃఖాత్మకమగు నెల్ల జగమ్మును నా దేవునివలన సంభ వించుచున్నది. 'ఇంద్రా! నీ వవివేకివై లోకపాలురతో నీ జన్నమునకు బంతిభోజనముగుడుప నేతించితివి. అల్లడె వీరు రుద్రగణమ్ములు పరమశోభనులు మహానుభావులు కుపితులైరి. ఇఁక నెవ్వరిని మిగుల నీరు" అనెను. గురువచనమాలించి నిలింపకోటి వెఱగంది వగ చెందిరి. అంతట వీరభద్రుం డమరులంగని మీరందరు బహుమానము లంద నరుదెంచిరి. మీ కందఱకు నేను బహుమానము లిచ్చెదఁగాక! యని పదనైనబాణములం గొట్టినఁ దట్టుకొనలేక దిక్పతులు నలుదెనల కుంబారిరి. అవ్వల వీరభద్రుండు మఖవాటమున కరుదెంచెను. ఋషు లప్పు డీశ్వరేశ్వరుండైన జనార్దను శరణొందిరి. అధ్యాత్మ ప్రకాశకుండగు విష్ణు వప్పుడెదిరించి నిలువ, వీరభద్రుండు దొలుత

నతనికిట్లనియె "నాకు శంభుం డెట్లో నీవు నట్లే. సందియములేదు. అయినను యుద్ధమొనరింప నానుందు నిలువఁబడితివి. కాన యపుడ నరావృత్తియగుస్థితి నందించెద నిలువు" మనెను. గోవిందు డది విని నవ్వుచు "రుద్రతేజంబున నుదయించినవాఁడవు, పవిత్రుఁడవు. వీఁడు నన్ను మున్నే యజ్ఞార్థమై ప్రార్థించెను. భక్తపరాధీనుండగు శంకరుఁడు నేను నొక్కటియ. అక్రతమున నీ క్రతువున కేతెంచితి. నేను నిన్నువారింతును లేదా నీవు నన్ను వారింపుము" అనిన, వీరభద్రుఁడు వినయవినతుఁడై, "శివుఁడెట్లో నీవునట్ల. నీకేని శంకరునికేను మేము దాసులము." అనెను. అచ్యుతుం డాలించి "అట్లైన నాతో నని సేయుము. నీ యస్త్రమ్ములమునిగి యేను నా నిలయమ్మున కేగెదనన వీరభద్రుండు సింహగర్జన మొనరించెను. విష్ణుండు పాంచజన్య మొత్తెను. ఆ సడి యాలించి మున్ను పాకిన దేవతలు గ్రమ్మకొని వ్యూహను పన్నిరి. ఇంద్రుండు వజ్రమ్మునే నందిం గొట్టెను. నంది త్రిశూలముచే నింద్రుని రొమ్మునం గొట్టెను. వాయువును భృంగి యుందలవడిరి. శూలముంగొని మహాకాలుఁడు దండధారియై యముండు నొండొరులం డీకొనిరి. కుబేరునితోఁ గూష్మాండపతియు వరుణునితో ముండుడును నైఋతునితో చండుఁడు నెదురు నడచిరి. యోగినీ చక్రమ్మునకు నాయకుండై భైరవుండు దేవతలం జీల్చి రక్త ముం ద్రావెను. క్షేత్రపాలురు భూతపిశాచగుహ్యకులును శాకినీ డాకినీప్రభృతులు నవదుర్గలు యోగినులు, కూష్మాండాది రక్షోగణమ్ము నార్చుచుఁ బేర్చి శోణితము ద్రావి పలలమ్ము భక్షించిరి. అది చూచి సురరాజు నందిని విడిచి వీరభద్రుం గదిసెను. వీరుండు విష్ణునింబాసి జిష్ణు నెదిరించెను. బుధాం గారక గ్రహంబులకట్లు వారి కయ్య మ్మతిఘోరమ్మయ్యె. అదిగని సర్వభూతములు హాహాకారమొనరించెను. పురందరు ముప్పుతిప్పలం బెట్టంగని నారాయణుండింద్రుని పిఱిందిదెస నునిచికొని వీరభద్రుని గదిసెను. అంత దేవగణమ్ములకు దారుణరణమ్ము ప్రవర్తిల్లెను. రుద్ర గణంబులు వెన్నుచూప రుద్రకోపసముద్భూతమ్ములగు వ్యాధులు దేవతలంబొదివిన వారు పలాయనమొనర్చిరి. హరి యదిసూచి దేవ

వైద్యులగు నశ్వినీదేవతల రావించి దేవతలకు జికిత్స సేయించెను. అంతట నమగులు యోగినీచక్రమునుగెల్చిరి. భైరవచక్రము వ్యాకులీ కృతంబయ్యెను. అంతట వీరభద్రుండు విష్ణువిక్రమముంబళంసించి వివిధాయుధమ్ములఁగొట్టెను. చక్రియుం జక్రాయుధమును వీరభద్రు నిపై విసరెను. అతఁడు దాని క్రమింగివైచెను. మధుసూధనుఁడతని ముఖమ్మునొత్తి తుడువ నమ్మహాయుధ మ్మతని ముఖమునుండి గళిత మయ్యెను. అదికొని యవ్వీరభద్రావతార మప్రసహ్యమని యెఱింగి హరి తనంతం దివమ్మున కరిగెను.

దేవర్షిబృందముతో విష్ణుం డట్లు సనినంతట యజ్ఞోపజీవులగు భృగ్వాది మహర్షులను వీరభద్రుఁడు దండించెను. భృగుని గడ్డము పీకి పడఁగొట్టెను. పూషదేవత దంతములు రాలగొట్టెను. స్వధా దేవిని మునులను నిర్బంధించెను. రుద్రగణము లవాచ్యములయిన పనులెన్నో చేసి యచటివారి నవమానించిరి. అంతర్వేదియందు నక్కిన దక్షుని వీరభద్రుం డీవలి కీడ్చితెచ్చి దవడలు పట్టుకొనియొత్తి కత్తిచేఁ దలఖండించెను. మఱియు నా శిరస్సును యజ్ఞకుండమున వేల్చెను. దేవర్షి గ్రహనక్షత్ర తారకాదులు చలించి పర్వులిడిరి. పుత్రశోకార్తుఁడై బ్రహ్మ సత్యలోకమున కేగి మతిపోయి యేమి చేయుటకు నేరక యచటనుండి హంసవాహనారూఢుఁడై కైలాసమునకుంజని సదాశివు దర్శించి సాష్టాంగ దండప్రణామముసేసి తమింప వేడికొని యద్దేవుని దివ్యచరణంబులం దన చతుర్ముఖమకుటతట ఘటితమణికోటిచే నివాళించుచు నిట్లు స్తుతించెను.

—: బ్రహ్మ కృత శివస్తుతి :—

పరునిఁ బరాత్పరున్ భవుని భవ్యుని శాంతు ననంతు డాంతునిన్
హరుని విధాత ధాత నజు నద్వయు నార్తిహరున్ బితామహున్
వరు విభు విశ్వ విశ్వజనవల్లభు నిన్ శితికంఠు వేధసున్
సురుచిరునిన్ గృపాకరుని సుందరు శుద్ధ సురేంద్రు మెక్కెదన్.

నీ వోంకార మ్మవుదువు
నీవు వషట్కారమూదు నీవే యజ్ఞ
మ్మీవే కర్తవు భోక్తవు
నీవే యజ్ఞార్థసిద్ధి వీశ్వరుఁ డవునున్.

జగదానందనిదాన మీవు శివ! విశ్వప్రాణిసంరక్షణ
మ్మగు నీచేత; నశేషభక్తహృదయ వ్యక్తస్వరూపుండవై
తగ నవ్యక్తము నౌదు వీశ్వర! నమ స్తత్ప్రాత్మనే తే నమ
స్సగుణా యాగుణమూర్తయే నమఇదం సర్వాత్మనే స్వాత్మనే.

జగదుజ్జీవనజీవనావరనదీచంచ జ్జటాజూట స
ర్వగ! సర్వాశ్రయ! సర్వ! శర్వ! హర! శబ్దబ్రహ్మనే తే నమో
స్తు గురూణాం గురవే నమ స్సుఖభువే శూలిన్ నమ శ్శంభవే
సగణాయాగణితప్రభావవిభవే సాక్షాదుమా శ్రీభువే.

అనుచు నిన్నెంచి సేవింతు నార్తిహర మ
దీయశోకమ్ము హరియింపు దివ్యమంగ
ళాయతన! భక్తచందన! అఖిలపాప
శిక్షణ! సమస్త యజ్ఞసంరక్షణ శివ!

ఇట్లు నుతించిన ననుగ్రహించి శంకరుఁడు: "దక్షుని యజ్ఞ భంగము నేనుఁజేసినదిగాదు. వాఁడు స్వకర్మముచే నశించెను." అని పలికి కనఖలమను తీర్థమునందున్న యజ్ఞ వాటమున కేగి వీరభద్రుడు చేసిన యాగధ్వంసమంతయు గమనించెను. వీరభద్రుండును గణములతో

స్వామికడకేతెంచి సాష్టాంగవందన మాచరించి స్తుతించెను. అవ్వల రుద్రుండు దక్షునిగొనిరమ్మని వీరభద్రున కానతిచ్చెను. అతని శరీరముఁ ద్రెంచి యగ్నియందు హోమముచేసితిని. యజ్ఞపశువు యొక్క తలమాత్ర మున్నదనెను. హరుఁ డప్పు డా మేకతలను దక్షుని కబంధమువీాదికి విసరగా నది యం దతుకుకొనెను. వెంటనే దక్షునికిఁ ద్రొణములు వచ్చెను. దక్షుఁడు నిలునబడి యెట్టయెదుటనున్న లోక శంకరుడగు శంకరునికి ద్రమొక్కి యిట్లు వినుతించెను.

వరదుం దేవువరేణ్యు బంధుని జగద్బంధున్ గృపాసింధు నీ
శ్వరు విశ్వేశ్వరు విశ్వరూపు పరముం ద్రబ్రహ్మత్మరూపున్ బురం
దరముఖ్యామరబృందవందితు మునిధ్యానైకగమ్యున్ శివున్
హరునిన్నిన్ నిజభావభావు గొలుతున్ వ్యక్తాత్మభావున్ భవున్.

అంత నంతకాంతకుండు ద్రసన్నుండై ననాన్నర్తుఁడు జిజ్ఞాసువు సర్వాధి జ్ఞానియు నను నల్వురును భజింతురు. అందు జ్ఞాని నాకుఁ ద్రియతముఁడు. నీవును జ్ఞానపరుండవై కర్మము సేయుమని యుపదేశించెను. అంతట ద్రబ్రహ్మాది దేవతలు తమ స్థానములకేగిరి. దక్షుఁడు తీవ్రమైన తపస్సు చేసెను. అని తెల్పి లోమశుఁడు శివసేవా విశేషమును ఋషులకు వర్ణించెను. శివపూజావిశేషమును దెలుపు నొక కథ తెల్పెద వినుండని యిట్లు తెలుపం దొడంగెను.

-: హ ర నా మ వై భ వ ము :-

ము న్నింద్రద్యుమ్నుని కుమారునికిని యమునికిని జరిగిన సంవాదము శివనుహీమను దెలుపును. కృతయుగమున నింద్రసేను డనురాజు ద్రతిష్ఠానపుర మేలుచుండి వేట పానము జూదము పరస్త్రీరతి మొదలగు దురాచారము లొనర్చుచుండి కొంతకాలమునకుఁ జని పోయెను. యమభటులు వానిం గొనిపోవఁ జొచ్చిరి. యముఁడు భటులం గని నిందించి, యారాజును పాశములనుండి విడిపించి యిట్లనియె. ఓయీ ! నీవు పుణ్యవంతులలోకముల కేగుము. ఇంద్రుఁ డెంతకాలము స్వర్గ మేలునో యంతకాలము నట నీవు మోదింపుము.

నీవు శివ భక్తాగ్రేసరుఁడవు " అనిన విని రాజు " నేను శివుఁ డనఁ నెవ్వఁడో యెఱుంగను అనెను. ధర్మరాజు "రాజా! నీవు ఆహర= తీసికొనిరా, ప్రహర = కొట్టు " అని యిట్లు క్రౌర్యమున వేటలోఁ బలుమారు పలికితివి. నీ నోట ననుకొనకుండ యేతీరుగానైన 'హర' 'హర' అను నామ ముచ్చరింపబడినది. ఆ పుణ్యపరిపాకముచే నీకిపుడు నరకయాతన తప్పినది. అని తెల్పునంతలో శివభటులువచ్చి యాతనిని కైలాసమునకుం గొంపోయిరి. శంకరుఁ డతనింగని యాలిం గనము చేసికొని తన పరివారములోనివానిగా నాదరించెను. అతఁడే చండుఁడను పేర నొప్పుచున్నాఁడు. కావున శివుఁడు పూజనీయుఁడు. శివనామ మింత మహిమగలది. కరవీరములకంటె నర్క-పుష్పము శివపూజకు మిక్కిలి శ్రేష్ఠము. శివుడుధరించు విభూతిచేఁ ద్రిపుండ్ర ములను ధరించు టుత్తమపుణ్యము.

—: మహాకాలుని మూఢభక్తి — శివానుగ్రహము :—

మున్నొకదొంగ రాజదూతలచేఁ జంపఁబడగా వానిశవముం దిన నొక కుక్క యేతెంచెను. దాని గోళ్ళసందుననున్న యించుక విభూతి వాని ముఖమునంబడెను. ప్రాణములేకున్నను నాదేహము నకు లభించిన యావిభూతిస్పర్శమాత్రముచే నతఁడు కైలాసము నందెను. ఇట్లే రుద్రాక్షధారణ ఫలమును వర్ణన కందదు. 'శివ' యను రెండక్షరములు సర్వపాపములను దహించును. శివాలయమున వాయించుటకు భేరీవాద్యము నొసంగినవారు సర్వపాపవిదూరు లగుదురు. ఏ పశుచర్మముచే నావాద్యము కప్పఁబడునో యా పశు వునకుఁ గూడ నుత్తమగతి లభించును. వేణువీణాది సర్వవిధ శివపూజా సాధనములును ననంతఫలసంధాయకములు. నవరత్న ములచే శివార్చనఁ జేసిన ఫలమింతిం తనరానిది. నందీశ్వరుఁ డిట్లు చేసిన పూజనముచేతనే శివానుగ్రహ మందెను. అంతియకాదు మూఢుఁడై మూఢభక్తిచే నొకబోయ నదికేగి పుక్కిట నీరుపట్టి శివలింగమునం దుమిసి యొకచేత మారేడుదళముల బూజించి, వేఱొకచేత మాంసము సమర్పింపగా నొకనాఁడా యశుచికార్యమును

గని నంది యెంతయు తపించెను. తా నంతము నున్నంచిన రత్నములు చెల్లచెదరై పడియుండుటకు చాల విచారించి మరల శివమందిరము కడిగికొని యింటికివచ్చెను. అతని పురోహితుఁడు దినదినమూ నా. కిరాతుడుచేయు నశుచికరమైన పూజావృత్తాంత మతని కెఱిఁగించి మరునాడు వెంటగొనిపోయి చూపించెను. నంది యానాడు మఱల శ్రద్ధాభక్తులతో రెండుయామములగుదాక శివారాధనచేసి స్తోత్రపాఠములు సేయుచుండగా నెప్పటియట్లు మిట్ట మధ్యాహ్నమునకు భయంకరరూపుఁడై మహాకాలుఁడను నెఱుకవాఁ డట కేతెంచెను. వానింగాంచి నంది భయభ్రాంతుండయ్యెను. వాఁ డెప్పటియట్లు యంతకుము న్నున్న నిర్మాల్యము కాలితోద్రోసి పుక్కిటఁబట్టిన నీట శివాభిషేకముసేసి మాంసము నివేదించి భూమిపై వ్రాలి మొక్కి యింటికిఁబోయెను. నంది మిగులఁ బరితపించి యేమి ప్రాయశ్చిత్తము చేయవలెనని బ్రాహ్మణులతోఁ జర్చించెను. వారును ఈవిఘ్నమును దేవతలయిన నాపఁజాలరు. నీవాలింగ మును గొనివచ్చి నీయింటఁ బెట్టుకొని పూజింపు మనిరి. నందియు నామాట కొడంబడి యాలింగమును బెల్లగించుకొనివచ్చి సువర్ణ వేదికనడుమ స్థాపించి యథావిధిగా నర్చనలు గావించెను. మరు నాడు కిరాతుఁడువచ్చి యట లింగము కనిపింపకున్న నేడ్చుచు గోల వెట్టుచు, శంభో! హర! మహాదేవా! నాకుఁగనఁపడవా? అయ్యో! ఎట్లు? శరీరము విడిచెదను. అని కడుపుచించుకొని మాంసము ప్రేగులు నలుదెసలఁ జిమ్మివైచెను. మఱియు నాసరస్సులో మునిగి యెప్పటియట్లు పుక్కిటంబట్టి మున్ను లింగమున్నచోటనే యుమిసి యచటనే నైవేద్య మర్పించి స్తోత్రముచేసెను. అంతట కర్పూర గౌరుఁడును తేజోవిరాజితుఁడు కపర్దియు నయి చంద్రశేఖరుఁడు సాక్షాత్కరించి చేయిచేయి చేర్చి పట్టుకొని "నీవు నాభక్తుఁడవు. వరము కోరు"మనెను. మహాకాలుఁడు మిగుల సంతోషమంది. ప్రభూ! భక్తి యొక్కటి దయచేయుము. నీవే నాతల్లివి తండ్రివి. బంధువవు. నా జతగాడవు. నీవే నా గురువవు. మహామంత్రము నీవే. మంత్రార్థము నీవే." అనిన విని వానికి కైలాస ద్వారపాల

కత్వము ననుగ్రహించెను. అంతట భేరీప్రముఖమంగళవాద్యములు మ్రోగెను. నందియు నాతనిభక్తిని గ్రభశంసించెను. మఱియు దనను గూర్చి శంకరునికి నివేదింపుమని కోరిన మహాకాలుఁడు నందిని గురించి యనుగ్రహింపుమని యర్థించెను. శంకరుఁ డతనిమాటచే నందికిఁగూడ ద్వారపాలకత్వ మనుగ్రహించెను. ఇట్లయ్యిద్దరు శివ పరిచారక పదవి నందిరి. మధ్యాహ్నమున వారిద్దరికి శివదర్శనము తప్పక యనుగ్రహింపఁబడెను. ఇసుకలింగము నెవ్వ రర్చింతురో వారు శివలోక మందుదురు. అనిన సూతుని ఋషులు మిక్కిలి నుతించి వెండియు నిట్లనిరి.

-: దారుకావనలీల :-

లింగావిర్భావము. గోవ్రు - మొగలిపూవు సాక్ష్యము.

శంభుండుమున్ను దారుకావనమున భిక్షాటనమొనరింప నేగెను. మధ్యాహ్నమున మహర్షులు తీర్థస్నానములకరిగినతఱి ఋషిభార్యలు తమలోఁ డాము కూడబలుకుకొని చని యా శంకరునకు భిక్ష వెట్టిరి. మఱియు నాతనిని జేరి పలువిధ పలురీతుల ముచ్చటలాడఁ జొచ్చిరి. మధుమాన్నము లాతని కర్పించిరి. తుద కతఁడు కైలాసమున కేగుతఱి నతని నావిప్రుల్ను లందరు వెంబడించిరి. అంతట నచటి ముని మండలి తమ గృహాణు లిట్లాశ్రమము వదలిపోవుటకుఁ బరితపించి, యందఱు నొక్కపాటి రోసము గొని శివు నెదుట నిలిచి యాతని వెంట నున్న తమ భార్యలను జూచుచు "ఓయీ! శంభుండ వౌదువేని నీవు విరక్తుఁడవయియుండ నగుట! పరదారాపహరణమునకుఁ జొచ్చితివే! యనిరి. వినియువిననివానివలె విశ్వేశుండు మౌనమూని యమ్మునుల నోరసికొనుపోవుచుండి, యెట్టకేలకు వారిచే నపుంసకుఁడవు కమ్మని శపింపఁబడి యప్పుడే లింగభంగము నొందెను. శివలింగ మట్లు ధరణిం బడి యూరక యూకసముదాక పెరుగఁ జొచ్చెను. క్రింద సప్తపాతాళములను మీఁద నంతరిక్షమును స్వర్గమును దాటి దిక్చక్ర మావరించి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, అహంకారము, మహత్తు, అవ్యక్తము, కాలము, మహాప్రకృతియు నను నేదియుగాక,

ద్వైతవిభాగమన్నమాటయేలేక యాక్షణమున నెల్లెడ లీనమయ్యెను. సర్వాజగమ్మున దానుగ లీనమగుటచే దానికి 'లింగము' అను సంజ్ఞ యేర్పడెను. అట్లు నిండిన యాలింగముం గని మహర్షులు బ్రహ్మేంద్ర విష్ణుముఖ దేవప్రముఖులు నొండొరులు మొగములు చూచికొని యీ లింగమునకు మొద లెక్కడ? తుద యెచ్చట నని చర్చింప మొదలిడిరి. విష్ణువు పాతాళమునకు బ్రహ్మ స్వర్గమునకుఁ బోయిరి. బ్రహ్మ యేగియేగి యంతుదెలియక మేరువుమీఁద నొక మొగలిపొద నీడలోనున్న యొక 'సురభి' యను వేల్పుటావుంగని లింగము చివర తెలియనెంచి వచ్చితిని. కాని తెలియ దయ్యెను. దేవతల కుత్తర మేమిచెప్పుటకుఁ దోచుట లేదు. లింగముయొక్క శిరస్సు చూచితినని యబద్ధమాడెదను. నీవును నీ మొగలియు నాకించుక సాక్ష్యమొసం గుఁడని వారి నొడంబఱచుకొని బ్రహ్మ తిఱిగివచ్చి దేవతలతో "లింగమస్తకముచూచితిని. అంతియ కా దిదిగో యీ మొగలి రేకు నందుపైనుంచి పూజించితిని ఆహా! ఆ శిరస్సు! ఎంత విశాలమైనది! ఎంతవిమలము! ఎంతమృదులము! ఎంత ప్రసన్నతరము. ఎంత యద్భుతము, రమ్యము, రమణీయము, దర్శనీయము, మహా ప్రభము. ఇట్టి చిత్రము మున్నెన్నఁడును నేను గన్నదికాదు విన్నది యుంగాదు."అని పొగడెను. ఆ సురజ్యేష్ఠుని గని సుర లచ్చెరువందిరి. ఇంద్రాదు లిట్లుండగనే విష్ణుమూర్తి పాతాళమునుండి యేతెంచి, "అతల సుతల వితల రసాతల తలాతల పాతాళాదు లన్నింటిం జొచ్చి చూచితిని. కాని లింగమూలము కనఁజాలనైతిని. లింగరూపియై మహాదేవుఁ డీ భువనమ్ము లెల్ల నిండి యున్నాఁడు."అనిన విష్ణువాక్యము విని బుషు లాతని బూజించిరి. అవ్వాల విష్ణువు చిఱునవ్వుతో బ్రహ్మంగని, "నీవు నిజముగా లింగముతలఁ జూచితివేని యందులకు సాక్షులెవ్వారో తెలుపుము" అనెను. లోకపితామహుఁడగు బ్రహ్మ తడవుకొనకుండ కేతకియు సురభియు సాక్షు లనెను. దేవత లా యిర్వు రను వెంటనే రప్పించి యడిగిరి. సురభి మొగలితోఁగూడ బ్రహ్మ లింగమస్తకమును జూచినాఁడని పలికెను. ఆకాశవాణి యప్పుడే "సురభి యసత్య మాడినది. ఈ లింగముతల నితఁడు చూడ

లేదు.” అని వినిపించెను. తోడనే విష్ణువు మొదలుగా నెల్ల వేల్పు లును “సురభీ! నీవు ముఖముచే నసత్యమాడితివి కాన నీ ముఖ మపవిత్రమగుంగాక! ఓ కేతకీ! నీవును ననృతమాడితివి కాన యిక మీఁదట నీవు శివార్చనకు పనికిరానిదాన వయ్యెదవుగాక!” యని శపించిరి. బ్రహ్మం గని యాకాశవాణి నీకు నీ పురోహితుఁడగు భృగుమహర్షికిని బూజలేకపోవుం గాక! మీతోఁబాటుగనున్న ఋషులుకూడ తత్త్వావాక్యదూరులయి వాదపరులయి మూఢులయి యడుగుకొని పోదురుగాక! ఆత్మజ్ఞానభూతుకులు ఆత్మగర్వితులునై పరస్పరనిందకులయి స్తబ్ధులయ్యెదరుగాకయనియు శపించెను. ఇట్లు శపింపంబడి యందరును లింగమూర్తిని శరణొందిరి.

—: (అ. 2) శివాలయసమ్మార్జనఫలము :—

విష్ణుపురస్సరముగ విశ్వేశ్వరమహాలింగమును దేవేంద్రాదులు వినుతించిరి. వీరభద్రుండు యథావిధిగ లింగార్చన మొనరించెను. ఆలింగము సత్యలోకమున బ్రహ్మేశ్వరము వైకుంఠమున సదాశివము అమరావతియందు అమరేశ్వరము వారుణియందు వరుణేశ్వరము యామ్యమున కాళేశ్వరము నైఋతియందు నైఋతేశ్వరము వాయవ్యమున పావనేశ్వరము మర్త్యలోకమున కేదారము అమరేశ్వరము నర్మదయందు ఓంకారలింగము మహాకాలము కాశీయందు విశ్వేశ్వరము ప్రయాగయందు లలితేశ్వరము బ్రహ్మగిరియందు త్ర్యంబకము కలిలో భద్రేశ్వరము గంగాసాగర సంగమమున దక్షారామేశ్వర లింగము సౌరాష్ట్రమున సోమేశ్వరము వింధ్యమున సర్వేశ్వరము శ్రీశైలమున శిఖరేశ్వరము కాంతియందు మల్లాలనాథము సింహళమున సింహనాథము విరూపాక్షము కోటిశంకరము త్రిపురాంతకము భీమేశ్వరము అమరేశ్వరము పాతాళమున భోగేశ్వరము హాటకేశ్వరము వను లింగములు స్థాపితములయ్యెను. లింగార్చనమున కిర్వది యొనిమిది సంస్కారములు చెప్పబడినవి. వీరభద్రాదులు శివగురు

వులుగాఁ బ్రబిద్ధినొందిరి. పంచాక్షరి, ప్రసాది, షడక్షరియు ననువిద్యలు స్కందస్వామినుండి యగస్త్యునికి సంప్రాప్తించినవి. 'శివ' యను నక్షరములు రెండు నుచ్చరించినవారు రుద్రులే. ఒక యూడు పక్షి శివాలయమునందలి నైవేద్యము భక్షింప నేతెంచి ఱెక్కలచేనందున్న దుమ్ము దులుపుటచే గలిగిన పుణ్యపరిపాకమున స్వర్గమందెను. స్వర్గసుఖ మనుభవించి తిఱిగి కాశీరాజపుత్రికయై జన్మించెను. అట్లు జనించి శివాలయ సమ్మార్జనము చేయుచుండెను. ఉద్దాలకుండను ఋషియొకనా డేతెంచి బాలా! నీవు సుకుమారురాలవు. దాసీపరివార మెందరోయుండగా నీ వేల యీ యాలయమూడ్చి మార్జనముచేయుదువు? అనిన నాబాలిక చిఱునవ్వు నవ్వి "శివసేవకులు శివభక్తులు శివసాలోక్య మందుదురు. బ్రాహ్మణ! చేతులతో నాలయముం దుడుచుట పాదములతో శివాలయమున కేగుటకంటె నుత్తమపుణ్యము లేదు. శివాలయ సమ్మార్జనముకంటె మఱియొక సత్కార్యము నేనెఱుంగను." అనెను. మహర్షి దాని పలుకులు విని విమర్శించుకొని, జ్ఞానదృష్టిచే నామె భాగ్యవిశేషము గుర్తించి యేమియుఁ బలుక కూరకుండెను. అంతియకాక శివప్రభావమును దెలిసికొనుటచే జ్ఞానులకెల్ల శ్రేష్ఠుడయి శాంతుండయ్యెను.

—: (౮ అ) శివభక్తులు :—

మున్నొక చోరుఁడు శివాలయమున ఘంటను హరింపఁబోయియది ప్రయోగించిన పుణ్యవిశేషముచే శివానుగ్రహపాత్రుఁడయ్యెను. విష్ణువే శివుఁడు శివుఁడే విష్ణువను జ్ఞాన ముత్తమోత్తమ జ్ఞానము. లింగముయొక్క పీఠము విష్ణురూపము. లింగము శివరూపము. బ్రహ్మ మణిమయలింగమును ఇంద్రుఁడు రత్నమయమును చంద్రుఁడు ముక్తామయమును (ముక్తా = ముత్యము) సూర్యుఁడు రాగిలింగమును, కుబేరుఁడు స్వర్ణలింగమును, వరుణుఁడు పద్మరాగమయ లింగమును, యముఁడు నీలమణిమయమును, నిర్ఋతి వెండిలింగమును,

వాయువు కాశ్మీరలింగమును బూజింతురు. (కుంకుమరంగుగల లింగ మన్నమాట) పాతాళమునందు ప్రహ్లాదుఁడు బలి విభీషణుఁడు మొదలగు రాక్షసులు శుక్రాచార్యుల శిష్యులు పెక్కుమంది శివా రాధన తత్పరులు గలరు. కుంభకర్ణుఁడు రావణుఁడును లింగార్చన మొనరించిరి. శివుఁడు పంచముఖుఁడయి యుండగా నాతని యను గ్రహపాత్రుఁడయి రావణుఁడు దశముఖుఁడయ్యెను. దేవర్షి పితృ సంఘమునెల్ల జయించుటకు వానికి శివానుగ్రహలాభమేకదా కారణము.

రావణుఁడు గోకర్ణక్షేత్రమున సహస్రలింగార్చనము గావిం చెను. అయ్యెడ స్వామికిఁ దన శిరస్సును ఖండించి సమర్పించెను. తల తెగినను వాని మొండెము కేవల యోగసమాధిచే లింగము నందు లయమంది యొకానొక కళచే శేషించియుండెను. అట్లు రావణుఁ డన్ని శిరస్సులను ఖండించి ఖండపరశువునకు సమర్పించెను. పరమమంగళుఁడగు భగవంతుఁడు ప్రసన్నుండై వరములు కోరు కొమ్మనెను. నీపాదాంబుజము కంటె నొండేమియుం గోరనని రాక్షసుఁ డనెను. పరమశివుఁడు సర్వార్థసిద్ధి ననుగ్రహించెను. అది విని విష్ణుమూర్తి రావణుఁడు వరదర్పితుండై యున్నాఁడని తెలుప దేవతలు చింతాపరులయి మతిపోయి విచ్చలవిడిఁ జరించిరి. అందు చేతనే బ్రహ్మ యింద్రియవశుఁడై కూతురును సంగమించెను. ఇంద్రు డహల్యాజారుండయ్యె. చంద్రుఁడు గురుతల్పగుఁ డయ్యెను. యముఁడు క్రూరభావమును, వాయువు చాంచల్యమును, అగ్ని సర్వభక్షకత్వ మును నందిరి. శైలాదుఁడు (నందీశ్వరుఁడు) దేవతలదైన్యము గమ నించి కారణ మడిగెను. వారు రావణకృత పరాభవమును దెల్పి శివు ననుగ్రహార్థ మేతెంచితి మన నతఁడు నవ్వి మీకు శంకరుఁడు దుర్లభుం డనియె. అంత బ్రహ్మాదులు పరమర్షులు నందీశునకు మ్రొక్కి నీవు వానరముఖము కలవాఁ డవగుటకు హేతువేమి? యని ప్రశ్నించిరి. నంది దేవతల కిట్లు తెలిపెను. ఒకప్పుడు రావణుఁడు శివకృపచే ధనాధికారము వహించియున్న కుబేరునిజూడ నరిగెను.

వానితో నీకేమిపని యని నేనంటిని. రావణుఁడు "కుబేరుఁడు నేనే యైశ్వర్యశాలి యని గర్వించి నాయెడ నవిధేయుఁడై నన్ను పరమ మూఢునిగఁ బేరొక్కనినాఁడు. నేనును వానిని దృణప్రాయునిగ నిరాకరించితిని. వాఁడు తపస్సు చేసెను. ఆ కుబేరుఁ డిప్పుడీ దారిని వచ్చినాఁడు? వానిని నాకు వప్పగింపుమనెను. అంతట నేను "రావణ! నీవు లింగభక్తుఁడవు. నేను సంతియే. మన మిద్దరము సమబలము కలనారము. కాన నతిప్రసంగము చేయకుము." అంటిని. అప్పుడు వాఁడు నన్నుమీ రిప్పు డడగినట్లే నాకీ వానరముఖము కలుగుటకుఁ గారణ మడిగినాఁడు. నేనును "ముసుగు శివు నర్చించితిని. నాకు శివుఁడు ప్రసన్నుఁడై తనతోఁ సారూప్యము నొసంగెద ననెను కాని నేనుమాత్ర మదియొల్లక యిట్టి వానరముఖము నిమ్మని కోరితిని. పరమకరుణాకరుఁడగు హరుఁడు నాయెడఁ బ్రసన్నుఁడై యిట్లు వరము చేసినాఁడు. నిరభిమానులు, నిర్ద్వంద్వులు, నిష్పరిగ్రహులు నగు మహాను భావులు శంభుప్రియులు, లోకోపకారు శివభక్తులు" అంటిని. రావణుఁడు విని నేనును శంకరుని యనుగ్రహము పడసి పదిముఖములు వడసితిని. చుంచిత్రివం నా వెలివియని నన్ను బరిహాసమాడెను. అందు లకుఁ గోపించి నేను వానిని "నాపంటి వానరముఖులచేత నే నీకుఁ జావుమూఁడుగాక! నా సహాయమున నొక్క– నరమాత్రుఁడు వానరుల తోడు చేసికొని నిన్ను సంహరించును" అని శపించితిని. వాని కిశాపము గల్గుటకుఁ గారణము మునుపటి కలహము. వాఁడు కేవల లింగము నర్చించెను. మీరురూపమున విష్ణువాధారమైన శివలింగము నర్చింపక శివ విష్ణుభేదముచేసిన మూఢుఁడగుటచే వాని కీగతి పట్టినది. కావున మీరిపుడు విష్ణుని శరణందుఁడు. నేనును వస్తు, మనిన నందివచన ములు విని దేవతలు వైకుంఠమున కేగి విష్ణువును స్తుతించిరి. నారి ప్రసన్నుఁడై నేను మాయామానుషరూపము ధరిం తును. జనకునింట బ్రహ్మవిద్యయే కన్యయై యవతరించును. మీరు నందితోఁగూడ భూలోకమం దవతారము సేయుఁడు. శివధ్యానపరా యణుఁడగు రావణుఁడు మహాతపస్సుచేసి బ్రహ్మవిద్యను గామించును.

అప్పుడు వాఁడు సులభముగా జయింపఁబడును" అనెను. అంతట నింద్రాంశమున వాలి, సూర్యాంశమున సుగ్రీవుఁడు, బ్రహ్మాంశమున జాంబవంతుఁడు శిలాదతనయుఁడగు నంది పదునొకండవ రుద్రుఁడు కావున నతఁడు హనుమంతుఁడునయి యవతరించిరి. మైందుఁడు మొదలగు వానరు లందరు దేవతాంశసంభవు లయిరి. విష్ణుమూర్తి కౌసల్యానందవర్ధనుఁడయి దశరథనందనుఁడయి రాముఁడన నవతరించెను. శేషుఁడు లక్ష్మణుఁ డయ్యెను. విష్ణుబాహువులు రెండును భరత శత్రుఘ్నులయిరి. మిథిలేశ్వరుని కుమార్తెయై బ్రహ్మవిద్య సీతయనుపేర నవతరించెను. రాముఁడు రావణసంహారము చేసెను. రావణుఁడు శివసారూప్యమందెను. శివప్రసాదమ్ముచే నతఁడు ద్వైతాద్వైత వివేకము వడసెను. ఆ జ్ఞానము పరమర్షులకుఁగూడ దుర్లభము. యజ్ఞములు స్వర్గఫలమొసంగును. స్వర్గసుఖము క్షీణమై మఱల మానవలోకమున జన్మమందక తప్పదు. ఈ జననమరణ ప్రవాహము కేవల గుణమయము. కేవల మీశ్వరానుగ్రహముచే శివారాధనబుద్ధి లభించును. అది కేవలమోక్షఫలము నిచ్చును. అది మాయానిరసనము చేయును. సంసారోపరతి యప్పుడుగాని లభించదు. లింగరూపియయి సదాశివుఁడు పరమానుగ్రహము చేయును. మున్ను పరమశివుఁడు గరళమును మ్రింగెను. అక్కథ వచించెద, భక్తిశ్రద్ధాయుక్తులయి వినుండని లోమశుం డిట్లు ఋషులకుం దెలుపం దొడంగెను.

—: (౯, ౧౦ అ.) హాలాహలభక్షణలీల :—

బ్రహ్మ విష్ణుప్రముఖులగు దేవతలు బలి మొదలగు దానవులు కలిసికొని యమృతసిద్ధికై మందరపర్వతమును గవ్వముగావించి వాసుకిని త్రాడుగావించి పాలసముద్రమును మథింప నారంభించిరి. గర్గాచార్యులు గోమంతమను ముహూర్తము చంద్రబలము గలదిగా నిశ్చయింప సముద్రమథన మారంభించిరి.

వజ్రసారమయమగు మంథరగిరి సముద్రమునఁ దిరుగ నందు బడబాగ్ని యుప్పొంగెను. అవ్వల హాలాహలమను విష ముద్భవించెను. అంతట నారదమహర్షి జ్ఞప్తిచేయగా దక్షయజ్ఞమట్లు తమసాగరమథనము వ్యర్థమగునన్న భయముచే దేవాసురులు శివుని ప్రార్థించిరి. యోగీశ్వరుండగు శంకరుఁడు స్తుతిప్రియుఁడు గావునను దయాళుయుఁడు గావునను, గణపతిముఖమున వారి ఘోషము విని యతనితో నిట్లనియె: బాలక! హేరంబ! వినుము. ఈ జగమెల్ల నహంకారస్వరూపము. కాలశక్తి సత్త్వాది గుణత్రయ మును జనింపఁజేసినది. అని యనుచుండగనే శివరూపయగు శక్తి యుదయించెను. ఆమెయందు లింగరూపియగు శివుఁ డంతర్ధాన మందెను. బ్రహ్మవిద్యా స్వరూపిణియగు నామెంగని గణేశుఁ డాశ్చర్యచకితుండయ్యెను. అనినవిని ఋషు లోయీ! ఈ చరాచర సృష్టియెల్ల ప్రకృతిలోనిదే కదా! అట్టి గణపతి ప్రత్యేకముగ నెట్లుండెనని యడిగిరి. లోమశుఁ డిట్లనియె: ప్రకృతినుండి సాక్షాత్తుగా నుదయించినవాడు గణపతి. శివునిరూపమే యతఁడు. తెలియక శివునితో నాతఁడు సంగ్రామముచేసెను. హరుఁడాతని నాయుద్ధమున సంహరించెను. పార్వతి ప్రార్థనచే శివుఁడు మరల నతనికిఁ ప్రాణ ప్రతిష్ఠ గావించి యేనుగుతల నతికించెను. అంతట నతఁడు గజాననుం డయ్యెను.

అతఁడు మాయాపుత్రుఁడయ్యెను నమాయకుడు. ఆత్మ జ్ఞానామృతముచే నిత్యతృప్తుఁడు. తన దంతము నుత్పాటించి యోగ దండముగా ధరించినవాఁడు. బుద్ధి సిద్ధులతోఁగూడియు నేకత్వమున రాజిల్లువాడు. గణములు విఘ్నములు ననువాని కధిదేవతగా శంకరుఁ డితని నొనర్చెను. తాను, గణములు, ముల్లోకములును లింగమున లీనమయినట్లు గణేశుండు చూచి యొకప్పుడు పొరబడి మరల తెలివి తెచ్చుకొని లింగమును ప్రకృతియను నయ్యిరువురకు నమస్కరించి యందే బ్రహ్మరుద్ర విష్ణుమూర్తులను సదాశివునింగూడ చూచెను. వారందరు కేవలము లింగశక్తిస్వరూపులై యుండిరేకాని ప్రత్యేక

వ్యక్తిత్వము చైతన్యము వారియందున్నట్లు కనబడలేదు. అదిగాక బ్రహ్మాండగోళములు కోట్లకొలది యీ లింగరూపియగు నీశ్వరుని యందు లీనమయినట్లు గోచరించెను. ప్రకృతిలో లింగము లింగ మునం దా ప్రకృతియు నతర్భావమంది యుండెను. శక్తిచే లింగము లింగముచే శక్తియు సంచన్నమయిన ట్లుండెను. ఇదంతయు గని గణపతి వేనోళ్ళ వినుతించెను:

భూతభావనుఁడగు నా భగవంతుఁడు గణేశస్తవమునకు ఉబ్బి లోకసంహారకమగు కాలకూటమును లింగరూపియై ప్రమింగెను. శివ కృపచే నట్లు లోకములు సంరక్షితము లయ్యెను. దేవాసురులు నిద్ర నుండిలేచినట్లు లేచి యాశ్చర్యచకితులై విష్ణువుచే జరిగినదెల్ల తెలిసి కొని లింగరూపియగు పరమశివుని కొనియాడిరి. అంతట సాంబుఁడు ప్రత్యక్షమయి వారి కిట్లు బోధించెను. ఓ దేవతలారా ! యజ్ఞములు తపములు నెందులకు ? మీ రందరు సముద్రము నమృతముంగోరి మథించితిరి. మృత్యుంజయుం డగు నన్ను నిరాకరించి యీ చేసినదెల్ల మృత్యుముఖమునకు దారితీయును. మేము కార్యసిద్ధికి గణేశు నేర్ప రచితిమి. ఇతనిని దుర్గను గొలువక యెవరేపని పూనినను నైశ్లేశపడు దురు. మీరు కేవల వేదవాదులయి దురభిమానులయి పండితం మన్యులయి యున్నారు. ఓ యింద్రా ! నిన్ను నీవు ప్రపంచరూపునిగా నెఱుంగవు. అమృతార్థివై పెద్ద పనిపెట్టుకొంటివి. అశ్వమేధశత మొనర్చి నీవు పడసిన యింద్రపదవికూడ పరాధీనమే. నీ బ్రతుకు పరాధీన మని నీవు గుర్తింపవు. మూఢులు రాగద్వేషపరులు కేవ లము వేదములచే నిన్ను బొగడుదురు. ఓ విష్ణూ ! నీవును పక్షపాత ముచే క్షేమలాభములు గమనింపవు. నీవు పసిబాలునివలెఁ గొందరి నాదరింతువు. కొందరిని సంహరింతువు. ఇఁక తక్కిన లోకపాలుర సంగతి చెప్పెడిదేమి ? మీ యందరిచేతను నయ్యవారిం జేయబోవఁ గోతియగుచుండును. కార్యసిద్ధిమార్గము మీరు మఱచితిరి. ఎవ్వనిచే నీ కాలకూటము గబళింపబడినదో, ఎవ్వనిచే లోకములు భస్మము లగునో, ఎవనిదయచే సర్వము సురక్షితమో యట్టి గణాధీశు నర్చిం

పుఁడు. అనిన విని సురాసుర కిన్నర గరుడోరగ చారణాదులు శివుని వలనఁ బూజావిధానము నేర్చుకొని యట్లారాధింప మొదలిడిరి.

౧౧ అ. అంతట పాలవెల్లిలో కపిలవర్ణము కలిగి నిండుపొదు గుతో సురభియను కామధేను వుదయించెను. దేవత లామెపై పూల వాన గురియించిరి. మంగళవాద్యములు మ్రోగెను. ఆమెతో వివిధ వర్ణములుకల ధేనువులెన్నో యావిర్భవించెను. శివప్రీతిగా వానిని మహర్షులకు సమర్పించిరి. అవ్వల మఱల మథింపగా కల్పము, పారిజాతము, చూతము, సంతానకము, మొదలగు దేవతరువులు జనించెను. వెండియుం దఱువగా చింతామణి, కౌస్తుభప్రముఖ రత్నములుదయించెను. పిమ్మట నుచ్చైశ్రవమను శ్వేతాశ్వము తోఁచెను. అవ్వల నైరావతమను నొల్లయేను గఱువదినాల్గు మదపుటేనుగులతోఁ గూడి నాల్గు దంతములు కలిగి గోచరించెను. మదిర విజయ భృంగి లశునగృంజనములు, దుగ్ధారము, పుష్కరమునను మత్తుకలిగించు మద్యములు పొడసూపెను. మఱల మథింపగా భువనైక శరణ్యయగు మహాలక్ష్మి సాక్షాత్కరించెను. బ్రహ్మవేత్త లా దేవినే ఆన్వీక్షకియని బ్రహ్మవిద్యయని, మూలవిద్యయని, సిద్ధియని, బుద్ధియని యందురు. ఆజ్ఞ, ఆశ, వైష్ణవి, మాయ, యోగమాయ యని యాదేవి ననేకు లనేకనామముల నిర్వచింతురు. పద్మకింజల్కభూషణియై గౌర వర్ణయై చిఱునవ్వుతో నవయౌవన భూషితయై విచిత్రవస్త్రధారణయై బింబోష్ఠియు, సునాసయు, సుకంఠియు, సురుచిరభోచనయు, సుమధ్యమయు, చారుజఘనయు, బృహత్కటియు నై యావిర్భవించిన యద్దేవికి ముందు నానారత్న దీపములచే నివాళించుచు దేవాంగనలు నడువ ప్రసన్నముఖ పంకజయై హారనూపుర శోభితయై కిరీటమునకు మీద శ్వేతచ్ఛత్ర మొఱవుకొలుప, నిరుగడల చామరములు వూని దివ్యసుందరులు వీచోపులిడ నొక్క-

తెల్లని యేనుంగునెక్కి మహర్షులు వినుతింప సురతరుపుష్పమాలా మనోహరకంధరయై యంగుళులందు మల్లిపూవులుకొని జగన్మోహినియగు శ్రీదేవి సాక్షాత్కరించెను. ఆమె కరుణాకటాక్షచంద్రికలకు గురియై సురవరులెల్లరు రాజ్యలక్ష్మణ లక్షితులైరి. ఆమె చూపులు వడని దైత్యకోటియెల్ల నిర్భాగ్యులై వెలవెలబోయిరి. ఆదేవి వచ్చినదేతడవుగా దపించకుసుమావభాసుని, సుకపోలనాసుని శ్రీవత్సవక్షుని వికచకమలదళాక్షుని గాంచి దివ్యవనమాల కేలంగొని యేన్గు దిగి చిఱునగవు తొలకరింప తుమ్మెదలు ముసర పరిమళ విసరము నలుదెసల విసరుకొన భువనమోహనుని కంఠమున వైచి యాదేవుని వామాంకమునఁ గూరుచుండెను. అయ్యెడ సర్వ బ్రహ్మాండములు బ్రహ్మానందరస తుందిలములయ్యె. దేవదుందుభులు మ్రోగె. లక్ష్మీనారాయణులు పరస్పరాపాంగావలోకనము లొనరించుకొని ముసిముసినవ్వులు నవ్వుకొనిరి. అప్సరస లాడిరి. గంధర్వులు పాడిరి.

(౧౨ అ.) శ్రీదేవీసహితుండగు జనార్దనునికి మ్రొక్కి సురాసురులు మరల పాలవెల్లి నమృతార్థము మథింపఁబూనిరి. మృత్యుంజయుఁడగు ధన్వంతరి కరాబ్జములం దమృతకలశము వహించి దేవతలెల్ల తనవంకనే చూచుచుండ నావిర్భవ మొందెను. అంతట దానవు లది హరింప నుద్యమించిరి. వృషపర్వుఁడను దైత్యుఁ డది తటాలున లాగుకొనిపోయెను. అసురులెల్లరు వెంబడించిరి. అంతట మోహినివేషధారియై విష్ణుమూర్తి రాక్షసులను మోహింపఁజేసి దేవతల కమృతమంతయు పంచిపెట్టెను. అవ్వల బలిప్రభృతి దానవలోకమున కింద్రాదులకు ఘోరయుద్ధము జరిగెను. 'రాహుకేతువులు' అమృతప్రాశనము నొందిరి. సూర్యచంద్రులకు వారు శత్రువులైరి. ఈకథ సుప్రసిద్ధము కావున సంక్షిప్తము. చూ. 13, 14. 15 అ.

-: ఇంద్రుని యాతిబాధలు :-

ఇంద్రుఁ డిట్లు స్వర్గపతిగా స్థిరపడెను. గురుధిక్కారముచే నతడు రాజ్యభ్రష్టుఁడై మరల యెవరి గురుత్వమునఁ బరిపాలన సాగించె నని ఋషులడుగ లోమశుం డిట్లు తెల్పం దొడంగెను. ఋషులారా! బృహస్పతిని విడిచి విశ్వరూపుఁడను గురుననుమతి నింద్రుఁడు స్వర్గ మేలుచుండెను. విశ్వరూపుఁడు విశ్వకర్మ యను దేవశిల్పి కుమా రుఁడు. వాఁడు యజ్ఞము లందు హవిర్భాగముల నింద్రునికిఁ దెలియ కుండ రాక్షసుల కందించుచుండెను. ఇంద్రుఁ డది కొంతకాలమునకు గ్రహించి వజ్రాయుధం బెత్తి వానిశిరస్సు ఖండించెను. అంతట సురరాజును బ్రహ్మహత్యాపాపము వెంబడించెను. ఇట్లు నూఱు దివ్య వర్షము లాపీడ యింద్రుని బాధించెను. అప్పుడు స్వర్గ మరాజక మయ్యెను. ఒక్క బ్రహ్మహత్యాపాతకుఁడు రాజ్యమం దుండిన నా రాజ్యమం దకాలమరణములు గల్గును. రాజు పాపియైన రాజ్య మున దుర్భిక్షము గల్గును. ఇంద్రుఁడుచేసిన పాపమున వాని పాలితు లకు కూడ నానావిధోపద్రవములు గల్గినవి.

శౌనకుండు సూతు నిట్లడిగెను. నూఱశ్వమేధములు చేసిన యింద్రునికిని యిట్లు పుణ్యవిఘ్నమయ్యే కారణమేమన సూతుం డిట్లనియె. దేవతలేమి దానవులేమి మనుష్యులేమి? సమస్తులకు కర్మమే సుఖదుఃఖహేతువు. గురుధిక్కారము, విశ్వరూపవధయు నింద్రుని మాత్రము కట్టికుడుపవా? పాపమునకుఁ బ్రాయశ్చిత్తము సేసికొన వలెను. దేవతలు తమరాజునకు గల్గిన యీ విపత్తును బృహస్పతి కెఱింగించి యనుగ్రహముచూప సర్థించిరి. అతఁ డింద్రు డొక మడుగులో డాగియుండగా వచ్చి వెలికిరమ్మని బుద్ధిపూర్వకముగాఁ జేసినదానికిఁ బ్రతిక్రియలేదని తెల్పెను.

—: నహుషుడు :—

అంతట నారదుఁడువచ్చి నహుషుఁడను రాజు చంద్రవంశీయుఁడు గలఁడు, అతఁడు నూఱశ్వమేధములు చేసినాఁడు, వానిని స్వర్గరాజ్యమునకుఁ బట్టముగట్టుఁ డనెను. శచీదేవి యీవార్త విని మిక్కిలి దుఃఖించెను. నారదోపదేశముచే నహుషునికి స్వర్గపట్టాభిషేకము జరిగెను. అతఁ డింద్రాసనమునఁ గూరుచుండి పరిపాలన సాగించెను. అంతట వాఁడు శచీదేవినిగూడ యర్ధాసనమునఁ గూర్చుండుమని నిర్బంధించెను. అద్దేవి బృహస్పతితో గురూత్తమ ! వీఁడు నూఱశ్వమేధములు చేసినవాఁడు గాఁడు. ఒక్కటి తక్కువ. నన్నే నిర్బంధింప నెంచెనేని వాఁడు మోసకారివాఁడు గాన వాహనమెక్కి నాదరికి రావలయు ననెను. బృహస్పతి యమ్మాటను నహుషుని కెఱిగింప వాఁడు మదోన్మాదమున బ్రాహ్మణుల చే బల్లకిమోయ నియమించి శచీదేవియంతఃపురము నకుఁ బయనమయ్యెను. వా డల్లు పల్లకియెక్కి అగస్త్యుఁడు మోయు చుండగా గని 'సర్ప సర్ప' 'నడు నడు' అని తోలిన నాయన కినిసి సర్పోభవ = పాము వగుము" అని శపింప వెంటనే వాఁడొక కొండచిలువయై యవనిం గూలిపోయెను. అంతట దేవత లాశ్చర్యపడి నాకమని కీవార్త తెల్పి మఱియొక్కని దేవరాజ్యపతిగాఁ దీసికొని రమ్మని కోరిరి. సురముని యయాతియను చక్రవర్తి నాహ్వానించెను. యయాతియు దేవదూతలతో నమరావతి కేతెంచెను. వచ్చి తాను జేసిన పుణ్యవిశేషములను వర్ణించి చెప్పెను. తన్ను దాఁ బొగడు కొన్నందుల కాతఁ డాక్షణముననే స్వర్గమునుండి భ్రష్టుం డయ్యెను. మఱల స్వర్గరాజ్యమున కరాజకస్థితి తప్పదయ్యెను. దేవర్షిసంఘము మఱల రాజసంపాదనమునఁ జింతాపరవశు లయియుండిరి.

౧౬ అ. శచీదేవి దేవర్షులంగని "మీరెల్లరును బృహస్పతిం బ్రబోధించి గావించుకొని యాతనిచే నా భర్త పాపనిర్ముక్తుఁ డగునట్లు కావింపుఁ" డనిన వారును బృహస్పతిం బురస్కరించుకొని యింద్రుఁడు డాగియున్న సరస్తీరమున కేగిరి. బృహస్పతి బ్రహ్మ

హత్యాపాపమును నాల్గుభాగము లొనరించి యొక్కటి భూదేవి కర్పించెను. ఆమె పాపభయకంపితయైనంత కృష్ణావతారమున నీశ్వరుడు నీ భారము తీర్చునని యనుగ్రహము చూపెను. ఆమీదట రెండవభాగమును చెట్ల కిచ్చి మీరు తలచుగా ఖండింపఁబడుచుండురు. ఆ రూపమున మీ పాపము పల్చనగుననియె. మూడవ భాగము నవ్వాల నుదకముల కిచ్చి మీకు సర్వజీవుల పాపములను హరింపఁగల శక్తి గలుగుంగాక! మీ రీ పాపభాగము భరింపుఁడనియె. పిమ్మట స్త్రీలను బిల్చి నాల్గవభాగము తీసికొనుడనెను. వారు నంగీకరింపకున్న కామవృత్తిరూపమున మీకది సత్ఫలము నిచ్చుగాకయని తెలిపి యది వారికిచ్చెను. ఇట్లు నాల్గుగా విభక్తయయి బ్రహ్మహత్య తొలంగగా నిందు్రఁడు నిర్మలుఁడయ్యెను. స్వర్గరాజ్య మాతని రాచరికముచే మఱల స్వస్థతగాంచెను.

-: వృత్రాసురవధ :-

అదిచూచి త్వష్టృప్రజాపతి చింతించి బ్రహ్మంగూర్చి తపమాచరించి యింద్రశత్రువగు వృత్తాసురుని గొడుకుగాఁ బడసెను. వాఁడు సర్వాలోకములను గడగడలాడించెను. దేవతలు బ్రహ్మకు విన్నవించిరి. బ్రహ్మ వానివధకుఁ బ్రయత్నింపుఁడనియె. సురలు "ప్రభూ! మా యాయుధము లన్నింటిని యింద్రుఁడు బ్రహ్మహత్యావశుఁడై పాగినప్పుడు దధీచి యాశ్రమమున నుంచితి మనిరి. బ్రహ్మ వానిం దెండన వారేగి దధీచినడిగిన నతఁడు నా కాసంగతి తెలియదనెను. అంతట వారు బ్రహ్మపంపున నతని వెన్నెముకను యాచించిరి. కాని యింద్రుడిన్న బ్రహ్మహత్యలు చేయజాలనని గోలపెట్టెను. బ్రహ్మవిని యర్థశాస్త్రానుసారము "ఆతతాయియై యెదురు వచ్చిన బ్రాహ్మణుఁనైనను జంపవలెను" అని తెలిపెను. ఇంద్రుఁడంగీకరింపఁడయ్యెను. బ్రహ్మ తుదకుఁబోయి దధీచిని యాచించి వెన్నెముక తెచ్చుకొనుమని యుపదేశించెను. ఇంద్రుఁ దట్లుపోయి యాచించి మహాదాతయగు దధీచివలన వెన్నెముక తెచ్చుకొనెను.

దేవకార్యార్థము వెన్నెముక నిచ్చి శరీరము విడిచి దధీచి యపునరా వృత్తి బ్రహ్మలోకము నందెను.

౧౭ అ. అట్లు శరీరత్యాగముచేసిన దధీచింగని యింద్రుఁడు మిగుల పరితపించి సురభిం బిలిచి యాతని శరీరమును నాకుమని కోరెను. ఆమె యట్లొనర్చిన మాంసమంతయుఁ దొలంగిన నయ్యెముకల నస్త్రములుగా నమరులు గ్రహించిరి. వాని నరములు పాశములయ్యెను. వాని వెన్నెముకయే వజ్రము, శిరస్సు బ్రహ్మశిరోనామకాస్త్రమయ్యెను. దధీచిభార్య సువర్చయను నామె స్వార్థపరులయిన దేవతలు తన భర్తకుఁజేసిన ద్రోహముగని కోపించి "ఓరీ! సురలారా! మీ రప్రయోజకులు క్రూరులు స్వకార్యపరులు కాన మీకు సంతానము లేకుండుగాక!" అని శపించెను. శపించి తన కడుపు చీల్చుకొని రావిచెట్టుమొదటఁ బ్రవేశించెను. అంతట నామె జఠరగోళమునుండి రుద్రావతారమగు పిప్పలాదుఁడను మహా తేజస్వి యుదయించెను. ఆ శిశువుఁజూచి తల్లి చిఱునవ్వునవ్వి "ఓయీ! నీ వీ యశ్వత్థమూలమునఁ జిరకాలముండుము. నీవు సర్వులకు నభీష్టముల ననుగ్రహింపుము" అని యా మహాసాధ్వి పరమసమాధిఁ బూని భర్తతో సహగమనము చేసెను. అవ్వల నింద్రాదు లా యాయుధములంబూని గురుపురస్కారముగ నేగి వృత్రాసురుతోఁ దలపడిరి. ఆయుద్ధమున వృత్రాసురపక్షమున నముచి డీకొనగా నింద్రుఁడు వజ్రాయుధమువైచి కొట్టగా వాని రోమమొకటియేని యూడదయ్యె. తుద కాకాశవాణి తెల్పగా సముద్రపు నురుగు నాయుధముగా నుపయోగించి యింద్రుఁడు వానిని సంహరించెను. ఇయ్యద్భుతము గని నిర్జరులు మిగుల హర్షము పొందిరి. అవ్వల వృత్రాసురుఁడు యుద్ధమునకు వచ్చెను. వానిఁగని దిక్పాలురు గడగడలాడిపోయిరి. బృహస్పతి "కార్తికశుద్ధ త్రయోదశి శనివారమునఁ గలిసి వచ్చెనేని యా శనిత్రయోదశియందు బ్రదోషమున శివలింగార్చన మాచరింతువేని నీవు వీనిం జయింతు" వనెను. మఱియు గ్రామమున నున్న లింగముకంటె గ్రామము వెలుపలనున్న శివలింగము నూఱు

రెట్లును, గ్రామము వెలుపలిదానికంటె నరణ్యలింగమును, అరణ్య కముకంటెఁ బర్వతాగ్రమున నున్నదియు నూఱురెట్లధికఫలము నిచ్చును. పర్వతాగ్రమందలి దానికంటెఁ తపోవనమందలి లింగము పదివేలరెట్లు మహిమగలది. తీర్థములన్నిటికంటె గంగాతీర్థ ముత్త మము. దీపము లన్నిటికంటె ముప్పదిరెండు దీపముల మాల బహు ప్రభావ సంపన్నము. మఱియు నీక్రింది నూఱు శివనామములచేఁ బూజింపవలయును.

—: శివశతనామస్తోత్రము :—

నమోరుద్రాయ భీమాయ నీలకంఠాయ వేధసే
కపర్దినే సురేశాయ వ్యోమకేశాయ వై నమః
వృషభధ్వజాయ సోమాయ నీలకంఠాయవై నమః
దిగంబరాయ భర్గాయ ఉమాకాంత కపర్దినే.
తపోమయాయ నాభిష్టాయ శిపివిష్టాయవై నమః
వ్యాలక్రియాయ వ్యాలాయ వ్యాలానాంపతయే నమః
మహీధరాయ వ్యాఘ్రాయ పశూనాంపతయే నమః
త్రిపురాంతక సింహాయ భార్గవాగ్ర గవాయచ
మీనాయ మీననాథాయ సిద్ధాయ పరమేష్ఠినే
కామాంతకాయ బుద్ధాయ బుద్ధీనాంపతయే నమః
కపోతాయ విశిష్టాయ శిష్టాయ పరమాత్మనే
వేదాయ వేదబీజాయ వేదనగుహ్యాయవై నమః
దీర్ఘాయ దీర్ఘ దీర్ఘాయ దీర్ఘదీర్ఘాయ మహాయచ
నమోజగత్ప్రతిష్ఠాయ వ్యోమరూపాయ వై నమః
గజాసురవినాశాయ హ్యంధకాసుర భేదినే
నీలలోహిత శుక్లాయ చండముండ ప్రియాయచ
భక్తిప్రియాయ దేవాయ జ్ఞానజ్ఞానావ్యయాయచ
మహేశాయ నమస్తుభ్యం మహాదేవ వరాయచ

త్రినేత్రాయ త్రివేదాయ వేదాంగాయ నమోనమః
అర్థాయ అర్థరూపాయ పరమార్థాయవై నమః
విశ్వరూపాయ విశ్వాయ విశ్వనాథాయవై నమః
శంకరాయ చ కాలాయ కాలావయవ రూపిణే
అరూపాయచ సూక్ష్మాయ సూక్ష్మసూక్ష్మాయవై నమః
శ్మశానవాసినే తుభ్యం నమస్తే కృత్తివాససే
శశాంకశేఖరాయైవ రుద్ర విశ్వాశ్రయాయచ
దుర్గాయ దుర్గసాశాయ దుర్గావయవ సాక్షిణే
లింగరూపాయ లింగాయ లింగానాం పతయే నమః
నమః ప్రణవరూపాయ ప్రణవార్థాయవై నమః
నమోనమః కారణ కారణాయ తే
మృత్యుంజయాయాత్మ భవస్వరూపిణే
త్రియంబకాయాసితకంఠభర్గ తే
గౌరీపతే మంగళ హేతవే నమః.

ఈ నామములు జపించుచుఁ ప్రదక్షిణపూజానమస్కారాదులు చేసిన సర్వార్థసిద్ధి జయము గల్గును. ఇది జపింపుమని వెండియు బృహస్పతి యిందున్న కిట్లనియె.

-: వృత్రాసురుని పూర్వజన్మ వృత్తాంతము :-

వృత్రుఁడు మున్ను గంధమాదనమున చిత్రరథుని వనమగు చైత్రరథమున శివుని బూజించి ప్రపన్ననిం జేసికొనెను. శివు ననుగ్రహమున నొక దివ్య విమానముంగూడఁ బడసెను. ఒకప్పుడు దేవీసహితుడై శంకరుఁడు కైలాసమున సభ తీర్చియుండగాఁ జూచి వీఁడు నర్ధాంగమున భార్యం దాల్చినాఁడు. స్త్రీవశుఁడై శంకరుఁడు సామాన్యముగ మనబోంట్లకంటె విలాసియై యున్నాఁడని యపహసించెను. ఉమ వాని ప్రసంగమువిని సిగ్గువడి శంకరునిగూడ పరిహ

సించుచున్నావా ? త్వరలో నీ ఫలము ననుభవింతువు లెమ్మన వాఁడు వెంటనే స్వర్గభ్రష్టుఁడయ్యెను. అసురయోనిం జన్మించెను. కావున నీ శివభక్తుఁడై పిమ్మట శివశాపహతుండైన వానిని నీవు శివార్చన చేసికొనికాని సంహరింపలేవన నిందుఁడు పోడశోపచార విధులచే శనిత్రయోదశీప్రదోష పూజ గావించి వృత్రునితోఁ బోరెను. కాని యేమియు చేయకలేకపోయెను. తుదకొకనాడు వృత్రాసురుఁడు నర్మదానదీతీరమున శనిత్రయోదశీవ్రతము సేసి ప్రదోషసమయమున సరిగా నిద్రపోయెను. ఇంద్రుఁడు నక్కడనే శివార్చన చేసికొని యంతరము వేచియున్నవాఁడు కావున ప్రదోష నిద్రచేఁ బుణ్యమువాసిన వృత్రుని జయింపఁబోయెను. వృత్రుఁడు త్రిశూలధారియై యుద్ధమునకు వచ్చి నోరు తెఱచి వజ్రాయుధముతోఁ గిరీటముతోఁగూడ యింద్రునిమింగి నాట్యము సేసెను. గర్జించెను. అంతట హాహాకారములు చెలరేగెను. లోకమునఁ జీకటు లావరించెను. బ్రహ్మ విని మిక్కిలి పరితపించెను. శివుని వినుతించెను. అంతట నాకాశవాణి యిట్లనియె. ఇంద్రుఁడు శివపూజసేసి నిర్మాల్యమును పీఠమును నీడగాపడిన దేవాలయమును ప్రదక్షిణము చేయునపుడు పీఠమును దాటిపోయినాడు. చండుఁడను గణనాయకుఁ డది సహింపఁడు" అని వెండియు దేవత లడుగగా నాకాశవాణి కరవీరము అర్కపుష్పము బృహతి దుత్తూరము శతపత్రము ఆరగ్వధము పున్నాగము వకులము నాగకేసరము బ్రధ్నోత్పలము (సూర్యునిచే వికసించుకమలము) కదంబము (కడిమి) నుంద్రారము ననునవి త్రికాలమందు శివపూజకుఁ బనికివచ్చును. జాజి మల్లి మోగరకము నీలము కుటజము కర్ణికారము కౌసుమ్భము రక్తపద్మము మధ్యాహ్న పూజార్హములు. చంపకము మూడుకాలములందును నుత్తమము. రాత్రి మోగరకములు ప్రశస్తములు. నందికినడుమగాగాని పీఠకమునకు నడుమగాని ప్రదక్షిణముగాఁ బోగూడదు. మహోద్రవిధానమున నర్చించిన నీ దోషమువాసి యింద్రుఁడు బయటపడునని యె. దేవత లట్లొనరించిరి. వెంటనే యింద్రుడు వృత్రునిముఖమునుండి వెలువడి

వచ్చెను. శచీదేవితోఁగలిసి హర్షించెను. వృత్రాసురుని శరీర మక్కడనే కూలిపోయెను. అక్కడనే గంగా యమునాసంగమమున బ్రహ్మహత్యయు వచ్చిపడెను. మలమనఁగా పాపము. అది యీ రీతిగ నెక్కువయయిపడుటచే నా ప్రదేశము మాలవమనఁబడెను. ఇట్లారు మాసములకు వృత్రాసురుని శిరస్సుకూలెను. శచీపతి యిట్లు జయ మంది యింద్రాసన మధిష్ఠించెను. భృగు ప్రబోధముచేఁ బాతాళవాసు లగు బలిప్రముఖులగు దానవు లదివిని యింద్రునిపై దండెత్తివచ్చిరి. ఇంద్రుడు బెదరిపోయెను.

(౧౮ అ.) బృహస్పతి యాలోచనముంగొని యింద్రుఁడు నెమలియై యముఁడు కాకియై కుబేరుఁడు ముంగిసయై అగ్ని పారవురమై మహేశ్వరుఁడు కప్పయై నిర్ఋతి పావురమై వరుణుఁడు కపింజల పక్షియై వాయువు పారావతమై నలుదెసల కెగిరిపోయిరి. అదితి భర్త యగు కశ్యపుని శరణొందిన నాతఁడు భాద్రపద దశమినా డుపవాస ముండి విష్ణువ్రతము సేయమనెను. అదితి యథోక్తముగా వ్రతమాచ రింప వామనావతారుఁడై హరి యామె కుదయించెను. ఋషుల కీ సందర్భమున బలిదానమహిమ వర్ణించుచు నతని పూర్వ వృత్తాంత మిట్లు చెప్పందొడంగెను.

—: బలి పూర్వ జన్మ వృత్తాంత ము :—

ఒక జూదరి మున్ను జారుఁడై యొకానొక విలాసినికొఱకు గంధ పుష్పాదులం గొంపోవుచు దారిలో జారిపడెను. ఆ పడినక్షణ మున వానికిఁ బూర్వసంస్కారముచేఁ దలవనితలంపుగా నీ గంధము పుష్పములు శివున కర్పింపఁబడినవిఁ పోనిమ్మను మూహకల్గెను. ఆయూహచే వాని కింద్రపదవి మూడుఘటికలకాల మీశ్వరునిచే ననుగ్రహింపబడెను. ఇంద్రుఁడు సింహాసనమునుండి తొలగింపఁ బడెను. నారదుం డచ్చటికివచ్చి వీనికి శచీదేవి నొసంగుఁడని దేవ తల కాజ్ఞయిచ్చెను. కాని యాజూదరి నాకేమి శచీదేవి నిచ్చుట యేమి? మాటకుఁగూడ యనరాదు. అని వారించి అగస్త్యుని కైరా

వతమును, విశ్వామిత్రున కుచ్చైశ్రవమును, వశిష్ఠునికిఁ గామధేనువును గాలవునకుఁ జింతామణిని, కౌండిన్యునకుఁ గల్పవృక్షమును నొసంగి వివిధరత్నములను ఋషులకు దానముచేసెను. శివభక్తుఁడగు నాతఁడు శివప్రీతిగా మూడుగడియలమాత్ర మింద్రపదవిలో నుండి మహా దానము లాచరించి యింద్రున కాస్థానము నిచ్చివేసెను. ఇంద్రుఁడు వచ్చి శచీదేవియెడ శంకితుఁడై నీవు జూదరిం గూడితి వని నిందించెను. ఆమె జరిగిన వృత్తాంత మెఱిఁగించెను. ఇంద్రుఁడు వాని యోగ్యతయు వాని దాతృత్వము విని సిగ్గుపడి బృహస్పతింగని, ఐరావతాది స్వర్గసామగ్రి కనిపించుటలే దేమయ్యెనని యడిగిన నతఁడవి ఋషులకు దానముచేయబడెనని విన్నవించెను. అంతట నింద్రుఁడు యమనగరమగు సంయమని కేగి యమునితో "నీవెవ్వానినో పంపి నాపదవి నాక్రమింపఁజేసితివి. వాఁడు నా సర్వస్వము దానముచేసి నారాజ్యమును నాశనముచేసి మూఁడు గడియలలో వచ్చి మరల యిక్కడ కూరుచున్నాఁడు. వానిని బిలిపించి వానిచే నావస్తువులు నాకు రప్పింపుమనెను. యముఁడంతట వానిని బిలిచి 'ఓరీ! భోగార్థముగా నీకు స్వర్గమివ్వగా నది దానముచేసి వచ్చితివా? అది పరద్రవ్యాపహరణ మగును. దానికి నీవు నరక మనుభవింపవలసి యుండును' అనెను. ఆజూదరి స్వామీ! నాకేమియుం దెలియదు. స్వర్గమునకు నన్ను స్వామి వని పంపితివి. నాకిచ్చట నెంతకాలము స్వామ్యమున్నదో యంతలోనే దానము చేసికొంటిని. దానమును మించిన పుణ్యము లేదని పెద్దలన్నారు. అన యముఁడు 'ఓరీ మూర్ఖా! దానమనునది భూమియందుఁ బ్రశస్తము. స్వర్గము దానములు చేయుచోటుగాదు. అది కేవలము భోగభూమి మాత్రమే. కర్మభూమి భూలోకమే కాన నేను బాపులకు శాసకుఁడను.' అని బెదరించి చిత్రగుప్తుని బిల్చి వీనిని నరకమున కంపుమని యాజ్ఞాపించెను.

చిత్రగుప్తుఁడు ధర్మచక్రవర్తి మాటలకు నవ్వి 'ఇతనికి నరకమున కవకాశములేదు. అగస్త్యాదులకు గజదానాదులు చేసినాఁడు. అదికూడ శివసమర్పణముగాఁ జేసెను. అది యక్షయపుణ్యమును

గూర్చినది. వీఁడెన్ని పాపములు చేసెనో యన్నియు భస్మమై పోయినవి.' అనిన ధర్మప్రభువు తలవంచుకొని యింద్రునితో "నీ వశ్వమేధములు నూరుచేసి స్వర్గము సంపాదించితివి. ఇతఁ డేమియు లేకయే పుణ్యలోకములను గొల్లగొట్టినాఁడు. నీ కైరావతాదులు కావలెనన్న నగస్త్యాదుల పాదములమీఁదబడి యడిగికొని తెచ్చుకొనుము" అనిన నింద్రుఁడు వివేకముచెడి సిగ్గువడి యాయా ఋషులకడకేగి యవి తెచ్చికొనెను. ఆ జూదరియే మఱుజన్మయందు బలిగా నవతరించి నాఁడు. క్రిందటిజన్మలో జూదరికిఁ దల్లియైన సురుచియే యిందు వృషపర్వుని కూతురై విరోచనుని భార్యయై బలికిఁ దల్లియైనది. బలితండ్రియగు విరోచనుఁడుకూడ మహాదాత. బ్రాహ్మణవృద్ధుఁడై యింద్రుఁ డేతెంచి యడుగగా శిరస్సు దానము చేసినవాఁడు. ప్రహ్లాదుని కుమారుఁడు కావున నతనియం దీ లక్షణములు సహజసిద్ధములు. అట్టి దానవీరునికి బలి చనిపోయినతరువాత నతఁడు గల్గినాఁడు. ఇతని తల్లి పతివ్రత గావున సహగమనము చేసినది. బలి తీవ్రతపము సేసి దిక్పాలత్వము సాధించినవాఁడు. బలి గురూపదేశముపొంది భూలోకమున నూరశ్వమేధములు చేయుటకుఁ బాతాళమునుండి వచ్చెను. ఆవల వామనావతారముదాల్చి విష్ణువటకువచ్చి మూఁడడుగుల భూమిని దానముగాఁగొని యాతనిని పాతాళమునకంపి యింద్ర రాజ్య సంరక్షణము చేసెను. (౧౯ అ. కథ ప్రసిద్ధము)

—: (౨౦ అ.) భవాని అవతారము :—

మహర్షులు సూతు నిట్లు ప్రశ్నించిరి. బ్రహ్మ విష్ణు రుద్రులు సగుణ మూర్తులని తెల్పితివి. లింగరూపియగు నీశ్వరుండు నిర్గుణుండెట్లగును? సత్త్వరజస్తమోగుణాత్మకమయిన చరాచర ప్రపంచము కొంచెమైనను బెద్దదైనను మాయామయమే. పరిదృశ్యమాన మయిన యీజగత్తు వినశ్వరము. కృత్రిమము. ఇట్టి లోకము లింగమునగాక భాసింపదు. (లింగములనగా చిహ్నములు. నామరూపా

దులే యవి. అట్టి నామరూపాది లింగములను విడిచి జగత్తు భాసిం పనే భాసింపదని తాత్పర్యము) అట్టి లింగమే యీశ్వరరూప మగు నేని యట్టి యీశ్వరుడు నిర్గుణుం డెట్లగును? నిర్గుణుడు కానప్పు డతడు సగుణులయిన త్రిమూర్తులకంటె నతీతు డెట్లగును? ఇది మాకు బోధపడుటలేదు. ఈ సంశయము వారింప నీకంటె నెవ్వరు లేరన సూతుండు మున్ను సరిగా నిదే ప్రశ్న మడిగిన శుకకుమారునకు వ్యాస భగవాను లిట్లనిరి.

వత్సా! శుకా! నందీశ్వరుండు మున్నగస్త్యు నడుగగా నాతడు "నిర్గుణము నిరంజనము నిత్యము నగు పరమాత్మతత్త్వము లింగస్వరూపము. నిర్గుణయగు పరాశక్తి శాశ్వతి. ఆమెచేతనే యీ దృశ్యప్రపంచము గుణత్రయ విభావిత మగుచున్నది. ఈవిశ్వము వినశ్వరము. ప్రకృతితోగూడ గుణత్రయము విలయమందును. దేనియం దది లయమగునో యది "లింగము" అను పదముచే నిర్వ చింపబడు చున్నది. అట్టి లయస్థానమగు లింగము నిర్గుణముకాక మఱేమగును? అట్టి నిర్గుణమయిన వస్తువు కాక మఱియెయ్యది శాశ్వతసుఖ మీయగలదు? అట్టి సుఖకరమయిన వస్తువు కావుననే "శంకరు"డని మనీషు లాతత్త్వమును నిర్వచించిరి. అతడే సర్వుడు. సర్వాశ్రయుడును. 'శం' అనగా సుఖము. దానికి భు = సంభవ స్థానముగాన శంభువని సచ్చిదానందరూపమగు పరమాత్మతత్వమే పేర్కొనబడుచున్నది. ఇట్లీశ్వరవాచకములయిన పదములన్నియు నా బ్రహ్మవాచకములే. అట్టి శంభునిచేతనే యీ జగమ్మంతయు నావృతమైనది. అన విని ఋషులు దాక్షాయణి యగ్నిప్రవేశ మొన రించి యంతర్ధానమైన యనంతర మామెయెక్కడ నవతరించెనో పరమేశ్వరునితో నప్పరాశక్తి యెప్పుడు మరల కలిసికొన్నదో తెలుపుమన సూతుం డిట్లనియె.

యోగాగ్ని నట్లాహుతియై దాక్షాయణి సనినతరువాత శివుడు మూలవిద్యారూపిణియైన శక్తి నెడబాసి లీలాగృహీతశరీరుండై భృంగి ప్రముఖ బహుకోటిప్రమథగణపరివృతుండై తీవ్రతప మొనరించెను.

ఆలోన నవిద్యచే బెక్కు–మందిదైత్యులు జనించిరి. నివాతకవచులు గనరాక్షసులు నను నసేకులగు దానవు లింద్రోపద్రవకారకులయి పుట్టిరి. అందు బలిని విష్ణువు నిగ్రహించెను. నముచికుమారుఁడు తారకుఁడు తపస్సుచేసి జరామరణములు లేనట్లును వరమిమ్మని కోరెను. పుట్టినవానికి జావు నిక్క–ము. నీవు పుట్టితివి కాన నమరత్వము లేదనియె. అట్లైని యజయ్యత్వము నిమ్మనియె. పరమేష్ఠి బాలునిచేఁ దప్ప మరి యెవ్వరిచేతను నీవు జయింపబడవని వరమిచ్చెను. ఇట్లు వరమంది తారకుఁడు దేవతలను యుద్ధమునకు రమ్మని పిలిచెను. వారు ముచుకుందు నాశ్రయించి వానిని జయించిరి. అట్ల పెక్కు–మారులు జరిగెను. తుదకు వేల్పులు బ్రహ్మను శరణందిరి. అత్తఱి నాకాశవాణి శివునికిఁ గుమారుఁడైన వాఁడు పేనిని సంహరింపగల డనియె. అమరు లది విని హిమవంతుని సన్నిధికేగి నీవు కన్యం గనవలయునని యర్థించిరి. అతఁడు భార్య యగు మేనతో బ్రస్తావించెను. ఆమె నవ్వి కన్య దలిదండ్రులకు దుఃఖకారిణి. నీవు విమర్శించి మఱి యుచిత మొనరింపుమనియె. గిరిరాజు మేధాశాలికావున బరోపకార ముత్తమధర్మ మని బోధింప నాదేవి తన గర్భమున మహావిద్య మహామాయ మహామేధాస్వరూపిణి రుద్రకాళి అంబ సతి దాక్షాయణి పర యను నామములచే బిలువనగు జగన్మంగళను గర్భమున ధరించెను. ఒక శుభముహూర్తమున 'గిరిజ' యనుపేర నయ్యంబ యవతరించెను. అత్తఱి సిద్ధచారణ గంధర్వ ప్రముఖదేవగణము లానందించిరి. అసురులు భయమందిరి.

ముందట దేవదుందుభులు ప్రేమోసెను నాట్యముసేసె నప్సరో
బృందము దేవగానములు వీనుల విందొనరించె దిక్కులం
దెందును దెల్వితోచె గడియించెఁ జరాచర భూతసంఘ మా
నంద ముమామహోదయమునన్ ద్రిదశాభ్యుదయోదయమ్మునన్.

(అధ్యా. ౨౧.) పార్వతి తపస్సు

గిరిజ యెనివిదిసంవత్సరముల యీడున నుండగ హిమవంతు డాబాలికతో హిమవద్గోణియందు దపసునందున్న మహేశ్వరు చరణ పల్లవంబుల దర్శించు కుతూహలమున నేగెను. నంది యతనిని శివ సన్నిధి కేగకుండ వారించెను. తృణమూగి మఱల విన్నపమునేయ నంది విన్నపమాలించి శంకరుడు గిరిపతికి దర్శన మనుగ్రహించెను.

సకలవిభుండునై తపము సల్పు హరున్ బరు జంద్రమఃకలా
శకల విభూషణుం శ్రుతివచస్సముదీరణు జూచె నంత ని
ర్వికల చిదాత్మ దర్పణ పరిస్ఫురదాత్మపదాభిధేయు భా
వుకవిమలాంతరంగపరబోధవిధేయు నగేంద్రుఁ డయ్యెడన్.

అట్లుచూచి శిరమ్మ వంచి మ్రొక్కి జకదేకమంగళముగ 'నా కన్నియతో నీ దర్శనమున కనవరతము వచ్చెద నందుల కనుజ్ఞ యిమ్మన నమ్మునివేషధారి జడదారి నీవొక్కడవ రమ్మ. నీకూతు రుం గొని రావలదనియె. గౌరి యంతట హసించి శంభునితో తప శ్శక్తితోగూడి యున్నవాడవేకద! ఈ తపస్సు చేయవలయునను బుద్ధి నీకేల గల్గినది? నీ వెవ్వడవు. సూక్ష్మయగు ప్రకృతి యెవ్వ రె? కొంచెము విమర్శింపుము' అన శంకరుడు "పరమోత్తమమైన తపస్సుచేతనే ప్రకృతిని నశింపజేయుదును. ప్రకృతి విరహితుండనై నేనుండెద. సిద్ధులు ప్రకృతిసంగ్రహము సేయరాదు" అనియె. హైమవతి నీవు ప్రకృతినెన్నడును దాట లేవు. దాటితినో యది ప్రకృతి కానేకాదు. ఏది విందు వేదితినెద వేమిచూచెద వది యెల్ల ప్రకృతి కార్యమే. ఏల వృథా వాగ్వాదము? ప్రకృతి కతీతుడ వగుదువేని యిక దపము సేయుటెందులకు? ఇదిగో యిప్పు డీ హిమగిరిపై నీవు ప్రకృతితో గలిసికొన్నావు. నీ వది యెఱుంగనే యెఱుగవు. ప్రకృతి నతిక్రమించితివేని నీవిక భయపడవలసిన దేమున్నది? అన నల్లన నవ్వి యా దేవుండు "బాలా! పతిదినము నాసేవ లొనరింపుము" నే నీగిరివీడ తపమ్మొనరింతు" ననుమతింపుమన హిమవంతుండు

సర్వజగత్తు నీ యదియ, నే నల్పుడను నీకేమి యీయగలను ? అన శంకరు డనుగ్రహముసూపి యనిచెను. అవ్వల నయ్యిద్దరు నరు దెంచి యమ్మహాదేవు నర్చించుచుండిరి. కాని యం దెట్టి సాఫల్యము గనిపింపకున్న నమరులు చింతాక్రాంతులై బృహస్పతి యాలోచన మనుసరించి శచీపతి మన్మథుని రావించెను. మదను డరుదెంచి దేవేశ ! నా కర్తవ్యమేమి ? యానతిమ్మన్న, నా శక్తి శక్తిపుత్రుం డగు పరాశరుండు మొదలుగా మునులెల్లరు నెఱుంగుదురు. నాకు బలశాలి యగు క్రోధుడు బంధువు. మేమిర్వురముం గూడి బ్రహ్మాది స్తంబ పర్యంతమైన యీ చరాచరప్రపంచమును గర్భగించి నీరు గావింప గల మనెను. దేవత లతని యుత్సాహము నినుమడింపజేయుచు పార్వతితో నీవు సని శంభుని మోహింపజేయవలయు నన, రంభ మేనక యూర్వశి తిలోత్తమ పుంజికస్థలి సుమ్లోచ మిశ్రకేశి మొదలగు నమర సుందరీమణులతో వసంతునితో సఖీజన పరివృత మైన గిరికన్యతో జంపకాశోక కదంబ నీప ప్రియాళు పనస ప్రముఖ తరుషండ మండితమును ద్రాక్షాప్రముఖ లతావితాన సముపేతమును కుంద మందార కేతకీ ప్రముఖ సుందర కుసుమ పరిమళితంబును భ్రమరకుల గీతికా సంకులమ్మనయిన శివ తపోవనమును బంచశరుండు దరిసిన హితాత్సంభవమ్మగు నవ్వైభవమ్మ్మంగని నందీశ్వరుం డిది సురాసురు లెవ్వరో చేసిన సంఘటనమని భావించుచుండెను. సుర నాయకు ననుమతి నట్లు సుమసాయకుండు చెఱకువిల్లుపూని యట జేరి యొక దేవదారు తరుచ్ఛాయనుండి పద్మాసనమున నున్న గంగా ధరుని నీలతమాలకంధరుని కర్పూరగౌరుని గపర్దిని చంద్రకలా శేఖరు భుజంగాంకితగాత్రు పంచాననుని సింహవిక్రముని దురాసదు దీప్తిమంతు నుగ్రు నవ్యగ్రుం గని శరమ్మ్మువిడువ నల్లంతలో నెచ్చెలు లతోగూడి సదాశివ సమారాధన మొన్మనరించు వేడుక గనకకుసుమ మాలికగొని దరస్మితమధురాననయునయై సకల జగజ్జననియగు సర్వ మంగళ మంగళాయతనుండగు భువనసుందరు సుందరేశ్వరుం దిలకిం చుచు నెట్టయెదుట నిలువబడియె. తుంటవిల్కాని మోహనబాణము

మనమ్మున నుచ్చి గ్రుచ్చికొన శంభుండు కనులు తెఱచిన దేతడవుగ ముందఱ పాల్కడలి శశికళం గన్న తెఱంగున చారుప్రసన్న వదనయు బింబోష్ఠియు దరహాసరుచిరనయనయు ప్రసన్నముఖయు విశ్వ మోహనమోహనయు సత్త్వరజస్తమోగుణశబలితంబుగ బ్రహ్మా దులంగూడి సకలజగదుత్పత్తిపాలన వినాశముల నొనరించు నాది కర్తృ చైతన్యస్వరూపిణి సకల మంగళ మగళాకారయగు గౌరిం దర్శించి దేవదేవుండు మోహవశుండయ్యె. ఆక్షణమ నిటలేక్షణుం డీవికారమునకు గారణమ్మేమని నలుదెసలు పరికింప దక్షిణదిశ చక్రీ కృత చాపుండై వెండియు నొక్క బాణమ్ము ననుసంధింప సంభ మించు కందర్పుండు గోచరించిన నించిన రోషమ్మున మూడవకన్ను దెఱచిచూచిన నప్పుడ భయంకరజ్వాల్లాభీలమ్ముగ నఖిలభూతమ్ములు హాహాకార మొన్మినరింప నమ్మక్కంటి కంటిమంటల కెరయై స్మరుండు పొలిసి భస్మావశేషితుండయ్యె. అప్పుడు దేవతలు దేవదేవు వరదుం డవు గమ్మ. గిరికన్యకుం దోడయి యరుదెంచి యీ యించువిల్కాడు మసియయ్యె. ఇది సురలకార్యంబు. తారకాసురునిచే మేము పీడి తుల్మై నిన్ను జగద్బంధు శరణొందెదము. మన్మథుని బునరుజ్జీవింప జేసి నీవీ కళ్యాణి పాణిగ్రహణంబుసేసిన నామెయందు తారకాసుర సంహారకమ్ముగు దివ్యతేజ మ్మొదయింపగలదు. దాన మాకు స్వాస్థ్యమ్ము గలుగు ననుగ్రహింపవే యని యర్థించిరి. హరుండు కామము సర్వమూలము. దానిచే నింద్రాదులు కామవశులై పద భ్రష్టులైరి. వీడెల్లరకు నరకకారణము. దుఃఖరూపియని నావచనమ్ము గ్రహింపుడు. ఇట్టి పాపిని నేను బ్రతికింపను. దాన నెల్లజగమ్ము కామక్రోధ శూన్యమ్మయి సకలభద్రమ్ము లందగల్గుననియె. వేల్పులు వెండియు నయ్యీశ్వరునితో "శంకరా! నీవేది పల్కితి వది మాకు శ్రేయస్కరమ్ము. అయిన నొక్కించుక విన్నవించెదము. కామక్రోధ ములచేతనే యీసృష్టియగుచున్నది. పుష్టినందుచున్నది. ఉపసంహృత మగుచున్నది. ధర్మాది పురుషార్థముల కన్నిటికి నైక్యము కామము చేతనే కల్గును. ఆబ్రహ్మస్థావరమ్మయిన జగత్తు సంఘటితమగుట

కామునిచేతనే. కాపున కామోజ్జీవనముసేయక తప్పదని ఋషులు విన్నవించిరి. స్తుతించిరి. కాని సదాశివుండు వృషభవాహనమ్మధిష్ఠించి యచ్చోటినుండి యప్పుడ యంతర్ధానమందె.

అంతట గౌరి తనదుర్దశకు విలపించి విమర్శించుచున్నతఱి రతీదేవి యామె నోదార్చి తపమ్మ్నాచే నాస్వామిం బ్రతికించుకొనియెద నని తపోనియమమ్మ్నున నుండె. ఒకప్పుడు నారదుడు బ్రహ్మచారియై యట కేతెంచి యనుపమ రూపలావణ్యవై యిట్లు ఘోరతపమ్మ్నున ర్తువు. నీవెవ్వతవన రతి "నీవు నారదుడవు. నాకు దెలియును. నీవు వట్టి బాలుడవు. స్వరూపగోపనము చేసికొనరాదు. నీవచ్చినదారిం బొమ్మ్న. బ్రహ్మచారివి నీకేల మాగొడవలు. పరస్త్రీ కాముకులు నీచులు దుఃఖితులు నకర్మపరులు స్తబ్ధులు నగువారియెడ నీప్రభావము చూపు"మనిన విని నారదుండు శంబరాసురుని దరికేగి "మన్మథుడు శివకోపాగ్నికి గురియై నశించె నాతని యింతిం జగదేకసుందరిం దెచ్చి కొ"మ్మ్నని పంపెను. వాడు నప్పుడపోయి రతీదేవి చేయి పట్టుకొన బోగా నామె నన్నుదాకిన దగ్ధుడవయ్యేద వనెను. వాడును బెదరక బలాత్కరించి యింటికి గొనిపోయె. మాయావతియను పేర నామెం దనయింట వంటగత్తెలమ్మాది యధికారిణిగా నియోగించెను. శివానుగ్రహముచే నవ్వల నుజ్జీవితుండై మదనుండు వాని మదమడంచి రతీదేవితో బునస్సమాగమమందెను.

తన కనులముం దట్లు మన్మథుండు దగ్ధుండగుటకు భార్వతి పరితపించి పరమతపోనిష్ఠం బూని యక్కడనేయుండెను. తండ్రియుం దల్లియగు మేనయు నెంతవలదన్నను వినిపించుకొనదయ్యె. మఱియు నాకై యిచ్చటఁ గుసుమాయుధుండు గూలిపోయెగదా! ఇచ్చటికే శివుని నేను రప్పించెదగాక! అంతదనుక నేను గృహమ్మ్నకురాను. ఇచ్చటన నే నమ్మ్రదనారిని వరించెద. రుద్రుని రుద్రత్వమును నేన హరించెదనని మేనకు బదులుపలికెను. అట్లని సుకుమారమగు రూపముంబాసి యుగ్రునిగూర్చి మహోగ్రతపంబూనిన నయ్యింతిని జయ విజయ మాధవి సులోచన సుశ్రుత శ్రుత శుకి ప్రమ్లోచ శ్యామ

చిత్రాంగి అనుణి స్వధ యను చెలిక త్తె లనుసరించి సేవించిరి. ఎచ్చట బంచశరుండు మడిసె నచ్చటన వేదిం గల్పించికొని యం దదిష్ఠించి యద్దేవి మంచినీరుగూడ మాని యెండుటాకుల దినుచుండెను అది గూడ విడిచి కేవల వాయుభక్షణమ్మ్ము సేయుచున్న నామెంగని మునులు "అపర్ణ" యని ముచ్చటగా బిలువజొచ్చిరి. ఒంటికాలి బొటనవ్రేలిపై నిలిచి దివ్యవర్ష సహస్రమ్ములు తీవ్రతప మొనరించి కృశించిన కూతురుంగని హిమవంతుడు మేనయు నరుదెంచి మిగుల తపించి "అమ్మా! ఏల యింత శ్రమించెదవు? ఎక్కడి రుద్రుడు! పసిపాప వీవెక్కడ? అతడు విరక్తుడు, తపము చాలించి లెమ్ము. గృహమ్మునకు రమ్ము. గగనమ్మ్మెననున్న జాబిల్లి నందుకొన వశమ్మ్మె గానియట్లు శంభుని వరింప నీకు వశంబుగాదు. అనిన విని గిరికన్య లోకశంకరుండగు శంకరుని నాతపమ్ము్మచే మెప్పించెద. సదాశివుండ తపమునకు సులభుండు. ముమ్మాటికి నిది సత్యమ్మ్ము మేరు మందర ప్రముఖ ధరణీధర బంధువర్గమ్ము్మతో ధరణీధర చక్రవర్తి స్వగృహ మ్ము్మనకు మరలెను.

అవ్వల నద్దేవిసేయు తీవ్రతపమ్ము్మ వేడిమికి జగమ్ము్మ లుడికిన దేవతలు జడిసి చతుర్ముఖు శరణందిరి. ఆయనయు నమరులతో క్షీరసాగర శయను కమలనయను నప్పుడ మనమ్ము్మన దలంచి

పరము బురాణపూరుషుని భవ్యు వరేణ్యు బరాయణున్ దపః
పరమసమాధినిష్ఠుని గృపారస నిర్భరు శంకరుఁ హర్షఁ
శరణని వేడుకొందము, వెసం జనుదెంచెద నేనుగూడ ని
ర్జరవరులార! రం డతడు సర్వశుభోదయ హేతువౌ ననెన్.

—: (అధ్యా ౨౨) శివకల్యాణ ప్రసంగము :—

అట్లు హరితో సురలెల్లరు సముద్రతీరమ్ము్మన బరమసమాధి గతుండై యోగపీఠమునననున్న శివుని సందర్శించిరి. బ్రహ్మ యా దేవాదిదేవుని వినుతించి నందీశ్వరునిచే దమచాక నివేదించు

కొనియె. బరమేశ్వరుఁడు సమాధి సాలించి సురకోటి నాదరించి కారణ మ్మడిగిన సర్వసుందరియగు నద్రికన్య తీవ్రతపమ్ము సేయుచున్నది. ఆమె మన్మథు నుజ్జీంవింపజేయగలదు. మీరు కామక్రోధములు విడిచి కాలప్రతీక్ష సేయుండని వెండియు ధ్యాననిష్ఠుండయ్యె. నందియు నా బృందారకులను వచ్చినదారిం జనుడని యానతిచ్చె. అవ్వల జ్ఞప్తి మాత్రస్వరూపుండు నిర్వికారుండు శబ్దాతీతుండు సత్తామాత్రుండు జ్ఞానైకగమ్యుండునగు నప్పరంజ్యోతియగు పినాకి గిరికుమారితపస్తీ వ్రతకు జలించి సఖిపరివృతయైన యద్దేవి సన్నిధికి వటురూపమున నరు దెంచి చెలికత్తెలచే నామెవాంఛిత మ్మడిగి వరిహసించుచు అమంగ ళుడు, కపాలధారి శ్మశానవాసి, యశివుండునై నవాని శివుడని భావించుట వ్యర్థము. అతడు దక్షశాపమ్మున వికృతరూపుఁడై యజ్ఞ బాహ్యుండయ్యె. విషసర్పము లాభరణములట, శవభస్మ విభూతి పూతయట.చర్మము వసనంబట.భూతప్రేతపిశాచములు పరివారములట భిక్షకుండట. అట్టి రుద్రునికిని త్రిలోకసుందరి పరమసుకుమారయగు మీ కినెచ్చెలి నెక్కడిపొత్తు?ఇంద్రాది దిక్పాలురు లేరకొ యీమెను వరించుటకు ? అనవిని యాతని వక్రవచనములకు గోపించి యవాచ్య వచనుండగు నీ బ్రహ్మచారి నిటనుండి గెంటివేయుడని పార్వతి యానతిచ్చె. అంత నక్కపటియు 'ఏల రోసము చెందెదవు ? కామ క్రోధాదులు తపమ్మునకు భంగకరమ్ములు. బాలా ! ఈశ్వరుడు జ్ఞప్తిమాత్రుండు. నివృత్తిపరులయిన మహానుభావులకు భావ నీయుండు. కాని కామనీయుండు గాడన బొమ్ము నీ కేల మా గొడవలు ? మాటాడకుము. మా చెలి కలుక గూర్పకు'మని విజయ యాతని నదలించి కదలిచన దేవదేవుడు మాయారూపము వాసి యచ్చటి సఖిపరివారమున కలఱితుండై నిజరూపమ్మున భవాని యెదుట సాక్షాత్కరించెను.

ఆ సుందరేశ్వరు దివ్యసందర్శనమ్మున కిందువందన యానం దించుచు దేవదేవ ! తారకాసురవధ యొనరింప సమర్థుండగు కుమారుండు నీవలన గలుగగలడు. కావున హిమవత్పార్శ్వమ్మునకు

దయసేయుము. సురకార్యసిద్ధికి నాతో వివాహమంగీకరింపలయు ననన నయోగి నీవలన నహంకారమునుండి పంచభూతములు బుత్పన్నములై నవి.ఒక్కండనయ్యునేకుడవై నిర్గుణుండవయ్యు గుణావృతుండవై స్వతంత్రుండవయ్యు బరతంత్రుండవు నగుచుండెదవు. జగమ్మంది యెల్ల మాయామయమ్మగు. బుద్ధిచే నిది యవధరింపబడును. గుణకార్యవశమ్మున మన ప్రాదుర్భావమగుచుండును. నీవు సూక్ష్మప్రకృతివి. సత్త్వరజస్తమోమయివి. అయ్యాదియ నృష్టివ్యాపారము సాగించుచుండును. హిమాలయమునకు నేనురాను. దేహి యని యనుగను. అయిన నీ వేమందు వది యాచరించెదవను నా కమలేక్షణ "నీవ యాత్మనుబ్రకృతివియును. అయినను నాతో వివాహమ్మగావలసినదియ. అవిద్యాక్షిప్తము దేహము. నీవు విదేహుడవన్న. అయినను శరీరావరణ మంగీకరింపుము. నా వచనమ్మున ప్రియంచవదవ సేయుము. నాకు సౌభాగ్య మ్మనుగ్రహించు నగ్గిరాజద నినయె నన్ను మహాత్మ్మండగు మహేశ్వరుండు ప్రార్థింపబడి లోకవిడంబనుడ"అనికొ నీశ్వరుడవై నిన్ననువర్తింతునని యనుగ్రహించి నిజని వాసమున కరిగెను.

అన్వాల మునులెల్లను హిమవనంబునకిని మేనకను నా వృత్తాం తము దెలిపి శంఖ దుందుభి ప్రణవ మంగళఘోషంబుల నమ్మంగళాలయను గృహమ్మునకు దోడ్కొని వచ్చిరి. వారికోరికపై నారదమునితో విష్ణుడు శివసన్నిధి కరిగినప్పు డా హరిసహస్రనామ్నభావంబును గని మునులు ముగ్ధులయిరి. హరుండు పరిణయని గిరిజాపాణిగ్రహణ మొనరింప హిమాలయమున నేగదలంచెద. మున్ను నడిపికన్యా గ్రహణ మొనర్చితినిగాని యది కేవల సంకల్ప మాత్రముగ జరిగెను. ఇప్పుడు యథావిధి నివాహము జనుపుటొన నంచెద నాకివ్వని యంతగా దెలియదనములకు నలయు సనాత్మహాములు సేయు మనుచుంతలో బ్రహ్మ యింద్రునితో నే తెంచెను. అత్రిప్రముఖులను మహాత్ములు విచ్చేసిరి. వేదోక్తముగ కల్యాణమంగళము నిర్వర్తింప బూనిరి. అయ్యెడ శివుని నాగాభరణములు స్వర్ణాభరణములయ్యె. పులినకలమాల ముత్యాలమాల యయ్యె. దేవదేవుండు సకలాభరణ భూషితుండై

సురనికరముతో శైలాధిరాజు రాజధానికి దరలివెళ్ళెను. చండి ప్రేతాసనాసీనయై స్వర్ణపూర్ణకలశము శిరమునంబూని స్వపరివార ముతో నరుగుచుండ విరూపంబులగు పెక్కుభూతము లామె నను సరించెను. అంతట జగత్త్రయము డమరుక ఘోషమున ప్రతిధ్వ నించెను. భేరీభాంకారములు శంఖ స్వనమ్ములు దుందుభి నినదంబులు దిక్కుల బిక్కటిల్లె. లోకపాలురు సిద్ధ విద్యాధర గంధర్వ ప్రముఖ సురగణములు వెంబడింప నైరావతమున శ్వేతచ్ఛత్రమ్ము నధివ సించి చామరములు వీవ మహేంద్రుండు వెడలె. విష్ణు పార్షదులును శ్రీవత్సవక్షులు పీతవాససులు చతుర్భుజులు కుండలులు కిరీటకటి కాంగద హారనూపుర కటిసూత్రులు రత్నాంగుళీయకపరిశోభితులు నయి వెంబడింప శ్రీ మహావిష్ణువు గరుడారూఢుండై మహాలక్ష్మితో శివకల్యాణమున కేగెను. హిరణ్యగర్భుండు భారతితో నితిహాస పురాణాగమములు సాంగమ్ములగు వేదంబులు మూర్తిమంతంబులై కొలువ మునిపరివృతుండై పెండ్లి కరుగుదెంచె. వృషకేతనుం డట్లు మూర్తిద్వయంబువెంబడి సేవింప శుద్ధస్ఫటిక సంకాశంబును ధర్మ రూపంబునగు వృషభంబు నధిష్ఠించి విబుధ దానవ పరివారమ్ముతో హైమవతీ పాణిగ్రహణ కుతూహలంబుతో హిమభూధరశృంగాగ్ర సౌధమ్మునకు బెండ్లికొడుకై విచ్చేసెను.

—: (అధ్యా. 3వ) కల్యాణయాత్ర :—

అక్కడ గిరీంద్రుడు గర్గాచార్యు బురస్కరించుకొని కన్యా దాన సన్నాహమ్ము గావించి విశ్వకర్మచే రత్నచిత్రంబగు కల్యాణ మండపమ్మును నందు ముత్యాల చవికలో పెండ్లియరుగు నయుత యోజన విస్తారమ్ముగ నిర్మింపజేసెను.

అందు స్థావర జంగమాత్మకప్రకృతి విలాస మనోజ్ఞ విపరి ణామముగ నలంకరింపబడి చూపరుల మనమ్ముల సమ్మోహన మొన రించుచుండెను. ఒకచో సింహము నొకచో హంసలు నొక్కెడ సార

సములు వేరొక్కయెడ నమళులు కృత్రిమ పుత్రికాచిత్రమ్ములు దర్శనపాత్రమ్ములయ్యె. నాగమ్ములు హయములు మృగమ్ములు నలం కృతమ్ములయ్యె నందేది నిజమో తెలియరానంత నేరిమితో విశ్వ కర్మ యసల్ప శిల్పకల్పన మొనరించె. ద్వారములం గానలికి నిలిపిన మూర్తులం దేది చైతన్యవంతమో యేది నిశ్చేతనమో నిర్ణయింప రాదయ్యె. గజాశ్వరథసమథిరూఢులయి ధనుర్ధర లందు పువ్వులు దుమికొని హారములు గ్రక్కసేసి వింజామర లిరుగడల వీవ గదలక గదలినట్లును గదలుచు గదలనట్లును నొచి రది యెల్ల నద్భుతము. అందొక సభామందిరమ్మును తద్ద్వారమ్మున శుద్ధస్ఫటికసంకాశమ్మగు నందీశ్వర విగ్రహమ్ము నలంకృతంబయ్యె. ఆమీఁద రత్నమయ పుష్పక విమానమును నందు వామభాగమున కాశ్మీరవర్ణంబులు చతుర్దం తంబులగు జంటదోనుంగులును దక్షిణపార్శ్వమున నొడ్డు గుట్టిమ్ములు నలంకృతమ్ములయ్యె. ధర్మాలంకారములను లోకపాలురను పోడశ ప్రకృతులను యథాస్థానంబుగ విశ్వకర్మ యందు చిత్రించె. ఆ దివ్య మండప మనేకాశ్చర్యభూయిష్ఠ మైనను సహజమో నైసర్గికమో యగుచుండెను. అందరికన్న ముందు నారద సంయమీంద్రుడు మెల్లన నడుగు పెట్టి విభ్రాంతుండయి యచ్చట సువర్ణకలశంబులచే మెరయు రంభాసమీప సంభృత సహస్రస్నిగ్ధ మండపమ్మున ప్రవేశించి బంధువులతో నధివ సించి యున్న నగరాజుచే బూజితుండయి మగపెండ్లి నా రరుదెంచిరి. అఖిలపర్వతరాజబృందమునతో నెదురేగి వేగమ దోడితెమ్మని తాను నమ్మహాదేవు సందర్శనమ్మున కరిగి, విశ్వకర్మ నిర్మించిన మాయామయ కల్యాణమండప నిర్మాణమ్ము వర్ణించి చెప్పిన నచటి దేవతలు మునులు నాలించి యది దానవులమాయగా గణించి యందు ప్రవేశించిన ప్రమాదంబగు ననుభయమ్మున సంచలించిరి. మాధవుం డుపలక్షించి యమ్మండపము త్వష్టృనిజాపహ నిచిత్రనిర్మాణంబులం దొక్కటియ కాని వేరుకాదన శంకనుండును "పరమాశ్చర్యకర మగునట్టి నిర్మాణ మెల్ల నవిద్యాకార్యము వివాహమే యవిద్యామూలకముగావున నిందు లకు వెనుకాడవలసినది లేదు. లండింక వివాహమునకు దరలుదము" అన వాసవప్రముఖులగు దేవతలు శతాసందనందన పురస్సరంబుగ

నద్భుతాద్భుతంబగు వివాహోత్సవమందిరమును విశ్వకర్మ కృత యజ్ఞవాటమును దరిసి తిలకించి యుల్లసించి యందరును పొడిచి వేసిరి. దేవర్షులు కుచితమ్ములగు తావులను విశ్వకర్మ నిర్మించెను. అంతియ గాదు క్షేత్రపాలురగు భైరవులు క్షేత్రవాసులు శ్మశానవాసులు వ్యాఘ్రోథవాసులు నశ్వత్థసేవ్యులు ఖేచరులు మొదలుగ నందరందరి రెండెందు వసింతు రందఱకయ్యె స్థానము లంచు కల్పించబడియె.

(అధ్యా. 32.) కల్యాణలీల

అట్లు కల్యాణమండపమున సఖులు దేవతాంగనాయుతులును సపరివారులై యద్రిరాజుచేయు సత్కారమునందుచు సంతోష సంపన్నులై యానందమున నిమగ్నులై యుండిరి. అంతట మేనా దేవి స్వర్ణ పురంధ్రులతో సఖురాంధ్రతో ఋషులతో నమరులంది నిజగృహ ద్వారమున నఖిల మంగళతూర్యనాదంబులు వ్రేయింప హరునికి నీరాజనమ్మిచ్చి పార్వతి ము న్నేయందము వర్ణించె నంత కొన్ని రెట్లందగా డల్లుడని రిచ్చవడి మురిసి ముచ్చటనడి యుల్లసంద మనశ యయ్యె. రెండు తెలిపట్టుచీరలుదాల్చి గుత్తంబుగ బంగరుపూల కుసుంభావన్నె రైక దొడిగి నానారత్న భూషణస్ములు గ్రాసేసి మంచి ముత్యాలసరులు సరిదిద్దుకొని బొద్దుగల ముంజేత బాహువాపసిడి గాజులు మణికంకణములు నిండుగ దొడిగికొని తోరపుస్తులసి గొడవై యెడనెడ నెచ్చెలులు విప్రపత్నులు గొలువ గొలుపై హృదయేశ్వరు డగు పరమేశ్వరునంద మనసుంచి తలవంచి క్రొత్త సింగ్లీకూతునగు హిమవంతుని కూతురు పరమశోభనశీలతో నధివసించియుండె. గర్గాచార్యులవారు 'లగ్నంబు సమీపించె సత్వరమ శంభుదోడి తేవలయు'నన సకలత్రులయి పర్వతేంద్రు లద్భుతైశ్వర్యులయి మంగళ పాణులయి సాలంకృతులయి యనేకోపాయనమ్ముల గొని ప్రేమతోలకు చూపులతో వాదిత్రఘోషమ్ములు వేదఘోషమ్ములు నొలయ మహాదేవు విడిది కరుదెంచిరి. సదాశివపరివారమెల్ల గల్యాణ యాత్రావిభ్రమంబున సంభ్రమించె. విష్ణు వా చండియు ప్రమథ గణమ్ములు విడిదియంద యుండవలయునని నియమించిన వారు కోపించి

శివకల్యాణమునకు మేమేల రావలదన సదాశివు డానతియిం చి విష్ణు వాక్యానుసారము నారిని విడిచిమందనిలిచెను. అప్సరలు శంఖభేరీక హానకగోముఖంబులు మొదలగు వాయిద్యములు మంగళగీతములు పాడ విష్ణుప్రముఖులు సింహాదిరథంబులను సుశ్రీనిలాసుద్ధ ముందు నడువ నరుంధతి యసూయ సావిత్రి లక్ష్మీసతి మొదలుగ వృద్ధ పురంధ్రీకాంతామణులు నిజమహాత్మకాంతలతో సనుగవిందప జగదేకబంధువగు శంకరుండు పరమ వర్ష్మస్వీకృత విష్ణునితోడ చని పుణ్యనవస్థను గురియ నూర్జిగ గాంచన పీఠినంబును బరమభక్తిమునను కల్యాణ సదనంబును ప్రవేశించె. ధర్మయాజ్ఞ మండపమ్ము సంప్రవేశించిన పరమేశ్వరుని విబుధులు స్తుతించిరి. పద్మసంభవు చేయూతతో సుఖసనుగ నవరాజు నుండి పరమేశ్వరుని దింపి లోనికి దెచ్చి పీఠమ్మున సూత్రధారుండు బెట్టిన మేన నెచ్చెలులతో మంగళస్నానమిచ్చిరి. యజ్ఞోపవీతము పుణ్యోపవీతాదులు నమర్పించిరి. అప్పుడు సూత్రధారుడు లగ్నకాలమయినదని దెలుప గిరిసుండు గిరిజను ప్రతిపూజ సలిపిన పట్టు పార్వతీపరమేశ్వరులు పరస్పరము సరిపానుపై నిలసిల్లిరి. పాకశాసన లక్ష్మీ సమేతుడై యొనరినొనరు మాచుకొనిరి. లక్ష్మీసతి సావిత్రియు నా నూత్న పురాణదంపతులకు నీరాజనమిచ్చిరి. అరుంధతియు నన సూయయు పట్ల హారతు లెత్తిరి. శంభుని శంభువల్లభంగని వారొకరి

అంతమున్న యుంగ్వేదిమంది సరాస్థానగా భూసతోడ్తు పార్వతియున్న వేదిమీదిక నిష్టసన్నుత ప్రహ్లాదుని దండయిడి శివుని దోడితెచ్చిరి. బృహస్పతి ప్రముఖులు లగ్నసమయంబు దెలుప గర్గాచార్యులు తమంత ఘటికాలయమును నిలిచి లగ్నఘటిక సరిగా గమనించి "ఓం పుణ్యాహ" మంచను మంత్రమ్ము పఠించుచు నక్షతపూర్ణమ్ముగ నూత్నవస్త్రమున్న గోసిలి తన గోసిటసత్తి వగునిచ్చి నక్షతల నించెను. పెండ్లికూతురుచే పెనుగుడితలు నిలలు మున్నగు మంగళద్రవ్యములచేసిన్నుద్వంపజేసెను. తాను మున్న న్యనిచ్చి యెన్నడు చేయని పరమతపమ్ము చేసినో యనిన్యభునివలన సిగ్గున గనుంగొనుచు నద్దేవి ముదమందె. నాగదుండమును డిక్కి ను మునులును గంగాది పుణ్యాంగనలు దెలుప గిరిసుండు గిరిజను ప్రతిపూజ సలిసిన పట్టు పార్వతీపరమేశ్వరులు పరస్పరము సరిపానుపై నిలసిల్లిరి. పాకశాసన లక్ష్మీ సమేతుడై యొనరినొనరు మాచుకొనిరి. లక్ష్మీసతి సావిత్రియు నా నూత్న పురాణదంపతులకు నీరాజనమిచ్చిరి. అరుంధతియు నన సూయయు పట్ల హారతు లెత్తిరి. శంభుని శంభువల్లభంగని వారొకరి

నొకరు చూచుకొని ముసిముసినవ్వుల మురిసిరి. గర్గుని యానతి నంత మేన సువర్ణకలశమ్మెత్తికొని నిలువ ప్రయోగము తెల్పుడని హిమగిరి పురోహితునడుగ నాతడు బ్రహ్మయు విష్ణువునుగూడి " తండ్రీ ! శంకరా ! నీ కులమును గోత్రమును దెలుపు మిపుడు సమయ మ్మని పరిహసింప సుముఖుండయ్యు నాక్షణమున విముఖుండై శివుడు గంధర్వ యక్ష ముని సిద్ధగణంబుల ముందు నిరుత్తరుండౌటగని నారదుండు పరిహసించి వీణ ప్రయోగించిన గిరిరాజు వీణ వాయింపకుమని వారింప సురమూని యిట్లనియె. కులగోత్రమ్ము లీవడిగితివి. వీనికి గోత్రము కులమును నాదమే. నాదమునందు శంభుండును శంభుని యందును నాదమును బ్రతిష్ఠితము. కావున నతడు నాదమయుడు. నాదలభ్యుడు. అందుచేతనే నే నిపుడు వీణ వాయించితిని. బ్రహ్మదు లీతని కులగోత్రాదు లెఱుంగరు. తక్కినవారించెప్పనేల ? ఇవ్వీరూపాక్షుం డరూపుడు. అకులీనుడు నగోత్రుడును. పండితుడవు గాన మాయల్లునింగూర్చి నీవు విమర్శింపదగదు. బ్రహ్మాదులీ లింగరూపుని మొదలు తుదయుం దెలియలేరైరి. ఈ యుమామహేశ్వరా త్మకమైన మిథునంబ సృష్టి స్థితిలయకారణము. అన విని హిమాద్రియు నింద్రాదులు సాధువాదముసేసి విరించిసుతు నభినందించిరి.

(అధ్యా. ౨౬.) ఆప్తబంధువులు విమర్శింపవలదు తడసు సేయవలదిక కన్యాదానమ్ము చేయుమన బర్వతేంద్రుడు బ్రహ్మప్రేరణంబున సంకల్పముసేసి " ఈ కన్యను నీకు నే నిచ్చుచున్నాను. భార్యార్థముగ ప్రతిగ్రహింపుము" అను నర్థముగల మంత్రముతో గన్యాదానము నేసెను. అంత నాచార్యుండగు కశ్యపు డగ్నియందు నంపతులచే హోమంబు సేయించుచున్నంత వేదవాదరతులగు విప్రులిది యిట్లిది యిట్లు గాదని గృహ్యసూత్రవిచారంబున శివసన్నిధిని స్వస్వమత వ్యవస్థాపనకు తర్కంబులు సేయుచుండ నారదుండు మీరందరు మౌనము వహింపుడు.సదాశివుడీతడు సర్వాత్మభూతుండు.కొండొకనిమిత్తంబున నిక్కొండ రాజింట నల్లుడయ్యెగాని యొండుగా దనిన నందరు మిన్నకుండిరి. అట్లు హోమంబు జరుగుచుండ దేవిచరణనఖచంద్రికను

దర్శించి విరించి యించువిలాసినిసతోమ్మె రేతస్థులనంబున కెదసిగ్గుజెంది తలవంచికొనియె. మఱియు నా పిన్నలబుణం జరణంబుల రాచిన నందుండి బాలఖిల్యు లను మహాస్థులు సహస్ర సంఖ్యాకు లావిర్భవించి పితామహు దండ్రీ తండ్రీయని పిలిచిన నలిక నారదుండు మీరందరు గంధమాదనమ్మున కేగి యుండుడు డనియె. వా రట్లనే యరిగిరి. కొమ్మ కేనుసయింప సప్పుడ విధి యథావిధి వివాహమును బూర్తిసేసెను. అప్పుడు నిష్ఠలు సదస్సు తీర్చి వేదస్వస్తి సెప్పిరి. దేవపత్ను లా మీదట దివ్యదంపతులకు నివాళి యిచ్చిరి. గిరిరాజు ప్రియపత్నులు కల్యాణగీతములు పాడిరి, మహాస్థులు వినుతించిరి. వారందరికి భగవతీపరమేశ్వరులు మనోజ్ఞ వస్త్ర రత్న సువర్ణ రాసులు బహూకరించెను. జగదీశుండు మహాదేవుడు భగవతీదేవి కల్యాణవేదికపై దేవితో నిజపరివారమునొగూడి మహనీయమునకు రాబట్టెను. అద్రిరాజు బ్రహ్మాదులకు మఱి సంభ్రమాలాపి బహ్వాదు లిలకించి యనగ్ను నత్యాంబ రాభరణంబులు చందన కుంకుమాలంకారము లొసంగి సత్కరించెను.

శివునితో సు నీశ్వరులందరు నుపోయంగను భృంగితో విందు లారగించిరి. బున్నపుబంతు లాడిరి. అఖిల శివయోగిసిద్ధుల్లను బేతాళాది క్షేత్రపాలురు మహాస్త్రసంసములు సేసిరి. భైరవుడు నృత్యముసేసెను. విష్ణుండు విస్మయింప శివుడు వీరభద్రుని నియోగింప నాతడు ప్రమథగణప్రముఖులసహితనాగమ్ము సేయు సయ్యకాండ తాండవమును వారించె. అమ్మోహట హీనుగిని విష్ణుప్రముఖదేవబృం దమ్మలు నమూల్య మణిభూషణంబుల సవాంబరాంగరాగంబుల సాను రాగంబుగ నొసంగి గారవించె. అల్లుని కనగ్నమగు సరణంబునొసంగి కూతుసకు సారెయు చీరలుపెట్టి రెట్టించిన హర్షంబున నుల్లసిల్లె సంతట నా త్రిభువనసుందరిం దోడ్కొని త్రినయనుండు స్వభవన మ్మునకు విజయము సేసెను.

(అధ్యా. ౨౭.) కుమారోదయము

పార్వతీపరమేశ్వరులు గంధమాదనమున నేకాంతలీలా విహారమున నుండగ నఖిలభువనమ్ములకు బ్రళయమాసన్నమై నట్లుం డెను. విష్ణువయ్యంతర మ్మరసి యగ్ని దేవుం దలచి రప్పించి, యీశ్వర మండిరమ్మున కంపెను. అతండును పొట్టి వడుగై కుంకుమ కుసుమ కింజల్క-రుచి నించెడిమేనితో సదాశివసదనాంగణమున నిలువం బడి "భవతి భిక్షాందేహి" యని కేక వెట్టెను.- వెంటనే గిరిరాజకన్య భిక్ష వెట్టుటకు లేవఁబోగా రుద్రుండు లేచి కినుకబూని భైరవుఁడై కపాలభిక్షగోరి వచ్చిన యగ్నిపై త్రిశూలము విసరఁబోగా భవాని వారించిన శంకరుఁడు తాను స్వయముగ వానికి వాఙ్మాత్రమున భిక్ష మనుగహించెను. శంకరుఁ డిడిన భిక్షను జేతఁబట్టుకొని వెండియు కాంక్షించి భిక్ష మడుగవలెనని యెదుటికిఁబోగా నామె కోపించి 'ఓరీ భిక్షుకా! సర్వభక్షుఁడవయ్యెదవుగాక! అదిగాక యీ శివవీర్యముచే నిన్నడ పిడలందెదవుగాక!' అని శపించెను. అవ్వల హవ్యవాహను డా శివవీర్యమును భక్షించెను. ఈ విషయ మచటకు వచ్చియున్న యింద్రాదిదేవతల కెఱింగించెను. అంతట నింద్రాదిదేవతలందఱు గర్భవంతులయిరి. అగ్నిముఖులు కాన యీతడు తిన్నది వారందరికి సమముగాన వారందఱికి నిట్లు చూలు నిలిచెను. వా రీగర్భవికారము లకుఁ జింతించి విష్ణుని శరణొందిరి. ఈ శివతేజము భరింపఁజాలము, బ్రతుకఁజాలమని మొఱ వెట్టిరి. దేవతల పరిదేవనము విని ప్రణతార్తి హరుండగు హరి చిఱునవ్వునవ్వి శంకరుని స్తుతింపుఁ డనెను. వా రేగి హరుని స్తుతులచే పొగడిరి. శంభుడు సాక్షాత్కరించి మీరు తిన్న నా తేజస్సును వమనము చేసికొనుఁడని తెల్పెను. ఇంద్రాదిదేవతా గణములు క్రక్కిన నది పర్వతమంత యేర్పడెను. అది పుటము వెట్టిన బంగారమువలె నుండెను. అగ్నితప్ప మిగిలినవారు తేలికపడిరి. అప్పు డగ్ని నన్నేమి చేయమందువని శంకరు నడిగెను. వేల్పులు విన వచ్చిపోదాక 'ఓయీ! నీవు నెలనెల యగ్నితప్తలగు స్త్రీల దేహ మున నీనిని విడువుమని నెలవిచ్చెను. ఆ తేజముచే వెలుంగుచు నగ్ని

బ్రాహ్మముహూర్తమున నట్టివా రెవ్వరు లభింతురా యని యెదురు చూచుచుండెను. అంతట ఋషిభార్యలు మహాపతివ్రతలు స్నానార్థము పోయి యగ్నిం గని చలికిఁ జలించి చలికాగవలెనని యగ్నిని సమీపించిరి. అరుంధతి యొకమూల వలదువలదని వారించుచున్నను కృత్తిక లాయ్వారు నగ్నిసన్నిధానమున కేగిరి. వెంటనే శివవీర్యము యొక్కపరమాణువులు వారి రోమకూపములయందు వారెఱుంగకుండ గనే ప్రవేశించెను. అగ్ని యాదేవతస్సునెల్ల జారవిడిచి విశ్రాంతుఁ డయ్యెను. ఆ ఋషిభార్య లింటికేగిరి. వారిలోఁకల్గిన మార్పు నెఱింగి ఋషులు మిం దెల్ల 'నీచనులు' = ఆకాశేముసఁ దిరుగువార లగుదురని శపించిరి. వారందఱు తమయందల్గిన యాన్యభిచారదోషమునకుఁ బరితపించి హేమవత్పర్వతమున్ను [illegible] నీలాకాస్సును విడిచిరి. అనంతయు నొక్కటిగా సమస్తదేవతలయు ఋషులును గంగానదిలోనికిఁ జిమ్మబడెను. అది మఱ్ఱిపిరూపమును గలిగినదగుటఁ జేసునని గర్భాధానస్థలనిరి. అట్లే కార్తికేయుఁడు మనుష్యులయిన్ట్లు గంగానదీ స్నులినతలమున సాక్షాత్కరించెను. అప్పుడే గిరిసుతిక పాలు చేస్నువచ్చి శంభునింగని యిదేమి నాకు పాలు చేస్నునచ్చినవని ప్రశ్నించెను. శివుఁడొనియుఁ దెలియనట్లుండెను. అంత నాసదస్యులు విచ్చేసి భూతాసిభవనులకుఁ గుమారోదయమయినట్లు తెలిసెను. అటి మిని పిశ్రులు ప్రమథగణములు, గంధర్వ కిన్నర కింస్నుసుమాది దేవగణములు హాస్య నిర్భరులైరి. హిమవంస్నుఁడు మేనాను మిగుల నానందమందిరి. అందరును శివునితో గంగాతీరమున కేగి యాకుమారుని దర్శించిరి. మంగళ వాద్యములు మ్రోగెను. దేవబృందము వినుతించి గీతములు పాడిరి. శాంకరీ శంకరులు యోగానందము నల్లుకొనంగని యానందవివశులైరి. రాక్షససంహారమునకై దేవసేనాధిపత్యము యునతరించితివని స్వామిని బృందారక బృందము వినుతించిరి. పార్వతి వెంటనే యెత్తుకొని ముద్దు వెట్టి యురమ్మున నదుముకొని పాలిచ్చెను. శంకరుఁ డాకుమారుని దొడపై నునిచికొని స్నుగవంసులకెల్ల నగ్రగేసరుఁడై యనుపమాన శోభావిభవమున విలసిల్లెను. మఱియు జగదేకసుందరమూర్తియు

వ్రీడా విహీన జఘనుండు నగు నమ్మద్దుబాలుని ముద్దిడికొని యాతని చేతులొకటి రెండు మూడని యెనిమిదివరకు లెక్కించెను. గిరిజతో సమందానందభరితుడై హర్షగద్గదస్వరమునఁ దన హర్షనిర్భర విశేషమును కేవలమానముచే వ్యాఖ్యానించెను.

అథ్యా. (౨౮-౩౦) కుమార విజయము

కుమారస్వామిం దొడవై నుపలాలించుచు దేవతలం గని యీశ్వరుం డిట్లనియె. ఓ దేవతలారా! తారకు నిప్పుడే మావాఁడు సంహరించి మీకు క్షేమము సేయఁగలడు. మీరు వానిమీదికి దండెత్తి పొండన బ్రహ్మవిష్ణుప్రముఖులతో సురలు సంగ్రామమునకు నడచిరి. అయ్యెడ యమునికుమార్తె యగు సేనాదేవి యను సుందరి తపస్సుచేసి కుమారుని వరించెను. అప్పుడు శంకరకుమారుఁ డగు కుమారుఁడు సేనాపతి యయ్యెను. అంతట విజయయాత్రామంగళముగా శంఖములు భేరీప్రముఖవాద్యములు మ్రోసెను. గౌరి,గంగ,కృత్తికలును వీఁడు నాకుమారుఁడని, కాదు నావాఁడని వాదులాడఁ జొచ్చిరి. నారదమహర్షి "మీరు మూర్ఖతతో పోట్లాడకుఁడు, ఈతఁడు పార్వతీ శంకరుల కుదయించిన బిడ్డఁడు" అని నంతట నందరు మిన్నకుండిరి. కుమారస్వామిమాటచే కృత్తికలు నక్షత్రరూపమున నాకసమున నధివసించిరి. మృత్యుకుమారియగు సేనను జేపట్టి గుహుఁ డింద్రుని "స్వర్గమునకుఁబోయి పాలనము చేయుము" అనెను. అతఁడు తారకాసురునికి వెఱచి పోయివచ్చితినన, స్వామి చిఱునవ్వునవ్వుచున్నంతలో తారకుఁ డను నద్దానవుఁడు సేనాపరివారముతో రానే వచ్చెను. నారదుఁడు ముందే వానికి రాఁబోవు విపత్తును జెప్పెను. తారకుఁడు సురర్షిచే నింద్రాదులకుఁ గబురంపెను. ఇంద్రుఁడు నవ్వి కుమారు నేన్గు నెక్కించి లోకపాలురతో యుద్ధరంగమునకు నడచెను. కుమారునికి గొడుగుపట్టిరి. తారకునితోడి యుద్ధ మతిభయంకర మయ్యెను. వీరభద్రుం డుగ్రుఁడై వాని నెదిరించెను. అట్లుభయ

వర్గమ్ములు పోరాడుచుండ నారదుని ప్రోత్సాహముచేఁ గుమారస్వామి శక్తియను మహాయుధము నెట్టకేల కెత్తికొనెను. వాఁడు తూలుచు తూలుచు వచ్చి యింద్రునితో డీకొనఁగా నతడు వజ్రాయుధముచేఁ గొట్టెను. వాఁడు శక్తియనుదానిచేఁ గుమారుఁ నడచెను. ఆడెబ్బకు గుమారస్వామి మూర్ఛిల్లి ముహూర్తమాత్రమున లేచి మహర్షులు నుతింప నుఱుల దలపడి శంభుస్మరణ గావించి, హరిభక్తిపరుండై తన తల్లిం దలఁచికొని ట్రెమొక్కి, 'శక్తి' యను దానిచేఁ దారకుని శిరమ్ము ఖండించెను. ఆ తల భూమిపైఁ బడెను. సురకిన్నర గరుడోరగాదులు హర్షముచే కుమారవిజయము గీర్తించిరి. విద్యాధరలు నృత్యములు సేసిరి. గిరికన్య తన ముద్దుబిడ్డని తొడపై నిడికొని కౌగలించుకొని ముద్దాడెను. ఆ తల్లి బిడ్డలకు దేహాంగనలు నీరాజనము పట్టిరి. ఇంద్రాది బృందారక బృందములు పుష్పవర్షము గురిపించిరి. కుమార విజయమను నీ దివ్యచరిత్రము చదివినవారు, విన్నవారు సర్వానందము లను సర్వార్థములను బడయుదురు.

—: (అధ్యా. ౩౧.) శివపారమ్యము :—

(అద్వైత సిద్ధాంతము)

లోమశుం డిట్లనియె. తారకాసురసంహారకుండగు కుమారుని మహిమ సర్వవేదశాస్త్రములందు నాగమపురాణోపనిషత్తులయందు పూర్వోత్తరమీమాంసయందును వర్ణింపబడియున్నది. దర్శనమాత్ర ముచేఁ బవిత్రులంజేయు దైవ మతఁ డొక్కఁడే. యముఁ డొకనాఁడు శంకరుని నుతించి యిట్లనియె. జగత్ప్రభూ ! తపస్సుచే నీవు, కర్మానుష్ఠానముచే బ్రహ్మ, యజ్ఞములచే నుపవాసములచే విష్ణువు స్వర్గాది భోగమును, నమస్కారములచే సూర్యుఁడారోగ్యమును, అర్ఘ్యపాద్యాదులు మంత్రావృత్తియుచేయుటచే గణపతి నిర్విఘ్నతను, తక్కినలోకపాలురు తత్త్వద్విధముల యథాశక్తిగ ఫలప్రదులయ్యెదరు. ఇదేమో మిక్కిలి వింతగానున్నది. సర్వప్రాణులకును నీకుమారుఁడు స్వర్గ

ద్వారమును దెఱచి పెట్టినాఁడు. దర్శనమాత్రముచే నెల్లరు పాపా త్ములకూడ స్వర్గమునకే పోవుచున్నారు. ఇంత త్వరితగతి సద్గతి చులకనయైన నాకిం కేదిదిక్కు? నా యధికారమేమి? అని రోదనము సేయు శమనునింగని శంకరుఁడు, ఓయీ! ఎవరికిఁ బాపక్షయమయి నదో వారికే మనస్సులో ధర్మభావ ముదయించును. తీర్థక్షేత్రాది యాత్రపై కోరిక వారికే కల్గును. కావున పుణ్యాత్మ ల యనేక జన్మఫలపరిపాకమున కాశ్చర్యపడ నక్కఱ లేదు. ఇంద్రాదిలోకపాలురుకూడ ప్రారబ్ధవశులే కాని వేఱుగాదు. కావున కుమారునియెడలఁగాని, కుమారదర్శనము నెడలఁగాని నీవింత యాశ్చర్యపడ నక్కరలేదు. సర్వము కర్మాధీనము. యజ్ఞతీర్థదానాదు లన్నియు మనశ్శుద్ధిసాధనములు. మనస్సుచే నాత్మ భావింపఁబడును. సర్వప్రాణులకు నేనే యాత్మనై యున్నాను. నే నెల్లపుడు భావమునఁగూడి యాత్మరూపినై యున్నాను. నేను ద్వంద్వాదూరుఁడను, నిరికల్పుఁడను, స్వస్థుఁడను, నిత్యయుక్తుడను, నిరీహుఁడను, కూటస్థుఁడను, కల్పభేదములబట్టి యేర్పడు వాదము లన్నిటికిమూల మగిలియున్నవాఁడను జ్ఞానబోధ్యుఁడను అనంతుఁడను. కేవలజ్ఞాన లక్షణమైన స్వాత్మను మఱచి జీవకోటి సంసారులయి (జననమరణ రూపప్రవాహమునఁ గొట్టుకొనిపోవువారై) కన్పట్టుచున్నారు. నేను త్రిమూర్తి స్వరూపుఁడను. బ్రహ్మవిష్ణువులనువారు గుణమే యులు. అహంకారావృతమైన కర్మముచే దేవమనుష్యపశుపక్ష్యాదు లేర్పడినవి. జీవులు మాయచే నెండమావులలోఁ బరువెత్తుచున్నారు. దేవతలు పండితమ్మన్యులయి మిథ్యావాదములు సేయుచు త్రైగుణ్య విషయులయి, తత్త్వజ్ఞులుగాక రాగద్వేషాదులు గలవారై బహి ర్ముఖులయి పరస్పరము దూషించుకొందురు. కాన గుణవిభేదనిమిత్త మయిన యస్తత్త్వ మెఱింగి, గుణేతరమగు వస్తువునెడ పరమార్థ దర్శనము చేసినచో భేద మభేదమగును. సరాగము విరాగమగును. కోప మకోపమగును. అదే పరమధామము. ఘటాదిశబ్దములవలె బ్రహ్మాదిశబ్దములుకూడా కృతకములగుటచే నవి యావస్తువును బ్రకాశింపఁ జేయలేవు. శబ్దము ప్రవృత్తిపరమయిన ధర్మముకాని ధర్మి

కాదు. ప్రవృత్తి నివృత్తులు రెండును నేందు విలయించెనో. యది శాశ్వతస్థానము. అది నిరంతరము నిర్గుణము జ్ఞప్తిమాత్రము (జ్ఞాన మాత్రము) నిరంజనము, నిర్వికారము, నిరీహము, సత్తామాత్రము, జ్ఞానగమ్యము స్వసిద్ధము, స్వయంప్రభము, సుప్రభము బోధగమ్యము, నని సర్వాత్మభావముచే జ్ఞాను లీ తెలివిం జెప్పుదురు. అట్టివారు సమరసబుద్ధులయి స్వస్థులయి చరింతురు. అనాదిమూలము, మాయా మయము. మాయచే వివర్తనమున కందనిది. అయినను సంసార మునుదాటి నిర్మములు, వీతరాగులు, నిశ్చలులు, నగువారు నిర్వి కల్పానందమును (మోక్షమును) బొందుదురు. సంసారమునకుఁ గల్పనయే మూలము. కల్పన యమృతోపమానముగా గన్పించును. (కల్పనయసగా భేదదృష్టి) ఆకల్పన నెవరు విడచినగో వారు పరమగతి నందనేర్తురు. ముత్యపుచిప్ప నెండియని, ప్రాణము పామని యెండమావి నీ రని తోచుట వట్టి మిథ్య (ఇత్తడి బంగార మనుగొనుటవంటిది). సిద్ధి యసగా స్వచ్ఛందవర్తిత్వము. పారతంత్ర్యమే మృష. పరతంత్రుఁడు బద్ధుఁడు. స్వతంత్రభావనగలవాఁడు ముక్తుఁడు. ఆత్మ యొక్కటియని యెఱింగి నిర్మనుఁడు నిరాగ్రహుఁడునైనవానికి బంధనములేదు. ఆ సంసార మాకాశపుష్పమువలె-శశవిషాణమువలె (కుందేటికొమ్ము వలె) సర్వశూన్యము. మమతను నిరాకరించి పరమపదమందఁగోరెఁ కలిగి వీతరాగులు,విజితేంద్రియులు నయినవారే విద్వాంసులుజ్ఞానులు. వారే పరమస్థానమందుకొనువారు. కామక్రోధాదులున్నంత దాక సిద్ధినందలేరు. అట్టివారు శబ్దనాశైక బోధకులు అసగా శబ్దమాత్రము నెఱింగినవారు. కాని యనుభవాగ్రము వా రెరుంగరు. పరోక్షజ్ఞానము మాత్రము కలవారయియుందురు. యనుఁడిట్లనియె. ప్రభూ ! శబ్దము వలన శబ్దము ప్రవర్తించును. జ్ఞానము నిశ్శబ్దము నిత్య మని మీరు సెలవిచ్చుచున్నారు అనిన అక్షరము పరబ్రహ్మము, శబ్ద మక్షరాత్మకము. కావునసే శబ్దము నిరీక్షకము అని తాము సెలవీయగా వినాను. ప్రతిపాదింపదగిన దేదైన కొంచెమున్నచో నది శబ్దములేకుండ యెట్లు ప్రతిపాదింప వీలగును? కార్యాకార్య వ్యవస్థితిపట్ల నీ నా సందేహ మెల్ల నివారింపుడు. అన శంకరుండు

ధర్మమూర్తి కిట్లనియె. ఓయీ! మిక్కిలి శ్రద్ధ గలవాఁడవయి వినుము. ఇది విన్నవించుటఁ దెలియవలసిన దింక మిగులదు. జ్ఞానవంతులగు ఋషులందరు వీతకల్మషు (పాపరహితులు)లయి జ్ఞానాభ్యాసమున వర్తింతురు. జ్ఞానవేత్తలు జ్ఞానము నెఱుంగుదురు. జ్ఞానము, జ్ఞేయము, జ్ఞానగమ్యము నెఱింగి, ఎవనిచే నేది యెట్లు జ్ఞేయమో (తెలిసికొనదగినదో) యేది చెప్పుట కుద్దేశింపఁబడినదో యదెల్ల సమన్వయపూర్వకముగ తెల్పెదను వినుము. కండ్లు తిఱుగువానికి భూమి తిఱుగుచున్నట్లు కన్పించినట్లు భేదభావనగలవాని కొక్కటే వస్తువు పెక్కులుగా గనబడుచున్నది. ఆత్మ యొక్కటియయ్యు యనేకమయినట్లున్నది. ఆ భ్రమను దొలగించుటకు శ్రుతివాక్యములను ప్రమాణము చేసి తీర్చవలెను. సుప్రయోగమయిన మననముచే వానిని స్థిరము చేయవలెను. అప్పుడు సులభముగా బంధవిముక్తి పొందఁగలడు. ఈ చరాచరజగత్తంతయు మాయాజాలము (వల), మాయ (మమత)నేను ననుకొను నీ సంసారము మాయామయము. మమతను మూలముచేసి బంధవిముక్తి నందఁగలడు. నే నెవఁడను? నీ వెవ్వఁడవు? ఏరెక్కడివాఁడ ననుభేదము మహామాయావలంబనమున నగుపించుచున్నది. అజాగళస్తనమువలెఁ ప్రపంచ మంతయు నిరర్థకము. (అక్షములేనిది అన్నమాట) నిష్ఫలము, నిరాభాసము, నిస్సారము, వట్టిదాన (భూమడంబరః) కావున సర్వాయత్నములచే నాత్మను సన్నిధిపుము. అని యిట్లు మృత్యుంజయుం డనుగ్రహించిన జ్ఞానోపదేశముచే మృత్యుదేవత జ్ఞానియై యాత్మభూతుండయ్యెను. అతఁడు కర్మానుష్ఠానముగ శాసకుండయి వట్టి వినోదప్రాయుఁడై తోఁచెను. అవ్వల కాలకేయుని పర్వతాధిష్ఠాతలయిన మహానుభావులు పెక్కురీతుల వినుతించిరి. కుమారస్వామియు వారితో మీ మీ యందు సేవ్యమానములగు కొండలు రాళ్ళు నెన్నో కలవు.. మీరు తీర్థభూతులు. దివ్యములగు శివాలయములు మీ యందేర్పడును. మీ తాత హిమవంతుఁడు తపశ్శాలురకు ఫలప్రదాతయగుగాక! మేరువుకూడ సర్వాశ్రయుం డగును. శ్రీశైల, మహేంద్ర, సహ్య, మాల్యవద్వింధ్య గంధమాదన శ్వేతకూట త్రికూట దర్దుర లోకాలోకాదులు, ఉదయాద్రి

మొదలగునవి యెల్ల లింగరూపములయి నాపూటచేఁ బాపక్షయ కరములగుం గాక ! అని పర్వతములకు వరమిచ్చి, లింగమే దేవాలయ మనియు, నీలము, ముత్యము, పవడము, వైడూర్యము, చంద్రము, గోమేధము, పద్మరాగము, మరకతము, కాంచనము, రాజతము, రాగి, నాగము, నన లింగములు పెక్కు-లున్నవి. అన్నిట గాశ్మీర లింగము ప్రశస్తము. అది యిహాముష్మికఫలములు రెండు నిచ్చు నని నందికిఁ దెల్పెను. నంది మరల బాణలింగ ముత్తమమంటివే ఆవివరము తెల్పుమన రేవానదిలో గనిపించు శిలలు లింగరూపములు, అవి నున్నగా నుండును. పిండీయుక్తములు. అవి పూజనీయములు ఎవని నోరు పంచాక్షరియందును మనస్సు శివచింతనమందును వర్తించునో భూతములందు సమత్వము వాదములపట్ల మూకత్వము పరస్త్రీ యెడల నపుంసకభావము నేరికుండునో యట్టివారికి శంభుఁడు సర్వదా వరదుఁడయి యున్నాఁడు.

—: (అధ్యా. 32.) శ్వేతుఁడను రాజు చరిత్ర :—

లోమశుండిట్లనియె : మునులారా ! పాశుపతధర్మములు, కాపాలిక భేదములు సంకోచవికాసములుగా మూకింతవఱ కెఱిఁగించితిని. మరేమి వినవలతురన్న మునులిట్లనిరి. శ్వేతుఁడను రాజచ్చరిత్ర మద్భుత మందురు. అది యూనతీయమే యన నతఁ డిట్లనియె. శ్వేతుఁడను రాజు ధర్మపరిపాలకుఁడు. శంభుభక్తుఁడు. కావున నతని కీతి బాధలు లేకుండెను. అతని యేలుబడిలో వర్ణాశ్రమాచారములు యథావిధిగా నడచుచుండెను. ఇట్లుండగా నతనిం గొనిరమ్మని యముఁడు భటుల కాజ్ఞ యిచ్చెను. వా రాతని యాజ్ఞను బరిపాలింప లేరైరి. అంత యముఁడు శివారాధనమందు సుదృఢసమాధిస్థితుఁడై ప్రశాంతుడై జ్ఞానమూర్తియైయున్న యా రాజునుగూర్చి తోభ మంది ఖడ్గధారియై వచ్చెను.

కాలరూపియగు దేవత యతనిం గని, 'ఓయీ నీవు దూతలతో వచ్చి యతనిం గొంపోనెంచియు నిట్లు భీరుఁడవై నిలబడిపోయినావు. ట్లు కాలాత్రిక్రమణము చేయఁగూడదు. నీ ధర్మము నీవు యథా విధిగా నిర్వర్తింప వేమని యడిగెను. అంతటఁ బితృపతి నాచేత కాదేమ. కాలభయనికి వెఱచి యిట్లు నిలువబడిపోయినా మనెను. అంతట కాలుఁడు రాజును బండింపనేగిన శంకరుఁడు స్వయంప్రకా శుఁడై యున్న యా రాజుదరిని సదాశివుఁడు సాక్షాత్కరించి భక్తభయహేతువుచే గాలుం గనుగొని వానిని దహించెను. దేవగణము లాదేవుని విన్నవించిరి. శ్వేతుఁడు తెలివిగొని రుద్రుని బెక్కురీతుల నుతించెను. మఱియు నీ కాలుని యపచారమేమి? నీ వితని నేల దహించితివని శంకరుని ప్రశ్నించెను. అంతటఁ బరమేశ్వరుఁడు నీకు భీతి లేనట్లికుఁడు. బహుజన రక్షకుండవగు నిన్ను రక్షింపనెంచి నిన్ను శిక్షించితిని. అనిన శ్వేతుఁడు కాలము ధర్మమూలము. ఇతఁడో ప్రళయహేతువుగదా! ఇతఁడు లేనిచో జగత్తు నిలువదు. కా వాని మజ్జీవింపఁ జేయగోరెద నన నా భక్తుని యభిలాష నాద రించి శంభుం డాతనికిఁ ప్రాణదాన మిచ్చెను.

హరహర! కాలకాల! త్రిపురాంతక! యోమదనాంతకాభయం
కర హర దక్షయజ్ఞహర! గావుము! దుస్సహకాలకంఠ ని
ర్విషభక్షణంబునఁ ప్రపంచముఁ బ్రోచిన యాప్తబాంధవా!
పరమమయాకరా శివ! శుభప్రద మంగళ మంగళాత్మకా!

కారణకారణా! సకల కల్మషవారణ! నీకిదే నమ
స్కారము లోకబాంధవ! నిసర్గ కృపాకర సోమసుందరా!
వేదైక గోచర శ్రుతి ప్రతిపాదిత భక్తలోక మం
దార! నగాత్మజాస్నిగ్ధసుధావిశదాకృతి! ప్రోవరా! శివా!

అని యిట్లు కాలుండు నుతించిన ననుగ్రహముసూపి గిరీశుండు స్వాపద మాపి పోయెను. నా చేమమ్మ కృపావిశేషము ననుభవించి కృతార్థుం డయ్యెను.

—: (33 అ) శివానుగ్రహము :—

మున్ను చండుఁడను నొక కిరాతుఁడు వనమున వేటాడి యలసి రాత్రి యొక మారేడుచెట్టుపైఁ గూరుచుండి మారేడాకులను క్రిందపడవేసెను. అవి యా చెట్టుక్రిందనున్న శివలింగముపై ననుకొనకయే పడెను. అది మాఘబహుళ చతుర్దశీదిన మగుటయు వాని భాగ్యము. అవ్వల వాఁడు చేపలపట్టుటకుఁ గ్రిందికి దిగెను. వాని భార్య ఘనోదరియను బోయత మగనిరాకకై యెదురుచూచు చుండెను. ఏ క్రూరజంతువుచేతనో వాఁడు హతుండయ్యెనని భావించెను. ఆరాత్రి యది కూడు నీరులేక పడియుండెను. మరునాటివేకువ నది యొకనదియొడ్డునకు వచ్చి మగని నచ్చటఁజూచి వృథా లంఘన ముంటిమి. వేగముగా రమ్ము. మాంసము సమృద్ధిగా నున్నది. తిందమనెను. ఆ బోయదంపతులు నదిలో స్నానమాడి యాహారము తినబోగా నొక కుక్క వచ్చి వారియన్నము తినివేసెను. చండి యా కుక్కను జంపఁబోయెను. బోయవాఁడు పెండ్లామును వారించి, కుక్క తిన్నను నేను తిన్నట్లే తృప్తిపడుచున్నాను. ఈ తుచ్ఛశరీరము క్షణభంగురము. దీని నింతగాఁ గాపాడుకొనుట మూఢత్వము. కావున నీ వా కుక్కపై కోపము విడువుమని బోధించెను. అదియు విని యా చతుర్దశినాడు రాత్రియంతయు జాగరణము చేసెను. అది శివరాత్రి గావున ననుకొనకయేసని లాభించిన యా యుపవాస జాగరణముల వలన శివప్రీతియై శివగణములు విమానములపై నాదంపతులం గొని శివసన్నిధానమున నుంచిరి. మాఘమాసమున శివలింగార్చన మనంత ఫలదము.

మున్నొక బ్రాహ్మణస్త్రీ విధవయై కాముకియై వర్తింపగా దానికొక చండాలునినలన నొక కొమరుకుగల్గెను. వాఁడు మహాపాపి. జూదరి, దొంగ. ఒకప్పుడు వాఁడు శివరాత్రియం దొక శివాలయము దరికివచ్చి శైవశాస్త్రప్రసంగము వినుట తటస్థించెను. దాని ఫలముచే వాఁడుత్తరజన్మమున చిత్రాంగదుని కుమారుఁడై రాజ్యలాభ

మందెను. అతఁడు శివసన్నిధానమున జాగరణముచేసి పుణ్యశాలి యయ్యెను. వాని కుత్తమజ్ఞానలాభము కల్గెను. అతఁడే దక్షయజ్ఞ ధ్వంసమునకై యవతరించిన వీరభద్రమూర్తి.

—: (అధ్యా 3ర) ద్యూత క్రీడ :—

మున్ను గైలాసమున పార్వతీపరమేశ్వరులు వినోదార్థముగా ద్యూతక్రీడ యాడుచుండిరి. నారదమహర్షి యా పురాణదంపతుల దర్శనార్థి మట కేగుదెంచి వారికి వందనమాచరించి వినుతించెను. పార్వతి యతనింగని యే యాట యుత్తమమైనదన నతఁడు ద్యూతక్రీడ (జూదము) చక్కనిదనెను. నీ కది యెట్లు తెలియును. తప శ్శాలివికదా యన నాతఁడు నా కాయాట తెలియదు? కాని నీ వడిగితివని తెల్పితి ననెను. ఆమె నారదుఁడు సాక్షిగా శంకరుని తో నాడుచు తొలుత శంకరుఁనిచే నోడింపఁబడి యర్ధచంద్రుఁడు మొదలగు నాభరణములను భర్త కర్పించెను. నారదుఁడామెను గని పరిహాసముచేయుట కామె చాలకోపించి మఱిమఱియాడి శంకరు నోడించి యతఁడుకట్టిన పందెములన్నియు గెల్చుకొనెను. అంతట నామె శంకరునింగాంచి "నాచే జయింపబడితివి," అని పలుమారు లనగా శివుడు నన్ను గెలుచువారు లేరు. నీవు గెల్చితిఁనుట వట్టి మాట. చాలుచాలు అనిన నామె చాలుచాలు ఈ మాటలు కట్టిపెట్టుము. లోకములో నెవ్వరు నిన్ను గెలువలేక పోవుదురుగాక ! నిన్ను గెల్చుదానను నే నొక్కతెనే యన నారదుఁడుకూడ భవాని ! ఇవి యేటిమాటలు ఇతఁడు భాగ్యవంతులకెల్ల భాగ్యవంతుఁడు, అరూఢుడు. ఈతని స్వరూపమెఱుంగక స్త్రీస్వభావమున నితనిని గెల్చితి ననుచున్నావు. ఇది వట్టి యసత్యమ యనెను. పార్వతి కోపించి నీవు బాలుఁడవు చపలుఁడవు. నాకడ నిట్లనకుము. నీవు మౌనముపట్టి కూర్చుండుము. అని మత్సరముగొని పలికెను. అంతట భృంగి కలిగించుకొని అమ్మా ! నీవు శంకరు నోడించుట కిల్ల. దక్ష

యజ్ఞధ్వంసముదగ్గరనుంచి యీతఁ ఛోడించిన వారిని లెక్క-
పెట్టుము. అని యేమేమో చెప్పిన పార్వతి యెనలేని కోపమున
మూఢా! శివుఁడు నాయుండే యున్నాఁడు. నేను శివను, అతఁడు
శివుఁడు. మా యిద్దరికి భేదము పలుక-చున్నావు. నీవు శివభక్తుడ
వేనా? అనిన భృంగి భవాని! నాకు తెలియకేమి? నీ తండ్రి యజ్ఞ
మున శివనిందచేయ నీ చెవులారవింటివి అందుచేతనేకదా యీజన్మము
వాసి మరల హిమగిరి కుదయింపనలసివచ్చినది. తపస్సమార్జితుఁడగు
శివునెడ నీవు భక్తికలదానవు. ఇట్లు పలుకనగునా? యనెను. అంతటఁ
గోపమువచ్చి నీకు మాంసము లభింపదుపొమ్మని శపించెను. మఱియు
శంకరుని చేయిపట్టుకొనిలాగి యతని యాభరణములగు వాసుకిని
మఱి యితరభూషణములను చంద్రకళను, గజచర్మమును నాకర్షించెను.
తుదకాతని కౌపీనముకూడ పరిహాసముగా నాకర్షించెను. అంతట
నచటనున్న భృంగి మొదలగు పరివారము పెడమొగము వెట్టిరి.
శంకరుఁడు సిగ్గుపడి, ఋషులుచూచిన నవ్వుదురు. దేవీ! గోచి
మాత్రమేని నాకు నిమ్మా యనెను. పార్వతి నవ్వి దారుకావనమున
నీ గోచికూడ లేకయే పరువెత్తినవాఁడవు. నీ కేదిలేకున్న నేమి?
జూదమున నిదికూడ కోల్పోయితి వనిన శంకరుఁడు రోషముగొని
తృతీయ లోచనముచే జూచెను. ప్రమథగణములు మహర్షులు భయ
భ్రాంతులైరి. అంతట దేవి సౌభాగ్యముద్రచేఁ దిలకించి యందఱి
యెడ ననుగ్రహముచూపుచు శంకరునితో నేను కాలుఁడనుగాను,
కాముడనుగాను, దక్షయజ్ఞమునుగాను, త్రిపురుడనుగాను, అంధకాసు
రుఁడ నంతకంటెనుగాను నీవు చూచినంతమాత్ర నయ్యెడిదేమి?
ఇది వ్యర్థము. విరూపాక్షుఁడను మాట నాముందు జెల్లదు. అని
యిట్లు పరమేశ్వరి పల్కినవిని దేవదేవుఁడు విజనమగు వన మేగుటయే
యిప్పు డుత్తమమనుకొని యేకాకియై గిరిజను వీడి పరమకారుణిక
మూర్తికావున పరమహంసలు సంచరించు తపోవనమున కేగెను.
ప్రమథగణములు వెంట సేవించుచు నరిగెను. పార్వతియంతఃపురమున
కేగి ప్రియవిరహమునఁ గుములుచుండెను. శంభుఁడు గణేశాది పరివా

రమును విడిచి సిద్ధవటమునకేగి యాత్మానుసంధానముసేసి యర్ధ నిమీలిత లోచనుఁడై చంద్రశేఖరుఁడు యోగీశ్వరుఁడై సమాధినిష్ఠు డయ్యెను. పరమశివుని యీ పరమతపస్వివేషము తపస్వులకెల్ల ముచ్చట గొల్పునది యయి యాత్మబోధరూపమై విలసిల్లెను.

(3౫) అట్లు శంకరుఁడు మునినిష్ఠ నున్నతతి విజయ యను చెలికత్తె గారిదగ్గర నిల్చి అమ్మా! వ్యర్థముగా స్వామితోఁ గయ్యము దెచ్చికొంటివి. ఈజూద మెందులకు వచ్చిపడ్డదే? ఇపుడైన మాతో నీవు శంభుని సన్నిధికేగి క్షమార్పణము చెప్పుకొనవే. అతఁడు దయా మయుఁడు కదే! అనిన శాంకరి యించుక నవ్వి ధీరమైన చిత్త ముతో పరమార్థ గంభీరముగా నిట్లనియె. విజయా! నాచే జయింపఁ బడినవాఁడు శంకరుఁడు. మున్ను పరమ విభూతిసంపన్నుఁడై యిపుడు సిగ్గువిడిచినాఁడు. నేను జేయవలసినపని కొంచెమేని యిపుడు లేదు. నేను లేనిచో నితఁడు విరూపుఁడే. నాతోఁ గూడినపుడే యితఁడు రూపవంతుఁడు, నా కతనితో వియోగ సంయోగము లనునవి లేవు. నిరాకారుఁడగు వానికి నామూలమునసే యొక యాకార మేర్పడినది. నేనే యీవిశ్వము నాతనికి క్రీడార్థముగ గల్పించితిని. చూడు నా క్రీడావిలాసము. అని యప్పుడే బోయదాని వేసముధరించి శివునిసన్ని ధానమున కేగెను.

—: శ బ రీ వి లా స ము :—

చేతనొక విల్లుబూని, శిరమున నెమలిపించము చెఱివి, మెడలో పగడములు మొదలగు పూసలుదాల్చి మొగలిరేకు జుట్టున ముడిచి జగదేకసుందరియై మఱికొందరు బోయవనితలు వెంటరా భృంగీనాద ముతో మన్మథుని బునరుజ్జీవింపఁ జేయునదై రాజహంసవోలె మంద మందముగ నొయ్యారముగ నడచుచు నేకాకియై సుమాధిగతుండైన స్మరవైరి సన్నిధానమునఁ జరించెను. సమాధి సాలించి శంకరుఁ డా శబరాంగనను గాంచి సుందరి! నీవెవ్వతెవో? ఇచట నేల సంచరించె

దవు నిజము పలుకు మన శివ, 'భ ర్త జా డ వెదకుచున్నాను. అతఁడు సర్వజ్ఞుఁడు, స్వతంత్రుఁడు, నిర్వికారుఁడు, జగత్ప్రభువు' అన వృషభధ్వజుఁడు 'కల్యాణి ! నేనే నీ కర్హుఁడనగు స్వామిని. విమర్శించు కొనుము.' అనిన విని దేవి చిఱునవ్వు నవ్వి, 'సరికాని ! ఒక్కమాట యడిగెదను. నీవు నిర్గుణుడవు. నిన్ను తపస్సుచే నేను వరించితిని. కాని క్షణములో ననున్ను విడిచిపోయితివి. ప్రాణుల కందరానివాఁడవు కావున నిప్పుడన్న ట్లెంకొకమా రనకుము.' అన 'విశాలాక్షి ! అట్లు గాదు. తపస్వినియగు పార్వతిని నేను విడువలేదు. విడిచితినేని మఱి పల్కవలసిన దేమున్నది ? కావున దేవీ ! దీనజన ప్రియుఁడనై దైన్యము నొందిన ననున్నగని యుచితసౌజన్యము నాతోఁ బలుకును.' అనియిట్లు ప్రార్థింపబడి గిరికన్య నవ్వి పరిహాసమునకు 'నీవు తపోధనుఁడవు. మహాయోగివి. విరక్తుఁడవు. నిరంజనుఁడవు నై యున్నావు. ఆత్మారాముఁడవు. నిర్ద్వంద్వుఁడవు నై కుసుమబాణుం జయించిన వాఁడవు. ఇపుడు సాక్షా ద్విరూపాక్షుఁడవయి నాయెదుట సాక్షాత్కరించితివి. సర్వులకు నందరాని నిన్ను నేను బడయుటయు దుర్లభమే. కావున నీవింతగా వేడికొనవేల ?' అంతట మదనాంతకుఁడు 'సుందరీ ! నాకు భార్యవుకమ్మ్మ.' అని యామెచేయి పట్టుకొనెను. ఆమె నవ్వుచు "వదలు వదలుము. తాపసుండవై యిట్లు చేయుట తగదు. బలాత్కారముగ నెకసక్కెము లాడుట న్యాయముకాదు. కావలె నన్న మాతండ్రిని యాచింపుము. లేనియెడల పరాభవ మందెదవు" అన మీతండ్రి యెచటనున్నాఁడో తెల్పుమని శివుఁ డనెను. అంతట దేవి కైలాసద్వారముకడనున్న హిమవంతునిజూపిన నతఁ డా గిరిరాజు నర్థించిన నతఁ డల్లునెంతయు సత్కరించి నుతించి నీవు సర్వజగము లకు స్వామివి. దాతవు. నీకు నేనా యిచ్చువాఁడను. నాకన్యను బరిగ్రహించి ననున్నుఁ గృతార్థుంజేయవే యని వేడుకొనెను. అంతట నారదమహర్షి యేతెంచి శంభుని వినుతించెను. అంతట శంకరుఁడు "సురమునీ ! నీవన్నట్లు స్త్రీవ్యామోహితులు కానివా రుండరు. నేనే యీ గిరికన్యచే వ్యామోహితుండనైతిని చూచితివికదా" అని పలికి నిరాలంబమైన మార్గమున సంచరింప గంధమాదనము విడిచి

యేగెద ననెను. నారదుం డంతట గిరిజను హిమవంతుని పార్శ్వదులనుగని 'ఈ మహాదేవుఁడు మనకు వంద్యుఁడు స్తవనీయుఁడు. జగన్నాథుఁడీతఁడే' యనియె.

—: శివరాజ్యాభిషేకము :—

పర్వతమూర్తులందరు సాష్టాంగ ప్రణామము లాచరించి లోక శంకరా! శంకరా! యని పలురీతుల వినుతించిరి. బృహస్పతి శివుని కభిషేకము గావించెను. దేవదుందుభులు మ్రోసెను. పుష్ప వర్షము గురిసెను. బ్రహ్మాది పరివృతుండై యోగీశ్వరేశ్వరుండగు హరుఁడు గిరిజతో పరమమంగళముగ దివ్యాసన మధిష్ఠించి యుండెను. ఇట్టిది శంకరుని లీల లనేకములు పాపహరములు కలవు. వ్యాస ప్రసాదమున నిదియంతయు వింటిని. ఈ శివశాస్త్రము వేదగర్భము జ్ఞానాత్మకము. జనులు శ్రద్ధాభక్తులయి చదివినవారు విన్నవారు పరమోత్తమపదము నందుదురు.

ఇది స్కాందాన మహేశఖండమునఁ దండ్రీ! యుంతు కేదార మ న్నది పుణ్య మ్మునిఖండ మాంధ్రమున జంద్రస్మేరకోటీర ! త్వ త్పదరేఖ గురుదేవతా ! మము దయం బాలింపు వ్యాసోక్తి సం పదలో భావము భావగోచరముగం బల్కింపరా ! శంకరా !

శ్రీ దేవా ! తావకపర
మాదేశాసాదితాద్భుతావేశముచే
నిదియ స్కాంద సుధాంబుధిఁ
జేపోడై యేలుకొను శశిద్యుతిమౌళీ.

ఇది ఆంధ్ర స్కాందమహాపురాణమున
మాహేశ్వరఖండమున
కేదారఖండము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ రస్తు
శ్రీ గురు భ్యో నమ:

ఆంధ్ర స్కాందము

1. మా హే శ్వ ర ఖం డ ము లో కౌ మా రి కా ఖం డ ము—అ

—; అర్జునుం డప్సరసలను శాపవిముక్తులఁ గావించుట :—

దక్షిణసముద్రతీరమున నేయే తీర్థములు గలనో యెందు సర్వ తీర్థ ఫలము గల్గునని నారదాదులు తెల్పుదురో వాని ప్రభావవిశే షములను విను వేడుకగొంటిమన నుగ్రశ్రవుం డమ్మునుల కిట్లు తెలు పందొడంగెను. మును మునులిట్లు యడిగిన నానందస్ఫులకితుండై కృష్ణద్వైపాయనుండు నాకు దెలిపిన కుమారస్వామిక్షేత్రమహి మను, తత్ క్షేత్ర విచిత్రచరిత్రమును గుమారగీతంబైన గాథయుం గల దవియెల్ల దేవర్షి బృందములచేతను పితృదేవతలచేతను బూజి తంబులైనవి. సదాచారసంపన్నుండై యెవ్వండేని యద్దేవుతీర్థము సేవించిన నాతనికి నావలె బ్రహ్మలోకనివాసము తప్పదు. బ్రహ్మ లోకముకంటె విష్ణులోకము నద్దానికంటె గుహలోకము నున్నతో న్నతములు. మునుపు నారదభగవానుం డర్జునున కెటింగించిన యద్భుత రసావహమగు కథయొకటిగల దదివినిపించెద నవధరింపుఁడు.

ఒకానొక కారణమునఁ బార్థుఁడు మణికూటంబు వెలువడి దక్షిణసముద్రానూపప్రాంతమున పంచతీర్థములు గలవని విని వానిని సేవింప నేగెను. అంతమున్ను మహర్షులా తీర్థమ్ములం దడుగిడుటకై న జంకుచుండిరి. అవి కుమారేశ్వరము స్తంభేశ్వరము సౌభద్రము శచీ దేవికి ప్రియంబగు బర్కరేశ్వరమును కరంధముడను నృపతికి ప్రియ మ్మగు మహాకాలము భరద్వాజమునివరున కిష్టమగు సిద్ధేశ్వరము ననునవి. పరమపావనమయ్యు నా తీర్థపంచకము నిర్జనమ్మగుట యరసి కురుపుంగవుడు తనతోనున్న నారదశిష్యులగు మహర్షులం

గని బ్రహ్మవాదుల కీ తీర్థమ్ము లసేవ్యంబులగుటకు గతమేమన నిం డైదు మొసళ్ళు గల వవి తపోధనులం గ్రసించుచున్నందున నిం దెవ్వరు నడుగిడ రన నవక్రవిక్రముండగు నతడు వానిని సేవించి తిరెదనని నిశ్చయించె. ఋషిబృంద 'మర్జునా! పండ్రెండు సంవ త్సరము లక్కొద సంఖ్యాకములగు దివ్యతీర్థమ్ముల గ్రుంకులిడితివి. నీ కివ్వాని సేవింపకున్న నేమయ్యె? పతంగవ్రతమూ ననేల?' అనగా మిడుత యగ్నిని జూచి పండని దూకి నశించునట్లు, లేక పక్షి వేట గాని పాటవిని వలం దగులుకొనునట్లు పుణ్యాశచే నిమ్మడుగుల ం జొచ్చి నక్రముల ముఖమున చచ్చిపోనేలయని మానుల నన ఫల్గునుండిట్లనియె.

ఇప్పుడు దయాసారులయి మీరేమని రది సారముగల పలుకని మీకందురా? మహాత్ములు ధర్మమున కాసపడు నరుని వారింప జనదు. మందమతియై యెవ్వండేని వారించు నాతండు స్వాశ్రిత లోకమ్ము వేడినిట్లూర్పుల కెరయై భస్మమై పోగలడు. జీవిత మిది మెఱుపుతీవవలె ఱుణికము. అది ధర్మమునకై ఱుయమ్మగునేని యంతకంటె గావలసినదేమి? ఏవాని యాలుబిడ్డలు క్షేత్రవిత్తా దులు ప్రాణమును ధర్మనిమిత్తముగ వినిమయమ్మొలగునో వాడే మానవుడు. అనవిని మునులు 'కుంతీకుమార! ఇట్టి యత్యుత్తమ ధర్మము నుద్ఘాటించు నీవు దీర్ఘాయుష్మంతుడ వయ్యెదవుగాక! నీమనం బెప్పుడును ధర్మనిరూఢంబగుగాక! నీకేది యభిమత మ్మట్లు సేయు' మన నమ్మహామహుల యాశీర్వాదలాభమున బడసి వారిచే సంస్తుతుడై భరతకుల సత్తముడాతీర్థమ్ముల నవగాహనము సేయనరిగెను. తొలుత నతడు సౌభద్రతీర్థమున నప్పుడ చొచ్చి స్నానము నొనరించెను. తోడనే యొక మొసలి యాతనిం బట్టుకొనెను. దాని నొకచేత బట్టు కొనియే యవ్వీరుండు నీరువెడలి యొడ్డునకురాగా న మ్మకరమ్ము సకలాభరణభూషితయై యనుపమప్రభ నొక దివ్యసుందరియై యెదుట గానవచ్చెను. అతండు గని 'కల్యాణి! నీ వెవతవు? నీ వీ జలమునం దుండ గతమేమి? ఇట్లు నక్రమ్మగుటకు నీవేమి వక్రమొనరించి తివి?' అని యడుగ నయ్యింతి 'కుంతీనందన! నేను దేవోద్యానమున

వసించు నొక యప్సరసను. కుబేరునికి వల్లభను. వర్చయని నన్నం దురు. నాకు నల్గురు చెలికత్తెలు కలరు. వారును నేను నింద్రసద నంబు వెడలి యొకనాడొకయెడ నొక్క విప్రబాలకు ననుపమరూప లావణ్య నధీత సకలవేదు నని కేతను నకించను నేకాంతవర్తను గాంచి తిమి. భాను నట్లున్న యాతని తపోదీప్తిచే సయ్యారణ్యమెల్ల తేజో మయంబయ్యె. వాని యత్యద్భుత దర్శనమునకు మోహించి తపో విఘ్నమ్ము గావింపవలయునని యవని కవతరించితిని. నేనును సారభేయి సామేయి బుద్బుదలత యను నప్సరసల మైదుగుర మొక్కమా రకుమారమును సన్నిధికరిగి పాడుచు నాడుచు నతని లోభవశుం గావింప యత్నించితిమి. అవ్వీరుండు మాయెడ మనసుగొనడయ్యె. కంపింపక యట్లనే వినిర్మలమగు తపమ్మున నుండి యుత్థితుండై కోపముగొని మీరందరు నక్రంబులై జలమ్ములబడి యుండుదురు గాక' యని శపించెను. అంతట మేము వ్యథనొంది యత్తపోధను శర ణొందితిమి. రూపయౌవనమదంబున గందర్పదర్పమ్మున నీ యకార్య కరణమ్మునకుం జొచ్చితిమి. నీవు సద్బ్రాహ్మణుండ విది శాపమ్మ్ర గాదు మమ్మ్ర జంపుటయే. శంసితాత్ముడవగు నిన్ను మోహింప జేయ వచ్చినమాట నిజమే కాని యబల లవధ్యలని ధర్మజ్ఞులందురు. శిష్టులు శరణాగతుల నాదరింతురు. శరణ్యుడ వగు నీయండ చేరిన మమ్మ్ర క్షమింపుము. అనిన విని యమ్మ్రని వారియెడ బ్రసన్నుండై "మీ వర్తనముంగని చిత్తమ్మున నేనును ముగ్ధుండనైతిని. ఆహా! ఎంత దుంగుకుడు? ఎంత మోహము? ఎంతపాపమున కొడిగట్టితిరి? మృత్యువు నెత్తిపై నాడుచున్నదని యెఱింగినవాని కాహారమైన నోటికిఁబోదే. అట్టియెడ గామవికారములకు దావెక్కడ? అయ్యో మనుష్యజన్మము దుర్లభము. అద్దానిని స్త్రీవ్యామోహితులు తృణ ప్రాయంబుగ గణింతురు.

జన్మమెత్తిన దెందులకు? ఎత్తిన నెత్తుదురుగాక. ఇట్లు విశ్వం ఖిలమయిన కామవృత్తిం జరించుట నింద్యము. బ్రహ్మ విశ్వవృద్ధికై మిథునమును సృజించెను. అది యట్లనే పరిపాలింపదగు, నందు దోస

మొకింతయు లేదు. బ్రాహ్మణాగ్నిసాక్షికముగ బంధువులచే నీయ బడిన యింతితో గాపురముసేయుట ధన్యతాపాదకము. సర్వశ్రేయః ప్రదమ్మును. ప్రకృతిపురుష సంయోగ మట్టిదైన స్త్రీపురుష యోగము క్రమసాధ్యమ్మగునేని గుణమున్నది కాని యది యవిధి సాధితమగునే నంతకంటె దోషములేదు. పంచముఖమైన పురమున నేకాదశ భటులతోగూడి యంగనతో బహుసంతానముతో దత్పుర ద్వారమున గావలియుండువాడు చైతన్యరహితుండు (జడుడు) ఎట్లగును? (ఇక్కడ పంచముఖమైన పురమనగా బంచభూతాత్మక మైనశరీరము. అం దేకాదశభటులనగా పంచజ్ఞానేంద్రియములు పంచ కర్మేంద్రియములు మనస్సును. అంగనయనగా బ్రకృతి. అదే సత్త్వ రజ స్తమోగుణ సామ్యావస్థ. సంతానమనగా నిక్కడ సంకల్ప వికల్పములే. ద్వారమనగా హృదయగుహ. ఆద్వారమున గావలి యుండువా డనగా జీవాత్మ. (స్త్రీతో సమావేశము దేవయజ్ఞ ప్రముఖ పంచయజ్ఞములచేతను విశ్వమున కుపకారము చేయుటకు గృహస్థాశ్రమ మేర్పరుపబడినది. మూఢు లీ యుత్తమాశ్రమ ధర్మము నన్యథా యొనర్చి మలిన మొనర్తురు. ఆహా! వినుండు. నీశుశ్రూష శుభదాయకము కాదేని చేతులెత్తి యాక్రందించెద. ఎవ్వడు నామాట లాలించునో! సప్తధాతు సారమగు వీర్యమును దన కుచితమైన స్థానమునగాక కుత్సితయోనియందు నిక్షేపించువారిం గూర్చి యముడిట్లనియె. అట్టివాడు మొదట నోషధీద్రోహి. ఆ మీద నాత్మద్రోహి. పిమ్మట పితృద్రోహి. తుదకు విశ్వద్రోహియు నై యనేకవర్షములు పాతకము నొందును. మనుష్యులు పితృదేవతలు దేవతలు మునులు సర్వభూతములు గృహస్థు నాశ్రయించి బ్రతుకు చున్నవి కావున మానవుడు గృహియై నియమపాలనము సేయనగును. మనస్సు వాక్కు- జిహ్వ చెవులు చేతులు మొదలగు నింద్రియముల నదుపులో బెట్టుకొనుటయే యుత్తమతీర్థమనియు నట్లు కాకుండుట కాకతీర్థమనియు దెలుపబడినది. కాకిబ్రతుకుగల నరునిజూచి తామసు లగు జనులు హంసయని ప్రశంసించి హర్షింతురు. అట్టి కాకితో

దేవతల కేమిప్రయోజనము? అని యీవిధముగా నమ్మి స్త్రీజాతి నిర్మాణమును స్మరించి త్రిలోకాభ్యుదయము నాసించిన నామనసు పాపమున కెట్లొడబడును. ఇతర మానవుల యనుభవమును శాస్త్ర దృష్టమ్మును సమీకరించి యమలోకయాతనల నరసియున్న నేనెట్లు ప్రత్యక్షముగా మోహపడెదను? మీయెడల నాకెట్టి ద్వేషమును లేదు. ఎవ రెందుల కీశ్వరునిచే సృష్టింపబడిరో యందుల కనువుగా వారు సత్యాసత్యముల నాచరింతురు. శతము, సహస్రము విశ్వమును నీపదము లక్షయవాచకములే. నేను శతమను పరిమితినిబెట్టి శపించిన నాశాపములో శతశబ్ద మక్షయవాచకము గాదు. అనగా మీకీశాపము సరిగా నూరేండ్లే యుండునని భావము. మీరు మకర ములై పురుషుల నాకర్షించుచుండగా నొకానొక పురుషశ్రేష్ఠుండు తానే మిమ్ములనాకర్షించి యొడ్డునకు విసరినప్పుడు మీ పూర్వ రూపము మీరందగలరు. హాస్యమున కేని యసత్యమాడి యెఱుంగను. అపుడు మీకుగల్గిన పరిశుద్ధి కల్యాణకరముకాగలదన నేమమ్మునిపుంగ వున కెఱిగి ప్రదక్షిణ మాచరించి శాపమునుగూర్చిన విచారముతో నటనుండి కదలి చనుచుం ద్రోవలో దేవర్షియగు నారదుని సందర్శన భాగ్యము నందితిమి. మే మమ్మహర్షికి మ్రొక్కి మాకథ విన్నవింపగా "దక్షిణసముద్రతీరమున బుణ్యరమణీయములుగు పంచతీర్థములు గలవు. మీరచ్చట కేగి యుండుడు. మి మ్మాదుఃఖమునుండి బొండవమధ్యము డగు ధనంజయు డుద్ధరింపగలడు" అనియె. కావున నీ వమ్మహర్షి వచ నమును సత్యమొనరింప నర్హుడవు. మీ వంటి సాధులజన్మము దీనోప కారకమన విని యర్జునుం డాతీర్థములండు స్నానమాచరించి వరుసగా నయ్యందఱ నుద్ధరించెను. అవ్వల నవ్వీరున కవ్వామలోచనలు నమ స్కరించి జయసుపల్కి దీవించి వెడలిపోనున్నతఱి ఎంతహీనుడైన నెవ్వండేని దనకు బూజ్యమైన తావున కనర్థంబు గల్గింపడు? దేవర్షి తనకు బూజ్యమైన యీ తీర్థమున మీ రుండుట కెట్లొప్పెను? అతి బల ప్రభావసంపన్నులైన నవదుర్గలు, సిద్ధేశ్వరుండు సిద్ధగణపతియు నధిష్ఠించియున్న యీ క్షేత్రమున మీయునికి యెట్లు సాధ్యమైనది. ఇందరిలో నొక్కొక్కరే దేవతలనైన వారింప సమర్థులు. తీర్థనిరోధ

మొనరించు మిమ్ముల నయ్యెల్లరుం గూడి కూడ నివారింపరైరని నామనము దోలాయిత్తమగుచున్నది. సత్యము విన గౌతుకమగుచున్నది. తెల్పుండన నయ్యప్సరసలు 'చక్కగా నడగితివి. అల్లదె యుత్తరదిశం జూడు మదిగో ద్విజపరివృతుండై పూజ్యుండగు నారదమని యేతెం చెడిని నీవడిగినదాని కతండ బదులుసెప్పగల'డని యయ్యంగనలు గగనమున జనిరి.

–: (అధ్యా. ౨.) నరనారద సంవాదము - దానప్రశంస :-

ఇంద్రనందనుడు - మునీంద్రవందితుడగు నా బృందారకమౌని పుంగవున కెదురేగి చరణమ్ములవ్రాలి యయ్యందరికి వందన మాచ రించెను. 'ధనంజయా! శత్రులం గెలువుము. నీ మనంబు ధర్మము నందును దేవబ్రాహ్మణులందును నిలుచుగాక! ద్వాదశవార్షికమ్మయిన యిమ్మహాయాత్రయం దేమైన ఖేదముగాని కోపముగాని నీకు గలు గదుగదా? మునులమనంబులుకూడ విష్ణుములకుగురియై తీర్థయాత్ర లందు ఖిన్నంబు లగుచుండును. నీవట్టిదోషమ్ములకు వశుండవుగాక యుంటివికదా? అంగిరస్సుచేనుపగీతమ్మైన గాథ నిట నుదాహరిం చెద. "ఎవనిహస్తములు పాదములు మనమ్మును నియమితములై యుండునో, యెవ్వనిచేతలు కామక్రోధాధి వికారదూరము లగునో యతడు తీర్థఫలమందును." ఇందు నీ హృదయము గుదురుకొన జేసి కొనుము. యుధిష్ఠిరుడన్నయై కేశవునంతవాడు నెచ్చెలియైయున్న నీవింతకు వేరుగా నెట్లూహింతువు? అయినను బ్రాహ్మణులవలన శిక్షణమందుట నరుల కావశ్యకము. మేము విష్ణునిచే నీలోకమున నుపదేష్టలుగా స్థాపింపబడితిమి. బ్రాహ్మణులం గూర్చి విష్ణుగీతంబగు గాథయు నిట్లు వినంబడు "ఎవ్వని యమృతప్రాయమయిన యశస్సు వినుట యును తీర్థస్నానముచే జండాలుడు మొదలుగ నెల్లజగమ్ము నాక్షణమ పవిత్రమగునో యట్టి నేను విప్రోత్తములగు మీ చేత నుత్తమ తీర్థభూతుండ ననుకీర్తి ప్రతిష్ఠ లందగల్గితిని. అట్టి మీకు

ప్రతికూలముగ వర్తించునేని నా బాహువునైన ఖండించుటకు వెను దీయను" అని. మాసేమము నభిలషించు నీ కొక్కప్రియమ్ము సెప్పెదము. యాదవులును బాండవులు కుశలులై యున్నారు. ధృతరాష్ట్రశాసనమున భీముఁ డిప్పుడే కురుద్రోహియగు వీరవర్మను సంహరించెను. అతఁడు బలి యంత బలశాలి, అజయ్యుఁడు. ముల్లు ముల్లుచే నుద్ధరింపబడినట్లు భీమునిచే నాతఁడు నిర్మూలింపబడెను. అన నారదువాక్యమ్ము లాలించి పార్థుండు "బ్రాహ్మణానుమతంబున వర్తించుచు దదారాధకులైనవారికి క్షేమమ్ముగాక యెం డేమగును? నేను శక్తికొలది దీర్థాటనమాచరించుచు నిందందు పరమానంద భరితుడనై యుంటిని. తాము త్రిలోకసంచారులు. మీ యెఱుంగని మహిమలు లేవు. ఈ తీర్థపంచకము మీచే సర్వాతిశాయి ప్రభావ ధుర్యమయ్యెనని యూర్వమును తెలుపగా వింటిని. ఆ మూలాగ్రముగ నా కథవిన గుతూహలమయ్యెఁనన నమ్మహర్షి యిట్లనియె. అర్జునా! నీవు గుణశాలివి. ధర్మసంభృతములైన గుణములను గుణభూషణులే విన నర్హులు. సాధువులకు సతీక్ష్ణ తనము వలనను బాధుల కసదాలాపము వలనను నాయువు ప్రగమించుచుండుగావున నీ కీతీర్థప్రభావంబు బహుముఖములం బ్రశంసించెద నవధరింపుము:

మున్ను కపిలునితో బ్రహ్మలోకమున కరిగితిని. మా తండ్రి దేవర్షి రాజర్షి సంఘములు మూర్తులను ధరించియు ధరింపకయుం దన్ను సేవింప నక్షత్రముల నడుమనున్న చంద్రునివలె రాజిల్లుచుం డెను. నే నాయనను కపిలునితో దర్శించి ప్రణతుండనై ప్రమోదభరి తుండనై కటాక్షమాత్రమున ననుయుక్తస్వాగతుండనై యచట గూరుచుంటిని. అంతలో జగద్వార్తల నివేదింప వార్తాహరులు రాజీవాసను సన్నిధానమున కేతెంచిరి. పితామహుం డమృతకల్పం బగు దృష్టిచే వారల నాప్లావింపజేయుచు "ఎందెందు మీరు సంచ రించితిరి? ఏమేమి వింతలం జూచితిరి? వింటిరి? పుణ్యావహమ్ముగు నద్భుతమేదేని తెలుపుఁడన వారిలో నగ్రేసరుండగు సుశ్రవుండను నాతఁ డజునికి మ్రొక్కి యిట్లనియె. రవిముందు దీపమట్లు ప్రభువు

సమ్మఖమున మేము నిలిచి విజ్ఞాపించుట. అయినను లోకక్షేమము నకై ప్రేరణసేయు మీ కించుక నివేదింపవలసియున్నది. కాత్యా యనుండను ముని బహుధర్మముల వినికిగల్గియు నందలి సారమెఱుంగ గోరి యొంటి బూటనవ్రేలిపై జిరకాలము నిలిచి తపమొనరించు చుండగా దివ్యవాణి "సరస్వతీతీరమునందు సారస్వతుండను ఋషి గలం డతని నడుగుము. ధర్మసూక్ష్మజ్ఞుడగు నాతడు నీకు ధర్మసార మేదియో తెల్పు" నన నమ్మని సన్నిధికేగి మ్రొక్కి యిట్లు ప్రశ్నిం చెను. సత్యము శౌచము సాంఖ్యము యోగము క్షమ ఆర్జవము మౌనము పాండిత్యము .సమ్యగ్జ్ఞానము వైరాగ్యము అగ్నిష్టోమాది కర్మములు మొదలుగా నొక్కొక్కదాని నొక్కొక్క రుత్తమ ధర్మ ముగా ప్రశంసించుచున్నారు. మఱికొందరు సమలోష్టాశ్మకాంచన మ్మగు నాత్మజ్ఞానమును (అనగా మట్టి రాయి బంగారము సమముగా జూచు సమత్వదృష్టిని) పరమోత్తమ ధర్మముగా గణించుచున్నారు. ఇట్టి స్థితిలో లోకులు కృత్యాకృత్య విధులం దేది శ్రేయస్కరమో యెఱుంగనేరక వ్యామోహపడుచున్నారు. ఇందేదియుత్తమకృత్య మో యేది మహాత్ముల కనుష్ఠేయమో యేది సర్వార్థసాధకమో నా కానతీయ నీవ తగుదువు" అన సారస్వతుం డిట్లనియె.

సరస్వతి నాకేది తెల్పె నట్టి సారముం దెల్పెద వినుము. ఈ జగమంతయు ఛాయారూపము. (క్రీనీడనంటిది) పుట్టుటయుం గిట్టు టయు దీని ధర్మము. ఇది చంచలనయనా దృగంచలచంచలము. ధనము నాయువు యౌవనము భోగములును జలబింబిత చంద్రబింబమ ట్లస్థిరమ్ములని లెస్సగ బుద్ధిం దెలిసి "స్థాణుదానము" అను నుత్తమ ధర్మము నాశ్రయింపవలయును. శ్రుతి దానశీలుడగు మానవుడు పాపముసేయ డని చెప్పుచున్నది. స్థాణుభక్తుండు జన్మ మృత్యువుల నందడని వేదవాక్యము గలదు. సావర్ణి గానముసేసిన రెండుగాథల నిదె యవధరింపుము. "ధర్మదేవత వృషరూపము. వృషభము తద్వాహనము. అమ్మహాదేవుడే ధర్మస్వరూపుడు. అతడే పూజ్యుడు. ధర్మాధర్మము లుదకమై దుఃఖములు సుడులై తమోఘోరమై కోపమే

పంకమై మదమే మొసలియై లోభమే బుద్బుదమై సుసంకటమై దురభిమాన గంభీర పాతాళమైన సంసార మొక మహా సాగరము. సత్త్వగుణ రూపమైన నౌక యొక్కటియే తరణసాధనమై యందు రాజిల్లుచున్నది. దాని నాధారముగఁజేసి హరుండను సరంగొక్కఁడే యీ భవసముద్రమును దరింపజేయుచున్నాఁడు. దానము శీలము వ్రతము కీర్తి ధర్మము ఆయువు పరోపకారము నను నియ్యవి యసార మైన శరీరమునుండి సారముం దీయగల సాధనములు. ధర్మమునెడ రాగము, వేదమునెడ నాలోచన, ధనమునై వ్యసనము, ఇంద్రియ విషయమ్ములందు వైరాగ్యమును గుదిరెనేని జన్మమెత్తినందులకు ఫలము లభించినట్లే. ఈ పవిత్ర భారతదేశమున నధ్రువంబైన మనుష్యజన్మ మెత్తి యాత్మశ్రేయమ్ము నొసరింపకున్న వాఁడాత్మ వంచనము చేసికొన్నట్లే. సురాసురులకేని మానవజన్మ మతి దుర్లభము. అది గడించి నరకమునకు బోనియట్లు వర్తింపవలయు. మానుష్యము సర్వార్థసాధకము. సర్వాధారము. అట్టిది నీ కయత్నలబ్ధమ్మయ్యెను. అట్టి మూలమును నీవు సంరక్షించుకొనుము. అమూల్యమైన పుణ్యమూల్యమ్ము చెల్లించి యీ శరీరనౌకను గొంటివి. అది పగిలిపోకుండునంతలో నద్దానింగొని దుఃఖోదధిదాటి యొక యొడ్డు చేరుకొనుట మంచిదిగద. అవికారమైన చక్కని శరీరమువడసియు సంసారము గడచిపోనేరని నరాధము ఁడాత్మహంతకుఁడు. ఈశరీర మూతసేసికొనియే యతులు తపము లాచరింతురు. యజ్ఞ.లగ్నులు వేల్తురు. పరలోకముకొఱకు దాతలు దానములు సేయుదురు. అనిన విని కాత్యాయనుం డిట్లనియె. సారస్వతా ! దానమునకంటె తపస్సు కంటె దుష్కర మేయది ? చనిపోయినతరువాత దానివలన గలుగ బోవు మహాఫలమేమి ? తెలుపు మన నాతండు వెండియు నిట్లనియె.

దానముకంటె దుష్కరమయినది లేదు. ఇది ప్రత్యక్ష విష యము. ఇందులకు లోకమే సాక్షి. ప్రాణములకైన తెగించి విత్తము నకై నరులు నడిసముద్రమైన నట్టడవియైన కొండలయిన గుహాలైనం దురాశచే జొరబారుదురు గద ! శ్వవృత్తి యనబడు సేవావృత్తి

కొడబడుదురు. హింసాప్రాయంబును బహుక్లేశావహంబునగు వ్యవసాయమ్మునకు మఱికొందరు బూనెదరు. ప్రాణములకంటె దియ్యనై బహుళాయాసలబ్ధంబును దుఃఖార్తితంబునగు విత్తంబును ద్యజించుట సుదుష్కరము. ఒరులకిచ్చినదియు దా ననుభవించినదియు నగు ధనమే ధనికుని ధనము. అవ్వల వాడు చనిన వాని దారలత్రోధనములతో ననుయ్యలు క్రీడింతురు. దినదినము యాచింపవచ్చు బిచ్చగాడు గురువేయని భావించెదను. అత డద్దమును దినదినము తుడిచి పరిశుభ్రము సేయునట్లు మనసులోని పంకమును దుడిచి పరిశుద్ధుని జేయును. ఇచ్చినది యిచ్చినట్లపోదు. మఱియు బెంపొందును. కూపములోని నీరుతోడి నలుదెసల జల్లినకొలది చల్లని నీరూరుటయెకాక పోయినకొలది పరిశుద్ధమగు నుదకము లభించును. మూర్ఖుఁడొకైకజన్మసుఖానుభవముకొఱకు బహుజన్మ సహస్రము లాహుతిసేయును. ప్రాజ్ఞుండు జన్మసహస్రసుఖ లాభమునకై యొక జన్మమును వెచ్చబెట్టును. మూర్ఖు డిహలోకమున దరిద్రుడ నగుమనని శంకించి యెవ్వానికిని ధనముల నీయఁడు. ప్రాజ్ఞు డాముష్మిక దారిద్ర్యమునకు వెఱచి యిక్కడనే సర్వమును ద్యాగము చేయును. నాశనశీలమగు శరీరమునాశ్రయించిన జీవుడు ధనము నేమిసేయ గలడు? ఏ శరీరపోషణకు ధనమాసింతురో యా శరీరము ధనము కంటె నశాశ్వతము.. మున్ను నాస్తినాస్తి (లేదు లేదు) యని యభ్యసించిన రెండక్షరములే తరువాత దేహి దేహి (ఇమ్ము ఇమ్ము) యను రెండక్షరములుగా బరిణమించును. 'దేహి' యని నేనడుగుకొనువా రనుభవించు నైచ్యమెల్ల మున్ను పెట్టిపుట్టని దానియొక్క పరిణామమే. దాత యుపకారమునకే యాచకుడు దేహియని పల్కుట. అందువలననే దాత పైచేయియై ప్రతిగ్రహీత క్రిందగుచున్నాడు. దానశీలుడుగాని మూఢులు దరిద్రులు వ్యాధితులు దాసులునై దుఃఖభాజను లయి జన్మింతురు. దాతగానిధనవంతుని దపస్విగాని దరిద్రుని శంకమున బెనుబండగట్టి నీట నగాధమున ముంచివేయుటమంచిది. మాఱుగురి కొక శూరుఁడు, వేయిమంది కొక పండితుడు, పదివేలకు

కొక వక్తయుం బుట్టినం బుట్టవచ్చును గాని దాత యొక్కండు పుట్టునో పుట్టడో సంశయాగస్తము. గోవులు విప్రులు వేదములు పతివ్రతలు సత్యవ్రతులు అలుబ్ధులు దాతలు నను నేడుగురచే నీధరణి ధరింపబడుచున్నది. శిబి తన మేనికండలను బోసీనురుండగు నొకరాజు ప్రియపుత్రు నౌరసుని బ్రాహ్మణున కర్పించి నాకపృష్ఠ మధిష్ఠించిరి. కాశిరాజగు ప్రతర్దనుండు రెండుకన్నుల నొక విప్రునికిచ్చి యిహపర మ్ముల రెండింటను యశస్సు సాధించెను. వైదేహుడగు నిమి రాజ్య మును, జామదగ్న్యుడగు పరశురాముడు నగరగ్రామ ప్రజాకరయగు వసుంధర నవనిసురుల కిచ్చిరి. మేఘములు వర్షింపకున్నతటి సర్వ భూతములకు నిలువనీడయై ప్రజాపతివోలె నెల్లప్రజల వశిష్ఠుండు బ్రతికించెను. పాంచాలదేశాధిపతియు బుద్ధిమదగ్రేసరుండు నగు బ్రహ్మదత్తుండు శంఖనిధిని భూసురులకు జూరవిడిచి స్వర్గము నందు కొనె. యశస్వియగు "సహస్రజిత్తు" అను రాజర్షి ప్రాణములను బ్రాహ్మణార్పణము గావించి యనుత్తమలోకములు వడసెను. వీరును మఱివెక్కురు భక్తితో స్థాణుదానమొనరించి శాంతాత్ములు జితేం ద్రియులు నై రుద్రలోకము నందిరి. పుడమియున్నంతకాలము వీరికీర్తి సుప్రతిష్ఠితము. ఇది తెలిసి సారార్థివై స్థాణుదాన మొనరింపుము. అనవిని కాత్యాయనుం డుత్తమ ధర్మావగాహియై యమోహియై స్థాణుదానముచేసి స్వస్థుండయ్యెను.

ఇట్లు సుశ్రవుండను వార్తాహరుండు దెలుప విని చతురాన నుండు హర్షాశ్రునయనుండై వత్సా! నీ తెలిపినదియెల్ల సముచితము. ఇది యిట్టిద. వేఱొండుగాదు. సారస్వతుండు సత్యము వ్యాకుర్చినాడు. అతడు పేర్కొన్న శ్రుతియు నట్టిద. అం దిట్లున్నది. "యజ్ఞములకు వరూథము (ముఖస్థానీయము) దక్షిణ. సర్వభూతములు దాత నాశ్ర యించి బ్రతుకును. దానము సర్వశత్రువులను వారింపసమర్థమనుగు. దానముచే శత్రువులు మిత్రులగుదురు. దానమునందు సర్వము ప్రతిష్ఠి తము కావున దాన ముత్తమధర్మము." ధర్మాధర్మము లను తరంగము లచే సంకులమైయున్న సంసారసముద్రమున దానము నాశ్రయింపవల

యును. అది తరించుట కదియ నౌక. ఇది యాలోచించియ గంగా యమునాసంగమమ్మున మధ్యప్రదేశమున బుష్కరక్షేత్రమున విప్రు లను బ్రతిష్ఠించింతిని. లక్ష్మీనారాయణులచే గౌరిచే నందంద వేదవిదులు స్థాపింపబడిరి. శివునిచే నాగరులు, పార్వతిచే శక్తి పురవాసులు, లక్ష్మిచే శ్రీమూలస్థలవాసులునగు భూసురులు ప్రతిష్ఠితులైరి. అనేకాగ్రహా రము లవని సురుల కీయబడినవి. మా కీ దానఫలమున గాంక్ష లేదు. సాధుకక్షణ కీ త్యాగము సేసితిమి. స్థిరవసతిగన్న విప్రులు ధర్మోప దేష్టలై మూడువర్ణముల నుద్ధరింతురు. దానము - ఉత్సర్గము - కల్పితము - సంశ్రుతము నని దానము చతుర్విధము. కూపతటాక వృక్షప్రతిష్ఠయు విద్యాలయ దేవాలయ మఠప్రతిష్ఠయు చలివెందల్లి గృహభూదానములు నుత్సర్గమనంబడును. వీని నాశ్రయించి యుప జీవించువాడు నా దానపుణ్యమం దారవభాగమును బడయుగలడు. ఇం దెల్లయెడల విప్రుల నియోగింపవలయు. దేవతాప్రతిష్ఠాదికమును దన్మూలమున జరుపవలయు. దేవాలయముగాని బ్రాహ్మణగృహము గాని యెంతకాలముండునో దాతకు తత్పూర్వులగు పితృ పితామహ ప్రపితామహాదులకు నంతకాల మా పుణ్యభాగమందుచునే యుండును. అంతకంటెను రెట్టింపుఫలము జీర్ణోద్ధారము సేసినవారికి కల్గును. (పాడువడిన దేవాలయాదుల నుద్ధరించుట జీర్ణోద్ధార మనబడును) కావున దానమున కీడైన దిం కొకటిలేదు. సారస్వతుండు సత్యమును గానముసేసెనన సాధువాదమొనరించి దేవతలు నేను నాశ్చర్యచకితుల మైతిమి. అవ్వల సభ ముగిసెను. నేను సురమ్యమగు మేరుశిఖరము నెక్కి యొక మసృణశిలాతలమున గూర్చుండి యిట్లనుకొంటిని. మా తండ్రి యనినదెల్ల సత్యము. నేనీ దానపుణ్యప్రచారము గావించెద. కౌపీనదండమాత్రధనికుండను నేనేమి చేయవలయు? దేశము కాలము పాత్రము నెఱిగి పరిశుద్ధాంతఃకరణమ్మున న్యాయార్జిత విత్తమును దానముసేసినవాని కాఫలము యావనమున నందున. అజ్ఞానియై భయముచేతనో కోపముచేతనో దానమిచ్చినవాని కాఫలము మాతృ గర్భమున నుండగా ననుభవమునకు వచ్చును. దంభమున నిచ్చిన

దానిఫలము బాల్యము ననుభవించును. అన్యాయార్జితంబగు సొత్తును ప్రయోజనాకాంక్షియై యిచ్చినవాడు తత్ఫలము వ్యర్థకమున భుక్త మొనరించుకొనును. పిసినిగొట్టుగాక పుణ్యార్జితవిత్తమును దేశకాల పాత్రము లెఱింగి యీయవలయును. నిర్ధనుని కిట్టి దానఫలమెక్కడిది? పురాణ మును లిట్లనిరి. పేదవానికిహము లేదు పరము లేదు. దరినున్న దరిద్రుని నరులు నీచముగ జూచెదరు. దారిద్ర్యము మహాపాపము. పతితు డట్ల దరిద్రుడు శోచనీయుడు. శరీరకృశుడు కృశుడుగాడు. కృశాశ్వుడు (అశ్వాది పశుసంపద కృశించినవాడు) కృశధనుడు కృశభృత్యుడు కృశాతిథియునైనమానవుడే కృశుడు. నిర్ధనుడు కులీనుం డయ్యు పరాభవపాత్ర మగును. ధనికు డకులుం డయ్యు కులీనుడ. జ్ఞానవృద్ధులు తపోవృద్ధులు, శ్రుతవృద్ధులు ధనవృద్ధిని ద్వారముకడ కింకరులు. త్రిభువనమ్ములందును మాకు ధన మపరిగ్రాహ్యమైనను నయ్యది యన్యులచే నర్థింపబడి యనంతఫలప్రదమగుచున్నది. అని విమర్శించి దేశదేశము లరుదు నగరముల గ్రామముల నాశ్రమములను బర్యటించి విప్రులస్థాపింపదగు స్థాన మరయుచుంటినని సురముని సురేశ్వరనందనునకు దెలిపెను.

—: (అ 3) మహీసాగరసంగమతీర్థ ప్రశంస :—

ఇట్లు పుణ్యస్థానముల సంచరించి రేవాతీరమున భృగుమహర్షి యాశ్రమమున కేగితిని. దర్శన కీర్తనమ్ములచే నన్నది పవిత్రుల జేయగలది. దేహమున బింగళనాడి యున్నట్లు బ్రహ్మాండశరీరమున నీనది బింగళనాడీస్థానీయమైయున్నది. ఆ రేవానదియందు శుక్ల తీర్థమను నొక్కటి యున్నది. అందు స్నానముచేసిన బ్రహ్మహత్యా పాపము నశించును. రేవానది కుత్తరతీరమున పుష్పఫలోపేతమ్మగు లతాతరువనంబు కదళీషండమండితమ్మ గలదు. శివభక్తుండు సంసార ముక్తుండై హరునిపాదముల లీనమైనట్ల మధుపములు సర్వ మును విడిచి యవ్వనకుసుమ మధువాసనలం దవిలి వర్తించుచు జుంజుమ్మని మొరయుచుండును. కథామృతముల బ్రాహ్మణులు భవ

భీరువులం దనియించున ట్లుచట కోకిలలు మధురతర పంచమ రవంబుల మునుల నానందితుల గావించును. హరప్రతులగు జనుల ట్లుందలి వృక్షములు పత్ర ఫల పుష్పమ్ములను నీడలను నింధనముల నొసంగి యలరించును. శివప్రియులగు శివభక్తులు శివశివ యన్నట్లు పుత్రవత్సలములగు ఖగంబులందు పుత్రపుత్రయని కూయును. ఇట్లా భృగు నాశ్రమమండలము త్రివేదులగు కర్మఠులచే నొప్పియుండెను. రుద్రభక్తులచే భువనత్రయ మాపూరితమైనట్లు ఋగ్యజుస్సామ ఘోషమ్ముల దిగంతరమ్ములందు ప్రతిధ్వనించుచుండును.

అందు భృగుమహర్షి సన్నిధి కే నరిగితిని. భృగుపురోగము లగు మునులు నన్నర్చించిరి. భృగుమహర్షి దీనునిగను ముదితునిగను గూడ ననున్నపలక్షించి యాగమనకారణ మడిగెను. బ్రాహ్మణుల కిచ్చట కుచితము క్షేత్రతీర్థభూతమగు భూతలం బెందును గనిపింప దయ్యె నని ఖిన్నుండనైతి నని తెల్పితిని. నేనును మున్నిందులకే పర్యటించితిని. పృథ్వియే మహీయను పేర నదియై యొక్కటి సర్వతీర్థ మయి మహాపాపప్రశమనియైనదానింగాంచితిని. అది సముద్రగామిని. మహీసాగర సంగమంబున స్తంభమను తీర్థమొకటి గలదు. అందు మునిగినవారికి యమదర్శనము లేదు. ఏ నందు స్నానమున కేగినతక్షి నొక యాశ్చర్యము జరిగె నది వినుము. అమ్మహీసాగర సంగమ తీరమున నగ్నివలె వెలుంగుచు నున్నతుడై యస్థిమాత్రావశేషుం డయ్యు తపోలక్ష్మి నలరారు నొక మునివృద్ధుం గంటిని. అమ్మని రెండుచేతులు మీదికెత్తి రోదనము సేయుచుండ గని నేనును దుఃఖించితిని. ఇట్లు దుఃఖించుట సాధులక్షణము. అహింస సత్యము నస్తేయము ననుగుణములు మానవ దుర్లభములు. అతని దరిజేరి శోకహేతు వడిగితిని. నాకథ యెందుల కడిగెదవు? అభాగ్యుడనన మటిమటి యడిగితిని. ఇంతలో సుభద్రుండను ముని యచటి కేతెంచెను.

అతడును నావలెనే రోదనకారణ మడిగెను. అప్పు డాచమించి యమ్మునీ, వినుండు నేను దేవశర్మయ మునినై వాఙ్మనఃకాయముల

నియమించుకొని గంగాసాగర సంగమమునం దుంటిని. అచ్చట నమా వాస్యనాడు పితరులకు దర్పణము వదలుచుంటిని. శ్రాద్ధావసానమున వారు నాకు ప్రత్యక్షమై యాశీస్సుల నిచ్చుచుండిరి. ఒకప్పుడు పితరులు ప్రహృష్టులై ఎపుడును మేము నీ దరికి వచ్చుటేకాని నీవొక సారియైన మా కడకు రావేమి ?యనియడిగిరి. ఆస్థానము చూడగోరియు నే నడుగలేనైతినంటిని. వారి యనుగ్రహముననే నాలోకమున కేగితిని. అది పరమ పుణ్యము. కుజలోకమునందున్నది. తేజోమండ లముచేఁ జూడరాని నా పితరుల నందు దర్శించి "ఎవ్వ రీ మహా మహులు ఇటు పరమతృప్తులై ప్రముదితులై పరమార్చితులై వచ్చు చున్నారు ? మీరు వీరివలె నంత తృప్తులై ప్రముదితులై కానరారని యడిగితిని. పితరు లిట్లనిరి. నీకు భద్రమగుగాక ! వీరు సుభద్రుని పితరులు. మహీసాగర సంగమమున నతనిచే దర్శయందు నర్చితులైరి. కావున వీరింత యానందముతో నున్నారు. అనవిని సిగ్గువడి రిచ్చ వడి వారికి మ్రొక్కి యీ తావునకు వచ్చి మహీసాగరసంగమమున నాశ్రమము నిర్మించుకొని ప్రతిదర్శయందును పితృతర్పణము సేసెద నని నా భార్యయగు రుచితో సహధర్మచారిణివై నాతో రమ్మంటిని. అదియు " పాపీ ! స్మశాన స్తంభ మట్టి నీకు నన్ను మా తండ్రి యిచ్చెను. ఇచటి కందమూల ఫలాహారముల నీకడుపు నిండదా ! నన్నా యుప్పునీటికి గొంపోదలచితివి. నీవే యటకుబొమ్ము. నీపూర్వులు సంతసింతురు. కాకివలె నెగిరిపొమ్ము- పోకుము. నాకేమిపని ? అన రెండుచెవులు మూసికొని విప్రులుడను శిష్యునికి దెలిపి యింటరిగ వచ్చి యీ తీర్థము సేవించితిని- మఱియు గృహిణి యర్ధశరీర మందురు. అది లేనికతన నేను సగము మేనితో నిం దుంటిని. పత్నీ హీనమైన శరీరము కర్మబాహ్యము. స్త్రీశరీరమోహితుండు పశువు. అను నీ రెండుపక్షములందును నాకము గ్రహింపదగును. అర్ధశరీరి యగు నరు డస్పృశ్యుడు. ఉత్తానపాదుని కుమారు డుత్తము డావిధ ముగా సురలచే నస్పృశ్యుండయ్యెను. అట్లైన నేని మ్మహీసాగర సంగ మము విడిచి యచ్చటికే పోదునా ? కాలాడకున్నది. అజ్ఞానసంకట

మునంబడి నా మనసంబు ఖిన్నంబైయున్నది. ఇందుచే నిట్లడ్డుచు టిని. అన రోమహర్షణాంబగు నమ్మునిభాషణంబు విని సాధువాద మొనరించి యాపుణ్యసంగమమ్మునకు దండవత్ప్రణామముసేసి యమ్మ ను లిర్వురు ప్రతిక్రియ నాలోచించిరి. నీటిబుడగవంటి మానుష జన్మమంది యది పరార్థ ముపయోగించువాడే పురుషుడనంబడును తక్కినవారు పురీషకులు. అంత సుభదుర్గం డిట్లనియె. దేవశర్మ! దుఃఖింపకుము. ఇప్పుడ నే నా మహీసాగర సంగమమ్మునకేగి నీకొఱకునై పితరుల నర్చించెద" అన విని 'తండ్రి! నీవు దీర్ఘాయు ష్మంతుడ వయ్యెదవుగాక! నాకై యిట్టి యశక్యమ్మ గావింప నెంచితివి. ఇది హర్షస్థానము. అయిన ననొక్క విషాదము బాధించు చున్నది. వ్యర్థముగా సాధువు లొరుల యుపకారముం గొనరు. దీనికిఁ బ్రతికృయగ గంగాసాగర సంగమమున నీపితృదేవతల కేను దర్పణంబు గావించి ఋణపరిష్కృతి నందెద. నాతోడుగఁ బలెఁ. నా తపస్సంచితమున నాల్గవభాగముకూడ నీకిచ్చెద. అంగీకరింపు మనియె. సుభదుర్గండు నీకిట్లైన సంతోషమేని యట్లే చేయుము. సాధువుల కేదిహర్షంబగు నట్ల యెఱింగినవాడు వర్తింపనగు. అంతట దేవశర్మ పుణ్యమొసంగి, పుణ్యముకొని స్వధామమునేరెను. నారద! ఇమ్మహాతీర్థ మహిమ మిట్టిది. స్మరణమ్మున నిపుడును నామేను గగురొడిచెడినన విని యర్జున! హర్ష గద్గదవచనుండనై మృతుం డమృతుండైనట్లు సాధువచనమ్మున భృగు నభినందించి మీరు మేము నాశుభతీర్థమ్మున కరిగి దర్శింతమన, నాతో వారు నేతేర నమ్మహా సాగరసంగమము నీక్షించి హర్షించితిమి. అవ్వల భృగుననిచి. య న్నదీతటమ్మున యోగివలె గూరుచుండి యిక నా చేయదగిన కృత్యమేమని యాలోచించితిని.

ఈ భూమి రాజవశమయినది. ఇది నా కెట్లు లభించును ? ధర్మపర్మ కడకేగి యాచించిన నత డీయగలడు. శుక్లము శబలము కృష్ణము (అధమము) నని ద్రవ్యము మూడు విధములు. శ్రుతివలన శిష్యునుండి గ్రహించిన విత్తము శుక్లము. కుసీదము (వడ్డీ) వ్యాపారము కృషియాచనముల వలని ధనము శబలము. జూదము దొంగతనము మొదలగువానిచే నార్జించినది కృష్ణము. శుక్లమైన విత్తము శ్రద్ధగా తీర్థమునందు బాత్రులకిచ్చినవాఁ డది దేవలోకమున ననుభవించును. రాజసభావముచే, శబలమైన ధనముచే నడిగినవారిం దృప్తిపరచువాని కది మనుష్యజన్మమున నందును. తమోవృతుడై కృష్ణవిత్తము నిచ్చిన వా డది పశుపక్ష్యిజన్మమున ననుభవించును. నేను రాజును బ్రాహ్మణాకారమునబోయి యడిగెదను. కాని ప్రతిగ్రహము ఘోరకష్టము. ఇది మొదట మధురూపమై తుదకు విషతుల్యమగును. ప్రతిగ్రహీతను బాప మావరించును. ఇట్టి పాపము నేను జేయజాలను. అట్లైన యీ నేల నా వశమెట్లగును ? దుష్టురాలగు భార్యగలవాని కట్లే విచారమున నా కంతు కనిపింపకున్నది. ఇంతలో నమ్మహాసాగరసంగమమున స్నానము సేయ బెక్కుమంది యరుదెంచిరి. వారిట్లు తెలిపిరి. సౌరాష్ట్ర దేశాధిపతియగు ధర్మవర్మ దానవిశేషము తెలిసికొనగోరి పెక్కు సంవత్సరములు తపమొనర్చెను. అప్పుడు దివ్యవాణి యతని కీ శ్లోకమును వినిపించినది.

"ద్వాహేతు షధిష్ఠానం. షడంగంచ ద్విపాకయుక్
చతుఃప్రకారం త్రివిధం త్రినాశం దాన ముచ్యతే".

ఈ శ్లోక మతని కర్థము కాలేదు. ఆకాశవాణియు జెప్పియుండ లేదు. అంతట నయ్యవనీకాంతుడు శ్లోకార్థము నెప్పగలవారికి సప్త నియుతములగు గోవులను నంతియ సువర్ణమును సప్తగ్రామములను బహూకరింతునని చాటింపించెను. దేశదేశములనుండి విద్వాంసులు వచ్చిరికాని మూగవాడు బెల్లమురుచి చెప్పలేనట్లు దీనిభావము నెవ్వరు దెలుపలేరైరి. విత్తాశచే మే మచటికేగియు నీ శ్లోకమున కొక నమస్కా

రముచేసి తిరుగుమొగము వట్టితిమి" అనిన విని అర్జునా ! మనసులో హర్షించి బ్రాహ్మణులకు వసతి కల్పింత మనుకొన్న నాకుపాయము లభించినది. విద్యామూల్యమున నిది సాధ్యమగుటయు విశేషమే. ప్రతిగ్రహదోషము నాకిందు గలుగదు. "ధర్మశ్రద్ధగలవానికి ధర్మము పాపశ్రద్ధగలవానికి పాపము పూర్తిగాకపోవని పురాణర్షి యగు వాసుదేవుండు పలికియున్నాడు. ఇమ్మాట ముమ్మాటికి నిజము. దుర్లభమైన మనోరథ మొకటి యెట్లో నా మనసున నంకురించినది. అందుల శ్లోకార్థమును నేను దెలిసికొనెదగాక ! అదృశ్యాకారులై మున్నెపుడో పితృదేవతలు నాకీశ్లోకమును వినిపించిరని జ్ఞప్తికివచ్చు చున్నది. అని యా పుణ్యతీర్థమునకు బ్రొక్కి వృద్ధబ్రాహ్మణాకృతి గొని రాజుదరి కరిగితిని. కోట్లకొలది విప్రోత్తములు చేయలేని శ్లోక వ్యాఖ్యానము నీచేతమాత్ర మగునా? యని యారాజు పలుకుచున్నను నే నిట్లు దీనియర్థము వివరించితిని. కొంచెమో గొప్పయో దానము చేసిన నది యభ్యుదయ మొసంగును. రాజా ! దానము ద్వైహేతుపు అనగా శ్రద్ధశక్తి యనునవి దానమునకు రెండు కారణములు. ఆ రెం డును దాతకు పుణ్యసమృద్ధిని యక్షయలాభమును జేకూర్చును. శ్రద్ధనుగూర్చి ప్రాచీనశ్లోక మొకటి గలదు. దాని యర్థమిది. "కామక్లేశములుపడి బహుధనరాసులు వెచ్చించినచో ధర్మసిద్ధి యగును కాని యందు సూక్ష్మధర్మము శ్రద్ధయే. శ్రద్ధయే తపస్సు స్వర్గమును మోక్షమును. శ్రద్ధయే సకలజగమ్మును. అశ్రద్ధచే నున్న దంతయును జివరకు బ్రాణముగూడ యిచ్చినను ఫలము శూన్యము. శ్రద్ధతో నే కొంచెమిచ్చిన నది యనంతఫలదమగును. మహాత్ములు శ్రద్ధచే ధర్మమునుసాధించిరికాని ధనరాసులచేతగాదు. అకించనులయ్యు (బహుదరిద్రులయ్యు) శ్రద్ధావంతులగుటచేతనే మునులు స్వర్గమును జూరలాడిరి. శ్రద్ధ సాత్వికి రాజసి తామసి యని మూడు విధములు. దేవతలం గూర్చి యజ్ఞములు సేయుట సాత్వికశ్రద్ధ, యక్షరక్షస్సుల నర్చించుట రాజసి, భూతప్రేత పిశాచములం గొలుచుట తామసము. శ్రద్ధాళువై యుత్తమపాత్రమున దానము సేయవలయును.

అ ప్లేస్వల్పము నిచ్చినను రుద్రుడు ప్రీతుడగును. ఇక శక్తి విషయములో ప్రాచీన శ్లోకార్థ మిట్లున్నది. తన కుటుంబ మనుభవించుచున్న యన్నవస్త్రములకంటె మిన్నగా దానముసేయుట సురాపాన దోషమువంటిది. అట్టిదానము పరిణామమున విషమగును. తనవారు దుఃఖజీవనము గడపుచుండగా శక్తివంతులగు నితరులకు దానము సేయుటయు నట్టి దోషమే, అది ధర్మవ్యతిరిక్తము. తనకు సేవచేయువారికి బెట్టక తాను జచ్చినతరువాత నూర్ధ్వలోక క్రియలకై విరివిగా దానముసేయుటకు దాచిపెట్టుటయు సుఖోదర్కము గాదు. విజ్ఞుడైనవాడు ౧ సామాన్య ధనమును (కుటుంబముయొక్క ఉమ్మడి సొత్తు) ౨ యాచించి తెచ్చికొన్న సొమ్మును, 3 ఇతరులు దాచ నిచ్చినది ౪ తాకట్టు వెట్టినది ౫ భార్యను ౬ దర్శనమును (ప్రతిమాదులు విగ్రహములు నన్నమాట) ౭ అన్వాహితమును (అగ్నిని) ౮ నిక్షేపమును (పాతును) ౯ వంశముండగా సర్వస్వమును (ఉన్న దంతయును) ఇచ్చుట యను నీ తొమ్మిది విధములైన సొత్తు నాపద్ధర్మముగానైన దానమీయగూడదు. ఇచ్చిన మూర్ఖుడు ప్రాయశ్చిత్తార్హుడు. "షడధిష్ఠానము" అనగా ౧ ధర్మము ౨ అర్థము 3 కామము ౪ ప్రీతి ౫ హర్షము ౬ భయము అనునవి. అందు ధర్మదానమనగా ప్రతిఫలాపేక్షలేక కేవల ధర్మబుద్ధితో పాత్రుల కిచ్చుట. ఏదేని ప్రయోజన మూసించి చేయునది యర్థదానము. ప్రయోజనాపేక్షత్తో నపాత్రుల కనురాగముతో నిచ్చునది కామదానము. సభలో సిగ్గువడి యాచకుల కిచ్చుట వ్రీడాదానము. ప్రియమైన యొక విషయమును గనియు వినియు మనస్సుప్పొంగి యిచ్చుట హర్ష దానము. ఇతరుల భయమును దుఃఖమును నసూయను హింసను జూచి యనుపకారులయినవారికి జాలిచే నిచ్చుట భయదానము. దానషడంగము లెవ్వియనగా; ౧ దాత ౨ ప్రతిగ్రహీత 3 శుద్ధి ౪ విధివిహితమైన దానవస్తువు ౫ దేశము ౬ కాలము అనునవి. ఉత్తమదాత ఆరోగ్యవంతుడు దానశీలి అవ్యసని శుచి అనింద్యజీవనుడు వక్రవర్తనుడు అశ్రద్ధావంతుడు అశాంతుడు గర్వి భీరువు

అసత్యవాది నిందాలువు నైనవాడు తామసదాత. ఉత్తమ ప్రతి గ్రహీత త్రిశుక్లుడు (త్రికరణశుద్ధుడన్నమాట) వృత్తిశూన్యుడు దీనుడు సర్వేంద్రియసౌష్ఠవముగలవాడు జన్మదోషరహితుడు నగు వాడు. శుద్ధియనగా యాచకుని జూడగానే సుముఖుడై ప్రీతిచూపుట సత్కరించుట అసూయలేకుండుటయును. ఒరులపీడింపక క్లేశపడక స్వల్ప యత్నమున సంపాదించిన సొమ్ము కొంచెమైన నధికమైనది 'దేయ' మనబడును. ధర్మశాస్త్రోక్తముగా నుద్దేశించి యది యివ్వదగినదై యుండును. శాస్త్రవిధి లేకుండ చేసినట్టి దానము శూన్యఫలము. దానార్హములగు దేశకాలములను శాస్త్రము చేతనే తెలియదగును. ద్విపాకమనగా ఇహలోక పరలోక సుఖ విషయము. సత్పాత్రునకిచ్చిన దానము పరలోకమునను అపాత్రులకిచ్చినది యిహలోకమునను సుఖము నిచ్చును. చతుఃప్రకార మనగా 1 ధ్రువము 2 స్త్రైకము 3 కామ్యము 4 నైమిత్తికము అని. ఇది వేదోక్తమైన దానమగును. ధ్రువమనగా జలివెందలి, ఆరామతటా కాదులను ప్రతిష్ఠించుట. స్త్రైకమనగా సంతానము జయము ఐశ్వర్యము స్త్రీలు మొదలగు బలగమునాసించి చేయునది. ఒకానొక కోరికతో జేయునది కామ్యము. కాలము క్రియ గుణము ననుత్రివిధవిషయములను గణించి హోమాదివిరహితముగ జేయుదానము నైమిత్తికము. త్రివిధమనగా దానము ఉత్తమము మధ్యమము కానీయసము అని మూడువిధములు. ఇల్లు దేవాలయము విద్య భూమి గోవు నూయి ప్రాణము బంగారము ననువాని నిచ్చుట యుత్తమదానము. అన్నము తోలు వస్త్రములు అశ్వాదివాహనములు ననునాల్గును నొసంగుట మధ్యమదానము. గొడుగు చెప్పులు చెంబు మొదలయినవి, పెరుగు తేనె పీట దీపస్తంభము రాళ్ళు మొదలయినవాని నిచ్చుట కానీయస దానము. "త్రినాసము" అనగా ఆసురము రాక్షసము పైశాచము అని మూడువిధములయిన దానము. ఇచ్చి యిచ్చితినేయని పరితాప పడుట ఆసురము. అశ్రద్ధగా నిచ్చినది రాక్షసము. యాచకుని దిట్టుచు నిచ్చుట లేక యిచ్చి తిట్టుట పైశాచికము. ఈ త్రివిధదానము

నాశనకరము. కాన యిది త్రినాశమనబడినది. యథాశక్తి నీ శ్లోక మును వ్యాఖ్యానించితిని. ఇది బాగో యోగో నీవ సెప్పుమన ధర్మ ముసీంద్రా ! నాజన్మము నేడు ధన్యమైనది. తపస్సు ఫలించినది. నేనిపుడు కృతార్థుడనైతిని. బ్రహ్మచారి యాజన్మము నధ్యయనము సేసి శ్రమించి భార్యను జేపట్టగా నది యప్రియవాదినియైన వాని జన్మ మెట్లు వ్యర్థమో బహుప్రయాసమున బావిత్రవ్వికొనగా నది యుప్పు నీరైన యెట్లు వ్యర్థమో ధర్మాచరణములేని జీవిత మెట్లు నిష్ప్ర యోజనమో యట్లు నాజన్మము వ్యర్థమయ్యెనని యనుకొనుచుండగా మీ వలన నది సఫలమైనది. ధన్యుడను. కృతజ్ఞుడను. మీకును విప్ర లకును వందనమాచరించెద. మున్ను విష్ణువు సనకసనందన సనత్కు మారులంగని "దారిద్ర్యముచే గడ్డి గఱచుచుండియు దమ కర్మ తంత్రమంతయు నాయందే సమర్పణము సేసి నిత్యతృప్తుడై యుండు బ్రాహ్మణుని ముఖమున సమర్పితమైన పదార్థమును నేనారగించినంత ప్రీతితో యజ్ఞములందు ఘృతాప్లుతంబగు హవిర్భాగమును గూడ యారగింపను. అని యథార్థమ పలికెను. అస్వస్థుండనై యిట్లు క్లిష్టములగు సమస్యలనిచ్చి విప్రులం బరీక్షించి వారి కపియంబుసేసి తిని. సర్వప్రభువులగు విప్రులు నన్ను క్షమింతురుగాక ! ప్రసన్ను లగుదురుగాక ! ఇదె వేడుకొనియెద. నీ వెవ్వడవు ? సామాన్య డవు గావు. నీకు నమస్కరించెద. అనుగ్రహము సూపవేడెద. నీ స్వరూపఖ్యాపనము చేయుము. అన నేను ధర్మవర్మతో నృప శ్రేష్ఠ ! నేను నారదుడను. స్థానార్థినై వచ్చితిని. నీవన్న ద్రవ్య మును భూమిని యిమ్ము. ఈ భూమియు ద్రవ్యమును దేవతలదేయైన నేకాలమున నెవ్వడు రాజో యతని బ్రార్థించి కైకొనవలయునని శాస్త్రనిశ్చయము గలదు. నృపతి యీశ్వరావతారము. భరించు వాడు అభయప్రదాతయును గావున నిన్ను నేను ద్రవ్యశుద్ధి నాసించి యాచించెద. నా ప్రార్థన మాదరించి నేను బ్రాహ్మణులకు దాన మీయదగిన వసతియిమ్ము, అన ధర్మవర్మ మహారాజు నీవు నార దుండవేయైన నా రాజ్యమంతయు నీదియే. నేను బ్రాహ్మణులకు నీకును దాస్యమొనరించెద. ఇందు సంశయములేదన సురముని నీవు

మాభక్తుండవేని మా వచనమ్మ్ము సేయవలయు. నీవింతము న్నిత్తు నన్న ద్రవ్యమిచ్చి సప్తగవ్యూతి మాత్రమ్మగు (గవ్యూతి = రెండు క్రోసులు) భూమినిగూడ యిమ్ము. ఇచ్చుటయే కా దాయిచ్చిన ధర్మము శాశ్వతముగా జెల్లునట్లు రచియు నీవలన గావలయునన నాధర్మప్రభువు వల్లె యనియె. అర్జునా ! ఆమీది కార్యశేషమును నే నాలోచించితిని.

-: (౫ అధ్యా.) నారదకృత బ్రాహ్మణపరీక్ష :-

నారదుండు పార్థునితో నెండియు నిట్లనియె. అవ్వల నేను ధర్మవర్మంగని నీ విచ్చినధనము నీ యొద్దనే యుండనిమ్ము ! అవసర మైనపుడు తీసికొందునని రైవతకాద్రికేగి యందలి రమణీయత కానందించితిని. సాధువైన గృహస్థును జూచి భార్యాపుత్రులట్లును సద్గురువు నాశ్రయించి జ్ఞానసంపన్నులయిన శిష్యమండలియట్లును నా గిరిపై నలరు కిసలయ కుసుమఫలభరితములైన తరుషండము నాశ్ర యించి కోకిలలు తృప్తికొని కూయుచుండును. శ్రీ మహాదేవు నాశ్ర యించి భక్తుండు నిజమనోరథము వడసిన ట్లా పుణ్యనగమువై తప మొనరించు మానవు లభీష్టము లందుదురు. ఆ కొండనెత్తమున గూరు చుండి యచట నల్లన వీచు చల్లని పరిమళవాయువులు మైసోక దని యుచు నాకు దుర్లభమనుకొనిన స్థానము లభించినది. అది బ్రాహ్మణ వినియోగ మగుట కిక యేమ్నించెద. పాత్రులగు విప్రుల నరయవలసి యున్నది. శ్రుతివాక్యములుగూడ యట్లనే వినవచ్చుచున్నవిగదా ! చుక్కాని లేనిపడవ యవ్వలి యొడ్డుచేర్చజాల నట్లెంత యుత్తము డైనను ననాచారవంతుడగు విప్రు డన్యుల నుద్ధరింపజాలడు. వేదాధ్య యనసంపన్నుడు గాని బ్రాహ్మణుడు గడ్డినిప్పవలె జల్లారిపోవును. అట్టివానికి దానము సేయరాదు. వట్టిబూడిదలో హోమ మెవ్వరు జేయరుగదా ! పాత్రుని విడిచి యపాత్రుని కిడుట, గోవును గాదని గార్దభమును బూజించుట, చవిటనేల విత్తులు చల్లుట, ఓటికుండలో

నావుపాలు పితుకుట, భస్మములో హవ్యము వేల్చుట. శాస్త్రవిహీతుడుగాని వాని కిచ్చిన దానము వృథయగుటయేకాదు శేషించిన పుణ్యముకూడ నశించును. భూమి గోవులు భోగములు బంగారము శరీరము అశ్వము కన్ను (విద్యయనియర్థము) వస్త్రము నెయ్యి తేజస్సు నువ్వులు సంతానము ననునవి ప్రమాదకరమైన వస్తువులు కాన ప్రతిగ్రహీతయగు విద్వాంసు డాపదార్థములను దానము పట్టుటకును భయపడవలయును. ఏమాత్ర మీపనిచేసినను నతడు బురదలోబడిన యావువలె దుఃఖమందును. అందుచే మారుమూలల దపస్సుచేసికొనునట్టియు స్వాధ్యాయము సాధించునట్టియు స్వదారనిరతులయినట్టియు శాంతులయినట్టి వారికిచ్చినది యక్షయమగును. దేశకాలము లెఱిగి శ్రద్ధతో నుపాయముతో పాత్రుని కిచ్చినది సంపూర్ణమయిన ధర్మలక్షణములు గలది. కేవల విద్యగాని తపస్సుగాని యుండుటయే పాత్రతగాదు. ఎచ్చట నుత్తమశీలముండి యీ రెండు నుండునో యది యుత్తమ పాత్రము. ఆ మూడింటిలో విద్య ముఖ్యమైన యుత్తమలక్షణము. విద్యచేతనే విప్రులు చక్షుష్మంతు లగుదురు. అది లేనినాడు గ్రుడ్డివారే. దేశదేశములందుగల యట్టి చక్షుష్మంతులను విద్వాంసుడైన దాత పరీక్షింపవలయును. అందుచే నా ప్రశ్నముల కుత్తరము చెప్పువారికి నేను వసతి నిచ్చెదను. అని యటనుండి కదలి యాశ్రమముల వెంట ప్రశ్నరూపములయిన యీ క్రింది శ్లోకముల బొడుచు దిరుగుచుంటిని. ఫల్గునా ! వినుము.-

మాతృకాం కో విజానాతి కతిధా కీదృశాక్షరాం
పంచ పంచాద్భుతం గేహం కో విజానాతి వా ద్విజః
బహురూపాం స్త్రియంకర్తు మేకరూపాంచ వేత్తి కః
కోవా చిత్రకథాబంధం వేత్తి సంసార గోచరః
కోవార్ణవ మహాగ్రాహం వేత్తి విద్యాపరాయణః
కో వాష్టవిధ బ్రాహ్మణ్యం వేత్తి బ్రాహ్మణసత్తమః
యుగానాంచ చతుర్ణాంవా కోమూల దివసాన్వదేత్
చతుర్దశమనూనాం వా మూలవాసరం వేత్తి కః

కస్మింశ్చైవ దినే ప్రాప పూర్వంవా భాస్కరో రథం
ఉద్వేజయతి భూతాని కృష్ణాహి రివ వేత్తి కః
కోవాఽస్మిన్ ఘోరసంసారే దక్షదక్షుతమోభవేత్
పంథానా వపి చ్వా కశ్చిద్వేత్తి వక్తి చ బ్రాహ్మణః.
ఇతిమే ద్వాదశ ప్రశ్నాన్ యే విదుర్బాహ్మణోత్తమాః
తే మే పూజ్యతమా స్తేషా మహ మారాధక శ్చిరమ్.
ఇ త్యహం గాయమానోవై భ్రమితః సకలాం మహీమ్."

ఆశ్రమవాసు లీ శ్లోకములు చాల క్లేశపెట్టునవిగా నున్నవి. వీనికొక నమస్కార మనిరి. ఇ ట్లఖిలభూమండలము పరిభ్రమించియు నుత్తమ బ్రాహ్మణుం గనలేనైతి. అంతట హిమాద్రిశిఖరమున నాసీనుండనై యిం కేమిచేయుదునని చింతించుచుండ మటియొక యూహ తట్టినది. కలాపగ్రామమున కిప్పటికిని నేను బోలేదు. అక్కడ తపోమూర్తులు శ్రుతాధ్యయనశాలురు సాధుశీలు రెనుబదినాలుగువేల దాక! యుత్తమ బ్రాహ్మణులు గలరట. అని కదలి ఖేచరుండనై మంచు గడచి యవ్వలికేగి, యపుణ్యభూమింగల యాగ్రామరత్న ముం గాంచితిని. అది శతయోజనవిస్తీర్ణము. నానావృక్ష సమాకుల మగు నందు పుణ్యాశ్రమము లనంతమునున్నవి. అచటి జీవులన్యోన్య మిత్రములు. ఆచోటు యజ్ఞశీలురగు మునుల కుపకారము. ధర్మశీలురు చేయు నుపకారము. ముగియుట యనునదిలేదు. స్వాహా స్వధావషట్కార హంతకారము లట శమించుటయే లేదు. సూర్యచంద్ర వంశములయొక్కయు బ్రాహ్మణులయొక్కయు కృతయుగారంభకమైన బీజ మచ్చటనే యవశేషించి యున్నది. వేదములు మూర్తిభవించిన ట్లచటి విప్రులు వేదశాస్త్ర విషయములను వివిధ వాదములు సేయుచుండిరి. అందెల్లరు మేధావ్రులు. కొంద ఱాకసము నుండి మాంసము విరజిమ్మినట్లు ధనములం జిమ్ముచుండిరి. అచట నిల్చి నేను జేయెత్తి ఓ ద్విజులార! నా సమస్యలం బూరింపుడు. జ్ఞానశాలురగుదురేని యీ కాకిగోల యెందులకు? నా ప్రశ్నము

లను వ్యాఖ్యానింపుడు. అని కేక వేసితిని. అంతట వా రొండొరుల వారింపుకొనుచు 'నేను ముందు నేను ముం' దని రణవీరులట్లు నా ముందునకు దుమికిరి. వారికి నా ప్రశ్నములు పండ్రెండును వినిపింప హేలగా 'బాలహ్మణ! పిల్లప్రశ్న లత్యల్పములు. మాలో నెల్ల నతిహీనుడైనవాడు వీని కుత్తర మీయగల' డనిరి. నే నాశ్చర్యపడి ధన్యుడనైతినని సంతోషపడితిని. అందు మిక్కిలి కొద్దివాని నడిగితిని. అతడు సుతను డనువాడు. ఈడున బాలుడే కాని యీడులేని జ్ఞానమున నబాలుడు 'విప్ర! నీ వడిగిన ప్రశ్న ములు మిక్కిలి యల్పము లగుటచే నా వాక్కు కుంటువడుచున్నది. అయినను నన్నిచటి వారిలో నల్పుడనుకొని యడిగితివికాన తెల్పె దను వినుము. మాత్రక కక్షరము లేబదిరెండు. అందు మొదటిది ఓంకారము. స్వరములు పదునాలుగు. స్పర్శలు ముప్పదిమూడు. ఆమోద అనుస్వారము విసర్గ జిహ్వామూలీయము ఉపధ్మానీయము ననునవి నాలుగు. మొత్త మేబదియైదు. సంఖ్య చెప్పితిని. ఇక వీని యర్థమునకు ప్రాచీనేతిహాసము తెలిపెద వినుము.

మున్ను మిథిలయందు కౌథుముడను బ్రాహ్మణుం డొక డుండెను. అతడు ముప్పదియొక వేయి సంవత్సరములు విద్యావ్యాసం గమున నిమగ్నుండై యుండెను. ఋణముగూడ యూరకొనడయ్యె. అవ్వల గృహస్థు డయ్యెను. కొంతకాలమునకు కుమారుడు కలిగెను. అత డా బాల్యము జడుం డట్లుండి మాత్రకను నేర్చెను. అంతకుమించి యేదియు నతడు పఠింపడ. తండ్రి ఖిన్నుడై 'నాయన! చదువుకోరా! చదువుకోరా! నీకు మిఠాయి పెట్టెద! లేనిచో నా పిల్లలకు బెట్టెద నీ చెవులు మెలిమెట్టెద'అని నయమును భయమునుజూపు తండ్రిగని కుమారుడు 'తండ్రీ! మిఠాయికాసపడి యేమిచదువు? చదువు చదు వన బరమార్థమ చదువుగాని తక్కినచదువేల? అన దండ్రి మంచిది బాలక! నీకు బ్రహ్మయువగుగాక! నీకు మంచిబుద్ధి పట్టుబడినది. ఇక జదువకున్ననేమి?' యనెను. కొడుకు విని, నాన్నా! తెలియ వలసినదెల్ల తెలిసినది, ఆ మీదనెల్ల కంఠశోషయే, అది యెందులకు?

అన దండ్రి అబ్బీ ! విచిత్రము పలుకుచుంటివి. ఏది నీ వెఱిగిన యర్థ మేమో పలుకు మేన విందునన బాలుడు 'తండ్రి ! ముప్పదియొక్క వేయేండ్లు నానాత్కరములు సదివి నీ మనసున భ్రాంతినే సంధించు కొంటివి. నానాదర్శనములం దిది యిది యిదేధర్మమని యందందు నీ డెంబము గాలియ ట్లూగినది. అది నేను వారించెద. గురూపదేశ ముపదేశముగా జదివితివి. కాని యందలి యర్థ మీవెఱుగవైతివి. కేవల పాఠమాత్రులు ద్విపాత్పశువులు. కావున మోహమార్తాండ మగు నొక వాక్య మేను బలికెద వినుము.

అకారము బ్రహ్మ. ఉకారము విష్ణువు. మకారము రుద్రుడు. ఈ మూడక్షరములు గుణము లనంబడును. శిరోభాగమునన్న యర్థ మాత్ర సదాశివుడు. ఇది ఓంకారమహిమ. ఇది సనాతని యగు శ్రుతి. ఈ మహిమ పదివేలయేండ్లకు కోటిగ్రంథములచేనైన దెలియ రాదు. వెండియు సర్వసారసర్వస్వమైన యంశ మింకొక్కటి వినుము. అకారము మొదలు 'అః' అనుదాక గల పదునాల్గక్షరములు పదు నల్గురు మనువులు. స్వాయంభువ స్వారోచి ఔత్తమ వైవత తామస చాక్షుష వైవస్వత సావర్ణి బ్రహ్మసావర్ణి రుద్రసావర్ణి దక్షసావర్ణి ధర్మసావర్ణి రౌచ్య భౌత్యములని యివి పదునాల్గు మన్వంతరములు. వీనివర్ణములు క్రమముగా శ్వేత పాండుర రక్త తామ్ర పీత కాపిల కృష్ణ శ్యామ ధూమ్ర సుపిశంగపిశంగ త్రివర్ణ శబల కర్కంధురములను పదునాల్గు. ప్రకృతము వైవస్వతమన్వంతరము. ఇది ఱకారము. కృష్ణవర్ణము. కకారాది హకారాంతములగు ముప్పదిమూడును దేవ తలు. కకారముమొదలు టకారముదనుక గల పండ్రెండు నాదిత్యులు. ధాత మిత్రుడు అర్యముడు శక్రుడు వరుణుడు అంశువు భృగుడు వివ స్వంతుడు పూష సవిత త్వష్ట విష్ణువు ననునవి వారిపేర్లు. అందరికి గడగొట్టువాడగు నవ్విష్ణు వందఱిలో గుణాధికుడు. డకారము మొదలు బకారముదనుక గల యక్షరములు పదునొకండు నేకాదశరుద్రులు. కపాలి పింగలుడు భీముడు విరూపాక్షుడు విలోహితుడు అజకుడు శాస నుడు శాస్త శంభుడు చండుడు భవుడు నని వారి నామములు. భకా

రాది షకారాంతముగ నెనిమిది అష్టవసువులు. ధ్రువుడు ఘోరుడు సోముడు ఆపస్సు నలుడు అనిలుడు ప్రత్యూషుడు ప్రభాసుడు అను వారు. సకారము హకారము అశ్వినీదేవతలు. ఇట్లీదేవతలు ముప్పది ముగ్గురు. అనుస్వారము జరాయుజములు విసర్గము అండజములు. జిహ్వామూలీయము స్వేదజములు ఉపధ్మానీయము ఉద్భిజ్జములు. ఇట్లీ నాల్గక్షరములు నాల్గువిధములగు జీవులను దెల్పుచున్నవి: ఇంతవరకు భావార్థము నెప్పితి నిక తత్త్వార్థము నవధరింపుము.

ఎవ్వరీ చెప్పిన దేవతలనాశ్రయించి కర్మపరులయ్యెదరో వారు నిత్యమగు సర్వమాత్రాత్మకమయిన పదమ్మునందు (అనగా ప్రణవ మూర్ధమ్మునను సదాశివరూపమగు స్థానమునందు) లీనమయ్యెదరు. అప్పుడ యీ చెప్పిన నాలుగు జీవయోనులనుండియు ముక్తులయ్యెదరు. (అనగా వారి కిక పునరావృత్తి యుండదని తాత్పర్యము) కావున త్రికరణశుద్ధిగా నీ దేవతల నర్చింపవలయును. ఏ శాస్త్రము నం దీదేవతలకు గౌరవస్థాన మీయబడదో యట్టి శాస్త్రము బ్రహ్మ స్వాయముగా జెప్పినదైనను గణింపరానిది. ఈ దేవతలు శ్రౌతమార్గ మునం దంతట బ్రతిష్ఠితులయి యున్నారు. పాపాత్ములచే పాషండ శాస్త్రములందు వీరు నిషేధింపబడిరి. వీరి నతిక్రమించి యెవ్వరు తపముగాని దానముగాని జపముగాని సేయుదురో యా దురాత్ములు వాయుపథమున బ్రభమించెదరు. అస్వాధీనమనస్కులయిన మూఢు లీలోకమున మాతృకను బఠింతురుగాని తదధిష్ఠితులయిన దేవతలను భావింపరు ఆహా! మోహమునొక్క ప్రభావ మెట్టిది? అని కుమారుడు తెలుపగా దండ్రి యాశ్చర్యపరవశుడై మఱియుం బెక్కు ప్రశ్నలు కొడుకు నడిగెను. అతడు నట్లట్ల సమాధానము నెప్పెను. నీనును నీ కీమాతృకాప్రశ్నము నెల్ల వివరించితి. నిక రెండవ ప్రశ్నభావము వినుము. "పంచపంచాద్భుతము గృహము" అనగా పంచభూతములు పంచకర్మేంద్రియములు పంచజ్ఞానేం ద్రియములు, పంచవిషయములు (శబ్దస్పర్శరూపరసగంధములు) మనోబుద్ధ్యహంకారములు ప్రకృతియు ననను సదాశివరూపమైన

రూపమైన పురుషతత్త్వమునుగలిసి మొత్తమిరువదిరెండు తత్త్వములు. ఈ పంచవింశతితత్త్వ నిష్పన్నమైన దేహమే గేహము. ఇది స్వరూపముచే నెవ్వడెఱుంగునో యాతడు శివలాభమందును. బహురూపయగు స్త్రీ యనగా బుద్ధి. అది నానావిషయసంపర్కముచే నానారూప యగును. ధర్మ మొక్కడానితో గూడుటచే బహురూప యయ్యుండి యేకరూప యగును. ఈ తత్త్వార్థమ్ము నెఱింగినవాడు కుకమొందడు. మునులు చెప్పనిది దైవతములనుగూర్చిన భావన లేవియును కామవిషయమైనదియు నగు వచనము "చిత్రకథా ద్యంత" మనబడును. లోభమనునది యొక మొసలి. లోభమువలన కామము క్రోధము కామము మోహము మాయ మానము స్తబ్ధత పరస్పరవాంఛ అవిద్య అప్రజ్ఞ యనునవి కల్గును. పరదార ధనాపహరణము పర్వాపాపకార్యసాహసము పాపకార్యాచరణము లోభ సమిత్రములు. అట్టి లోభమును మోహమును జితాత్మ డగువాడు నిగ్రహింపవలయును. దంభము ద్రోహము నింద పిసినిగొట్టుతనము మత్సరము నమ నీదుర్గుణము లన్నియు నస్వాధీనచిత్తులగు దుష్టుల కుండును. బహుశ్రుతు లయిన పండితు లగాధములై సమహాశాస్త్రము లను ధారణ చేయుదురు. సర్వసంశయములను ఛేదింపగలరు గాని యూహాగ్రస్థులయి యథోగతి నందుదురు. లోభక్రోధవశులయి కష్టాచార మూఢులయి మనసు పదను మాటతీపి యునై పరిణామచ్ఛిన్నవివేకము లల్లుండి కేవల హేతువాదబలిష్ఠులై బహుమూర్ఖములు (మతములను) కల్పించుచు వివిధజాతులయెడల కుపచిష్ఠులై తుదకు సర్వమార్గములను నాశనము చేయుదురు. కష్టి పుత్రులు ధర్మావతంసకులయి ధర్మధ్వజము చేబూని జగమును మోసము చేయుదురు. "ధర్మావతంసకు లనగా ధర్మమే జయము" అను నిట్టివి త్రవాక్యములను నెత్తిన గట్టుకొని ప్రజల మోసగించు వారు. అట్టి జెండాలమీదవ్రాసి యవి పట్టుకొనువారు. (ఇట్టివారిని కలియుగమునమున సూచుచున్నాము) నిత్యము దురాశాప్తాతకులగు కష్టినాశు మహాపాతకులని యెఱుంగవలయును. జనకుడు యవనాశ్వుడు కపిలుడు ప్రసేనజిత్తు మొదలగు మహానుభావులు లోభమును

గెల్చి స్వర్గము చూరగొనిరి. అట్టి మహారాజు లింక నెందరో కలరు. కావున నాశను జయించినవారు సంసారసాగరమును దాటుదురు. కానివారు గ్రాహగ్రస్తు లయ్యెదరు. ఇక బ్రాహ్మణాష్టకము వివరింతు వినుము. మాత్రుడు బ్రాహ్మణుడు శ్రోత్రియుడు అనూచానుడు భ్రూణుడు ఋషికల్పుడు ఋషి మునియు ననువారు తొలుత శ్రుతి యం దుద్దిష్టులైరి. విద్యనుబట్టి వృత్తినిబట్టియు నిందరిలో నుత్తరో త్తరు లుత్తములు. బ్రాహ్మణకులజుడు అనుపేతుడై క్రియాహీనుడైన జాతిమాత్రుడు మాత్రు డనబడును. ఏకోద్దేశము నతిక్రమించి (కామమును విడిచి) వేదవిహితకర్మానుష్ఠాతయై ఋజుశాలి నిత్య తృప్తుడు సత్యవచనుడు దయాళువు నగువాడు బ్రాహ్మణుడు. షడంగములతో నేకశాఖాధ్యయనము సేసి షట్కర్మనిరతుండై ధర్మ వేత్తయగు నాతడు శ్రోత్రియుడు. వేదవేదాంగ తత్త్వజ్ఞుడై శుద్ధ మనస్కుడై పాపవర్జితుడైన శ్రోత్రియశ్రేష్ఠుడు పండితుడు నగువా డనూచానుడు. ఈ యనూచానగుణములతోబాటు యజ్ఞములందు స్వాధ్యాయమునందు నిమగ్నుడైన యతడు భ్రూణు డన నగును. అతడు యజ్ఞశిష్టమును భుజించుచు జితేంద్రియుడై కూడ యుండును. వైదికము లౌకికము సర్వజ్ఞానమును బడసియా శ్రమధర్మస్థుడై వశేంద్రియుండైన యాయన ఋషికల్పుడు. ఊర్ధ్వ రేతస్కుడై నియతాహారుడై నిస్సంశయుడై శాపానుగ్రహసమర్థుడై సత్యసంధుడై యెల్లరకు గేసుడైనవాడు ఋషి. నివృత్తిపరుడై సర్వ తత్త్వజ్ఞుడై కామక్రోధాదివర్జితుడై ధ్యానయోగనిష్ఠుడై నిష్క్రి యుడై దాంతుడై సమలోష్టాశ్మకాంచనుండైన యతడు ముని. ఇట్లు వంశముచేతను విద్యచేతను, శీలముచేతను బెద్దలైన విప్రవరులు త్రిశుక్లు లనుపేర యజ్ఞములందు బూజనీయులయి యుందురు. ఇక యుగాదులవిషయము వినుము. కార్తిక శుక్లనవమి కృతయుగాది. వైశాఖశుద్ధ తృతీయ త్రేతాయుగాది. మాఘమున అమావాస్య ద్వాపరాది. భాద్రపద కృష్ణత్రయోదశి కల్యాది. ఈ తిథులందు దత్త మయినది యక్షయమగును. ప్రతియుగమునను వర్షశతంబిచ్చిన దాన ముతో ప్రతిసంవత్సరము యుగాదిదినమున నిచ్చినదానము సరి

తూనుము. మన్వాదులువిషయమిక దెల్పెద. ఆశ్వయుజశుక్లనవమి కార్తికశు.ద్వాదశి చైత్రశుద్ధతృతీయ భాద్రపదశు.తృతీయ ఫాల్గునా మావాస్య పుష్యశుద్ధైకాదశి ఆషాఢశుక్లదశమి మాఘశుక్ల సప్తమి శ్రావణకృష్ణాష్టమి ఆషాఢపూర్ణిమ కార్తికశుక్లపూర్ణిమ ఫాల్గుణశుక్ల పూర్ణిమ చైత్రశుద్ధ పూర్ణిమ జ్యేష్ఠశుద్ధ పూర్ణిమయు మన్వంత రాదులు ఆక్షయఫలదములు. మాఘశుద్ధ సప్తమి (రథసప్తమి) యందు సూర్యుడు మున్ను మొదట రథమును బడసెను. ఆనాడిచ్చినది హోమముసేసినది యక్షయమగును. సర్వదారిద్ర్యశమనమగు నీ తిథి సూర్యప్రీతికరము. నిత్యోద్వేజనము గల్గించువాడు యాచకుడు. అట్టివాడు స్వర్గార్హుడు కాడు. దొంగయెట్లు భూతము లకు భయోద్వేగము కల్పించునో యాచకుడు నట్లేకాన నట్టిపాపి నరకమందును. "ఏకర్మచే నా కీయిహమునం దుపపత్తి జన్మము గల్గినది? దేనిచే నే నిక్కడనుండి యేలోకమున కేగెదను" అని విమర్శించి ప్రతిక్రియచేసికొనువాడు దక్షదక్షుడు. సంవత్సరములో మొదటి యెనిమిదిమాసములందును పూర్వాహ్ణమునందును బూర్వ వయస్సునందును పురుషుడు కర్మమొనరించిన నద్దాన నతడు చివరి దశ సుఖమందును. అర్చిరాద్యార్గము ధూమమార్గము నని మార్గములు రెండు. అర్చిరాద్యార్గమున జనినవాడు మోక్షమందును. ధూమమార్గ మున జనినవాడు తిరిగి వచ్చును. యజ్ఞములచే ధూమమార్గము నిషిద్ధకర్మముచే నర్చిరాదిమార్గమును బడయును. ఈ రెండును గానిది పాషండమార్గము. దేవతలను భావింపక మనుప్రోక్తములగు కర్మముల ననుసరింపకుండు నీపాషండుడే మీరడిగిన రెండుగతులను గూడ పొందడు. ఇది నీవడిగిన ప్రశ్నములకు దత్తార్థము. బ్రాహ్మ ణోత్తమ! యథాశక్తిం దీని వచించితిని. ఇది మంచియో చెడ్డయో తెలుపుము. నిన్ను నీవు నెఱింగింపుము. అని సుతనుండను విప్ర కుమారుడు పల్కినది వివరించి కుమారుండు పాండుకుమారున కెఱింగించెను.

—: (అధ్యా. ౬.) మహీసాగరసంగమ తీర్థ ప్రశంస :—

అర్జునా ! సుతనుండు నా ప్రశ్నములకిచ్చిన యీ యత్యద్భుత సమాధానములకు మేను పులకించి నేను నారూపము చూపి ఎవడొనరించిన యీసృష్టిని మీవంటి బ్రాహ్మణప్రభువులు పరిపాలించుచున్నారో యక్కతమున మాతండ్రియగు బ్రహ్మ ధన్యుడు. హరి యీ సత్యమును పలికినాడు. ఇట్టి నాకు మార్గము దెలిపిన మహానుభావులగు నీద్విజసార్వభౌములకు నావలనగాని నాకంటె బరుడగు సర్వభూతాధినేతయగు ననంతునివల్లగాని మఱెవ్వరివలనగాని యపేక్ష యేమున్నది? ఇప్పుడు నేనన్నివిధముల ధన్యుడను. జన్మమెత్తి నందులకు ఫలమిప్పుడు నాకు బ్రాప్తించినది. పాపోపద్రవ మొకింతయు లేని మహామహులగు మీదర్శనము నాకు లభించినది. అనినవిని శాతాతపముఖులగు నా విప్రోత్తము లర్ఘ్యపాద్యాదులచే ననున్ను బూజించి దేవర్షి ! నీసందర్శనముచే మేముధన్యులమయితిమి. ఎక్కడినుండివచ్చితిరి. ఇప్పుడెచ్చటి కేగవలయును. ఇచ్చటికి వచ్చుటకుగారణ మానతిండనిరి. నేను బ్రహ్మవాక్యానుసారము మహీసాగరసంగమ మను పుణ్యతీర్థమున విప్రులకు నివాసస్థాన మొసంగదలచి యుత్తములను బరీక్ష సేయుచు వచ్చితిని. మిమ్మిప్పుడు పరీక్షించితిని, మీ కగ్రహారాది కల్పన మొనరించి మిమ్ముల నందు స్థాపించెద ననుమతింపవలయును. నన శాతాతపు డెల్లమునులవంక గనుగొని 'నారద ! దేవతలకైన భారతభూమియందు జన్మము దుర్లభము. అందును మహీసాగరసంగము సర్వఫలప్రదము, మిక్కిలిదుర్లభము. కాని యచట నొకదోషమున్నది. దొంగలు సాహసప్రియులు. కూరులట చాలమంది కలరు.

"స్పర్శేషు షోడశం చైకవింశం గృహ్ణంతి నో ధనమ్"

స్పర్శములందు బదునారవదియు నిరువదియొకటియునగు మా ధనమును వారు హరింతురు. (కకారము మొదలు మకారముదనుక గల వర్ణములు స్పర్శము-లనంబడు అందు బదునారవది యనగా 'త' కారము. ఇరువది యొకటవదియనగా 'ప' కారము. కలిసి 'తప'

తపస్సను ధనమని యర్థము) అట్టి తపోధనము పోయినచో మాజన్మ మెట్టిదగునో చూడుడు. ఆకలితో నుండుటయిన మేలుకాని మే మా దొంగలచేతిలో బడనొల్లము." అని రన నర్జునుడు మహర్షి ! చిత్ర మైనకథ చెప్పుచుంటిరి. ఆ దొంగలెవరు? వారు హరించు ధన మేమి? ఆ విప్రులు దేనికి భయపడుదురు? వివరింపుమన నేను కామకోధాదులే దొంగలు. తపస్సే ధనము. దాని నపహరించుటకు జడిసియే విప్రులు నాతో నిట్లనుటయును నేను వారిం గని విప్ర లార ! జాగరూకులయి యున్నవారిని దొంగ లేమిచేయగలరు? పిరికిపంద సోమరి యశుచియు నగువా డేమి సాధించును? వానిని భూమియే మ్రింగివేయునన శాతాతపుం డయ్యా దొంగలు చాలకూ రులు. మాధనముహరించి యెక్కడికో పారిపోయెదరు. మేలుకొనియుం డుట మాశక్యమగుట లేదు. దానముపట్టుదమన్నచో మిక్కిలిఘోరము. ఆఱవవంతు ఫలము మాత్రమే దాన లభించును. (దానముపట్టి చేసిన ధర్మములో నైదుభాగములు దాతకు బోవునని యు కర్తకొకభాగమే మిగులునని యు భావము) అని యిట్లు చెప్పుచుండగా హారీతమునిస్వర్గ మోక్షము లరచేతిలో నందించునది మహాసాగరసంగమము. స్తంభ తీర్థమున నొకక్షణమేని నివాసము లభించునేని యీకలాపగ్రామమున నిక నెవ్వడుండును ? కుమారనాథుడను నచ్చటిస్వామిని మనమ్మున నిల్పుకొంటిమేని చోరభయము మనల నేమిచేయగలదు? సాహసము లేక సంపదపట్టదు. కాన నే నచ్చటికివచ్చెద. ఇచ్చట నాతోనిఱువది యాఱువేలమంది షట్కర్మనిర్మతులు లోభదంభాదివర్జితులు పరి శుద్ధులునగు బ్రాహ్మణులున్నారు. వారితోగూడ నేను వచ్చెదను. అనిన నే నావిప్రులను నా దండాగ్రమున నిలుపుకొని ఖేచరుండనై యమ్మించుగడచి కేదారమునకు వచ్చితిని. 'అర్జున ! ఆకాశయాన మునగాని బిలమునుండికాని స్కందు ననుగ్రహముచే నది సుగమ్యము. వేరువిధముగా నది దుర్గమము. కేదారమునుండి నూరుయోజనములు మంచు కప్పబడియుండును. ఆమీద నూరుయోజనముల విశాల మయినది కలాపగ్రామము. ఆమీద నూరుయోజనములలో వాలు కార్ణవము (ఇసుకసముద్రము) అను భూమికలదు. అది శతయోజన

విస్తీర్ణము ఆవిూద స్వర్గము గలదు. అక్కడికి బిలద్వారమునపోవుట కాహారపానీయములు విడిచి దక్షిణదిశ గుహు నారాధింపవలయును. అంతట పాపహితుడయ్యెనని తోచెనేని కుమారస్వామి స్వప్నమున గనిపించి వెళ్ళనచ్చునని యనుమతి యిచ్చును. ఆ స్వామికి బశ్చిమముగానున్న బిలముం జొచ్చి యేడువంద లడుగులు పోవలయును. అక్కడ సూర్యసమప్రభంబగు మణికతలింగ మున్నది. దానిమీదను నిర్మలమగు స్వర్ణమృత్తిక కలదు. అది తీసికొని స్తంభతీర్థమునకు వచ్చి కుమారదేవు నారాధించి యచటి నూతిలోని నీటితో నామృత్తికం దడిపికొని కన్నుల కంజనముగా బెట్టుకొనవలెను. శరీరమునకు పూసి కొనవలెను. అంతట నాఅడుగులలో నాబిలమును శోభనముగా గన్పించును. ఆ పూసికొన్న మృత్ప్రభావముచే నచటనున్న భయంకరములైన పేడపురుగులు వీనిని భక్షింపవు. బిలమునడుమ సూర్యసన్నిభులగు సిద్ధులను దర్శించుచు బోవగా కలాపగ్రామమును గనిపించును. అచటివారి కాయువు నాల్గువేల సంవత్సరములు. ఫల భోజనమాత్రమున వర్తించుచు నంతకంటె మఱిపుణ్యార్జన శ్రమ మచ్చటలేదు. తపశ్శక్తిచే వారిని దండాగ్రమున ధరించి మహా సాగరసంగమున కేనే తెంచితిని. అందలితీర్థమున మునిగి వారు ముక్తులయిరి. నే నావిప్రోత్తములతో నందు స్నానము చేసితిని. దేవర్షి తర్పణములు చేసికొని భాస్కరుని చూచుచు హరిని హృదయమున నిలిపి జపించితిమి. దేవయోనులగు నెనమండుగురు గంధర్వాది వర్గములు భాస్కరాది నవగ్రహములు లోకపాలురు గీతవాదిత్ర చిత్రంబగు నమ్మహోత్సవమునం బొల్గొనిరి. నేను బ్రాహ్మణుల పాదప్రక్షాళనమొనరింప బూనినంత సామధ్వనియుక్తము తృతీయమగు గాంధార స్వరసంమితమును శివభక్తిమనోహరము నగు నొక వాక్యము వినబడినది. అచటి విప్రులు బ్రాహ్మణ! నీ వెవడవు? ఎటనుండి వచ్చితివి? నీ కోరికయేమి? నీ మనంబున కేది యిష్టమది తెలుపుమని యడిగిరి. అయ్యా! నేను గపిలుడను. నారదుని కెఱిగింపుడు. వారిని బ్రార్థించుటకై యేతెంచితిని అనెను. అమ్మాట విని ప్రాజ్ఞుండగు కపిలుడే యిటు వచ్చెనా ధన్యుండనైతి. నీకివ్వారాని

దేదియు లేదు. నిన్నుమించిన సత్పాత్ర మింకొకటిలేదు. అని నేనన నమ్మునని బ్రహ్మపుత్రా ! నా కెనిమిదివేలమంది కలాపగ్రామవాసు లగు విప్రులు నొసంగుము. వారికి భూదానము సేసెద ననియె. మంచిది యట్లే జరుగుగాక. నీవును "కాపిలము" అను పేర నొక యుత్తమ స్థానము నేర్పఱచికొనుము. శ్రాద్ధకాలమందుగాని మఱియే సమయమందుగాని యతిథి యెవ్వనియాశ్రమమునుండి విముఖుడై మరలి పోవునో వాని సర్వకృత్యములు నిష్ఫలములు.అతిథిని బూజింపనివాడు రౌరవాది నరకమునకుం బోవును. ఎవ్వ డతిథిని బూజించునో వానిని దేవతలు పూజింతురని యక్కపిలునికి భోజనము పెట్టితిని. అవ్వల హారీ తుండను మహాముని నాహ్వానించితిని. ఆయన యెడమపాదము చాచి నిలువబడెను. తోడనే సిద్ధులు నప్సరసలు మొదలగు దేవతలు హా హా యని విసుగబడి నవ్విరి. భూమండలమెల్ల వెదకి బాగుబాగు మంచిబ్రాహ్మణుల సంపాదించితి వనిరి. అంత నా మనసున శోక వేగము మిక్కుటమయ్యెను. ప్రాచీనపండితులు పలికిన గాథ నొక దానిని స్మరించితిని. అన్నికార్యములందును 'హూహూ అను శబ్దము నింద్యము. అద్దాన నేది చేసిన జేసినవానిపై బండపడితీరును" అని. అప్పుడు విప్రులం జూచి "అయ్యా మీరు మూర్ఖులయ్యెదరుగాక! ధన ధాన్య శూన్యులయ్యెదరుగాక !" అంటిని. అంతట హారీతుండు నవ్వి 'మునీ ! మమ్ములఁ శపించితి విది నీక హానికరము. నీకు ప్రతిశాప మెంచుల కిది నీకే శాపము." అనెను. నేను వెండియు విమర్శించి "అంతవాడవు నీ వెడమకాలు చాచితివి." అంటిని. హారీతుండును "బుద్ధిశాలి ! దానికి గారణ మిది. ఈ దానము పట్టినతరువాత నేను వట్టి బెండునయ్యెద. అయ్యో! ప్రతిగ్రహము దుఃఖరూపము. ప్రతి గ్రహముచే బ్రాహ్మణుల బ్రాహ్మ్యతేజ మారిపోవును. మహాదాన మును బట్టి బ్రాహ్మణుడు తన యమూల్యమైన శుభమును ధనమును దాత కిచ్చుచు, దాత తన యశుభమును ప్రతిగ్రహీత కిచ్చును. కావున దాత ప్రతిగ్రహీతయను పదము లొండొరులయెడ దారుమారగు చున్నవి. దానగ్రహీత చేయి క్రిందయిన ట్లల్పబుద్ధి భావించి నశిం చును. అని యిట్లు తలంచినకొలది నేను బెండయితిని. నిద్రార్తుడు

భయార్తుడు కామార్తుడు శోకార్తుడు హృతధనుడు అన్యమనస్కుడు నను వీరందరు శూన్యులు. నీవు బుద్ధిమంతుడవుకాన వీరిపై గోపము చూపరాదు. కాని చూపితివి. ఇట్లు హానియు వచ్చినది." అన హారీతుని వాక్యములు విని పశ్చాత్తాపతప్తుండనైతిని. అవిచారకారినైతిని. అవిమృశ్యకారియైన వానికిగాని హాని యేమున్నది? త్వరపడి యేపనియు జేయరాదు. అది యాపదలకు గారణమగును. విమర్శించి చేయువానిని సర్వసంపదలు వరించును. మున్ను జిరకారి యను నతడన్ననూట సత్యము. మున్ను గౌతమసుతుండు చిరకారి యనువా డేపనింగాని నిదానముగా నాలోచించి చేయుచుండెను. ప్రజలాతనింగని వట్టిసోమరి మందకొడి యని యాడుచుండిరి. ఒకప్పు డాతనితల్లి యెడ వ్యభిచారశంక గలిగి యామెం జంపుమని వాని తండ్రి యతని కాజ్ఞ యిచ్చెను. అపుడతడు "తండ్రియాజ్ఞ సేయుటయా? లేక తల్లిం గాపాడుకొనుటయా? యను సంశయములో బడెను. పిత్రాజ్ఞాపరిపాలన ముత్తమధర్మము మాతృవధ ఘోరమైన యధర్మము. తండ్రిని దిరస్కరించి యెవ్వడు ప్రతిష్ఠ వడయగలడు? కాదని తల్లిం జంపి యేమిసుఖ మందగలడు? ఇద్దరి యనుగ్రహము నవసరమే. ఆచారశీలములుగల వంశము నుద్ధరించుటకు భర్తయే భార్యయందు గునూరరూపమున నుదయించునని శాస్త్రము తెల్పుచున్నది. కావున నాతండ్రిచేతనే నాయందు పుత్రత్వము గల్పితమైనది. జాతకర్మాది సంస్కారములందలి మంత్రము లీయంశమును దృఢముచేయుచున్నవి. శరీరాదులనిచ్చు వారెందఱో కలరుగాని యాత్మయను నేకైకవస్తువు నిచ్చువాడు తండ్రియొక్కడే కావున పిత్రాజ్ఞ యవశ్యకర్తవ్యము. పితృవాక్యపరిపాలకునికి సర్వపాతకములు నశించును. తండ్రియే స్వర్గము ధర్మము పరమ తపస్సును. పితృప్రీతిచే సర్వదేవతాప్రీతి యగును. జనకుడుచేసిన దీవనలు తప్పక ఫలించును. సర్వపాపములకు ప్రతిక్రియ తండ్రిమెప్పు నందుటయే. పువ్వు తొడిమ నుండి విడును. పండు ముచికనుండి వీడును. పుత్రుడు తండ్రివలని శిక్షాక్లేశమున పితృప్రేమను వ్యజించునుగాని తండ్రిమాత్రము పుత్ర వాత్సల్యమును విడువడు, విడువలేడు. పితృగౌరవ మిట్లుంత యాలో

చించిన నది యనల్పమే. ఇక మాతృవిషయ మాలోచించెద అగ్నికి 'అరణి' వలె (అగ్నిని మథించునపుడు క్రిందనుంచిన జమ్మికర్రకు అరణియనిపేరు) పంచభూతసంఘాతమయిన యాశరీరమునకు దల్లి కారణము. మాతృదేవత దేహారణి. జీవుల కది సర్వార్థత్రప్తింగూర్చు నానందస్థానము. తల్లిగలవాడు సనాథుడు. మాతృహీను డనాథుడు. తల్లి లేనివానిని స్థావరప్రకృతియేని యాదరింపదు. దరిద్రుడయ్యు నమ్మాయని తల్లినీడ జేరినవాడు సుఖించును. మనుమల ముని మనుమల నెత్తియు నెన్న డమ్మాయెడిలో నున్నవాడు నూరేండ్లవాడైన రెండేండ్ల పసిబాలుడే. సమర్థుడైనను కృశుడైన నకృశుడైనను గొడుకుం దల్లి సంరక్షించును. అంతకంటె మతిపోషించువారు లేరు. మాతృవియోగమయిన యుత్తరక్షణములో బాలుడు వృద్ధుడే యగును. దుఃఖియు నగును. అప్పుడు వానికి జగత్తంతయు శూన్యము. తల్లి కీడైన నీడలేదు. తల్లికి జాలిన దిక్కులేదు. తల్లితో సమమగు రక్షణలేదు. తల్లి చలివెందలివంటిది. (పాలిచ్చి తనివి కూర్చుటచే తల్లిని జలివెందలితో బోల్చుటయుక్తము) గర్భమున ధరించునదియగుట ధాత్రి. జనింపజేసినదిగాన జనని. అంగముల పుష్టికూర్చునదిగాన అంబ, వీరుం గన్నదిగాన వీరమాత. శిశువునకు శుశ్రూషసేయునది యగుట శ్వశ్రువు. పుత్రునింగూర్చిన యోగక్షేమములంగూర్చి నిరంతరము మననముసేయునదిగాన మాత. ఇట్లు మాతృనామములన్నియు సార్థకములు. దేవతాసముదాయ మంతయు గలిసి పితృరూపమగును. దేవమానవ సముదాయమంతయు గలిసినను దల్లిని మించజాలదు. పతితుడైన గురువైనను పరిత్యాజ్యుడే కాని తల్లి యట్లైన్నడు గాదు. గర్భధారణ పోషణములు చేయునది గాన దల్లి యందఱికంటె గొప్పది. అని యిట్లు కౌశికీతీరమునం బలి చక్రవర్తిపై మోహముచెంది శిక్షాపాత్రురాలయిన తల్లిం జంపు విషయములో నాత డెంత విమర్శించియు నొకనిర్ణయమునకు రాలేక పోయెను. ఇంతలో నాతనితండ్రి యాశ్రమప్రాంతమున కింద్రుడు బ్రాహ్మణవేషము దాల్చివచ్చి యొకగాథను గానముచేసెను. దాని యర్థమిది.

"స్త్రీలందరు నన్యతప్రాయులు. బుద్ధిమంతుడు వారివలన ఫలమందవలయుంగాని వారియెడ నెట్టిదోషదృష్టియు బూనరాదు." ఇది మేధాతిథియను నవ్విప్రు డావృద్ధు నర్చించి కంట నీరు వెట్టుచు, అయ్యో! ఈర్ష్యావశుండనై దుఃఖసాగరమున బడిపోయితిని. సాధ్వి యగు నబలం జంపించితిని. ఇట్టి మహాపాతకిని నన్నెవ రుద్ధరింపగలరు? నాకుమారుడు బుద్ధిశాలి చిరకారి. అతడు నిజముగా నిపుడు చిర కారి యగునేని నన్నీదురితము నుండి రక్షింపగలడు. నాయనా! నీకు భద్రమగుగాక! నీచిరకారిత్వముచే నన్ను బాతకమునుండి తప్పిం పుము. చిరకాలసమార్జితమగు నాతపమ్మునకు రక్ష యగుము. పాప పంకమున దిగబడితిని, అని యాక్రందించుచు బోయి గౌతముడు తల్లింజంప నుద్యుక్తుడై కత్తి యెత్తియున్న తనయుం జూచెను. చిర కారియు దండ్రింగని ఖడ్గము పారవైచి తలవంచి తండ్రియనుగ్రహ మర్థించెను. మేధాతిథి కొడుకుంగని ప్రాణములతో దక్కిన ప్రాణే శ్వరిం గనియు నానంద మందెను. ఆమె తనయెదుట గత్తిపట్టుకొని నిలిచినకుమారుడు తనను జంపుటకే వచ్చెనని యెఱుంగదు. ఆయు ధమున్ బట్టిన నేరమునకు భయపడి యతడు తండ్రియడుగులం బడె నని యామె యనుకొనెను. అన్వల దండ్రి కొడుకుం గౌగిలించి శిరసు మూర్కొని 'చిరంజీవ' అని దీవించి నాయన! మంగళమగుం గాక! నీపేరు సార్థకపరచికొంటివికాన నాకు దుఃఖములేకుండ బోయినది. అని యమ్మునిక్రిందిగాథలను గానము సేసెను.

చిరేణ మంత్రం సంధీయా చ్చిరేణ చ కృతం త్యజేత్.
చిరేణ విహితం మిత్రం చిరం ధారణ మర్హతి
రోగె దర్పేచ మానేచ ద్రోహే పాపే చ కర్మణి
అప్రియే చైవ కర్తవ్యే చిరకారీ ప్రశస్యతే.
బంధూనాం సుహృదాంచైవ భృత్యానాం స్త్రీజనస్యచ
అవ్యక్తే ష్వపరాధేషు చిరకారీ ప్రశస్యతే.
చిరం ధర్మా న్నిషేవేత కుర్యా చ్చానీక్షణం చిరం

చిర మన్వాస్య విదుష శ్చిరమిష్టా నుపాస్యచ
చిరం వినీయ చాత్మానం చిరం యాత్యనవజ్ఞతాం
బ్రువతశ్చ పరస్యాపి వాక్యం ధర్మోపసంహితం
చిరం పృచ్ఛేచ్చ శృణుయా చ్చిరం న పరిభూయతే.
ధర్మే శత్రౌ శస్త్రహస్తే పాత్రేచ నికటస్థితే
భయేచ సాధుపూజాయాం చిరకారీ నశస్యతే.

ఈగాథల యర్థమిది. ఆలోచన చిరకాలము సేయవలయును. కృతమును చిరకాలమునకు వదలవలెను. చిరకాలమునకు గుదిర్చికొన్న మిత్రుని చిరకాలము గాపాడుకొనవలయును. రోగము వచ్చినపుడు దర్ప మెదుటివాడు చూపినపుడు లేక తాను దర్పము చూపవలసి నపుడు మానమునందు, ద్రోహము జరిగినపుడు పాపకృత్యములందు నప్రియము చేయవలసినపుడు చిరకారి యగువాడు మెచ్చదగి యుండును. బంధువులు మిత్రులు భృత్యులు స్త్రీలు ననువారి నేర ములు స్పష్టపడనపుడు చిరకారియయి నిదానించువాడు ప్రశంసార్హు డగును. ధర్మసేవ చిరకాలము సేయనగును. ఏదైన వెదకవలసినపుడు చిరకాలము వెదకవలయును. చిరకాలము విద్వాంసుల సేవించి చిర కాల మిష్టుల నుపాసించి చిరకాలము మనస్సును స్వాధీనమొనరించు కొన్నవాడు పరాభవము నందడు. ధర్మములను బలుకు శత్రువు నైనను జిరకాలము ప్రశ్నింపవలయును. వినవలయును. ధర్మము సేయుపట్ల శస్త్రమెత్తివచ్చిన శత్రువునెడ నెట్టయెదుటికివచ్చిన యుత్తమదానపాత్రునియెడల భయమునందు సాధుపూజయందు జిర కారియగుట మంచిదిగాదు. అని యిట్లుపలికి భార్యాపుత్రులతో నాశ్రమమున కేగి చిరకాల ముపాసనసేసి యమ్మని దివంగతు డయ్యెను. మేమింత తెలిసి తెలుపువారమైనను మోహము మోస ములో బడిపోయితిమి. నాశాపము మీకు గలియుగమునం దగులదు. కాని యక్కలిలోగూడ కొంద రుత్తమగుణ సంపన్నులుందురు. అని ధర్మధర్మ సమీపముననుండ వేల్పులను సాక్షులంజేసి సంకల్పము చెప్పి యవ్విప్రునిపాదములు గడిగి బంగారము గోవులు నిండ్లు వాకి

ళులు ధనములు నంగనలు నాభరణములు వస్త్రములు మున్నగ నిచ్చి బ్రాహ్మణుల సంపన్నులం గావించితిని. ఇంద్రు డంతట బృందారక బృందమ్మున జేయెత్తి హరు నర్ధాంగమున నెంతవరకు గిరికన్య యలంకరించియుండునో ఏమును గణాధిపుడు నెంతవరకుండుమో ఎందాక త్రిభువనమ్ము లుండునో యందాక నారదప్రతిష్ఠితమైన యీ స్థాన మింపొందుగాక! బ్రహ్మశాపము రుద్రశాపము విష్ణుశాపము ద్విజశాపము లీస్థానమునందు జార్యాద్యుపద్రవకారులగువారికి దప్ప కుండుగాక! అన నట్లయగు గాక యన హర్షించెడి యవ్విప్రోత్త ముతో నాస్థానమును స్థాపించితి నందు గపిలునిగూడ మని ప్రతిష్ఠిం చెను. ఇట్లీరెండుస్థానములు దేవకృతములు. దేవతలంతట ప్రస న్నులై దేవసదనంబున కేగిరి.

-: (అధ్యా. 2.) ఇంద్రద్యుమ్న కథ :-

అర్జునుం డిట్లనియె. మహీసాగరసంగమ మహిమ మత్యద్భుత మైనది మీావలన వింటిని. సంతోషాశ్చర్యములు కల్గినవి. మహీనది యెవ్వని యజ్ఞమున వహ్నిదాపమున దపించి వాడిపోయినదో తెల్పు మన నారదుం డిట్లనియె. మహీనదీ జన్మవృత్తాంతము విన్నవారు పుణ్యభాజను లయ్యెదరు. మున్నింద్రద్యుమ్నుం డను రాజుండెను. అతడు దాత. ధర్మజ్ఞుడు. గౌరవమిచ్చి పుచ్చుకొనువాడు. ఔచిత్యము దెలిసినవాడు. వివేకమునకు నివాసము. గుణసముద్రుడు. అతని పూర్తి ధర్మముచే నంకితముగాని నగరముగాని గ్రామముగాని ధరాతలమం దేదియులేదు. అనేక కన్యాదానాది దానములు నేసినవాడు. దశమి నాటిరాత్రియే యేకాదశవ్రత మందఱును జేయవలయునని యేన్గుపై దుందుభిమోగించుచు జాటింప బంపును. యజ్ఞకర్తయగు నాతడు పఱచిన దర్భలచే భూమండలమెల్ల రెండంగుళము లెత్తైనది. గంగ యందలి యిసుకయు వర్షధారలు నక్షత్రములనైన లెక్కింపవచ్చును. గాని యతని సుకృతిమమాత్రము లెక్కింప నలవిగాదు. ఇట్టి పుణ్య

విశేషములచే నాతడు విమానముచే సశరీరస్వర్గము నందెను. నూరు కల్పము లనల్పభోగము లనుభవించిన తరువాత దన్ను సేవింపవచ్చిన యాన్నపతింగని బ్రహ్మ నీవు వేగమ భూమికేగును. నాలోకమున నొక క్షణమేని యుండదగవన నింద్రద్యుమ్నుండు నా కనంతసుకృత రాశియుండగా నన్ను బుడమికేలబంపెద వన జతర్ముఖుండు కేవల గుప్తమైనపుణ్యము స్వర్గ సాధకము గాదు. త్రిలోకవిస్తృత మగు విమల కీర్తి లేక స్వర్గము రాదు. అవనిపై నీ కీర్తికి భంగము కల్గినది. దానిని మరల నూతన మొనరింపుము. అన నా రాజు నా కీర్తి యవిచ్ఛిన్నమగుట కేనేమి చేయవలయునని యడిగెను. బ్రహ్మ, రాజా ! కాలము బలవంతము. అదియే బ్రహ్మండములను నన్నును నిలుపుచున్నది. నీవంటివారిలెక్కమి ? కావున నీ కీర్తిని నిత్యనూతన మొనరించుకొని రమ్మన నప్పటి కప్పుడే యాతడు తనను బుడమిపై గాంపిల్యనగరమున నున్నట్లు చూచి యచ్చటి జనులను దననుగూర్చి తన పట్టణము గూర్చి ప్రశ్నించెను. వారును నీయడిగిన దెఱుంగము. మఱియెవ్వానినేని దీర్ఘాయుష్మంతు నడిగి తెలిసికొనుమనిరి. అత డరిగి యిప్పుడు భూతలమున జిరాయువెవ్వ డన ప్రజలు సప్తకల్పము లాయుర్భాగ్యముగల మార్కండేయు డను ముని కల డాతని నడుగుమనిరి. అట్లే చని రాజమ్మునికి మ్రొక్కి నీవు చిరాయువుగాన నడిగెద. నింద్రద్యుమ్ను నెఱుంగుదువా యన నమ్మని యేడుకల్పములీవల నాపేరుగల రాజెవ్వడు నిమ్మేదిని గలుగడు. నే నేమందును ? మఱి యేమేని సంశయమున్న నడుగుమన నాతడు నిరాశ చెంది యగ్నిప్రవేశము జేయ నుద్యోగించిన మునిగని విను మిక్కడ నాకు మిత్రమొక్క బకమ్ము (కొంగ) చిరకాలజీవి గలదు. నాడీ జంఘుడు అని వాని నందురు. మన మాతని నడిగి వత్తమనిన నయ్యిద్దరు హిమాలయమున నాడీజంఘుడున్న తావున కరిగిరి. చిరమిత్ర మగు మార్కండేయుంగని యాకొంగ యుప్పొంగి యాగమనకారణ మేమనెను. మార్కండేయుండు దానితో "నీ వింద్రద్యుమ్ను నెఱింగి యుందువు. నామిత్రు డితండు ప్రాణత్యాగము సేయుచున్నాడు. నీవెఱిగినవేని చెప్పుము. ఇతని ప్రాణరక్షణము సేయుము. అన నాడీజంఘుడు

విప్రేంద్రా! నాకు బదునాల్గు బ్రహ్మకల్పములు జ్ఞాపకములోనున్నవి. కాని నే నారాజును కన్నట్లుగాని విన్నట్లుగాని తలపునకు రాలేదు. ఆ పేరుగలరాజు మహీతలమున నెవ్వడును లేడు. ఇంత మాత్రమే నెఱుంగుదును." అన సురర్షి విస్మయపడి యిట్టి దీర్ఘాయువు కల్గుట కేదానము తపస్సు కారణమన నాడీజంఘుండు ఘృతకంబళమహిమచే శివానుగ్రహముగల్గి యీ యాయుర్భాగ్యమును గొండొకశాపముచే బకజన్మయు గల్గినది, వినుమది వివరించెద. పూర్వజన్మమున నే నొక విప్రబాలుడనై పుట్టితిని. పారాశర్య సగోత్రుడగు విశ్వరూపుండను మునికి గొడుకునై బకుండనుపేర నతనికి మిక్కిలి ప్రియుడనైతిని. బాల్యముచేతను సహజమైన చాపల్యముచేతను నాతండ్రి యూరిలో లేనప్పుడు దేవతార్చన మందున్న మరకతలింగమును హరించి మకర సంక్రాంతి దినమున నేతికడవలో దాచితిని. తెల్లవారి నాతండ్రి నిర్మాల్యము దొలగించిచూడ దేవమందిరము శూన్యమయి కనిపించెను. ననెన్నెంతో లాలనగా నీకేది కావలయు నది యిచ్చెద. లింగ మేమైనదన భక్ష్యములమీది వాంఛచే నేతికడవనుండి తీసి భక్షించితిని. అవల నేను కాలధర్మము నంది యీ నర్తదేశాధిపతియింట పూర్వజన్మస్మృతితో జనించితిని. తెలియకయే నేతిని లింగమును గలిపిన పుణ్యముచే నిట్టి పుట్టువు కల్గెనని యుప్పొంగి యది మొదలు తెలిసి శివలింగమును నేతిలోమునుంచి యారాధింప మొదలిడితిని. తాత ముత్తాత లేలిన రాజ్యము నేనందితిని. అంతట పార్వతీపతి ప్రీతుండై నీమృతకంబళ పూజచే నేను తృప్తుడ నైతిని. 'రాజ్యమిచ్చితిని. మరేమికోరితివన గాణాపత్యమిమ్మని నీను గోరితిని. శివుడప్పుడు నన్ను గణకోటి కేశ్వరుం జేసెను. ప్రతీపపాలకుడు అని నా నామధేయము. అంతట కామాదిషట్పదంబుల నెగురుచు తుమ్మెదవలె స్వభావచపలమైన యైశ్వర్యమును బడసి దైవయోగమ్మున దానిని భరింపజాలనివాడనై మత్తుండనై మదగజమట్లు విహరించితిని. నదులనంబుధినోలె విద్యాభిజన సంపదలకు నిలయమయ్యు నీచు డాపదలకు బాత్రమగును. అట్లు కొలది కాలము గడువ యథేచ్ఛావిహారముసేయుచు హిమగిరి కరిగి

యందు భార్యతో గూడి తీవ్రతపమునేయుచు శల్యావశేషంబుగ గృశుండైన గాలవుండను మునిం గంటిని. బ్రాహ్మణుని దేహమిది యైహిక ఫలప్రియమ్ముగాదు. ఇది కృచ్ఛచాంద్రాయణాదుల కిహమునను చని పరమున ననంతసుఖానుభవమునకును గురియగును. ఆ ముని భార్య యనుపమసౌందర్యరాశి విశ్వసమ్మోహిని. గాలవవల్ల భంగని నేను మోహించి పుష్పాస్త్రశరపుంజమ్ముల కగ్గమైతిని హరిణాక్షీ కటాక్షక్షేప లక్ష్యభూతులు కానంతదాక వివేకులు వివేకులే. అపు డీమెను హరింతునా తపస్వీవ్రండితడు శపించును. అపు డీ సుందరి నాపాలి మృత్యుదేవత యగును. కావున శిష్యుండనయ్యెద. ఇమ్మునికి శుశ్రూష యొనరించెద. అంతరమెరింగి యిక్కాంతను హరింతునని నిశ్చయించి విద్యార్థిరూపమూని భవిష్యద్జ్ఞానియగు మునికి బ్రమొక్క పురాకృతమునంబట్టి బుద్ధి మిత్రుడు కృషియు సంఘటించును. వివేక విరాగములు వడసి మీయండ జేరితి. శిష్యుండను. నీవు నన్ను జదివింప వలయు. నా జీవితనౌకకు నీవ కర్ణధారుడవు (చుక్కాని త్రిప్పుసగంగు) మహామునివి. అపారసంసారము పారమున జేర్చువాడవు. విప్ర రూపము దాల్చిన విష్ణుడవు గాలవుడనుపేర ప్రత్యక్ష చేతనబ్రహ్మవు నీకు నమస్కారము. అవిద్యయను నల్లత్రాచు గఱచి విషపీడనందిన నన్ను మీ యుపదేశమహామంత్రంబులచే విషమాంత్రికుడవై బ్రతికింపుము. విషయబీజావాపమున మహామోహమను మహావృక్షము పెరిగినది. నీవచనాఖ్యతీక్ష్ణధారంబగు ఖడ్గంబున దానిని ఖండింపుము. ఆ చెట్టు దుష్టసంగమను సేచనమున విరిసి విస్తరిలి మోక్షపథమూవ రించికొనియున్న దద్దానిని జ్ఞానరూప పరశుధారివగు సూత్రధారివి (వడ్రంగివి) నీచేత ఛేదింపబడుగాక ! వరివస్యాపరుండనై గురుండ వగు నిన్ను శిష్యుడనై భజించెద. సమిధలను దర్భలను ఫలములను దారువులను నీరును సంగ్రహించి తెచ్చెద నన్ననుగ్రహింపుము, వినీ తుండ నిదె వచ్చితినని బకాఖ్యుండు బకవృత్తింగొని వర్తించు నాయార్జవమ్మున కావర్జితుండై నన్ను స్వీకరించెను. అప్పు డతి వినయమ్మున నమ్మునిని ముగ్ధాంగనాసంగతు నమితవిశ్వాసము కలుగునట్లు దినదినము నుపాసించుచు సంతోషపెట్టితిని. అతడును

స్త్రీవర్తనమెఱింగిన ప్రౌఢగావున గామినిని విశ్వసింప కెప్పుడు తొడ మీాదనునిచికొని నిద్రవోవును. ఒక నాడా బ్రాహ్మణివాకిట జేరెను. నాపై విశ్వాసమున నా తపస్విని దూరమున శయనించెను. ఇది యవ కాశమని యెంచి నేను హర్షించి దొంగనై నిశీథమున నామెను హరించితి. నేనట్లు గొంపోవుచుండ నాబాల గట్టిగ విలపించెను. ఇది తగదు తగదనుచు మునిం గేకలువెట్టి బకవృత్తియై ధర్మకంచుకియై యీాచెడుగు నన్ను హరించెడు. గాలవ! నన్ను రక్షింపుము నీ శిష్యుడై యిప్పు డీవేషమూని నన్ను లాగికొనిపోయెడు. 'శరణు శరణు' అను నంతట నాగాలవుండు మెలకువగొని నిలునిలుమని నా గతి స్తంభన మొనరించె, అప్పు డేను జిత్తఱువువలె కదలలేనైతి. సిగ్గున నాయెడ లిలో నేన కుంచించుకొనిపోయితిని. ఉత్కటకోపియై గాలవుడు వజ్ర కఠినంబుగ 'నరాధమ! బకవృత్తిచే నీవు నన్ను వంచించితివి కాన జిరకాలము బకంబయ్యెదవుగాక" యని శపించెఁ పరదారాపహార ణమ్మున నిట్టి దుర్దశకుం గురియైతి. అర్థాయుర్దాయ కారణమ్మిట్టి యకార్యం బింకొకటి లేదు. ఆ మహాసాధ్వియు నా స్పర్శమ్మున మైల వడి స్నానముసేసి పతివలెశపించె. ఇట్లాపుణ్యదంపతుల శాపమ్ము నకు గురియై రాపి యాకట్లు కంపించుచు నయ్యిద్దరికిమ్రొక్కి నేనీశ్వర గణములోనివాడను. మీాయెడ ననయ, మాచరించితి. బ్రాహ్మణుల వాక్కు ఘురక త్తివంటిది. హృదయము నవనీతము. కోపింతురు. అను క్షణమ ప్రసాదితులై ప్రసన్నులయ్యెదరు. నీయెడ విరుద్ధమాచరించిన నాకు నీవ శరణము. భూమిపై నడుగుతడబడినవానికి భూమియే యవ లంబనము. నాగాణాపత్యమ్మునకూడ యిప్పు డు పరాభవమునకు గురియైనది. దుర్వినీతిని సంపదలు విపదంతమ్ములగుచుండునుగదా! వివేకులు రాగల యపాయ మూహింపగలరు. నీచు లనుభవించిన మీాదటగాని యెఱుంగరు. దుర్వినీతుండై సంపదను విద్యను బ్రాభవ మును బడసెనేని మదమెక్కి నావలెనే యెంతోకాలము స్థానమున నిలువఁడు. విద్యామదము ధనమదము అభిజనమదము (ఉత్తమవం శములో బుట్టితినను మదము) అను నీ మూడును మదాంధులకు గర్వ కారణములు. సత్పురుషుల కివియే శాంతికారణములు. అస్వాధీన

మనస్కులబుద్ధి శుభోదర్కమ్ముగాదు. అట్టి నావంటి నీచులచేతనే లక్ష్మీ చంచల యను నపవాదకు గురియగుచున్నది. కావున 'మునీంద్రా! నాయెడ కనికరింపుము. శాపాంత మిప్పుడ చేయుము. దుర్వాసీతులంమను నాధువులు క్షమాసారులుకదా ఇట్లు విన్నవింప నమ్మని "ఇంద్రద్యుమ్నుండు కీర్తిమాసి మరల దాని నుద్ధరించుతఱి నీవాతనికిఁ దోడ్తో శాపమోక్షమందెదవు" అనెను. అది మొదలే నీహిమగిరిపై కాన్పేయుండనయ్యు కొంగనై వసించెద. రాజ్యము చిరాయువు నాకు స్మృతకంబలమ్మున జాతిస్మరత్వమును గల్గినది. గాలవముని శాప మ్మున బకత్వమును గల్గినది. నీవడిగిన నిదెల్ల దెల్పితి ననియె.

బిల్వదళ పూజాప్రభావము

—: (అధ్యా. ౮.) ప్రాకారకర్ణుడను నుల్కాకముచరిత్ర :—

నారదుం డర్జునునకిట్లనియె నట్లు నాడీజంఘుని వచనంబు విని యింద్రద్యుమ్నుడు మార్కండేయునితోగూడ మిక్కిలి దుఃఖించెను. అంత మార్కండేయుండు బకమ్మ్నతో నిట్లనియె. ఇతడు మరణింప బూని నాకడకు వచ్చెను. నేను నీదరికి వచ్చితిని. నీపై గంపెడాశ పెట్టుకొంటిమి కాని మాపని సఫలము కాలేదు. హతాశులై మరలి పోవు నర్థులను సాధుపులు చూడలేదు. అట్లుపేక్షించుటకంటె మరణము మేలు. నీవు దీర్ఘాయుష్మంతుడవు నా కాప్తమిత్రుడవని మనసులో బెట్టుకొనియే యితనికి నేను మాట యిచ్చితిని. ఇతని ప్రయోజనము తీర్తునని నా జీవితము నొడ్డి ప్రతినచేసితిని. ఇచ్చినమాట చెల్లించుకొనుటకు హరిశ్చంద్రుడ ట్లంత్యజాతివానికి దాసుడగుటయేని మంచిది. అసత్యవాదిత్వము నింద్యము. మిత్రస్నేహము నాప్తవచీనమందురు. మిత్రుడు దుఃఖదశలో నుండగా కనిపించినైన గనిపించని యాస్నేహమేలాటిస్నేహము? యశశ్శరీరియగు నింద్రద్యుమ్ననికై నే నిప్పు డగ్నిప్రవేశముచేసెదను. ఇది నిక్కము. నాకసుపై యిమ్ము. ఇదే నీతుదిదర్శనము. అని మార్కండేయ మహర్షి

వ్రజదుస్సహంబుగా బలికినపలుకులువిని బకమ్మ ఋణమాలోచించి ముదమంది వారిద్దరితో నిట్లనియె.

మునీంద్రా! ఇది యిట్లని యగ్నింజొచ్చు మిత్రు నాపుము. నాకంకె చిరజీవి యొకండు గలడు. 'ప్రాకారకర్ణుడు' అను గుహ్యకుడు. శివపర్వతనివాసి. అత డింద్రద్యుమ్ను నెఱిగియుండును. మనమందర మా శివగిరికేగి మిత్రకార్యము సాధింతము. అని యమ్మువ్వురు ద్విజపుంగవులు కైలాసమున కేగి తన గూటిలోనున్న యయ్యులూకముం గని దానిచే స్వాగతము వడసి రాకకు గారణము చెప్పిరి. అదియును నాలోచించి నేనతని నెఱుంగను. నేను పుట్టినదాది యిప్పటికిరువదియెనిమిది కల్పములు గడచినవి. అదివిని రాజు మిగుల వగచియు నాతని యాయువునకు గారణ మడిగెను. ప్రాకారవర్ణుడను నా యులూకమిట్లనియె. భద్రా! వినుము. శివపూజాఫలమున నా కీర్ఘాయువు. నా కీ నీచజన్మము కలుగుటకు గారణము వినుము. మున్ను నేను వశిష్ఠకులసంభవుడను. నన్ను ఘుంటుడందురు. కాశీ విశ్వేశ్వరభక్తుడను. సాధువులచే విని మారేడుదళముల శివు నర్చించితిని. మాలతిగాదు మందారముగాదు శతపత్రముగాదు మల్లికయుం బ్రియంబుగాదు. శ్రీవృక్షమ్ము మదనారికి బ్రియతమము. లక్షపువ్వుల బూజించిన పుణ్య మొక మారేడుదళము శివశిరస్సున నుంచుటవలన గల్గును. దాన లక్షసంవత్సరములు దివంబున మోదించును. మూడేసి దళంబుల మ్రొప్పుల శ్రద్ధతో దేవదేవుం బూజింపగా నూరేండ్లకు శశిశేఖరుడు సంతోషించెను. నాకు ప్రత్యక్షమై నీయఖండబిల్వార్చనచే సంతుష్టుండనైతి. వరము కోరుము. అన నే నజరామరుండనగు వరమిమ్మని శంభునర్థించితి. లీలావిలాసి యాకైలాసవాసి యట్లనే యగునని చనియె. నేను ధన్యుడ ననుకొంటిని. ఈ సమయమందే భృగువంశజుం డొక విప్రుడక్షరార్థవేత్తయుండెను. అతనిభార్య సుదర్శన. దేవలుని కూతురు. అప్రతిమరూప సంపన్న. ఆమెయం దా బ్రాహ్మణుని కొక కుమార్తె కలిగెను. అతడు యౌవనవతియైన యక్కన్య నేవరునకిచ్చివివాహము చేయలేడయ్యెను. నడివయసునసే

నామెం దర్శించితిని. కుసుమబాణంబుల కగ్గమై మాటలు తడబడ నే నయ్యింతి చెలికత్తె నామె వృత్తాంతమడిగి తెలిసికొని తండ్రి నామె నిమ్మని యడిగితిని. ఆతడు నాకిత్తునని వాగ్దానము సేసెను. ఆ సుందరి లోకులు నీతండ్రి యనాకారి కిచ్చెనని చెప్పుకొనగా నాలించి తల్లితో నయ్యనుచితము చెప్పి యూరడించి విషము త్రాగెదను. అగ్నిఁజొచ్చెద నంతియకాని విరూపునిమాత్రము వరింప నన నామె తల్లి యీమాటలు సమర్థించెను. అంత నాపిల్ల తండ్రి ధర్మశాస్త్రములు తిరుగవేసి సప్తపదికి ముందు త్తమ వరుడు లభించెనేని యంతమున్ను వాగ్దత్తయైన కన్యను వాని కీయవచ్చును. అని నిశ్చయించి యీబాలిక నింకొకని కిచ్చెను. రేపు పెండ్లియనగా నదివిని వెలవెలబోయి సిగ్గున మిత్రులకు నాముఖము చూపలేక కామార్తుడనైపోయి రాత్రి నిదరలో నాకన్యను హరించుకొనివచ్చి రహస్యముగా గాంధర్వవివాహము చేసికొని బలాత్కారముగ నామెను బొందితిని. అంతట దానితండ్రి వచ్చి వివాహమయినట్లు చూచి నిట్టూర్చి రాక్షసముగా నాకూతురిని పెండ్లాడితివిగాన నీవిప్పుడు నిశాచరుడ వగుమని శపించెను. అప్పుడు నేనాతని పాదములంబడి హాహాకారముసేసి కంట నీరొత్తుకొనుచు నయ్యా ! నాకు వాగ్దానము చేసిన కన్యకను నేను పరిగ్రహించితిని.

"సకృ జ్జల్పంతి రాజానః సకృ జ్జల్పంతి పండితాః
సకృత్కన్యాః ప్రదీయంతే త్రీణ్యేతాని సకృత్సకృత్"

రాజు లొక్కమాటే మాటాడుదురు. పండితులొకసారియే మాటాడుదురు. కన్య లొక్కసారియే యీయబడుదుదు. ఈ మూడును సకృత్సకృత్తుగా జేయబడు కార్యములు. ఇచ్చినమాట చెల్లించుకొనుట సత్పురుషులవ్రతము. వృథాశాపమిచ్చితివి. ఆలోచించుకొనుము. కన్యనిచ్చి యవ్వల హరించినవానికి నరకము వచ్చునని శాస్త్రము. అన నమ్మని పశ్చాత్తాపవడి నామాట తిరుగదు. కాని నిశాచరశబ్దమునకు గుడ్లగూబయు నర్థముకాన నీవు గుడ్లగూబవయ్యెదవు. ఇంద్రద్యుమ్ను నెఱుంగుటలో నీవు సహాయపడెదవేని నీయెప్పటి

రూప మందగలవు. అనినంతటనే నా కీ పాడురూపము వచ్చినది. బ్రహ్మ కిప్పటి కిరువదియెనిమిదిలోజు లయినవి. అనగా నిరువది యెనిమిది కల్పములు నా కాయుర్దాయమన్నమాట. బిల్వదళములచే శశిశేఖరు నర్చించిన పుణ్యముచే నా కీ యాయుర్దాయము గల్గినది. శాపముచే నిట్లు కైలాససానువున నిశాచరుండ నైతిని.

(అధ్యా. ౯) ఇ ట్ల య్యులూకము పలుక విని నాడీజంఘుండు దుఃఖించి యా మిత్రునిచే నేము వచ్చిన పని సిద్ధింపలేదు. కాన మువ్వారికిని మరణము శరణ్యము. నీకు నమస్కారము. పోయివచ్చెద. ఇదే చివరి యాలింగనము. మిత్రుని కార్యము సేయుదునని ప్రతిజ్ఞ చేసి యది చెల్లించుకొనని వా రెట్లు జీవించెదరు? కావున నే నగ్నిం జొచ్చెద. నీవుమాత్రము నాకు నీళ్ళు వదలుమా యన నా గుడ్లగూబ గుడ్లనీరు గ్రుక్కకొనుచు నేను బ్రతికియుండగానే నీవు మరణించెదవా? ఇక నాకు నీవంటి సుహృద్వరు డెక్కడ లభించును? ఒక్క యుపాయమున్నది వినుము. గంధమాదనమున నా కంటెను ముసలి దొక ప్రద్దయున్నది. నాకది ప్రాణమిత్రము. అది యింద్ర ద్యుమ్ను నెఱింగియుండునని యదియు నా బకమ్మును మార్కండే యుండు నక్కడికేగి యంతయు దెలిపిరి. ఆ గృధ్రము నా కేబది యారు కల్పములు గడచినవి. నే నింద్రద్యుమ్నుని గనలేదు వినలేదు. విని యింద్రద్యుమ్నుం డాశ్చర్య విషాదములంది యా ప్రద్ద దీర్ఘాయుర్దాయమునకు గారణ మడిగెను. మున్ను నే నొక కోతినై యుంటిని. వసంతఋతు వేతెంచెను. అప్పు డొక వనములో శివాలయ మున జగద్యోనేశ్వరుడను శివుని సన్నిధిని జతుర్దశీతిథియందు హస్తా నక్షత్రమున హర్షణమను యోగములో చైత్రశుద్ధమున దమనకోత్స వము జరిగెను. స్వర్ణడోలికయం దపుడు జనులు శివలింగము నుంచిరి. నే నారాత్రి మీదికెక్కి యా యుయ్యాల కదిపితిని. సహజ చపల మగ నట్లు పలుమారు లూచితిని. మరునాటి యుదయము జనులు నన్ను రాళ్ళతోగొట్టిరి. నే నక్కడనే మడిసితిని. శివాందోళన మహిమచే నేను కాశిరాజింట బుట్టి కుశధ్వజుడను పే రంది

తిని. నా పుణ్యవిశేషముచే బూర్వజన్మస్మృతి నొం ంది తిని. నా రాజ్యమున దమనకోత్సవము చేయించితిని. శివు నుయ్యాలలో నూచినకొలది పాపములు వోయి శుభములు వచ్చుచుండును. శివగురువులు నాకు దీక్ష యీయగా పశుపాశ విముక్తుడనైతిని. సమస్తక్లేశవిచ్ఛేదకారణమును జగద్గురుండును ప్రత్యక్షిత్తుండునగు నుమాపతిని దేవేశు నారాధించుచుంటిని. చిత్తవృత్తి నిరోధించి వైరాగ్యాభ్యాసయోగంబున జపించుచు నమ్మంత్రార్థమును గానము సేయుచు నష్టమరసంబును భావించుచుంటిని. (అష్టమరసంబనగా రౌద్రము. రుద్రవిషయమైన కథారసము భావించితినని దీనియర్థము) నిరంతర ప్రణిధానాభ్యాసములచే దృఢభూమియగు సమాధిచే నంత రాయవిదూరుండ నగుట యెఱింగి హరుండు సంతుష్టుండై వాంఛిత మడుగు మనియె. ఈ మేనితో నేనీ గణంబులం దొక్కండనయ్యెద నన ప్రభు వట్ల యనుగ్రహించెను. మఱియు కైలాసమునకు గొని వచ్చి రత్నమయమగు నొక విమానము చూపెను. అందు నేను స్వేచ్ఛావిహారినై యుంటిని. కొంతకాలమున కొక వసంతమున గవాక్షమున గూర్చుండి యొక మునికన్య కంటిని. దక్షిణదిశమంద మలయానిలమువీచి మదనాగ్నిని రగులొక్కలిపె. వివస్త్రయై జలక్రీడాడు నక్కలికి చక్కదన మేమందును! వయస్యలతో నయ్యంభుజాస్య కేరింతలుగొట్టుచు ఖేలనముసేయ నే నటకు దిగి యాబాలను హరించి తిని. ఆమె యాక్రందించుచు నేడ్చెను. చెలికత్తె లావిషయము తం డ్రికి దెల్పిరి. అగ్నివేశ్యుండను నమ్మునివచ్చి నిలునిలుమని తప శ్శక్తిచే నాగతి నిరోధము సేసెను. వెండియు మాంసప్రముద్దను హరించిన ట్లీ ముద్దరాలి హరించితివిగాన గ్రద్దవగుమని శపించెను. ఆ కపి వెఱగంది యడుగులందుబడి యేడ్చిన నమ్ముని నామాట తప్పదు. కాని యింద్రద్యుమ్న పరిజ్ఞానంబున సహాయుండవైనపుడు నీ శాపము తొలంగునని యనుగ్రహించి యఖండితశీల యగు నబ్బాల గొని యమ్మునియేగెను. ఇట్లు శంభుని దమనకోత్సవప్రభావముచే రాజునింట జన్మమును శివగణత్వమును గల్గినది. అగ్నివేశ్యశాపమున నీ పాడుజన్మము వచ్చినది.

(అధ్యా. ౧౦.) గృధ్రముమాట లాలించి యింద్రద్యుమ్నుండు మరణోన్ముఖుండయ్యె నదిగని యాగ్రద్ద వారించి మానససరోవరమున మంథరకుడను కూర్మము గలదు. అతనికి దెలియనిది లేదని యందరితో నటకేగిన నాతాబేలు చరచర నీటిలోనికి బోయెను. గుడ్లగూబ "కూర్మమా! అభ్యాగతుల మగు మమ్మింగని బెడమొగము పెట్టితివే? విప్రుల కగ్నియు వర్ణములకు బ్రాహ్మణుడు స్త్రీలకు రమణుడు పుత్రులకు దండ్రియు గురువులు. అభ్యాగతుడందఱికు గురువు. ఈ ధర్మమును విడిచి యేల యీ యకార్యము సేసితివన దాబేలు "తండ్రీ! నేను జాల వృద్ధుడను. ఆతిథ్యవిముఖుడ నింతవరకుగాను. ఇంకమీదటనుగాను. కాని మీలో నీయైదవవాడింద్రద్యుమ్నుడను ప్రభువు. ఇతనికి నేను మిక్కిలి జడిసితిని. ఇతడు యజమానియై రోచకమను పురమున మున్ను యజ్ఞాగ్నిచే నా పృష్ఠభాగము కాల్చినాడు. ఆ పుండింత దనుక చల్లారలేదు. మరల యితడు నన్ను దహించునేమోయని బెగడొందితి నని యనునంతలో నప్సరోగణములు పుష్పవర్షము గురిసిరి. దేవదుందుభులు మ్రోసెను. ఆ మ్రోని ప్రతిష్ఠ పునఃప్రతిష్ఠనందెను. అంతలో విమానమును దెంచెను. ఇంద్రద్యుమ్నమహారాజునకు సురభీసు లయాతయామము లగు నాశీస్సులిచ్చిరి. రసమింకిన వస్తువు యాతయామ మనంబడును. అయాతయామము లనగా రసభరితములు (అననుభూతపూర్వములు విమూతనము లన్నమాట) అమ్మహీపతికి దివమ్మున సాధువాదము ప్రవర్తిల్లెను. దేవదూత విమానము పట్టుకొని స్వర్వాసులు వినినట్లు పలికెను. రాజా! నీ కీర్తి నవ్యతనొంది నిర్మలమైనది. కాన నీ వీ విమానమున విచ్చేయుము. బ్రహ్మ నిన్ను దన లోకమునకు గొనిరమ్మని నన్నంపెను. మానవుని కీర్తి పృథివిపై నున్నంతకాలము వానికి స్వర్గనివాసము నియతము. దేవాలయ తటాకవాపీకూపారామాది ప్రతిష్ఠలు పూర్త మనంబడును. అనవిని యింద్రద్యుమ్నుండు "వీరు నా మిత్రులు. నా పెంపంతకు వీరే కారకులు: కాన నాతో వీరును బ్రహ్మసదనమునకు రావలయు. వారిని బురస్కరించుకొనికాని నేను రాను. ప్రత్యుపకార నిస్పృహుడై హితమునేయు

వానిని సుహృదుడందురు. స్వార్థపరులు 'అసుంధరు' లనంబడుదురు. ప్రాణులకు మరణము ప్రకృతి. (స్వభావము) బ్రతుకు వికృతి. ప్రాణులయెడ సౌహృదమె పరమలాభము. దరిద్రులు సరాగులు నసత్యప్రతిజ్ఞులు గురుద్రోహులు మిత్రఘాతకులు నగు పాపులు నరకార్హులు. ఈ యైదుగురును సాధువులు. పరార్థము నష్టపడినవారు. నా యశస్సముద్ధరణ మీ మహాత్మ్యప్రభావమే. మీరువత్తురేని నేనును వచ్చెద"నన దేవదూత 'వీరందఱు శివగణములు. శాపభ్రష్టులై యవనిం బుట్టిరి. శాపావసానమున మరల శివపార్శ్వమున కేగెదరు. కాన వీరి నిటవదలి నీవురమ్ము. ఈశ్వరుని విడిచి వీరికి స్వర్గమేని యిష్టముగాదు. నావిని యింద్రద్యుమ్ను డట్లైన నీవు వెళ్ళు నేను రాను. నేనును గణకోటిలో జేరయత్నించెద. అవిశుద్ధి ఈర్ష్యాది దోషములచే స్వర్గము నిందితము. ఆనుశ్రవికము గాన నేను దానిని గోరను. స్వర్గవాసికి పతనభయము మనసునుండి పాయదు. పుణ్యమున్నప్పుడే బ్రహ్మ తన లోకమునుండి నెట్టగా నే వెలువడితిని. అక్కడి కే నెట్లు పోయెదనని పలికి యింద్రద్యుమ్నుండు కూర్మమును దీర్ఘాయుర్భాగ్య కారణము నడిగెను. కూర్మము మధురాతిమధురమగు కథ నెప్పెద శివ ప్రభావవిషయమగు నిది శ్రద్ధతోవిన్న పాపవిముక్తి గలుగునని.

(అధ్యా. ౧౧.) మున్ను శాండిల్యుడను మునినైయుంటిని. బాల్యమున నాటలాడుచు వర్షకాలమున మట్టితో బొమ్మరిల్లుగా నొక శివాలయను గట్టితిని. ప్రాకారాదులను నిర్మించి యందు విష్ణు సూర్య వినాయకాంబికా లింగమూర్త్యాత్మకంబగు పంచాయతన విన్యాసము సేసి పీతమృత్తిక నలికి బంగరుశిఖరమెత్తి ధ్వజమాలలు గట్టి తోరణముతీర్చి యుయ్యాల నమర్చి సోపానశ్రేణిం దీర్చి నాచెలికాండ్రతో నయ్యాలయము నయనపర్వం బొనరించితి. అందు జాగేశ్వరలింగము నునిచి వర్ణోదకములభిషేకించి కేదారమున బుష్పించిన బకపుష్పంబుల (శివమల్లి) కూష్మాండములు మందారములు మాచేడాకులు గరిక మొదలయినవానిచే పూజసేసి యవ్వల నెవ్వరి సత్కారము నుపేక్షింపని తాండవముసేసి నేర్చినేర్వనిపాటలు

పాడి మిత్రగణముతో నాటలాడితిని. అవ్వల మృతుండనై విప్ర బాలుడనై జనించి జాతిస్మరుండనై శివాగమదీక్ష వడసి శివప్రాసాద మున లింగము ప్రతిష్ఠించి విదిశానగరమున శివునర్చించితి. శివా లయము కట్టినవాడు కోటికల్పములు స్వర్గమున వసించును. శివా లయమున నెన్ని పరమాణువులు గల వన్ని వర్షములు శివలోకమున వసించునను పౌరాణికవాక్యములను గణించి కైలాసనిర్మాణము సేసి తిని. మన్ను కర్ర పండుటిటుక రాయి మొదలగువానిచే శివసదన నిర్మాణము దశగుణోత్తరమగు ఫలము నిచ్చును. భస్మశాయియై (త్రిషవణము) త్రికాలస్నానము చేయుచు భిక్షాన్న మూరగించుచు జడలు దాల్చి శివారాధనతత్పరుండైన యతడు పుణ్యుడు. ఏ నిట్లా చరించి మృతినంది మూడవజన్మయందు జన్మాంతరస్మృతినంది సార్వ భౌముండనై ప్రతిష్ఠానపుర మేలు దొరనైతిని. జయదత్తుడను నామ మందితిని. సూర్యవంశ్యుడనైతిని. పెక్కు శివాలయములు నిర్మించి స్వర్ణరజత మణిమయంబులగు కుసుమమ్ముల నభవునర్చించి యన్న దానములు చేయుచుంటిని. కేవల లింగపూజనమొనరించు నాయెడ శంభుడు ప్రసన్నుండై యీమేనియంద యజరామరభావము ననుగ్రహించెను. అంత మత్తెక్కి శివభక్తివిడిచి స్త్రీరక్తింబడి పడతుల జడిపించితిని. పరదారల బలాత్కరించినవాడు ఆయువు తపము కీర్తి తేజస్సు యశశ్శ్రీని గోల్పోవును. వాడు వీనులుండి చెవిటియు కను లుండి గ్రుడ్డియు పలుకనేర్చి మూకుడును ప్రాణములుండి నిశ్చేతనుడు విధ్వంసుడయ్యు మూర్ఖుండు నగును. చచ్చిన నరకభయము బ్రతికిన రాజభయము వానికి దప్పదు. యముడు నాస్థితినెఱింగి శంకరుదర్శించి పరమేశ్వర ! నీ రక్షణలోనున్నవారిని వారింపజాలను. పతివ్రతలు గోవులు వేదవిదులగు విప్రులు అలోభులు దాతలు సత్యవ్రతులు జగత్తుల కాధారభూతులు. అందు బతివ్రత ముఖ్యురాలు. వారిని వీడు బెదరించెడి. వీని యెడల నాశాసనమ్ము వమ్ముగాయెడు. వర గర్వమ్మున నున్మత్తుండై యమ్మత్తుండు ననుగణింప జేమిచేయుము నని విన్నవింప రుద్రుండు నన్నుబిలిపించి కంపించు నన్నుగని సాధ్వు లగు నబలల బలాత్కరించితివి కావున దాబేలై పడియుండుమని

శపించె. నేను బేలనై శివపదమ్మునవ్రాలి యేడువ నయువదవకల్పమున శాపమోక్ష మ్మగునని శివు డంతర్ధానమయ్యె. అప్పుడు నేను దశ యోజన విస్తారమ్మగు కమఠంబునై సముద్రమ్మున నుంటి. నీవు యజ్ఞార్థ సాధనముగా ననున్ను గొంపోయితివి. అది తలచికొని భయ మందితి. నీవు నా వెన్ను గాల్చితివి. చూడు మిదిగో పుండ్లింతకు మానలేదు. అప్పుడు నా వెనుగాడిమోద కల్పసూత్రానుసారము సెక్కు చయనము లాచరించితివి యజ్ఞములచే మిక్కిని సంతాపింపబడి యీ పృథివి సర్వతీర్థసారము జాలొక్కలిపినది. అదే మహానదియైనది. అది సర్వపాపవిమోచకము. అవల నైమిత్తికప్రయళ మే తెంచెను. ఈమానససరోవరము నూరుయోజనముల విశాలమయినది. నిండి నీరు గట్లకు దాసినది. ఏబదియారు కల్పములు నాకాయువు గడచినది. ఇక నాల్గు కల్పములు తరువాత నాకు మోక్షము. పతివ్రతాధర్మద్రోహి నగుటచే నాకీశాపమును పశుపతి సమారాధనముచే దీర్ఘాయువును నాకిట్లు గల్గినవి. నీవు దర్భాగ్నిచే నాపృష్ఠముంగాల్చితి వాపుం డిప్పటికి నెటియుచున్నట్లున్నది. శత్రువవైన ను నాకతిథివై వచ్చితివి గాన నీ కింకేమి సేయుదును దెల్పుము. దేవవిమానము నీకై వచ్చిన దదియేల పొమ్మంటివి? అన చతుర్ముఖుండు నన్ను దివంబునుండి వెడల నడచెను. పునఃపాతాదిదోష దూషితమగు నా స్వర్గమునకు నే బోనొల్లను. కావున నవిద్యామూలనాశనమగు వివేకవైరా గ్యము నాలింగనము చేసికొని జ్ఞానమువడసి ముక్తినంద యత్నిం తును. నీయింటి విందయితిని గాన నా కపార సంసార పారదుం డగు గురుండెవ్వడో యానతిమ్మన లోమశుం డను ముని నాకం కొను జిరజీవి కలాపగ్రామమున గలం డతని నొకప్పుడేను జూచితినన నింద్రద్యుమ్నుడు నటకు బోవుదము. తీర్థముకంకొను సత్సంగతి పవిత్రతమమని పండితులందు రన న య్యాయుగురు నమ్మునిం దలంచి యప్పుడ దీర్ఘాయుర్దాయహేతువు నెఱుగదలచి యట కరిగిరి.

(అధ్యా. ౧౨) నారదుం డర్జున కిట్లనియె. అంతట వారు కర్మయోగిదై నియమమున నిలిచి మూర్తీభవించినతపస్సు నా నున్న లోమశమహాముని ం గాంచిరి. బ్రహ్మతేజముచే నాయన యూజ్య సిక్తమగు నగ్నివలె వెలుంగుచుండె. నీడకై యెడమచేత దృణ సంచయముంగొని కుడిచేత నక్షమాలందాల్చి త్రిషవణస్నానములచే గపిలములయిన జడలల్లుకొని దురుక్తులు మొదలగువానిచే నేప్రాణిం గాని నొప్పింపక మైత్రమార్గమున దపంబుచేయుచు మునిధర్మ మను వర్తించుచుండెను. జపసిద్ధినందిన ముని మైత్రుం డనబడును. కలాప గ్రామమందు జిరతరతపోయోగమునన్నున్న యాతనికి బకభూప దివ్యో లూక గృధ్రకూర్మములు మొక్కి స్వాగతాసన సత్కారము లందెను. కూర్మ మిట్లనియె. ఈత డింద్రద్యుమ్నమహారాజు. యజ్వాలం ద్రగేస రుడు. కీర్తిలోపముచే నితడు పరమేష్ఠిచే త్రివిష్టపమునుండి క్రిందికి ద్రోయబడెను. మార్కండేయాదులచే బునఃప్రతిష్ఠ నందియు నితడు మరల గ్రిందబడిపోదునన్న జడుపుచే స్వర్గమును గోరడు. నీ యను గ్రహముచే నభ్యుదయాకాంక్షియైయున్నాడు. కాన నీన్నపతి నీచే బ్రబోధన మందదగును. నీ కీతఁడు శిష్యుడు. పరోపకారము సాధు వ్రతము. విశేషించి శిష్యవృత్తి నంది యనుశాసింపదగియుండు వారి యెడల నది మఱియు నుచితము. పాపులు ననునుశాస్యులు నగు వారికి జేసిన బోధ విద్వేషమును మరణమును గూడ దెచ్చిపెట్టును. కాన యప్రమత్తుడగు నీన్నపోత్తముడు నీబోధ కర్హుడు." అన విని లోమశుండు కూర్మమా ! నీవన్నది యుక్తము. ధర్మశాస్త్రములం దిది మాకుదెలియవచ్చిన సనాతనధర్మము. రాజా ! నీడెందమునగలసంది యము నిస్సందేహముగా నడుగుము. ఎవరేమిచెప్పిరో దానిశేషము నేనుజెప్పెద అన నింద్రద్యుమ్నుడు ప్రథమప్రశ్న మడిగెద దెల్పుము. ఈ గ్రీష్మమున రవి నడిమింటనుండగా పర్ణకుటిమాత్రమయిన మీ యాశ్రమము తలపై నీచేతబట్టుకొన్న గడ్డిపోచలచే నీడగల దయ్యెను. కారణమేమన, లోమశు డెవ్వడైన జావవలసినదే. ఈ కాయము పడి పోక తప్పదు. జననమరణముల నడుమనున్న జీవు లెవ్వరికొఱ కిండ్లు వాకిళులు నిర్మించుట, ఎవ్వరికి మృత్యువు మిత్రమో, యెవ్వడుత్తమ

మైన యమృతమ్రాపునో యత డీనాడున్నది తేపును నుండునని పలుకు టుచితము. ఈదిన మనేకయుగము లందు భవిష్యమైనది. అదికూడ యిపుడు వర్తమానమైనదికదా! అట్టియెడ మరణావధి మాట చెప్పనదేమి? కార్యమెప్పుడును గారణానుగతము. ఈ మేను శుక్రమునే నేర్పడినది. ఇట్టి శరీరము కడిగిన బొగ్గువలె నెట్లు శుద్ధి వడయగలదు చెప్పుము. అట్టియెడ నిట్టి తుచ్ఛశరీరమునకై షట్ఛ త్రువులచే జితులైనవారు పాపము నాచరించి యేల సిగ్గుపడరో! బ్రహ్మవలన నుత్పన్నమైన యీమేను రెండిసుక రేణువుల కలయిక వంటిది. నిగమోక్తవచనములను జదువుచు వినుచు నిద్దాని నెట్లు శాశ్వత మనుకొనుట. అయినను విష్ణుమాయ యజ్ఞానుల మోహ పెట్టును. హృదయస్థమైన మృత్యువును నూరేండ్లుబతికియు గ్రహిం పరు. దంతములు కదలినవి. లక్ష్మి కదలినది. యౌవనము కదలినది. జీవితమును గదలినది. ఈ యిల్లు వాకిళు లిల్లే చలాచలమధ్య స్థములు. అని యీ సంసారసారమును జలాచలమని యెఱింగి రాజా! ఎవ్వనికోస మీ కుటీరాది పరిగ్రహము? చెప్పుము. అన నింద్రద్యుమ్నుడు 'త్రిభువనమ్ములందు మీరే చిరాయు ష్మంతులని వింటిని. అందులకే యిటు వచ్చితిని. మీరిల్లేల పల్కెద రన లోమశుండు ప్రతికల్పమునకు నామేన నొక వెంట్రుక రాలి పోవును. ఇట్లు సర్వరోమములు రాలిపోగా నా కవసానము గల్గును. నా జానుభాగమున రెండంగుళములు రోమశూన్య మయినది చూడుము. ఏ నిందులకు వెఱచెద. మరణము తప్పనప్పు డీ గృహాదు లెందులకు? అన విని రాజు నవ్వి యాతని యాయుర్భాగ్యమునకు గారణ మడిగెను. లోమశుండిట్లు చెప్పెను. మున్ను నేనొక శూద్రు డనై దరిద్రదశనందితిని. ఆకలిమంటతో నల్లాడితిని. జలమధ్యస్థ మగు నొక మహాలింగముం గాంచితి. ఆనీటం జొచ్చి స్నానముచేసి యానీరుత్రాగి యాతీర్థతటాకమునందలి కమలమ్ముల నమ్మదనారి నర్చించితిని. శ్రీకంఠుని క్షుత్తోమకంఠుండనై ప్రొక్కి స్తుతించితి. కొంతదూరమేగి మృతినందితి. అవ్వల పూర్వజన్మస్మృతితో విప్రు నింట జనించితి. ఒక్కమారు శివలింగాభిషేకముచే గమలార్చన

మొనరించుటచేత జగద్విలసన మిదియెల్ల మిథ్య. సత్యాభాసము నవిద్యాకార్య మను యెఱుక గని మూగనైతిని. నన్నుగన్న యా బ్రాహ్మణు డీశాను నర్చించి ముదిమిలో నన్ను బడయుటచే నా కీశానుడని నామకరణము చేసెను. నా మూగతనము పోవుట కెన్నేని వైద్యములు సేయించెను. మహామాయావశులై మోహవివశులైన యాతలిదండ్రుల మూఢత్వమునకు నాకు నవ్వొనది. వయసువచ్చి యొకరేయి నిల్లువిడిచి యొకచో శివునికి గమలార్చన సేసి వచ్చి శయనించుచుంటి. నాతండ్రి యాపై పరమపదించెను. బందుగులు మందుడని నన్ను వదలివేసిరి. అంతట ఫలాహారాదుల దృప్తిగొని నిరంతర శివార్చన మొనరించితి.

అవ్వల వర్షశతమయిన తరువాత నిందుమౌళి సాక్షాత్కరించిన జరామరణములు లేనట్లు వరమర్థించితి. ఈశ్వరుండును నామ రూపాత్మక మీ జగత్తు. జరామరణము లనునవి లేనేలేవు. నాకైనను దేహపాతము తప్పదు. కాన జీవితమున కొక రోమమువంతున సర్వ క్షయమగు నప్పటికి మృత్యువునంది నీ గణములం దొక్కండ నయ్యెద నని యడిగితి. భగవంతు డట్లనే యనుగ్రహించెను. నేను దపస్వినై కమలముల నభవునర్పించి ధన్యుండనైతి. నీవును నింద్రద్యుమ్న నృపతీ ! అట్లసేసి ధన్యతం గనుము. బాహ్యప్రవృత్తి తగ్గించుకొని జ్ఞాన కర్మేంద్రియముల నొదిగించుకొని సదాశివునందు నిత్యలయ మందుట అంతరోగము. బహిరోగము దుష్కరము. ఈశాను నర్చించుచు బ్రణవము జపించుచు ముక్తి నందవచ్చును. సర్వపాప క్షయమయినపుడే శివభావన సంభవము. పాపులకు శివవార్తయు దుర్లభము. పంచభూతార్చన విశేషఫలదము. క్లేశకర్మవిపాకాది రహితమైన యీశానతత్త్వసమారాధనము ముక్తిదము. భారతభూమి యంద జన్మము దుర్లభము. శివపూజ దుర్లభము. జాహ్నవీస్నానము దుర్లభము. శివభక్తి సుదుర్లభము. బ్రాహ్మణునికి దానమిచ్చుట దుర్లభము. అగ్న్యుపాసన దుర్లభము. అల్పపుణ్యులకు బురుషోత్తమ పూజ దుర్లభము. లక్షజన్మములకు యోగము నందులో సగమున

కగ్నిపరిచర్య, పదివేలచే రేవానదీసేవ యఱువదిచే రుద్రుడు లభ్యములు. నాకాయుర్లాభమునకు హేతువిది తెల్పితి. శివభక్తిచే గృతకృత్యులగువారికి త్రిలోకములందు నసాధ్యములేదు. నందీశ్వరుడా రూపముతోనే శివు నర్చించి సిద్ధినలరెగదా? అట్టితరి శంకరునిం కెవరు భజింపరు? శ్వేతుడను రాజు శ్రీకంఠునికిమొక్కి కాలవిలయమందె. సృష్టిస్థితిలయ కారణుండగు గంగాధరు నెవ్వరు శరణందరు? ఇదే రహస్యాతి రహస్యము. ఇదే ప్రధానకర్తవ్యము. శివసతుం డప్పుడ శివలాభమందును. ఇది సత్యము.

(అధ్యా. ౧౩.) నారదుండు నరున కిట్లనియె. ఇంద్రద్యుమ్నుండు మునివచనమ్ము లాలించి నిన్నువిడిచి మరెవ్వని దరికిబోను. సర్వసిద్ధిప్రదమ్మగు లింగము నర్చింతును. ఎవ్వరికివారు వచ్చిన త్రోవం జనియెదరుగాక యన బకాదులు లోమశుని కెఱిగి యట్లేయనిరి. సర్వభూత సుహృద్వరుండు గావున నయ్యందఱి శిష్యులనుగా స్వీకరించి శివదీక్షావిధిచే లింగార్చన మానతిచ్చెను. సాధుగోష్ఠి యను సహస్రకిరణోదయ ముత్తరక్షణమున పరిపక్వఫలము. దురితాపహమును. అంతర్గత తమోనిరాసమున కది యేకాంతసాధనము. సాధుసమాజ సముదిత సుఖామృత రసోర్మ్మలు సుధాసీధు శర్కరామధుమధురములు. శివశాసనముచే నట్టి సాధుసంగమును వారందిరి. అచట వారనుష్ఠానపరులైరి. నేనును లోమశ దర్శనార్థినై యచటి కరిగితిని. తీర్థయాత్రానుషంగముతోబాటు పురుషయాత్రయు ముఖ్యమ. (ఉత్తమపురుష సందర్శనమన్నమాట) సత్పురుషసమాశ్రయంబైన భూభాగము దీర్థమనంబడును. వారందరు వందనముచేసి సత్కరించి శాపభ్రష్టులమగు మేము ముక్తి నందదగు స్థానమొకింత యూనతిమ్మనిరి. నేను సంవర్తుండను యోగినడుగుడంటిని. అతనిజాడ తెలుపుమని వారనిరి. నేనును మఱిమఱి విమర్శించి సంవర్తుండు గుప్తలింగముంధరించి వారాణసీక్షేత్రమున దిగంబరినై మలినుడై కుతపవేళ (మిట్టమధ్యాహ్నము) కరపాత్రినై భిక్షాటనము సేయుచుండెను. పరిణవస్వరూపుడును పరబ్రహ్మము

గు నీశ్వరుని సదా భావించుచుండును. భిక్షయైనతరువాత వనము
కు జనును. ఆపై జనులకు దెలియకాడు. అతడు యోగీశ్వరుడు.
తనివంటివారు లింగధారులు పెక్కుమంది గలరు. కాని యీతని
గుర్తించు నుపాయము నేను దెల్పెద వినుండు. రాజమార్గమున రాత్రి
గొండొక శవమ్మునుంచి యెవ్వరికి దెలియకుండ చాటున నిలువవలయు.
తడాపునకువచ్చి తటాలున నెవ్వడు మరలిపోవునో యతడు సంవ
ర్తుడు. అతడు శల్యముల దాటి నడువడు. అభిముఖముగా
పోయి వినయమున నాశ్రయించి యాయన నడుగుడు.
నా మాట మీ కెవరు చెప్పిరని యత డడిగెనేని నా పేరు
చెప్పుడు. అంతియకాదు, మీ పేరుచెప్పి యా దేవస్థి యగ్ని
ప్రవేశము సేసెదనియుం దెలుపుడు. అన విని నాడీజంఘ ప్రముఖులగు
వారందరు శవమొకటి తెచ్చి రాచబాటం బెట్టిరి. సంవర్తుండువచ్చి
యాకలిగొనియు నదిచూచి వెనుదిరిగెను. వారు నాగు మాగుమనుచు
వెంబడించిరి. పొండు పొండనుచు నత డందఱి బెదరించెను. నా నమీ
పమునకు రావలదు. నానలన మీ హితము నెరవేరదు. అని కోప
పడి నామాట మీ కెవడుచెప్పె నది చెప్పుడు. నేనిప్పుడ శాపాగ్నిచే
మసిచేసెద. మీరు సత్యము చెప్పరేని మిమ్మే భస్మముసేసెద అనెను.
అంతట వారు కంపించి నారదు డని చెప్పిరి. అమ్మునియు నాసికను
డిపుడొక్క డున్నాడు? బ్రహ్మబంధువగువానిని శాపాగ్నిచే భస్మము
సేసెదనన. వానను 'మహాత్మా! మాకు నిన్నెఱంగించి యప్పుడ
యగ్ని ప్రవేశము సేసెను. కారణము మే మెఱుంగము అనిరి. అవ్వల
సంవర్తుండు నేనైన వాని నట్లేచేసెడివాడను. వా డాపని తనంతనే
చేసికొన్నాడు. ఇచ్చట మీకై నిమిషముండను అనెను. ఇది విని
యర్జునుండు బ్రహ్మర్షీ! నీవప్పు డగ్నిం జొచ్చితివిగదా. మఱల
యెట్లుబ్రతికితివి? ఆశ్చర్యమయ్యెడు దెల్పవేయన నారదుండు పార్థా!
అగ్ని సముద్రము వాయువు వృక్షము పర్వతము ఆయుధము మఱి
యేదికాని నా దేహమును నశింపజేయలేవు. కాని సంవర్తుండు తమ్ను
గౌరవించితినని భావించుటకు పుష్పగృహమ్మున్ జొచ్చిన ట్లగపడిబు
జొచ్చి వెలికి వచ్చితిని. అట్లు మారకండేయాదులతో నమ్మునిని

నాదారి కట్టుకాకుడు. అకలిపేయుచున్నది. భిక్ష కేగవలయు. మీ ప్రశ్నమేదో యడుగుడని త్వరపెట్టెను. వారును శాపభ్రష్టులము. మోక్షము నిచే గోరెదము. ప్రణతులమై యడిగెద మొక ప్రతిక్రియ చెలుప్రము. ఎందు సర్వతీర్థఫలము నందవచ్చునో యది యూనతిమ్ము' అని. సంవర్తం 'ఉత్తములార ! కుమారునికి దుర్గలకు మొక్క మహీ సాంగర సంగమతీర్థమ్ము నెఱింగించెద. వినుం డీ యింద్రద్యుమ్ననిచే నవని బహుయజ్ఞాచరణమ్మునచే రెండంగుళము లెత్తుచేయబడినది. అవ్వం డధ్వరాగ్నిచే నుడికిన యీ పుడమినుండి సర్వదేవవంద్యమ్మగు మహీనదీప్రవాహమ్ము వెల్లివొడిచె. అదే మహీనది. భూమండల మందున్న యన్నితీర్థమ్ము లందున్నవి. మాలవదేశమున దక్షిణ భాగము దక్షిణమున నుభయతటపావనయై యున్నది యున్నది. అది భాగము భాగమున సంగమించిన స్థలవిశేషముం గూర్చి మఱియేమి వర్ణింప వలసు ? కాశి కురుక్షేత్రము గంగ దేవ సరస్వతి తాపి పయోష్ణి విన్ధ్యాచలప్రభాగ ఇరావతి కావేరి సరయువు గండకి నైమిశము గయ గోదావరి అరుణ వరుణ మొదలగు పుణ్యతీర్థక్షేత్రములు వేల కొలది యున్నవికాని యయ్యన్నిటిసారముతో మహీనదీతోయ మల కాపును. సర్వతీర్థనిదానమగు నందు నేను బహు వత్సరములు వసించితి. నారదునికి జడిసి యది విడిచి యిం దుండెద. నారదు నిచే నామాట మరుత్తునికి దెలియునని గూఢుడనై యం దుంటిని. మరుత్తుం డనురాజు యజ్ఞముసేయ దలపెట్టియున్నాడు. కొండొక కారణముచే మాసోదరుడగు బృహస్పతి యతనిని విడిచిపెట్టెను. గురుప్రతుండనుగదా యని నన్నతడు యజ్ఞముకం దా ర్త్విజ్యము వహింపగోరెడిని. అవిద్యావిషయమ్ములు హింసాత్మకములు నచేత నమ్ములగు వేదోక్తయజ్ఞములతో నాకు బనిలేదు. అచేతనములైన సమిత్కుశ కుసుమాదిసాధనములచే జేయబడు యజ్ఞమచేతనమకాక యేమగును ? కార్యమెప్పుడును కారణానుగుణమేకదా ! కావున నీ వాచోటి కేగుడు. అక్కడ యాజ్ఞవల్క్యుండను విప్రుడు గల డతడయ్యజ్ఞమునకు బ్రహ్మయై యున్నాడు అతడు మునుపు మిథిలా నగరంబున నుండువాడు. అతడు నిజపత్నియగు గార్గితో నొకనాడు

'కల్యాణి! ముంగిస వచ్చుచున్నది, పాలు భద్రపఱుపు మనెను. జమదగ్నియన్నలచే శాపమునకు గురియైన యమ్ముంగిస కోపించి అరచే! మనుజు లెంత నిర్లజ్జులు! ఎట్లు పాపములు సేయుదురు! అక్కటా! మరణప్రాయమైన నరకయాతన ననుభవింతురు. నిమిష మేని బ్రతికితీరెద మను నిశ్చయములేని యల్పాయుష్కులయికూడ పాపములే యాచరింతురు. మునీ! నీవ కులీనుండవని మిడిసిపడితివె దవు. ముంగిస యని నన్ను గసరికొట్టెదవు? నీ చదివిన చదువేమి? నీ యోగైశ్వర్యమేమి? నిరపరాధిని నన్ను ద్రోహాడితివి. ఏ శ్రుతిలో స్మృతిలో నీ యంశమున్నది చెప్పుము. ఎఱుగవా? పసులం గూర్చి పరుషములాడిన వారిని యమకింకరులు పట్టుకొని పాదములం గంతము నొక్కి హూరుమని యేడ్చు నాపాపుల చెవులం దుక్కి శూలములు గ్రుచ్చుదురట. నీవంటి వదరుబోతులు దీనులకు ధర్మ ద్రోహము చేయుదురు. వ్రజము కాలకూటమునకు నెనయైనమాటలు మృత్యుప్రాయములు. చెవులలో ముక్కలొనున్న ములుకులం దీయ వచ్చుగాని నెడద నాటిన వాక్చల్యముం దీయ శక్యము గాదు. యంత్రపీడలనొక్కి నరుని ప్రాణములు దీయుట యేని మంచిదికాని పరుషవచనంబుల జంపుట మంచిది కాదు. పండితమానివగు నీవు నన్ను నకులుండవని తీవ్రవచనా ఘాతములం గొట్టితివి అన విని యాజ్ఞవల్క్యుం డంజలిపుటంబు ఘటించి "అధర్మమునకు నా నమస్కారము. అది యెక్కడినుండి పుట్టుకొనివచ్చునో యిసుమంతయు తెలియదు. సాధువుల కీ విద్వ మదమేమి? బ్రహ్మనులే యిద్ధానమోహము సెంద మా బోంట్లి లెక్కమి? నేను ధర్మజ్ఞుండ ననుకొనువాడు వాయుశ్వును గుప్పెలబట్టి నెంచుటయే. కొంద రజ్ఞానముచే జెడ జ్ఞానమదముచే గొందరు చెడు దురు. ఎఱుకగనియు నలసులై యధములు భ్రష్టులగుదురు. పశువై నరుడు మున్మునున్న నాల్గుపాదముల ధర్మ మనుష్ఠింపక యంతకు నింట నవ్వాల శోకించును. గృహ్యకారుడు శ్రుతియం దన్నదాని యష్ట మిట్లున్నది. నకులమును సకులం బనవలయును. (అనగా కులహీను నైనను కులవంతుడనియే చెప్పవలయునని తాత్పర్యము) అంతియకాని

కొంచెమైన నొవ్వనాడరాదు. నేను బాగుగా జదివికొనియుంటిని గాని యిదెల్ల చిలుకపలు కట్లనువాదప్రాయము కాని వేరుగాదు. అలసతచేత ననాచారమువలనన నట్టి చదువెల్ల వ్యర్థము. కేవల పఠనమాత్రమున నెవ్వడు నేనే పండితు డనుకొని సంతోషించి గర్వించునో వానికంటె పసువెవ్వడు? మాయావిని మాయయందు ప్రవర్తించువానిని వేదములు పాపమునుండి తరింపజేయజాలవు. తొక్కలు వచ్చి పక్షులు గూటినుండి యెగిరిపోయినట్లు ఛందస్సులు (శ్రుతులు) మాయావి నంత్యకాలమున విడిచిపోవును. ఏ బ్రాహ్మణు డధ్యయన మాత్రముచే స్వర్గ మందుకొన కచ్చబిగించునో యాబాలుడు (అజ్ఞాని) తల్లియొడిలోనుండి జాబిల్లి నందుకొన గమకించునట్టినాడు కావున నీవు నా దుర్ణయము సైరింపదగును. జనమెల్ల ని న్నిట్లు పిలిచెదరని నేను నట్లనే పిలిచితిని. అనిన విని నకులమిట్లనియె. నీతో నింతవరకు నేను జేసిన సంభాషణమెల్ల వ్యర్థము. ఏలయన లోకముతో బాటివానిగ నిన్ను నీవు భావించుచున్నావు. మహాత్ము లిట్లనుట తగదు. గుణములు నేనుగులు లోహములకును కఱ్ఱలు పాషాణములు వస్త్రములకును స్త్రీ పురుషులకు జలములకును వానిలోవానికి గలభేదము పెద్దభేదము. సామాన్య జనులు పాపము చేయుదురు. కాని ప్రధానులగువారుకూడ యది చేసిరేని నది యుపేక్షింపరాదు. శాస్త్రము సర్వార్థసంపన్నముగా రచింపబడియున్నది. విధాత మనోబుద్ధు లందఱికి నిచ్చియున్నాడను. అయినను బాపులు దురితము లాచరింతురు. అందు విధాత తప్పేమున్నది? విశేషించి బ్రాహ్మణుడు లోకముతోబా టుండదగునా? పెద్ద యేమేమి యొనరించు కోద్దివాడు నయ్య దయ్యాది యొనరించు నాతడేమి కొలది నడచునో జగమునకొక్కలది నడచు కాన మహాను భావులు తమకొఱకు నితరులకొఱకుగూడ సత్పురుషధర్మమును విడువరాదు. కావున నీకు శిక్షణ న్యాయము. నన్ను నకులమంటివి కాన నీవు నకులమయ్యెదవుగాక యని శపించెను. ఇది విని యాజ్ఞవల్క్యుండు భావిగతి నరసి యొకమరుభూమియందు క్రూరుడు పాపియునగు విప్రునింట జనించెను. కాని పూర్వస్మృతి యతని కుండెను. భర్త యజ్ఞుండను పేరొంది యాతండు మహాసాగరసంగమమున కే

తెంచి పాశుపత వ్రతమూని శివారాధనతత్పరుడై స్వయంభూలింగమైన మహాకాలేశ్వరు నిప్పుడు గొల్చుచున్నాడు. అద్దేవు నారాధించిన వాడు దుష్కృ లుండైన దోషమునుండి ముక్తుడగును. భర్తృయజ్ఞుండు నట్లే బీజదోషమును బాసెను. నకులము బ్రభువనంబట్టుచే నతీర్థము బ్రభుతీర్థమనంబడెను. కావున మీ రమ్మహాతీర్థమున కేగి యచట పంచ తీర్థములసేవించి ముక్తినందుడు. అని సంవర్తుండు తనదారిని వెళ్ళెను. భర్తృయజ్ఞుని జేరి యటనుండిరి. ఆయనయు వారింగని యీ గుప్త క్షేత్రమునకు మీరు వచ్చుట మహాపుణ్యము. స్నానదానాదు లిచట నక్షయములు. శనివారముతో నమావాస్య వచ్చిన నిందు స్నాన దానాదు లనంత ఫలదములని శనియే వరమిచ్చెను. శ్రావణ బహుళా మావాస్య శనివారము సంక్రాంతి కలిసివచ్చెనేని యిందు వ్యతీపాత యోగము కూడ కూడెనేని యది పుష్కరపర్వమనంబడు. సూర్య గ్రహణముకంటె నది విశేషము. ఆనాడు లోహవిగ్రహమున శనిని కాంచనాకృతిని సూర్యుని నర్చింపవలయును. నాడు సూర్యున కర్ఘ్యమీయవలెను. ప్రయాగయందుకంటె స్నానమును, కురుక్షేత్ర మందుకంటె దానమును, గయయందుకంటె పిండదానమును నిచట విశేషఫలమునిచ్చును. గయాశిరస్సువలె నిదియు పితరుల కత్యంతృప్తి గూర్చును "అగిశ్చ రేతో మృడయాచ దేహే రేతోధా విష్ణు రమృ తస్యనాభిః" అని యిట్లు పఠించుచు మహీనదిలో నవగాహనము సేయవలయును.

ముఖంచ యస్సర్వనదీషు పుణ్యాః
పాథోధికంచ ప్రవరామహీచ
సమస్త తీర్థాకృతి రేతయోశ్చ
దదామి చార్ఘ్యం ప్రణమామి నౌమి!

"తామ్రా రమ్యాః పయోవాహాః పితృప్రీతిప్రదా స్మృతాః
సస్యమాలా మహాసింధు ర్ధాతు ర్ధాత్రీ పృథుస్తుతా
ఇంద్రద్యుమ్నస్య కన్యాచ ఋతిజన్మా ఇరావతీ
మహీవర్ణా మహీశృంగా గంగా పశ్చిమవాహినీ
నదీ రాజనదీచేతి నామాష్టదళమాలికామ్"

అను పృథుప్రోక్త నామమాలికను స్నాన ప్రశస్తములందు బఠించిన యజ్ఞమూర్తి (విష్ణువు) స్థానము బడయును.

"మహీదోహా! మహానంద సందోహా! విశ్వమోహిని!
జాతాసి సరితాం రాజ్ఞి పాపం హర మహీద్రవే"

అనునది యర్ఘ్యమంత్రము. ఈ నదిలో వెండికంకణమును వదలిన వాడు ధనధాన్య సమృద్ధమైన యింట జనించును. ఏదైన వివాదము వచ్చినపు డపరాధియని భావింపబడిన వాని తీర్థమున జలములు దోసిట బట్టుకొని అఘోరమంత్రముచే స్నానముచేయించి నాభిలోతున నిలిపి కుడిచేయి యెత్తించి యీ ప్రకిందిరీతి జెప్పింపవలయును.

"యది ధర్మోత్ర సత్యోస్తి సత్యశ్చే త్సంగమోహ్యసౌ
సత్యాశ్చే త్కృతుదష్టార స్సత్యం స్యా న్మే శుభాశుభమ్"

అని వాడు పలికి కుడిచేయి విదిలించి యొడ్డునకు రావలయును. అపరాధియగునేని యప్పుడ వానికి జ్వరము వచ్చును. లేదా యొక వారములో నది గానిపించును. కనిపించనిచో నీతడు నిర్దోషియని చెప్పవలయును. ఇట స్నానజపాదులు రుద్రలోకప్రదములు. సోమ వారమందు బంచతీర్థములు సేవించిన బంచమహాపాతకములు పోవును. భర్తృయజ్ఞుండు వారికి శివారాధనమహిమ దెలిపెను. లింగాకారము భగాకారమునైన శివశక్త్యాత్మకమ్మై యీ జగత్తు ప్రత్యక్షముగ గనిపించుచున్నది. అట్టి శివుని హాటకలింగమూర్తి 'జగత్ప్రధానము' అను నామోచ్చరణ చేయుచు నర్చించి బ్రహ్మ సరోవ్వన్నతుండై రాజిల్లుచున్నాడు. కృష్ణమూలమున కృష్ణలింగమును 'ఆర్జితము' అను నామముతో నర్చించి సనకాదు లుత్తమగతి సాధించిరి. దర్భాంకుర మయము విశ్వయోనియను లింగమును జగద్బీజమను నామమును జపించి నారదుడు ధన్యుడయ్యె. ఇంద్రుడు వజ్రలింగము విశ్వాత్మ యను పేర పూజించెను. సూర్యుడు తామ్రలింగమును విశ్వసృజ నామముతో గొల్చెను. చంద్రుడు మౌక్తికలింగమును జగత్పతి నామముతో నారాధించెను.

అగ్ని యింద్రనీలలింగమును విశ్వేశ్వరనామముచేతను గురుడు పుష్పరాగలింగమును విశ్వయోనినామముచేతను శుక్రుడు పద్మరాగమయలింగమును విశ్వకర్మయనుపేరను కుబేరుడు హేమలింగమును (హిమలింగమనియు పాఠమున్నది) ఈశ్వరనామముతోను విశ్వేదేవులు కాంస్యలింగమును (వెండి) జగత్పతియను నామముచేను వాయువు ఇత్తడిలింగమును శంభుడని వసువులు కాశలింగమును స్వయంభు నామముచేతను త్రిలోహలింగమును మాతృదేవతలు భూతేశుడనియు భూతభవ్యభవోద్భవు డనుపేర రాక్షసులు లోహలింగమును గుహ్యకులు సీసమున యోగనామమునను నర్చించిరి. జైగీషవ్యుడు బ్రహ్మరంధ్రమను లింగమును యోగేశ్వర నామమునను నిమి నయనయుగరూపమగు లింగమున శర్వనామముచేను ధన్వంతరి గోమయలింగమును సర్వలోకేశ్వరేశ్వర నామముచేను గంధర్వులు దారుమయలింగమును సర్వశ్రేష్ఠనామమ్మునను రాక్షుడు వైడూర్యలింగమును జగజ్జ్యేష్ఠనామముచేతను బాణుడు మరకత లింగమును వశిష్ఠనామమునను వరుణుడు స్ఫటికలింగమును పరమేశ్వర యనియు నాగులు విద్రుమలింగమును లోకత్రయంకరమనియు భారతి ముక్తాలింగమును లోకత్రయాశితమనియు శనిసంగమావర్తమున జగన్నాథయనియు శనిదేశమున మహానాగసంగమున నర్థరాత్రి జాతిలింగమున సుదుర్జయమనియు సిద్ధులు మానసలింగమును కామమృత్యుజరాతిగ నామమునను బలిఉంఛజమను లింగమును జ్ఞానాత్మయనియు మరీచిపులు పుష్పలింగమును జ్ఞానగమ్యమనియు శకృతులు శకృతలింగమును జ్ఞానజ్ఞేయమనియు ఫేనపులు ఫేనలింగమును సుదుర్విద నామమునను కపిలుడు వాలుకాలింగమును (సైకతలింగము) వరదనామమునను సారస్వతుడు వాక్‌లింగమును వాగీశ్వరుడని గణములు మూర్తిమయలింగమును రుద్రనామమునను దేవతలు జాంబూనదలింగమును (బంగారము) శితికంఠనామమునను బుధుడు శంఖలింగమును కనిష్ఠనామమునను అశ్వినీదేవతలు మృణ్మయలింగమును సువేషసనామమునను వినాయకుడు పిష్టలింగమును కపర్దియనియు నవనీతలింగమును

గుజుడు కరాలకమనియు ఓదలింగమును గరుడుడు హార్యక్షయనియు కాముడు గుడలింగమును రతిద యని శచి లవణలింగమును బభ్రుకేశ యని విశ్వకర్మ ప్రాసాదలింగమును యామ్యనామమునను విభీష ణుడు పాంశులింగమును సుహృత్తమ యని వంశాంకురలింగమును (వంశాకురము = వెదురు మొలక) సగరుడు సంగతయని రాహువు రామఠలింగమును (ఇంగువ) గమ్యయని లేప్యలింగమును లక్ష్మీ హరినేత్రయని యోగులు సర్వభూతస్థలింగమును స్థాణువని నానావిధ లింగమును మనుష్యులు పురుషయని నక్షత్రములు తేజోలింగమును భగయని కిన్నరులు ధాతులింగమును సుదీప్తయని బ్రహ్మరాక్షసులు అస్థిలింగమును దేవదేవయని వారణులు (చారణులన్నమాట) దంత లింగమును రహస్యమని సాధ్యులు సప్తలోకమయ లింగమును బహురూపయని ఋతువ్రులు దూర్వాంకురలింగమును సర్వ యని యప్సరసలు కుంకుమలింగమును ప్రియయని యూర్వశి సిందూర లింగమును ప్రియవాసనయని బ్రహ్మచారి గురులింగమును ఉష్ణీషి యని యోగినులు అలక్తలింగమును (లత్తుక పారాణి) సుబ్రువని సిద్ధయోగినులు శ్రీ ఖండలింగమును సహస్రాక్షయని డాకినులు మాంసలింగము మోఘుషయని అన్న లింగమును మనువులు గిరిశయని అగస్త్యుడు వ్రీహిలింగమును సుశాంతయని దేవలుడు యవ లింగమును పతియని వాల్మీకి వల్మీకలింగమును చిరవాసి యని ప్రత ర్దనుడు బాణలింగమును గోపతియని దైత్యులు రాజికలింగమును ఉగ్ర యని దానవులు నిష్పావలింగమును దిక్పతి యని మేఘ ములు నీరలింగమును పర్జన్యమని రాజమాషలింగమును (బొబ్బర్లు) యక్షులు భూపతి యని పితరులు తిలాన్నలింగమును వృషపతియని గౌతముడు గోరజలింగమును గోపతియని వానప్రస్థులు ఫలలింగమును వృక్షావృతయని స్కందుడు పాషాణలింగమును సేనాన్య యని అశ్వ తరుడను నాగుడు ధాన్యలింగమును మధ్యమయని యజ్వ (సోమ యాజి) పురోడాశలింగమును స్రువహస్త మని యముడు కాలాయస లింగమును (ఉక్కు) ధన్వియని జామదగ్న్యుడు యవాంకురలింగమును భర్గదైత్య యని పురూరవుడు అన్నలింగమును బహురూప యని

మాంధాత శర్కరాలింగమును (పంచదార) బాహుయోగయని గోప్పులు పయోలింగమును నేత్రసహస్రయని సాధులు భర్తృమయలింగమును విశ్వపతియని సరనారాయణులు మకాంజలింగమును(ముంజిగడ్డి) సహస్ర శిరయని పృథువు తార్క్ష్యలింగమును సహస్రచరణయని పక్షులు వ్యోమలింగమును సర్వాత్మకయని భూమి మేరులింగమును ద్వితను నానుమున పశుపతి భస్మలింగమును మహేశ్వరయని ఋషులు జ్ఞాన లింగమును చిరస్థాసయని బ్రాహ్మణులు బ్రహ్మలింగమును జ్యేష్ఠయని శేషుడు గోరోచనలింగమును పశుపతియని వాసుకి విషలింగమును శంకరయని తక్షకుడు కాలకూటలింగమును బహురూపయని కర్కోటకుడు హాలాహాల లింగమును ఏకాక్షయని పద్మశ్యంగి విషలింగమును ధూర్జటి యని పుత్రుడు పితృలింగమును విశ్వరూపయని పార్వతీదేవి పాదలింగము (రసలింగము) ను త్ర్యంబకయని మత్స్యాదులు శాస్త్రలింగమును వృషాకపియని రిష్టెంతయని చెప్పగలను. ఏది జగమున విభూతి మ తత్వమో యదెల్ల శివారాధనయోగమునమునంది పుట్టినది. నీరు పోసి నాటిన-దో బూడిదలో చెట్టు పెరుగునేని శివభక్తిలేనివానికి ఫలమును లభించును. హరుడు ధర్మాదిపురుషార్థదాత. శతరుద్రీయ మును బఠించినవారికి శివు డఖిల వరము లిచ్చును. ఇది సర్వవేదరహ స్యము నాకు సూర్యభగవానుడు దెల్పినది. నూరునామములచే నూరు జలకుంభములచేతను బుష్పములచే శివునారాధించుటచే శత నమస్కారములు చేయుటచేతను సర్వపాపవిముక్తి గల్గును. ఇచట యీ పంచలింగార్చనచే శబ్దాదిపంచవిషయ దోషదూరు లయ్యేదరు. అన వారట్లు యర్చించి శివసాక్షాత్కారమంది సారూప్యముక్తి నందిరి. లోమశ మార్కండేయులు జీవన్ముక్తులైరి. ఇంద్రద్యుమ్నేశ్వరు డనుపేర నారాజు లింగప్రతిష్ఠ నేసెను. మహాకాళేశ్వరుడనియు నామాంతరము గలదు. ఆచంద్రతారార్కముగా నాలింగమును గ్రహ ప్రదమగుగాక యని శంకరుడు వరమిచ్చెను మఱియు నాడీజంఘా దులంగొని శశిశేఖరుడు స్వలోకమున కరిగెను. వారు గణములం జేరిరి. అర్జునా ! యీ ప్రభావము నీకెరింగించితిని. ఇది పుణ్యావహము.

(అధ్యా. ౧౪-౨౧) —: తారకాసుర విజృంభణము :—

దితి తనభర్తయగు కశ్యపు ననుగ్రహముచే నింద్రుని జంపగల వజ్రాంగుడను కుమారుం బడసెను. అతడు సర్వశాస్త్రార్థపారగుడు. అవక్రవిక్రమమున నింద్రునిబాధముచే దన్ని తల్లిపాదములకడ కీడ్చు కొనివచ్చెను. అంతబ్రహ్మయు కశ్యపుడు నచటికివచ్చిరి. బ్రహ్మ వీనిని 'నీవు పరాభవించితివి. పరాభవము మరణముకంటె ఘోరమయినది. వదలివేయు'మన నింద్రభుక్తమగు త్రిలోకరాజ్యలక్ష్మి పరపురుషోప భుక్తయగు స్త్రీవలె తుచ్ఛమైనది. అది నాకక్కరలేదనిన తపస్సు కంటె సారతరమైన దింకొకటి లేదని బ్రహ్మచే నెఱింగి యందు బ్రవృత్తుడయ్యెను. బ్రహ్మ వరాంగియను సుందరాంగిని సృజించి వానికి బత్నిగా నొసంగెను. ఆమెతో వాడు తీవ్ర తప మొనరించెను. వరాంగియు నాతనితోబాటు తపముచేయుచుండగా నింద్రుడు కోతి మేక మొదలగు నాకారముల ధరించి యామెను భయపెట్టజూచెను. ఆమెయు తపఃక్షయమగునని క్షమ వహించెను. ఆవల నమరపతి నక యే యాశ్రమప్రాంతము జెరచెను. అగ్నియై దహించెను. వాయువై యామె నెగురగొట్టెను. ఆమె తాను దపముచేయుచున్న శైల మిట్టిచేష్టలు సేయుచున్న దనుకొని శపింపబోగా నాకొండ యిదియెల్ల నింద్రుని యకార్యమనెను. అట్లు వేయేండ్లు నడువగా బ్రహ్మవచ్చి వర మడుగుమన నాకు రాక్షసవృత్తి లేకుండుగాక. ఇంద్రరాజ్యమున నపేక్షయు వలదు. తపోధర్మాసక్తి యొక్కటియ కోరెద. నన బ్రహ్మ యనుగ్రహించి చనియె.

(అ. ౧౫) తపోఽవసానమున వజ్రాంగు డాహారార్థియై లేచి దుఃఖితయైయున్న భార్యం జూచెను. ఆమెయు తనయనష్టను విన్న వించెను. అతడు విని దేవలుడు మున్ను భార్య కర్మము విద్య యను మూడు జ్యోతిస్సులు యత్నసాధ్యము లనియె. నే నింద్రు నింతము న్నపేక్షించినమాట నిజమేకాని భార్యారక్షణము పురుషునికి విధిగాన యిపుడింద్రునికి బ్రతిక్రియ చేయకతప్పదు అని మరల తపస్సుచేసెను. బ్రహ్మ సత్వరముగవచ్చి "నీ వికతపస్సుచాలింపుము.నీకు కుమారుడు

తారకుడనువాడు గల్గును. వాడు మహాబలుడు. దేవసీమంతినీథమ్మిల్ల విమోక్షకుం డగు"నని చనియె. అట్లనే వరాంగియందు వజ్రాంగునికి తారకాసురుడు లోకభయంకరుడై జనించెను. కాలక్రమమున వా డమరులం గెలిచి యసురుల నుల్లాసపరతునని చని పారియాత్రపర్వత కందరమున దీవ్రతప మారంభించి బ్రహ్మను సాక్షాత్కరింపజేసికొని యమరత్వమిమ్మని యర్థించెను. వుట్టినవాడు గిట్టకతప్పదని విరించి యన నట్లైన దేవతలకైన నేను వధ్యుడనుగాని యట్ల వరమిమ్మని యాతనిచే నది పడసెను. అత్తరి గాంతి ద్యుతి ధృతి శ్రీయును నా దానవుని వరించెను. కాలాగురు పూసికొని యనర్ఘరత్న మకుటమం డితుడై రుచిరాంగదసన్నద్ధుండై సింహాసన మధిష్ఠించిన యాతారకా సురునిముం దప్సరసలు నృత్యము సేసిరి. గంధర్వులు పాడిరి. నవ గ్రహములు పంచభూతములు నూడిగముసేసినవి.

(అధ్యా. ౧౯-౨౧) బుద్బుదప్రాయమగు రాజ్యము న స్త్రీద్యూతపానాదుల మోహితుడై నరుడు జన్మము వృథసేసికొనును. మాతాపిత్రుల బంధువుల నలరింపక కీర్తిం గడింపక మానవు మర్త్యా దయులేక యుండెడి నరుడు పుట్టియుం గిట్టినవాడే. కావున నష్ట చక్రమ్మగు రథమధిష్ఠించి త్రైలోక్యలక్ష్మీహరణ మొనర్తునని వా డిం ద్రునిపై దండయాత్ర వెడలెమ. బృహస్పతియనుమతంబున నిలింప సార్వభౌముండును దిక్పాలురతో వానిపై నెదురు నడచెను. కాల నేమి ప్రభృతులగు దైత్యవీరులును విష్ణుప్రముఖులగు దేవతలు బహు తీవ్ర సమరము లొనరించిరి. జంభునితోడి సంగరమున హరి గరుడా రూఢుడై పలాయన మొనర్చెను. అవ్వాల నింద్రు డఘోరమంత్ర సంయోజన మొనర్చి రుద్రుని ప్రొక్కి యస్త్రంబు విడిచిన నది కిరీటకూటస్ఫురత్కాంతిసంకులమును సుగంధినానాకుసుమాధివాసి తంబును ప్రకీర్ణ ధూమజ్వలనాభమూర్ధజమ్మును సకుండలమ్మ్ము నగు జంభునిశిరంబు ప్రక్కలించె. అవ్వాల తారకుండు విజృంభించి సకల బృందారకసైన్యమ్మును జిందఱవందఱ చేసి యింద్రాదుల జయించి జయజయ నినాదములు సెలంగ దైత్యవర్గమ్ములొప్పంగ రథ

మధిష్ఠించి యాలకాపరి పశువుల నదల్చి నట్లమరుల నదలించి తోలుచు బురందరు పురంబులోనం బ్రవేశించి త్రిలోక్య సామ్రాజ్యలక్ష్మీ సముపకల్పిత స్వాగతుండై స్వర్గరాజ్యాసన మధిష్ఠించెను. అయ్యెడ విష్ణువు దైత్యరూపముదాల్చి హాస్యగాండ్ర నడుమ నిల్చి రెండుగాథలను గానము సేసెను. వాని యర్థమిది. "ఇప్పుడు జరిగిన యీపని యత్యల్పము. మాతృక్రోధము దలంచికొని యీరా జేమేమి సేయడు? బలవంతుం దరిసి యెవ్వడు చేయెత్తి బ్రొక్కడో యట్టివాడు లేడన్నమాటే. దేవత లిప్పుడు కోతులనలె దెల్లని కొంగలవలె నుండుడు" ఉపహాసముఖముగా నుపదేశప్రాయమైన యీహరివాక్యమును విని దేవత లంతట మర్కటరూపముల దాల్చి చరించిరి. దానవులును దానవాంగనలు ననల్పములగు సుర లోకభోగముల జూరగొనిరి.

ఒకనాడు బుద్ధిశాలియగు విష్ణుండు, 'కోతులు కొన్ని ద్వారమున గలవు. వానితో గొంతతడవు వినోదింపు' మని దారకాసురునికి ద్వారపాలునిచే గబుర్కంపెను. రాజాజ్ఞ యెసగ కాలనేమి వానరములను సభామందిరమున బ్రవేశింపజేసెను. అందు విష్ణువుకూడ ముందటి రాక్షసాకారము విడిచి కపిరూపు దాల్చి వానితో బాటు తారకు నెదుట గంతులు వేసెను. దైత్యులు కరతాళములు వేయ లయానుకూలముగ గోతిమూక లాడుటకు తారకు డానందించి 'ఓ వానరదేవులారా! మీ కిదె యభయ మిచ్చితి. నాయింట మసలవచ్చును. భయముపడకు డన విష్ణుమర్కటము మతిమతి నర్తించుచు 'రాజా! నీ యింటి హద్దెంతో తెలియగోరెద మన దైత్యేంద్రుడు నవ్వి 'నాగేవాము త్రిభూమికము. ఇదే భువనత్రయ, మనియె. "ఈమాట జ్ఞాపక ముంచుకొనుము. దైత్యసార్వభౌమ! త్రిలోకములందును మర్కటములు నిర్భయమ్ములయి యిక సంచరించును. అశ్వమేధములు నూటొకటికంటె నొక్కసత్యము మిన్నయగు. ఈ ధర్మమును స్మరించి నీవన్నమాట నిజము సేయుము" అని హరివానరము హెచ్చరించిన విని తారకుడు వింతపడి 'కోతీ! నీవెంత

మాంధాత శర్కరాలింగమును (పంచదార) బాహుయోగయని గోప్రులు పయోలింగమును నేత్రసహస్రయని సాధులు భస్మమయలింగమును విశ్వపతియని నరనారాయణులు పూంజలింగమును(ముంజిగడ్డి) సహస్ర శిరయని పృథువు తార్క్ష్యలింగమును సహస్రచరణయని పక్షులు వ్యోమలింగమును సర్వాత్మకయని భూమి మేరుల్లింగమును ద్వితను నామమున పశుపతి భస్మలింగమును మహేశ్వరయని ఋషులు జ్ఞాన లింగమును చిరస్థానయని బ్రాహ్మణులు బ్రహ్మలింగమును జ్యేష్ఠయని శేషుడు గోరోచనలింగమును పశుపతియని వాసుకి విషలింగమును శంకరయని తక్షకుడు కాలకూటలింగమును బహురూపయని కర్కోటకుడు హాలాహల లింగమును ఏకాక్షయని పద్మశ్యంగి విషలింగమును భూజటి యని పుత్రుడు పితృలింగమును విశ్వరూపయని పార్వతీదేవి పాదలింగము (రసలింగము) ను త్ర్యంబకయని మత్స్యాదులు శాస్త్రులింగమును వృషాకపియని రిష్టుంతయని చెప్పగలను. ఏది జగమున విభూతి మ త్సత్వమో యదెల్ల శివారాధనయోగమునమునంది పుట్టినది. నీరు పోసి నాటిన-చో బూడిదలో చెట్టు పెరుగునేని శివభక్తిలేనివానికి ఫలమును లభించును. హరుడు ధర్మాదిపురుషార్థదాత. శతరుద్రీయ మును బఠించినవారికి శివు డఖిల వరము లిచ్చును. ఇది సర్వవేదసమ స్యము నాకు సూర్యభగవానుడు దెల్పినది. నూరునామములచే నూరు జలకుంభములచేతను బుష్పములచే శివునారాధించుటచే శత నమస్కారములు చేయుటచేతను సర్వపాపవిముక్తి గల్గును. ఇచట యీ పంచలింగార్చనచే శబ్దాదిపంచవిషయ బోషదూరు లయ్యెదరు. అన వారట్లు యర్చించి శివసాయుజ్యాకారమంది సారూప్యముక్తి నందిరి. లోమశ మార్కండేయులు జీవన్ముక్తులైరి. ఇంద్రద్యుమ్నేశ్వరు డనుపేర నారాజు లింగప్రతిష్ఠ సేసెను. మహాకాళేశ్వరుడనియు నామాంతరము గలదు. ఆచంద్రతారార్కముగా నాలింగ మనుగ్రహ ప్రదమగుగాక యని శంకరుడు వరమిచ్చెను మఱియు నాడీజంఘూ దులంగొని శశిశేఖరుడు స్వలోకమున కరిగెను. వారు గణములం జేరిరి. అర్జునా ! యీ ప్రభావము నీకెరింగించితిని. ఇది పుణ్యావహము.

(అధ్యా. ౧౪-౨౧) —: తారకాసుర విజృంభణము :—

దితి తనభర్తయగు కశ్యపు ననుగ్రహముచే నింద్రుని జంపగల వజ్రాంగుడను కుమారుం బడసెను. అతడు సర్వశాస్త్రార్థపారగుడు. అవక్రవిక్రమమున నింద్రునిపాదముచే దన్ని తల్లిపాదములకడ కీడ్చుకొనివచ్చెను. అంతబ్రహ్మయు కశ్యపుడు నచటికివచ్చిరి. బ్రహ్మ వీనిని 'నీవు పరాభవించితివి. పరాభవము మరణముకంటె ఘోరమయినది. వదలివేయు'మన నింద్రభక్తమగు త్రిలోకరాజ్యలక్ష్మి పరపురుషోప భుక్తయగు స్త్రీవలె తుచ్ఛమైనది. అది నా కక్కరలేదనిన తపస్సు కంటె సారతరమైన దింకొకటి లేదని బ్రహ్మచే నెఱింగి యందు బ్రవృత్తుడయ్యెను. బ్రహ్మ వరాంగియను సుందరాంగిని సృజించి వానికి బత్నిగా నొసంగెను. ఆమెతో వాడు తీవ్ర తపమొనరించెను. వరాంగియు నాతనితోపాటు తపముచేయుచుండగా నింద్రుడు కోతి మేక మొదలగు నాకారముల ధరించి యామెను భయపెట్టజూచెను. ఆమెయు తపఃక్షయమగునని క్షమ వహించెను. ఆవల నమరపతి నక్కయై యాశ్రమప్రాంతము జెరచెను. అగ్నియై దహించెను. వాయువై యామె నెగురగొట్టెను. ఆమె తాను దపముచేయుచున్న శైల మిట్టిచేష్టలు సేయుచున్న దనుకొని శపింపబోగా నాకొండ యిదియెల్ల నింద్రుని యకార్యమనెను. అట్లు వేయేండ్లు నడువగా బ్రహ్మవచ్చి వర మడుగుమన నాకు రాక్షసవృత్తి లేకుండుగాక. ఇంద్రరాజ్యమున నపేక్షయు వలదు. తపోధర్మాసక్తి యొక్కటియ కోరెద. నన బ్రహ్మ యనుగ్రహించి చనియె.

(అ. ౧౫) తపోవసానమున వజ్రాంగు డాహారార్థియై లేచి దుఃఖితయైయున్న భార్యం జూచెను. ఆమెయు తనయనస్థను విన్న వించెను. అతడు విని దేవలుడు మున్ను భార్య కర్మము విద్య యను మూడు జ్యోతిస్సులు యత్నసాధ్యము లనియె. నే నింద్రు నింతమున్ను పేక్షించినమాట నిజమేకాని భార్యారక్షణము పురుషునికి విధిగాన యిపుడింద్రునికి బ్రతిక్రియ చేయకతప్పదు అని మరల తపస్సుచేసెను. బ్రహ్మ సత్వరముగవచ్చి "నీ వికతపస్సుచాలింపుము.నీకు కుమారుడు

తారకుడనువాడు గల్గును. వాడు మహాబలుడు. దేవసీమంతినీథమ్మిల్ల విమోక్షకుం డగు"నని చనియె. అట్లనే వరాంగియందు వ్రజాంగునికి తారకాసురుడు లోకభయంకరుడై జనించెను. కాలక్రమమున వాడమరులం గెలిచి యసురుల నుల్లాసపరతునని చని పారియాత్రపర్వత కందరమున దీవ్రతప మారంభించి బ్రహ్మను సాక్షాత్కరింపజేసికొని యమరత్వమిమ్మని యర్థించెను. వుట్టినవాడు గిట్టకతప్పదని విరించి యన నట్లైన దేవతలకైన నేను వధ్యుడనుగాని యట్ల వరమిమ్మని యాతనిచే నది పడసెను. అత్తరి గాంతి ద్యుతి ధృతి శ్రీయును నా దానవుని వరించెను. కాలాగురు ధూసికొని యనర్ఘరత్న మకుటమం డితుడై రుచిరాంగదసన్నద్ధుండై సింహాసన మధిష్ఠించిన యాతారకా సురునిముం దప్సరసలు నృత్యము సేసిరి. గంధర్వులు పాడిరి. నవ గ్రహములు పంచభూతములు నూడిగము సేసినవి.

(అధ్యా. ౧౯-౨౧) బుద్బుదప్రాయమగు రాజ్యమున స్త్రీద్యూతపానాదుల మోహితుడై నరుడు జన్మము వృథ సేసికొనును. మాతాపిత్రుల బంధువుల నలరింపక కీర్తిం గడింపక మానము మర్యాదయులేక యుండెడి నరుడు పుట్టియుం గిట్టినవాడే. కావున నష్ట చక్రమ్మగు రథమధిష్ఠించి త్రైలోక్యలక్ష్మీహరణ మొనర్తునని వాడిం ద్రునిపై దండయాత్ర వెడలెమ. బృహస్పతియనుమతంబున నిలింప సార్వభౌముండును దిక్పాలురతో వానిపై నెదురు నడచెను. కాల నేమి ప్రభృతులగు దైత్యవీరులును విష్ణుప్రముఖులగు దేవతలు బహు తీవ్ర సమరము లొనరించిరి. జంభునితోడి సంగరమున హరి గరుడా రూఢుడై పలాయన మొనర్చెను. అవ్వల నింద్రు డఘోరమంత్ర సంయోజన మొనర్చి రుద్రుని ప్రొక్కి యస్త్రంబు విడిచిన నది కిరీటకూటస్ఫురత్కాంతిసంకులమును సుగంధినానాకుసుమాధివాసి తంబును ప్రకీర్ణ ధూమజ్వలనాభమూర్ధజమ్మును సకుండలమ్మ్ము నగు జంభునిశిరంబు ప్రక్కలించె. అవ్వల తారకుండు విజృంభించి సకల బృందారకసైన్యమ్మును జిందఅవందఅ చేసి యింద్రాదుల జయించి జయజయ నినాదములు సెలంగ దైత్యవర్గమ్ములొప్పంగ రథ

మధిష్ఠించి యాలకాపరి పశువుల నదల్చి నట్లమరుల నదలించి తోలుచు బురందరు పురంబులోనం బ్రవేశించి త్రిలోక్య సామ్రాజ్యలక్ష్మి సముపకల్పిత స్వాగతుండై స్వర్గరాజ్యాసన మధిష్ఠించెను. అయ్యెడ విష్ణువు దైత్యరూపముదాల్చి హాస్యగాంభ్ర నడుమ నిల్చి రెండుగాథలను గానము సేసెను. వాని యర్థమిది. "ఇపుడు జరిగిన యీపని యత్యల్పము. మాతృక్రోధము దలంచికొని యీరా జేమేమి సేయడు? బలవంతుం దరిసి యెవ్వడు చేయెత్తి బ్రొక్కడో యట్టివాడు లేడన్నమాటే. దేవత లిపుడు కోతులవలె దెల్లని కొంగలవలె నుండుడు" ఉపహాసముఖముగా నుపదేశప్రాయమైన యీహరివాక్యమును విని దేవత లంతట మర్కటరూపముల దాల్చి చరించిరి. దానవులును దానవాంగనలు ననల్పములగు సుర లోకభోగముల జూరగొనిరి.

ఒకనాడు బుద్ధిశాలియగు విష్ణుండు, 'కోతులు కొన్ని ద్వార మున గలవు. వానితో గొంతతడవు వినోదింపు' మని దామకాసుతునికి ద్వారపాలునిచే గబురంపెను. రాజాజ్ఞ యెసుగ కాలనేమి వానర ములను సభామందిరమున బ్రవేశింపజేసెను. అంతు విష్ణువుకూడ ముందటి రాక్షసాకారము విడిచి కపిరూపు దాల్చి వానితో బాటు తారకు నెదుట గంతులు వేసెను. దైత్యులు కరతాళములు వేయ లయానుకూలముగ గోతిమూక లాడుటకు తారకు డానందించి 'ఓ వానరదేవులారా! మీ కిదె యభయ మిచ్చితి. నాయింట మసలవచ్చును. భయముపడకు డన విష్ణుమర్కటము మతిమతి నర్తించుచు 'రాజా! నీ యింటి హద్దెంతో తెలియగోరెద మన దైత్యేంద్రుడు నవ్వి 'నాగేవాము త్రిభూమికము. ఇదే భువనత్రయ, మనియె. "ఈమాట జ్ఞాపక ముంచుకొనుము. దైత్యసార్వభౌమ! త్రిలోకములందును మర్కటములు నిర్భయమ్ములయి యిక సంచరించును. అశ్వమేధములు నూటొకటికంటె నొక్కసత్యము మిన్నయగు. ఈ ధర్మమును స్మరించి నీవన్నమాట నిజము సేయుము" అని హరివానరము హెచ్చరించిన విని తారకుడు వింతపడి 'కోతీ! నీవెంత

తెలివిగలవాడవు! నీ వెవ్వడవో నిజము తెల్పుమన విష్ణుభగ వానుడు నేను నారాయణు డనువాడను. నీ చెవింబడలేదా? దేవ సంరక్షణకై యీ కపిరూపము దాల్చితిని. నీకు ధర్మము మాన్య తము ఘ్నగునేని యిపుడు నీవన్నమాట నిలుపుకొనుము. వీరెల్లరు దేవతలు నీయింట యథేచ్ఛగా సంచరింతురుగాక! రాజేంద్రా! నీ హృదయమున కాలబలముగని నేను బలవంతుడనని గర్వము పూన కుము. నిత్యము బచ్చువారిని జంపువాడెవడు? మూఢుడు నేను గర్త ననుకొనును. ఋషులను సురలను మహాసురులను వేదవృద్ధులను నడ వులందుగూడ నాయూకాలము నాపదలు వెంటాడును. అది కాల బలముకాని కర్తృబలముగాదు. మంత్రబలవీర్యముచేతను పౌరు షముచేతను నకాలమున నందని దందదు. సకాలమున నిదపొందిననాడు నది యందుకొనును. మాతృపితృకుక్షూష కాదు, దేవతాపూజ గాదు, గుణసమాచారమునుగాదు పురుషునికి సుఖ మిచ్చునది. విద్య గాదు, తపస్సుగాదు, దాన ము గాదు, మిత్రులుగారు, బంధువులుగారు కాలపీడితుని గాపాడుట కెవ్వరును సమర్థులు గారు. ప్రతిషూతశతమ్ము లొనరించియు రాగలదాని రాకుండ నాపుట కాలబలముగాక యెవ్వరును శక్తులుగారు. పుణ్య కర్మములు దేహమువంటివి. కాలము జీవము (ప్రాణము) వంటిది. రెండిటి సమావేశమునందు గార్యసిద్ధి యగుచుండును. దైత్యా! నీ తలదన్నిన దైత్యులు కోటానుకోట్లు మున్ను కాలవాయువునకుగురియై బూరుగుదూది పింజల ట్లెగిరిపోయిరి. ఈ స్థానమును నీవంది గొప్ప వాడ ననుకొనుచున్నావు. నమ్మదగనిదానిని నమ్మచుంటివి. అధ్రువ మయినది ధ్రువ మనుకొనుచుంటివి. త్రిలోకసంపద యిది నాదని మోహముచే మిడిసిపడుచుంటివి. ఇది నీదికాదు. మాదికాదు. ఎవ్వ రికి స్థిరముగాదు. ఎందఅనోదాటి నీకు వచ్చినది. కొంతకాలము నిన్ను మరిపించి వలపించి నీకిడనుండి పుంశ్చలివలె (అంకుటాలివలె) నిది చంచలయైమఱియొక్కనిజేరును. రతౌషధిసంపన్నము సరిత్పూర్ణత సంపన్నమునైన భువనత్రయంబును మున్ననుభవించినవారి నిప్పుడు గానను. హిరణ్యకశిపుడు మొదలుగ విశ్వజిత్తువరకుగల వీరాధివీరులగు

దానవులు. కాలముచే నిహతులైరి. కాలము బలవత్తరమునుమా! నీవే మహితపశ్శాలివి గావు. ఎందఱో పదివేలేండ్లు తపస్సుచేసినవారు గలరు. అందఱు సత్యవ్రతులే. అందరు బహుశ్రుతులే (పండితులే) అందరు యథోచిత దాతలే. అందఱు దాక్షాయణీకుమారులే. అందరు నొకవెలుగు వెల్గినవారే. అందరు జయశీలురే. కాని కాలముచే నందఱు హతులైరి. కామభోగములపై వలపు విడువుము. ఈ ఐశ్వర్య మదము వదలుము. ఈ యైశ్వర్యము పోగానే నిన్ను శోకము పీడించును. శోకకాలమున శోకింపకుము. హర్ష కాలమున హర్షింపకుము ఉన్నది పోయినపుడు రానిది రానప్పుడు ప్రత్యుత్పన్నము (వర్తమానమగు) కాలముతో వర్తింపుము. (ఉన్నవాడ వున్నట్లుండుముకాని వికారము తెచ్చికొనకు మని భావము)సదా కుదురుకొని స్వస్థుడైయున్న యింద్రుని కిపుడు కాలము వచ్చినదనుకో. ఓరిమి పట్టు మచిరకాలమున నీకు నది రాగలదు. కల్పకల్పమునను మహాదైత్య లెందఱో కోట్లు నర్బుదములు మడిసిరి. అందు నీవు కోటియంశమునైన పూర్ణుడవు కావు. ప్రతికల్పమున నీబ్రహ్మాదిసకలజగమ్ము సృజించెద. కోరి దీనిని బ్రతికింతును. కోరి క్షణములో నశింపజేసెదను. సర్వ దైత్యులతో నిన్నిపు డంగుళ్యగ్రమున సంహరింపగల్గియు నట్లు సేయగోరను. ధర్మము లోపింపజేయను. నేనందఱిలో నధికుడనై బ్రహ్మవరరూపమైన ధర్మము లోపింపజేయుదునేని యిక ధర్మమెవ్వరిని శరణందును? నేను గర్త ననుకొనకు. ఈశ్వరుడు కర్త. ఆ యీశ్వరుడే చెట్టునబండునట్లు కాలమును బక్వమొనర్చును. ఏకర్మములచే సుఖమగునో వానిచేతనే దుఃఖమును జీవి పొందును. కాలనైచిత్రి చూడుము. సర్వము కాలవశమని బుద్ధిమంతు లెఱుంగుదురు. కర్మఫలదాత కాలము. ఇదియెంచి నీమాట నీవు నిలుపుకొనుము. నీవింతకుము న్నేమంటి వది మననము సేయము. అని హరియను దేవారి యిట్లనియె. కాలనేమి ప్రముఖులతో నిందున్న నన్ను మృత్యువు నకు మృత్యువునగు నన్ను గని యెవ్వని బుద్ధి వ్యథచెందదు? అయినను తత్త్వవాక్యమేదంటి వది నిక్కము. ఎవ్వడనిత్యములగు శరీరమునందుగాని యర్థములందుగాని విశ్వాసముంచును? నేను

నీలోక మశాశ్వతమని యెఱుంగుదును. ఇది ఘోరము గుహ్యము నగు కాలాగ్నియం దున్నది. ఇది యిప్పుడు నది రేపును జేసెద మను కొనుచుండగనే కాలము హరించును. ఇప్పుడే కాలవశులైనవారి యేడ్పులు వింటిని. కామక్రోధాదిసక్తమయి లోకము గ్రహింపదు. గురువెవ్వడో యెవడు కాడో కృత్యమేదో యకృత్యమేదో నీవెవ్వ డవో నే నెఱుంగుదును. సర్వభూతాధినేత ప్రభువునగు విష్ణువ వని ని న్నే నెఱుంగుదు. ఏమిచేయుదుము? స్వస్వభావము బలవత్తర మగుట నినున్ను గణింపము. కొందఱు భక్తిచేతను కొందరు విలోస ప్రాయమగు వైరముచేతను నిన్ను భజింతురు. కాని వారందరు నీ కనుగ్రాహ్యులే. నీవు దేహుల యంతరాత్మవు. సర్వభూతసముడివు పురాణుడవు. శాశ్వతుడవు. ననాశ్రయించి నాచే విముక్తులయి దేవతలు స్వేచ్ఛావర్తు లయ్యెదరుగాక! మర్కటాకృతి నన్లో ముల్లో కముల సంచరింతురుగాక! ఇప్పుడు యజ్ఞభాగములం దాసపెట్టు కొనుటమాత్రము వలదు. ఈ సమయ మట్టిది. అన దారకుని వాక్యము లాలించి దేవతలు హర్షించిరి. బొచ్చాడిపోయియును వేట కానినుండి విడివడి మేక దక్కిన నదికూడ లాభములో లెక్కయే కదా! అంతట విష్ణుభగవాను 'డసురేంద్ర! విద్యాజ్ఞానతపోలాభము నొంది తత్త్వజ్ఞుడ వగును. కరతలామలకముగ గాలమును నీవు గుర్తెఱింగి యున్నావు. శివభక్తుడవు, కాలచరిత్ర తత్త్వమెఱిగిన వాడవు. బుద్ధిశాలివి. వజ్రాంగకుమార! నీవు ధన్యుడవు. నీతపో వీర్య మున్నంతదాక ముల్లోకముల ననుభవింపుము. ఈసమయమున నీసుర లిట్లే యుందురు. అని నారాయణుండు కపియూథమ్ముతో గదలి మేరువున కరిగెను. మఱియు నయ్యమరులను బ్రహ్మాదరి కంపెను. శివప్రసాదమున దారకుడును మోదించెను. తా నింద్రు డయ్యె! నిమి యగ్ని, గాలనేమి యముడు, స్తంభుడు నిర్ఋతి, మహిషుడు వరుణుడు, మేషుడు వాతాధికారి, కుజంభుడు కుబేరుడు నన్న నధికారములయ్యిరి. ఇట్లధికారములను మఱియితరులకు రాక్షసు

నన్న నధికారములయ్యిరి. ఎట్లధికారములను మఱియితరులకు రాక్షసు
మగుట నినున్ను గణింపము. కొందఱు భక్తిచేతను కొందరు విలోస
ప్రాయమగు వైరముచేతను నిన్ను భజింతురు. కాని వారందరు
నీ కనుగ్రాహ్యులే. నీవు దేహుల యంతరాత్మవు. సర్వభూతసముడివు

-: (అధ్యా. ౨౨) ఉమామహేశ్వర ప్రణయలీల :-

నారదుండు నరున కిట్లనియె. ఆ ట్లింద్రాదులు తారకునిచే నోటువడి వానరరూపములతో బితామహు శరణొందిరి. నాసన్నిధిని మీకు దారకాసురునివలన భయము లేదు. కాన స్వరూపములతో నిందు వర్తింపుడని విధాత యన వా రట్ల నేసిరి. మఱియు దండ్రిం కుమారుల ట్లంబుజహార్భని విరాడ్రూపమును వినుతించిరి. విరించి కృపనించి తారకాసురు తపోవిశేష ముగ్గడించి యేనుగోజుల యీడు గల బాలునివలన వానికి జావగునని మున్ను దనకును వానికిని జరిగిన వృత్తాంత మెఱిగించి యట్టిబాలుడు పార్వతీపరమేశ్వరుల కుదయించి వానిని సంహరింపనున్నాడని యమరుల శోకోపశమనంబు చేసె. (ఈ యధ్యాయము మొదలు ౨౬ వ అధ్యాయముదనుక దక్షయజ్ఞధ్వంసము మొదలు హైమవతీకళ్యాణము కుమారోదయము దాక వెనుకటి కథయే పునరావృత్తమైనది. కాన నది యిట సంక్షేపింపబడినది).

(అధ్యా. ౨౭.) నారదుం డిట్లనియె. మహాదేవుండును దేవియు మందరగిరివిహారలాలసులై యున్నతఱి తారకాసునిచే బీడలంది నిర్జరులు జగజ్జీవనుడైన యీశానుని వినుతించిరి. అత్తరిం భార్వతి యభ్యంగస్నానము సేయ నొడలికి నలుగు పెట్టుకొనుచుండెను. నలుగు బిండితో గజాననమూర్తిం జేసి దేవస్తుతి గీతముల కలరి యీబొమ్మను బ్రతుకుడని పిలిచె. అంతలో నంతకారి యరుదెంచి ' దేవీ నీసుతుండెంతవా డగునో తెలిపెద వినుము. విక్రమమున బలమున దయచేత నితడు నాతో సమానుడు. ఎవరు వేదములను ధర్మమును నిందింతురో వాఁ కామరణాంతము విఘ్నముల నితడు గల్పించును. నన్నును జగద్గురుండగు విష్ణుని యెవ్వరు భావింపరో వా రీతనిచే విఘ్నవశు లయ్యెదరు. వారియిండ్ల గలహము లుపశమింపవు. క్రోధాధిరహితులు కృపాళువులు నగువారు చేయుకార్యముల నీతడు నిర్విఘ్నముగా గొన సాగింపగలడు. తారకదమను డుదయించుదాక మీ కీతడు రక్షకుం డని తెలిపి శంకరు డాతని వమరుల కర్పించెను.

తెలివిగలవాడవు! నీ వెవ్వడవో నిజము తెల్పుమన విష్ణుభగ
వానుడు నేను నారాయణు డనువాడను. నీ చెవింబడలేదా? దేవ
సంరక్షణకై యీ కపిరూపము దాల్చితిని. నీకు ధర్మము మాన్య
తమ మ్మగునేని యిపుడు నీవన్నమాట నిలుపుకొనుము. వీరెల్లరు
దేవతలు నీయింట యథేచ్ఛగా సంచరింతురుగాక! రాజేంద్రా!
నీ హృదయమున కాలబలముగని నేను బలవంతుడనని గర్వము పూన
కుము. నిత్యము జచ్చువారిని జంపువాడెవడు? మూఢుడు నేను గర్త
ననుకొనును. ఋషులను సురలను మహాసురులను వేదవృద్ధులను నడ
వులందుగూడ నాయూకాలము నాపదలు వెంటాడును. అది కాల
బలముకాని కర్తృబలముగాదు. మంత్రబలవీర్యముచేతను పౌరు
షముచేతను నకాలమున నందని దందదు. సకాలమున
నిదపొందిననాడు నది యందుకొనును. మాతృపితృశ్రూష కాదు,
దేవతాపూజ గాదు, గుణసమాచారమునుగాదు పురుషునికి సుఖ
మిచ్చునది. విద్య గాదు, తపస్సుగాదు, దానము గాదు,
మిత్రులుగారు, బంధువులుగారు కాలపీడితుని గాపాడుట కెవ్వరును
సమర్థులు గారు. బ్రతిభూతశతమ్ము లొనరించియు రాగలదాని
రాకుండ నాపుట కాలబలముగాక యెవ్వరును శక్తులుగారు. పుణ్య
కర్మములు దేహమువంటివి. కాలము జీవము (ప్రాణము) వంటిది.
రెండిటి సమావేశమునందు గార్యసిద్ధి యగుచుండును. దైత్యా! నీ
తలదన్నిన దైత్యులు కోటానుకోట్లు మున్ను కాలవాయువునకుగురియై
బూరుగుదూది పింజల ట్లెగిరిపోయిరి. ఈ స్థానమును నీవంది గొప్ప
వాడ ననుకొనుచున్నావు. నమ్మదగనిదానిని నమ్మించుంటివి. అధ్రువ
మయినది ధ్రువ మనుకొనుచుంటివి. త్రిలోకసంపద యిది నాదని
మోహముచే మిడిసిపడుచుంటివి. ఇది నీదికాదు. మాదికాదు. ఎవ్వ
రికి స్థిరముగాదు. ఎందఅనో దాటి నీకు వచ్చినది. కొంతకాలము నిన్ను
మురిపించి వలపించి నీకడనుండి పుంశ్చలివలె (అంకుటాలివలె) నిది
చంచలయైమఱియొకనిజేరును. రత్నౌషధిసంపన్నము సరిత్పర్వత
సంఛన్నమునైన భువనత్రయంబును మున్ననుభవించినవారి నిప్పుడు
గానను. హిరణ్యకశిపుడు మొదలుగ విశ్వజిత్తువరకుగల వీరాధివీరులగు

దానవులు కాలముచే నిహతులైరి. కాలము బలవత్తరమునుమా ! నీవే మహితపశ్శాలివి గావు. ఎందఱో పదివేలేండ్లు తపస్సుచేసినవారు గలరు. అందఱు సత్యవ్రతులే. అందరు బహుశ్రుతులే (పండితులే) అందరు యథోచిత దాతలే. అందఱు దాక్షాయణీకుమారులే. అందరు నొకవెలుగు వెల్గినవారే. అందరు జయశీలురే. కాని కాలముచే నందఱు హతులైరి. కామభోగములపై వలపు విడువుము. ఈ ఐశ్వర్య మదము వదలుము. ఈ యైశ్వర్యము పోగానే నిన్ను శోకము పీడించును. శోకకాలమున శోకింపకుము. హర్ష కాలమున హర్షింపకుము ఉన్నది పోయినపుడు రానిది రానప్పుడు ప్రత్యుత్పన్నము (వర్తమానమగు) కాలముతో వర్తింపుము. (ఉన్నవాడవున్నట్లుండుముకాని వికారము తెచ్చికొనకు మని భావము)సదా కుదురుకొని స్వస్థుడైయున్న యింద్రుని కిపుడు కాలము వచ్చినదనుకో. ఓరిమి పట్టు మచిరకాలమున నీకు నది రాగలదు. కల్పకల్పమునను మహాదైత్య లెందఱో కోట్లు నర్బుదములు మడిసిరి. అందు నీవు కోటియంశమునైన పూర్ణుడవు కావు. ప్రతికల్పమున నీబ్రహ్మాదిసకలజగమ్ము సృజించెద. కోరి దీనిని బ్రతికింతును. కోరి క్షణములో నశింపజేసెదను. సర్వదైత్యులతో నిన్నిపు డంగుళ్యగ్రమున సంహరింపగల్గియు నట్లు సేయగోరను. ధర్మము లోపింపజేయను. నేనందఱిలో నధికుడనైన బ్రహ్మవరరూపమైన ధర్మము లోపింపజేయుదునేని యిక ధర్మమెవ్వరిని శరణందును ? నేను గర్త ననుకొనకు. ఈశ్వరుడు కర్త. ఆ యీశ్వరుడే చెట్టునబండునట్లు కాలమును బక్వమొనర్చును. ఏ కర్మములచే సుఖమగునో వానిచేతనే దుఃఖమును జీవి పొందును. కాలవైచిత్రి చూడుము. సర్వము కాలవశమని బుద్ధిమంతు లెఱుంగునది. కర్మఫలదాత కాలము. ఇదియెంచి నీమాట నీవు నిలుపుకొనుము. నీవింతకుము న్నేమంటి వది మననము సేయము. అని హరియన దేవారియిట్లనియె. కాలనేమి ప్రముఖులతో నిందున్న నన్ను మృత్యువునకు మృత్యువునగు నన్ను గని యెవ్వని బుద్ధి వ్యథచెందదు ? అయినను తత్త్వావాక్యమేదంటి వది నిక్రమ. ఎవ్వడనిత్యములగు శరీరమునందుగాని యర్థములందుగాని విశ్వాసముంచును ? నేను

నీలోక మశాశ్వతమని యెఱుంగుదును. ఇది ఘోరము గుహ్యము నగు కాలాగ్నియం దున్నది. ఇది యిప్పుడు నది రేపును జేసెద మను కొనుచుండగనే కాలము హరించును. ఇప్పుడే కాలవశులైనవారి యేడ్పులు వింటిని. కామక్రోధాదిసక్తమయి లోకము గ్రహింపదు. గురువెవ్వడో యెవడు కాడో కృత్యమేదో యకృత్యమేదో నెవెవ్వ డంతో నే నెఱుంగుదును. సర్వభూతాధినేత ప్రభువునగు విష్ణువ వని ని న్నే నెఱుంగుదు. ఏమిచేయుదుము? స్వస్వభావము బలవత్తర మగుట నిన్ను గణింపము. కొందఱు భక్తిచేతను కొందరు విలాస ప్రాయమగు వైరముచేతను నిన్ను భజింతురు. కాని వాకంనకు నీ కనుగ్రాహ్యులే. నీవు దేహుల యంతరాత్మవు. సర్వభూతసముడివు పురాణుడవు. శాశ్వతుడవు. ననాశ్రయించి నాచే విముక్తులయి దేవతలు స్వేచ్ఛావర్తు లయ్యెదరుగాక! మర్కటాకృతి నక్లే ముల్లో కముల సంచరింతురుగాక! ఇప్పుడు యజ్ఞభాగములం దాసపెట్టు కొనుటమాత్రము వలదు. ఈ సమయ మట్టిది. అన దారకుని వాక్యము లాలించి దేవతలు హర్షించిరి. బొచ్చాడిపోయియును వేట కానినుండి విడివడి మేక దక్కిన నదికూడ లాభములో లెక్కయే కదా! అంతట విష్ణుభగవాను 'డసురేంద్ర! విద్యాజ్ఞానతపోలాభము నొంది తత్త్వజ్ఞుడ వగును. కరతలామలకముగ గాలమును నీవు గుర్తెఱింగి యున్నావు. శివభక్తుడవు, కాలచరిత్ర తత్త్వమెఱిగిన వాడవు. బుద్ధిశాలివి. వజ్రాంగకుమార! నీవు ధన్యుడవు. నీతో వీర్య మున్నంతదాక ముల్లోకములు ననుభవింపుము. ఈసమయమున నీసుర లిట్లే యుందురు. అని నారాయణుండు కపియూథమ్మునతో గదలి మేరువున కరిగెను. మఱియు నయ్యమరులను బ్రహ్మాదికి కంపెను. శివప్రసాదమున దారకుడును మోదించెను. తానింక డయ్యె! నిమి యగ్ని, గాలనేమి యముడు, స్తంభుడు నిర్ఋతి, మహిషుడు వరుణుడు, మేషుడు వాతాధికారి, కుజంభుడు కుబేరుడు ననునధికారులయిరి. ఇతరాధికారములను మఱియితరులకు నాతడు డిచ్చెను.

-: (అధ్యా. ౨౨) ఉమామహేశ్వర ప్రణయలీల :-

నారదుండు నరున కిట్లనియె. అ ట్లింద్రాదులు తారకునిచే నోటువడి వానరరూపములతో బితామహు శరణొందిరి. నాసన్నిధిని మీకు దారకాసురునివలన భయము లేదు. కాన స్వరూపములతో నిందు వర్తింపుడని విధాత యన వా రట్ల సేసిరి. మఱియు దండ్రిం కుమారుల ట్లంబుజహగర్భుని విరాడ్రూపమును వినుతించిరి. విరించి కృపనించి తారకాసురు తపోవిశేష ముగ్గడించి యేడురోజుల యీడు గల బాలునివలన వానికి జావగునని మున్ను దనకును వానికిని జరిగిన వృత్తాంత మెఱిగించి యట్టిబాలుడు పార్వతీపరమేశ్వరుల కుదయించి వానిని సంహరింపనున్నాడని యమరుల శోకోపశమనంబు చేసె. (ఈ యధ్యాయము మొదలు ౨౬ వ అధ్యాయముదనుక దక్షయజ్ఞధ్వంసము మొదలు హైమవతీకళ్యాణము కుమారోదయముదాక వెనుకటి కథయే పునరావృత్తమైనది. కాన నది యిట సంక్షేపింపబడినది).

(అధ్యా. ౨౭.) నారదుం డిట్లనియె. మహాదేవుండును దేవియు మందరగిరివిహారలాలసులై యున్నతఱి తారకాసురునిచే బీడలంది నిర్జరులు జగజ్జీవనుడైన యీశానుని వినుతించిరి. అత్తరిం భార్యాతి యభ్యంగస్నానము సేయ నొడలికి నలుగు పెట్టుకొనుచుండెను. నలుగు బిండితో గజాననమూర్తిం జేసి దేవస్తుతి గీతముల కలరి యీబొమ్మను బుత్రుడని పిలిచె. అంతలో నంతకారి యరుదెంచి 'దేవీ ఈ నీసుతుండెంతవా డగునో తెలిపెద వినుము. విక్రమమున బలమున దయచేత నితడు నాతో సమానుడు. ఎవరు వేదములను ధర్మమును నిందింతురో వారి కామరణాంతము విఘ్నముల నితడు గల్పించును. నన్నును జగద్గురుండగు విష్ణుని యెవ్వరు భావింపరో వా రీతనిచే విఘ్నవశులయ్యెదరు. వారియిండ్ల గలహము లుపశమింపవు. క్రోధాధిరహితులు కృపాళువులు నగువారు చేయుకార్యముల నీతడు నిర్విఘ్నముగా గొన సాగింపగలడు. తారకవధను డుదయించుదాక మీ కీతడు రక్షకుండని తెలిపి శంకరు డాతని నమరుల కర్పించెను.

అవ్వల గిరిజ యొక యశోకంబుమొలకను దన తనయుంగా గల్పించి తాన నీరుపోసి పెంచెను. సప్తఋషుల రప్పించి యమ్మొక్క కుచిత శుభసంస్కారము లాచరింప జేసెను. అప్పుడు మునులు 'అమ్మా! కల్పితములగు నిట్టి తరుసంతానమును బెంచి పెద్దసేయుట నలన గల్గు ఫలమ్మేట్టిది? మేమును నీ చూపినదారి ననుసరింతు మనిరి. దేవి యిట్లనియె.

నిరుదకమైన గ్రామమున కూపమును ద్రవ్వించినవా డా నూతిలో నీరున్నంతదనుక స్వర్గమున మోదించును. పదికూపముల కొకవాపి (దిగుడుబావి), పదిబావుల కొకసరస్సు, పదిసరస్సుల కొక కన్య, పదిమందికన్యల కొకక్రతువు, పదిక్రతువుల కొకపుత్రుడు, పది మందిపుత్రుల కొకతరువు సమానము. ఇది నానిర్ణయించిన మర్యాద. వీని జీర్ణోద్ధారముచేసిన దానికి రెట్టింపుఫలము.

ఒకనాడు

విరిసి విరుల్ సువాసనల విందిడు తేనియ లారగించి బం
భరములు నాదరీతి శ్రుతిపర్వముగా శ్రుతి మేళవించి కి,
న్నరవరగానరీతి బ్రతినాదము లీనెడుచోట మందరాం
తర కలధౌత రత్నమయ ధౌతశిలామయ మందిరమ్మునన్.

తరుణసుధాంశురేఖ తలదన్నగ బన్నగతారహారసుం
దరరుచిపూరముల్ శిరమునం గల గంగ తొలంకినం దదం
తరరసధారలున్ విరిసెనా విరియంగ మహేశ్వరీ మహే
శ్వర మొక తీవి యమ్మణిగవాక్షమునం దులకించె నయ్యెడన్.

అయ్యెడ వివిధగణదేవతలు దేవాధిదేవు సేవింప సమ్మర్దంబు గొని సందడిసేయ వా రెవరని దేవి యడిగిన శంకరుండు వారివారి పురాకృతసుకృతమ్ములు గణించి యందరు నా యనుచరులని యా దివ్యసుందరికి బరిచయ మొనరించెను. అంబయు మణిశిలాకల్పమ్ము మోమున బూసికొని భాస్కరసమతేజమ్మున నీరూపువా డితడు భవ దివ్యకథాగానము సేయు గణములతో సదాశివ శివాయని వివశుడై

నృత్యముసేయుచున్నా డితనిపే రేమన శ్రీశంకరుం డితడు వీరకుం డనువాడు. నాకు గూర్చువాడు. నాప్రతీహారి యన దేవి నాకిట్టి కుమారుడు కావలయునని ముచ్చటగుచున్న దనెను. అంత శర్వాండు సుందరి! వీడు నీకనుంగుబిడ్డండు చేరదీసి లాలింపుమన నంబిక పూని యొడిలోనికిం దిగిచికొని చిబుకంబు బుడికి శిరంబు మూర్కొని ముద్దాడి యొడలు దడవి స్వయమ్ముగ నానారత్నభూషణమ్ములచే వానిని సింగారించెను. శివభక్తులకు గలుగు భాగ్యమిట్టిది. వీరకుం డట్లు లాలింపబడి యాటలాడ నరిగినతరువాత పార్వతి నానాకథా ప్రసంగమ్ములం దేవి శూలితో వినోదించె. శితికంఠు కంఠమ్మును బాహువులు చుట్టి బిగికౌగిటం జేరిచి యమ్మచ్చెకంటి పరిహాసప్రసం గములకు జొచ్చినతటి శర్వాండు "లలితాంగి! నాతెల్లనిమేన నల్లని దానవై నీవు శ్వేతచందనతరుసంశ్లిష్టంబగు నీలభుజంగివలె రాజిల్లు చున్నావు. జాబిల్లి వెన్నెల లల్లుకొన్న తమోవిభావరియన భాసిల్లు చున్నావు. కృష్ణపక్షరాత్రియట్లు నాకు దృష్టిదోషంబు గల్పించు చున్నావు." అని యుల్లసము లాడిన నల్లన నంగజారి గళంబున జేయి దిగిచి జగన్మంగళ కోపారుణితలోచనయై కనుబొమలు ముడిచి యేనౌను! ఎవరైన దనకు దాజేసికొన్నదాననే పరాభవ మందును. శశిఖండధారి! వినుము.

అడుగుకొనువా డెవ్వడేని యనాదరమునకు గురికాకతప్పదు. దీప్తచరితమ్ములగు తపమ్ములెల్ల వెచ్చపెట్టి నీకై నేను ముచ్చటవడి తిని. అట్టి కఠోరనియమమ్ములకు ఫలమ్ముగదా యిట్లడుగడుగడుగున నవమాన పడుట? నేను కుటిలను గాను. ధూర్జటి! ఒడుదుడుకు దాననుంగాను. నీవ నీదోషమ్మునగాదె దోషాకరశ్రీ విశేషము గంటివి. కాని ముక్కంటి! నీకన్నుల నేను గైకొంటినే? పైపెచ్చు నీవ యొరుల కన్నుల నడచియుంటివి. ఆ నీకొంతెతనము భగుం డెఱుంగును. ముల్లోకమ్ము లెఱుంగును. నన్నధిక్షేపించిన నీక్రించుదనమ్మునగదా నెత్తిన శూలంబు దిగిచికొంటివి. నన్ను నల్లనిదాన వంటివి. అన్నం దులకు సరిగా నీవు మహాకాలుండ వైతివి తెల్లంబకదా! తపోగ్నిం

దనువు విడువ నిదిగో నిన్నువిడిచి యిప్పుడు యేకొండకో పోయెద. కొండొక ధూర్తునిచే బరిభవింపబడి యిక నేను బ్రతికియుండి ప్రయోజనము లేదు. అన విని కోపతీవ్రంబులగు గౌరివచనంబులకు కంపంబునొంది దుర్జేయ చరితుండగు హరుండు

భావములో నెఱుంగవు స్వభావముచే నిను గేలిసేయ నీ
భావము స్వచ్ఛమంటి నిది పై బరియాచక మింతెసుమ్ము; యెం
దే వెలిభూతి పూసికొను నీ ననుబోలిన జోగిమాట లిం
తే విను మేళవించితి నిదే కరముల్ శశిమౌళి వంచితిన్.

అని వినతుండై యెంతవేడినను ననరంటగాడిన ప్రియవల్లభు వాడిమాటలకు బోడిమివీడి కోపమ్మువేడిమికి మొగమ్మువాడి కొండరాచూలి శూలికరకమలములతో దన యడుగుదమ్ముల విద లించి చెమట గదురు ముఖేందుబింబమ్మున మఁంగురులు చెదర శైలాధిరాజతనయ చెచ్చెర గదలి యవ్వలిమోమై చన నాసుదతి గని కనలి కనకగిరిధన్వి యిట్లనియె.

నల్లని మబ్బులన్ ఘనవనమ్ములఁ జీఁకటు లావరింపగా
నుల్లము లాకులంపఱిచుచుండు హిమాచలమట్ల చండి ! నీ
యుల్లము రాయి కాఱడవియున్ గద కాంతలకెందునేని బు
ట్టిల్లు గుణంబు పోవునటవే పరమేశ్వరు నిల్లు మెట్టినన్.
జి ల్లనుమంచుగుట్టల నసేవ్య మగమ్యము గంగ వెట్టి న
య్యెల్ల పథంబునున్ గుటిల మింతిరో ! యంతయుఁ దండ్రిచాయ ని
ల్వెల్లను, నింగినంటి నటియించెదు పుట్టినయింటిపోలికల్
పొల్లగఁబోవునే హృదయమింత రసోదయమౌనె శైలజా !

అని సరసంపు టలుక నొవ్వనాడిన విని గౌరి కోపకంపిత వదనేందుబింబయు ప్రస్ఫుర దరుణాధరబింబయు నై

నీవుపమాత్మై గుణుల నింద్యయొనర్పకు దుష్టమైత్రి నై
నావిటు రెండునాలికలు నాగులగూడుట, బూదిపూతచే
భావము స్నేహశూన్య, మెదవట్టి కళంకిత, మాశశాంకు సం
భావన, నెద్దుతో నడక నబ్బెఁగదా మఱి మొద్దుబుద్ధియున్.
పునుకలమాలపూన దయపోయె, శ్మశానమనీనివాస మెం
తని యన నేమిపల్కఁ వృథాశ్రమ గుడ్డనువిప్పికొన్న నీ
కును మఱిలజ్జయున్నదనుకోవలెనే? కలనేని నిన్నుఁజూ
చిన భయమేకదా వలదు చిన్నతనంబగుమాట లీపయిన్.

(అధ్యా. 3౮.) అట్లు,
మదిచెడి మందరాగ్రమణిమందిరమున్ వడి వీడి యేగెనా
సుదతి గణమ్ములున్ పరమశోకమునన్ వలదంచు వేడినన్;
వదలనిభక్తి వీరకుడు వ్రాలి పదమ్ములనేడ్వ నంబ స
మ్మ్మదమునఁ దేర్చి యెత్తి ముఖమున్ మఱిదగ్గర జేర్చి యిట్లనెన్.

కుమార! నీవు నాకొఱ కీకొండ యురికి ప్రాణములు విడువకు. ఈ తెల్లనిదొర, నను నల్లనిదానవని యుల్లంబునుచ్చి పోనాడె. కావున దపమ్ము సేసి తెల్లనిదాన నయ్యెద. నే నేగినతఱి నంతరం బరసి యీత డెందేని యొక గౌరాంగి కనిపించిన నా లతాంగి వెంటబడు నేమొ! నిచ్చలు నీవిచ్చటన ద్వారమున కావలియుండి కనిపెట్టవలయు. మఱి యెవతయేని యిందు చొరబడెనేని నా కెఱింగింపుమన నత డట్లయని తల్లికిమ్రొక్కి ప్రతిలోచనసందర్శనమున కేగెను. అవ్వల గణపతి నేను నీవెంట వత్తుననియె. ఏన్గుమొగమువాడవని నిన్నిచటివారు నవ్వెదరు. కాన నాతోనయుండు మని యబ్బాలుంగొని భవాని పుట్టింటి కేగెను.

(అధ్యా. 3౯) గిరిజ యట్లరుగుచు దల్లికి జెలికత్తెయును కొండదేవతయు నగు కుసుమావాదిని యను సుందరిం జూచెను. ఒండొరులు గౌగలించుకొనిరి. అవ్వల భార్వతి యామెనుగూడ

పినాకిగృహద్వాగమున గావలియుంచి యన్యకాంత లెవ్వరేని యీ ప్రాంతమునకు వచ్చిన నా కెఱింగింపుమని నియోగించెను. పిమ్మట బుట్టింటికరిగి వల్కలముదాల్చి పంచాగ్నిమధ్యమ్మునను కంఠదఘ్నం బులగు నంబువులను నథశ్నయ్యలను నిరాహారయై తీవ్రతపంబు సేసె. ఆలోనన యంధకాసురుని కుమారుడాడియను వాడు బకాసురు సోదరుడు పితృవధానిమిత్తంబైన వైరమూని హరుని గెల్తునని తపమ్ము సేసి బ్రహ్మవలన స్వర్గరాజ్యమును నమరత్వమును బడసెను. వాడు దారింబోవుచు సర్పరూపము దాల్చి ద్వారమునన్నున్న వీరకుని వంచించి శివమందిరముం బ్రవేశించెను. అచ్చట భుజంగరూపముం బాసి పార్వతీరూపముం బూని యమ్మూఢుండు భూతేశుంజేరి కామవికారమ్మ్రం బ్రకటించె. శంకరుండును శంకించి వామపార్శ్వమ్మున పద్మలక్షణమ్మగు చిహ్నమ్మ్ గానక, యిది దానవమాయ యని గమనించి లోలోన హసించి రౌద్రాస్త్రప్రయుక్తమ్మగ నమ్మాయా మూర్తిని సంగమింప వాడు రోదనము సేయుచు నప్పుడ ప్రాణములు వాసె.

ఈవార్త ద్వారమున నన్నున్న వీరకుం డెఱుంగడు. కొండదేవత వాయుముఖమున నప్పుడే గిరిపుత్రి కది నివేదించెను. జగజ్జనని వీరకుడిది నివేదింపడయ్యెనని కినిసి 'ఓరీ! తల్లినగు నన్ను గాదని శంకరుని సన్నిధి కొక కామినిం బోనిచ్చితివి. కాన పరుషయు రూక్షయు మందయు హృదయములేనిదియు నొకరాయి నీకు తల్లి కాగల" దని శపించె. అప్పుడ గిరికన్య మోమునుండి క్రోధము సింహరూపమున వెలువడి దేవిపశ్చాత్తాపముచే విడువబడెను. ఆ సింహము భయంకరాస్యమై కేసరములు నిక్క తోక యెగయించుచు కోరలచేత భయంకరగుహాసదృశంబగు ముఖమ్ము తెఱచికొని నాలుక యల్లార్చుచు నెగసిన యీ పంచాననంబు వదనంబున జొరనెంచిన నాకాత్యాయనిభావంబు గ్రహించి విరించి సకలసంపత్పదంబగు తదాశ్రమపదంబునకు వచ్చిన శంభునికిం తనకుగలిగిన వివాదంబు శాంభవియు దెలుప నాలించి యీమెకు కనకనిభంబగు

వర్ణంబు గలుగుగాక యని సంభావించె. అప్పుడ యామె మేనినుండి నీలాంబుజనిభంబగు కాంతితో నొక స్త్రీ వెలువడె. అయ్యంగన ఘంటాహస్తయు త్రిలోచనయు నానాభరణభూషితయు పీతాంబర ధారిణియు నగు భయంకరమూర్తి యయ్యెను. చతురాననుండాయింతిం గని "ఈ పార్వతిశరీరసంపర్కంబుచేత నాయానతిచే నీ వుదయించితివి కావున గృతకృత్య వయ్యెదవుగాక ! దేవి యాగ్రహంబున జనించిన యీసింహము నీకు వాహనంబగు. నీకేతనంబున నీమృగరాజుండుగాక ! వింధ్యాచలంబున సురకార్యనిమిత్తంబుగ తారకాసురు సేనాపతులగు శుంభనిశుంభుల సంహరింపుము. మాయాశతసమావృతుండయి లక్షమంది యక్షులతో గూడిన పాంచాలుండను యక్షుని నీకు దోడిచ్చెద" నన కౌశికి యనంబరగుచు నాదేవత యచ్చటికి విచ్చేసె.

ఉమయును నట్లు సిద్ధసంకల్పయై మున్ను శంకరునిపై కోపించి యరిగినదానికిం బశ్చాత్తాపమును జెంది తనను దా నిందించికొనుచు గిరిశు నంతికమ్మునకుం జనియె. ద్వారమున జాగరూకుడై యున్న వీరకుండు హేమవేత్రంబుదాల్చి జడిపించుచు "ఎవరది ? ఆగుమాగుము. ఎచ్చటికి బోయెదవు ? ఇచ్చట నీకేమిపని ? దేవిరూపము ధరించి యొక్కరక్కసుడు ప్రభువును వంచింప నిందు జొచ్చివాడమ్మహాదేవు కంటంబడి చచ్చినాడు. నాడుమొదలు కాలగళుడు, "నాయన ! ఆడుదాని నెవ్వతెంగాని లోనికి విడువవలదు." అని సాదరముగ నా కానయిచ్చెను. కావున నీ వీగుమ్ముకడ నెన్నివే వేలేండ్లైన బడియుండుము. కాని నీ కిందు ప్రవేశమ్ము లభింపదు. మాయమ్మ పుత్రవత్సల పార్వతి రుద్రవల్లభ నగాధిరాజతనయ యొక్కతె యిందు ప్రవేశింపవలయును' అన విని గౌరి మనంబున "ఆవచ్చినది యబలకాదు. ప్రబలుండగు దైత్యుడు. వాయువునకైన వాడు పట్టుపడడు. కోపముచే నేనూరక వీరకు శపించితిని. కోపమూఢు లెట్టి యకార్యమయినం గావింతురు. కోపముచే గీర్తి నశించును. కోపము శాశ్వతైశ్వర్యమును హరించును. అక్కట! విపరీతార్థదృష్టుల కాప

దలు సులభంబులు" అని చింతించి శైలకుమారి వీరకునిం గని తల వాంచికొని 'నాయనా! నేను మాయమ్మను పొరబడకుము. శంకరు నర్ధాంగిని.హిమభూధరసార్వభౌము ననుంగుబిడ్డను.నాశరీర మిపుడున్న రూపుంబట్టి శంకింపకుము. బ్రహ్మ నాయెడ సంతసించి యీ గౌర వర్ణ మిచ్చినాడు. నిన్నూరక నేను శపించితిని, నాశాపము తిరుగదు. స్వర్గమోక్షదమ్మును బుణ్యంబునగు నర్బుదారణ్యమ్మున శిలాదుని వలన మనుష్యాకారమ్మగు శిలయందు నీకు జన్మంబు గలుగగలదు. అర్బుదాచల మనబడు నచట అచలేశ్వరలింగంబు గలదు. అది కాశీవిశ్వనాథులింగంబునకు దుల్యము. ప్రభాసతీర్థయాత్ర పదిమారు లొనరించిన పుణ్యమొక్కమారు అర్బుదాచలయాత్ర సేసినదాన గల్గును. అచట తపమ్మునేయు మానవులు మానవదేహధాతువులను వీడి చని మరలిరారు. అచ్చట జనించి నీ వచ్చటి శివదేవు నారాధించి నంది యను పేరొంది యిచటి కేతెంచి నాప్రతీహారి వయ్యెదవు. అనిన విని తనువు పులకింప వీరకుడు జననికి ప్రమొక్కి స్తుతించి "అమ్మా! నీ శాపమ్మనుగ్రహమ. అర్బుదాచలమున జన్మించుట విశేషించి యది మహీసాగరసంగమప్రాంత మగుటయు నేమిభాగ్యము! గిరికిని సముద్రమునకు నడుమనున్న యీ తీర్థము గోమాతకు పొదుగనదగియున్నది. అచటికేగి శివభక్తిచే పునరాగమనము నేసెద" అనెను. దేవియు నంత శశిమౌళిభవనమున ప్రవేశించెను. ఆమెం జూచి యుగ్రుండు అనార్యా (అపూజ్యురాలా యన్నమాట) యని నిందించెను. గౌరి స్మరవైరికి ప్రమొక్కి "అవును. మీరన్న దిది యసత్యముకాదు. కేవల ప్రకృతి జడమ. అది యనార్య యను నింద కర్హమే. పురుషానుగ్రహమునచే జీవులు సంసారసాగరవిమోచన మందుదురు. అన నానందించి ఇందుమౌళి "సుందరి! ఇప్పుడు నిజముగా నీవు సుందరివి. 'కల్యాణి! నీకిపుడు కుమారు ననుగ్రహించెద.' నని యనేకవర్ష సహస్రంబు లామెతో వినోదించి నద్వంద్వంబగు సప్తారాణద్వంద్వంబునకు కుమారుం డుదయించి త్రిభువనైక కుమారుండయ్యె. (కుమారావతారకథ లోగడ వ్రాయబడినది)

విశ్వామిత్ర భగవాను లాస్వామిని శరణంది యమ్మహాసేనుని నీ యష్టోత్తరశతనామంబుల స్తవం బొనరించె.

—: విశ్వామిత్రకృత కుమారస్తోత్రము :—

త్వం బ్రహ్మవాదీ త్వం బ్రహ్మ బ్రహ్మ బ్రాహ్మణవత్సలః
బ్రహ్మణ్యో బ్రహ్మదేవశ్చ బ్రహ్మదో బ్రహ్మసంగ్రహః
త్వం పరం పరమం తేజో మంగళానాంచ మంగళమ్
అప్రమేయగుణశ్చైవ మంత్రాణాం మంత్రగో భవాన్
త్వం సావిత్రీమయో దేవ సర్వతై్ర వాపరాజితః
మంత్ర శ్శర్వాత్మకో దేవః షడక్షరవతాం వరః
మాలీ మాలీ పతాకీచ జటీ ముండీ శిఖం డ్యపి
కుండలీ లాంగలీ బాలః కుమారః ప్రవరో వరః
గవాం పుత్ర స్సురారిఘ్న స్సంభవో భవభావనః
పినాకీ శత్రుహా శ్వేతో గూఢః స్కందః కరాగ్రణీః
ద్వాదశో భూర్భువో భావీ భువః పుత్రో నమస్కృతః
నాగరాజ స్సుధర్మాత్మా నాకపృష్ఠ స్సనాతనః
త్వం భర్తా సర్వభూతాత్మా త్వం త్రాతా త్వం సుఖావహః
శరదష్ట శ్శిఖి జేతా షడ్వక్త్రో భయనాశనః
హేమగరో్భ మహాగరో్భ జయశ్చ విజయేశ్వరః
త్వం కర్తా త్వం విధాతా చ నితో్య నిత్యారిమర్దనః
మహాసేనో మహాతేజా వీరసేనశ్చ భూపతిః
సిద్ధాసన స్సురాధ్యక్షో భీమసేనో నిరామయః
శౌరి ర్యదు ర్మహాతేజా వీర్యవా న్సత్యవిక్రమః
తేజోగరో్భఽసురరిపు స్సురమూర్తి సురోర్జితః
కృతజ్ఞో వరద స్సత్య శ్శరణ్య స్సాధువత్సలః
సువ్రతః సూర్యసంకాశో వహ్నిగర్భః కణోభవః

పిప్పలీ శీఘ్రగో రౌద్రీ గాంగేయో రిపుదారణః
కార్తికేయః ప్రభుః కుంతా నీలదంష్ట్రో మహామనాః
నిగ్రహో నిగ్రహాణాంచ నేతా త్వం సురనందనః
అవ్యయో హ్యమరః శ్రీమా నున్నతో హ్యగ్నిసంభవః
పిశాచరాజ సూనార్యాభ్యః శివాత్మా శివనందనః
అపారపారో దుర్జ్ఞేయ స్సర్వభూతహితే రతః
అగ్రాహ్యః కారణం కర్తా పరమేష్ఠీ పరంపదమ్
అచింత్య స్సర్వభూతాత్మా సర్వాత్మా త్వం సనాతనః
ఏవం స సర్వభూతానాం సంస్తుతః పరమేశ్వరః.

అని యిట్లు నుతింపబడి కుమారస్వామి యీ స్తవమ్ము సర్వ పాపహరము లక్ష్మ్యకరము భూతప్రేతరక్షఃపిశాచాది పీడానివారకము దుస్స్వప్ననాశకము- అని యనుగ్రహించి యమ్మునిచే జాతకర్మాది సంస్కార సంస్కృతుండయ్యెను.

అంతట కౌశికమునికి కుమారస్వామికి జాతకర్మాది సంస్కారములు యథావిధి నిర్వర్తింపజేసెను. అగ్ని యేతెంచి తనబిడ్డని జూచి మురిసి యాలింగనము సేసికొని, శక్తియను దివ్యాస్త్రము నొసంగెను. అదిగొని శ్వేతపర్వతశృంగము నెక్కి పదిదిశలు గనుగొనుచు ఘోర గర్జన మొనరించెను. మఱియు రక్షోనిలయమైన యాపర్వతమును శక్తిచే ఖండఖండముగా ఖండించెను. అందలి దానవులందఱు చూర్ణమై పోయిరి. సర్వభూతములు త్రాహి త్రాహి (రక్షింపు రక్షింపుము) యని యార్చినవి. ఆవార్త సురలు సురేశ్వరునికి విన్నవించిరి. అవ్వల సకలదిక్పాల సేనాపరివారమునకు నాయకుడై స్వామి తారకప్రముఖ దానవవర్గమును సంహరించెను. అయ్యెడ పుణ్యవాయువులు వీచెను. ప్రభాకరుడు సుప్రభుండయ్యె. అగ్నులు చక్కగా వెలింగెను. దిశలు ప్రసన్నము లయ్యెను. ముకుందుం డప్పుడు స్కందునిగని బాణాసురుని గురించి తెలుప శక్తిధరుండు విడిచిన శక్తి క్రౌంచపర్వతముం భేదించి యందున్న సర్వదానవసంఘమ్మును దహించి బాణుని సంహరించె.

ఇప్పటికి నాపర్వతశిఖరమున నాబిలమును గానిపించును. అందుం డియహంసలు క్రౌంచపక్షులును మానససరస్సున కేగుచుండును. విశ్వామంగళ మొనరించిన సర్వామంగళాతనయు గుమారు నింద్రో పేంద్రప్రముఖ బృందారక బృందము నుతించిరి, నతించిరి, నటించిరి. (అధ్యా 30, 31, 32 తారకాసురయుద్ధము-తద్వధయు వర్ణితములు.)

(అధ్యా. 33) కుమారప్రతిష్ఠిత ప్రతిజ్ఞేశ్వర- - శక్తీచ్ఛేశ్వర- లింగమాహాత్మ్యము.

నారదుండు నరున కిట్లనియె. గిరిరూపమగు నా క్రౌంచము విరిగిపడి గుణవంతురాలిం గుణవంతుడు గొగలించుకొన్న ట్లవని నాలింగనమొనరించి నంతట నమరులు వెఱగంది జయగానములుసేసి కుమారు నభినందించిరి. కొంద ఱి య్యుగ్రమూర్తిని సమీపింపలేరైరి. వారి వినుతులాలించి బుద్ధిశాలియగు నిలింపసేనాని మనసునం దిగులు పడి దూరపిల్లుచు 'సురలార! పాతకిగు నన్నుజూచి శోకింపవలసిన దానికి మారుగా నిట్లు గొనియాడుచున్నా రేమి? ఈ క్రౌంచగిరి రుద్రాంశ మున బుట్టినవాడు. వీనికి ద్రోహముసేయుట రుద్రునికి ద్రోహము సేయుటయే. స్వాయంభువమనువు పాడిన శ్లోకమును మీరు విన లేదా? దాని భావమిది. "వీరుడగు పురుషుని సంహరించినవాడు గోసహస్రదానము చేసెనేని పాపవిముక్తు డగును. కావున నెట్టిన వీరుని సంహరించుట తగదు. పాపిని జంపిన పాపములేదు. నిజమే కాని యీ గిరి శివభక్తుడనుమాట తలపునకు వచ్చి ఖేదమొందెద. నాకు ప్రాయశ్చిత్త మేదేని వినిపింపు డన వాసుదేవుండు సకలలోక గురుండు కావున దేవతలందఱిలో నిట్లనియె. శివకుమార! శ్రుతియు స్మృతియు నితిహాసపురాణములు ప్రమాణమగునేని దుష్టసంహారమున నెట్టిదోషములేదు. తన ప్రాణములను బరప్రాణములచే నెవ్వడు నిర్ద యుడై పోషించుకొనునో వానిని వధించుట శ్రేయస్కరము. వధింపని వాని కథోగతి. అన్నము తినుచున్నవాని కడుపుగొట్టుట భర్తకు

భార్య యపచారము చేయుట, గురువునెడల శిష్యుడుగాని యజ్ఞకర్త గాని దొంగవృత్తితో వర్తించుట, రాజు పాపముసేయుట అను వాని వలన గలిగినంతపాపము సమర్థుడైయుండి పాపిని శిక్షింపక చూచి యూరకుండువానికి గల్గును. దుష్టశిక్షణముచేయని పరిపాలకుని గని జనము సహింపరు. అట్లైన వారికిక దిక్కేది? దుష్టశిక్షకు డగు రాజు లేనిచో యజ్ఞములు వేదములు మొదలగు విశ్వోద్ధారకము లగునవి యెట్లు ప్రవర్తించును? కావున నీవిపుడు పుణ్యమందితివికాని పాప మును గాదు. కాదేని రుద్రభక్తులందు నీకెక్కువ గౌరవమందువేని దానికి బశ్చాత్తాపమే ప్రాయశ్చిత్తము. రుద్రు నారాధించుటయు నంచు జేరినదే. బ్రహ్మాండ మకాండక్షయమ్మైన కున్ముఖమ్మైనపుడు హాలాహలమును గుత్తుకధరించిన పరమకరుణామృతవిగ్రహమ్మగు శంకరునిమించినవా డింకెవ్వడు? ఆకస మ్మొరసిన యమరగంగ బిందురూపమై యెవ్వని శిరమ్మ్ను నలంకరించె నట్టి గంగాధరునికంటె మును లెవ్వరు? యజ్ఞాదులు నేని యర్చనములేక వ్యర్థములో యిందు లకు నక్షుండు ప్రత్యక్షదృష్టాంత మయ్యెనో యయ్యష్టమూర్తికంటె శ్రేష్ఠం డెవ్వడు?

అరదమునీ, సారథియు నవ్విధి, నేనునునమ్మ్ను, విల్లు మం
దరగిరి సూర్యచంద్రులును దద్రథచక్రము, లట్టిదానఁ దై
పురహరణోత్సవమ్మ్ననను బూనియొనర్చె హరుం డపార స
త్కరుణరసాబ్ధి శంకరుని కన్న నొరుల్ కలరే శివంకరుల్.

అట్టి దేవదేవునియోగమార్గమున గొంద అర్చింతురు. ఆ శూన్యలక్ష్యోపాసనము శ్రమసాధ్యము. చరాచరజగమ్ములు లీన మ్మగు లింగనామక ప్రతీకోపాసన మిం దభిషేకము సేయుటవలన బ్రహ్మాది తృణపర్యంతమగు జగమంతయు తర్పితమ్మగును. అచట నివేదించినదాన ద్రిలోకసంతర్పణము సేసినట్లు. లింగమునందేది సేసిన నది భువనత్రయమునకు జేసినదియ. అగ్ని సర్వదేవతలకుం బోలె సర్వలోకములకు శివలింగము ముఖము! కావున కార్తికేయా! నీవు లింగప్రతిష్ఠ కావింపుము. ఇందులకు సాక్షి యిట స్వయమ్మ్నగ

మహేశ్వరుడే. అని విష్ణు వనినంతట నంతట సాధువాదము ప్రవర్తిల్లె. అనంగవైరియు నాత్మజు నాలింగన మొనరించి 'తండ్రి! నాభక్తుల యెడల నీవు చూపువాత్సల్యముకంటెను నీయెడల నా కపరిమిత వాత్సల్య మొదవినది. జగద్గురుండు భగవంతుండు వాసుదేవుం డిపు డేది యానతిచ్చె నది యట్టిద. అన్యథా కానేరదు. నేనే హరి. హరియే నేను. రెండుదీపముల కెట్లు భేదములేదో యట్లే మాయిద్దరికి భేదము లేదు. అతనిని ద్వేషించినవాడు నన్ను ద్వేషించినట్లే. అతని ననుగమించినవాడు నన్ననుగమించినట్లే. స్కంద! నాభక్తుడే యీ జ్ఞానము వడయును. అనవిని నేనాని, 'శంకర! మున్ను తారకవధసమయంబున గగనవాణి యిట్లే నాకు వినిపించినది. అని తారకవధ నా మొదటి ప్రతిజ్ఞ. శక్తి బయలువెడలి యయ్యసురను నిస్సత్త్వునిం జేయవలయు ననుట రెండవది ఎక్కడ వాడు సంహరింపబడెనో యక్కడ శాంతికియ చేయవలె ననునది మూడవది ఈ మూడింటికి ననువుగ మూడులింగములను విశ్వకర్మచే నిర్మింపజేసి కుమార స్వామి మూడుతావులందును ప్రతిష్ఠించెను. మొదట పశ్చిమదిశ 'ప్రతిజ్ఞేశ్వరము' అను లింగమును నిల్పెను. అక్కడ బహుళాష్టమి నాడు స్నానముసేసి యుపవసించి పూజించి జాగరముసేసినచో బరుషములాడిన పాపము పోవును. వహ్నికోణమున (ఆగ్నేయ దిశ యందన్నమాట) శక్తి బయలుదేరిన సరస్సుదరి "కపాలేశ్వరము" అనులింగము ప్రతిష్ఠింపబడినది. అచటి దేవి 'కాపాలికేశ్వరి' యనం బడును. ఉత్తరదిశ "శక్తిచ్ఛిద్రము" అనంబడును. అక్కడ సర్వపాపహరయగు పాతాళగంగ యున్నది. స్కందుం డచట స్నాన మాచరించి వజ్రాంగతనయుడు కాశ్యపేయుడు రుద్రభక్తుడు నగు తారకునికి ప్రీతిగ దిలతర్పణమును "అక్షయ్యోదక మస్తు" అని వదలెను. అప్పుడు హరుండు స్కందునితో "కృష్ణచతుర్దశినాడు మధుమాసమున స్నానముచేసి యుపవసించునేని తేజోవధ నిమిత్త మైన పాపమునుండి విముక్తుడగును (తేజోవధమనగా ప్రతాపశీలు రగు శూరుల సంహరించుట) ఈశక్తిచ్ఛిద్రతీర్థమున నీచెప్పిన కృష్ణా ష్టమితో సోమవారము శివయోగము తైతిలమనుకరణమునను నాయుం

గలిసినచో నానాడు రుద్రపారాయణము సేసినవాడు సశరీర రుద్రలోక మందును." అని యానతిచ్చిన త్రిలోచను వచనంబులకు స్కంద స్వామి ప్రీతుండయ్యె. దేవతలు ముదితులై సాధువాదంబు సేసిరి.

(అధ్యా 32) బ్రహ్మ తృతీయమ్మగు లింగమ్మును గుమా రేశ్వరలింగ మన్మను పేర మహీసాగరసంగమతీర్థమ్మున బ్రతిష్ఠింప జేసెను. గుప్తక్షేత్రమనియు వానికి నామాంతరము. గుహుండక్కడ గిరిజావల్లభు వినుతించి యనుగ్రహపాత్రుండయ్యె. శాంకరియు నచట నధివసించి భక్తానుగ్రహముఁ జేయుదునని కుమారుని లాలించె.

(అధ్యా. 33) సురలు కుమారుంగని 'స్వామీ! నీ విజయ చిహ్నంబుగ నొక స్తంభము నిందు బ్రతిష్ఠింపవలయునని యర్థించిరి. అట్లనే స్తంభేశ్వరమను నాతీర్థమ్మున స్తంభమ్మ 'స్వామిచే ప్రతిష్ఠిత మైనది. శివుండును గుమారునియెడ బ్రసన్నుడై సప్తమ వాయుస్కం ధంబున నివసింపుమని యానతిచ్చి తా నా స్తంభతీర్థమ్మ్ను నధివసించె. బర్బరీతీర్థ ప్రసంగవశంబున భూగోళస్వరూపమును దేవర్షి వినిపించెను. (చూ. అధ్యా. 36. భూగోళస్వరూపవర్ణనము. చూ.) అధ్యా. 32. ఇందు సందర్భవశమున జ్యోతిశ్శాస్త్ర విషయ మిట్లున్నది.

లంక మొదలగుదానికి వ్యక్తదేశ మనిపేరు. దానికి దక్షిణ మున నున్న ప్రదేశము భూర్లోకము. దానికుత్తరమున భువర్లోకము మేరువు స్వర్లోకము. ఆమీద ఆకాశమున మహర్లోకము. దానిమీద జనలోకము. ఆమీద తపోలోకము. ఆపైన సత్యలోకము' అని యున్నవి.

భూమికి లక్షయోజనములలో రవిలోక మున్నది. రవిరథము తొమ్మిదివేల యోజనముల వైశాల్యముగలది. దాని యీషాదండము (పోలుగర్ర) పదునెన్మిదివేల యోజనముల పొడవుగలది. సూర్యమండ లమునుండి లక్షయోజనములలో జంద్రమండల మున్నది. అతనిది త్రిచక్రమగు రథము. గుఱ్ఱములు మొల్లమొగ్గలవలె తెల్లనివి.

చంద్రునుండి నూరువేల యోజనములలో నక్షత్రమండలము గలదు. దానికి మీద రెండులక్షల యోజనములలో బుధమండల మున్నది. అతని రథము వాయువు అగ్నియను ద్రవ్యములచే నేర్పడినది. వానివి యెనిమిది వాహనములు పిశంగవర్ణములు. వానికి రెండులక్షలలో శుక్రుండు గలడు. అతని కెనిమిది గుఱ్ఱములు భూసంభవములు కల రథము గలదు. వానికి రెండు లక్షలలో బృహస్పతి. పాండురవర్ణంబు లగు నెనిమిది హయమ్ములుగల కాంచనరథ మత డధిష్ఠించును. శని యాతనికి రెండులక్షలలో గలడు. వాని రథాశ్వము లాకాశ సంభవము లెనిమిది. శబలవర్ణము గలవి. వానికి లక్షమీద సప్తర్షి మండలమున్నది. సూర్యునికి గ్రిందుగా రాహు వెనిమిది గుఱ్ఱముల రథమెక్కి యున్నాడు. వాని వాహనములు తుమ్మెదలరంగుగలవి. సప్తర్షిమండలమునకు లక్షలో ధ్రువు డున్నాడు. (కుజునికి రెండు లక్షలయోజనములలో బృహస్పతి గలడని యున్నదికానికుజునియునికిం గూర్చి మూలములో శ్లోకము లోపించియున్నది) ధ్రువుడు శింశుమార చక్రమునొక్క తోకయం దున్నాడు. అతడు వాసుదేవస్వరూపు డందురు. ఈ ధ్రువాంతగ్రహమండలమంతయు వాయుపాశములచే గట్టబడియున్నది. సూర్యమండలప్రమాణము తొమ్మిదివేల యోజనములు. దానికి రెండురెట్లు చంద్రమండలము. ఆ యిరువురకు దుల్యుడై రాహువు వారికి గ్రిందుగా నడచుచుండును. అతడు భూమి యొక్కనీడ నుద్ధరించుకొని మండలాకారముగ వర్తించును. చంద్రు నిలో బదునాఱవభాగము శుక్రుడు. శుక్రునిలో నాల్గవవంతు తక్కు వగా బృహస్పతి. అతనికి నాల్గవవంతు తక్కువగా శని కేతువు బుధు డును. భూలోకము పాదగమ్యము. భూమికి సూర్యునికినడుమ భువ ర్లోకము. ధ్రువునికి సూర్యునికినడుమ బదునాల్గు నియుతముల యోజ నముల యంతరము స్వర్లోకము. ధ్రువునికి మీద కోటియోజనములలో మహర్లోకము. రెండుకోట్లలో జనలోకము. అక్కడనే చతుస్సనులు (అనగా సనక సనందన సనాతన సనత్కుమారులు) గలరు. నాల్గుకో ట్లలో తపోలోకము. అక్కడ వైరాజులను దేవతలు దప్పికలేనివారై యుందురు. తపోలోకమునుండి యాఱుకోట్లలో సత్యలోకము. అపున

ర్మారకులను మహానుభావుల కది స్థానము. ఆ మీద పదునెనిమిదికోట్ల యెనుబదివైదులక్షల యోజనములలో నిరుపమ శుభస్థాన మొకండు రాజిల్లుచున్నది. భూర్భువస్వర్లోకములను నీ మూడింటికిని కృతకమని పేరు. జన తపస్సత్యలోకములు మూడును "అకృతకము" అన బడును. కృతకాకృతక మధ్యస్థమైనది మహర్లోకము. అది కల్పాంత మున శూన్యమగునుగాని సర్వాత్మనా నశింపదు. ఇవి సప్తపుణ్యలో కములు. ఇవి వేదవిహితకర్మానుష్ఠానజన్యములు. బ్రహ్మాండ శిరస్సున గంగానది యున్నది. అక్కడనుంచి మేరువునకు దిగి భూమిని బాతాళ మును బ్రవేశించి యది పవిత్రము చేయుచున్నది.

—: సప్తవాయుస్కంధములు :—

భూమినిడాటి మేఘముల గదల్చుచు మేఘమండలముదాక వీచువాయువు ప్రవహము. (మేఘముల "ప్రవహాత్రి"- ప్రవహింప జేయునది యని వ్యుత్పత్తి) భూమజములు ఊష్మజములు నగు మేఘ ములు సముద్రోదకముతో నిండవు. అవి నీలాంగములు. అవే వర్షిష్ఠములు. రెండది "ఆవహము" అది సూర్యమండల నిబద్ధమై యున్నది. దాని పట్టుతోనే సూర్యమండలము తిరుగుచున్నది. మూడవది "ఉద్వహము" అది చంద్రస్కంధమున నున్నది. నాల్గవది "సంవహము" నక్షత్రమండలమం దున్నది. ఐదవది వివహము. ఇది గ్రహచక్రమున కాధారమై ప్రేరిపుచున్నది. "పరివహము" ధ్రువునివంక వాయు అవుచే సప్తర్షిమండలమం దున్నది. ధ్రువమండల పుచే సప్తర్షిమండలము తిరుగును. "పరావహము" ధ్రువమండల మం దున్నది. అది యేడవది. దానిచే ధ్రువమండలము నిలుకడ పొందుచున్నది. (జ్యోతిశ్శాస్త్రమున మొదటిది ఆవహమని తెల్పబడి నది. ఈ పురాణములో మొదటిది ప్రవహమని యున్నది.) ఈ వాయువుచే దితిగర్భమున నింద్రునిచే ఛేదింపబడినవిగా సప్త సప్త సంఖ్యాకములయి (నలుబది తొమ్మిదియయి) పురాణముల వర్ణింప బడినవి. ఆ కథ సర్వపురాణ ప్రసిద్ధము)

(అధ్యా. 37. లో పాతాళవర్ణనము కలదు.)

—• బర్క–రీ తీర్థ చరిత్ర •—

ఋషభుని కుమారుడు భరతుడు. ఋషభునివలననే లోకము లను మోహపెట్టు పాషండవాదములు ప్రబలినవి. వానికుమారుడు శతశృంగుడు. వాని కెనమండుగురు కుమారులును నొక కన్యయుం గలిగిరి. ఆ బాలిక బర్క–రీముఖము (మేకముఖము) గల దయ్యెను. దానికి గారణ మేమన ముందటిజన్మమున నామె మేక జన్మమె త్తెను. ఆ మేక యొకవలలో దగులుకొని నిధివశమున నందు దల తెగిపోగా నక్క–డనే చనిపోయెను. అది మహాసాగరతీర్థ మగుటచే దత్ప్రభావమువలన నామె శతశృంగన్యపునికనుంగుబిడ్డయైజన్మించెను. కాని యామె ముఖముమాత్రము మేకముఖ మట్లనే యుండెను. మిగి లిన శరీరము జగన్మోహనమయి యుండెను. దానికి దలిదండ్రులు, ప్రజలు మిగుల ఖిన్నులయిరి. ఆమె వయసువచ్చిన తరువాత నొకనా డద్దమున దనమోము చూచుకొని యాశ్చర్యపడి మున్ను దాను సేవించిన తీర్థమహిమచే గల్గిన పూర్వజన్మస్మృతిచే దలిదండ్రుల నోదార్చి స్తంభతీర్థమున కేగి దానములు నేసి యటమున్ను బూదలో పడియున్న తన శిరస్సును వెదకితెచ్చి యస్థిమాత్రావశేషముగానున్న దానిని దహించి సంగమతీర్థమునం దస్థిమజ్జనము గావించినంతనే తత్ప్రభావమున నప్పుడ పూర్ణ చంద్రబింబమ్మునోలు ముఖముం బడసెను. సురాసుర నరకిన్నరు లా మోమునందమునకు మోహించిరి. ఆ బాల యటనే తపమాచరించి నిరంతర సన్నిధానము వరమ్ముగా బడసెను. అ చ్చ ట నే శివలింగప్రతిష్ఠయుం గావించెను. స్వామి యట బర్క–రేశ్వరుం డనుపేర రాజిల్లె. స్వస్తికుడను నాగేంద్రు డా బాలికం జూడ నేతెంచెను. వానిరాకచే భూమి మీది కుత్తీ ప్తం బయ్యె. అచ్చటనే యొకకూప మేర్పడినది. దానికి 'స్వస్తికము' అను పేరిందుచే గల్గెను. అందు గంగాతీర్థము నుంపబడినది. అది సర్వపాప హరము సర్వఫలప్రదమని శివు డనుగ్రహించెను. కార్తిక కృష్ణ చతు ర్దశియం దీ స్వామి నర్చించిన ననంతఫలదము. ఆ బర్క–రీకన్యయే భారతభూమి నవఖండవిభాగమునేసి యనంతగ్రామముల నన్నలకిచ్చె తా నచ్చటనే శివారాధన నిరతయయ్యె. పార్వతి యామెకుం దర్శన

మిం దందితిని గంగామృతమ్మట్లు నాయింద్రియమ్ములు ప్రసన్నమ్ము లయ్యెను. భూతదయ నన్ను వరించినది. ఏకైకమగు పరమ ధర్మము నా కవగతమైనది. ఇదియిదియని పెక్కు-తీర్థనుల నటమ టించువానికి ముక్తిరాదు. అని యంగుష్ఠమున నిల్చి మంత్రపురశ్చ రణ సేసెను. తోయబిందుమాత్ర స్వీకారమ్ము నియమముసేసి యట్లు జపించు నతనిదరి కొకడు జలపూర్ణకుంభంబు గొనివచ్చి నీ నియమమ్ము పూర్ణమయ్యెను. ఈయుదకమ్ము గొని నాశ్రమ సఫలమ్ము సేయుమని వేడుకొనెను. అంత కాలభీతి నీకులశీలాదులేవి? తెలిసికొని నీవిచ్చిన నీరము గ్రహింతుననియె. అతడును నాతల్లి దండ్రుల నెఱుంగను. పోయినారో యున్నారో తెలియదు. ఎప్పుడును సోహమ్ సః=అతడు అహం=నేను అనిమాత్రము చూచుచుంటిని. ఆచారధర్మములతో నాకు బనిలేదు. నేనేమియు చేయుటలేదు. అన కాలభీతి యట్లైన నీ నీరు నేను దీసికొనను. నాగురువు నాకు బల్కిన శ్రుతివచన మిట్లున్నది. ఎవ్వనికులము తెలియదో బీజశుద్ధి యెవ్వనికుండదో వానియన్నము తిన్నను నీరు త్రాగినను సాధువు చెడిపోవును. రుద్ర నెఱుంగక రుద్రభక్తుండుగాకయుండువాని యన్నోదకము లారగించినవాడు పాపి. అనవిని యాపురుషుండు నీ వపస్కారివి. బడుడట్లున్నావు. నిన్ను జూచిన నవ్వు వచ్చుచున్నది. సర్వభూతములందు శివుడున్నాడు. తనకు నితరుని కంతరముచేయు భేదదృష్టికలవానిని మృత్యువు బెదరించును. అదిగాక మంచినీటిలో నశుచిత్వ మేమిచెప్పుము. మట్టికుండ యిది. నిప్పుచే గాలినదికూడ. నీట నింపబడినది. ఇట్టిదానిలో నశుచిత్వప్రసక్తి యెక్కడిది? నాసంసర్గమువల్ల నిది యంటువడినదని యనుమానింతువా? నే నీనేలమీద నిలబడియున్నాను. దీనిమీదనే నీవు నున్నావు. కాని యాకాశమున నెగిరిపోవుట లేదుగదా! ఈరీతి విమర్శింపగా నీమాట ముగ్ధభాషణ మట్లున్నది. అన గాలభీతి యిట్లనియె. అన్నిభూతము లందు శివుండే యున్నాడని చెప్పినచో నట్టివారు మన్ను ఎమ్మ్నెలు నేల తినరు? (అనగా మన్ను మొదలయినవి గూడా యీశ్వర రూపములే యను సమత్వదృష్టి లోకవ్యవహారమున లేదేమని

ప్రశ్న) పరమేశ్వరుడు చిత్తశుద్ధికొఱ కేర్పరచిన స్థితి యిట్టిద. ఫలరూపమయిన ప్రయోజనము చూపి ఆమర్యాద సంరక్షింపబడు చుండును. ధాత మున్ను రూపాత్మకమైన యాజగమ్మును సృజించెను. త్రాటిచే గోవట్లు రూపప్రపంచము నామప్రపంచముచే సంఘటింప బడియున్నది. ధ్వని వర్ణము పదము వాక్యము నని నామప్రపంచము నాల్గు విధములు. ధ్వని నాదమయము. వర్ణము లకారాదులు. పదము శ-వ అనునిట్టివి. 'శివ' యనునది వాక్యము. ఆవాక్యము మూడు విధము లని వేదము చెప్పుచున్నది. శ్రుతి ప్రభుసంమితము. ఇతిహాసపురాణాదులు సుహృత్సమ్మతములు, కావ్యాలాపాదికము కాంతాసమ్మతము. ఇందు ప్రభుసమ్మతము బాహ్యాభ్యంతరములు రెండింటను శుచియైనది. సుహృద్వాక్యము నట్టిదే. అది సర్వథా పాలనీయము. సప్తర్షిప్రముఖులగు కాశ్యప్రణులు వేదేతిహాసపురాణములను సంరక్షించినారన్న వారు త్రేత్రాయనివారా? వేదాంతవచనములం బట్టి యూర్ధ్వలోకగాములను సాత్త్వికులని మధ్యలోకగాములు రాజసులని తామసు లధోగతి లని తెలియుచున్నది. ఈసత్త్వాదిగుణపరిగణనము జీవుల కాహార నిమిత్తముగా గల్గుచున్నది. సర్వభూతములందు శివుడు గల డను మాటపై మా కసూయలేదు. అది నిక్కము. శివుడట్లునాడు. కాని ఒక్కయుపమానము వినుము. స్వర్ణభూషణములు పెక్కులున్నవి కాని కొన్ని శుద్ధరూపములు కొన్ని హీనరూపములు గలవు. అన్నిం టను బంగారమున్నది. అట్లే శివుడు నునాడు. తక్కువ వన్నెగల బంగారము పుటముబెట్టి శోధించిన మేలిమివన్నె బంగారమగును. అట్లే శోధితమైన యాశరీరమును శుద్ధమై స్వర్గమున కేగును. కావున హీనునినుండి యేవస్తువును గాని తీసికొనరాదు. ఆహారవిహారముల పట్లను నీనియమము సర్వథా పాలింపదగియుండును. కావున నివిచ్ఛ నీరంటనైన నంటను. మంచిది కానిమ్ము చెడ్డది కానిమ్ము మాకు శ్రుతియే ప్రమాణము. అవవిని యాపురుషుండు కుడిబాలుచేతులు కిందరాచి చెయిక ట్టుంటచేసెను. అందు బలమును రప్పించెను. అది పొంగిపొరలిపోవుచుండగా కాలిచేత నొక చక్రాకారముగ గుంట

చేయగా నది పెద్ద సరస్సయ్యెను. ఆయద్భుతమునకు బ్రాహ్మణు డాశ్చర్యపడడయ్యెను. భూతప్రేతాదుల నుపాసించు తుచ్ఛమంత్ర జాలికులం దీలాటివింత లుండును. దానికి వెఱగుపడి సనాతన వేద మార్గమును విడువరాదు. అన నన్నరుడు వెండియు 'బ్రాహ్మణా! నీ వతి మూర్ఖుడవట్లున్నావు. పైన పర్జ్ఞావాదములు సేయుచున్నావు. నీ వీ శ్లోకార్థము వినలేదా! నూయి యొకరిది, చేదయొకరిది, తాగ్ర డొకరిది. ఇంకెవరో స్నానము సేయుదురు, తాగుదురు. మొత్త మీయందఱును ఫలమున సమభాగులే. అట్టితఱి నా నీరు పద్దు వద్దందు వేల? అన ఘటాదులు నిమిత్తముగా నీసుకృతమున్న సమభాగ మెట్లు వచ్చెనని మఱలమఱల విమర్శించి యూవిపుర్ డొక నిశ్చయ మునకు రాలేకపోయెను. బహుజనము లిచ్చిన దర్వ్యముయొక్క తరతమ భేదముం బట్టి తరతమఫలము రావలసియుండునే యనియు శుచియై శివధ్యాననిరతుడై యీజలము దాగినను దాగివకున్నను ఫలమొక్కటే యనియు నిట్లు వితర్కించి ఓయీ! నీవన్నది సత్యమే. కాని కుండనీరుపోసి గుంట నింపితివి. ఇది ప్రత్యక్షముగా జూచి నావంటివాడీ నీరెట్లు త్రాగగలడు? చెప్పుమనెను. ఈవిధమగు నాతని దృఢనిశ్చయమును గని యాపురుషుండు నవ్వి యంతర్ధాన మందెను. కాలభీతియు నీకథ యేమోయని యాశ్చర్యపడుచుండగనే యచటగుంటనుండి యొకలింగము దశదిశల వెలిగించుచు ప్రాదుర్భవిం చెను; ఆలింగావిర్భావసమయమున నప్సరసలు నాట్యము సేసిరి. గంధర్వులుపాడిరి. పారిజాత కుసుమవర్షము గురిసెను. దేవమునులు జయజయనినాదములు సేసిరి. కాలభీతి ప్రణతుండై స్తుతించెను.

కాలుఁడు పాపకోటులకుఁ గాలుఁడు సంసృతి కౌర! కాలుఁ డా
కాలపథంబు పాలిటికి గాలగళుండు కలాకలుఁ మహా
కాలుఁ గలావికారి బలకారిఁ ద్రియంబకు నిఁ భజింతు నీ
మ్రోలన ప్రాలెదఁ సకలభూతములఁ నినుగాఁదలంచెదన్.

అని యిట్లు పెక్కువిధంబుల వినుతుండై లింగము వెలువడి ముల్లోకములును నిజతేజంబున వెలిగించుచు ప్రత్యక్షమై నీవీతీర్థమున

జేసిన యారాధనకు దృప్తుండనైతి. నేనే యిపుడు నరాకృతిందాల్చి వచ్చితి నీతో జర్చించితి. నీవంటివారు ధర్మమార్గమును సంరక్షించు చున్నందులకు మెచ్చితి. సప్తమంత్ర రహస్యార్థమైన్ని నీ స్తవముచే సప్తమంత్రఫలము లభింపగలదు. వరముకోరుమన గాలభీతి 'ధన్యుండ నైతి నీతోషణంబున సర్వధర్మములు సఫలంబులైనవి. ఈలింగము నారాధించినవారి కక్షయఫలమ్ము ననుగ్రహింపుము. ఆకాశమున డాక కాలింగమ్మును పాతాళమున హాటకేశ్వరము భూపృష్ఠమున స్వాయం భువలింగమ్మ్ని ననువాని కీలింగంబు తుల్యంబగుగాక ! యనిన నట్లు శివుం డనుగ్రహించి కరంధముడను రాజర్షి యచిరకాలమున నిటకు రాగలడు. అతనికి సర్వధర్మములు తెలిపి నాలోకమునకు రమ్ము ! అని శంకరుం డంతర్ధానమందెను. అవ్వల గరంధము డేతెంచి ధర్మ ప్రశ్నమ్ములడుగ కాలభీతి మహాకాలుండనుపేక నాతని సంశయము లన్నిటి నివారించెను.

—। మహాకాలుడు కరంధమునికి ధర్మములు నెప్పుట ।—

పితరులకు దీర్థములందు దర్పణము నేయుదురుగదా. నీటిలో నీరు గలియునేకాని యది పిత్రదేవతల కందుటయు నారు తృప్తి లగుటయు నెట్లు? పిండప్రదానాదులు నింతియే. మన మిడిన యన్నా దులను బిత్రదేవతలు భుజింతు రనుమాట కుదురదు. స్వప్నప్రాయ మైన యీపిత్రదేవతాప్రసక్తినిగూర్చి నామనస్సు మిగుల మోహము నెందుచున్న దన మహాకాలుం డిట్లనియె.

దేవతలకు బితరులకు హవ్యకవ్యము లందుటకు కారణము గలదు. దూరమ గా జెప్పిన మంత్రము, దూరమున జేసిన పూజయు దూరస్తుతియు భూతభవిష్యద్వర్తమానమగు సర్వమును వా రెఱుం గుదురు. దానిని బొందుదురుగూడ. పంచతన్మాత్రలు (శబ్దస్పర్శ రూపరసగంధములు) మనోబుద్ధ్యహంకారములు జడప్రకృతియు నగు నవత్త్వమయ మీశరీరము. ఇందు పురుషుడు (జీవుడు) దశముడు.

కావున గంధముచేతను శబ్దాదితత్త్వములచేతను పితృాదులు తృప్తి లగుదురు. అందును శుచియయినవానిం జూచి మిక్కిలి తృప్తిచెందెదరు. పశువులకు దృణమును నరుల కన్నము నట్లు దేవయోనుల కన్నసారమే భోజనము. సర్వభావములయొక్కయు (పదార్థము లన్నమాట) శక్తు లచింత్యములు. జ్ఞానగోచరములు. కాన పితృదేవాదులు పదార్థతత్త్వమును గ్రహింతురుకాని యాపదార్థమిక్కడనే మిగిలియుండును. అన గరంధముం డిట్లనియె. పితరులకు శ్రాద్ధము పెట్టబడుచున్నది. వారు స్వకర్మవశమున స్వర్గమునకో నరకమునకో పోయిన వా రీ శ్రాద్ధాన్నము నెట్లనుభవింతురు? కర్మబద్ధులయి స్వర్గనరకాదుల ననుభవించు వా రింకొకరికి ఆయున్నును సంతానమును ధనమును విద్యను స్వర్గమోక్షములను సుఖములను నెట్లీయ సమర్థులయ్యెదరు? అన మహాకాలుం డిట్లనియె. రాజాగ్రణీ! పితరులు స్వకర్మవశు లన్నమాట సత్యము, దేవాసురయక్షాదులలో మూర్తిమంతులు నమూర్తులు నయి చతుర్వర్ణములవారియొక్కయు దేవత లేడు వర్గములుగా నుందురు. వారు సర్వవాంఛల నీయగలరు. అట్లే పితృగణములు నుప్పదియొక్కటియు ప్రబలులు. ఇచ్చట బెట్టిన శ్రాద్ధము వారిని దృప్తిపఱచును. వారు తృప్తులయి జీవుల పితృపితామహప్రపితామహులే యేలోకములం దేయే జన్మములం దున్నను వారివారి కచ్చటచ్చటనే తృప్తిగల్గించుచుందురు. ఇవ్విధమున నిచటి శ్రాద్ధ మక్కడివారి కందును. అన రాజిట్లనియె. భూతముల కెట్లు పేరుపేర యీయబడ నట్లే దేవపితృదేవతలకు మాత్రము సమిష్టిగా నీయబడక ఇది పితరులకు, ఇది దేవతలకు, ఇది విప్రులకు, ఇది యగ్నికి నని యీవిధముగా శ్రాద్ధవిస్తరము చేయు టెందులకు? అది మనఃకాయక్లేశము కాదా? యన మహాకాలుండు "ప్రతిపత్తి యెల్లెడ నుచితము. అది లేకుండ వా రందుకొనరు. (ప్రతిపత్తి యనగా నామగోత్రాదులను జెప్పి పితృదేవతాదుల నాహ్వానించుట) వాకిటనున్న కుక్క బలిని గ్రహించి తిన్నట్లు గృహాయజమాని యందుకొని తినడుగదా! భూతముల ట్లే దేవతలును సనాహూతముగ శ్రాద్ధముల గ్రహిం

పరు? అశ్రద్ధగా నిచ్చినహవ్యమును శుచిగా ప్రీతితో నమృతిం పరు. మంత్రహీనమైనదియు గ్రహింపరు. శ్రుతి యిట్లర్థమునే చెప్పినది. మంత్రములు దైవతములు. సమంత్రకముగా జేసిన నది సదైవతముగా జేసినట్లు. సమంతక్రముగా నిచ్చిన సదైవముగా నిచ్చినట్లు. సమంత్రముగా గ్రహించిన సదైవముగా గ్రహించినట్లు. కావున నమంత్రకమయిన దానిని గ్రహింపరాదు. అమంత్రకముగా నివ్వనురాదు. కావున వైదికములు పౌరాణికము లయిన మంత్రములతో నీయవలెను. ఇతరవిధముగా నందికొనరు. తిరిగి భూతముల కది ఫలరూపమున కాదుగూడ. దర్భలు నువ్వులు నక్షతలు అను వానితో గూర్చి యిచ్చెద రదియెందులకు? అని రాజసుగ మహా కాలుండు మునుపు పుడమింజేసిన దానములను రాక్షసులు బలాత్కారముగ లాగుకొనుచుండిరి. అత్తఱి దేవతలు పితరులు బ్రహ్మకు జెప్పి కొనగా రక్షణకొఱ కాయన పితరులకు దిలలను దేవతల కక్షతలను ఉభయులకు దర్భలను నీరును రక్షకములుగా ననుగ్రహించెను. ఇవి లేక యిచ్చిన దసురలకు జేరును. అవి లేకుండ యిచ్చినది చూచి నిట్టూర్పుపుచ్చి పితృదేవతలు విముఖు లయ్యెదరు. దాన దాతకు ఫలముండదు. ఆమీద చతుర్యుగములు, అష్టాదశపురాణములను శ్వేతవరాహ కల్పమునందు వ్యాసులయి యవతరించినవారి పేరులను యోగేశ్వరులను దెల్పి కలిస్వరూపము వర్ణించెను. (నా రచించిన "భవిష్యత్తు" అను గ్రంథమున అష్టాదశపురాణములందలి కలిధర్మ ప్రకరణమును సవ్యాఖ్యానముగా జూడవచ్చును.)

(అధ్యా. ౨౧.) కొందఱు శివుని, మఱికొందఱు బ్రహ్మను కొనియాడెదరు. నీవు మోక్షముం బ్రశంసించెదవు! ఈభేద మునకు గారణ మేమి యూహింతు వని రాజసుగ మహాకాలుం డిట్లనియె. త్రిమూర్తులు నపారమహిమలే. నైమిశారణ్యవాసు లిట్లు సందియమంది బ్రహ్మలోకమున కరుగ సరిగా నాసమ యముననే చతుర్ముఖుండు "అంతుగనరాని యనంతునికి నమస్కారము. మహేశ్వరునకు నమస్కారము. ఇరువురు నాయందు గరుణ

చూపుదుమంగాక!" యనుచుండ విని, యతని శ్రేష్ఠుడనుకొని క్షీర సముద్రమునకేగిరి. అచట "సర్వభూతములం దుత్తముడు వేదరూపుడగు బ్రహ్మను సదాశివుని మంగళార్థినై మ్రొక్కెద" నను యోగేశ్వరుండగు విష్ణుని గని ప్రదక్షిణముసేసి కైలాసమునకు జనిరి. అక్కడ గిరిజం జూచి శివుడు విష్ణుసదనమ్మున నేకాదశియందు జాగరమండి నృత్యము సేసెద బ్రహ్మతృప్తికై తపమ్ము సేసెద' ననుచుండ గని వలగొని యరిగి ఖిన్నులయి దేవాదిదేవులే పరస్పరపారమెఱుంగ రిక దత్సృష్ట సృష్టులమగు మనమాకేమి? ఈమువ్వురకు భేదము వర్ణించువారు పాపులు నిరయముం గాంతురు. అను నిశ్చయమునకు వచ్చిరి. రాజా! నీకిది స్ఫుటమైనదిగదా! కావున నెవ్వని కెవ్వరియం దనురాగమో వా డాదేవత నారాధించి పాపము వాయు నిదియ నామత మనెను. పిమ్మట గరంధము డడుగ త్రికరణసిద్ధములగు పాపము లను వివరించెను. శివపూజావిధానము నుపదేశించెను.

ఉపదేశావసానంబున సకలదేవర్షి బృందములతో నిందు శేఖరుడు సాక్షాత్కరించి మహాకాలు సంకతలంబున నుంచుకొని పుత్రునిగా నుపలాలించి నీలింగము నర్చించిన వారి కనంతఫల లాభమ్మగునని యనుగ్రహించె.

(అధ్యా. ౪౨) నారదుండు పార్థునకిట్లనియె. కాలాంతరమున నేను స్థాపించిన శివలింగస్థానమ్మున వాసుదేవుండు నుండినచో నాతీర్థ ముత్తమోత్తమమగును. హరి భూషణభూషణుడు. అనే నష్టాక్షరి జపించుచు నూరేండ్లు తపమ్ము సేయ గరుడవాహనుడు సాక్షాత్కరించి స్వకళ నం దావేశింపజేసి చనియె. ఇచ్చట నైతరేయుం డను విప్రుండు సిద్ధినందెను. అక్కథ వినిపింతు వినుము. నేను బ్రతిష్ఠించిన యిచ్చోట హారీతునివంశమున మాండూకి యను వేదవేదాంగపారగుం డగు నొక విప్రుండుండెను. వాని భార్య 'ఇతర' యను సాధ్వి. ఆమెయం దైతరేయుండను సుతుడుదయించెను. అతడు పూర్వజన్మోపశిక్షిత మగు ద్వాపశాక్షరమంత్రమ్ము జపించుచుండెను. ఆబాల్య మట్లుండ నతని మూగవాడని ప్రజలాడజొచ్చిరి. తండ్రి చింతించి పింగయను

వేరొకతెం బెండ్లాడి నల్వురు కుమారులం గాంచెను. వారు వేద వేదాంగపారగులై యజ్ఞాదులందు సుసత్కృతులగుచుండిరి. ఇతరే యని తల్లి సవతిబిడ్డల పెంపుచూచి గుండెబ్రద్దలై కొడుకు దరికేగి తనకు సవతి సొంపవమానకరమగుట దెలిపి వాపోయెను. ఇతరేయకుం డమ్మ మాటలాలించి నవ్వి యొక నిమిషమాత్రము ధ్యానించి తల్లికి నమస్కరించి "అమ్మా! నాకు దల్లివైకూడ యనుచితశోకమ్మున గుందుచువ్వావు. సంసారమున కింత మురియుట మిణుగురు బుర్వంగని దీపమనుకొనుటయేకదా! తనమేనిదుర్గంధము దానెఱింగియు నరుడు విరాగి కాడింతకంటె శోచనీయమెయ్యది? దుర్గంధాపనోదకమునకు స్నానముచేయుట.. గంగాతోయము మృత్ప్రాయ మయిన మృత్పిండమును బరిశుద్ధముచేసినంతమాత్రమున లాభము లేదు. భావదుష్టుం డద్దాన శుద్ధుడుగాడు. అంతశ్శుద్ధిలేనివా డగ్నిలోదూకిన స్వర్గమురాదు. అపవర్గమును లేదు. దేహదహనముమాత్ర మగును. భావశుద్ధియే సర్వకర్మతంత్రము లందును బరమశౌచము. ప్రియురాలి నొకభావముచేతను గుమార్తె నొకభావముచేతను గాగలించుకొనును. కుమారుడు మాతృస్తన మొకదృష్టితోజూడ భర్త వేరొక తెఱంగున గాంచును. అన్నిటికి జిత్తము మూలము. కాన చిత్తశోధన మత్యవసరము. నరుడు గర్భనరక మనుభవించును. కాని నేలమీదబడి యది మఱచిపోవును. ఆబాధ జ్ఞప్తిచేయునది శాస్త్రమే. మరణవేదన యట్టిద. కావున నరకాదిమనుష్యాంతంబగు నీ దుఃఖమును బాయుమార్గ మాలోచించుటు త్తమము. దుఃఖాకులుడైనచో నిర్వేదముచే విరాగ ముదయించును. విరాగముచే జ్ఞానము రేకెత్తును. జ్ఞానముచే పరమమ్మగు విష్ణుతత్త్వమెఱింగి ముక్తివడయును. సంసార గహనముందాటి నేను మహోన్నతస్థానమున నున్నాను. ఇది యశోకము. అభయము. అదోషమగు పదము. గురుడొక్కడే హృదయమం దున్నాడు. అట్టి ముకుందరూపుడగు గురుని బరాభవించి దానవులథోగతి నందిరి. నేనా గురునాశ్రయించి స్వస్థుడనైయున్న నన్నుం గూర్చి నీవేల శోకించెదవు? అన విని యాతల్లి యాశ్చర్యమందె. అంత హరి ప్రహృష్టుండై యితరేయునకుట సాక్షాత్కరించె. అత డంజలిసేసి

బెక్కు-విధముల వినుతించెను. అనాథుండనగు ననుద్ధరింపుము హరీ! పురుషోత్తమా! యని స్తుతించి విష్ణు ననుగ్రహపాత్రుండై ముక్తుండ వైతివని యనిపించుకొనెను. ఈ గుప్తక్షేత్రమున నీ యొనరించినస్తోత్ర ముం బఠించి నన్నర్చించువారు పాపక్షయమంది ముక్తినందగలరని విష్ణుం డంతర్ధాన మందెను.

(అధ్యా. ౪౩) నారదుం డిట్లనియె. పార్థ! నేను లోకాను గ్రహమునకై యీ తీర్థమున మార్తాండుం బ్రతిష్ఠింప నెంచితి. ప్రాణు లకు సంసారతరణమున కా దేవుండు నౌక. రవి నర్చించు జనులు ధన్యులు. నూరేండ్లు భాస్కరునిసేవించి సాక్షాత్కరింపజేసికొంటిని. వరము కోరుమని స్వామి యన "ప్రభాకర! కామరూపదేశమున భాసించు మీకళను మున్ని రాజవర్ధనుం డారాధించెగద. ఆకళతో నిందు సన్నిధిసేయవలయునన నర్కుం డట్ల దయచేసె. భట్టాదిత్యు డనుపేర నందు ప్రతిష్ఠించి సర్వవేదరహస్యభూతములగు నష్టోత్తర శత నామంబుల వినుతించితి. అంత నద్దేవుండు ప్రసన్నుడయ్యె. ఇచ్చట అష్టవిధ దివ్యశోధనలు చేసిన నప్పటి కపుడే నిజము తేలును.

—: (అధ్యా. ౪౪) దివ్యశోధనలు :—

అర్జునుండు దివ్యశోధన విధానముల నడుగ నజస్తుతుండు వివ రించె నది యెట్లన. దివ్యశోధనము లెనిమిది విధములు (దివ్యశోధన మనగా నేరముచేసెనా లేదా యనునది నిరూపించుటకు నిప్పు ముట్టు కొనుట మొదలగునవి చేయుట యన్నమాట) అవి శపథములు కోశము ఘటము విషము అగ్ని కాలినయినుపమూకుడు పిండు బియ్యము ననునవి యెనిమిది దివ్యములని పెద్దలందురు. సాక్ష్యములేని నేరముల కివి నిరూపకములు. జవనుం డను రాజు వశిష్ఠుని ముందట మిథ్యా శపథమ్మునేసి వంశముతో క్షీణించెను. ఆదిత్యాదులు సాక్షులుండగా నెవ్వడును జూచుటలేదని నరులు పాపములు నేయు దురు. సూర్యచంద్రులు వాయువు అగ్ని ఆకాశము భూమి

నీరు హృదయము యముడు పగలు రాత్రి రెండుసంధ్యలు ధర్మము ననువని పురుషవృత్తము నెఱుంగుచుండును ఈయంశ మెఱింగి సత్యశపథములు సేయవలెను. కాని నాడిహా పరదూ రుండగున్ను. సత్యమునే చెప్పెదను. నీవు సాక్షివి. శుభాశుభఫల మీవ యిమ్మని శుచియై యీసూర్యపాదములు స్పృశింప వలయును. విప్రుడు శాస్త్రగ్రంథమును క్షత్రియుడు శస్త్రమును వైశ్యుడు వృత్తిని (అనగా దానమ్ము ద్రవ్యమును) లేదా గురువును దల్లిదండ్రులను పూజ్యుడగు నెవ్వనినేని స్పృశించి శపథము సేయ వలయును. ఘటరూపమగు దివ్యశోధనముం గూర్చి వినుము. (శోష రూపమగు దివ్యశోధనం గూర్చి యింతకుమున్ను దెల్పినట్లు మూల మున నున్నది. అది పెదుకవలసియున్నది) చదునుగా నున్న భూమిపై తూర్పుదక్షిణ దిశల నడుమ యజ్ఞీయము (యజ్ఞార్హములు= చంద్ర జువ్వి మొదలయిన వృక్షములు) అగు క్రరలను రెండు స్తంభ ములు నిలువబెట్టవలయును. ఆ స్తంభములు ఏడు మూరల పొడవుండవలయును. వాని రెండుహస్తములు భూమిలో బాత వలయును. ఆ స్తంభములమీద నాల్గుహస్తముల తులాదండము నిలుపవలయును (హస్తము=మూర) ఆకాటానిలుచుటకు గట్టిదండము నడుమ పాతవలయును. ఇటునటును రెండు శిక్యములు (మట్టు)ద్రవేలాడ నీయవలయును. పాషాణములందైన నీకాటా ద్రవేలాడగట్టవచ్చును. శత్రుమిత్రులందు సముండగు వర్తకునిగాని స్వర్ణకారునిగాని కంచు పనివానిం గాని తులాధారునిగా నుంచవలయును. ద్రాడ్వివాకుడు తూచువానికి "బ్రహ్మహత్య చేసినవానికి స్త్రీ బాలఘాతకునికి నెట్టి గతియో యబద్ధపు తూనిక తూచినవాని కాగతి పట్టు" నను శ్లోకార్థము వినిపింపవలయును. ఒక దానిలో నుపవాసమున్న యొక నరుని రెండవదానిలో దెల్లని పరిశుభ్రమైన మన్నును బెట్టి తూచ వలయును. ఇటుకలు బూడిద పాషాణములు ఎముకలు నందుండ రాదు. ఆమీదట నామనుజుని దించి యొక యాకుపై (కాకితము మీద నన్నమాట) మున్ను స్వయంభువుండు తెలిపిన యీశ్లోకమును వ్రాయవలెను.

బ్రహ్మణ స్త్వం సుతా దేవి! తులనా మేతి కథ్యసే
తుకారో గారవే నిత్యం లకారో లఘుని స్మృతః
గురులాఘువసంయోగా త్తులా తేన నిగద్యతే
సంశయాన్నోచయ స్వైన మభిశస్తం నరం శుభే.

'తుల' అను నీవు బ్రహ్మకుమార్తెవు. తుకారము బరువును లకారమును లాఘువమును దెల్పును. గురులాఘువసంయోగముచే 'తుల' యని చెప్పబడుచుంటివి. అపనిందపాలైన యీతని సంశయ స్థితినుండి తప్పింపుము." అని యీశ్లోకార్థము. ఆమోద మరల యానరుని కాటామోది కెక్కింపవలెను. అప్పుడు ముందటికన్న పెరిగినచో బరిశుద్ధుడనియు దగ్గినచో నపరాధియనియు నిర్ణయింప వలెను. మళ్లు తెగిపోయిననుు కాటా చెడిపోయిననుు మరల తూచ వలెను. ఇదంతయు భానువారమున భాస్కరుని బూజించి చేయ వలయును. ఇటుపై విషశోధనం గూర్చి తెల్పెద. విషము ఘట సర్పవిషమని హిమశై లభవంబగు వత్సనాభుని విషమని రెండు విధములు. ఏడుగాని యెనిమిదిగాని యవధాన్యపు గింజలను (విష సంస్పృష్టము లన్నమాట) నేతితోఁ దడిపి శోధనచేయవలసిన వాని కీయవలెను. వాని శిరస్సుపై నీక్రింది శ్లోకము వ్రాసిన పత్రిముం గట్టవలయును.

"త్వం విష బ్రహ్మణఃపుత్ర సత్యధర్మే వ్యవస్థితః
త్రాయస్వైనం నరం పాపా త్సత్యే నాస్య భ వామృతమ్"

వాంతులు మూర్ఛ మొదలయిన విషవికారములు లేకుండ నాగింజలు జీర్ణమగునేని యాతడు శుద్ధుడని యెఱుంగవలయును. ఇక అగ్నిశోధనమెట్లనిన సూర్యదేవుని ముందు సప్తమండలముల కొక దాని కొకటి యారంగుళముల దూరములో రచింపనలయును. ఉప వాసముండి తడిబట్ట గట్టుకొన్న వాని నందు నిల్పి దేవబ్రాహ్మణుల సన్నిధిలో రాజునెదుట లేక రాజాధికారి యెదుట పగలు మూడవ యామమున దూర్పుమొగముగ దోసిలొగ్గి శుచియై చతురస్రమండ

లమున నిల్పి వానిచేతులు పుండ్లు మొదలయినవి లేకుండ మూడి యేడురావియాకులందు గట్టి యెనిమిదంగుళముల యిసుపగుం జెట్టుగా గాచి రవిపూజచేసి యగ్నినర్చించి రక్తచందనధూపముచేసి రక్త పుష్పములతో నిందితుని శిరమ్మున పత్రమును గట్టవలయును. అంమ

"త్వ మగ్నే వేదా శ్చత్వార స్త్వం యజ్ఞేషుచ హూయసే
పాపం పునాసివై యస్మా త్త స్మా త్వావక ఉచ్యసే
త్వం ముఖం సర్వదేవానాం త్వం ముఖం బ్రహ్మవాదినాం
జఠరస్థోఽసి భూతానాం తతో వేత్సి శుభాశుభమ్
పాపేషు దర్భ యాత్మాన మర్చిష్మా న్భవ పావక !
అథవా శుద్ధభావేషు శీతో భవ మహాబల !"

అను మంత్రమును బ్రాహ్మణులు పఠించుచుండగా నామండ లములం దాటవలయును. అట్లుదాటి యాగుండును బాసవేయవల యును. రావియాకులు తీసివేసి యాచేతియందు ప్రేహిభాన్యమును నలుపవలయును. హస్తము లేమియు గాలకున్న నాతడు శుద్ధుడని యెఱుంగవలయును. భయపడి పారవేసినచో నద్దాని మరల యెత్తిన వలయును. తప్తమాషమను దివ్యశోధన మెఱింగించెద నిను. ఇనుముతోగాని రాగితోగాని పదునాఱంగుళముల పైన్యము నాల్గంగుళములలోతుగల మూకుడొకటి కావలయును. మట్టిమూకు డైననుసరియే. ఇరువదిపలముల నెయ్యియు నూనెయు కలిపి యందు బోయవలెను. బాగాకాగినదానిలో మాషప్రమాణమైన బంగారము నుంచవలయును. అగ్నిమంత్రముచే నిందితుని శిరమున బత్రముంచ వలయును. బూటనవేలు మరియొకవేలుం గలిపి యా మజ్జగాచిన చమురునుండి బంగారమును దీయింపవలయును. వేలు బొబ్బలెక్క కుండెనేని యాతడు పరిశుద్ధుడని తెలియనగును. ఇక వాతకుడ్డి చెప్పెద. పంద్రండు పలముల యినుముతో చేసినది నాలమాణమును. (గడ్డి గోకెడి గోకుడుపారవంటిది) ఎనిమిదంగుళముల పొడవు నాల్గం గుళముల విరివిగలయది కాల్చి నాలుకపై తుడువవలయును. ఆ మీద

గోక్షీరము నీయవలయును. ఆమోద నాలుక గాలనిచో నతడు నిర్దోషి యనవలయును. తండులదివ్యశోధనవిధాన మిక జెప్పెద. దొంగ తనమునందే యీశోధన చేయవలయుం గాని మఱి యేనేరము నందును నిది కూడదు. రాత్రి బియ్యము నీట నానబెట్టి వఱువాత నిందితుని దినుమని యీయవలెను. తూర్పుమొగముగా గూరుచుండి రావియాకుమీద గాని భూర్జరపత్రముమీదగాని సూర్యాభిముఖుండై యవి యుమిసివేయవలెను. వాని నీమంత్రముచే నభిమంత్రించవలయును.

"దీయసే ధర్మత త్వంజై ర్మానుషాణాం విశోధనం
స్తుత స్తండుల సత్యేన ధర్మత స్త్రాతు మర్హసి"

ఉమిసినపు డా బియ్యమున రక్తము గోచరించెనేని వాని నపరాధి యనవలయును. ఈవిధముగ నెనిమిదివిధములగు దివ్యశోధనలను భట్టాదిత్యుని యెదుట జేయవలయును.

జలదివ్యజమను శోధన రెండువిధములు. మొదటిది జలహస్తమనియు రెండవది మజ్జనమనియు బిలువబడును. ఔణ మమ్మ్మల పొదినుండితీయుట విడచుటయు నెంతలో నగునో యంతలో నపరాధిని నీటముంచి యెత్తుటకు మజ్జనమనిపేరు. అట్లు ముంచినవాడు జీవించునేని శుద్ధుడని యెఱుంగవలయును. నుతీయు నీశోధనలం గూర్చి యొక విశేషము. గాలి తీవ్రముగా వీచునపుడు ఘటశోధనయు, మండుటెండలో నగ్నిశోధనయు ముఖరోగమున్నపుడు తండులశోధనయు (ముఖరోగము=నోటిలో పుండ్లు మొదలయిన పుండుట) కుష్ఠాదిరోగులకు విప్రులకు విషశోధనయు జేయరాదు. తప్తమాషకము సర్వసాధారణముగా జేయవచ్చును. వ్యాధి బహుళములయినచోట శపథములను కోశమను దివ్యశోధనయు జేయరాదు. ఆసురమంత్రములచే గొందఱు దివ్యములను స్తంభింపజేయుదురు. అట్టిలోకకంటకులను రాజ్యమునుండి రాజు తఱిమికొట్టవల

యును. అట్టివాండ్రు దొంగలకు దొంగలు. మహోర్థవిమర్శనము నందు ధర్మజ్ఞులను ఆజన్మను నబద్ధమాడని మహానుభావులమాటను నమ్మవలయును. వారిమాటయే ప్రధానశోధన. వారి తీర్పును గాదనేనేని రాజు దోషియగును.

—: నందభద్రోపదేశము :—

(అధ్యా. 8౫) అర్జునా! బహూదకమను కుండము పవిత్రమైనది. దానికి సంబంధించిన కథ యొకండు పలికెద వినుము. కపిలుం డిచ్చట బహువర్షములు తపంబుసేసి కపిలేశ్వరలింగముం బ్రతిష్ఠించెను. ఆలింగమును నందభద్రుండను వణిజుం డర్చించెను. అతడు సర్వధర్మవేత్త. ఆతడు పరిమితములయిన దారువులతో గడ్డితో జిన్నకుటీరము నిర్మించుకొని మధ్యము ప్రాపక మాయ సేయక భేదముపెట్టక సర్వభూతసముండై - స్వల్పలాభమును గోరి వ్రతకముం జేయుచుండెను. కొందఱు యజ్ఞముం గొనియాడుదురు. నందభద్రుం డట్లుగాదు. లుబ్ధుడు డాంభికుడు స్వప్రశంసాపరుడును యజ్ఞముచేసి యంధతమో లోకముల గూలును. అందును దక్షిణా సమృద్ధిలేని యజ్ఞము వ్యర్థము. అందు జనిపోయిన పశువు లట్టి యపాతుని లోకాంతరమున బూడవవచ్చును. యవద్రవ్యముచే జేయు యజ్ఞమ యన్నివిధముల నుత్తమము. యజ్ఞసారముం గ్రహించి దేవపూజ నమస్కారము స్తుతి హవిర్నివేదనము నను నిట్టియజ్ఞము నిష్కల్మషము నిరుపద్రవమును. కొందఱు సన్యాసముం బ్రశంసింతురు. కాని విషయసన్యాసముసేసి మనస్సుచే వాని కుద్విళ్ళారునేని యాత డుభయభ్రష్టుడు. దేనింగాని గాదనక దేనింగాని యూననక రాగద్వేషాదులు లేక ధీరుండైన వాడొక్కడే యుత్తముడు అని విరక్తిసారమును నందభద్రు డభినందించెను. కృషి సర్వపాపమూల మని యనుసంధించెను. ఇందు పశువులకు ముక్కుత్రాళ్లు బిగించి బరువులను మోయింతురు. వానిని బాదుదురు. జోరీగలున్నచోటికి బరువులను మోయింతురు. నాగలికి బండికి గట్టబడి యిండ్ల వృష

భాదులు దుఃఖించును. ఇది భ్రూణహత్యకంటెను బాపము. వేదము లందు గోవులకు "అఘ్నములు" అనిపేరు (కొట్టగూడనివని యర్థము) వానిం బీడించుట యెట్లు? భూమిని భూమియందలి జీవ కోటిని నాగలి చీల్చును. పంచేంద్రియసంపన్నమగు జీవకోటియం దాదిత్యాది దేవతావర్గము వసించియున్నది. అట్టిజీవులను గూలి కమ్మట యగా నాదేవతల నమ్మటయేకదా. ఎనిమిదియెడ్లతో జేయు వ్యవసాయమున ముప్పదియవభాగము ధర్మనిధియోగము సేయవలెను. వృద్ధపశువులను బోషింపవలయును. అని యిట్లు కృషి సారమును నందభద్రుడు విమర్శించెను. కొందఐశ్వర్య ముత్తమ మందురు. కాని యందు మనుష్యులు మనుష్యులనే సేనకాకృత్తిచే దినవేయుదురు. చావు నిర్బంధము మొదలగునానిచే నితరులను ధన వంతులు పీడింతురు. ఐశ్వర్యమదమత్తులు తామే దేవతల మనుకొని విహరింతురు. ఇట్లాయా వృత్తులందలి గుణదోషముల విమ ర్శించికొని నందభద్రుండు సర్వసమదసభానమ్మ గడించి స్వస్థుండై యుండె. అక్కడనే శూద్రుండు ప్రతివేశ్మకుండనువాడును వసించు చుండెను. వాడు నందభద్రుని ధర్మనిగూఢి కిసూయపడుచుండెడు. వాడు సత్యవ్రతుండను నాస్తికుడు దురాచారుడు. కూరులగు నాస్తికులు తమ్ము దాము పడగొట్టుకొని యితరునిగూడ బడగొట్టు దురు. ఇది వారిస్వభావము. నందభద్రునికి ముదివియం దొక్క పుత్రుడు గలిగి దైవయోగమున వాడును గాలధర్మమందెను. అది దైవకృతమని యెంచి యాతడు శోకింపడ. సురలైనను దైవమును దప్పించుకొననేరరు. నందభద్రునిభార్య సాధ్వి కనక యనునది చని పోయెను. జితేంద్రియుం డయ్యు గార్హస్థ్యజీవనము చెడినని యతడు శోకించెను. ఆయవకాశము చూచి సత్యవ్రతుడానందించి వానిదరి కేగి నీకుకూడ యిట్టి కష్టము ఫల మ్మయ్యెగదా! దీనింబట్టి ధర్మ మాచరించుటగూడ వ్యర్థమే యనుకొందును. అని యేమేమో యప్పుడప్పుడు ప్రలపించుచుండెను. తుదకొకనాడు నందభద్రా! నీకొకమాట చెప్పగోరియు బ్రసక్తి కుదురక చెప్పనైతిని. బృహ స్పతియంతవాడైన నప్రసక్తముగ మాట్లాడినేని యవమానపాత్ర

మగును. అనిన నందభద్రుం డేదియేది చెప్పుము చెప్పుము. సాధు వాక్యమునకు మోక్షమేని సరితూగ దన తొమిదితొమ్మిది వాగ్దోష ములు లేనిదియు (అనగా బదునెనిమిది వాగ్దోషములన్నమాట) తొమ్మిది బుద్ధిదోషములులేనిదియు నగు వాక్య మే నిర్దుష్టకావ్యము. సాకల్యమ్మ సంఖ్య క్రమము నిర్ణయము ప్రయోజనము నను పంచార్థ ములతో గూడినది వాక్యమనంబడును. ధర్మాదిపురుషార్థానుబంధియై యున్నవాక్యము సప్రయోజనము. ధర్మాదిపురుషార్థములు పర్యా పాదింతునని ప్రారంభించి యిదిధర్మము యిదియర్థము నని వాక్యాంత మున జేసినికది నిర్ధారణచేసి చూపుటనిర్ణయము అనంబడును. ఇదిముందు ఇది వెనుక పలుకవలెనని పలుకుట క్రమము. గుణదోషములను సప్ర మాణముగ విభాగించి యుభయవిషయములను బాగుగావిమర్శించి పలుకుట సంఖ్య. వాక్యముచే దెలియదగిన భిన్నభిన్నార్థముల కభేదము సమకూర్చుట (ఏకవాక్యత గల్పించుట) సాకల్యమ్మనంబడును.

వాగ్దోషములు పదునెనిమిది వినుము. అపేతార్థము అభిన్నా ర్థము అపవృత్తము అధికము అశ్లీలము సందిగ్ధము పదాంతగుప్తి రము పరాఙ్ముఖముఖము అన్యతము అసంస్కృతము విరుద్ధము త్రివర్గ న్యూనము కష్టము అతిశబ్దము వ్యుత్క్రమాభిహతము సదోషము అహేతుకము నిష్కారణము అనునవి. బుద్ధిదోషములు కామక్రోధ ములు లోభము మైన్యము అనార్యకత్వము హీనానుక్రోశత్వము, మానము ననునవి. వక్తయు శ్రోతయు వాక్యమును వికలముగాకుండ సమభావమందినపుడే వక్తవ్యాంశము చక్కగా జేలతెల్లమగును. మాటలాడువాడు శ్రోత నవమానపఱచినా శ్రోత వక్త ననమాన పఱచినా యప్పుడు వాక్యము పుట్టదు. వినువాని ప్రీతిని గమనింపక వక్త స్వప్రియమ్మునే పలికెనేని యావాక్యమందు విశంక ప్రొన్నను. కాన అదియు దోషమే. కాన తనప్రియమును వినువాని ప్రియమును గూడ విడచి సత్యమునే పలుకగలవాడు వక్తగాని యన్యుడుగాడు. శాస్త్రచర్చలలో సందర్భమునుబట్టి యేర్పడు మిథ్యావాక్యములను విడచి సత్యమునే పలుకువాడ నగుట సత్యవక్తుండవైతి. నీకట్టి సత్య

మునే పలికెద. ఆలోచించుము. పాషాణము నర్చింపమొదలిడినప్పటి నుండి నీకు శోభనము కనబడుటలేదు. ఏకైకపుత్రుడు పోయినాడు. సాధ్వి భార్య పోయినది. కూటకర్మముల ఫల మిట్లుండును. దేవత లెక్కడున్నారు? ఇది యబద్ధము. ఉన్నచో గనబడుదురు. ఇది ద్రవ్యముకొఱకు మాయావిప్రుల కల్పన. పితరుల నుద్దేశించి యిచ్చెదరు. నాకు నవ్వువచ్చును. ఇది అన్నోపద్రవముకాని చచ్చినవాడు తినునా? ఈసృష్టినిర్మాణము వేరీతుల ద్విజాధములు వర్ణింతురు. అయినను వినుము. విశ్వోత్పత్తియు నాశనము ననునీరెండు పచ్చి యబద్ధములు. ఈజగత్తంతయు నిట్లేయుండునది. ఉన్నది. స్వభావము చేతనే యిది యుండునది. స్వభావముచేతనే యీసూర్యాదులు తిరుగుచున్నారు. స్వభావముచేతనే వాయువులు నిత్యము వీచుచున్నవి. మేఘము వర్షించుచున్నది. ధాన్యజాతము మొలచుచున్నది. వర్షశీతాతపాదులు స్వభావముచేతనే యేర్పడుచున్నవి. గర్భిణి శిశువుం గనుచున్నది. జీవులు స్వభావముచేతనే పుట్టుచున్నారు. ఋతుస్వభావముచేతనే రేగిచెట్టుకు ముళ్లుపుట్టుచున్నవి. ఈసర్వము స్వభావముచేతనే వెలుగుచున్నది. కర్త యెప్పుడు కనబడడు. ఇది యీలాయుండగా మూఢుడు మత్తునివలె పొరబడుచున్నాడు. మనుష్యత్వము గొప్పదని ధూర్తులు వదరెదరు. మానవత్వముకంటె మించిన కష్టములేదు. అది మనశత్రువులకు గల్గుగాక (లేదా అది పగవానికైనా వలదనియు జెప్పవచ్చును) మనుష్యునికి క్షణక్షణము శోకస్థానములే. అదృష్టవంతుడీ మానవత్వమునుండి విముక్తి నందును. పశువులు పక్షులు కీటములు కృములు స్వేచ్ఛగా బంధనములేకుండ తిరుగును. వీని పుట్టువు దుర్లభము. ఈస్థావరములు నిశ్చింతములు. వీనిదే మహాసుఖము. ఏల పలుమాటలు? మనుష్యుల కంటె నన్యజన్మములందిన దెల్లను ధన్యమ. స్వభావమునెఱింగికొనుము పుణ్యాపుణ్యాదిక కల్పన మిథ్య. కావున నందభద్ర! యథాసుఖముగ రాగు, తందనాలుత్రొక్కుము. భోగములం గుడువుము. అని యిట సుఖములైన మాటలు విని నందభద్రుండు కదలలేదు. నవ్వుచు నిండితొణకని కడలియట్లుండి యిట్లనియె. ధర్మిష్ఠులు దుఃఖభాగు

లంటివి. ఆ మాట యబద్ధము. పాపులకును దుఃఖపరంపరలను జూచుచున్నారము. పుత్రదారాదులు వాండ్రకును జచ్చిపోవు చున్నారు. వధ బంధము మొదలయిన క్లేశము లక్కడను గలవు. కావున నాకు ధర్మమే గొప్పదిగా దోచుచున్నది. ఇతడు సాధువు. ఇట్టి సాధువున కెంతకష్టము వచ్చినది యని లోకులు జాలిపడెదరు. ఇట్టి మాట పాపులకు దుర్లభము. పాపియింటగూడ దారధనాదు లపహరించుటకు దొంగ దూకుచున్నాడు. ఆదొంగకు నీవైన బెదర వలసినదే. ద్వేషింపవలసినదే, కోపపడపలసినదే. ఈజగత్తునకు గారణమై యీశ్వరుడు లేడంటివి. అది వట్టి బాలభాషితము. రాజు లేక ప్రజలున్నారా? మిథ్యారూపమయిన పాషాణలింగము నర్చించు చున్నావంటివి. అంధు డర్కబింబమునట్లు నీవు లింగమహిమం బెఱుంగలేవు. బ్రహ్మాదిగ నందరు లింగార్చనము సేయుచున్నారు. వారికి వారిపేరులే లింగములు. వీరందఱు మూర్ఖులు ! సత్యవ్రతుండవు నీవొక్కడవు బుద్ధిమంతుడవు ! బ్రహ్మ పుష్కరమున నీల లోహితలింగముం బ్రతిష్ఠించి పరమసిద్ధి నందెను. ప్రజాసృష్టి చేయ గల్గెను. విష్ణువు రావణుని జంపి సముద్రతీరమున రామేశ్వరలింగ మును బ్రతిష్ఠించెను. అది వట్టిపని యందువా? శకుడు వృత్రా సురుం గూల్చి మహేంద్రగిరిపై శంకరలింగమును నిల్పి పాప ముక్తి నందెను. సూర్యుడు గంగాసాగరసంగమమున లింగప్రతిష్ఠ చేసి నిరామయుండయ్యె. కాశియందు యముడు గుబేరుడును సహ్యాద్రియందు గరుడకశ్యపులు నైమిషమున వాయు వరుణులు లింగప్రతిష్ఠసేసిరి. గుహుం డీ స్తంభతీర్థమున గుహాకేశ్వరు స్థాపిం చెను. దేవత లెక్కడను లేరు. ఉన్నం గనబడరేమి యంటివి. నాకు వింతయయ్యెడిని. వారు మృగమట్లు వచ్చి నిన్నులవరొట్టి యాచింపవలెనందువా? స్వభావముచే సర్వార్థములు సిద్ధించు ననుకొందువా? భోజనాదులు వంటవాడు లేక యెట్లు సిద్ధించును? రోగి చెట్టులేకుండ ముండ్లులేవుగదా? (రోగికి ముండ్లు స్వభావముచే నగునని మున్ను వాడన్నదానికిది ముండ్లు స్వభావమైన ను ఖాని కాధారమైన రోగుచెట్టు ఎట్లు పుట్టెదో విచారింపవేమని యీ

ప్రతిప్రశ్న) కావున నెవని నిర్మాణమేదో యది పూర్తిగా వానిసృష్టి యేకాని యం దింకొకరు వ్రేలుపెట్టుటకు వీలుండదు. పశ్వాదులు సుఖులంటివి. నీవుతప్ప యిం కొకడీమాట యనగా వినలేదు. తపో వికలమయిన జీవకోటిని శ్లాఘించితి వెంతకష్టము. సర్వేంద్రియ సంపన్నులగు మానవులు ధన్యులుగారా? నీపట్టిన సత్యవ్రతము నరక మును గోరి పట్టితి వనుకొందును. అత్యనర్థమైన దానికి జడియకు. త్వరలో నీ కాదశ (కీటకాదిజన్మ) పట్టనున్నది. తొలుత నాడంబరము కొఱకు పట్టినవ్రత మిప్పుడు నిస్సారతకు దారితీసినది. మాయావు లాడు నాడంబర వాక్యము చెల్లనికాసువలె సత్పురుషుల పరీక్ష కాగదు. ఆదిమధ్యాంతములం దెవ్వరివాక్యమదోషమో యది బంగార మట్లు కాల్పునకు గీటునకు నరకునకు నాగును. నీవు చేసిన ప్రతిజ్ఞ యొకటి, చెప్పిన దొకటి. ఇది నీతప్పుగాదు. నీమాట విన్న మాది. నాస్తికులయొక్కయు సర్పములయొక్కయు దోషముగాదు. పశుల దోషమునుగాదు. అది విషముయొక్క దోషము. నీరు వస్త్రము తిలలు నూనె గంధమును పుష్పసంపర్కమున వాసించినట్లు సంసర్గ ముచే నాయాగుణములు పట్టును. మూర్ఖ సమాగమము మోహా జాలమునకు కారణము. సాధుసమాగమము ధర్మమునకు గారణము. కావున సత్పురుషులు శమపరాయణులు శుద్ధభావులు ప్రాజ్ఞులు వృద్ధులునగు వారితో సంసర్గము సేయుటుత్తమము. నీచులు నవి ద్వాంసులు ననాత్మజ్ఞులతో నది గూడదు. ఎవరి వంశము విద్య కర్మము విమలమయి యుండి శాస్త్రజ్ఞానము కూడ యెవరి కుండునో వారిని సేవింపవలయును. అసత్పురుషులతోడి దర్శన స్పర్శన జల్పనాసన భోజనములు ధర్మాచారభ్రంశమునకు హేతు వులు. నీచసహవాసమున బుద్ధి క్షీణించును. మధ్యములతో మధ్య గతినందును. శ్రేష్ఠులతో శ్రేష్ఠమగును. సముద్రమంతదానిని పానార్హము కాకుండ జేసిన ద్విజులను నిందించెడి చెడుగువగు నీతోడి మైత్రి నాకు వలదు. వేదములు స్మృతులు ధర్మార్థయుక్తమగు వచ నము నెల్లరకు ప్రమాణములు. ఈమూడు నెవ్వనికి ప్రమాణములు కావో వానిమాట నెవ్వడు ప్రమాణముగ నైకోనును? అని మహా

త్మండగు నందభద్రుండు సత్వరము యిల్లు వెడలి బట్టభౌనుకుండం బగు బహూదక తీర్థమ్మున కరిగెను.

(అథ్యా. ౮౬) నందభద్రుండు బహూదక కుండతీరమునం గల కపిలేశ్వరలింగము నర్చించి కృతాంజలియై నిలువబడి. సంసార విషయములకు దుఃఖించి యొకగాథ నిట్లు పాడెను. ఈజగత్సృష్ట జీవుండేని వాని నీపశ్నము లడిగి సిగ్గువడజేసెదను. శివా! నీవు నిరీహుడవుకదా! ఎందుల కీలోకము సృజించితివి? నీవు సచేతనుడవు శుద్ధుడవు రాగాదిగుణరహితుడవుకదా! నీవంటిదానిని సృజింపక వట్టిజడమును నిర్మించితివేమి? సర్వసముడవు నిర్వైరుడవు సుఖ దుఃఖవికారములు లేనివాడవు నగు నీవు బ్రహ్మాదికీటపర్యంతమైన పపంచము నెందులకు గ్లేశపెట్టుచున్నావు. సదాశివ! కొందఱిని స్వర్గ మున కెక్కింతువు. కొందరికి నరకమున కందింతువు. దీనివలన నీకేమిఫలము? ఎందుల కీచేతలు? ఈమానవు లిష్టులను బుత్రాదులను బాసి యేడ్చెదరు. కరుణాసాగరుడవుకదా నీకేల జాలిలేకున్నది! నీభక్తులుకూడ పాపులతో దుఃఖోదధిలో బడిపోవుచున్నారు. ఇది యనుచితము. ఈవిధమైన సంసారతాపత్రయముచే మోహితుడనై కదలకుంటిని. భోజనము సేయను. నీరు త్రాగను. మరణమేని పొందెద. లేదా యీవిషయమేమో యాలోచించెద. అని నంద భద్రుండు విమర్శించుచు నటనుండెను. ఆవల నాల్గవ రోజున బహూ దకసరస్తీరమున నేడేండ్లబాలుడు పీడాపీడితుండనువా డరుదెంచెను. బక్కచిక్కి కుష్ఠురోగియై యెడనెడ మూర్ఛవడుచు, కొంచెము తెఱపి తెచ్చుకొని నందభద్రుని గని అయ్యో! సర్వాంగసుంద రుడవై నీవును దుఃఖించుచుంటివేల? యన నందభద్రుండు కారణము తెలుపగా విని యాబాలుండు దీనమతియై "అయ్యా? పండితులయ్యు నజ్ఞానములో బడిపోవుదురు. అది యెంతకష్టము! సంపూర్ణేంద్రి యులు సమగ్రశరీరులయ్యు నూరక జాపనెంతురుగదా! ఖట్వాంగుడు భారతక్షేత్రమున ముహూర్తమాత్రములో మోక్షము వడసెను. అయివుండగా నిట్టి పవిత్రభారతఖండము నెవ్వడు

వదలిపెట్టిపోవును? తలిదండ్రులు లేని నేను గదలలేనివాడనయ్యు ప్రాణమును విడువనొల్లను. సర్వలాభములు సాతిమానములని శ్రుతి తెల్పుచున్నది. నీవు సంతోషింపదగియున్నావు. నీవలె నాశరీర మరోగమై దృఢమగునేని యుగయుగమ్ములదాక దానిచే ననుభవించుటకు గావలసిన దంతయు సమకూర్చుకొనియుందును. ఇందిర్రియములు వశమందుండి శరీర మరోగమై దృఢమైన శరీరముండియు నింక నేదియో కావలెనని కోరునేని వానికంటె చైతన్యరహితుండింకెవడు? వేయి దుఃఖవిషయములు వేయి సుఖవిషయములు దినదినము మూర్ఖు నావరించునుగాని పండితునిగాదు. జ్ఞానవిరుద్ధములు బహ్వపాయములు మూలఘాతుకములు నగు కర్మములందు నీవంటి బుద్ధిమంతులు సక్తులుగారు. శ్రుతిస్మృతుల కవిరుద్ధమై యష్టాంగమైన బుద్ధి నీయందు నిర్మలమయి యున్నది. నీవంటివా రాపదలందు స్వజన విపత్తులందు శరీరమానసిక దుఃఖములచే గృశింపరు. రాని దానిని గోరరు. పోయినదానికి వగవరు. జగ మాధివ్యాధులకు వశమై యున్నది. వాని యుపశమనోపాయ మే నానతిచ్చెద వినుము. కాలిన యినుపగుండుచే కుంభస్థజలను వేడెక్కినట్లు మానసికమైన యాధిచే స్థూలశరీరము వ్యాధిగ్రస్తమగును. సముచిత సత్వరచికిత్సచేతను నపథ్య వివర్జనముచేతను నారెండు నుపశమించును. నీట నగ్నిం జల్లార్చినట్లు జ్ఞానముచే మానసికవ్యథ నార్పవలయును. మనఃప్రశాంతి కలగగానే శరీరవ్యాధి శమించును. మనోదుఃఖమునకు మూలము స్నేహము. భయమూలము నదే. శోకహర్షములు ఆయాసము స్నేహమువలననే కల్గును. స్నేహమే విషయరాగమునకు గారణము. త్యాగి నిర్వైరుడు నిరవగ్రహుడు. అత్యాగి జననమరణములందువాడు. కావున నెందును స్నేహముచే బూసికొని తిరుగరాదు. జ్ఞానులందు నీటిలో దామరాకట్లు స్నేహమంటదు. తృష్ణయే రాగాదిమూలము: మనుజుడు జీర్ణించిన నది జీర్ణింపదు. లోహము లోహమునబట్టిన చిలుముచే నశించినట్లు స్వాధీనమనస్కుడు తననుండి పుట్టుకొనివచ్చిన లోభముచే తాన నశించును. అది నరుల యంతశ్శరీరమువంటిది అది మొదలు లేకున్నది. కావున మేనిపై బంధువులపై లోభమూనరాదు. వచ్చిన

బొంగరాదు. పోయిన గ్రుంగరాదు. అనవిని నందభద్రుండు "ఆహా! బాలక! నీవు బాలుడవుగావు. నీకు నమస్కారము, నీమాటలచే దృప్తుడనైతి. మానవులు కామక్రోధములను ఇంద్రియములను నహంకారమును నిత్యము నిందింతురు. అక్కడ నేనొకటి చెప్ప గోరెద. నేనిట్టివాడను. ఇది నాది యను నీలాటి యాత్మవిషయిక జ్ఞానము అహంకారమనబడును. అది పనికిరా దన్నచో నదిలేని నాడు మానవు డున్మత్తప్రాయుడే. కామము అభిలాష యనబడును. అట్టి యభిలాషయే పనికిరానిచో స్వర్గ మెట్లుండును? మోక్షేచ్ఛ యెట్లు గలుగును? రాతి కది సాధ్యమా? క్రోధమువలదన్న శత్రువులు తలదన్నరా? అది లేనివానిని దృణపాయునిగా గణింతురు. ఇంద్రియ ములు దుష్టములని నిగ్రహించినచో నిక ధర్మశ్రవణ మెట్లు? బ్రతు కెట్లు? ఈసమస్యయందు నామనస్సు దిగబడి యజ్ఞానసంకటమున బడికొట్టుకొనుచున్నది. చిదాత్మయగు నీశ్వరునిచే నీ జడాత్మక విశ్వమేల సృష్టింపబడవలయును? దానివలన నిన్నిక్లేశముల కిది యేల గురికావలయును? అనిన బాలుం డిట్లనియె. జీవులు పొరబడుచుండు మంచిపట్టుల నడిగితివి. ఏకాగ్రమతివై వినుము ద్వైపాయనునివలన విన్నంత గన్నంత నీ కే నెఱింగించెద.

సృష్టికిముందు అజరామరములయి యనాదులయిన ప్రకృతి పురుషుడు ననురెండుతత్త్వనులు సాధర్మ్యమ్మున (అన్యోన్య ధర్మానుషంగము నొంది యన్నమాట) వర్తించుచున్నట్లు విందును. కాలము స్వభావము ననురెండింటిచేత 'పరాప్రకృతి' ప్రేరణ మందును. అట్లంది పురుషసంయోగము వాంఛించును. అది లభింపమి ప్రకోపమందును. తమోమయియై యది యీశ్వరునిచే లీలగా జూడ బడి రాజసియై దుష్టభావమందును. సాత్త్వికయు నగును. ఇట్లు త్రిగుణ భావమందిన ప్రకృతి నాధారముగా జేసికొనియే యీశ్వరుడు త్రిమూర్తియగును. ఆ ప్రకృతియొక్క ప్రోత్సాహార్థముగ స్వాంశమున నీశ్వరుడు ప్రవృత్తుండగును. అదే మహత్తత్వ మనంబడును. దాని నుండి అహంకారము త్రిగుణాత్మకమై పొడచూపును. తమస్సు

రజోభావమంది రజస్సు సత్త్వభావముం బడయును. శుద్ధసత్త్వ మున మోక్షము. తమోగుణ రజోగుణములను శుద్ధిచేయుటకు స్వీయాంశములేయయిన జీవాత్మ లను సంజ్ఞలను బరమేశ్వరుడు పొం దును. ఎన్ని క్షేత్రములు (దేహములు)న్నవో యందఱు క్షేత్రజ్ఞులు తప్తలోహామయ లింగమునుండి స్ఫులింగములు (మిణుగురునిప్పులు) లేచినట్లు వీరు వెలువడుదురు. ఇది తామసాహంకారము వలన గలుగు తన్మాత్రసృష్టి. రజస్తమోశోధన సత్త్వగుణసాధ్యము.

(౫౬-౬౬ అధ్యా.) సాత్త్వికములయిన కామక్రోధములను ఇంద్రియవర్తనమును సహంకారమును సేవించి సిద్ధినందవలయును. రాజసతామసములయిన కామక్రోధాదులు త్యాజ్యములు. సాత్త్వికాహంకారము మొదలయిసవి సంసారముం గెలువగోరువారి కత్యవసరములు. సాత్త్వికములయిన బుద్ధిమొదలగు తత్త్వములచే దేవతనుభావమందును. రాజసములచే మానవత్వము తామసములచే స్థావరత్వము గల్గును. బుద్ధిమొదలయిన తత్త్వములచేతనే ముక్తియు వీనిచేతనే యాతనయు గల్గును. కలాదుండే (కంసాలి) కలాదుని బంగారము శుద్ధిచేయునట్లు గుణములలో నొకటియైన సత్త్వగుణమే తక్కిన రాజసతామసగుణములను శోధింపగలదు. అనాదిసంభవము లయిన యీ గుణసముదాయమువలననే శాస్త్రజ్ఞులయిన ప్రాణులు కూడ సుఖభాగులగుటయు దుఃఖభాగులగుటయును. ఒక్కొక్క గుణ మిరువదినాల్గు లక్షల రకములయినది. దానింబట్టి మూడు గుణముల మీదనైన భేదములంబట్టి యెనుబదినాల్గు లక్షల జీవరాసులయినవి. ఇపన్నియు మనస్సునుబట్టి యేర్పడి నట్లే యాత్మనుండియు త్రిమూర్త్యా దులగు నీశ్వరాంశ సంభవులు కూడా ప్రకృతి గుణములచే ప్రభువు వలన నధికారులట్లు క్లేశముల నందుచునే యున్నారు. అన్నములు నీరు ప్రాణములయొక్కయు శ్రేయస్సునకు మనుష్యజన్మము శివభావ భావితమైనదని తత్త్వజ్ఞులందురు. అన నందభద్రుండు ఆర్యా !.. నీ వన్నదినిజమే. కాని యొక్కటి నిన్నడిగెద. ఈశ్వరులు సర్వవ్యాపకులు సర్వదాతలును వారు దేవతారాధకులుగూడ. అట్టివారు స్వభక్తులగు

ప్రజలనేల దుఃఖములేకుండ రక్షింపలేరు? విశేషించి యట్టి దేవతల యందు భక్తులయినవారే దుఃఖమగ్నులయినట్లు కనిపించుచున్నారు. ఇట్లు నాడెందము మోహపడుచున్నది. నీవైన నేమనుకొందువు? అని బాలుండు "దేవభక్తుండు అశుచియని శుచియని రెండువిధములుగనుండును. త్రికరణశుద్ధిగా దేవతాదృష్టికలవాడు భక్తుడు. అత డశుచియై దేవతల నర్చించినచో వానియందు భూతము లావేశించును. తక్షణమే వాడు మోహమునంబడును. మూఢుడై యీ యీ యకార్యములు సేయును. దాన నపుడనశించును. శుచియైయర్చించినవానికి నశుభమొకప్పుడు రావచ్చును. అది పూర్వకృతమ్ముగా భావింపనగును. మహేశ్వరు నంతవాడు బ్రహ్మహత్య కగ్గమై తీర్థాలవెంబడి నిందందు నటమటించెగదా! తక్కినవారిం జెప్పవేల? రాముడు సీతావియోగ మందెంగదా! బ్రహ్మయు గుమార్తెం గామించి శిరచ్ఛేదంబునకు గురియయ్యెనే! ఇంద్రోపేంద్రచంద్రప్రముఖులే చేసిన దనుభవించిరి. కాన నరులు చేసికొన్న దవశ్యమనుభవింపవలసినదే. ప్రారబ్ధమునుండి తప్పించుకొన వశముగాదని శ్రుతి నిర్ణయము. కాని దేవతావ్రతాదులచే దేవతాప్రసాద మందినవారు బహుజన్మము లనుభవించిన దాని నొక జన్మముతోనే యనుభవించి స్వర్గసుఖమావెంటనందుదురని సిద్ధాంతము. దేవతావ్రతులై యెవరు పూర్వపాపమనుభవింతురో వా రివాలోకమున బుత్రపౌత్రులతో మోదించి యీమష్మికమును జూరలాడెదరు. వర్ణాశ్రమధర్మములచే బ్రకృతి శోధింపవలసియుండును. శివదూరమైన ధర్మమెంత స్వనుష్ఠితమైనను శ్రమమాత్రమే యగునని హరుండనియె. స్వకృతకర్మము సనుభవింపవలె. అందులకు సదాశివుని పూజింపవలె. స్వాచారముచే రాగద్వేషములను వదలవలె నిదియే పరమధర్మము" అన నందభద్రుండు పాపులుకూడ దారధనాదులచే మోదించుచున్నట్లు కనిపింతురు కారణమేమి? అన బాలకుండు వారు దానమును తమోగుణముతో నిచ్చిరని స్పష్టము. రజోగుణముతో శంభు నారాధించిరి. ఆ సుకృత మైశ్వర్యముగా బ్రాప్తించినది. తమస్సుతో వా రాదానాదులు చేసిరి గావున వారికి ధర్మాసక్తి గలుగదు. ఇట బుణ్యఫలమంది నరక

ఆ యనుకొన్నదానికి ఫలంబుగా యముండు నన్ను వదలిపెట్టెను. ఆమీద స్థావరజన్మమునంది సరస్వతీ పశ్చిమతీరంబున కీటంబనైతి. అట నొక దారిలో సుఖనిద్ర నందితి. అంతలో నొక రథశబ్దము విని భయపడి దారివిడిచి పారిపోయితిని. ఇంతలో వ్యాసభగవాను డటకు దనంత వచ్చి నన్ను జాలితో దిలకించెను. విపర్జన్మ మ్మున నెల్లలోకములకు ధర్మోపదేశమందఱకు చేసినప్రభావమునగదా వ్యాససమావేశము నాకైనది. ఆయన సర్వభూతజ్ఞానమ్మున గలవాడ గుట "కీటమా! ఏల యిట్లు చెడెదవు? మృత్యువున కెంతయు భయపడెదవు? నరునికి భీతియుండుట యుచితము. నీకది యెందులకు? అనిన పూర్వపుణ్యమ్మున స్మృతిశాలినై యిట్లుంటిని. నాకెట్టి భయమ్ము లేదు. మృత్యువన్న బెదరను. కాని యొక్కటే భయము. ఇంకను నెట్టి నీచయోనిం బడుదునోయని. గర్భాది క్లేశములకు వెఱతు నని కీటకంబన, వ్యాసుండు, 'భయపడకు' బ్రాహ్మణ్య మే నందించెద. అన నా జగదురునకు బ్రమొక్కి దారిలో నిలిచి రథచక్రముక్రింద నలిగి చచ్చితిని. ఆమీద కాకి నక్క జన్మములందు నొచ్చితి. అందందు వ్యాసులట్లే వచ్చి నాకు జ్ఞప్తిసేయుచునే యుండిరి. ఎట్ట కేలకు నే నీవిభునింట జనించి దుఃఖవశుండనైతి. ఆ జన్మము కుష్ఠ వ్యాధి నెంతేని పీడ గుడిచెద. అయిదవయేట వ్యాసు లరుదెంచి చెవిలో సారస్వత మంత్రము జ్ఞప్తిచేసిరి. చదువని వేదాదులెల్ల నాకు స్ఫురించినవి. గుహాక్షేత్రమును సేవింపుమని ద్వైపాయను లా దేశించిరి. అచట నందభద్రుండు గల డతనిం దేర్పము. అచట బ్రాహ్మణులు వీడి మహానదిలో నస్థిక్షేపము చేయించికొనుము. ఆపై మే తేయుండను ముని వయ్యెదవు. మోక్ష మావల గాంతువు అనిరి. నా పూర్వవృత్తాంత మిది. ఇట్టి కష్టునిం ద్యజించి యేగు మన నందభద్రుండు మీచరిత్ర మత్యద్భుతము. ఇది వినగా నా మనంబు నూరు రెట్లుగా దృఢపడినది. నీ చెప్పిన ధర్మమునకు నిష్కృతి సేయగోరెద నది యేమిసేయదునో యూదేశింపుము. అన బాలుండు ఈ తీర్థమున నిరాహారినై సప్తాహపర్యంతము సూర్యమంత్రముల జపించి మేను విడిచెద. ఆవల బర్కరికాతీర్థమున నీవు నన్ను

దహింపుము ఈ సముద్రమున నాయస్థిప్రక్షేపము చేయుము. నాయందు నీచిత్తముగలదేని గురుకార్యార్థి మింకొకటి యాదేశిం చెద వినుము. ఈ బహూదక తీర్థమున నేను బ్రాణముల విడిచిన చోట నాపేర సూర్యప్రతిష్ఠ చేయుము. అర్కుండు ఆరోగ్యాదుల నిచ్చునని శ్రుతి వినిపించుచున్నది. ద్విజులకు రవి పరమదైవము. అతడు వారికి సర్వస్వము. నీవు నద్దేవు నారాధింపుము. బహూదక కుండమును శతక్రతు ఫలము నిచ్చును. విప్రసంతర్పణ మిట జేసిన నది యక్కడ యక్షయ్యమ్మగు నన మూనమూని యతడు మంత్ర ప్రస్తారముసేసి జపించె.

నారదుం డర్జునునితో నిట్లనియె; అటనా బాలుం డేడు రాత్రుల తుది నసువులను విడిచెను. నందభద్రుండు విప్రులతో యథావిధి సంస్కరించె. అచ్చోట "బాలాదిత్యము" అను క్షేత్రమయ్యె. సూర్యప్రతిష్ఠ యచట జరిగెను. ఆస్వామి మోక్షదాత.

నందభద్రుండు మరియొక భార్యయందు గుమారులగాంచి శివ సూర్యభక్తుండై రుద్రునియందు లీనమయ్యె. పునరావృత్తి లేని పద మయ్యది. ఈ బహూదక కుండమున వల్లీప్రియుండగు కుమా రుండు తన యంశమును నిలుపును. అదే దత్తాత్రేయావతార మగును. ఆదేవు నర్చించిన యోగసిద్ధి పశుసమృద్ధియు గల్గును. పడ మట బుధసుతుండు పురూరవాదిత్యు డనుపేర సూర్యప్రతిష్ఠ సేసెను. భట్టాదిత్యునితో సమప్రభావు డీతడును. పుత్రునికేని శిష్యునికేని చెవిలో నీక్షేత్రమహిమ చెప్పవలసినది. నాస్తికుని కిది తెలుప రాదు. ఇది వినినవారియెడల భాస్కరుండు ప్రసన్నుండగు. ఇది ధ్యానించిన వాడు భవసాగరము క్తివడసి ముక్తివడయును.

(అధ్యా. ౮౭) నారదుండు నరుల కిట్లనియె. ఈతీర్థమును రక్షించుటకు తపము సేసి దేవీప్రతిష్ఠచేసితి నారీతి వినుము. సర్వ భూతములందు నాత్మ వ్యాపకమయియున్నట్లు పరమేశ్వరియగు ప్రకృతియు నిత్యయై వ్యాపించియున్నది. ఆమెయే శక్తియనం బడును. తదనుగ్రహముచేతనే జీవులకు బలము సైశ్వర్యములు

గలుగును. ప్రభుమంత్రోత్సాహశక్తిస్వరూపిణి యీమె. బుద్ధి హ్రీ శ్రీ పుష్టిలజ్జా శాంతి క్షమ స్పృహా చేతన యనునవి యెల్లను యీశక్తిరూపములే. ఈమెయే బంధమునకు మోక్షమునకును కారణము. ఇంద్రాదు లీమె నారాధించి యైశ్వర్యములను బడసిరి. ప్రమాదించి భ్రష్టులు నగుచుండిరి. కావున శరీరి యెల్లయెడల శక్తి నర్చింపవలయును. ఆశక్తి సంతోషించి యభీష్టముల నిచ్చును. రోషించి సంహారమును జేయును. ఆప్రకృతి బహువిధ నామరూపములతో నున్నది. అందు మహాదేవీస్వరూపలయిన శక్తుల నిందు ప్రతిష్ఠించితి. తూర్పుదెస సిద్ధాంబికను గుహుండు కూర్మావతారమున ప్రతిష్ఠించెను. జగద్గురుండగు నాకూర్మావతారమూర్తియే వేదముల నుద్ధరించెను. పండితు డీసిద్ధాంబికావేశము నంది వేదమార్గవిరోధులయిన బౌద్ధులను సంహరించును. నే నీమె నిచ్చటికిం గొనివచ్చితిని. కోటి సంఖ్యాకలయిన మహోగ్రశక్తులతో నామెయే చక్షుణిదేశయందున్నది. నాయందలి గౌరవముచే భాస్కరయనుశక్తి పశ్చిమదిశ నున్నది. భాస్కరప్రముఖజ్యోతిస్సు లీమె యావేశముచేతనే వెలుగుచున్నవి. తారాగ్రహబింబము లుదయించుటయు నస్తమించుటయు నీశక్తివలననే. ఈమె యపారబలశాలిని, ప్రకాశరూపిణి. కోటానుకోట్ల శక్తులతో గూడిన యీదేవతను బ్రహ్మాండకటాహమునుండి నేను గొనివచ్చి యిచ్చట ప్రతిష్ఠించితిని. యోగనిద్రయను శక్తి యుత్తరదిశయందున్నది. సనకసనందనాదులు నల్లు పరాప్రకృతి దేహమునుండి మున్ను వెలువడిన యీశక్తి కటాక్ష దృష్టికి పాత్రులై యోగసమాధిని బడసిరి శంభుండు మున్ను శక్తియావేశమును బొంది త్రిపురదాహమొనరించెనో యామె నవదుర్గలలో నొక్కతె. త్రిపుర యనంబడుచున్నది. అమ్మహేశ్వరి మను పర్వతమునుండి నేనామెం దెచ్చితిని. ఆమె భక్తానుగ్రహకారిణియై యున్నది. విష్ణువు వరాహమూర్తియై యొసగి వచ్చిన దేవి కోలంబ. వరాహగిరియందు వెలసియున్న యీదేవతను నేను గొనివచ్చితిని. ఆమెయు నన్నుంగని 'నాథ! నీదాని యధివసించిన కూపముగలచోటగాని నేనుండను. కావున నిటక్కడ

నొక కూపమున ద్రవ్యమన నేను ధర్మమూలముతో నపుడే యొక నూయి ద్రవ్య నం దాసుద్రాణి యధిష్ఠించెను. నేను నాకూపమ్మున స్నానముచేసి జపించి తర్పణములు సేసితిని. "ఈ కూపమున మాఘమాష్టమి యందు స్నానముసేసి ననూ్నరాధించినవారు పాప దూరులయ్యెదరు. " ఈ కూపము సర్వాగ్నుసంపన్నమగు మేరువు సమీపమున నున్నది. గంగాప్రయాగాదులకంటె నిందలి స్నానము విశేషమని చెప్పబడియున్నది. నీ వచనంబుచే నేనిచట గుహునితోగూడ వసించుచు జగమ్ములఁ బాలింపగలను." అని దేవి నాకనుగ్రహించినది. విశ్వమాతయగు కోలంబను గని 'అమ్మా! నీ వీగు ప్తక్షేత్రమునకు దల్లివి. నినూ్నరాధింపకుండ గుప్తక్షేత్రమును సేవించినవారికి ఫలము గల్గదు. ఈ సరస్సును నీపేర ప్రసిద్ధంబగుననియె. కపాలేశియను పేర గుహాస్తుతప్రభావయై పడమటిదిశ నున్నది. మహోదుర్గయని యామె ప్రసిద్ధ. ఈమె దర్శనము చేసినవారు ధన్యులు. ఇట్లీ దుర్గాత్రయమ్ములను దూర్పుదెసగా నునూ్నరు. పడమటిదెస సువర్ణాక్షిని. రసాతలతలమ్మునుండి భక్తితో నేను గొనివచ్చి ప్రతిష్ఠించితి. రెండవ మహాదుర్గ చర్చితయను పేరొందియున్నది. వీరులు గాగోరు వా రామె నారాధించి సిద్ధిపడయుదురు. ఈమెయే చోరబద్ధుండగు శూద్రకుండను శూరోత్తముని బంధములనుండి విప్పించినది. అత డీమాద నీమె నారాధించి వీరేంద్రు డగును. కాలసేనముఖ శత్రులను సంహరించును. ఈమె సుగంధచర్చితయగుచు బడమటిదిశ నున్నది. చంద్రు డారాధించి విజయము పొందిన త్రైలోక్యవిజయయను శక్తియను మూడవ దుర్గయండే కలదు. సోమలోకమునుండి నే నీమెం దెచ్చితిని. ఇక నుత్తరదిశయందు ఏకవీరయను దుర్గ శివపూజితయై లోకసంహార కారణమగుచున్నది. ఈమె నారాధించి బ్రహ్మలోకమునుండి తెచ్చితిని. ఈమె నామకీర్తనము దుష్టసంహారకము. ఈదిశను రెండవదుర్గ 'హరసిద్ధి' యనబడును. శీకమను ప్రదేశమున కుత్తరదెసనుండి యీమెం గొనివచ్చితిని. పార్వతీపార్థనముచే శీకోత్తరస్థానగతుండగు రుద్రుండు పార్వతికి డాకినీమంత్రోపదేశము సేసెను. ఆమంత్రప్రభావముచే మోహితు

రాలై శివునిపై బడి గిరిజ యాతని రక్తమును మాంసమును
ద్రావనారంభించెను. అప్పుడు రుద్రుని శరీరమునుండి యాహారికై
యను దుర్గ మహామంత్రివిశారదయై వెలువడి సహస్రబాహుచక్రత్రిశూ
నామెనెదిరించి నిరోధించి రుద్రుని విముక్తుం గావించెను. అప్పుల కో
రుండు గిరిజను శపించునట్లును జేసెను. అంతటినుండి యామె హారికై
యనుపేర నరువదికోట్ల శక్తులతో కూడియున్నది. సుగ్రీవవక్త్రముఖు గు
వీ రీమె నర్చించి డాకినీసంఘనాశనులైరి. ఉత్తరదిశనున్న మూడవ
దుర్గ చండిక తొమ్మిదవది. ఆశక్తిని వాచస్పతియేని వర్ణింపజాలడు.
పార్వతీశరీరమునుండి వచ్చి యీమె చండముండులను రక్తబీజుల
సంహరించి భక్షించెను. నూరక్షౌహిణుల సేనయు సయ్యసుద్ధమున
బును గలిసి యీమె కొకముద్దకు రారైరి. ఈమెయే దక్షిణలో
యంధకాసురులరక్తము త్రాగినది. అమీదనే హరుం డంధకుని
సంహరింపగల్గెను. ఈమెయే రక్తబీజుల రక్తము పానముచేసెను.
ఆమీద జాముండ యను శక్తియు వారిరక్తము ద్రావివేతకువాచి
మహాశక్తి కారకక్రసు నందించెను. ఈమె భక్తులుచేయు నమస్కా
మాత్రమునకు దృప్తివడయును. ఈమెకై నేనిం దొక కుండమును
నిర్మించితిని. ఇది స్పర్శమాత్రముచే సర్వతీర్థఫల మీయగలదు.
హరసిద్ధి దేవసిద్ధి ధర్మసిద్ధి యను త్రివిధసిద్ధులు చండికాదేవికుల
కో కుండతీర్థస్పర్శముచేతనే లభింపగలవు. ఇట్లే నవమండలు నేత్రమం
దధివసించియున్నారు. ఆశ్వయుజమాసమున నవరాత్రులలో మహా
సించికాని యేకభక్తముచేసికాని బలితర్పణాదులచే బూజించినవా
కేశక్తులు భూతప్రేతాది పీడలేకుండ రక్షచేయుచుండు. ఇవియ
వారించును. యోగిను లాపుణ్య నానందపెట్టెదరు. హరసిద్ధియం
దుర్గకు గుడివైపున భూతమాత యున్నది. గుహుడు మునుల నాశ్రయి
తటంబున భూతప్రేతాది రాజ్యాభిషిక్తుండై యమంత్రకము చేసి
బాహ్యము క్రోధకల్పితము అశ్రద్ధాదత్తమగు వన్నెము మీకు
దృప్తిగూర్చుగాక యని భూతప్రేతాదుల కొక కట్టడచేసెను. అప్పుల
గొంతకాలమున కాభూతాదులు దేవతలపైబడి వారి యాహారము
దినివేయుట కారంభించినవి. గుహుని వారు శరణొందిరి. అపుడు

కుపితుడైనంత నాతని భ్రూమధ్యమునుండి జ్వాలామాలికావృతయు భయంకరయు ద్వాదశలోచనయు నగు నొక భీకరశక్తి యుదయించి స్కందు నాజ్ఞచే శతకోటిశక్తి సమావృతయై మయూరవాహనయై భూతప్రేతాదుల జించి చెండాడెను. వారడలి శరణొందిరి. వైశాఖామావాస్యనాడు నన్ను గొలిచినవారికి సర్వాపదలు వాయునని వర మనుగ్రహించెను. ఆమెను నే నిండు గొనివచ్చి ప్రతిష్ఠించితిని.

—: (అధ్యా. రచ) సోమనాథ మాహాత్మ్యము :—

నారదుండు పార్థున కిట్లనియె. మున్ను చోలదేశమున ఊర్జయంతుడు ప్రాలేయుఁడు నను విప్రులుండిరి. వారు పురాణములందొక శ్లోకముం గనిరి. దాని యర్థమిది. "బ్రహ్మ పులస్త్యునికి ప్రభాసాదితీర్థ విశేషములం జెప్పెను. అచ్చట స్నానముచేయనివారితర తీర్థములెన్ని సేవించిన నేమిఫలము?" అని. అట్లు కని యటకేగుచు ద్రోవలో క్షుత్పిపాసావశులై మూర్ఛవడిరి. ప్రాలేయు డించుక తెఱుపిగొని మిత్రమా! తీర్థయాత్రలచే నొడలు బడలినకొలది "సోమేశ్వరుం డపరిమిత ఫలదానము లొనరించి భిక్షుకుం డగుచుండును." అనుమాట వినలేదా యని పలుకుచు ప్రాణావశిష్టుండయ్యు నట్లే తూలుచు దూలుచు ముందునకు సాగిపోవుచుండెను. అంతట గొలదిమేరలో నొక దివ్యలింగము భూమిం భేదించుకొనివచ్చి యతని ముందు దర్శనమిచ్చెను. ఆ పుష్పవర్షము కురిసెను. అది చూచి యూర్జయంతుండును "ప్రాలేయా! నీకై యీ సాగరతటంబున దివ్యలింగావిర్భావమయ్యెను. కావున నక్కడనే యుండు" మన ప్రాలేయుండు నిది నిజమే. అయినను నామనసు ప్రథమ సంకల్పితంబగు ప్రభాసమువంకనే యున్నది. మృత్యువు స్ఫుటముగా రానంతవరకచటికి బోవలసినదే యనునంతలో నూర్జయంతుడును. బడుచులేచుచు నేగుచుండగా నతనికి నట్లే దివ్యలింగ సాక్షాత్కారమయ్యెను. ప్రభాసక్షేత్రమును శివాలయమును వారి కెదుటనున్న

ట్లయ్యెను. సిద్ధేశ్వరసమీపమున నిట్లావిర్భవించిన సోమనాథుండే ఊర్జయంతుడు ప్రాలేయేశ్వరుడు నను పేరులొంది యుభయలింగాత్మకుండై భక్తుల ననుగ్రహించుచున్నాడు. సోమగుండతీర్థమున స్నానముసేసి యీలింగముల నర్చించిన ననంతఫలమ్మొలగు. బ్రహ్మ హాటకేశ్వరలింగము నిటనే ప్రతిష్ఠించి స్తుతించెను. ఆస్తవము శివసాలోక్యప్రదము.

(అధ్యా. ౮౯) అర్జును డడుగగా నారదుండు మహీనగర కమ్మునందలి పుణ్యతీర్థము లిట్లు వర్ణింపం దొడంగెను. మున్ను నేను భాస్కరుసన్నిధి కేగగా నాయన నీవు బ్రాహ్మణుల కగ్రహారము లిచ్చి యం దుత్తమవిప్రుల స్థాపించితివట. వారివిశేషము వర్ణింపు మనియె. నేను స్వీయులను ప్రశంసింపరాదు కావున నీవే యందేగి చూడుమంటిని. సూర్యభగవానుడు వృద్ధబ్రాహ్మణుండై యచ్చటికి వచ్చిన హారీతపరిముఖులగు ద్విజు లాతిథ్యము నొసంగెను. అప్పు డతిథిగా వచ్చి భానుండు "భోజనము ప్రాకృతము - పరమను నని రెండువిధములు, నేను పరమభోజనార్థినై యిం దేతెంచితి" ననియె. హారీతుం డామాట నాలించి కమఠుండను నెనిమిదేండ్ల కుమారునిం గాంచి యీబ్రాహ్మణుం డన్నమాట గ్రహించితివా? యని ప్రశ్నించెను. కమఠుం డిట్లనియె: తండ్రీ! నీకు మ్రొక్కెద. ఇంచుక వినరించెద వినుము. ప్రాకృతభోజనమనగా చతుర్వింశతితత్త్వాత్మకమని చెప్పబడు ప్రకృతిని దృప్తిపఱచుట. షడ్రసాత్మకమైన చోష్యలేహ్యాది పంచభేదమ్మొయిన భోజనముచే క్షేత్రము అనబడు దేహము తృప్తి గాంచును. పరమభోజనమనగా వినుము. పరమ మాత్మయే. నానా ప్రకారమగు ధర్మమును వినుటయే యాత్మభోజనము. అదే పరమ భోజనము. ధర్మమే యన్నము. దానిని వినువాడే భోక్త. అన్న క్షేత్రజ్ఞుడు. (జీవుడన్నమాట) దానిని తిను నోరనగా ధర్మమును విను చెవులే. ద్విజశ్రేష్ఠుండవగు నీ కాభోజనము నేను బెట్టెద. నీ వేదేని ధర్మము నడుగుము. శక్తికొలది యీవిప్రసదస్సునందు నిన్ను బ్రీతుం జేసెద, నన సూర్యుండగు నాయతిథి విశేషమ్ము నుండూచి

జంతు వెట్లుపుట్టును. అది బూడిదయై యేమైపోవును? అన కమతుం డిట్లనియె. గురుని కెఱిగి ధర్మమునకు బ్రాంజలినై వేదగీతమగు నీధర్మమును నాయోపినంత పలికెద. పుణ్యపాప తదుభయమిశ్రమము లగు మూడుకర్మములు సత్వరజస్తమోగుణ నిమిత్తములు జీవుని పుట్టుకకు గారణము. సాత్వికుడు చనిపోయి స్వర్గమంది కాలవశ మున మఱల గ్రిందంబడి ధనవంతుడు ధర్మపరుడు సుఖియు నగును" తామసుడు నరకమందును. యమయాతన ననుభవించి స్థావరజన్మ మందును. మహాపురుషసందర్శనాదులచే మానవు డగును. అయి కూడ దారిద్ర్యాదిదుఃఖవశుడగును. ఇది ప్రత్యక్షమే. మిశ్రకర్ముడు వాడు పశుపక్ష్యాది జన్మములంది మహాజనసంసర్గమున నరుండగును. ఎవనికి పుణ్య మెక్కువయు పాప మల్పము నుండువాడు మొదట దుఃఖమనుభవించి తరువాత సుఖియగును. దీనికి విపర్యయమున విపర్యయఫలము. మనుష్యజన్మపరికార మెట్లనిన; స్త్రీపురుషుల శుక్ల శోణితసంయోగమున జీవుం డేర్పడును. గర్భమధ్యమున నుండెనేని యాశిశువు నపుంసకుడనియు యెడమప్రక్కనున్న స్త్రీయనియు కుడి వైపు మెదిలెనేని పురుషుండనియు గ్రహింపవచ్చును. గర్భస్థశిశువు పూర్వజన్మస్మృతి నొంది దుఃఖించును. ఇక పుణ్యములు చేయుదు నని మనోరథపడుచుండును. ఇట్లు మాసములు పూర్తియై పుడమిం బడును. ఈదేహగేహమునందు గృహస్థు జీవుడే. బుద్ధియే గేహిని. ఇందే మోక్షమును స్వర్గమును నరకమును జూచును.

(అధ్యా. ౫౦) అన విని యతిథి శరీరలక్షణ మెఱుంగదలతు నన బాలుండు మానవశరీరమునకు మూలరూపమగు విరాట్శరీర మును వర్ణించి యామీద మానవశరీరస్వరూపము వివరించెను. మఱియు ప్రాచీనశ్లోకములు రెండు వినిపించెను. వాని భావ మిది. జీవు డాకాలములో నేదేశమున నేవయస్సులో శుభాశుభకర్మ మొన రించునో సరిగా నాదేశమున నావయస్సు నాయాకర్మను ననుభవిం చును. సుఖములు వేసవిమడువుల ట్లింకిపోవుచుండును. కాన పుణ్యకర్మ మొనరింపవలయును. పాపములను మానవలయును.

ప్రాణోత్క్రమణరీతియు నతిచిత్రము. యమకింకరు లావేళవచ్చి జీవుని లాగుదురు. శబ్దాది పంచతన్మాత్రలతో మనోబుద్ధ్యహంకారములతో బుణ్యపాపపాశబద్ధుండై జీవుండు మేనువిడిచి కొంపోబడును. పుణ్యజీవుల ప్రాణము శిరమునందలి యేడురంధ్రములనుండి పోవును. పాపుల ప్రాణ మధోభాగమునుండి పోవును. యోగుల ప్రాణములు బ్రహ్మరంధ్రమునుండి చనును. పోయిన మరుసటిక్షణములో నాతివాహిక శరీరము వచ్చును. అది జీవుని ప్రాణములచే నేర్పడినదే. అంగుష్ఠపర్వమాత్రమై సుసూక్ష్ముముగా నుండును. యమకింకరు లాసూక్ష్మదేహమునే దక్షిణముగా గొంపోవుదురు. పాపుల కామార్గము ఘోరయాతనారూపము. పదిముహూర్తములలో గమ్యస్థానము చేరును. అదే వానికి వేలసంవత్సరములట్లుండును. క్రౌంచలో వైతరిణీనది దాటును. అక్కడ యమదర్శనమగును. పాపులకు యముడు భయంకరుడుగా గన్పించును. పుణ్యులకు సౌమ్యమూర్తిగా గోచరించును. మనుష్యలోకమునకేగువారు. తక్కిన జీవులు చనిన క్షణములోనే యవ్యయోనులం బడుదురు. కావుననే మనుజులకే ప్రేతశబ్దమున్నది కాని యితర జీవులకు లేదు.

ధార్మికులు ఆరామాది ప్రతిష్ఠలు చేసినవారు సుఖమార్గమున నేగుదురు. చిత్రగుప్తుఁడా యాజీవుల పాపపుణ్యముల లెక్కను యమునికి మనవిచేయును. నరుడు సంవత్సరమువరకు ప్రేతలోకమున నుండును. ఆమీఁద మరల శరీరమునందును. బంధువులిచ్చు నుదకుంభదానాదులచే శ్రాద్ధాదులచే నా సంవత్సరము నాతడు పెంపొందును. తా నంతమున్ను జేసికొన్న యన్నదానాదుల ఫలముకూడా యపు డనుభవించును. అట్టిదేమియు జేసికొనినవా డాకలిదప్పికలకు గురియగును. బందుగులిచ్చు నుదకాదులు నదీరూపము నొంది వానికందును. నెల నెల బెట్టు శ్రాద్ధము లంతియే. అవి పెట్టనిచో వానికి ప్రేతత్వవిముక్తి యుండదు. ప్రేతలోకములోని దినము మనుష్యలోకములోని దినము నొక్కటే. కాన సంవత్సరముదాక

రోజు రోజు ప్రేతనుద్దేశించి యిక్కడ అన్నము పెట్టనలయును. ఆలోకమున స్నేహానికులను యమగణము బహుభయంకరులై జీవుని గాపలా కాయుదురు. సంవత్సరమయిన తరునాత నాజీవునికి దేహము సంపూర్ణమగును. పాపి ఘోరదేహమున నరకమునకు బుణ్యుడు పుణ్య దేహమునంది స్వర్గమునకు నేగును. రౌరవాది లథోలోకములు, సురలోకాది సత్యలోకముదాక పుణ్యలోకములు. యజ్ఞశీలురకు సురత్రియార్చకులకు బ్రేతలోకము లేదు. యుద్ధనిహతులట్లు వారూర్ధ్వలోకగాములయ్యెదరు. శుద్ధపుణ్యముచే దివంబును శుద్ధపాపముచే తమోంధలోకములను పాపపుణ్యమిశ్రమంబున స్వర్గనరకములను జీవుడందును. నాగురు నుపదేశానుసారము నీ ప్రశ్నత్రియమున కుత్తరమిచ్చితి నింకేమివలతు నది యడుగుమనియె.

—: పాపకర్మఫలములు :—

(అధ్యా. ౫౧) అతిథి "నాస్తికులల్పమతులై కల్పఫలమున్నదా లేదా యని సంశయింతురు. వారిసందియము వాయుట కనువుగ దెల్పు"మన గమథుండిట్లనియె. స్థిరమతివై నేజెప్పినది వినవలయును. బ్రహ్మహత్యాపాతకుడు క్షయరోగి యగును. మద్యపాయి పుప్పి దంతములు గలవాడగును. స్వర్ణస్తేయి పుప్పిగోళ్లు వడయును. గురు తల్పగామి చర్మరోగము లందును. వీరితోడి సంసర్గముచేసినవా డీరోగములన్నిటిం బడయును. సాధువుల నిందింప విని చెవిటి యగును. తాను నిందచేసి మూగవా డగును. గురునాజ్ఞ చేయనివా డపస్మారరోగము (మూర్ఛ) నందును. గురు నవమానించి కృమి యగును. పూజ్యకార్య ముపేక్షించి మతిభ్రష్టుడగును. సాధుద్ర వ్యము హరించి యెన్నియడుగులువేయునో యన్నాళ్లు కుంటివా డగును. ఇచ్చి లాగికొన్నవాడు తొండజన్మ మెత్తును. పెద్దలు కోపిం పగా వారిని బ్రసన్నులం జేయనివాడు తలనొప్పికి గురియగును. రజ స్వలాసంగమంబున చండాలుడగును. వస్త్రములు దొంగిలించి చిత్ర యగును (శ్విత్రము=బొల్లి శ్వేతకుష్ఠు) నిప్పంటించినవాడు నల్లకుష్ఠు

యడుగుకొని తినువాడగును. అభక్ష్యభక్షణము చేసినవాడు గండమాల యను రోగమందును. మద్యమును దయారుచేయువాడు స్త్రీవియోగమందును. అన్యాయముగా జ్ఞానమును బడసినవాడు మూర్ఖుడగును. శాస్త్రచోరుడు మెల్లకంటివాడగును. పుణ్యకథను ద్వేషించి కృమివక్త్రుడగును. దేవబ్రాహ్మణగోవితతిజీవనము హరించినవాడు కక్కుకొనుచు భోజనము చేయువాడగును. తటాకారామభంగము చేసినవాడు చేతులులేనివాడగును. వ్యవహారమున గపటియైనవాడు భృత్యవశుడగును. పరదారరతుడు నపుంసకుడగును. కువైద్యుడు వాతరోగి గురుతల్పగామి దుశ్చర్మవ్యాధిగలవాడగును. సగోత్రస్త్రీగామి నిస్సంతగును. చెల్లెలు తల్లి (నరుసలో) కోడలినిబొంది బీజహీనుడగును. కృతఘ్నుడు సర్వకార్యభంగమందును. సర్వపాపములు వానిఫలమునుగూర్చి చిత్రగుప్తుం డేని చెప్పజాలడు. ఈ పాపులు నరకములంది కిందపడి బహునీచయోనులం బుట్టుదురు. చెప్పిన లక్షణములతో జనింతురు. ధర్మచింతనసేయక వ్యసనగ్రస్తులయినవారు పాపశేషముగలవారని తెలియవలెను. ఎవరిపాపమంతమైనదో ఎవ్వరు స్వర్గాగతులో వారు ధర్మైకచిత్తులై వ్యసనరహితులై యుందురు. పరిశుద్ధకర్మముచే ముహూర్తమైన జీవించుట మంచిది. లోకద్వయదూరు నొనరించు పనిచేసి కల్పాంతమునకు జీవించుట వ్యర్థము. నీ యడిగిన దానికి మంచియో చెడ్డయో ప్రత్యుత్తరము చెప్పితిని క్షమింపు మనెను. కశ్యపుని యీ వచనము లాలించి సూర్యభగవానుడు ప్రీతుండై ప్రశంసించెను హారీతప్రముఖులం గని నారద భగవాను డెటెంగించినట్లు మీరెల్లరు పవిత్రులు. నేను సూర్యుండను. మిమ్మా జూచు కుతూహలమున వచ్చితిని. వర మర్థింపు డన రవి నర్చించి విప్రులు తా మిచటన యుండ నర్థింతుమనిరి. జయాదిత్యుడనుపేర భాస్కరుం డచటంత ప్రతిష్ఠ నుండెను. కశ్యపుండు గొనియాడ భానుండు ప్రీతుండై 'వత్సా! నీస్తుతిచే ప్రీతుండనైతి. నీవు సర్వజ్ఞుండవయ్యెదవు. మీ తండ్రి స్మృతికారుడు కాగలడు. (హారీతుండు రచించినది హారీత స్మృతి ప్రసిద్ధము) నేనీ స్థానమంద యుండెద ననెను. ఆశ్వయుజ మాసమున భానువారమున

నీస్వామి నర్చించుటవలన కోటితీర్థఫలము గల్గును. ఇది సర్వపాప హరము. సర్వపుణ్యప్రదమును.

—। కోటితీర్థమహిమ ।—

(అధ్యా. శిఏ) కోటితీర్థము లిం దెట్లు వచ్చినవని యర్జునుండు ప్రశ్నించెను. దేవర్షి నా ప్రార్థనచే బ్రహ్మ యిచటకు వచ్చి కోటి తీర్థస్మరణ మొనరింప నవి యెల్ల యిందు వచ్చియున్నవి. లింగ ములు వాట్లే యిచటికి వచ్చినవి. విధియే యిచట మనసుచే నొక సరస్సును నిర్మించెను. అట్టి యిచట నర్చించిన లింగ మత్తీశ్వర మనంబడును. భరద్వాజ గౌతమ లింగములు ప్రతిష్ఠితములయినవి.

(అధ్యా. శి3) త్రిమూర్తులు క్షేత్రపాలకులుగా నాలాక్ష్మ క్షేత్రమునం దున్నారు. విప్రులు శత్రుపీడితులైనప్పుడు ప్రాచ్యాహ్న మున ఋగ్వేదము మధ్యాహ్నమున యజుర్వేదము తృతీయ యామ మున సామమును తార స్వరమ్ముగా బఠించి శాపమిత్తురేని శత్రువ్రజ లేడురోజులలో నేడాదిలో మూడేండ్లలో నెస్సుడో నశించుదురు. ఇచట దర్భాంకురముతో నేనొక సరస్సుం ద్రవ్వి తీర్థోదకము తెచ్చి నించితిని. ఇట నాశ్వయుజ భానువారమున శ్రాద్ధాదులు పెట్టిన పితృ తృప్తియగును. ఇచట గ్రహశాపమోచనమునకై నాగేశ్వరలింగమును నాగులు ప్రతిష్ఠించిరి. నాగతీర్థమున స్నాన మాడి యీ లింగము నర్చించిన వారికి సర్పభయము లేదు.

—: (అధ్యా. శిర) నారదక్షేత్ర ప్రశంస :—

నారదుండు నరున కిట్లనియె. నామూర్తియు నీక్షేత్రమున ప్రతిష్ఠితమైనది. ఛత్రదండాదుల దాల్చి నేనిచ్చట నే వసింతును. కార్తికశుక్లైకాదశినాడు నన్నిచట నర్చించినవారిని గలిదోషము లంటవు. అనినవిని ఫల్గునుండు బ్రహ్మప్రభుని కిట్లనియె. సర్వభూత

సముండవు రాగద్వేషవర్జితుడవు నయ్యు నిలిచినచోట నిలువక వాయువువలె మెఱుపువలె ముల్లోకముల ద్రిమ్మరుచుందువు. దేవా సురగంధర్వాదులకు గలహాములు పెట్టుటయే నీపనియట్లున్నది. నీకే భూతమందుగాని దయయున్నట్లు గనిపింపదు. నాకాబాల్యముగల యీ సంశయమును నీవ వారింపవలయును. బాణము గ్రుచ్చుకొన్న లేడియట్లు నీ యీ యపయశస్సునకు నేను బరితపించెదనని యర్జునుండు ప్రశ్నింప సురమౌని నవ్వి యటనున్న బాభవ్యుండను మునివంక దిలకించెను. అతడును నించుక నవ్వి యర్జున! ఇది యందఱికిని గలుగు సంశయమే. నేనిందుల కుత్తరమ్మిచ్చెద. కృష్ణునివలన నేనది వింటి నని యిట్లు చెప్పందొడంగెను.

మున్ను గృష్ణుండు మహాసాగరయాత్ర చేసెను. గుహేశ్వరాదిలింగముల నర్చించెను. ఉగ్రసేన వసుదేవ బలరామాదులతో నచట పరివేష్టితుండైన కృష్ణునిగని యుగ్రసేనుండు నీవడిగినట్లే యడిగిన నాతం డిట్లనియె. నీవు నారదునిగూర్చి యనినమాట సత్యము. దక్షప్రజాపతి సృష్టివెంపునకు బుట్టించిన కుమారుల కీతడు విరాగోపదేశము చేసి సృష్టివిముఖులం జేయ మున్నీయన నాతడు శపించెను. తనంత వారించుకొన వలంతియయ్యు నాశాపం బను గ్రహముగా నంగీకరించె. సాధువులు క్షమావైభవులుగదా! జీవుల వినాశము గుర్తించి యితడు వైరమును బెంచును. సత్యమునే పల్కును గాన పాప మాతని నంటదు. ఎందెందు దిరుగుచున్న నీతని మనంబు ధ్యేయవస్తువునుండి కొంచెమేని చెదరదు. మహేంద్రప్రోక్తమగు నారదస్తోత్రముచే నేను నీదివ్యదర్శనుని వినుతించుచుండుదు. అని కృష్ణుం డన నుగ్రసేనుండు నారదస్తోత్రమ్మునేసి నారదప్రతిష్ఠితులగు విప్రులకు బుష్కలముగా దానములు సేసి సురమునికృపకు బాత్రమై ద్వారపతి కరిగెను.

(అధ్యా. ౫౫) నారదుం డిట్లనియె. అక్షపాదుడను మహాయోగి గౌతముండను నామాంతరము గల్గియుండెను. అమ్మహర్షి యహల్యాప్రియుండు. గోదావరిం గొనివచ్చిన దాయనయే. గుప్త

క్షేత్రమున నతడు దీవ్రతపమ్మొనర్చి యీ లింగముం బ్రతిష్ఠించి యోగసిద్ధులు వడసె నని నరున కెఱింగించి మఱియు నాత డడిగిన యోగవిధాన మానతిచ్చెను.

(అధ్యా. ౫౬) బ్రహ్మేశలింగము. సృష్టి కార్యసిద్ధింగోరి బ్రహ్మ ప్రతిష్ఠించినది యిది. మోక్షేశ్వరలింగము నేనే ప్రతిష్ఠించితినని నారదుండు తెల్పెను. మహీనగరంబున అతిక్రుండ సమీపమున గేదారలింగము స్థాపింపబడినట్లు వర్ణితము. (అధ్యా. ౫౭)

-: అధ్యా. (౫౮) అర్జున తీర్థయాత్రా సమాప్తి :-

నరుడు గుప్తక్షేత్రమహిమ మ్మానతిమ్మని యర్థించిన నారదుం డిట్లనియె. మున్ను సర్వతీర్థ దేవతలుం గలిసి బ్రహ్మసన్నిధి కేగిరి. పరమేష్ఠియు వారి రాకచే దన సదనంబు పవిత్ర మయ్యెనని పరిశం సించి కుమారుండగు పులస్త్యుని నాయాతీర్థ దైవతమ్ములకు యథా విధి నర్ఘ్య మిమ్మని యాదేశించెను. అంత బులస్త్యుండు వీరిలో దర తమ భేద మ్మరయ వేడెదనన జతుర్ముఖుండు స్వయమ్ముగ నా పూజా ద్రవ్యమ్ముగొని యేగి ఓ తీర్థదేవతలారా! మీ యందఱిలో నెవ్వ రున్నతులో తేల్పుండన నాతీర్థ సదస్సునం దొక్కరును మారు పలుకరైరి. ఎట్టకేలకు మహీసాగరసంగమక్షేత్రము "నాకీ యనర్ఘ్య మగు నర్ఘ్యమిమ్మమ్ము నా కోటికళత్రైన నిండెవ్వరు సరిపోలరు అవని సర్వతీర్థద్రవ భావమంది మహీనామక నది యయ్యె. కాన నాయం దఖిల తీర్థసారమ్ము గలదు. గుహుండు కుమారేశ్వరలింగప్రతిష్ఠ నిచ్చటన సేసె. నారదుండును భూసుర స్థానమ్ము నిక్కడన కల్పించె" ననినంతట నటనున్న వారెవ్వరును గిమ్మనకుండ యూరకుండిరి. అంత ధర్మదేవత లేచి యిందరు మహానుభావులుండ నీ తీర్థము తానతీర్థరాజమ్మ నని స్వోత్కర్షమ్ము చాటుకొనియె. అహంకార ముచే నాత్మప్రశంస చేసికొనుట నీచము. స్తంభమనగా గర్వము. దాననే స్తంభతీర్థమ్మనంబడెను గాబోలు. కాన యిది యప్రసిద్ధము ధ్వస్తప్రాయము నగుంగాక యనెను. అంతట హాహాకారమ్ము పుట్టి

యోగీశ్వరుండను గుహుం డతేంచి యాతీర్థమ్ము సర్వోత్తమమ్మనియె. అంత ధర్మమూర్తి 'స్వామి! నే నీ తీర్థమహిమంబుం గూర్చి శంకింపను. కాని యాత్మస్తుతి నింద్యంబంటిని కావున వీనిని శాసింపవలయు. కాదందురేని నాముద్ర నిక్కడన పెట్టిపోయెద ననియె. ధర్మముద్రాత్యాగంబుంగని ప్రస్తావోచితమ్ముగ నేనిట్లంటిని. ధర్మదేవతకు నమస్కారము. నీవు ముద్రాధికారముం బాసిన మాకును విశ్వమునకు నిక ప్రతిష్ఠ యెట్లు? యోగీశ్వరుండగు గుహుం నింగూడ నీవు సమ్మానింపవలయు. శివునట్లు శినకుమారుండును సత్కారార్హుండ. ఈతీర్థ రాజమ్మునెడ ననుగ్రహము సూపుము. అన విని మాతండ్రి బ్రహ్మయు నో ననియె. అంత ధర్మదేవత "సిద్ధుండగు గుహునకు నమస్కారము. నీకు మేము కింకరులము. ఇది స్తంభతీర్థమ్మనియే ప్రసిద్ధినందు గాక! సర్వఫలమ్ములిం యథోక్తంబుగా లభించుగాక!" యని వరమిచ్చె. దీనికి విశేషఖ్యాతి రావలెననియే యప్సరఃపంచకము నిందు మొసలిరూపమున బనిచితిని. నీచే వారు శాపముక్తి నందిరి. నారాయణుండును నయుండవగు నీవును సాధుపరిత్రాణమ్మునకు నసాధు వినాశమ్మునకు నవతరించిరికదా! కావున నీకీ తీర్థఫలమ్ములు సకలమ్ము వినిపించితి. ఇది విని యెవ్వండేని సర్వపాపముక్తుండగు." నన విజయుండు విని సుర మునిం బ్రశంసించి నారదాదుల యనుమతిగొని ద్వారక కరిగెను.

(అధ్యా. ౫౯) -: బర్బరీకోపాఖ్యానము :-

శౌనకుండు సూతున కిట్లనియె. మును సిద్ధలింగప్రసంగంబున సిద్ధమాతప్రసాదంబును చండిలుడు విజయుడు ననువారు వడసిరంటివి. వారెవ్వరో తెలుపుమన నుగ్రశ్రవుం డిట్లనియె. మున్ను పాండవులు ద్రౌపదీవివాహానంతరము ధృతరాష్ట్ర) ననుమతంబున వాసుదేవసంరక్షితులై యింద్రప్రస్థమ్మున సభాస్థలి నధివసించి వివిధపుణ్యకథలు వినిరి. అచ్చటికి భీమపుత్రుండగు ఘటోత్కచుం డరుదెంచిన నందఱు

నాదరించిరి. యుధిష్ఠిరుండు ధర్మకుశలప్రశ్నమ్ము [illegible]. [illegible]
ఘటోత్కచుండు ప్రభూ! దుష్టుండగు నాకొమ్మ మాయ [illegible] గొని మీ సం
వాని రాజ్యమ్మున కేన రాజైతిని. మాయమ్మ [illegible] మిసరించి
దర్శనమ్మ్ము సేయు కుతూహలంబున వచ్చి [illegible] మ్మునకు
యుపావనమ్మ్ము సధిగమించిన హైడింబి కుచిత [illegible] మ్మవ్వనియను
నానతిమ్మన నరకారి యిట్లనియె.

నరకుని కాప్తమిత్రుండు మురుడను డైత్యుండు ప్రాగ్జ్యోతిష
పురమ్మున నున్నవాడు. వానిని నేన సంహరించితిని. అంతట వాని
కూతురు కామకటంకట యనునది నాపై నసికి మచ్చను. దానితోడి
తీవ్రసమరంబునకు విసివి కినిసి చక్రమ్మెత్తితి. అంత నాయస్త్రదే
దేవి నాయెదుట నిలిచి "కృష్ణ! దీనిం జంపకుము. నీ నా జీయస్త్ర
మును వరముగా నిచ్చితిని. దీనిబుద్ధియు శక్తియు నప్రతిమములు.
మూడురాత్రు లిట్లు పోరియు నీకిది లొంగ లేదుగదా! అనుమె.
నేనిదె విరమించెద నీవిద్దానిని విరమింపజేయు మంటిని. అంత నాము
దేవి యాకన్యం గాగలించుకొని యితనిం బయింప నీకు శక్యముగాదు.
నీ కీ జనార్దనుండు కాబోవు బంధువు. ఈతనిం [illegible] సగ్గరిం
పుము. అనిన నాబాలిక సమరంబు మాని నా పాదములం [illegible]
నేనును నామాహార్వాని భగదత్తుని పురంబున నుండుమని [illegible]
ఆమె హైడింబికి దగినది. దానిరూపము పిగ్గుసముండ [illegible]
టుచితంబుగాదు. కాని యది "నన్నెన్నవ్వాను నిరు [illegible]
గెలుచునో యాతడ నాకు భర్తకావలయు" నని [illegible]
అనేకు లామె నెదిరించి వెనుదిరిగిరి. సమరంబునం గాయమొం
గాని దానిని గెలువగలవారు లేరు. మ [illegible]
కావున దానిం గైకొనగలండన యుధిష్ఠిరుండు "మాధవ! దాని
సుగుణంబులు వేయేల? పాలలో విషమ ట్లొక్కటియ యనలక్షణంబు
చాలును. ప్రాణములకంటె ప్రియుండగు భీమునికొమరుని ఘటో
త్కచు నట్లు చేతులార పారవేసికొందుము? దేశదేశముల నింక
స్త్రీలులేరా? వానిలో నొకతెం దగినదానిం జెప్పుము." అనెను.

భీముండు హరిసముచితంబ యానతిచ్చె. ధర్మరాజు పుత్రమోహం బున నన్నది నాకంత నచ్చలేదు. వీరు లాత్మ ప్రఖ్యాతి నార్జింప వలయును. అట్టి ఖ్యాతి యసాధ్యకార్యాచరణంబునంగాక మఱి యెట్లు లభించును? ఘటోత్కచు సంరక్షణంబు మనవశంబులో లేదు. విధాత వీని నిచ్చెను. విధాతయే వీనిం బాలించును. మున్ను భీష్మాం డొక్కడే చని కాశీరాజకన్యకలం గెలిచి తెచ్చె నట్లు వీ డొక్కడ యేగి మార్వాం దేవలయు. అనిన నర్జునుండు భీమువచ నంబు కేవల పౌరుషప్రధానముగా నుండి దుర్బలముగా గన్పట్టు చున్నది. ఇది దైవకృత మనినప్పుడు ప్రబల మనిపించుచున్నది. కామాఖ్యదేవత ము న్నన్నది యన్యథంబు కానేరదు. కాన ఘటో త్కచుండు కలహంబునకు జనుటయే న్యాయభిమత మనియె. కృష్ణుండు నది సమర్థించె. అంత హిడింబా తనయుండు సూర్యాక్ష కాలాక్షమహోదరాదులతోగూడ గగనపథంబున ప్రాగ్జ్యోతిష పురమ్మునకు జనియె.

(అధ్యా. ౬౦) ఘటోత్కచుండు చని ద్వారంబున నున్న కర్ణప్రావరణయను దానిం కామకటంకట చెలియగుదానిం జూచి తనరాక తెలిపిన నది నీరూపమ్మునకు మోహించితి. నీ పాదమ్ముల ప్రాలెద నీవచనమనువర్తించెద నన్నుంగూడి మోదింపుము. నీవెక్కడ, యామార్వి నెదిరించు టెక్కడ? అనెను. అంత భీమసుతుండు నీయుద మానురాలిం జూడవలయు జయింపవలయు లేదా దాని కోడి కామునకు లింతము న్నందినగతి కేనునుం బోయెద కావున నీరాక దాని కిప్పుడ నివేదింపుమన నది పోయి విన్నవించిన కామకటంకటయు 'చెలి! వీల జాగుసేసెదు. దైవవశమున నాసమయంబు సఫలంబగు సమయంబయ్యే గాభోలు' అనిన చేటి ఘటోత్కచుని లోనికిం గొనిపోయె. సర్వా భరణభూషితయై తటిల్లతవోలె నూయెల నూగుచున్న కామినింగని మనంబున మోహంబుగొని, వజ్రనిష్ఠురహృదయ! నీయతిథినై వచ్చితి. ఉచిత సపర్యలిచ్చి నన్ను మెచ్చింపుము" అన విని యది యచ్చెరువువడి వానిరూపసంపదకు ముచ్చటయుంబడి 'అయ్యో!

నేనేల యింతకు మున్నొక ప్రతిజ్ఞసేసితి? అది నేను జేయకుండిన నిప్పటి కేనాడో యితడు నాపతియై యుండెడివాడు' అనుకొని 'ఊరక నిటువచ్చితివి. బ్రతికి సుఖాన వెనుక కేగుము' అనెను. భైమియు దాని నపాంగములంగని చరాచరగురుండగు నంబుజోదరు దలచికొని యిట్లు కథ నారంభించెను.

ఒకకామునికి రెండుభార్యలుండిరి. అవ్వలు వానిభార్య చనిపోయెను. ఆపిల్లను బెంచి పెద్దచేసెను. అది వయసు వచ్చి జనంబుల మురిపింప దానియెడల నాకామునిమనస్సు చలించెను. అప్పుడు దానింజేరి నీవు ప్రాతివేళ్ళకుని పుత్రివి. నిన్ను భార్యను గాగోరి నేను పోషించితిని. అన నది నిజమేకాబోలునని బతిగా వానింగొనియె. అవ్వల నమ్మదనగాద్దభంబునకు దానియం దొక యాడపిల్ల పుట్టినది. ఆపుట్టినపిల్ల వానికి చౌహిత్రియగునా కూతురగునా చెప్పుము" అనిన విని యాకామకటంకట పలుతెఱం గుల జింతించి సమాధానంబు నిర్ధరింపలేక యోడిపోయి శక్తింజేకొని చేతుల నుయ్యేలబంగరుగొలుసులంగొట్టిన కోట్లకొలది రత్నస్తంభములువచ్చి పైకొనియె. అంత హైడింబి దానిం బ్రిందకు బడదోసి కత్తికొని కుత్తుక నెడమ పాదమ్మున నొక్కి కుడిచేత వానిముక్కు గోయ నెంచెను. 'నాథ! నీప్రశ్నచే శక్తిచే బలముచే నేన యోడితిని. నీకు నమస్కారము. నేను నీకింకరిని వదలిపెట్టుము. నీకోర్కె యనతిమ్మనె. ఘటోత్కచుం డట్లయిన నిన్నిదే విడిచిపెట్టెద. నీబల మ్మించుకేనియున్న జూపుమన నది, నీవు కాలనాభుండను గుహ్యకాధిపతివనియు నరువదికోట్లమందికి బతివనియు యక్షుల రక్షింప నవని నవతరించితివనియు కామాఖ్యదేవత నాకింతమున్న తెలిపినది. అది తలంపునకు వచ్చెడిని. ఈయిల్లు నీదియ. నీయాజ్ఞానువర్తిని నేను నన ఘటోత్కచుండు రహస్యవివాహం బుచితంబుగాదు. బంధుసమక్షంబున నది యయ్యెడుంగాక యన నదియే యవ్వీరుని వీపున నెక్కించుకొని యింద్రప్రస్థమ్మున కరుదేర వాసుదేవసమక్షంబున సర్వబంధుసమ్మోద మమ్మగ నయ్యుపురకు వివాహోత్సవంబు పరివర్తిల్లె. అవ్వల

హిడింబవనమ్మున స్వారాజ్యమున కతడు ప్రభువయ్యె. ఆయిర్వురకు నొక సుతుడుదయించి బర్బరీకుండను పేరందె. వానితో భైమి యుదు వంశ నాథుం భజియింతమని ద్వారక కేతెంచెను.

(అధ్యా. 67) ఆరాక్షసు లిర్వురు నరుదెంచుటగని ద్వారకా వాసులు వెరగంది యుద్ధసన్నద్ధులైరి. ఘటోత్కచుండు రెండుచేతు లెత్తి తనపేరు చెప్పికొని భక్తిభావంబున భగవంతుం గృష్ణునేవింప వచ్చితినని యార్చె. వారేగి హరికెరింగించిన నాత డానందంబున నయ్యిర్వురను సన్నిధికి రావించి వాత్సల్యమ్ము వాటించె. అప్పుడు బర్బరీకుండు యదుకులస్వామి కెరగి నాకును నాకులంబునకు నేయది శ్రేయస్కర మ్మది యానతిమ్మనిన శ్రీకృష్ణుం డిట్లు పలికెను. వత్స! నీవు బలలాభంబునకు దేవ్యారాధన మొన్మరింపు. నీకు సుహృదయుండను పేరేన యొనరించెదను. అదియు మహా సాగర సంగమక్షేత్రమున నసంతఫలదంబగు. అన నాత డక్కడనే దేవీసాక్షాత్కారంబు వడయ నేగె. అవ్వల విజయుండును నొక మగధదేశ బ్రాహ్మణుండు కాశీక్షేత్రమందు విద్యాబలము వడసి దేవీసేవనంబున విద్యాఫల మందవలయు ననియిట కేతెంచెను. స్వప్నమున దేవీనిచయంబు కానిపించి "యీభక్తుడు నీకు దోడగు నీవు సిద్ధమాత ముందటివాకిట గూరుచుండి విద్యల సాధింపు" మనిరి. కృష్ణచతుర్దశియం దుపవాసముండి విజయుండు శుచియై యచటి లింగముల నర్చించి దేవీ సమర్చనము గుగుమంత్ర ప్రారంభముగా నారంభించెను. బర్బరీకుని సహాయుండవు గమ్మని యర్థించెను. గానో శ్వరకల్పమున దేన్యారాధనముసేసి తిలకంబుదాల్చి యష్టోత్తరశతము జపంబుసేసి దశాంశము గుటికాహోమంబు సేసి సిద్ధివినాయకు బూజించి క్షేత్రపాలు నారాధించెను.

(అధ్యా. 68) మున్ను దారుకుడను రాక్షసునివలన బీడ లంది దేవతలు గౌరీసమేతు శివుని దర్శించి విన్నవించుకొనిరి. పార్వతి కృపావేశమందిన శితికంఠు కంఠంబునం గల నలుపును గ్రహించి భయము గలిగించు నొక స్త్రీరూపమును సృష్టించెను. అం దాత్మశక్తి

నావేశింప జేసి "నీవు మిక్కిలి నల్లగానున్నావుకాన కాళిక యను పేరందుము దేనారియగు దారకు సంహరింపు"మనియె. ఆశక్తియు నార్చుచు నప్పుడ యేగి వానిని రణంబున గూల్చె. మఱియు నాశక్తి యవంతీపురస్మశానమున నిల్చి మహారావము లొనరించె. ఆ ఘోషకు ముల్లోకములు దద్దరిల్లెను. అపుడు రుద్రుడు బాలుడై యామెదరి నేడ్చుచుండ జాలిగొని యాకాళి యాశూలి నంకతలంబు నందిడికొని పాలిచ్చె. పాలనెపంబున నామెలోని కోపమ్మెల్ల నాకుహ నాబాలుండు గ్రాగివైచె. ఏశితికంఠు కంఠమ్ము నలుపున కాళిక యయ్యెనో యాశంకనిపీతక్రోధభావయై సౌమ్యస్వభావయగుటయు నుచితమకదా! ఆమీద శివుడు బాలరూపమ్ము విడువ నెంచగా దేవతలు బెదరి వలదనిరి. శంభుండును 'మీరు భయపడవలదు. కాళి కను సౌమ్యరూపంజేసితిగదా! ఇంకను మీకుభయమగునని మఱి కొందరు బాలురను సృజించెద. వా రరువదినల్లురు క్షేత్రపాలు రయ్యెదరని ముఖంబునుండి వారల గల్పించె. స్వర్గమున నిరువదియైదు గురు పాతాళమున నట్లను, భూలోకమున బదునల్లురు నుండి పాలింపుడు. ఈకుక్క యొక్కటి స్మశానమున వాహనముగా నుండును. రాజమాషము బియ్యముకలిపిన యన్నము మీకు నైవేద్యంబిడి మిమ్మారాధింపక యెవ్వడేమి చేసిన నది నిష్ఫలమగును. ప్రేత రాక్షసు లది తినివేయుదురు.' అని రుద్రుం డంతర్ధాన మందెను. ఈమీద నాక్షేత్రపాలుర యారాధనవిధానమును తెల్పబడినది. (క్షేత్రపాలకల్పము అని దీనికిపేరు) మున్ను కలాపగ్రామవాసులతో గొనిరాబడి సునందయను బ్రాహ్మణి విధవ మహీతలమున దపమ్మొనరించి లింగసప్తకము నర్చించి దేవీపూజ సేసెను. ఆమె యుమాలోక మంది యొకయంశమ్ముతో నా నదీతీరమున 'వటయక్షిణి' యను దేవత యయ్యెను. ఈమె నర్చింపక యేమిసేసిన నిష్ఫల మగునని శంకరుండు నిర్దేశించె విజయుండు నీమహిమ యాలించి సిద్ధాంబికను స్తుతించి యపరాజితయను వైష్ణవీ మహావిద్యను జపించెను. ఆమె స్మరణమాత్రంబున సర్వదుఃఖక్షయమ్మగును. (అపరాజితావిద్యా మంత్రము మూలమునం జూడవచ్చును).

(అధ్యా. ౬౭) రావికింద లాహోవహ్నియందు(లక్ష-తోనైన యగ్ని) కేసరప్లుతంబులగు (కేసరములు=నాగకేసరములు) నావాలను బల అతిబల యను మంత్రముతో హోమము సేయుచుండగా మొదటిజాము గడచినంతట నొకస్త్రీ యేతెంచెను. ఆమె రక్తసిక్త మగు వస్త్రము ధరించి శిరస్సు మీదికెత్తికొని చారుణాక్షియై తెల్లని దంతములుకలదై భయమ్మునకు గూడ భయముగూర్చునదై వచ్చెను. మఱియు బిగ్గరగా నది యేడ్చెను. అది చూచి విజయుడు బెదరిన ట్లప్పటి కప్పుడు క్షోభించెను. బర్బరీకుండు మాత్రము నిర్భయుండై యెదుటబడెను. మఱియు నామెకంఠంబు గౌగలించుకొని యామె కంటె రెట్టింపుగా నేడ్చెను. వానింజూచి యామె చేతిక త్తెర పార వేయుదాక కంఠంబు బిగబట్టిన నది కదలలేదయ్యె. మఱియునది వెడ బొబ్బలు వెట్టెను. ఆమీద రక్షింపు వదలు వదలు మని మెల్లగా ననెను. దయాళువగు నాతడు వదలినంత వాని పాదములం బడెను. నీ శరణందెద దాసి ననెను. మహాజిహ్వాయను రాక్షసిని. కాశీస్మశాన వాసినిని. నాకు ప్రాణదక్షిణ యిత్తువేని తపముసేసికొందు. తప్పిన భస్మమయ్యెద ననిన వీరుడు బహుశపథంబులం గట్టడచేసి వదలిన నది వనమ్మునకు బోయెను.

తరువాత నొక యర్ధరాత్రమున నొక గర్జనము వినిపించెను. అంధకార మావరించెను. అంతలో శతశృంగంబగు పర్వతము కని పించి రాళ్ళను రక్తమును వర్షించెను. బర్బరీకుండు భయపడక దానికి రెట్టింపు పర్వతాకారము దాల్చి యొండొకటి డీకొల్పెను. అవ్వలిశైలము చూర్ణమయ్యెను. అందుండి వచ్చి యోజనశరీరుండు నూరుతలలు నూరుకడుపులు గలవాడు ముఖములనుండి యగ్ని జ్వాలలం గ్రక్కుచు రేఫలేంద్రుండనువాడు పసువెత్తెను. బర్బరీ కుండు వానితో సమానమగు రూపములదాల్చి వెంబడించెను. ఇర్వు రకు బాణయుద్ధము తీవ్రమ్మయ్యె. తుదకు బర్బరీకుండు వానిని బట్టు కొని త్రిప్పి నేలమీద మూగ్నేయమూలగా మహీనది యొడ్డునకు విసరెను. అక్కడనే రేఫకేంద్రమను గ్రామ మేర్పడి యిప్పటికి నున్నది.

మూడవజామున పర్వతమువంటి ద్రుహద్రుహాయను యొక కంచరగాడిద వచ్చెను. ఘటోత్కచతనయుండు దానిముట్టెపై గ్రుద్దెను. అది కదలలేక యూరక యార్వజొచ్చెను. బర్బరీకు నది భూమిపై బడగొట్టెను. అతడు దానిదంతములను నోరును నొక్కి వేసెను. స్మశానమం దొకచోట శీకోత్తరమను స్థానమునం బుట్టి శాకినుల కీశ్వరియైన యది యతనిచే సంహరింపబడెను. ద్రుహద్రుహ మను గ్రామ మక్కడ నేటికిని గలదు. నాల్గవజామున వింత యైన ఋషణకుడు వచ్చెను. (బౌద్ధసన్యాసి యన్నమాట) వాడు ముండియు దిగంబరియునై నెమలిపింఛముల దాల్చియుండెను. అహింస పరమధర్మము, అగ్ని నెందులకు రగుల్కొల్పెదవు, దాన ననేక జీవరాశి నశించు ననునంతలో వానిని దేవహోమము సేయు నగ్నిం దూషింతు వేల పాపీ! యనిలేచి పండ్లురాలగొట్టి పడగొట్టెను. వాడు ఘోరదైత్యుండై పారిపోయి యొకగుహలో దూరెను. ఆగుహయందు బహుప్రభయను నగరమున్నది. బర్బరీకుండందు వానిని వెంబడిం చెను. అక్కడ రాక్షసు లీతనిం జూచి యార్చిరి. తొమ్మిదికోట్ల రాక్షసవీరులలోనికి గండ్లు మూసికొని యురికి యందరిని సంహరించెను. పలాశీయను దైత్యాధిపతిం గూల్చెను. నాగులు భీముమను మసిం బ్రశంసించిరి. వరము కోరుమనిరి. సుహృదయుండు విఘ్ను ములఁ బాసి సిద్ధినందునట్లు విజయు ననుగ్రహింపుడు. వారు నట్ల యనుగ్రహించిరి. బిలద్వారమున వచ్చుచు సచ్చట నాగకన్యార్చి తంబగు నవరత్నమయలింగమును గల్పతరువుక్రింద జూచెను. ఆ లింగమునకు నాల్గుమూలల నీ దారులేమి యని యడిగెను. ఒకనాగ సుందరి యెదురునచ్చి 'వీరాగ్రేసర! ఇమ్మహాలింగము శేషునిచే బ్రతిష్ఠితము. ఈలింగమునకు దూర్పుగా బోయిన శ్రీపర్వత మున్నది. అది యిలునిచే నాగులకై నిర్మింపబడినది. దక్షిణదిశ నున్న యీదారి శూర్పారకమున కేగును. ఇది కరోటకు డేర్ప అచినది. పశ్చిమమార్గము ప్రభాసక్షేత్రమున కరుగును. ఇది యైరా వత నిర్మితము. ఉత్తరమార్గము గుప్తక్షేత్రమున కేగును. ఇది తక్షక కల్పితము. నీవొక్కడవే దైత్యునివీ వెక్కిళ్ళచ్చితి వెవ్వడవు; నిన్ను

నాగకన్యల మగు మేము వరించితిమి. మాతో క్రీడింపుమనియె! అంత బర్బరీకుండు 'నేను బాండవుల మనుమడను. బర్బరీకుండను. నేను బ్రహ్మచర్యమ్మున నున్నవాడను గాన మీతో నాకు బనిలేదు.' అని యాలింగము నర్చించి వారు భయభ్రాంతులై చూచు చుండ మీదికెగిరి వెలికివచ్చి విజయుం గాంచెను. అప్పటికి విజయుని దేవీసమర్చన సంపూర్ణమయ్యెను. 'నీయనుగ్రహచే సిద్ధినందితి. చిర కాలమానందింపుము. జయింపు'మని యభినందించెను. నీవు హోమ కుండమునన్నున్న సిందూరవర్ణంబగు నీభస్మము తీసికొనుము. ఇది యుద్ధమునందు దక్కియ్యమై శత్రుసంహారము సేయును. అన బర్బరీకుం డును నెట్టి యపేక్షలేకుండ యుపకారము చేయువాడు సాధువు. కాన నీ వీభస్మ మింకెవరికైన నిమ్ము. నాకు గొంచెమేని వలదు. ప్రసాద సుముఖమైన నీచూపుకంటె నింకేదియు నేను గోరను. అన దేవతలు పూలవాన గురిపించి యిట్లనిరి. కురుపాండవులకు దారుణసమరంబు గానున్నది. కౌరవులు భూగతంబగు నీభస్మను సంపాదింతురేని పాండ వుల కనర్థంబగు. కాన నీ వీభస్మను గొనిపొమ్మన నతడు వల్లె యనియె. అవ్వల దేవీసహితులై దేవత లరుదెంచి విజయుని సమ్మా నించి సిద్ధైశ్వర్యము ననుగ్రహించి సిద్ధసేనుడను పేరు పెట్టిరి. విజయుం డును బర్బరీకుండు నిట్లు దేవీభక్తిలాభమ్మున ధన్యులైరి.

(అధ్యా. ౬౮) భీమనందనందనుం డిట్లు సప్తలింగార్చనా సక్తుండైయుండగ జూదమున నోడి పాండవులు తీర్థాటనము సేయుచు గ్రమముగ వచ్చి యాక్షేత్రమున కీశాన్యదిశనున్న చండికనుదర్శించి మార్గము దెలియక యచటనే కూరుచుండిరి. అంతలో చండికా గణంబులును బర్బరీకుండును వారిం గాంచిరి. కాని యిర్వురు నన్యోన్యమెఱుంగరు. పుట్టినదాది నెన్నడును జూచికొన్నవారుకారు. పాండవులు పిండదానాదులుచేసి దప్పికంబడి నీటికై వెదకిరి. భీము డక్కడి కుండంబున దిగబోగా ధర్మజుండు నీవీకుండమ్మునీరు తోడి తెచ్చి పాదప్రక్షాళనంబుసేసికొని మఱి పోవుము. లేనిచో దోష మ్మగునన నన్నిలజుడు దప్పికే మిక్కుటం బగుటచే గండ్లు తిరిగి యున్న

మాట వినిపించుకొనకయే కుండన్మ్నులోనికి దిగి ముఖము పాదములు కడిగికొనెను. అట్లు కడిగికొనక త్రాగబోవుదురేని పిశాచము లా రూపమునొంది యందలి నీటిం త్రాగివేయుదురు. వృకోదరుం డట్లుద్యక్తుడైనంత మీాదనున్న సుహృదయుండు (బర్బరీకుడన్నమాట) ఓదున్మతీ! నీవిట్లుచేసెదవేమి? ఇది దేవీకుండము. ఇందు నీమొగము కాల్సేతులు కడిగికొనెదవేల? దేవి యీా జలమ్మునచే స్నానముచేయు చుండును. పాపమునకు బెదరవేమి? మలినమైన్మిన నీరు సామాన్యనరు లైన నంటరుగదా! అట్టితరి దేవతలమాటేమి చెప్పవలెను? వెలికి వచ్చి త్రాగుము. అన భీముండు రాక్షసాధమ! ఏల యిట్లు కఠిన ముగ బల్కెదవు? నీరు జంతువుల యుపభోగమ్మునకుగాక యెందు లకు! మునులుకూడ తీర్థములందు స్నానముచేయుమనిరికదా నన్నేల నిందింతువు? పానాదులకుదకమ్ము లుపయోగింపబడవేని వాపీకూప తటాకాది పూర్తధర్మము లాచరించుటెందులకు? అనవిని సుహృద యుండు, నిజమే తీర్థములలో స్నానము చేయవలసినదే కాని స్థావర తీర్థములను వెలుపలను జరతీర్థములను లోపలకు దిగియు సేవింపవల యును. (చరతీర్థము లనగా ప్రవాహములు) దేవస్నానోచిత తీర్థము లందలి జలముల భక్తులెత్తి నూరుమూరల మేరదూరముగా గొనిపోయి యుపయోగించుకొననగును. మున్ను బ్రహ్మయు నిట్లు చెప్పెను. కాన వెలికిపొమ్ము. అన భీముండు ఆకలిదప్పులకోర్వలేనివాడను- నీవే మన్న నిప్పుడు వెలికిరా నన బర్బరీకుండు ప్రాణములకై పాపము చేయు దువా? చెప్పుము. శిబి చెప్పెంగదా శ్లోకము. "నరుండు పరికుభ కర్మమొనరించి ముహూర్తమేని జీవింపవలయు. ఇహ పర లోక దూరంబగు పనిచేసి యొక కల్పమే నుండరాదు" అని దానియర్థము. అనిన భీముడు నీ కాకియూర్పుచే నాచెవులు చిల్లులు వోవుచున్నవి. నీరు త్రాగితీరెదను. ఏడువుము క్రుంగిపొమ్ము! అనిన సుహృదయుండు "నీవు ధర్మరక్షకులగు క్షత్రియుల కులంబున బుట్టితివి. నీకు బాతకము సేయుట కవకాశ మెట్లైన నీయను. గ్రుడ్డిగవ్వచేయవు. నీవీకుండమ్మ్ర నుండి వెలికిబొమ్ము. ఇటుకముక్కలతో నినున్నగొట్టి నీతలచూర్ణము సేసెదను, అని బెడ్డ విసరెను. వాయుసూనుం డంతట నీరు వెడలి

వచ్చి కలియబడెను. ఇర్వురకు దీర్ఘసమరంబయ్యె. అందు మూర్ఛిలిన భీమసేనుం బట్టుకొని బర్బరీకుండు సముద్రములో బారవేయవలెనని గొనిపోయెను. అట రుద్రభగవానుండు వానింగని నింగిని నిల్చి రాక్షసాగ్రేసర ! ఇతడు భరతకులదీపకుండు భీముండు మీ పితామహుండు. సమ్మానార్హుండు కాని యవమానార్హుండు గాడు. అనవిని యతండతనిని వదలి పాదమ్ములబ్రాలి అక్కటా ! ఎంతకష్టము ! నన్ను క్షమింపుమని శిరంబునం గొట్టుకొని యేడ్చెను. వృకోదరుండు వానిని గ్రుచ్చి గాగలించుకొని శిరంబుమూర్కొని మేము నిన్నెన్నడు చూడ లేదు. నీవిచట నున్నట్లుమాత్రము వింటిమి. దుఃఖవశులమైయుండి సర్వము విస్మరించితిమి. విచారింపకుము. నీదోసమిసుమంతయు నిప్పుడు లేదు. అపమార్గమ్మునం బడెనేని తన్ను దాన శిక్షించుకొనదగు. ఇట్టి ధర్మశాలకుండగు మనుమనిచే వంశము ధన్యమ్మగునన బర్బరీకుండు తాతా ! నన్ను బాపి నేలకొనియాడెదు ? అని యెగిరి సముద్రమునం బడబోయెను. కాని రత్నాకరుం డీధర్మమూర్తి నెట్లు బ్రమింగగలనని కంపించెను. అప్పుడు సిద్ధాంబికయు దక్కిన దేవీవర్గమ్ము నాతనిం గాగలించుకొని రుద్రునితోగూడ యతని నభినందించిరి. తెలియక చేసినది తప్పిదముగాదు. నీతండ్రి యిదె నీవెనుకన నీకై తపించుచు వచ్చియున్నవాడు. మఱియు నొక రహస్యంబుగలదు. అల్పకాలము లోనే నీకు గృష్ణునిచేతులం దేహపాతంబు గానున్నది. అంతదనుక నిరీక్షింపుము. అనిన నత డాత్మఘాతమ్మునుండి విరమించి దేవిని బ్రార్థించె. దేవియు పాండవుల రక్షింతును. చండికాతీర్థరక్షణాకై యీతం డీయుద్ధంబుసేసె గాన జండిలకుం డనుపేర నీతండు పూజ్యుం డగుగాకయనియె. దేవత లరిగిరి. భీముండు నాతనికథ సోదరుల కెరిం గించి యచట నొక లింగప్రతిష్ఠ గావించెను. ఆ క్షేత్రము భీమేశ్వర మన నలరుచున్నది. సప్తలింగమ్ములతో నదియు నర్చితమై సర్వపాప హరమై యున్నది.

(అధ్యా. ౬౫) యుధిష్ఠిరుం డచ్చట నేడుభ్రాతులు సోదరు లతోనుండి ప్రయాణోన్ముఖుండై దేవీస్తుతి యొనర్చెను. ఇది ప్రయాణ సమయములం దందఱు పఠింపనగునని కృష్ణుండు వాక్రుచ్చె.

దేవీ ! కృష్ణసహోదరీ ! వరమహాశక్తీ ! మహాదేవి ! ని
న్నే వేళన్ శరణందెదఁ గొలుతు నిన్నే మన్ననోవాక్కుల
రావష్టంభముగా రమాపతి సమోదఁబొచ్చి ప్రభామూర్తి! నీ
వే విశ్వమ్మఖిలంబు నిండితివి తల్లీ! పుత్రు నన్నేలుమా !

అమ్మా ! సంకర్షణున కభయప్రదాత్రి !
వైతివి ప్రయాణములయందు నఖిలపుణ్య
సముచితారంభమున నిన్ను శరణుజొచ్చు.
నన్ను దయజూడు మిదియ వందనము నీకు.

అని ధర్మరాజు నుతింప భీముండు నవ్వి, అన్నా! 'లోకము నిన్ను సర్వజ్ఞుండవనుచున్నది కాని నీకేమియు దెలియదు. బుద్ధిశాలి యెనండు స్త్రీని శరణందును? సర్వశాస్త్రములును ప్రకృతి జడమని మూఢయని యనుచుండగా పురుషుండవై నీ వాయచేతనమను పిను తించుచున్నావు. నాకు నవ్వు వచ్చుచున్నది. పాదుకలను నెత్తి మీద నెవ్వరేని బెట్టుకొందురా? నీకనివార్యముగా నాపై ప్రసరించె నేని యది మహాదేవపర మొనర్పవేల? మహాదేవుం డప్రత్యక్ష విషయం బనుకొంటివేని ప్రత్యక్షదైవంబు మనముందు పురుషోత్తమ రూపమ్మున నున్నదికదా. ఇతని నేల స్తుతింపవు? ఇతని వియగాదె మనకు ద్రౌపది లభించినది. ఇంద్రప్రస్థరాజ్యపాలనమును రాజ సూయమ్ము నీకృష్ణుని కృపంగదా మనకు సిద్ధించినది. విజయుండు పాశుపతాస్త్రంబు వడయుటయు నేను జరాసంధు సంహరించుటయు నితని కృపగాదె. ఒకవేళ యాదవు డల్పం బనుకొంటివేని మన్నా యంత్రమ్మ్ను నేసి శూలిందూలించిన విజయుండు స్తుతిపాత్రుండు గాడె. ఇందుకును మనకు రాజ్యముం దెచ్చి యీయడని యిడ్డి పుత్రు నుతింపవందువేని లక్కయిల్లు వెడలించి బకాదుల సంహరిం చిన జగజ్జెట్టిని నన్నేల పేర్కొనరాదు? వట్టి తిండిపోతుని దొక చిన జగజ్జెట్టిని నన్నేల పేర్కొనరాదు? వట్టి తిండిపోతుని దొక వేళ నన్ను గాదనుదువేని నియమముం బూని ప్రాణమ్ము లిడించు కొనుచు (సన్యసించి యనియర్థము) దారింబోరాదా! వృథాలాపము

చేయువానిని భూతప్రేతపిశాచాదు లావేశించునని శాస్త్రము తెల్పు చున్నది. అనవిని యుధిష్ఠిరుండు. "భీమ! నీవు వేదములను వ్యర్థముగ జదివితివి. సర్వభూతజనని యగు నంబికను స్త్రీయని భావించి సంభావింపవు. స్త్రీకదా మనయమ్మ కుంతి నీకెట్లు వంద్యురాలైనది? బ్రహ్మాది త్రిదశవంద్యయగు మహామాయ లేనిచో నీకు దేహం బెట్లు సంభవము? ఈశ్వరుండేని శక్తి నెడబాసి నిలువనేరండు. వాసు దేవుండును నా పరాశక్తి నారాధించుంగదా! నన్ను జికిత్సింప నెంతువేని యది యుండని మ్మనారాయణుం గూడ చికిత్సింతువే. కావున నవనిపై బ్రాలి దేవిని వినుతింపుము. అనిన విని భీముండు వదరుబోతులు చేతిలోనివా రని యనుచరుల కూరక బుద్ధిజెప్పెదరు. అట్టివారితోఁ బలుకకుంటయ యౌషధము. పుట్టె పుట్టెకొక బుద్ధి. మా కేదియిష్ట మట్ల వర్తింతుము. నాగాయుతబలుండును వాయు పుత్రుండు నగు వృకోదరుండు స్త్రీని శరణందడు. అని ధర్మరాజు వెనువెంట భీముం డరుగుచుండెను. ఒక్కక్షణములో మతివికలుండై తొట్రిపడి భీముం డన్నతో "కన్నులు గనిపించుటలేదు. నా వైకల్య మేమి?" యనెను. ధర్మరాజు, భీమా! దేవి కుపితురాలయ్యెం గదా! ఇపుడైన నంబను శరణందుము అన నతండట్ల స్తుతించి క్షమింప వేడికొనియె. తన కాలితోరేగిన ధూళిపై దాన కోపపడినట్ల నాథు డనగు నాయెడ నీవు కోపించుట. అని వినుతించు భీమునెదుట బరమ రమణీయాకృతిం దేవి సాక్షాత్కరించె. భీముండును మఱి మఱి నుతించె. ఆమెయు బ్రసన్నయై "భీమభగిని" యని నన్నర్చించు వారు పుణ్యులయ్యెదరు. మీకు విజయమ్మగు గాక! ఇక్కడనే లోహుండను నసుర మిమ్మెదిరింపగలడు. వాని నే నంధుం జేసెద. వాడు సశరీర స్వర్గమందును. ఇక్క-డ లోహణమనుపుర మేర్పడ గలదు. అచట నాయొక కళతో వసించెద. కలిలో కేలుడను నా భక్తుడిచట నన్నర్చింపగా కేలేశ్వరి యను పేరందెద. వైలాకుం డనువాడు నట్ల నన్నర్చించును. లోహమయమైన నాలయమందు శుద్ధ సప్తమి నర్చించిన వారికి బోయినకండ్లు నిచ్చెదను. నీ పాదాంగుష్ఠ ముష ద్రవ్విన కుండము పవిత్రమగును. అందలి చేపల కన్నులందున్న

తేజస్సుల్ల తీసి యంధుల కిచ్చెదను. లోహణమనుపేర నా క్షేత్రము ప్రసిద్ధము గాగలదు. దుర్గముడను వాని నిచ్చటన చంపి దుర్గ యనం బడుదును. మిమ్ము రక్షింప ధర్మారణ్యవాసినినై యుండెద. ఆశ్వ యుజ శుక్ల నవమినందు నన్నర్చించిన వారి కభీష్టములు సిద్ధించును. వత్సరాజు నన్ను దనియించును. అక్షతన వత్సేశ్వరి యనంబడియెద. లోహుడు క్రూరుండై వృత్రాసురు నంతవా డగును. వానిని హరి సంహరించినచోటు లోహాటి యను గ్రామంబగును. గయుండను దైత్యుడు మీకు శత్రువగును. వానిని నేను నపుంసకుం జేసెద. అందుచే 'గయక్షేత్రాడ' అను క్షేత్రమగును. అట మాఘాష్టమి నర్చించిన సర్వాపదలు వాయును. మీరు స్వర్గారోహణ మొనరించిన తరువాత గయుండు తపస్సుచేసి పుంస్త్వమ్ము వడసి లోకములను వేధించును. బుధుండు పీతాంబరుండై వానిని సంహరించి తనస్థానము కేగ గలడు. అనవిని పాండవులు క్రమొక్కిన నామె యంతర్ధానయయ్యె. వారును తీర్థసేవనమొనరించి ధన్యులైరి.

—; బర్బరీకుండు కృష్ణునిచే నిహతుండగుట ;—

(అధ్యా. ౬౬) పదమూడవ నేడు వచ్చిన పాండవకౌరవులు యుద్ధనన్నద్ధులయిరి. ఆయుద్ధమ్మున ఘటోత్కచతనయుండు నగు బర్బరీకుండు దేవీప్రసాదలాభమ్మున విజృంభించెను. వాసుదేవుండు వానిం గని "మేమెల్లరము నుండ నీవ శత్రుల జెండాడెద నందువు. నీ బలమ్మును నీయుపాయమ్మం దెలిసికొనినకాని నిన్నందులకు నియోగింపజాలము" అన బర్బరీకుం డడ్డుడు విల్లెక్కిడి బాణంబు సంధించి విడిచె. ఆబాణముఖమ్మునుండి సిందూరవర్ణంబగు భస్మము రేగి స్వపరసైన్యములందలి వీరాధివీరుల మర్మస్థానంబులందు బడియె. కృష్ణుని పాదమ్ములందు నది పడెను. పాండవులు కృపా చార్యుండు అశ్వత్థామ యనువారలయందుమాత్ర మది పడదయ్యె. భీష్మునికి సర్వరోమమ్ములందును ద్రోణ కర్ణులకు గంఠమ్మునను శల్య దుర్యోధనుల యురమ్మునను శకుని భగదత్తుల కుత్తుకలందుమ శిఖండి

కటిభాగమ్మునను నారక్త భస్మమ్ము పడి వారి యాయువుపట్టులను విశదమ్ముసేసె. యుధిష్ఠిరాదు లాశ్చర్య చకితులై సాధునినాదము సేసిరి. వాసుదేవుం డంత గ్రుద్ధుండై నిశితమ్మగు చక్రిమ్మున వాని శిర మ్మప్పుడ ఖండించె. రాజమండల మదిచూచి యుద్విగ్నంబయ్యె. పాండవులు కంటనీరు పెట్టిరి. ఘటోత్కచుండు కోపుకపైబడి మూర్ఛ వడెను. ఇంతలో సిద్ధాంబిక క్రోడమాత కపాలి తార సువర్ణ త్రిలోక జైత్రి భానేశ్వరి చర్చిక ఏకవీర యోగేశ్వరి చండిక త్రైపుర భూతాంబిక వాకసిద్ధి యను పదునల్వురు దేవతలు ప్రత్యక్షమైరి. చండిక ఘటోత్కచుం గని యిట్లనియె.

—: బర్బరీకుని పూర్వజన్మవృత్తాంతము :—

మున్ను భూదేవి భారవివశయై బ్రహ్మాదులతో విష్ణుని శర ణొందిన దేవపరివారముతో నవని నవతరింతునని యాయన యనుగ్ర హించె. అప్పుడు సువర్చుండను యక్షరాజు మీరంద రెందులకు? నేనొక్కండ సర్వదోషనిలయంబగు ధరణి నవతరించెద. మీరు స్వర్గమున నానందింపు డనియె. బ్రహ్మ విని కనలి "దుర్మతి! దేశ కాలమ్ము లెఱుంగక వేల్పుల కలవిగాని పని నీవతీర్చెదనని వదరెదవు. అవిచారితంబగు వచనము పల్కవాడు దండార్హుండు. కాన భారత యుద్ధ ప్రారంభమందే కృష్ణునిచేతిలో నీవు గూలెదవు." అని శపించె. యక్షేంద్రుండు పశ్చాత్తాపమంది విష్ణుంగని "నా కీగతి తప్పదేని యిందొక్కటి ప్రార్థింతు. పుట్టినదాది నాకు సశాస్త్ర సాధనియైన మతి ననుగ్రహింపుము." అన భగవంతు డట్లు యగు ననియె. నీశిరస్సు నందరు పూజింతురు. దేవికి నీవు పూజ్యుండ వయ్యెదవు. అని విష్ణుండు కృష్ణుండై యవతరించె. వాడే వీడయి యిపుడు మడిసెను. కృష్ణునెడ నేర మ్మెన్నవలదు. అని చండిక పలుక కృష్ణుండు నది యంతియ. నేనిపుడు వీని గూల్పకుండిన విధి వాక్యమ్ము వ్యర్థమ్మగు నన అంబ వాని శిరంబు నమృతంబున

ముంచి యెత్తెను. అది సచేతనంబై యెల్లరు పెద్దలకు మ్రొక్కి యీ కురుయుద్ధంబు చూడవలతునన కృష్ణుండు వత్స! ఆ చం ద్రాక్షము నీవు పుడమిం బూజ్యుండ వయ్యెదవు. నీ పూజచే బాలురకు వాచా దులచే నగు మొటిమెలు పుళ్లు మొదలగునవి నివారితములగును. ఇటిలో యీ గిరిశృంగమెక్కి భారతయుద్ధముం దిలకింపుము. దేహ సంస్కార మగుగాక. శిరస్సునుమాత్రము సంస్కరింపవల దనియె.

ఆవల భారతయుద్ధమ్ము ప్రవర్తిల్లె. దుర్యోధనాది కౌయమ్మై యుధిష్ఠిరుండు గోవిందుం బ్రశంసించె. భీముండు మే మొల్లకపోల సంహరింప గృష్ణుం బురషో త్తముండని ప్రశంసించు దేమ వచ్చి నుండు జనార్దను నీవు నేను నింకెవ్వ రెఱుంగ జాలము. అనియుం దొక మానవాకృతి సర్వశత్రు సంహారంబు సేయుచుండుట నేను గాంటి నన భీముండు "మతిభ్రమంబు నందితివి. ఎవ్వనిను చూడ డెదుటలేడు. ఉన్నాడందువేని వ్వాడు నీమనుమండ కావలయును. ని బర్బరీకునడుగ నాతడు నేనును యుద్ధముసేయుచుం గ్ని మ్రొక్కి పుంజీభూం గంటి నత డెడమప్రక్కనై చిముఖములను కుడిపైపున నేక ముఖుండు నై కన్పట్టెను. ఎడమదెస బదిచేతుల శూలాదుల దాల్చియుండె. కుడి దెస నాల్గుచేతుల చక్రాద్యాయుధములు పూనియుండె. జటాకా యుం గిరీటియు బస్మధారియు చందనలిప్తుండును, చం ద్రహారియు. కౌస్తుభద్యుతియునై వామదక్షిణములుగ గానవచ్చె. అతండు ని శత్రుసంహారకుండు అను నంతలో ననుపమప్రభంబుగ మ్రోగ్నెవ్వి కురిసె. దేవతలు దివ్యవాద్యమ్ములు మ్రోయించిరి. నామవాసిమువ్వ లొలసె. పాండవులు పురుషో త్తమునకు ప్రణమిల్లిరి. భీముండు వెఱ పడి నిట్టూర్పుపుచ్చె. కేశవస్వామి యతనిం గరమ్మునం దాకి గరుడిందలచి యది యేతేర నందథిష్ఠించి దక్షిణదిశగా సము దాటి సువేలాద్రి నతిక్రమించి లంకాసమీపమ్మున నొక్క గని కురూ త్తమ! ద్వాదశయోజనాయామమ్ము చూడుము. నీవు శూరుండవేని యందలి మ నెత్తిన వాయుసూనుం డతిబవంబున గరుడునుండియ జలమ్ములం మ్రుంగి

యోజన మడుగునకుదిగి యంతుదరిగానక మరలివచ్చి యిది యగా ధము. ఇందెవ్వరో మహాబలులు నను దినవచ్చిరి. ఎట్లో తప్పించుకొని యావలం బడితిని. అన గృష్ణుండు తన యంగుష్ఠమ్మున నా సరస్సు నెగజిమ్మిన నది సగమయ్యె. భీముం డిదియేమన, మున్ను గుంభ కర్ణుండను నిశాచరుండు రామబాణహతుండైన వాని శిరఃఖండ మీ భూఖండమై పండ్రెండు యోజనముల విశాలమైనది. సరస్సున నిన్ను బెదరించినవారు సరోగేయులను నసురులు విశ్వాశత్రువులు. ఉపాయ ముచే సంహరింపబడుదురు. అన భీముండు నాతప్పు సైరింపుము. నీవ మాకు నాథుడవు నని యాతని ప్రసన్నం జేసికొనియె. కృష్ణుండు సుహృదయుని దరిసి నీవీ గుప్తక్షేత్రంబును విడునక దేహిస్థలి నధివసించి (ఢిల్లీయని దీనినే యందురు) ని న్నర్చించిన వారి కభీష్టమ్ము లొసంగు మన నయ్యక్షుండు యథేచ్ఛంజనియె. అని సూతుండు శౌనకాదులకు యక్షరాజస్తవంబును దెలిపి శ్రావణా మావాస్యయందు, వైశాఖి కృష్ణత్రయోదశియందు దీపశతంబు వెలి గించి సుహృదయుని వినుతింపవలయు ననియె. విప్రులును నారదుండును మహీనగరక్షేత్రమ్మున శంకరుని నిలిపి కొలిచిరి. శివుండు దేవమునికి వరమ్మ్ము లిచ్చి యందధివసించియున్నాడు. తదీయారాధన మ్మఖి లాభీష్టసిద్ధిదాయకమ్ము.

గుప్తక్షేత మేడుక్రోసులమేరదివ్యక్షేత్రమ్ము. దీనిప్రభావమ్ము మీకెఱింగించితి. ఇది పఠన శ్రవణాదులచే సర్వపాపహరమ్ము రుద్రలోకప్రదమ్మును. ఇది విన్నవారు రవి మండలమ్ము భేదించు కొని విష్ణుపదమ్ము వడయుదురు.

ఇది సర్వేశ్వరపర్వము. బ్రహ్మహత్యాది మహాపాపహరము. అశ్వమేధాది యజ్ఞములచేతను సర్వవ్రత తపోయోగములచేతను గల్గుఫలమిద్దాన గలుగగలదు. పవిత్రము పుణ్యము యశస్కరము పాపహరము పరాత్పరమ్మునగు నీ దివ్యక్షేత్రము మహిమవిన్న వారును రుద్రసాలోక్యముం బడయుదురు.

ఇదిస్కాందాన మహేశఖండమునఁ దండ్రీ! యొప్పు కౌమార మ
న్నది పుణ్య మ్ముపఖండ మద్భుతము చంద్రస్మేరకోటీర! నీ
సదయమ్మా హృదయమ్ము జాలొకనియె వ్యాసప్రోక్తమై దీన: నే
నిది తెన్గించి త్వదర్పణ మ్మనెదె నీదే స్వీకరింపంగదే.

స్కాంద మ్మాగనుసుందర మ్మది మహాగ్రంథమ్ము సర్వార్థమం
దందం దందును విస్తృతంబయి; యనన్య మ్మాపురాణమ్ములో
నందమ్మొక మునుముందు పలుకమని మీయాదేశ మీనాటికీ
మందప్రజ్ఞుఁడు నిర్వహించెడి దయక మన్నింపవే దోషమున్.

సుందరరంగ మ్మైందవకిశోరకిరీటము తూగియూడ బా
లేందుకళల్ పదమ్ముపద మిందలి యక్షరమక్షరమ్ము నై
చిందిన చిన్కలై యమృతశీకరమై రుచినింప నర్తన
మ్మిందము సూపరా! శ్రితచిదంబర! శ్రీనటరాజడంబరా!

ఇది ఆంధ్రస్కాంద మహాపురాణమున

మాహేశ్వరఖండమున

కౌమారికాఖండము.

శ్రీ శ్రీ శ్రీ.

శ్వాదశజ్యోతిర్లింగస్తోత్రము

1. సౌరాష్ట్రదేశే విశదేఽతి రమ్యే జ్యోతిర్మయం చంద్రకళావతంసం
భక్తిప్రదానాయ కృపావతీర్ణం తం సోమనాథం శరణం ప్రపద్యే॥
2. శ్రీశైలసంగే విబుధాతిసంగే తులాద్రితుంగేఽపి ముదా వసంతం
తమర్జునం మల్లికపూర్వమేకం నమామి సంసారసముద్రసేతుం॥
3. అవంతికాయాం విహితావతారంముక్తిప్రదానాయచసజ్జనానాం
అకాలమృత్యోఃపరిరక్షణార్థం వందే మహాకాల మహాసురేశం॥
4. కావేరికా నర్మదయోఃపవిత్రే సమాగమే సజ్జనతారణాయ।
సదైవ మాంధాతృపురే వసంత మోంకారమీశం శివమేకమీడే॥
5. పూర్వోత్తరే ప్రజ్వలికానిధానే సదా వసంతం గిరిజాసమేతం
సురాసురారాధిత పాదపద్మం శ్రీవైద్యనాథం తమహం నమామి॥
6. యామ్యే సదంగే నగరేతిరమ్యే విభూషితాంగం వివిధైశ్చభోగైః
సద్భక్తిముక్తిప్రద మీశమేకం శ్రీనాగనాథం శరణం ప్రపద్యే॥
7. మహాద్రిపార్శ్వేచ తటే రమంతం సంపూజ్యమానం సతతం
మునీంద్రైఃసురాసురైర్యక్షమహోరగాద్యైఃకేదారమీశం శివమేకమీడే॥
8. సహ్యాద్రి శీర్షే విమలే వసంతం గోదావరీతీర పవిత్రదేశే।
యద్దర్శనాత్పాతకనాశమాశుప్రయాతితంత్र్యంబకమీశమీడే॥
9. సుతామ్రపర్ణీ జలరాశియోగే నిబద్ధసేతుం శిఖరైగసంఖ్యైఃశ్రీరామచంద్రేణసమర్చితంతంరామేశ్వరాఖ్యంనియతంనమామి॥
10. యం డాకినీశాకినికాసమాజే నిషేవ్యమాణం పిశితాశనైశ్చ
సదైవ భీమాదిపద ప్రసిద్ధం తం శంకరం భక్తహితం నమామి॥
11. సానంద మానందవనే వసంతమా నందకందం హతపాపబృందం
వారాణసీనాథ మనాథనాథం శ్రీవిశ్వనాథం శరణం ప్రపద్యే॥
12. ఇలాపురే రమ్యవిశాలకేఽస్మిన్ సముల్లసంతంచ జగద్వరేణ్యం।
వందే మహోదారతరస్వభావం ఘృష్ణేశ్వరాఖ్యం శరణంప్రపద్యే
13. జ్యోతిర్మయద్వాదశలింగకానాం శివాత్మనాప్రోక్తమిదంక్రమేణ।
స్తోత్రం పఠిత్వామనుజోఽతిభక్త్యాశివంతదాలోక్యనిజంభజేచ్చ॥

శ్రీ రస్తు
శ్రీ గురు భ్యో నమః

ఆంధ్ర స్కాందము

1 మాహేశ్వర ఖండములో

అరుణాచల మాహాత్మ్యము 1 — పూర్వార్ధము

శ్రీ రమణాశ్రయమ్మైన సిద్ధపదంబున వ్రాలి బ్రహ్మ వి
ద్యారమణీయమైన యరుణాచలఖండ మహాప్రభావ వి
స్తారకథావినోది నయి తన్మయుఁ డయ్యెద శ్రీ గురూ త్తమో
దారదయారసోదయ మెదన్ స్వరసోదయమై స్ఫురింపగన్.

స్ఫురణమ్మై సుమమాలికాభరణమై స్ఫూర్జ త్కిరీటమ్మునై
వరకౌపీనమునై త్రిపుండ్రయుత శుంభ త్ఫాలమై యొప్పఁగ
స్తురి చేర్చుక్కగ మాళిమిం ద ఫణిరాజ్ర జంద్రఖండమ్మునై
యరుణాద్రీంద్రగుహాగ్రయోగి యొక దివ్యజ్యోతి రంజిల్లెడిన్.

అరుణాచల మాహాత్మ్యమ్మునునిను సేవించి వినవలతుమని నై మి
శారణ్యవాసులగు మునులడుగ సూతుండు వారి కిట్లనియె. మాతండ్రి
యగు చతుర్ముఖుని సనకుం డియ్యర్థంబ యడిగిన నాయన యాతని
కనుగ్రహించిన సకలకల్మషహరంబగు నమ్మహిమం బేను మీ కాన
తిత్తును వినుండు. వేదవేదార్థసారంబును సనాకులమ్మునగు శివజ్ఞానమ్ము
నీ కటాక్షమ్ముచే నందగంటి. జంబూద్వీపమ్మున స్వయంభువు దివ్య
మ్మగు తేజోలింగం బెయ్యది ? యది యెఱింగింపవే యని సనకుం
డన భగవానుండగు బ్రహ్మ దేవుండు, సనకా ! నీ ప్రశ్నముచే సనాత
నమ్మగు శివయోగమ్ము నా తలపునకు వచ్చుచున్నది. బహుతపస్సులచే
నీకు శివభక్తి లభించినది. నాహృదయ మద్దాన నాకర్షితమ్మయ్యెడు.
సదాశివభక్తిసంపన్నులు తమ చరిత్రముల నఖిలభువనమ్ములను ప
వి త్రమ్ము లొనరింతురు. అవ్యాజకరుణాపూర్ణమగు నరుణగిరి నామకం
బగు నొక శైవతేజ మ్మావిర్భవించె నత్తెఱంగు వినుము. నేనును

నారాయణుండును విశ్వాధికుండ నేను నేనని సాహంకారులమై గణ మ్మొనరింప సంసిద్ధులమైతిమి. ఈశ్వరుండు పరమకరుణామూర్తిగావున నేసి యిద్దరి సమరమ్ము వారింపకున్న నఖిలలోకక్షయంబగు. నా రూప మ్మున కేన యొక మితి కల్పించెద. తత్రూపవిజ్ఞాని క్రమమ్మున నాత్మ జ్ఞానియుగాగలడని సదాశివుండు తనకుదానపోరాడుచున్న మాయిద్దర నడుమ నగ్ని స్తంభమై యావిర్భవించె. సర్వలోకములను గడచి సర్వతోవ్యాప్తమ్మగు నగ్నియై వెలుంగు నవ్వెలుంగుగని కన్నులు చెదర హృదయంబు బెదర నట్లన నిలిచిపోయితిమి. అశరీరవాణి మాకిట్లు వినిపించెను. మూఢులై లకులారా! మీరేల యని సేసెదరు! ఈ తోచి యగ్ని స్తంభాత్మకంబైన దివ్యలింగమ్మ్ము మొదలు తుద యరసి తెలిసికొనిరండనియె. నేను హరియు నా యత్నమ్మున విఫలులమైతిమి. అహంకారాంకురమ్ము చిదుమటకేని శివభగవాను ననుగ్రహంబు గావలయును అట్టి జ్ఞానానుగ్రహ మాస్వామియ సేయవలయును.

(అధ్యా. 3 వెండియు బ్రహ్మ సనకునికిట్లనియె. అట్లు నే నా జ్యోతిర్మూర్తియంతు దరి గానక విశ్రాంతుండనై వినుతించితి. విష్ణుండు నట్ల యే తెంచి ప్రణతుండై మా యిద్దరకు నయనానందదాయి యగు నీరూపు సూపింపు మన నా తేజఃస్తంభమ్మునుండి చంద్రార్ధ శేఖరుం డావిర్భవించె, నతండు కపిలుడు కాలకంధరుండునై పరశువుం బాలహరిణమ్ముం జేకొని యభయముద్రంగొని "కుమారులార! మీ యెడల బ్రసన్నుడనైతి. వర మర్థింపు డనియె. ఏమును వేరవేర మా భావములను నివేదించితిమి. జగత్త్రయ విధాయకుండగు నేను బాల ప్రాయుండనై ప్రభూ! నీ తేజ మ్మానభోభువనమ్ము గ్రమ్మ్మకొన స్వర్గమ్మిప్పు డొక్కడున్నదని ప్రశ్నింపవలసినంత గతి పట్టి న ది. అరుణాచలమ్మునుపేర నీ తేజంబు నీవ యుపసంహరింపవలయు జ్యోతిర్మయమైన యీరూపము నెవ్వరు నమస్కరింతురు వారమర నాయకులు గాగలరు. నీ వప్సరోనృత్యగీతము లవధరించుచు సిద్ధా మ్మరభావంబును రససిద్ధుల ననుగ్రహించుచు నింద నీ వెలుంగులు

లోన గుంభించుకొని స్థావరలింగరూపమ్మున దయచేసి యుండును. శోణాశైలేశ్వర! కరుణాపూర్ణ! ప్రసన్నుండవగు మన నట్లయగుం గాక యన దీర్ణయను గమలనయనుండును మేమిద్దరము నీవరినుండి నిన్న యర్చింతుమనియె. శంకరుండు నట్ల యరుణగిరి నధివసించి కైలాస మేరు శిఖరాగతులగు దేవసంతతులచే నర్చితుండై యరుణా దీయను విఖ్యాతిం గనియె.

—: ఉమామహేశ్వరుల దాగుడుమూతలు :—

(అధ్యా. 3) బ్రహ్మ సనకున కిట్లనియె. వత్స! మున్నరుణా చలస్వామి సురాసురగణవందితుండై నిండుకొలువుండి యంబికా సహితుండై సంగీతంబునను వివిధకథావినోదంబునను గణమ్ములు సేయు వికట నృత్యంబులను నుల్లసిల్లుచు నిల్లాలి నుల్లాసపఱచుచు గొంత తడవు విహరించి రత్నసోపాన సుందరమ్ములగు దిగుడు బావుల జలక్రీడారసంబునందేలిసర్వసౌభాగ్యసుందరి యగు జగన్మం గళ నమందానందమ్మున నభినందించుచుండె. ఒకనా డేకాంతమ్మున నిజాజ్ఞావశుండై యున్న గిరిశుంగని వెనుకనుండి సందడిసేయ కల్లన వికచారుణకమల కమనీయంబులగు కరంబుల జగద్గురు నయన త్రయంబు మూసెను. సూర్యచంద్రాగ్నిరూపంబులగు నేత్రంబుల్లు మూతవడ నఖిలభువనంబు లంతట నంధకార బంధురంబు లగుటయే కాక కనుమూసి తెరచునంతట బహు వత్సరము లతిక్రమించె. తమోభిభూతంబగుటచే నఖిలభూత వ్యవహార మ్మస్తమించె. తపో మాత్రైక స్ఫూర్తులగు పుణ్యమూర్తు లప్పుడీ విశ్వక్షయకారణంబు నకు గతమ్మైమై యుండునని యంతన్నయనమ్మున దిలకించినంత నఖిలజననీ జనకుల సంగమంబ యీయకాలతమోవ్యాప్తికి హేతు వయి జూపట్టె. అప్పుడు నిత్యసూరులగువారు భక్తమందారు భక్తి పురస్సరంబుగ స్తుతించిరి. నతించిరి. వారివచనమ్ము లాలించి గౌరి! కన్నులవిడువు మని ప్రీతియంబకుడన జగదంబయు నట్లసేసె.ఎంతకాలమ్ము గడచెనని యంతకారియడుగవర్ష కోటులు సుడివడియె ననిరి.ముద్దరాల! అవిచారితంబుగ నకాలప్రళయంబు గల్పించితివి. నేను కాలమ్మున

నఖిల సంక్షయ మొన్మరించెదగాక! జగన్మాత వీవిట్లు కాలప్రళయంబు స్పష్టించు టుచితంబగునె? నీ యట్టిది పరియాచకమున కేని యిట్టిపని సేయునె? అని విని ధర్మలోపభయమున్మన కాకులించి, గౌరి! శాంతి క్రియ యిప్పుడేమి సేయుదు ననియె. దేవీ! నీ పశ్చాత్తాపమున్మనకు భక్తికి సంతోషించితి. నిన్నువీడి నిమిషంబేని నిలువను. శ్రుతి స్మృతి క్రియాకల్పమున్మ లఖిల విద్యలు నీరూపమ్మగు. నేనును దన్మయుండను. కాని మాయాశక్తిచే భిన్నవై లోకసృజనంబు సేయుదానవు కావున లోకానురూపమ్మయిన ప్రాయశ్చిత్తం బుచితంబగుట గర్మభూమి యగు నీభారతవర్ష ము సర్వాతిశాయి యగుటకు నీవు తపమ్ము సేయుము. నీచేతగని యెల్లలోకంబును మనసును ధర్మమ్మునం దుపనిబంధింప గలదు. నీవే వేదమాతృస్వరూపిణివై ము న్నిట్లు పలికితివి.

సర్వైశ్వర్య సంపన్నంబగు కాంచీపురంబు గలదు. అది దేవ సమ్మర్దంబగు దివంబు నవనిం బ్రత్యక్షమ్ము సేయగలదు. ఎచట క్లిష్టం బగు తపమ్మేని యనంతంబగు, నెందువసింప దేవర్షి బృంద మభిలషింతు, రట్టి శ్రేష్ఠ మఖిల పాపాపనోదనసమర్థ మిన్మం కొకటిలేదు. అచటనే కంపానదిగలదు. పాపకోటులం గంపింపజేయునది కాన యాపే రద్దాని కన్వర్థమ్మ. అందు నిత్యోల్లాసంబును నీరంధ్ర శీతలచ్ఛాయంబును నిరంతరప్రసూనఫలపల్లవంబును నితాంత నిర్దూతాఖిలకల్మషంబు నగు నేకామ్ర మొక్కటి రాజిల్లు చున్న యది. అందు జప్తము హుతము దత్తము ననంతఫలప్రసవంబగు. విష్ణు ముఖ్య దేవతలు వివిధాకారు లగు సురవర్గంబును డాకినులు యోగినీ గణంబు నందు నీకు బరివారంబై సేవించును. నేను నిష్కలుండనై నీ మానస సరోజంబున సన్నిధిసేసియుండెద. నీకు నా విరాళిం బరితపింప బనిలేదు. అనవిని దేవి యా కంపాతీరమ్మునకు తపమాచరింప నెచ్చెలులతో విచ్చేసెను.

సిద్ధమునిసేవితంబగు కంపానదిని దర్శించి మృదులారుణదళంబును కుసుమఫలసంకులమ్మును కలకోకిలాలాప కలకలమ్మ నగు నేకామ్రమమ్మును బధగిసి శశిమౌళి పోయుగమునకు మురిసి కామాగ్ని పరివీతశరీరయయ్యు

తపఃక్ష్మశ యయ్యెనన వర్తించుచు పురహరు వియోగంబున కాకులించి దరినున్న విజయంగని యిట్లనియె.

ఇదె దురితాపహుం డనుచు నీశు భజింపగ నేనురాగ నీ
మృదునవపల్లవప్రసవమేదుర మీయొక యామ్రవృక్షు మ
న్మదను ననుంగు చుట్టమయి మానసముక్ వడి గాడనేసెడిక్
బదనిడి వాని బాణము లపారముగాఁ గుసిమించి నెచ్చెలీ!

శివు విరహంబు నోర్చు నెటు సెప్పవె యాపువువింటి జోదు తా
నవలన స్థాణువున్ గదపనైనఁ గదల్పక లేక యేన లో
కువయని నన్న తాకె నివిగో యిరువంకలవాడియైన యీ
పువు ములుకుల్ వడిన్ హృదయముక్ గదలించెడి చూడవే సఖీ!

మగఁడునుగొట్టగా నకట! మాధుకరంపుబికారి కొట్టిన
ట్లగపడు నాయవస్థ మరునమ్ములు పూసెడు నొక్కచెట్ట యిం
తగ ననుగొట్టు దానికె సుధాకరమాళి పదారవింద ని
ర్వ్యగళదమందభక్తి మధుబిందువు గా కిఁక మందులున్నవే.

—• కామాక్షి ఏకామ్రనాథుని సేవించుట •—

(అధ్యా. ౫) బ్రహ్మ యిట్లనియె. అట్లు విరాళి దపించు నంబిక నానుయించుచు విజయ యిట్లనియ. దేవి! నీవు శంభుదేవునితో నవి నాభావ మంగినదానవు. అప్పరమాత్మ కీవు శక్తివి. ప్రాణేశ్వరివి. ఈ శానుండు నీతోడి భేదభావంబు వెలయింపడు. శాంభవమ్మయిన యాదేశము నీకవశ్యశిరోధార్యము. నీవిందు తపంబుసేసి జగమును సంరక్షింపవలయు. మీ యిర్వురుం గలిసి ధర్మము రక్షింపవలసిన వారు. నిష్కలుండగు శివు నీవు హృదయమ్మున నిలిపితివేని నీకీ విరహ వ్యథ యెట్లు తలంపునకు వచ్చును? నీభక్తముఖ్యులకు నీయాచారమ యుపదేశంబగుగాక! అని చెలి వచింప గంపానదీతీరమ్మున యదురాక మూలలుదాల్చి యనర్ఘమణిభూషణ దుకూలాదులు వలదని యలకల జడలు చుట్టి కుంకుమము మాని విబూది నెమ్మేన బూసి మృగశాబ క్రమల నుపలాలించుచు శివపంచాక్షరీ జపమ్ము సేయుచుండె. కంపా

వారిం ద్రిషవణ స్నానమాచరించుచు సైకతలింగము నర్చించె. ఆయా ఋతువులందు శీతవాతాతపాదుల సైరించి పుణ్యఋషుల కేని యచ్చెరువు గొలుపు మెలపున శివ శివసమారాధన నిరతయయ్యె.

ఒకనాడు స్వయమ్ముగ వనమ్మునుండి గోసికొని తెచ్చిన చివురాకులను బూవులను బరిశోధించుటకు గూరుచుండెను. మఱియు సైకతలింగము సేసి కంపాతటమ్మున న్యాసావాహన పూర్వకమ్ముగ శర్వపూజ నారంభించెను. రక్తచందనపుష్పాదులతో రవి నర్చించి పంచావరణపూజాయుతంబుగ శంకరుం గ్రమంబున నర్చించెను. ధూపదీపనైవేద్యాదులను భక్తిభావ సమన్వితంబుగ నర్పించి ప్రత్యక్షశివమూర్తింగా బురోహితు దర్శించెను. అత్తఱి శివుండా యంబికం బరిశోధింపనెంచి యా శివలింగమును గంపానది వెల్లువల నెల్లెడ నావరింపజేసెను. అంతంత బెరుగువరదకు బెదరిచెదరి సఖురాండ్రు అమ్మా! లెమ్మ్మి. ప్రవాహము ముంచుకొని వచ్చుచున్నది. అనిన విని ధ్యానమునమొగిచిన కనుదమ్ముల తెఱచి నదీవేగముం గనుగొనియె. కని మనమునం జింతించి పూజ కంతరాయంబయ్యె నేమిసేయుదు నారంభించినది శుగమువో నాపజాలను. భాగ్యవంతులకు నిర్విఘ్నమ్ముగ శ్రేయమ్ము వడయుటకు మనోరథము సఫలమ్ముగుటకు నేదియో యొక ధర్మము సమకూడును. ఇది సైకతలింగ మ్మ్మాయేటి జాలున గరగి కొట్టుకొనిపోవును. లింగము భంగమ్మయినచో భక్తులకు ప్రాణత్యాగమ్ము సంభవమ్ము. నిజపదమ్మున నిజమగుభక్తి కలదా లేదాయని శోధించుటకు శివమాయచే బొంగిన యీయేటి పొంగంత కంతకు హెచ్చునట్లున్నది. యీలింగమ్ము బిగికౌగిటం బొదివి కొనియుండెద చెలులార! మీరు దూరముగ దప్పికొండు" అని నిజబాహులతలు సాచి యాదివ్యలింగము నాలింగన మ్మొనరించి యయ్యేటి ప్రవాహమ్ము తను జుట్టుముట్టినను వదల కట్లనయుండె. మఱియు నయ్యున్నతస్తని స్తనచూచుక నిర్మగ్నమ్ముగ ముద్ర (గురుతు)వడినతనతో గూడియున్న యాలింగంబున కాదరమ్మున ప్రణామము లొనరించె. ధ్యాననిష్ఠందవిలిన హృదయమ్ము

చొక్కున నొక్కింత మూతవడిన నయనమ్ములును ఫులకరింపుల. తొలకించి సొంపునింపు నెమ్మేను గలదియై యవ్వేలది యైందవ కిశోర శేఖరు సదాశివుని స్మరించునదియై కంపము స్వేదము లజ్జయు మొదలగు నఖిల శృంగారలీలానుభావములకు వదాన్యంబైన యాలింగమ్మును ఋణమేని యెడబాయుట కిచ్చగింపక యచలాధి రాజతనయ యచలయైయుండె అంతట నశరీరవాణి యక్కాంతం గని బాలా! లింగమ్ము విడువు మీవరద వెల్లువ పోయినది. నీచే నర్చి తంబగు నీసైకతలింగము స్థిరవైభవమై వరదంబగు. ఇదిసుకల కర్చ నీయమ్మ. నీతపశ్చర్యంగని యీ థర్మరక్షణము సేయబడినది. ఈ లింగమ్మునకు బ్రమొక్కి మానవులు కృతార్థులయ్యెదరుగాక! నేనును దేజోరూపముంగని వసుధాస్థలి నిక్కడ నరుణా చలుడను నామమ్మున వసించెద. తీవ్రమయిన పాపసం చయము సర్వలోకంబులను రుణద్ధి = నిరోధించునదిగాన రుణ మనంబడును. అట్టి నిరోధ మిందులేదు గావున "అరుణాచలము" అను పే రీక్షేత్రమున కేర్పడినది. (అనగా సర్వపుణ్యలోకములును గల్గుట కెట్టి యాటంకములను గల్గింపనికతననిది యీపేర పుణ్యక్షేత్రమయ్యే నని భావము.) ఋషులు సిద్ధగంధర్వులు మహానుభావులు యోగులును మేరుకైలాస శిఖరములనువిడిచి యీస్వామి నుపాసింతురు. నా యం శలయి మున్ను తగవాడెను హరివిధుల మోహ మ్మపనయింప తేజో రూపమ్ము దాల్చియుంటిని. వారికి జగద్రక్షణనైపుణ్యమ్ము వరమ్ముగ నేన యిచ్చితి. వారు వేడగ నరుణాచలనామంబూని తైజసంబయి నారూపమున స్థావరలింగభావము నందించిరి. నా మీది భక్తి మహి మమ్మునంగూర్చి గౌతము నడిగి తెలిసికొని యంద తపము సేయుము. అన వినియట్లనే యని దేవి యటకు బ్రయాణోన్ముఖియయ్యె. అప్పు డరుదెంచిన దేవర్షుల నికంపాతీరమునందుండి తపోనియమ్ముల బ్రవర్తిం పుడిది సర్వాదురితాపహము సర్వసౌభాగ్యవర్థనము. మత్కృచ కంకాణాంకితమగు నీసైకతలింగము నారాధించి ధన్యులయ్యెదరు గాక. ఏనును నిష్కలరూపుడగు శోణేశ్వరునెంచి తపమ్మునేసి కోర్కె వడసెదసప్పుడ నన్ను మీరు దర్శింపుడు, సర్వకామప్రదానముచేత

"కానూక్షి" యనుచేగ నన్ను సేనించి వాంఛితము వడయవచ్చునని యవ్వామాక్షి యరుణాచలమ్మున కరిగి యా దివ్యలింగమ్మునకు బ్రణామమ్మునేసెను. ఋషులాతిథ్యమ్ము నేయుదు మన గౌతముదర్శింప నామనం బువ్విళ్లూరుచున్నదని యామె యమ్మునిపర్ణశాలం జేరి శిష్యులనడిగిన వారు శివభక్తాగ్రేసరుండగు నమ్మునియిప్పుడ సమిత్కుశఫలానయన కుతూహలియై వనమ్మున కరిగె నమ్మా! మా యొనరు నర్ఘ్యపాద్యాదులంగొని యించుక నిరీక్షింపు మిట విశ్రమింపు మనిరి. దేవీప్రవేశంబున నయ్యాశ్రమము మణిహర్మ్యసంకులమును మధురఫలభరిత తరులతాలలితంబునునైన గని యంతటంతట దిలకించి వింతపడి యాశ్రితవత్సలుండగు గౌతముండిదియేమి యాశ్చర్యమని దివ్యనేత్రంబున సర్వమ్మునవగతము సేసికొని నిజతపఃఫలమ్మ దేవీ సమాగమమ్మునకు హేతువనియు శివదయాకలితంబ యీకలిమి యంతయు ననుకొనుచు నాశ్రమంబున నడుగువెట్టెను.

—: గౌతముడు అరుణాచలమహిమ సెప్పుట :—

(అధ్యా. 21) మూర్తీభవించిన శివభక్తియన నాజగన్మాయి వనమునుండి యేతెంచిన గౌతమమహర్షి నటబడ్వారమ్మున నాలోకించెను. నిరంతరతీర్థస్నానమ్ములచే రాగిదేరిన జడలం దాలిచి గడ్డమతో గూడిన సంపూర్ణముఖమండలమున బ్రహ్మతేజమలముకొన రుద్రాక్షమాలాజ్వాలలచే భావకునట్లు వెలుంగుచు రుద్రప్రీతికరంబులగు వేదమంత్రమ్ముల జపించుచు శంభుసారూప్యమందెనన తేజోనిధియై దయాపూర్ణుండైన ప్రత్యక్షభాస్కరునట్లున్న మహానుభావు వృద్ధ గౌతముని గాంచి యంజలి జోడించి గౌరిప్రణతురాలగుచున్న, మునియు నాజగదంబికంగని వారించి తానయామెకు బ్రణతుండై గౌరీ! స్వాగతము. ఏదే నొకనెపంబున నిచటి భక్తుల నాదరింప జగన్మాతవగు నీవిందు విచ్చేసితివి. మేమెఱుంగదగిన మహార్థమెఱింగియు భేదభావమవలంబించిన ట్లీరీతి శిష్యసంసారమ్మున వర్తించుచుంటిమి. ఇదంతయు నీమాయా విలసితంబ. అది

యిట్టి దనరానిది. ఈయాసనమునం దయచేసి మాయిచ్చు నర్ఘ్య పాద్యాది సపర్యల స్వీకరింపుమని యర్చించి యామె యనుమతిం దాను నాసనమున గూరుచుండి నిజదంత్రప్రభాచంద్రికల దిజ్ముఖముల విశదంబు లొనరించుచు పులకితతనుండై యానందాశ్రువుల నించుచు సగద్గదంబుగ నిట్లనియె. శంభునుహిమ మెంతటిది! కైలాసశైల వృత్తాంతమ్మును గంపాతట తపఃస్థితియు నరుణాచల సమావేశమ్ము సర్వమ్ము నే నెఱింగితి. అనిన భవుండు నిన్నుం దర్శింపుమని నా కానతిచ్చె. శివాగమ పారగుడవు శివభక్తి సమ్మతుడవునియె. అరుణాచలుండనై యుండెదనని తా నియ్యదీంద్ర పభావమ్ము నీ ముఖమ్మునసే వినగునని నాస్వామి తెలుప నేనందుల కిందే తెంచితిని. నీవు పితృతుల్యుడవన నా మహామునిజగజ్జనని కిట్లనియె. నే నిట్లు శివానుగ్రహ పాత్రుండనగుట ధన్యుండనైతి. మున్ను బ్రహ్మయు హరియు వివాదపడినపు డీజ్యోతిర్లింగమా విర్భవించినది ఇది సుప్రసిద్ధము. ఇచట శివారాధన సర్వఫలదము.

ఒక తఱి యోగులతపోవిఘ్నంబు గావింప నిందుర్నిచే నర్థింప బడి బ్రహ్మ 'లలిత' యను వనితం బుట్టించెను. ఆ యింతి లావణ్య సౌకుమార్య సౌందర్యములకు ధాత తాన మోహితుండయ్యె. ఆకమలానన సృష్టి కార్యనిమగ్నుండగు కమలభవు నెదుగొనెంచి పదక్షిణముసేసినంతట నాయజునకు నలుమూలుల నాల్గుముఖము లయ్యె. ఆబాల యూడుపట్టియై యాకసమ్మున కెగిరిపోయె. శంభుండును ఖగమై వెంబడించినం గని యా సుగంధరి యిట్లరుణగిరినాథు శరణొందెను. బ్రహ్మ విష్ణుల కదృష్టపదశేఖరుండవు. నీవ నాదిక్కని యొక్కటే కేకవెట్టిన యయ్యబల యెదుటి స్థావరలింగమ్ము వెలువడి యొక వ్యాథుడు సాంబుదాంబరద్యుతియై ధనువూని యప్పుడ విల్లెక్కిడి యెదుట సాక్షాత్కరించె. అనుక్షణమ విరించి మోహము పటాపంచలయ్యె. అంతట బ్రసన్నమతియై పద్మభవుండు శోణాద్రినాథునకు ప్రణతుండై నుతించి యీ పాపి నిటసంహరించి వేరొక విరించిని సృజించి సృష్టికార్యమున నియోగించిన భాగుండునని యంజలి గావించి విన్నవించిన నాలించి నించిన కరుణతో జగద్ధాత్ర

శేఖరుండు విధి! నీకు గొంతకాలమ్ము విధించితి మది ముగియకుండ నిన్ను విరమింపజేయుట వలనుగాదు. రాగాది దోషములు ప్రాభవము గల రాజసు నెవ్వనిం బాధింపవు? కాన దూరమందుండియ యియ్య రుణగిరిశు తేజోలింగమునియు భజింపుము త్రికరణ పావనుండవయ్యె దవు. ప్రదక్షిణ నమస్కారాదుల నీ లింగమ్ము సర్వాదురితాపహ మ్మగును. ఇయ్యరుణాచల శిఖర దర్శన మాత్రమునసే యఘనాశ నమ్మును జ్ఞానలాభమ్ము నొదవు. పూర్వకల్పమ్మున నీపదవినున్న బ్రహ్మ యిట స్నానముసేసి యమోహియయ్యె నదియ బ్రహ్మ పుష్కరమ్మనబడు నీవందున దోగి యీశు నర్చించి కృతార్థుండ వగుము. అ నట్లు చేసి విధి నిజాధికారమున కరిగె.

(అధ్యా. ౬) గౌతమమహర్షి గౌరీదేవి కిట్లనియె. మున్ను నారాయణుండు పాల్కడలియందు శేషశయనంబున సుఖనిద్రనుండి యెంతకు మేల్కొనకున్న నఖిలవిశ్వంబు నంధకారాన్వితంబయ్యె. నిత్యసూరులగు మహానుభావులు పరమర్షులు నిరంబనమగు తేజో మూర్తిం బ్రసన్నంజేసికొనిరి. అంతట తేతోమయంబగు శంభులింగము నుండి స్ఫులింగమ్మలెగసి యవియ ముప్పదిమూనుకోట్ల దేవతలుగా రూపొందెను. వారందరు నేకగ్రీవంబుగ బ్రబోధించిన రమాపతి ప్రహ్లాద మ్మాటగని పరంజ్యోతియగు సదాశివుండ ననున్ను మేల్కొలుప వలసె. ఆయనయ జగత్కార్యములను దానచూచుకొనునయ్యె. ఇగ నే నెందులకు? బ్రహ్మ యెందులకు? ఛీ! అనాత్మజ్ఞుడన్నై నిదురబోతు న్నైతి. సర్వకర్తయగు శంకరు శరణుజొచ్చెదనని జ్యోతిర్లింగముంగని ప్రాలి యాశూలిని గొనియాడి తప్పిదము సెప్పి క్షమింపు మనియెం. అతనికి ప్రాయశ్చిత్తముగా శివుండు అగ్నిమయము సవ్యక్తము సపార గుణనైభవమ్మును సకల నదీనద జలదాం తర్గతజలమ్ములకు విలయపద మగు నంతర్జ్యోతిరూపమ్మును, నవయవలోపుల కవయవపూరకమ్మును సర్వవ్యాధిశమనంబును నగు మన్మూర్తి నారాధింపుమని యుపదేశించి యంతర్ధానంబయ్యె. హరి యట్లు యరుణాచలమునకేతెంచి యర్చించి యా ప్రాంతమ్మున ఋష్యాశ్రమమ్ములస్థాపించె. సాంగోపాంగంబుగ

వేదములు మూర్తిమంతంబుల నొనరించి యంద నిలిపె. తదారాధన వైభవమ్ముచే లక్ష్మితో లోకాధినాథుం డయ్యె భాస్కరుండు నిట్ల యొనరించి యసురపీడవాసె. సోముండు దక్షశాపంబువాసె. అగ్ని బ్రహ్మర్షి శాపమ్మునవచ్చిన యక్షరోగమ్ముబాసె. ఇంద్రుడు వృత్రాదుల సంహరించె. శేషుడు కామరూపియై యవనిం ధరించె. దిక్పాలురు వరలాభమందిరి. రవి యరుణాద్రి నుల్లంఘింప యత్నించిన వాని రథవాహనములు శక్తిహీనంబులయ్యె. ఆతడును జెన్ను దరిగె. బ్రహ్మ్మవదేశమున నరుణగిరి దేవుగొలిచి దారివడసి యుత్తమవాహనమ్ములందె. అది మొదలు శోణేశ్వరుతేజమ్ము నతిక్రమింపక యాగిరిచుట్టు దిరిగి వచ్చుచున్నాడు. దక్షయజ్ఞమ్ముల నంగలోపముగన్న దేవత లాస్వామి నర్చించి యెప్పటియట్లయిరి. బలి యజ్ఞమున గన్నుపోయిన శుక్రాచార్యుం డిచటి భాస్కరగిరిపై నుండి త్రిణయను నఖిల రోగచికిత్సకు సేవించి నయనలాభంబు నొందె. ప్రతర్దను డొక దేవకన్యక యరుణాద్రీశ్వరు గానము సేయుచుండ నామెం గామించి యాక్షణమ కోతిమొగమంది మంత్రుల హితబోధ నామెను మఱికొందఱు కన్యలనుస్వామి కొసంగి యరుణపతిని సుముఖుం జేసికొని సుముఖుండయ్యె. మఱియు శివ సాయుజ్యమందె. పుష్కకుం డనుగంధర్వుండు భక్తిలేక యీస్వామిం దాటిపోయి వ్యాఘ్రవదనుడై నారదోపదేశమున గుర్తుసేసికొని యరుణాద్రిం గొలిచి సువదనుడయ్యె. ఈగిరికి జుట్టును రెండుయోజనములు శివభూమి యనంబడు. అచట జనిపోయినవారికి సద్యోముక్తి వచ్చును. సప్తర్షులు నీదేవుదయ శాపమోక్షముం బడసిరి. ఆసప్తర్షి తీర్థమిచ్చట నున్నది. ఒకమని కుంటివాడై పాదములు వడయు కోరిక మనసున బెట్టుకొని చెక్క చేతుల నానుచు మోకాళ్లమీద జేకుచు శోణానదీతీరమున కేతెంచెను. అతడు దప్పికగొని నీరుత్రావు చుండగా నొక ధూర్త డాచెక్కలను నీటవిసరివై చెను. ఎట్లో జేకిజేకి యతడరుణాద్రికిం జేరుకొనెను. అపాపి యటనెదురై యేమియిట్లుంటి వని యడిగి పారిపోయెను. అప్పుడ యాతడు పాదములు వచ్చి నిజ గృహమ్మునకు నడచివెళ్లెను. అచట నెవ్వడుగాని కానిపింపకయా

చేతులు మాత్రమే కానిపించె. అవి గొని యరుణపర్వతమున కచటి నుండియ్రమొక్క చూపరుల యభినందనములం బడసెను.

శక్రసూనుండగు వాలి యుదయాద్రినుండి యస్తాద్రికేగుచు నొకనా డరుణగిరిం దర్శించెను. దర్శించియు దాటుకొనిపోవ శక్తి చెడి నేలం గూలెను. అంతట నింద్రుండు వచ్చి కుమారునికి దెలుప శోణాద్రి తైజసలింగమ్మర్చించి యెప్పటిశక్తి వడసెను. నలుం డీ దేవుం గొబిచి ధర్మపాలనము సేసె. ఇలుండు తొందఱపడి గౌరీవనముం జొచ్చి యాడుదియై వశిష్టు నుపదేశమ్మున దండ్రియగు చంద్రు నాజ్ఞ చే నరుణగిరి గిరిభన్వి నర్చించి పుంస్త్వమ్ము నందె. జడభర తుండు లేడిజన్మముం బాయుట కీ స్వామిపూజ యే కారణము. హరి యవతార క్లేశమును హరించిన దీ దేవతయే. సరస్వతి సావిత్రి శ్రీ భూమి నదులు శోణాచల విభు సపర్యలొనర్చి యాపదల దాటిరి. తూర్పున భాస్కరుండును దక్షిణంబున విశ్వామిత్రుండును బడమట వరుణుండును నుత్తరమున దిగ్దేవతలమును నీ గిరికి రెండు యోజనముల దాక సరిహద్దులను రక్షించుచుందురు. ఈ గిరి యుత్తరపుదెస శిఖర మున మట్టిచెట్టొకటి కనిపించును. అది సిద్ధవేషమ్మున నుండును. దాని మూలమున శూలి గలడు. దానిసీడ దేవమానవుల కాశ్చర్యము గొలుపునంత సువిశాలమై యుండును. అష్టదిక్పాలు రర్చించెడి యష్టలింగములు నందున్నవి. శంకరాజ్ఞావశులు శంభుభక్తులగు రాజుల కిచట నాస్థానమండపము నిర్మింపబడియున్నది. ఇచట సకలాగ మార్థవిదుడగు వామదేవుండు సేవించు వకుళతరువొకటి యున్నది. (పకుళము = పొగడ) అగస్త్య వశిష్ఠులీస్వామి నర్చించి ప్రతిష్ఠించిన లింగములు గలవు. హిరణ్యగర్భుని సుతుడు శోణనందుడను వాడు నిచట తపమాచరించి గంగాభిముఖుండయ్యె. శోణనది యిక్కడ బ్రవహించుచున్నది. వేణ యనునదియు నీపర్వతము జుట్టునువారు చున్నది. వాయవ్యదిశను వాయుతీర్థంబున్నది. దాని సేవించి వాయువు జగత్ప్రాణుండయ్యె. ఈ గిరి కుత్తరముగ స్వర్ణకమలం బుమ్మ సౌగంధికమును వాంసభృంగసంగతమ్మునగు క్రొత్తమ్మును

తీర్థమును, ఈశానదిశ నైశాన్యతీర్థమును గలవు. దానికి పడమట విష్ణువు తీర్థసేవియై విష్ణుత్వమును బడసెను (విష్ణుత్వము = సర్వవ్యాపకత్వము) నవగ్రహము లీ సేవచేతనే గ్రహపదవి నందిరి. తీర్థము సేవింప నవగ్రహానుగ్రహము గల్గును. దుర్గ వినాయకుడు కుమార స్వామి క్షేత్రపాలుడు సరస్వతియు బ్రహ్మతీర్థమును రక్షింతురు. గంగాది నదులిందు గూఢముగ బూర్వాది దిశల నున్నారు. దక్షిణదిశ నున్న యగస్త్యతీర్థమును సేవించినచో సర్వభాషార్థసిద్ధి గల్గును. అగస్త్యుడిట స్నానముసేసి శోణగిరినాథు భాద్రపదమ్మున నర్చించుచుండును. ఉత్తరముననున్న వాశిష్ఠతీర్థము సర్వవేదార్థసిద్ధి నిచ్చును. వశిష్ఠుం డాశ్వయుజమున నిచటకు మేరువునుండి వచ్చి స్వామిని సేవించును. ఈశానదిశగా గంగయున్నది. కార్తికమున సర్వనదులిందు గూడి శివునర్చింతురు. దేవుసన్నిధింగల బ్రహ్మతీర్థము బ్రహ్మహత్యను హరించును. మార్గశిరమున బ్రహ్మ వచ్చి స్వామి నర్చించును. ఇంద్రుడు సురలతో పుష్యమాసమున వచ్చి యీ శంకరు నారాధించును. శంకరుడు బ్రహ్మకపాలముతో వచ్చి శైవమ్మును దీక్షమున గ్రుంకెను. మాఘమాసమున నాతీర్థము సర్వసాఫల్యమిచ్చును. అగ్నేయదిశ నగ్నితీర్థమున్నది. అది సౌభాగ్యప్రదము. స్వాహాదేవీ సమావేశము నిచ్చటి సేవచేతనే యగ్ని వడసెను. మన్మథుండు ఫాల్గునంబున నీశంభు నర్చించి సర్వసుఖాధిపుండయ్యె. తూర్పు దక్షిణముల నడుమగా వైష్ణవతీర్థమ్మున సర్వర్షులుందురు. చైత్రమాసమున విష్ణుండందు స్నానముచేసి లోకనాయకుండయ్యె. రవి వైశాఖమున సేవించిన సౌరతీర్థ మారోగ్యదాయకము. అందా సూర్యభగవానుడు వాలఖిల్యులతో దేవతలో సంచరించును. అశ్వినీదేవతలు సేవించిన యాశ్వినతీర్థము నారోగ్యదము. పాండవులు సేవించిన పాండవతీర్థము సామ్రాజ్యప్రదము. ఇచట సర్వౌషధీఫలవంతమై భూమి జ్యేష్ఠమాసమున శ్రీగిరిశు నర్చించెను. విశ్వేదేవతా లాషాఢమున నీదేవు సేవించి యజ్ఞారాధ్యులైరి. లక్ష్మీతీర్థము తూర్పున గలదు. ఉత్తరమున స్కందనదియున్నది. దానం దానమాడి స్కందుడు బలశాలియయ్యెను. కుంభనదిపడమటనున్నది. అగస్త్యం

డచట నుండును. గంగ శివలింగమూలమునను యమున గగనంబు నను సోమకన్య శిరమునను నుండి శోణాచలమును సేవించు చున్నారు. మార్కండేయునంతవాడైన యందలి తీర్థవిశేషములను దెలుపజాలడు. మార్కండేయుడు శంకరు దర్శించి "బహుతీర్థక్షేత్రము లిచ్చోటగలవు. వానిని లెక్కింపనలవిగాదు. కాని సూక్ష్మలింగమున ని న్నర్చించుటనియె. ఇట విశ్వకర్మకృతమగు విమానము సర్వభోగముల ననుగ్రహించును. సప్తకన్యల నీస్వామి సేవకేనర్పించితిని. ఈగిరిరూపమైన శివలింగ మద్భుతవైభవము చరితహితము. అమలము ననభిగమ్యనామధేయమునైయున్నది. కాన యట్టి లింగమును భజింపుము.

(అధ్యా. 2) గౌతముం డిట్లనియె. పార్వతీ! ఈశంభులింగము కృతయుగమం దగ్నిమయమును త్రేతాయుగమున మణిగిరియు ద్వాపరము స్వర్ణాద్రియు కలియందు పురకాచలమునైయున్నది. మున్న మునులు బహుయోజనాయామమ్మయి యగ్నిమయమైన యీశ్వరునికి బహిఃప్రదక్షిణముచేసిరి. క్రమముగా నీ యీశ్వరుడు శాంతుండయ్యె. సురవందితుండై శంకరుడు చల్లబడినతరువాత నదీనదము లిందు ప్రవర్తిల్లెను. అవన్నియు నైరాదాది తీర్థములతో నైక్యమయి యిందున్నవి. (అధ్యా. ౮) పార్వతి! నేను భూమండలము నందలి దివ్యక్షేత్రతీర్థములన్నిటి సేవించితి. పర్వతమయమగు నిట్టి లింగ మిం కెందును జూడలేదు. అనర్చితమైనలింగము శూన్యమగును. ఇది సర్వదేవర్షులచే నిరంతరార్చన మందుచున్నది. శివాజ్ఞ ంజేసి నేనీ యరుణాచలేశ్వరు సూక్ష్మలింగమ్మున నర్చించితిని. ఆకాశావరణ యుతమ్మగునా సూక్ష్మలింగముం దర్శించి తదర్చనవిధానముం బడసితిని. ఉత్సవమూర్తి యిక్కడిశక్తి పేరు సుందరేశ్వరి. భూతిసందనుండగు గణపతి యిచట ప్రథమపూజ్యుడు. అమృతేశ్వరుండు ముఖరాంఘ్రి పతియను పేర దాండవపండితుం డుత్సవమూర్తియు నిందు సేవనీయుడు. ద్వారముముందు మహాకాలుండు నందియైయున్నాడు. దక్షిణమున విఘ్నేశ్వరునితో మాతృదేవతలున్నారు. నిర్బుతిమూల వినాయకు లర్చనీయులు. ఈశాన్యదిశ స్కందుగడు వంద్యుడు. అపీతకుచ

నాథయను దేవి యాలయమ్ము దిక్పాలనధ్యాయుతం బారాధనీయము. కాళియు మరి నెక్కు దేవతలు క్షేత్రపాలకు లిందుగలరు. ప్రతిమా సోత్సవము లిందు ప్రవర్తింపబడును. నాల్గు మఠములను గల్పించి శివవిద్యాపారగుల నందు ప్రతిష్ఠింపలయును. వారు పాశుపత్రవత దీక్షితులయి శైవసంప్రదాయములను పాలింతురు. నిరంతర దీప దాన మిచట చేసినవారు నా తేజోమయమైన యీ రూపమున బొందుదురు. అని శివు డనుగ్రహింప నేనుపహతకల్మషుండనై స్వామిని వినుతించి విజ్ఞాపన మొనరింప గౌరీశుండు స్వనామవిశేష ముల నుపదేశించెను. (చూడు ఆధ్యా. ౯)

-: అరుణగిరి ప్రదక్షిణమహిమ :-

ఒక్క ప్రదక్షిణముచే భూలోకమును రెండవదాన నంత రిక్ష మును మూడవదాన స్వర్గమును శివభక్తుండు జయింపగలడు. మనో వాచికకాయిక పాపములు క్రమముగా వీనిచే నశించును. ప్రదక్షిణము చేసినవాని పాదరజఃస్పర్శనమ్మున సకలమ్ము పవిత్రమగును. ప్రదక్షిణ విశేషనైభవమ్ము తన్మహిమమ్ము నద్భుతము. భానువార ప్రదక్షిణమ్మున భక్తుడుగ్రహపతిత్వము సోమవారమున శివలోకమును మంగళవార మున నజరామర భావమును బుధవారమున ఋణత్రయ విముక్తినంది సార్వభౌమత్వమును గురువారమున సర్వదేవతా పూజ్యత్వమును శుక్రవారమున లక్ష్మీలాభమును శనివారమున గ్రహపీడా విముక్తియు నంది విశ్వవిజయి యగును. ప్రయోగమున గౌరియొక్కతయ నా ప్రద క్షిణము సేయగలదు 'ఆపీతకుచ' అను పేర దేవి నాతో నిరంతర సంగతి నొంది యిందున్నది. ధర్మకేతుసను రాజు మున్ను యమలో కమునుండి తిరిగివచ్చి గుఱ్ఱము మీదనెక్కి నా ప్రదక్షిణము సేయ నెంచెను. క్షణములో గణపతి హాయనుయ్యెను. అట్లయిన గణనాథు డప్పుడ యా నృపుభాసిసైవ పదమందెను. ఆ గుఱ్ఱి మట్లగుట గని పాద చారియై యారాజు ప్రదక్షిణముసేసి గణనాయకుం డయ్యెను. అది మొద లింద్రాదులు పాదచారులై నాకు ప్రదక్షిణ మాచరింతురు.

నాకు ప్రదక్షిణము చేయు సాధుని పాదము తడబడి దెబ్బతగిలి కారిన రక్తము దేవేంద్ర మౌళి మందార కేసరములచే దుడువ బడును. ప్రదక్షిణపథశిలాశకలఘట్టితంబగు భక్తుని దివ్యచరణ మ్ము శ్రీపయోధర కుంకుమాంకితమగును. నా ప్రదక్షిణము సేసిన నరులు మణిపర్వత శృంగమ్ముల కల్పవాటికా కుంజమ్ముల విహరింతురు. యత్కించి దుపచారము సేసినవారి భాగ్యం బభివర్ణించెద వినుము. ఒక సాలెపురుగు తన యెంగిలి దారముల నాకు జుట్టి స్వీయాంశుకమ్ముల నన్ను మిఱుమిట్లు గొలిపె (అంశుకము = వస్త్రము. తేజః కిరణములని రెండవ యర్థము) ఒక మదగజము దప్పి కొని కల్లుమిసి యడవి చిగురులు నాపై విసరి గణనాయకుండయ్యె. నాదరిజరించు కృములు పాపమెడలి సిద్ధవేషములై నా సాలోక్య మందెను. క్షణమేని నాదరి దీపము నిలిపి స్వయం ప్రకాశుండయ్యెడిని. మిణుగురు బురుగొక్కటి నాకడ దీపమై వెలిగి ముక్తినందెను. ఆవులు నాదరింజేరి నాపై పాలుగురిసి సద్యోముక్తి వడసినవి. కాకి బలులు దిన నెగిరి తెక్కలచే ననునకయ నాయాలయ మార్జనమొనరించి క్షణములో ముక్తిసందె. మూషికము నాగుహాభాగమును మణిహార చలనంబుచే సుప్రకాశమొనరించి నాసారూప్య మందెను. పునర్జన్మ లేకుండుటకు మునులునాయందు నీడగల్పించుచెట్లొప్పుటకాసింతురు. అని శివుండ యానతిచ్చె. గోపుర శిఖర శాలామండపాదులను నిర్మించినవారు వాంఛాసిద్ధి నందుదురు. కృతయుగమున జేరరాని యగ్నిలింగ మీయుగమున నచలలింగమైయున్నది. కావున యీదరి జేరి మానవులు ధన్యులగుట యుత్తమముకాదా! అపీతకుచాశక్తి సర్వమాతయై భక్తుల బోషించుచున్నది.నిత్యయౌవన గావున దన్ను ర్చించువారికి నిత్యయౌవనము ప్రసాదించుచున్నది. అప్రమేయగుణాధారమును నపేక్షితపరప్రదమ్మును అశేషభోగనిలయమ్మును నగు శోణాద్రీశ్వరమ్మగు నొక దివ్యతేజమ్ము నర్చింపుము. ఇష్టసిద్ధివడసి మరల శంభుం గూడెదవు. నీతపమ్మును లోకహితమ్మునకును తపో నిరతులగు యోగుల క్షేమార్థమును. నీతోడి సహవాసమ్మున నేమును ధన్యులమైతిమి. అన గౌతముని వచనమ్ముల కలరి భవాని మెచ్చి

యచ్చెరువంది నేనీ స్వామిదరి వసించి తపమాచరించి శివనాయిక నయ్యెదనని నిగమాగమ ధర్మమార్గము సకలమ్మును గృతార్థతనం దింపుచు తపఃకృశ శరీరయై హరిరత్నమయు యగు తీవవలె గిరికన్య తపఃశ్రీమూర్తియై యందు వసించె.

—; మహిషాసుర విజృంభణము ;—

(అధ్యా. ౧౦) అవ్వల నమరులు మహిషాసురునివలన బీడ లంది తపమాచరించుచున్న గౌరిని శరణందిరి. దైత్యునివలని బాధల నిట్లు నివేదించికొనిరి. అమ్మహిషుండు నిత్యం బప్సరసలం గూడి సరసమ్ములాడుచు నందనవనమ్మునందలి ఐరావతప్రముఖమ్ములగు దిజ్నా గంబులను దనమందిరమున గట్టించి సుందరీబృందముతో నిచ్చట వినోదించుచున్నాడు. వీనివాజిశాలలం దుచ్చైశ్రవంబుమున్నగ సురవాహనములు బందెబెట్టబడి స్వాపభోగమ్మున కుపయోగింప బడుచున్నవి. అగ్నివాహనమ్మగు మేకపై నాఖలుండు కొడుకుల నెక్కించి విహరింప బంపుచున్నాడు. యమమహిషంబును రప్పించి తన రథమునకు గట్టించుచున్నాడు. సకల తపస్సిద్ధుల నాకర్షించి తన యింటిపనుల జేయించుచున్నాడు. అప్సరస్సుందరులతో దాన పొందు సలుపుచున్నాడు. రత్నభూతమ్ములగు వస్తుజాతంబెల్ల వానివశమై యున్నది. మేము దాసులమై వానియానం దలదాల్చుచున్నాము. శరణాగత సంత్రాణము తపఃఫల మందురు. శివవరలాభమున దర్పించి వీడెవ్వరికిం జయింప వలనుగాడయ్యె. వీని కొమ్మున గొట్ట వడి కడలి యిది యిత్తు నిది యిత్తునని రత్నోపహారము లర్పించి నిత్యము వాని యనుగ్రహమ కాంక్షించెడిని. వాడు కొమ్ములతో బర్వతముల గోరాడుచు తదీయదాతుధూళిధూసరితశరీరుండగు చున్నాడు. వాని బలమింత యనరాదు. నీ తేజమ్మున నెదిరించి నీవ వానియంతు దెలియవలయు. శంభుశక్తియే స్త్రీరూపమై యిచ్చట మాకు దర్శనమిచ్చుచున్నది. శివవరం బందినవాడు గావున వీడు శివప్రియవగు నీచేతనె హంతవ్యుండగు. శంభుని చర్యలను మేమెఱుం

గనేరము. జగన్మాతవగు నిన్న చనవు శరణొందెదము. అన విని జగజ్జనని యమరుల కభయమ్మిచ్చి తపఃప్రవృత్తి నున్న నాకు శరణాగత రక్షణము పరమధర్మము. ఉపాయముచే సయ్యసురం గడతేర్చెద. నాయెడ నిరపరాధియగు వాని నిప్పటికిప్పుడ చంపుట నాకు దగదు. ధర్మపరులనెదిరించి ధర్మభిన్నులు శలభంబులట్లు మడిసెదరు. అన సుర లాశివసుందరికి ప్రమొక్కి యథేచ్ఛం జనిరి.

—: మహిషసంహారము :—

బృందారకులట్లు చన లోకజనని త్రిలోకసుందరియై మోహినీ వేషమ్మ్ము వూని శోణగిరి రక్షణకు వటుకాదుల నల్వుర నియమించెను. కైలాసగిరినుండి యరుగుచున్న దుందుభి సత్యవతి అనవమి సుందరి యను మాతృచతుష్టయము పరిచారికలయి యాదేవిని వెంబడించిరి. అతిథిని యలసట జెందిన వానిని క్షుత్పిపాసావశు నరుణాద్రి సందర్శనమునకు వదలుం డిం కెవ్వనింగాని లోనికి పోనీయవలదని యామె కట్టడసేసి గౌతమాశ్రమంబున దపంబుసేయ నారంభించెను. అప్పు డయ్యరుణాచల మండలమెల్ల పరమ ప్రశాంతమయి సుభిక్షమయి యాతిబాధా రహితంబై ముదంబుగూర్చె. అయ్యెడ మహిషుండు వేటకై యా ప్రాంతకాననంబున జరించుచు సపరివారముగ నాగిరిజాశ్రమమును సమీపించెను. వటుకాదులు వాని యనుచరుల నాపిరి. కాని యా మాయాదానవులు పక్షులై యెగిరి లోలికిం జొచ్చి యా తోటలోని తరులతలందు వాలిరి. వ్రాలి యాదేవి సౌందర్యముం జూచి మహిషునికి దెలిపిరి. వాడు మదనాగ్నుడై వృద్ధరూపమున నాశ్రమముం బ్రవేశించి యంబిక సఖులచే నాతిథ్య సత్కారములం బడసి విశ్రమించువాడుంబోలె గొంత తడవుండి యా సుందరి యెందులకు దపమ్ము సేయుచున్నదని సఖులం బ్రశ్నించెను. వారును ప్రియు ననుగ్రహార్థము తపమ్ము సేయుచున్నదిగ ఆ ప్రియుడు బలవంతుడు. ఎంతకుం బ్రసన్నుడుగాడు. అశేషప్రభుండగు నట్టి వానిని లోబరచుకొనుట కుపకరణసామగ్రికూడ నవనవమ్ముగావల

యుంగదా! కుమ్మరి యప్పటికప్పుడు పుట్టనలెను. వానికి దండ చక్రాదిసాధనము లప్పటికప్పుడు తయారుకావలెను. అప్పటికప్పుడు పాత్రలు తయారై కాల్పు నొందవలయు. అప్పటికప్పుడే తయారైన బియ్యముచే నప్పటికప్పుడే యన్నము దయారుకావలయును. అట్టి సాధనములతో నట్టి ద్రవ్యసంచయముతో నపూర్వమైన వైభవముతో నైన సిద్ధాన్నమ ట్లీమెకు స్వయంవరముకూడ సద్యస్సిద్ధంబు గావలయు. అనవిని మహిషుండు విరగబడినవ్వి మీచెలి తపఃఫల మ్మొగ నేన ప్రాప్తించితి. ఈమెకోర్కె సత్య మట్లున్నది నా యైశ్వర్యము వినుము. అన నేవీరుడను మహిషుడను దానవేంద్రుడను. కామరూపిని. "సర్వభోగప్రదుండను. బాలా! నేను సురవంద్యుడను. జీవుల తపఃఫలమైన నన్ను భర్తనుగాభజింపుము. కామధేను సహస్రంబుల తపమ్మున సృజించెద. నవనిధులు నా పార్శ్వమున నున్నవి. ఏదికావలయునన్న నది కరతలామలకము. అనవిని గిరికన్య దేవతలను దలచికొని మౌనము విడిచి యల్లన నవ్వుచు నిట్లనియె. నేను దపము చేసి బలశాలి యాలింగాగలను. నీవుబలివేని నీబలముం జూపుము. తనను నబలప్రాయుంగా గణించి యన్నమాటలాలించి కోపించి వాడు గర్జించి పైకురికి పడుచున్నం గని జ్వాలనాకృతిం దుర్గయై దురాసదయయ్యె. వా డామహామాయం గని తానును మేరువంత యయ్యె. సేనల సమకూర్చుకొనియె. బ్రహ్మాదులు కాలాగ్నిరూపిణి యగు నా దుర్గం బూజించిరి. హరి యైదును సదాశివుడు పదియు బ్రహ్మ నాల్గును నామె కాయుధము లిచ్చిరి. సర్వదిక్పాలురు సింహవాహనియై యాబద్ధకవచయు నున్నద్ధ శిరస్త్రాణయు నాదత్తనానాభరణయు నైన యా దుర్గను బృందములై యర్చించిరి. ఆ పూరితదిశాభోగమ్మయిన యామె యప్రసహ్యంబగు తేజంబు డాయలేక కన్నైన గనలేక మహిషాసురుండు పారిపోయె. అదిచూచి వీని నుపాయముచేతనే సంహరింపవలయునని యెంచి గౌరి సురగురుండనుమునిని సంకల్పమాత్రమ్మున వానరముఖుం గావించి యసురదరి కంపెను. "అరుణగిరినాథునకు సమ్మర్దంబు గల్గింపకు. దుష్టులబల మ్మిచ్చట క్షణమ్మాత్రమే మట్టుమాయమగును. శివభక్తులైనను నసుర లిందుకల

హము సాహసము నుపతాపము గల్పింపరాదు. పూర్వజన్మ పుణ్య లబ్ధంబగు వీర్యోదయమ్ముగలవాడవు నీవు శోణాచలేశ్వర మహాగ్నిలో మిడుతవు గాబోకుర ! నీ బలమెల్ల శివదత్తము. శివభక్తుల కిది నివాసము. ఐశ్వర్యబలము మరి యితరబలము లతులమ్ములని వందితివి. అల్పమతివై నీయంతనీవ యేల నాశమందెదవు ? నేనొక్కయబలం గాంచితి. అరుణాచరులేశ్వరు నామె హృదయాం తర్గతుం జేసికొన్నది. నీమనస్సు నీకు లొంగదేని నీబలమ్ములతో నిప్పుడరమ్ము. ని న్నామె తన తేజముచే భక్షింపగలదు. నా శస్త్రమ్మునగూలిన నీకు నీ సేన లతో సద్యోముక్తి యిక్కడన; లభించును. శివసంకల్ప మెవ్వ డెరుగును ? ఎంతవారించినను బ్రారబ్ధప్రేరితుడై యవశుండై చేసి యీ చేతకు దగినఫలముం గుడుచును. అని యిట్లు గౌరి చెప్పి పుత్తెంచిన మాటలు మాటలుగా గపిముఖుండగు ముని దూతయై మహిషు నికి వినిపించెను. వాడు వి ని కోపాకులుండై వా ని ని భక్షింప బోయిన నతడు మా యా బలమున దప్పించుకొనిపోయెను. అంత మహిషుండు నిజసైన్యంబులతో నెత్తివచ్చెను. దుర్గయు వానితో నెదురునడచెను. ఆమె శంఖము పూరించెను. డాకినులు యోగినులు మొదలగు దేవీపరివారము విజృంభించిరి. దేవి తన తేజమ్మున భూత ప్రేత పిశాచాది సైన్యమ్ము సృష్టించె. మహిషుండును అగ్ని శిఖం బోలు నాలుక నల్లార్చుచు నున్నతశృంగమ్ముల నేల దట్టించి రాయుచు డెక్కలచే గొట్టి బుడమిం బీటలుజేయుచు దిగంతముల గోరాడుచు ఘుర్ఘురదీర్ఘనాదమ్మున బ్రహ్మాండంబులగలించి యమ రుల జలింపంజేయుచు యెత్తినవాలమున తాడించి వరశస్త్రములం జూర్ణములు గావించుచు మృత్యువునకై మృగరాజవాహనియగు భవాని నెదిరించెను.

(అధ్యా. ౧౧) బ్రహ్మ సనకున కిట్లనియె. వాడు వివిధ శర శైలంబుల వర్షించెను. అంబికయు వానిని వారించి వాని మేనెల్ల తూటులువడజేసెను. కాని వాడు విషాదమందక శూలముం గొని పైకెగసెను. అత్తఱి దుర్గవాహనంబగు కేసరి విజృంభించి వాని

నొక్క చపేటంబున గొట్టెను. మఱియు నా సింహము నఖమ్ములచే నాదైత్యసింహు వక్షమ్ము చీల్చెను. వాడు వ్యాఘ్రుంబై నోరు తెఱచికొని పైకొన నంబిక బల్లెమ్మును వాని నోటం గ్రుచ్చెను. వాడు నార్చుచు నేనుగై మీదికెగసెను. వాహనమైన సింహమా మదగజమ్మగని గర్జించి యొక్క దెబ్బకొట్టెను. వాడు కత్తినై వచ్చెను. దేవియు ఖడ్గచక్రమ్మును జక్రమ్మును గొని కలియబడ వాడు మహిషరూపంబుకొని యనిసేయ నారంభించెను. అంత సురర్షి సంఘము ప్రోత్సహింప గౌతమమహాముని యా జగదంబికను బ్రోల్లాసపఱచుచు బెక్కు విధముల వినుతించెను. అమ్మా ! నీయందు సకలలోకమ్ముల ప్రాణశక్తియు, నోజశ్శక్తియు, జ్ఞానశక్తియు, బల శక్తియు నేంద్రీకృతమ్ములయి యున్నవి. నీ వీపందతో యుద్ధము నారంభించుటేమి ? భువన రక్షణ కీదైత్య సంహారంపుము. నీచే జోల్చబడిన వీని శరీరమునకు నిగమోక్తమ్ములు వరప్రదమ్ములు నగు బలు లీయబడనున్నవి. తృణప్రాయుడగు వీనిని జంపుటకునీ తొట్రు పాటేలనమ్మ ! స్వశక్తి నవష్టంభించి శత్రునిప్రాణశక్తిని గుణత్రయా త్మకమయిన త్రిశూలమ్మునే నాకర్షింపుము. అని యిట్లమ్మహాన్వే బ్రబోధితయై భగవతి త్రిశూలముచే మహిషాసురుం గ్రుచ్చియెత్తెను. అనేకగిరితుల్యంబగు తన దేహమ్ము తనకుబరువై మహిషుండు దేవీ హస్తంబునుండి జారిపడి దొర్లుచు గుండయి పిండియునై యూర్చుచు మోముల రక్తాధారలు సముద్రమట్లుపొంగ సంధ్యారుణ శరీరుండై వ్రాలునెడ దీక్ష్ణఖడ్గమ్మున వానిశిరంబు ఖండించి మహిషాసురమర్దిని వాని శిరమెక్కి నర్తనంబుసేసెను. అత్తరి సురర్షి లంబికను నుతించి పుష్పవృష్టికురిసిరి. దేవదుందుభులు మొరసెను. అమరాధీశ్వరుం డీశ్వరిని వినుతించె. మఱియు వీడు నీచరణలాంఛితుండయ్యె. ఈరూపున సేవకుల లకు బూజ్యుం డగునట్లు వరంబుప్రసాదింపుమన వరద యయి జగన్మాత యనుగ్రహించె. ' మహిషాసురమర్దిని ' యను పేర జన రూపమ్ము నట మాతృవర్గమ్మునకో నిలిపి యెప్పటి ప్రసన్నరూపమ్ము వడసి చక్ర కత్తెలతోగూడి విహరించెను. అంతలో న మ్మహిషునికంఠమునుండి లోకభూషణంబగు నాగభూషణు దివ్యలింగం బావిర్భవించి రక్త

ధారాపరిప్లుతంబై కానిపించినం జెలికత్తెల కావింతచూపుచున్నం తలో నా మహాలింగమ్ము దేవి కగకమలమ్ము లలంకరించె. ఆమె దానిని వదలవలయునని యత్నపడియెం గాని యలవిగాదయ్యె. ఇ దె ట్లని చింతించి మునులముందు లోకజనని "శివభక్తునిం జేతులార జంపితి" నని శోకించెను. అవిచార సమారబ్ధమ్మయిన తన కృత్యంబు నకు సిగ్గుచెందెను. అ ట్లనుతాపపడి గౌతముం జేరి ధర్మమనుపేర నధర్మ మే నాచరించితి. శివభక్తిమూర్తియగు మహిషు నే నెఱుంగక సంహా రించితి. రాజాసాత్రకాంతబుద్ధులకు ధర్మసంగ్రహము వలనుపడదు. అది విష్ణుశతాకులంబయ్యు గురుప్రసాదైక సులభము. శివసంశ్రయు లనాచారదుర్మములు దుర్ధర్షులు. అందును లింగధరు లంతకంటె నున్న తులు. శివుండు వారిని బహుమానించునఁ. లింగధారులై యున్నంత కాలము త్రిపురాసుర లీశ్వరునికి లొంగరైరి. ముక్తలింగులై లొం గిరి. వీని కుత్తుకనున్న యీ లింగము నాచేయి నంటుకొనివీడదు. తీర్థ యాత్రల నాచరింతున ! అన శివరహస్యజ్ఞు డగుమని అమ్మా ! భయ పడకు. సద్యోజాతాది శివముఖమ్ము లైదింటినుండియు నిరువది యెని మిదికోట్ల యాగమములు వచ్చినవి. అవి శివభక్తసిద్ధాంతములు. శివమార్గశోభనములు. కాలము ముఖము కంకాలము శైవము పాశు పతము మహావ్రతము ననునవి. వానిలో శివమార్గప్రవృత్తులు భిన్నభిన్న ము లున్నవి. అందేదో యొకదాన శివు డారాధ్యుడు. జీవహింస నర్వథా పరిత్యాజ్యము. వానిం జయింప నెన్వారికింగాదు. శివమాన్యవగుట నీచే వీడుగూలెను. ఋషులశాపమ్ము వీనికి దగిలినది. వీడు చేసిన యవమానమున వారు వీనిం దున్ను పోతుగమ్మనిరి. వీడు క్షమింపుడని వేడుకొనగా శంకరిచేతిలో నీకు జావగునని యనుగ్రహించిరి. నీచే లోకములును సుప్రసన్నము లయినవి, కావున నీ వరుణాచలనాథుం దర్శింపుము. వీడును దద్భక్తుండగుట నాతేజమ్మున లీనుండగు. ఆశైలరాజంబు దర్శించుటయే సర్వప్రాయశ్చిత్తము. అన శైలాధి రాజతనయ యటకేగి తత్తత్తీర్థసేవనంబు నాచరించి ధన్యయై లోకముల ధన్యం బొనరించెను.

—: పార్వతి యరుణాచలేశ్వరు నర్చించుట :—

(అధ్యా. ౧౫) బ్రహ్మ యిట్లనియె. ఇట్లు గౌతముండన గిరిజ శివభక్తవత్సలమైన సంశయము వాసెను. ఆకాశవాణి "శైల కన్య ! గంగ యమున సింధువు గోదావరి సరస్వతి నర్మద కావేరి శోణనదియునను తీర్థరాజంబు లిందు సన్నిధి సేసియున్నవి. కావున నోశాంకరీ ! నీవు ఖడ్గముచే నీశిలాతలముం బగులగొట్టితివేని యం దుండి యాదివ్యతీర్థములు జాలువారును. అం దాశ్వయుజమాసమున జ్యేష్ఠానక్షత్రమం దఘమర్షణస్నానము చేయుదువేని యొక్కమాస మున నీహస్తమునుండి యాలింగము విడివడును. దాని-నిచ్చటనే ప్రతిష్ఠించి లోకానుగ్రహము చేయుదువేని నీపాపము పోవుటయే కాక యాలింగము నర్చించిన వారికి దాపత్రయోపశాంతి గల్గును. విశ్వైశ్వర్యమును సక్షత్రమునందు (ఉత్తరాషాఢ యందన్నమాట) దేవకీ సంగమమ్మునేసి (దేవకి యనునది యచటి యొక తీర్థము కానోపును) యది మొదలు పదిరోజు లుత్సవములుసేయుచు నగిషి దేవతాకమయిన నక్షత్రమందు (కృత్తిక లోనన్నమాట) అవబృథము చేయవలయును. మఱియు సాయంకాలము ప్రదోషసమయమున నాయరుణాచలమూర్తి నర్చించితివేని నాతేజోరూపమును నీకు జూపెదను. అని యిట్లు శివుడును గౌతమమహర్షియుం దెలిపిన వచ నము ననుసరించి శైలకన్యక నియమమ్ము దప్పక యాచరించి ఖడ్గముచే శిలాతలమును జీల్చినంతట నందుండి తొమ్మిదితీర్థము లాఫణమున నుదయించినవి. నుహిపాసురుకంఠమందున్న లింగమును ధ్యానించుచు నాతీర్థములం దవగాహనము చేసినంత స్ఫటికమట్లు విశదమయియున్న యాతీర్థజలము పార్వతి శరీరకాంతిచే మేచకవర్ణమయ మ్మయ్యె. ఆ దేవియందు ముప్పదిరోజులుండినంత శంభువిరహసంతప్తమగు మనసు చాంచల్య మతిశయించెను. ముఖశోభచే సరోజములను నేత్రములచే నల్లగలువలను మందస్మితముచే గుముదములను (తెల్లకలువలను) దేవి యప్పుడే సృజించె. లోకములు నిరుపద్రవంబు లయ్యె. సస్యవృక్ష కుసుమఫల భరితంబులై తరులతలు విశ్వాతిశాయి సౌందర్యముం బోషించె. మాసాంతమున నందుండి లేచి దేవీమహోత్సవము

గావించి కార్తికమాసమున గృత్తికానక్షత్రమునందు బ్రదోషమున దపస్సిద్ధంబులగు నుపచారములచే సరుణగిరిమయమయిన తరుణేందు శేఖరు దివ్యలింగము నర్చించి జగదంబిక స్తుతించెను.

విశ్వరూపా! నీకు నిశతిసేసెద నమస్కారంబ అరుణాద్రి కల్పతరున కంజలి తేజోమయాద్రిలింగాకృతి కభివాదనము దురితాపహునకు బ్రహ్మ విష్ణు స్తుతి పాత్రునకానతి వందన మ్మగ్రాహ్యావైభవునకు అగ్నియైతాశాంతుడగువానిమ్రొక్కెదసాష్టాంగమిదెసుప్రసన్ను నకును

శక్తితో గూడి తత్త్వ విస్తరము సేయు
దార! కాలానలాకృతి వయ్యునతుల
రూపలావణ్యమైన చిద్రూప మాదు
వివె జోహారులు శోణాచలేశ! నీకు.
నీరూపమ్మ్ము విచిత్రమియ్యది! శ్రుతుల్ నిన్నెంచు, బృందారకుల్
ధీరుల్ నిన్నె భజింతు, రా హరి విధుల్ దివ్యమ్ము నీవెల్లు క
న్నారక గానర, యెల్ల తేజములకీశా! నీవ బీజమ్మవౌ,
దారాధించితి ధన్యనైతి భవదీయజ్యోతి దర్శించితిన్.

అని పెక్కు విధంబుల వినుతించు చంచలనేత్ర కచంచలమ్మైన యరుణాచలజ్యోతి హిరణ్మయాకృతి నప్పుడ కాలకంధరమ్మై కను విందుసేసి యా సుందరి నకారణకరుణాసేకంబుననమందానంద నిర్భర నొనర్చి "ఈ మహిషుండు లింగార్చనముసేసి నా భక్తుం డయ్యె. మున్నొక నాస్తికుని మాటవిని వీడు నాలింగమును భక్షించి నాయెడ నవిశ్వాసియయ్యె. నాడు మొదలు నా లింగమ్మ్ము వీనికి గళగ్రాహ్యమయ్యె. క్రమముగా మని జన్మమంది వెండియు నన్న యర్చింప మొదలిడె. చిరకాల లింగధారణమ్మ్మున వీనికిపుడు నీచేతిలో జావుమూడి సిద్ధి లభించినది. లింగధారణ మపూర్వఫల దంబు. కార్తిక మాసమ్మ్మున గృత్తికయందు బ్రతివత్సరంబు మత్తో

జోదర్శనంబుసేసినవారు పరమశివపదలాభ మందుదురు." అని గిరిజ కానతిచ్చి గిరిశుం డా గి రి యం ద యంతర్ధానంబయ్యె. అంతట నంబిక స ఖు ల తో నరుణగిరిస్వామికి ప్రదక్షిణముసేయ నారంభించె. అపు డా దేవి యఖిలదిశావిజృంభమాణంబగు మేఘ శ్యా మ ల కో మ ల ం బై న యాత్మీయమేచకతనుకాంతిపూరమ్ములన భిషేకించియరుణాద్రిమయమైన లింగమ్మును మరకతమణినిభమొనరించె. స్వీయ చరణారవింద సుందరద్యుతిపూరంబులచే నవనితలం బెల్ల నభినవాంభోజదళంబుల నంతటంతటం బఱచె. ప్రవుల్లకన కాంభోజ నీలోత్పల దళోత్కరంబు నించి యయ్యరుణాద్రిం నర్చించు నదియుంబోలె నాత్మనయన కాంతులు దులకింప నాగిరి నిలువెల్ల దిలకించుచు నల్లనల్లన బరిక్రమించె. ఇంద్రాది దిక్పాలకాంగ్రనలు గంధమాదనగిరివాసులగు మాతృగణంబులు కైవారములుసేయ ఛత్రచామరభృంగారుతాలవృంతకలాచికలం బూని సురమునికన్యకా శతమ్ము ముందువెనుక నిరువంకల గొలిచి నడువ నద్రికన్య స్వయం ప్రభంబగు నరుణాద్రికిం బ్రదక్షిణమాచరించె. శివ సాయజ్యమాకాం క్షించుచు వివాహాగ్నికింబోలె నాగిరిం బదముపదము ప్రపత్తితో వలగొనుచున్నతఱి శంభునిచే బంపబడి లినింపనాయకు లాదేవికిం బరివారమైరి. ధాతతో సరస్వతియు విష్ణునితో రమయు దిక్పాలురతో దిక్పాలకాంగనలు తనను వెంబడింపగా శైలబాలిక వరదానముచే నింద్రుని నిరోధించుచున్నదియుంబోలె నద్రినాథునికి జలువల విరి యించుచున్నదివలె రసమూర్తియైన అష్టమూర్తితో నవినాభావ మంది పురానుభావంబుల స్మృతిందెచ్చునదిబోలె చుష్కరమైన తీర్థోకనివాసము సులభమ్మని సురమానవుల కుపదేశించు నదియుం బోలె మున్ను హిమగిరి నాటపాటగా నభ్యసించిన తపమ్ము నధిగ మించి శివ విరహాగ్నిం దపించు తనకును నాత్మవిరహాగ్నిం దపిం చు శివునకును శైతోప్యచారంబును జేయు నదియుంబోలె నాతీర్థమున జలాధివాసమ్ముసేసి యాగిరి శిలాతలంబు నధిష్ఠించి తపమాచరించి సకలలోకానుశిక్షణము గావించెం. మఱియు మహిషాసుర కంఠక్త థారలను క్షాళించుటకో యన నాలింగమ్మునకు దీర్థాభిషేకంబు

గావించె. అపీతకుచనాథుడగు శోణాద్రీశ్వరునకు దుష్టికలుగ నరు
ణాచలపురమ్ము నిర్మింపజేసె. (అదియ యిప్పుడు తిరవణ్ణామలై యని
వ్యవహరింపబడుచున్నది) అప్పురమ్ము సకలశోభనవస్తు శోభానిల
యమ్మ యయ్యె. మృదంగమర్దలఝల్లరీపటహదుంధుభినాదపరిపాటి
తమ్మును జలతరంగకీచకకాహలనిస్వనమ్మునై వీణావేణుముఖ
సకలసంగీత పరికర పరివాదిత మధురస్వర మూర్ఛనా సమూర్జిత
బ్రహ్మానందరసవివశ రసికలోకమ్మునైన యన్నగరంబున నారద
తుంబురు ప్రముఖగాయన గీతికాస్తుత్యమ్మును రంభాపరిముఖ
దివ్యసుందరీసందోహసంధానితవివిధరీతికానృత్యమ్మునుగాగ వ్యోమ
గంగాజలోత్సంగ శీతలంబుగ మలయసమీరకిశోరమ్ము సకలకుసుమా
మోదవాసితాఖిల దిఙ్ముఖంబుగ వీవ లజ్జావనత యగు గిరికన్య
సంకతలంబున నునిచికొని యన్నగరఘంటాపథమ్మున వృషభధ్వ
జుండు రథారూఢుండై యూరేగె, మఱియు సురరాజ సమర్పిత
పటీరముఖ పరిమళంబులను హిమగిరి కాన్కలంపిన సకలసన్మంగళ
ద్రవ్యంబులను గటాక్షంబుల నంగీకరించె. పరమశీతల పటీరరస
సమనులిప్తంబులు నపీతకుచాకుచకుట్మలావరణ పరిరంభణ చంచ
లంబులు నగు కరమ్ములు సాచి కఠినతుంగఘన స్తనకోరకస్థగిత
మంగళగంధసుమనోరమయగు నా గిరిసుత గంతమ్ముంజుట్టి తనకు
దాదగ్గరకు జేర్చి బిగి కౌగిటికి దార్చి సదాశివుండు చిరవిరహతాప
మశేషమ్ము నిశ్శేష మొనరించె. నిజవియోగతాపమ్మున కృశించి
మించురుచినించు మించుబోణిం గారవించి వరము కోరుమని
లాలించిన గోరిక లీకికలెత్త నగాత్మజ భువనత్రయ రక్షణంబునకు
ననువుగ ననుగ్రహ విగ్రహమ్మగు శోణాద్రిపతికి ప్రణమిల్లి యిట్లని
వరమర్థించె.

—: గౌరి యరుణాచలేశ్వరుని వరములు కోరుట :—

(అధ్యా. ౧౩) అంబిక తొలుత శంభునితో దనకు నిరంత రావినాభావంబు వరమ్ముగ నర్థించె. ఇప్పుడు నా కనులకు గర్వూర వూఁపంబైన నీ లోకమంగళాకారమ్ము నన్నెన్నడుం గాని యెడ బాయకుండుగాక! సాపరాధనయ్యు నన్ను నీవెన్నండు నెడబాయ కుందువుగాక! పాములు గరళము బ్రహ్మకపాలము భస్మముందాల్చి దివ్యమోహమ్ముగు నీయందమ్ము సర్వులకు సర్వదా దర్శనీయమ్ముగు గాక! జడుపు గొలుపు నీదుడుకు వేసమ్ముల జాలింపుము. దివ్య మాల్యాంగరాగమ్ములూని కసుమసుకుమారమూర్తివయి నాప్రేమాల నటింపుము. గణపరివారము నరులై నిన్ను సేవింతురుగాక! దేవ గంధర్వ కిన్నర కింపురుషాదులు నీ సేవ లొనరింతురుగాక! మన సంగమము సకల జగన్మంగళ మ్ముగుంగాక! తెలిసియొ తెలియకయొ నీభక్తులొనరించు నపరాధ సహస్రములన్ బ్రసాదగుణభాసురుండ వగు నీవు క్షమింతువుగాక! అని దేవి ప్రార్థించిన దేవదేవుండు వల్లెయని వెండియు నిట్లనియె. పులకుండను ఘోరదైత్యుండు మృగరూపియై (లేడియై) నన్నుం గూర్చి మున్ను దపమ్ము సేసి సౌగంధ్యము వరమ్ముగా బడసె. అట్లు వడసి తన పరిళమ్ముల నఖిల సురాంగలను మోహపరవశల నొసర్చి సకల జగమ్ము నధర్మవర్తనమ్మున బాధించె. అంతట దేవతలు వోయి ఘోష వెట్టగ వారిం దానరావించి యుగ్రుండు "లోకక్షేమంబునకై నీవీయాసుర దేహంబు వదలిపెట్టుము" అని శాసించెను. పులకుండును "దేవదేవా! నీ యానతిచే నీ తను వుం బాసెదనని నమస్కరించి "శరీరంబునందు జనించిన విశ్వమోహా నమ్ముగు నీదివ్యసౌరభమ్మును నీ వాదరముతో సదా ధరింపవలయు. పులకునిచెమట చేబుట్టిన గంధ మిది యని వీనికి ప్రఖ్యాతి రావలయు. ఇది శృంగారరసవర్ధనం బయ్యెడుగాక! ఇదిగో నీకుం బ్రియుండనై కాంతి సౌభాగ్యరూపలావణ్యదాయకుండనై నా దేహ మిమ్ముడ విడుచు చున్నాడ. దివ్యసౌరభలుబ్ధురాలగు దేవికి నేను మిగుల బహుమాన పాత్రుండను. కాన నాతపోలబ్ధంబగు పరిమళంబులు మదంశసంభవము

లగు నితర సువాసనులును గందపుపూతలుగా నీయందు లీనము లగు గాక !" అన నేను నట్లు యగుంగాక యంటిని. అంతటవాడు శరీరము వాసె. వానిమేన నుదయించిన దివ్యసౌరభమ్ము శృంగారశతవర్ధ నమ్ముగుదానిని వానిమోది ప్రేమంజేసి నే నెల్లప్పుడు ధరింతును. దేవేశ్వరి ! నీమేను తపస్తప్తమై చిక్కినది. నేను విరాళిం దపించి కృశించితిని ఈవ్యథ నీవ వారింపలయు నని పలురీతుల పులకుని స్నేహమ్ముం బ్రశంసించి ప్రేమనిలయ యగు హిమాలయతనయం దనంత సుగంధపూరమ్మున బూసెను. మఱియు నాకమనీయాకృతిం గని యామె కరతలమ్ము జూచి యిది యేమని ప్రశ్నించెను. మున్నే వేళ దన కరమ్మునందు దివ్యకుసుమమ్ము గని దానిరాకకు గార ణమ్మిట్లు తెలిపె. నేను నీయానతిం జేసి కైలాసగిరిడుండి కనకతోరణం బగు కాంచీపురమ్మున కేగితిని. అం దమ్లాన గురుసౌరభంబగు నీయనుత్తమకహ్లారమును (ఎట్టి దా మర పు వ్వు) మానససరోవర సంభవంబైన దానిని బడిపి మహాదేవు ని న్నారాధించితిని. అక్కయ్య ముగ నవిశ్రాంతమ్ముగా నీపువ్వు శివార్చనమం దుపయోగింపబడినది. దీనికాంతియు నవిచ్ఛిన్నము. ఇది కామధేనువునేతిలో దడిసినది. ఇది సార్వభౌములచే గోరదగినది. రక్షణీయమ్మును. లోకరక్షణకీ ధర్మరూపమయిన యీకుసుమము ధరింపదగినది. సర్వాభీప్సిత సిద్ధికి మతీప్సితి సమృద్ధికిని నేన ముప్పదిరెండు శివధర్మములను లోకమున స్థాపించితిని. సర్వాలంకారసంయుతంబును సర్వభోగ కృతమహోత్స వమ్మును నగు నారూపమిది కన్యామాసమున నెల్లరు దర్శింప వలయును. అను దేవివచనమ్ముల నరుణాచలస్వామి యాలించి యిట్లనే యగునని వరమొసగె. వరదయగు గౌరితో సదాసదాశివుడు సదా బోగియై యిందున్నాడు. అరుణాద్రియై యున్న యీశాంభవమ్మైన రూపమును దర్శించువాడు మొక్కువారు కృతార్థులు కాగలరు.

ఈ "అరుణాచల మాహాత్మ్యమును" విన్నవారు సర్వసంపద లతో దులతూగుదురు. ఈమూర్తి దర్శించి శ్రీమంతులై శివాకృతులై సుందరాకృతులై బలయుతులై దూర్తీకృతదురితులై సర్వతీర్థక్షేత్ర

యజ్ఞదాన తపఃఫల ప్రభూతులై సదాశివ ప్రసాదమునందెదరు. ఈ రీతిగా కైలాసశిఖరంబునుండి శివాజ్ఞనేతెంచి శివసుందరి శోణాచల దర్శనమ్మున శాపమోక్షమ్మువడసె. ఈ తేజోలింగ మ్మిందె దర్శన మ్మిచ్చుటచే నీకర్మభూమి సర్వాధికమైనది. అరుణాచల తేజోనిర్ధూత కల్మషులగు భక్తులు సుఖయుక్తులయ్యెదరు. అరుణాచల దర్శన మొక సారియేని తపోయోగదానాదులకంటె నున్నతఫలదము. వేదాదులు గిరిరూపములయి యీదేవుని జుట్టువారుకొని స్తుతించున్నవి. ఇంద్రా దులు కల్పతరులు ప్రచ్ఛన్నమూర్తులయి యిమ్మూర్తిం గొలుచు చున్నని. ఈ యరుణాద్రిలింగపూజనము కలిదోషములను నాధివ్యా థులను హరించును. ఇది శంభుపదాశ్రయంబైన చరితమ్మెల్ల ననేక కల్పపుణ్యసుదురాసదంబైనదానిని నీకు దెల్పితిని. అన జతుర్ముఖ ముఖనిస్సృతమైన్మన యరుణగిరి కథామృత మహానదం దేలి శ్రుతి పుటమ్ములగ్రోలి సనకముని సర్వతపఃఫల సిద్ధినందెను.

—; అరుణాచల మాహాత్మ్యము :—

ఉత్తరార్ధము.

వ్యాసభగవాను లిట్లనిరి. నైమిశారణ్యవాసు లగు మునులు సరోత్తమ శివస్థానముం గూర్చి తెలుపుమన సూతుం డిట్లనియె. మున్ను మార్కండేయుడు నందీశ్వరునివలన వినిన దివ్యకథలను మీకే నెఱింగించెద. మార్కండేయుం డిట్లనియె. నందీశ్వరా ! నీవు వర్ణించిన మధ్యమేశ్వరమాహాత్మ్యము భక్తిశ్రద్ధార్ద్రమైన మనసుతో నవధరించితి. సర్వాగమపురాణము లందలి యంతరర్థబహిరర్థములు నీకు దెలియనివిలేవు. దయానిధివని నిన్నడిగెద నింకను మఱికొంత పలుకుము. స్వర్గాపవర్గములను బడయుటకు భూమియే సరోత్తమము. సర్వకర్మములను దత్తత్ఫలనిరతు లాచరించుట కదియ తగినచోటు. ఐహికము (భూలోకసుఖము) ఆ ముష్మికము (స్వర్గలోకసుఖము) కైవల్యము (మోక్షసుఖము) నని సుఖము త్రివిధమని తామే మున్నానతిచ్చిరి. మొదటి రెండుసుఖములును బుణ్యక్షయముతో క్షీణిం

చును. మూడవసుఖము క్షీణించునదిగాదు. కర్మత్యాగముచేతనే యాసుఖము సిద్ధించును. (నైష్కర్మ్యమువలన కైవల్యసిద్ధి గలుగు నని తాత్పర్యము) అట్టి మోక్షరూపమైనసిద్ధి కేవల జ్ఞానగోచరము. (జ్ఞానాదేవతుకైవల్యమ్ = జ్ఞానముచేతనే కైవల్యము గల్గును అను సిద్ధాంతమునే యిట చెప్పినారు) దేహధారుల కందరికి నా శుద్ధజ్ఞాన మందునదికాదు. అట్టి జ్ఞానము శాస్త్రాదిపఠనముసేయక శివపూజన మాత్రముచే నెల్ల శరీరులకు నీక్షేత్రమందు లభించును. జ్ఞానయోగ కర్మయోగములందుశైవాగమములందును అందరిజీవులకును బుద్ధిప్రవ ర్తింపదు. ఏస్థానముయొక్క మాహాత్మ్యముచే శరీరులకు స్వల్పనియమము లచేగూడ శుద్ధజ్ఞానము లభించునో యదినాకు దెల్పుము. భస్మము రుద్రాక్షలు దాల్చుటచే యథోచితముగ నీశ్వరస్మరణము సేయుటచే మేదకులు గూడ శ్రేయస్సులను బడయగల స్థానముం దెలుపుము. ఎచ్చటకు దలవని తలంపుగా నేగినను దేహులకు నిర్విఘ్నశ్రేయఃప్రాప్తియగునో యాస్థానమును నాకనుగ్రహింపుము. వర్ణసంకర జాతులకు పశుపక్ష్యాది యోనులకు స్థావరములకును గూడ శ్రేయఃప్రదంబగు నాక్షేత్రముం జెప్పుము. అని యిట్లు పలికి మృకండు నందనుడు మహాత్ములగు తక్కిన మునీంద్రులతో నఖిలాగమసాగరు డగు శిలాదతనయుని చరణసరోజయుగమున వ్రాలెను.

—: వివిధ శివతీర్థ క్షేత్రములు :—

(అధ్యా. 3) నందికేశ్వరుండు మార్కండేయ మునీశ్వరున కిట్లనియె. మాహేశ్వర శిరోమణి! చరాచర భూతజాలమ్ము సుఖ మున కీశ్వర కల్పితంబగు స్థానమున్నది. ఘటీయంత్రమట్లు స్వల్ప కర్మములచే స్వల్పజ్ఞానములచే బునఃపునర్జనన మరణము లావృత్తము లగుచుండును. విశుద్ధజ్ఞానముచే గాక దేహి గర్భవాసమునుండి విరామముం బడయు టెట్లు? ప్రసంగోచితముగ నేను బెక్కు ప్రదేశ ములం జెప్పితిని. ఋషిభేదాదికమును వాక్రుచ్చితి. వానియం దీశ్వ రు నునికియుం బలికితి. ఆ యా పుణ్యస్థానము లా యా నదీతీరములం దున్నవి. అవి గంగ సరస్వతి కాళింది శోణ నర్మద గోదావరి గోమతి

హైమవతి కృష్ణవేణి తుంగభద్ర ఉపవేణి శక్తి కావేరి భోగవతి తామ్రపర్ణి మురల ఇరావతి యాతుకాంక్షి కన్య కుమారి తమస వరుణ మందాకిని శిప్ర సరయువు విపాశ శతద్రుతి చర్మణ్వతి భీమ రథి బిందుసరము పంపాసరస్సు భైరవి కౌశికి మాలిని గంధవతి మానస సరస్సు అచ్ఛోదము ఇంద్రద్యుమ్నసరస్సు మణికర్ణిక వరద తాపి పాతాళగంగ శరావతి లోహితి కాలిమ వితస్త చంద్రభాగ సురలోపపయోష్ణి మధుమతి పినాకినియు. (శివ నదీనదములు) పంచ క్రోశాత్మకమై పావనమైన కాశీక్షేత్రము చెప్పనే చెప్పితిని. అవి ముక్తనామకుండై విశ్వేశ్వరుం డచట విశాలాక్షిచే నర్చింప బడుచున్నాడు. కపాలమోచనతీర్థ మెందున్నదో కాలభైరవుడెట నున్నాడో మృతులెందు రుద్రులగుదురో యది కాశీక్షేత్రమని యెఱుం గుము. సర్వసిద్ధిప్రదంబులగు గయ ప్రయాగయు నీకు దెలిపితిని. అచట బిండప్రదానముచే బితరులు తృప్తులయ్యెదరు. ఎందు మహిష రూపుడగు దేవుండును దేవిచే సంహరింపబడె నది సర్వశ్రేయస్కర మగు కేదారము ఎందు నరనారాయణార్చితుండై దేవీసమేతముగ త్ర్యంబకేశ్వరుండున్నాడో యది బదరికాశ్రమక్షేత్రము. సర్వసిద్ధి కరము. ఎచట దేవదేవుండనుపేర మహేశ్వరుండును సారంగ ధారిణి యను దేవియు నుందురో యాయై మిషక్షేత్రము నీకు విన బడలేదా? అమరేశ్వరస్థానము సర్వార్థసాధకము. అచట ఓంకారే శ్వరుడు చండికయను దేవియు గలరు. రుద్రోగంధియను నీశ్వరుడును పురుహూత యను నీశ్వరియుగల మహాక్షేత్రము పుష్కరము. ఆషాఢియను పావనస్థానంబు గల దచటి హరుండు ఆషాఢేశ్వరుడు. పరమేశ్వరి రతీశ. దండి ముండియను క్షేత్రమున ముండియను శివుం డును దండిక యను నీశ్వరియుం గలరు. లాకులమ్మను స్థానమున లాకులీశుడు హరుడు, 'అనంగ' సర్వమంగళయునై యున్నారు. భారభూతి యనుచోట 'భారుడు' శంకరుడు భూతి శ్రీంకరియును. అరాలకేశ్వరమున సూక్ష్మండనుపేర నీశ్వరుండును సూక్ష్మయను పేర పార్వతియు గలరు. గయ యనునది మహాక్షేత్రము. అందు ప్రపి

తావహుడు శివుడు మంగళ యను పేర గౌరియుం గలరు. కురుక్షేత్ర మున స్థాణువు శంకరుండును స్థాణుప్రియ దేవియును. కనఖలమున ఉగ్రుడు దేవుడు ఉగ్ర దేవియును. తాళకమను క్షేత్రము గల దచట స్వాయంభువి దేవియు స్వయంభువు పరమేశ్వరుండును. అట్టి హాసము మహాక్షేత్రము. అందు సూర్యుం డాశివు నర్చించి పూర్ణ మనోరథుండయ్యె. కృత్తివాసమను క్షేత్రము కైలాసముకంటె ఘన మైనది. భ్రమరాంబిక దేవతయు, మల్లికార్జునుండు దేవుండునై యున్న శ్రీశైలము బ్రహ్మచే సృష్టికార్యార్థము పూజింపబడినది. సువర్ణముఖరీతీరమున కాలహస్తీశ్వరుడు దేవుడు భృంగముఖరాలక యంబికయునై యున్నారు. ఆస్వామి వ్యాసభగవానులచే నర్చి తుండు. కాంచియం దేకామ్రేశ్వరుడు దేవుడు భవాని కామాక్షి. ఆదేవి తపస్సుచేయుచు గౌగలింపగా నామె మురుగుచే నంకితుండై యున్నాడు. తిల్లియను కాననము నడుమ వ్యాఘ్రపురమ్ము గలదు. అందు నృత్యమొనర్చు స్వామిని పతంజలి యుపాసించెను. శ్వేతా రణ్యముం గూర్చి నున్న నేను జెప్పితిని. ఐరావతమను నింద్రగజ మాదేవు నారాధించి విరిగిపోయిన దంతమను మఱల బడసెను. సేతుబంధమున రాముడు రామనాథుడనుపేర నీశ్వరుం బ్రతిష్ఠిం చెను. గతప్రతి యను క్షేత్రముగల దందు వృషభధ్వజుండు జంబూ తరు మూలమున జగద్రక్షార్థియై యున్నాడు. మణిముక్తానది నంటి వృద్ధాచలుండను దేవుండు గలడు. శ్రీమంతమ్మగు మధ్యార్జున మనుత్తమము గలదు. అందు గౌరీసహచరుండు హరుడున్నాడు. సోమనాథుడు గలది సోమతీర్థము. అందు దేహము వాసినవారికి భవబంధములు లేవు. సిద్ధవటము వింటివికదా! అందుగల జ్యోతిర్లింగ మును సిద్ధులు సేంతురు. కమలాలయము అను క్షేత్రమున వాల్మీకీశ్వరుండు గలడు. ఆదేవు నారాధించి లక్ష్మీదేవి హరిని బడసెను. కంకాద్రియను దాని వింటివె. అందు బ్రహ్మయు విష్ణుండును మోక్షమునకై యా స్వామి నారాధింతురు. శ్రీమంతమగు ద్రోణపురము గలదు. అందు గలియుగావ

సానమున సముద్ర మప్పాంగగా నందలి యోడయందు బార్వతీపతి యధిష్ఠించును. ఇంద్రజిత్తు శివప్రతిష్ఠచేసిన బ్రహ్మపురమును అందు ఆర్యపుష్కరిణీతీర్థమును బ్రసిద్ధములు. శ్రీకోటికమను క్షేత్రమున నిందుశేఖరుడు పాపకోటులను హరించును. గోకర్ణము పరశురామార్చితము. త్రిపురాంతకము, త్రియంబకక్షేత్రము, నరకనివారకములు కాలాంజనక్షేత్రము భక్తుల సంసారజ్వరవారకము. ప్రియాలవణమను క్షేత్రము గలదు. అం దంబికాపతి యుపమన్యువు క్షీరమును గోరగా బాలసముద్రము నవతరింపజేసెను. ఖండేందుశేఖరున కావాసమగు ప్రభాసక్షేత్రము వినియుందువు. బలరామకృష్ణపూజితుండై యందు స్వామి యక్షయఫల మొసంగును. దక్షుండు మున్నపరాధియై శివు నర్చించినక్షేత్రము వేదారణ్యము. విషమవయనున కావాసము. హేమకూటము పునర్జన్మ భయము వారించును. వేణువనము పాపాపహము. అందు ముక్తామణి యనుపేర వంశలతాగర్భమునుండి పార్వతి యవతరించినది. అంధకారియావాసము జాలంధరము. జలం ధరు డక్కడ శశిధరుగొలిచి గణనాయకుండయ్యె. జ్వాలాముఖియను దేవి కాలరుద్రు నర్చించినచోటు జ్వాలాముఖము. భద్రవటము హేరంబుండు సంపదలకై త్ర్యంబకుని సేవించినక్షేత్రము. న్యగ్రోధారణ్యము అనునది యుగ్రునిస్థానము. అందు కాళితో నుచ్చండతాండవు డను రాక్షసుని రుద్రు డెదిరించెను. ఆంజనేయుడు మృత్యుంజయు నారాధించినచోటు గంధమాదనము. పాణిని వ్యాకరణసూత్రప్రక్రియను బడసినస్థానము గోపర్వతము. ప్రాచేతసుడు (వాల్మీకి) కవిముఖ్యుడైన భూమి వీరకోష్ఠము. బ్రహ్మాది దేవతలచే నధ్వర యనము చేయింపబడినది మహాతీర్థము. వజ్రాయుధము నింద్రుడు సంపాదించిన క్షేత్రము మయూరపురము (మాయవరమని నేటి ప్రసిద్ధి) శ్రీసుందరము వేగవతీతటమున గలదు. కలియందు గూడ దేవదేవుం డందు బ్రకాశించుచున్నాడు. కుంభకోణము శంభుక్షేత్రము. గంగకూడ తనపాపము వాపుకొన నందు శంభు నారాధించును. గోదావరీ తీరమునంటి త్ర్యంబకము గలదు. తారకాసుర

సంహారముచేసిన శక్తియను యాయుధమును గుహుడు పొందిన స్థానము. వ్యాఘ్రపురమను పేర శ్రీపాటలమను క్షేత్రముగలదు. అందు త్రిశంకుండు చండాలజాతినుండి శుద్ధుడగుటకు గంగాధరు నర్చించెను. కదంబపురి నీకొఱకు శూలముచే యముని మృత్యుంజయుండు శాసించెను. పడికంఠు డనువానికి సాన్నిధ్యమనుగ్రహించిన శివక్షేత్రము అవినాశము. రక్తకాననము మిత్రా పరుణులకు రుద్రుండు వరప్రదుండైనచోటు. బలి స్వస్థానప్రాప్తికి శివు నారాధించిన చోటు హాటకేశ్వరము. అది పాతాళమునం దున్నది. శంభుని కెంతయు ప్రియమైన స్థానము కైలాసము. అందు యక్షేశ్వరుండు విషమాక్షుని నిత్యసేవకుండై సేవించును. అఖండానుగ్రహసంపాదకములయిన ఖండపరశు క్షేత్రమండలము నీకిది యెల్లవివరించితి. అని శిలాదనందనుండగు నంది భక్తిప్రణతుండగు మృకండునందనునకు వినిపించి కరుణారసార్ద్రుండై యాతని శిరమ్మును గరమ్మున స్పృశించెను.

(అధ్యా. 3) మార్కండేయుండు నందీశ్వరుని కిట్లనియె. త్వదేకప్రవణుండ నయిన నన్నేల వంచించెదరు. నావంటి శిష్యుండు మీకింకొరుండ గలడే! ఇందులకు నాపయి మీరు వెల్లివిరియించిన కృపయే సాక్షి. తా మిహుడానతిచ్చిన క్షేత్రములందు ఫలములు వేఱు వేఱుగా నుండును. సర్వఫలప్రాప్తియగు స్థానమొక్కటియ దయతో నాకెఱుంగజెప్పవే. స్థావరజంగమాత్మకములయి భూతములకు స్మరణమాత్రమున ముక్తిగలుగు స్థాన మది తెలుపవేడెద. ఇందుకొఱకు నే నొక్కడన కాదు నిన్నెందఱు మహానుభావులు మహర్షులు పుణ్యస్మరణీయులు నీసన్నిధిని బరివేష్టించియున్నారో తిలకింపుము. వాని పుణ్యానానుములను గీర్తించెద నాలింపుము. అగస్త్య దధీచి నక్రతు భృగులు అత్రిజాబాలి జైమిని ధౌమ్య జమదగ్ని ఉపయాజ యాజ భరత అర్వరీవంతులు పిప్పలాద కణ్వకుముదులు. ఉపమన్యు కుముదాక్ష కుత్స వత్స వరతంతు విభాండక వ్యాస కణ్వ విష కండు మాండవ్య మతంగ కుక్షి మాండకర్ణి చండకౌశిక శాండిల్య శాకటా

యన కౌశిక శాతాతప మధుచ్ఛంద గర్గ సౌభరి రోమశ ఆపస్తంబ పృథుస్తంబ భార్గవ ఉదంక వర్షత భారద్వాజ దాల్భ్య దాంత శ్వేత కేతు కౌండిన్య పుండరీక వైభ్య తృణబిందు వాల్మీకి నారద వహ్ని దృఢమన్యు బోధాయన సుబోధ హారీత మృకండులులు అతి తీక్షుండగు దుర్వాసుడు జాలపాద శక్తి కాంక్ష్వార్య నదంత దేవదత్త న్యంకు సుశ్రుతులు అగ్నివేశ్య గాలవ మరుత్వంతులు, లోకాక్షి విశ్వావసులు సైంధవ సుమంతు శింశుపాయన మౌద్గల్య పథ్య చ్యావన మాతుర ఋష్యశృంగుట ఏకపాద క్రౌంచ దృఢగోముఖ దేవలులు, అంగిరస్సు వామదేవుడు, జైర్వ పతంజలి కపింజల సవత్సమార సనకసనందన సనాతన హిరణ్యనాభ సత్యాఢ్య వాతాశన సుహోత్ర మైత్రేయ పుష్పజిత్తులు సత్యతపశ్శాలురు. ఐష శైశిర నిదాఘులు ఉతథ్య సంవర్త శౌలాక్షయని పరాశరులు. వైశంపాయన కాశల్య శారద్వత కపిధ్వజ కుశస్వులు. ఆర్చిక కైవల్య యాజ్ఞవల్క్యులు. ఆశ్వలాయన కృష్ణాతప ఉత్తమ అనంతక అరుణ అమలకపియ చరక పవిత్ర కపిల కణాశి నరనారాయణులుమఱి యెందఱో దివ్యర్షులు మహర్షులు నా ప్రశ్నమునకు దానుగ్రహించు ప్రత్యుత్తర మవధరించు గుతూహలముతో ప్రతీక్షించుచున్నారు. మాహేశ్వరాగ్రగణ్యుండవు సమస్తాగమపారగుడవు సర్వలోకవ్యాపకుండవునైన నీవు మమ్మనుశాసింపుము. ఇంతకు మున్ను నేము నీవలన దివ్యాగమపురాణాదుల ననుశిక్షింపబడినారము. పరమేశ్వరుడును కార్త్యాయనియు భగవంతుడగు స్కందుడు నీవును దర్శింపదగినవారు. నీయెడలభక్తి మాకును మాయందు దయ నీకును గలదేని యీ రహస్యమును వెలువరించి యనుగ్రహము సూపవలయు. అనగనంది కేశ్వరుండు సవినయుండును దరహాసముఖుండును సమున్నతతరుండును నింతమున్ను స్వభక్తివిశేషపరితోషితశివాప్తశరీరసిద్ధియునగు నమ్మహర్షియు మహర్షి కిట్లనియె.

(అధ్యా. ర) మునీ! నీమనసు బరీక్షింప నిట్లంటిని. నీకు ధైర్యము మఱియెవ్వరికి దెల్విద. నీవంటి శివధర్మపరాయణుండు మఱి

యొకండు లోకమున గలడే? మున్నల్పాయుష్కుండవయ్యు శివ భక్తిచే గాదె యిట్లుని త్యాయుర్దాయుండ వయితివి. నిజశాసనానువర్తి యగు యముని జరణాంగుష్ఠపీడితునొనర్చి పురశాసను డనుశాసించె నన్న నీ యెడలగాక యెందేని నది చేసెనే? నీవే శాంకరధర్మము లను సరహస్యమ్ముగ నెఱుంగుదువు. ప్రళయావధియందు నీవుందువు. నీవలె నన్నిట్లు ప్రశూషించిన వారెవరు? నీయందట్లు మఱియెందు నాకు భీతిగలదు? ధర్మశాసనమున సుగుప్తమ్మైన క్షేత్రమొక్కటి నీకుపదేశింతు. భక్తికైవల్యకాంక్షులగు వారద్దాని నవధరింపవలయును. ఆదరమున ననువర్తించు శిష్యు నెవ్వడుపదేశసంతుష్టుంజేయ డాత డేమిగురువు? రహస్యమైన యీశ్వరతత్త్వము నెఱింగింతు సమాహిత మనస్కుండవు గమ్ము. విశ్వాసము పూనుము. స్మరాంతకు స్మరింపుము. శాంకరిం ధ్యానించి నమస్కరింపుము. ఓంకారము నుపాంశువుగా నుచ్చరింపుము. భారతదక్షిణదిగ్భాగమున ద్రావిడదేశమున నరుణాచలమనుపేరిట తరుణేందుశేఖరుని క్షేత్ర) మున్నది. మూడుయోజనముల విశాలమైన యాభూమి శివయోగ ములుపాసింపదగినది. అది శివునికి హృదయంగమమ్ము భూమికి హృద యమ్మ్ నయినది. శంభుండు స్వయమ్ముగ నచట బర్వతాకారము దాల్చెను. అది సకలసుసిద్ధమునినివాసము. ద్రేవత లపర్యత్నలబ్ధ ముక్తులగు నచటిజీవులను గని ముచ్చటవడుచుందురు. అచటి వృక్షములకు కల్పవృక్షము లీడుగావు. ఆ క్షేత్రమున గృష్ణపక్ష రాత్రులందు మెఱయు మిణుగురు పుర్వులుకూడ యూస్వామి కారతి యిచ్చు పుణ్యులందెడు దివ్యపదము వడయును. శోణానదీతీరతరు వులు నిరంతరకృతాశ్లేషమ్ములయిసౌభాగ్యగర్వమ్ముచే నపర్ణం గూడ ధిక్కరించును. అరుణగిరి సముత్తుంగశృంగసంతతినంది తారకలు సామ్యంబున జందునిచే బహుమానింపబడును. ఆగిరి సానువుల ఒరిం చు మృగములు శంకరుకర మ్మలంకరించిన మృగమ్మును నథఃకరించును. అరుణాచలనాథు పాదాంతికచరులగు శబరులు నికుంభ కుంభప్రముఖ గణనాయకులసామ్య మ్మాయత్నమున బడయుదురు.

వేయేల? శివగిరిసమారూఢమ్మగు తరులతలు పశుపక్షులు బోయలుగూడ గణేశ్వర కుమారస్వాములంగని యసూయ బడుదురు. అయ్యద్రిం గళేబరములు వాసిన సింహవ్యాఘ్ర ద్విపాదులు గూడ శోణాద్రిశంభునిచే సాలోక్యసిద్ధిప్రదానమున సత్కరింపబడుచుండును. ఈగిరికి దూర్పున గల భాస్కరాద్రి నిందుండును దక్షిణమున నమరాచలమ్మున యముండును బడమట దండాద్రిపై వరుణుండును నుత్తరదిశ దిక్పాలాద్రియందు గుబేరుడును నధిష్ఠించి శోణాద్రినాథు సేవింతురు. ఈగిరియందు వసించినకతననే మేనాహిమాలయులు హరుని చుట్టరికము దమతో సరితూగెనని యానందింతురు. తరుపల్లవారుణమైన్మగల యీపర్వతరాజు తనంత స్థావరుండయ్యు జటాధరుండై యరుదెంచిన జంగమ శివుండట్లు రాజిల్లుచుండును. జ్యోతిష్మంతములగు నుదకములు శృంగముల నెలకొన నిషధాస్వాముల జంద్రసూర్యులు వర్తింపనీదాత్రీధరము తన తిర్యక్షేత్రత్వమునువ్యక్తము చేయుచున్నది. శిఖరములక్రిందుభాగమున నీలమేఘమ్ముల్ లోలయ కాలకంధరుళ్లో యీభూధరము రాణించుచున్నది. సహస్రశీర్షుండు సహస్రపాదుండునై పర్వతేశ్వరుండు కేవలశ్రుతిచేతనేకాక ప్రత్యక్ష విరాట్పురుషుండయి గోచరించుచున్నాడు. అమరసరిత్ప్రవాహముచే మున్నకాదు ఈ యరుణగిరిరూపమున గిరిశుండు నేడును శిఖరాలీననదీనదుండయి యున్నాడు. ఈ కొండ శరన్మేఘములు చర్మియల నావరింప నారూఢ వృష వాహనుండగు దేవేశు విడంబించుచున్నాడు. శృంగాగ్రలగ్న చిత్రవర్ణమ్ములగు మేఘమ్ములు కలనాడగుట నీలలోహితుండును, స్థావరమ్మగుట స్థాణువును కాఱడవులచే భీముండు సుదుర్గముడగుట నుగ్రుండును నన నీశైలరాజు శివసనామముడగుచున్నాడు. ఇచట క్షుద్రసర్పమ్ములు కూడ నాగాభరణమ్ముల నతిశయించుచున్నవి. ఈ గిరి యష్టకోణముల నఖిలవిభూతిసుందరమై తన యష్టమూర్తిత్వమును నిరూపించుకొనుచున్నది. అరుణానది శక్తినది యను రెండు నదులు ఇడాపింగళ నాడు లట్లుండ నానడుమ శివశృంగమునుండి జాలువారుచు కమలానది సుషుమ్నవలె నలరారుచున్నది. బ్రహ్మయు విష్ణుండును క్రోడమ్మును హంసయునై యేగి

క్రిందుమీదులరయం జాలక వినయమితులై ప్రార్థింప శంభుండిందు సాన్నిధ్యంబుసేసె. అట్టి యరుణాచలనాథు నానందభరితుండై యోగీంద్రుండగు గౌతముడు ప్రపన్నుండై వేయేండ్లు సేవించి సదాశివసాక్షాత్కారమందెను. ప్రాలేయశైలకన్య తపముసేసి వామార్ధ శరీరిణియై యిచట ప్రవాలాద్రీశ్వరుని బ్రతిష్ఠించె. ఆలింగము భోగప్రదము. కైవల్యప్రదంబును. గౌరీనిదేశముచే మహిషాసురు మర్దించిన దుర్గ సాక్షాత్కరించి మంత్రసిద్ధిం గూర్చును. ఆ గౌర్యాశ్రమమున ఖడ్గతీర్థమ్ము పంచమహాపాతకనాశకము. దుర్గార్చితంబగు పాప నాశనమను. లింగమ్ము నట్టిద. వజ్రాంగదుడనురా జీక్షేత్రము నతిక్రమించి మఱల సేవించి శివసాయుజ్య మందెను. ఏతద్గిరి ప్రదక్షిణముసేసి కాంతిశాలి కలాధరులను విద్యాధరేశ్వరు లగస్త్యశాపముక్తులైరి.

అరుణాద్రికంటెలే దరయనేక్షేత్రము బంచాక్షరినిమించుమనువులేదు శివధర్మమునకంటె జెప్పధర్మలేదుశివునికంటెను వేలుపెనఁడు లేఁడు కన శివజ్ఞానమ్మ్నకంటె జ్ఞానము లేదు రుద్రంబుమించిన శ్రుతియు లేదు విష్ణుమించినశైవవిభుఁడొక్కరుఁడు లేఁడురహివిభూతినిమించురక్ష లేదు భక్తికంటెను లేదు పరమశుభాచార మరయరక్షకుకంటె గురుఁడు లేఁడు రుద్రాక్షకంటెను రుచిరభూషయు లేదు శైవాగమముమించు

శాస్త్రమరుదు

బిల్వదళంబు దప్పించుపత్రము లేదు * స్వర్ణంబుకన్న బుష్పంబు లేదు. వైరాగ్యమునుమించివరసౌఖ్యమూ లేదుముక్తివైనపదమ్ముముందెలేదు.

అరుణగిరి కీడు బంగారు గిరియుకాదు
నమ్మ్న కైలాసగిరి మందరమ్మ్న నీడు
కాద; అవి శంభు మందిరాం గణము లంతె
అరుణగిరిరాజు తాన యీశ్వరుఁడు సుమ్మ్న.

---

* స్వర్ణము = బంగారము అనియేకాక ములుగోరంటుపువ్వు అనియునర్థముచెప్పవచ్చును. అదిశివప్రీతికరమైన పుష్పములోనొకటి.

అని నందీశ్వరుం డన మృకండు సూనుండు వెండియు నతని మొక్కి శివభక్తిచకితవికసితమతియై యే మేమికర్మము నరులకు జన్మకారణంబగు నేమేమి నరక హేతువగు వానివానికి ప్రాయశ్చిత్తము లేమేమి నా కానతీయవే యనియె.

(అధ్యా. 2) ఈ యధ్యాయమునందు పాపములు దానివలన గలుగు ఫలములు వర్ణితములు. ఇవి యించుమించు లోగడ అధ్యాయములందుగలవు చూడుడు.

(అధ్యా. 3) అరుణాచల సేవావిశేషము.

బ్రహ్మహత్య సేసినవాడు అరుణాచలమును జేరి ఖడ్గతీర్థమున బంచాక్షరి జపించుచు భస్మరుద్రాక్షలను దాల్చి యుపవసించి శివు సేవించి భిక్షాశియై బ్రాహ్మణులకు భోజనమ్మునిడిన పాపముక్తి నం దును. మద్యపాయి యొక సంవత్సర మిష్టిచేసి పాలచే శతరుద్రీ యముతో నభిషేకముచేసి పూతుడగును. సువర్ణము దొంగిలించిన వాడు నిష్టిచేసి బిల్వదళంబుల నర్చింపవలయు. గురుదారగమనము చేసినపాపి కృత్తికానక్షత్రమునందు మందటియట్ల చేసి వేయిదీపములు నెట్టి మూడుమాసములు పూజించి సాలంకృతకన్యాదానము విప్రునకు జేసి షడక్షరి జపించి పాపము వాయును. పరదారాపహర్త యిందు జితేంద్రియుండై పూలచే నొకమాస మీవేల్పు నర్చించి శక్తిననుసరించి ధనమొసంగి దురితము బాయును. విషముపెట్టిన వాడు క్షీరాభిషేకము సేసిన బవిత్రుడగును. పిసినిగొట్టు వేదరతుండై విప్రులకు వేదములుసెప్పి విమలుడగును. కొంపలంటించినవాడు నీ చెప్పినట్ల మూడునెల లాచరించి శివభక్తునకు గృహదానముచేసి నిష్కల్మషుడగును. ధర్మదూషణము చేసినవాడు సంవత్సరము వ్రతియై సత్రమునెట్టిన పాపము దొలంగును. పితృద్రోహి యొక మాసమిచటనుండి శివునకు విప్రులకు గోవులనిచ్చి గ్రహణదినముల బ్రాహ్మణ సంతర్పణమొనరించి నీలవృషోత్సర్జనముసేసి శుచియగును. స్త్రీ బాలహత్యాపాపి వ్యతీపాతయోగమున దిలదానముసేసి విమలు

డగును. ప్రచ్ఛన్నపాపములు చేసినవా డిక్కడ గుప్తదానములుసేసి శుద్ధుడగును. అసత్యభాషి యీరుణాచల లింగముండి శోణాచలస్తుతి పఠించిన దురితదూరుడగును. కూపాదులను బాడుచేసినవా డారామ తటాకాది ప్రతిష్ఠ లిక్కడచేసి పవిత్రుడగును. ఇల్లు హరించినవా డాలయ నిర్మాణము సేయనగును. పరద్రోహి ధనములనిచ్చి శివ దీక్షాపరుల నర్చించి పూతుడగును. పశ్వాదిమాంసము దిన్నవాడు మూడుపక్షములు శివు నర్చించి శోణాచలనాథా! యని మూడు మారులనిన పాపము వీడును. ముముక్షువు అరుణాచల మంత్రము జపింపనగు. గిరిప్రదక్షిణమును శుభప్రదంబగు. తుమ్మ్ని మాటతడ వాటు దుస్స్వప్నము హర్షోద్రేకము గల్గినపుడరుణశంకరుడు స్మరణీయుడు. వర్ణాశ్రమభ్రష్టుండు శివద్రోహియుం గూడ యిచట మూడురోజులు వసించిన పాపముక్తు డగును. ఇది పార్థివమైన శివ లోకము. ఇది మూర్తిభవించిన త్రయీశిరస్సు. (ఉపనిషన్మూర్తి) ఈ యరుణగిరి దక్షిణకైలాసము. తక్కిన సిద్ధక్షేత్రములందు తపస్సులచే సిద్ధులు కల్గును. ఇందు స్మరణమాత్రముచేతనే యవి లభించును. గంగ ప్రయాగ కాశి పుష్కరము సేతువు నను హానియందు చేసిన పుణ్యముకంటె నిం దధికము. అగ్నిష్టోమాదియజ్ఞము లిచట చేయ వలయును. దాన ద్విగుణఫలము గల్గును.

-: తిథివార నక్షత్రమాసాదుల విశేషపూజావిధానము :-

(అధ్యా. 2) అరుణాచలేశ్వరుని భానువారమున నెట్టగలువల నర్చించినచో సార్వభౌమసంపదలు, బుధవారము కస్తూరిచే కరవీర పుష్పములచే బూజించినచో సర్వలోకసుఖనివాసము, గురువారమున దెల్ల తామరలచే నారాధించినచో జనలోక చిరవాసము. శుక్రవార మున జంపకములు మల్లెలచే గొలిచిన తపోలోకమునందును శనివారము జాజిపూలచే నుపాసించినచో మున్ను బాపియయ్యు నరక మందడు. ప్రతిపత్తిథియందు పాయసమును నివేదించినచో ధనధాన్యసమృద్ధియు విదియనాడు దధ్యోదనమున భాగ్యవంతుడును సోమపానము చేయు

వాడు నగును తృతీయనాడు అపూపములచే ననవరతారోగ్యవంతుడును చతుర్థియందుపూర్ణకుంభమర్పించి పూర్ణమనోరథుండునగును. పంచమినాడు ముద్గాదనము వెట్టిన సుతీయవైభవము. షష్ఠియందు గుడాన్నమర్పించిన సంతానవృద్ధియునగు సప్తమిం దిలాన్నమిడి దరిద్రుడు ధవవంతుడగును. అష్టమియందు సన్నబియ్యాపుటన్నము నొసంగి రాజజయమును నవమినాడు గోధూమాన్నము నివేదించి రాజయక్ష్మాది రోగహీనుండును దశమియందు పేలపిండి పెరుగుకలిపిన యన్నము నివేదించి సర్వలోక ప్రియుండును నేకాదశియం దటుకులువెట్టి నిర్భయుడును ద్వాదశియందు పప్పు అన్నము మొదలయినవి యారగింపజేసి యప్రతిహత మనోరథుడును త్రయోదశియందు వేపుడుబియ్యపు పిండి నొసంగిన నవ్యాకులచిత్తుండును జతుర్దశినాడు ఫలనివేదనముచే మూఢుండయ్యు సారస్వత సిద్ధినందిన వాడును బూర్ణిమయందు బనసపండు వెట్టి కంటిజబ్బులు లేనివాడును నమావాస్యయందు గంద మూలాదు లొసంగి పితృదేవతాప్రీతియు నందును. అశ్వినియందు వస్త్రములు భరణి నాభరణములు కృత్తికలో దీపములను రోహిణియందు వెండిని మృగశిరయందు మంచిగంధము ఆర్ద్రయందు హరిచందనము పునర్వసునందు గస్తూరి పుష్యమిని బచ్చకర్పూరము ఆశ్లేషయందు గా శ్మీ ర ము మఖియందు మంచునీరు (పన్నీరు) పూర్వఫల్గునిం దాంబూలము ఉత్తరయందు ధూపము హస్తయందు కాలాగరు చిత్తయందు యష్టికర్దమము స్వాతియందు సువాసినీ బృందమును విశాఖయందు ప్రకీర్ణకము అనూరాధయందు ముత్యాల గొడుగు జ్యేష్ఠం ధేనువులను మూలయందు ముత్యాలసరమును బూర్వాషాఢయందు కిరీటమును ఉత్తరాషాఢయందు రత్నములను శ్రవణమున భద్రపీఠమును ధనిష్ఠయందు బంగారమును శతభిషమున వస్త్రములను పూర్వాభాద్రయందు భోగములను ఉత్తరాభాద్రయందు గుఱ్ఱమును రేవతియందు బంగారురథమునుసమర్పింపవలయును. మేషాది ద్వాదశరాసులందును (మేషాదులందు సూర్యుడున్నపు డన్నమాట) శోణగిరినాథుని వావిలి కురవక కకుభ పాటల కుటజ నీప జీవంతి మల్లిక పద్మ దమనక నంద్యావర్త (నందివర్ధనమన్నమాట) పద్మములచే

బూజింపవలయును. పంచాక్షరీమంత్రముతోగలిపి పంచామృతములచే రెండుగ్రహణములందు నభిషేకింపవలయును. రెండయనములందు పంచగవ్యస్నానము చేయింపనగును. అపుడు షడక్షరమంత్రము ప్రయోగింపవలయును. రెండు విషువములందు (దివారాత్రములు సమములుగానున్నరోజులు)ప్రణవముతో క్షీరాభిషేకము సేయవలెను. ఉదయము రుద్రతులసియు మధ్యాహ్నమున నదే మాలగా గ్రుచ్చియు సాయంకాలము మల్లికయు శ్రేష్ఠములు. అర్ధోదయమునందు సహస్ర ఘటాభిషేక మాచరింపవలయు. శివరాత్రినాడు త్రిశిఖమ్ములగు బిల్వ పత్రములు గమలములు కర్ణికారములు సనువానిచే గీతవాదిత్రాదులతో దివ్యాగమవిధానమున శోణాచలేశ్వరు నర్చింపవలయును. పుష్యమాసమునందు అగ్నేయోత్సవముసేసి నూతనాన్నములను వ్యాహృతీసముచ్చారణపూర్వముగా నివేదింపనగును. వైశాఖ మందు విశాఖానక్షత్రమందు దమనకోత్సవము సేయవలెను. మార్గశీర్షమున నుదయము సామమంత్రములచే మేల్కొలిపి మహాపూజసేయవలెను. శనిప్రదోషములందు నార్ద్రానక్షత్రము నందు వ్యతీపాతయందు బర్వములందు భానుసోమవారములందు నాగమవిధానమున నర్చింపనగును. దీక్ష ఉపనయన వివాహపుత్ర జన్మాదులందును స్వామికి విశేషపూజచేయవలెను. జన్మనక్షత్ర మందును నాపదలలో నానందములలో భయములో ప్రవేశనిర్గమాదు లలో నరుణేశ్వరుం డర్చనీయుడు. వ్రతస్థులసమాజము నర్చించుతఱి పాదబంధనమందు నూతనోత్సవములందు యుద్ధయాత్ర బంధుదూర మున నున్నపుడు నీశివు స్మరింపవలయును. దరినున్న సందర్శింపవలెను. ఈక్షేత్రమందేయున్న ద్రికాలార్చన సేయవలెను. చేయెత్తిచాఁకుద. అరుణాచలస్వామికి నశ్వేంద్రియములచే జేసినసేవ సద్యశ్శుద్ధి చేకూర్చును. అయోధ్యాదిసప్తపురములను నరుణాచలమతిశయించును.

(అధ్యా. ౮ నుండి – ౧౬ వరకు) బ్రహ్మవిష్ణువులు తేజోలిం గమయొక్క మొదలు తుదయుం గననేగుట వారు శివప్రభావమున కాశ్చర్యపడుట. అరుణాచలమందు స్వామికాలయాదినిర్మాణములు చేయించుటయు వర్ణితములు.

గొండొకతఱి వారు వేఁడుకగొనిరి. దివ్యాతమునపండెమిడి వల్లభుం డొసఁగిన చంద్రరేఖను లాగికొని గిరిరాజకుమారి తాటంకముగ నై సేసి మురియజొచ్చె చరాచర జననీజనకంబగు నయ్యపూర్వద్వంద్వము కనకాచలప్రముఖరుచిరగిరిశిఖరదేశముల నభిమతకామోపభోగముల నానందపరవశ మ్మయ్యె.

-; (అధ్యా. ౧౬) పార్వతి యరుణాచలమున దపమ్ము సేయుట :-

దేవి యట్లు గార్హస్థ్యమ్మునిర్వహించుచు నేకామ్రతలవాసియగు నీశ్వరునికి బక్వాన్నములం దనివిగూర్చుచుండెను. ఒక నాఁడు సంధ్యాదేవతానుసంధానమునముకులీకృతలోచనుండై బద్ధాంజలిపుటుం డైన త్రిలోచను నద్రినందన గాంచి యీతఁడు నిజముగా నిపు డొకా నొకసౌభాగ్యవతిందలచికొనుచున్నాఁడు.నాయెడనీస్వామి యొనరించు ప్రేమ కేవలవంచనము. పురుషుల మనసులోని కుటిలస్థితి యెట్లెరుగ వచ్చు? మిథ్యోపచారముల నెరదంటయైన యిమ్ముక్కంటి వలలోన బడిపోయితిని. నీతపమ్ము విలువకు కొనబడినాడ నీ ఋణమునుండి నీ దాసుండనని ముగ్ధేందుశేఖరుండు మున్ననియెంగాక స్మరారి యని న యమ్మాటచే మోసపడితిని. వీని మానసమ్ము నాయంద దాక్షిణ్య సంపన్నం బగునేని రహస్యమ్మున నీతనిస్నేహమ్మునకు పాత్రమైన యితరజన మ్మేల సౌభాగ్యవంతంబగుచున్నది? అసమానానురాగు లగు ప్రియులయెడ మూఢమతులయిన యువతుల సౌభాగ్యగర్వము కేవలము నవ్వుటాలకుగా కేమగును? అని యిట్లు తలచినకొలది ప్రణయ రోషమ్మున గలుషమ్మయిన దేవి నెమ్మో మగ్నిహోత్రమ్మువేడిమికి నెండతాకిడికిని గురియైనట్లువాడిపోయె. ఆ హరిణీలోచన లోచనమ్ములు నరుణారుణమ్ములయి బాష్పపూరమ్ములఁ నించుచు సలినపూర్ణమ్ములగు నెఱ్ఱగలువలువోలె రాజిల్లినవి. సిందూరతిలకంబు చెమటం గరగిదిగ జార గుసుమచాపుని చాపంబు నడిమికి రెండయ్యె ననట్లుగనబడు చున్నది. లోలోపలి కినుకచే నీబింబాదర యధరబింబపల్లవంబు పవ డంబుపై నిడినరక్తాశోకపల్లవంబువోలె గంపంబు నొందుచున్నది.

మిగుల గందియెఱుపెక్కి పార్వతిగండమండలము సాననొరసిన నుణి దర్పణంబట్లు రాణించెడిని. అంతర్హృదయస్పందనమ్మున స్పందించి యాసుందరి పయోధరము లంతశ్చంచరీక చలితంబులగు నరవింద కోశమ్ములట్లు కంపించెడిని. మఱియు నీశ్శైలబాలిక "సౌభాగ్య భావమునం గదా తపస్సుచేసి యీతని పొందుగడించితి నిపుడీ చంద్రభూషణు డన్య స్త్రీ చింత సేసెడిని. ఇంక నే నెందేనియేగెద. ఏకాకినినై నేనిక్కడ నుండం బనియేమి? సౌభాగ్యమర్థించి తపము సేసెద. ఈత డల్లన కనుమూసినంతట నేను జాటయ్యెద. ఈసామి నాలుకచివరిమాటలనేని ననున్నవారింపడేని యీశిశువుల దాను పెంచికొన కేమిసేయు? ఈగంగయు నతిశీతల గదా! ఈ దేవుం డన్యాంగనాపరాయణుండై ననున్నగలనైన దలంపకున్నాడని నిశ్చ యించి శంకరు నంకతలమ్మువాసి యనిర్దేశ్యమ్ముగు నేదేని దిశ కరిగెద ననని సంభ్రమించె. చలావతి మాల్యవతి మాలిని విజయ జయయు ననుం నంబిక చెలిక త్తెలు వలదన్ననుమానక తమనాయికను వెంబడించిరి. అట నామె పుణ్యగిరి సర స్సరిత్పురీవరముల సంచరిం చుచు నహ్యగిరిసానువుల దడబడుచు ద్రావిడదేశము నధిగమించి యరుణనదిదాటి విజయంగని చెలీ! అల్లదె! అదూరమున సకలా రుణమయి యెనిమిది శృంగమ్ములతో మహామహిమమైన్మన నది రాజమ్ము గానబడెడు. ఈకొండదరి భావనములు శాంతములు పుణ్యా రణ్యమనోహరమ్ము లగు నాశ్రమములును గానవచ్చుచున్నవి. అవి గానంబోయిన మనమానసములు ప్రసన్నంబులగుచున్నవి. అని యిట్లు గిరినందిని నెచ్చెలి నానందింపజేయుచు నరిగి యరుణగిరి పార్శ్వమున నొక యాశ్రమమున్ గాంచెను. అందు సాలెపురుగులు నూలు తెరలను (సాలెగూళ్ళను) నక్రాదిజలజంతువులు నాచును. (సరస్సులందలినీరు పరిశుభ్రమగుటకు) దొలగించుచుండెను. చిన్న చేపలను బెద్దచేపలు దినివేయుట ప్రసిద్ధము. అట్టితరి నిచట చేపలు తమపిల్లలకు నివరి ధాన్య మాహారముగా నలవాటుచేసి వానిని బ్రతి కించుచుండెను. చమరీమృగములు తమవాలములచే గసవులూడ్చు చుండెను. అడవిదున్నలు కొమ్ముల గోరాడి యి మ్మున్యాశ్రమ భూ

తలమును మిట్టపల్లములు సరిచేయుచుండెను. వానరములు పూవులం బండ్లను భల్లుకములు తేనెపెజలను వనవరాహములు స్నానార్హ మైన మృత్తికను ఋషుల కందించుండెను. అందు కాకులు గుడ్లగూబలు, చిలుకలు డేగలు, మృగములు బోయలు, సింహములు నేనుంగులు, నెమళ్లు సర్పములు, నెలుకలు పిల్లులు, సహజవైరమును దిగనాడి యనోన్యమైత్రితో వర్తిల్లుచుండెను. అందు నిరంతర హూయమానపురోడాశాదిహవిర్ద్రవ్యసౌరభ్యహారియై ద్రుమాంత రాళమునుండి పవిత్రధూమము వెడలి ఘుమఘుమలు నించుచుండెను. అచటి కోకిలలు శతరుద్రీయపారాయణమును గాకులు హరిహరాది స్తుతిపాఠమ్మును గోరువంకలు సామగానములను జేయుచుండెను. శాలి ధాన్యంపు కేదారములను గోవులు వ్యాఘ్రములుం గలిసి కాయు చుండెను. ఏన్గులు తొండముల నీరెత్తి తరులతల దడుపుచుండెను.

అట్టి పుణ్యశోభనంబై సాధుమోహనమ్మైన యొకచోట నద్రికన్య దపమ్ము సేయుచున్న తపోధను నొక్కనిం గాంచెను. ఆ తేజస్వి తన దివ్యతేజముచే నచంచలమ్ములగు మెఱుపులతో శర త్కాల మేఘమ్మట్లుండెను. నాసాగ్రనివిష్టదృష్టియై సమస్తప్రణమ్మగు నథరంబునుగలిగి కరాగ్రమ్మున రుద్రాక్షమాల ద్రిప్పుచుండెను. భూధరాగ్రసంధ్యామేఘమ్ము లట్లు చివళ్ళ దడియూర కుండిన యరుణవల్కలమ్ములం ధరించియుండెను. కామక్రోధాది షడ్వర్గరూపమగు ఘాతుకజంతువులను బట్టుటకు బన్నిన వలయో యన నురోగర్తంబున నుపవీతత్రయంబుండాల్చి యున్నయ మ్మని కుచితోపచారము లాచరించి పార్వతి అయ్యా! తా మెవరు? తాము తపము సేయుచున్న యీగిరి పేరెయ్యది? యని యడిగిని నమ్మని యిది పుణ్యక్షేత్రములందెల్ల బూజింపబడు నరుణా చలము. నేను గౌతమమునిని. ముక్తికై శివునింగూర్చి తపమాచ రించెద నని తెలిపి విజయాది సఖీముఖమ్మున నామెను విని భక్తితో ప్రణమిల్లి తన యుటజంబునకు గొంపోయెను. అచట గందమూలఫలా దులచే నా సర్వమంగళ కాతిథ్య మొసంగి జగన్మంగళములకు

మూలమైన్మిన తప మొన్మినరింప నామె ననుమతించి శోణాచలజ్యోతి ర్లింగోద్భవవిశేషమ్మును మహిమమ్మును వర్ణించెను. శోణగిరికి దూరమ్మున 'స్థలీశ్వరము' అనుస్థలమున శంభుండు జ్యోతిర్లింగా కృతితో సన్నిధిసేసియున్నాడు. వైకుంఠ పరమేష్ఠిప్రముఖగీర్వాణ జనసమ్మర్దంబగు నచ్చోట విశ్వోపరహితంబుగ నాకు దపంబుసేయ వలనుపడదు. ఇదె కొండదిగువ ప్రవాళాచల మనుస్థానము పుణ్యా రణ్యనిబిడం బగుట రహస్యరక్షణంబుసేయ జాలియున్నది. కాన యచటచే త్రిలోచను ప్రతిష్ఠించి యథాశక్తి నారాధింతును. నా యాశ్రమమున కనతిదూరమున పుణ్య క్షేత్రమ్మున దేవియు నాశ్రమము నిర్మించుకొని తపమ్ము సేయుంగాక. అన నమ్మని యానతివడసి యాశ్రమము కూర్చుకొని పర్వత కన్య తప మారంభించెను. కాననవాసిని యగు సత్యవతిని సౌందర్యవతియగు ధుంధమారిని ప్రాగాదిదిశలం దాశ్రమ రక్షణమునకును, ననర్గళస్ఫూర్తిశాలినియు నాజ్ఞానిర్వహణదక్ష యునైన దుర్గను సర్వతపోవనరక్షణకును నాదేశించెను. మందార కుసుమధారణోచితంబగు మృదులధమ్మిల్లమును జడలల్లుకొని పైట కొంగుల గలహంసలక్షణమ్మొయి మంచుతెఱవోలె పలచనైన దుకూ లంబువీడి సుకుమారాంగి యగు నాతన్వంగి పరుషమ్మగు వల్క లంబుం దాల్చె, పూలుకోసిననేని కందెడు మృదులాంగుళిపల్లవంబుల గుసువపల్లవంబులె కాక సుతీక్ష్ణంబులగు కుశలం గోయుచుండె. వజ్రంపుసూదులట్లు గ్రుచ్చుకొను కంటకమ్ముల మేనుం బాదములు నొవ్వ గాడిన నెనుదీయక దిరిసెనవ్వూవుకంటెను మెత్తనిదగు నాబాల శాండిల్యపల్లవంబుల చిదుమదొరకొనియె. పావనమగు కమలానదిం ప్రాతఃస్నానమ్ముసేసి రక్తాబ్జంబుల యథావిధి భాస్కరు నారాధించె. ధర్భలు నక్షతలు తిలలుం గూడిన శ్రీనదీతోయంబుల దేవర్షి పితృ తర్పణంబులు నిర్వర్తించె. మఱియు వాలుకామండలమునందు సూర్య నాహ్వానించి పంకజముల నర్చించి ప్రదక్షిణముసేసి వేయు విధముల నమస్కారములుసేసెను. స్వయముగ శివప్రతిష్ఠచేసి యాగమవిధానముచే నాసనమొసంగి మూర్తింగల్పించి మూల

మంత్రమ్మ నంగమంత్రములును సంపుటీకరించి రవిని దండి పింగళ ప్రముఖపరివారదేవతలను దీప్తమొదలగు శక్తులను నాయాదిశలందు చంద్రాదిగ్రహమ్ములను ధేన్వాదిముద్రలచే నాహ్వానించి యర్చించెను. తేజశ్చండుల నర్చించి నిర్మాల్యమ్మును నివేదించెను. శుద్ధమగు నర్ఘ్యమున నెల్లడ సంప్రోక్షించి ద్వారవాస్తుపూజసేసి న్యాసములుసేసి భూతశుద్ధినొనరించి యీ వెంటనే యంతరాగ్యము కావించె. హృదయపద్మాసమున జ్ఞానధర్మాదిదేవతలను, వామాది శక్తులను దళమ్ములందును సూర్యబ్రహ్మాలను దళాగ్రమ్ములందును కేసరములచివర చంద్రవిష్ణువులను గర్ణికయందు (తామర పువ్వు దుద్దు నందు) అగ్నిని శివుని, వారికివీాద శక్తిచక్రమమును బ్రహ్మపంచకమును విన్యాసము సేసి యంగమంత్రములచే పాద్యాద్యుపచారములర్పించి యభిషేకించి చందనపుష్పాదులు సమర్పించి దూపదీపములునిచి పంచబ్రహ్మాలను షడంగదేవతలను బూజించెను. ఆయాదిశలం దింద్రాలను వజ్రాయుధములను గొలిచి సర్వోపచారములుసేసి అష్ట పుష్పికారాధనము నొనరించెను. పంచవక్త్రముల బూజించి చండేశ్వరార్చనసేసి ప్రదక్షిణప్రణామములచే నిటలాక్షు నిత్యార్చనము నిర్వహించె. సౌభాగ్యప్రదంబులగు ద్రవ్యమ్ములతో శివాగమోక్త విధానమ్మున బూజాంతమున నగ్నిప్రణయనమ్ముసేసి హోమమ్ము జరిపెను. ఇట్లు నానోపచారపరికల్పనముసేసి తాన కందమూలఫలాదుల నతిథిపూజనమ్ము గావించె. గ్రీష్మకాలమ్మున బంచాగ్నిమధ్యంబున నంగుష్ఠాగ్రంబున నిలిచియు శిశిరమున మడువున చంద్రామృతాప్యాయిత యగుచును, వర్షరాత్రులందు జలధరవారిధారలం దడియుచు గాఢచీకటుల సౌదామినీలతికవోలె మెఱయుచుం గాననయ్యె. పాణిపాదమ్ముచే బద్మములను, నెమ్మోమున గళానిధిని దర్శింపజేయుచు హేమంతనిశలందు ననాయాసమ్ముగ శంభునిం గొలుచుచుండెను.

హింసానుభమును నవమానమ్ము నెఱుంగక యాశ్రమోపాంతములందు గంతులువేయు లేడిపిల్లలను నివరిధాన్యము దినిపించి పోషించె. బాలికామణులతో కలశమ్ములెత్తికొని కొనివచ్చి యాల

వాలమ్ములుసేసి సలిలంబులు నించి వాత్సల్యము వాటించి పెంచి యాశ్రమలతా తరువితానంబును నవకిసలయదళకుసుమశలాటుఫల సంపూర్ణంబులుగ నొనరించె. మఱియు నాగిరీంద్రకన్య శోణగిరి శర్వునకు మనోరథము సిద్ధింపవలయునని సఖీజనపరివారమ్ముతో నిత్యప్రదక్షిణమ్ము సేసె. పంచాక్షరీజపపరాయణయై శివస్తోత్రములు పారాయణముసేయుచు నరుణాచలదివ్యరూపమ్ము మనసున ధ్యానిం చుచుండె. అనుదినము నరుణగిరినాథునకు ప్రదక్షిణోపచారమ్ముల ప్రణామశతంబు లర్పించుచు శివనిగమవిధానవేదినియై యద్రిసుత యనన్యదుర్లభ మ్మగు తపోదీక్షం జిరకాలము ప్రవర్తించె.

(అధ్యా. ౧౯) ఇందు దేవి వింధ్యవాసినియగు భద్రకాళీ రూపమ్మున మహిషాసురుని సంహారముచేయుట వర్ణింపబడినది.

(అధ్యా. ౨౦) మహిషాసురసంహారనంతరము వాని శిరమ్ము దుర్గాహస్తమ్మునుండి క్రిందబడకున్న గౌతమోపదేశముచే దుర్గ తీర్థమ్ము నేర్పఱచి యచట పాపనాశనలింగమ్ము ప్రతిష్ఠించుటయు నిచట బునరుక్తమైనది. కాన విడువబడినది.

కార్తికపూర్ణిమ వచ్చినంతట నయ్యరుణాచల శృంగాగ్రమున నొకదివ్యజ్యోతి యనుకంపామృత శీతలమ్మును ననుపాధికవైభవ మునై గౌరియెదుట సాక్షాత్కరించె. అనింధనమును నస్నేహంబును నదశావర్తిసంభవంబును నగు నమ్మహాప్రదీప మాలోకించి పార్వతి విస్మయంపడి వలగొని యడుగడుగున ప్రణామముసేయుచు న య్యరుణాద్రిమూర్తి నిట్లు స్తుతించెను.

—; అరుణాచలేశ్వరస్తుతి ;—

నమస్తే మేరుచాపాయ కైలాసాచలవాసినే
నీహారశైలజామాత్రే శోణశ్మాధరరూపిణే
వరుణాదిసురారాధ్యాయ తరుణాదిత్యవర్చసే

అరుణాచలనాథాయ కరుణామూర్తయే నమః
జయ జహ్నుసుతాచంద్రరేఖాలంకృతశేఖర !
సౌందర్యమోహితాశేషమునిపత్నిజనాశయ !
జయ శైలసుతాసంగ సంభృతానంగనైభవ !
మాయానారాయణాభోగ క్రీడాప్రమేడనపండిత !
జయ సంధ్యాసమోపేత సంభృతానంద తాండవ !
జయ గీర్వాణగంధర్వ సిద్ధవిద్యాధరార్చిత !
జయ హేరంబజనక ! జయషణ్ముఖవత్సల !
జయ హైమవతీపార్శ్వ జయ పార్థివదుర్లభ !

ఇట్లు వినుతుండై వృషభవాహనుం డమ్మున్మద్దరాలిని బహు విధమ్ముల నుపలాలించె.

—: ఈశ్వరానుగ్రహము :—

(అధ్యా. 39) అయ్యెడ బ్రహ్మాదిదేవతలు దేవీ సమేతులై యరుదేర, సకలగణకోటులు నిటలఘటితాంజలులై కొలువ గల్పాంత భీషణుండై యెదుట సాక్షాత్కరించిన చంద్రభూషణుం దిలకించి యుమ చిరకాలరూఢమైన వియోగవ్యథ నెల్లబాసి రోమాంచితయై స్వేన్నముఖియై వణంకుచు శివచరణాంగుళులను నయనముల నద్దికొనియె. ఆక్షణమ నిటలేక్షణుండు వృషభవాహనమునుండి దిగి కరకమలమున గాంతం గైకొని చిఱునగవుదోప గరళకంఠమ్ము మిసిమినలుపు తళుకీన నిట్లనియె. దేవి ! కారణము లేక యేల యీవింతకలత సెందెదు. సర్వారాధనీయుండ నయ్యు నిదే నీకు గేలుమోడ్చెద. వెన్నెలకుం జాబిల్లికిం బోలె నైన మన యైక్య మ్మనాదిసిద్ధం బెఱుగవె? బాల ! నీవేల యింత బేలవైతివి? శిరీషకుసుమపేశలంబగు నీతనువెక్కడ ! శైలరాజేంద్ర తనయ ! కర్కశజనసమర్హమ్ములగు నీతపస్సమాధు లెక్కడ ?

శ్రీవీ వేను ముకుందుడగ, వీను వచశ్శ్రీవీవు నేబహ్మనుగ, దేవీ! వారుణి వీవు నేనహిపతిగ నిక్కమ్ము నే చంద్రుడగ ఈవో రోహిణి, వేనుహ్నిని సుమీ యీవౌదు స్వాహాఖ్య, వే నోవారాంనిధి నీవు జాహ్నవివి నీవో భూమి వే మేరువన్. తరణినినే సువర్చలవు, తన్వీ! సురేంద్రుడ నీవునున్ సురే శ్వరివి, స్మరుండ నే రతివి, వల్లభ! బుద్ధివి నే గుబేరుఁడన్, పురుషుఁడ నీవునుగ బ్రకృతి, ముద్దియ! వారిధి నేతరంగ మీ వరయగ ప్రాణ మేన శమసూదువు నీవు నగేంద్రనందనా!.

విద్య వీవౌదు వే నింతి! వేద్య మగుదు
పదము నీ వౌదు వర్థ సంపదయు నేన
ఈశ్వరివి మదంశ మీ వీశ్వరుండ
మనకు భేదమ్ము నెన్నఁడున్ గనకు మబల!

చిత్ప్రకాశాత్మరూపులమగు మన యిర్వురకు భేదము లేదు. నీవు వృథావైషమ్యమూని నామనమ్ము వ్యాకులమొనర్పకు మని యూసుందరిని సుందరేశ్వరుండు హ్రీవిశేషమ్మున తనయంద యొదిగిన భాతి తనపార్శ్వమ్మున నిలుపుకొనియె. అనురాగ విలీనులగు నా గౌరీశంకరుల శరీరములు రెండును సన్నికర్షోపలబ్ధిచే రెండర్థము లేకమైన శ్లోకశరమయ్యె. సగముమేను కర్పూరధవళంబును సగము సిందూరారుణమును ఒకయర్ధము జటాజూటంబు వేరొక యర్ధంబర్ధేందుచూడంబునునై ఒక యంది యయు నొక తాటంకమును నొకముంగరయునై యర్ధపింగళమును నేకస్తనంబునై యవ్మిథునంబు చిత్రాతిచిత్రమై కానిపించెను. వామదేవుండు తన వెలుంగును సగ మంగనకిచ్చి దేవి! రోషమున కవకాశ మీయకుము. పాలకై యేడ్చు గుహునికి జనుగుడుపక విడిచి యేగితివి కాపున 'అపీతస్తని' యను పేరంది నాయంతికమున వసింపుము. నిన్నును ననున్ను జను లారాధించి భోగమోక్షముల నానందింతురుగాక! నీయంశమై జనించిన యీదుర్గ మహిషాసురమర్దిని యిచ్చట సన్ని

ధానమై మంత్రసిద్ధి ననుగ్రహించుగాక! ఈఖడ్గతీర్థమున నొక్క మారు స్నానమాడినంతనే సర్వరోగహరమ్మును సర్వాఘనాశనమ్మునయ్యెడుగాక! ఈప్రవాళగిరి నాథుండును పాపనాశనస్వామియు భక్తిశ్రద్ధావంతులకు భూతిలాభమ్మున కయ్యెదరుగాక! ఈగౌతమ మహాముని యు తపోనురూపఫలమును (ప్రవాలగిరి నాథభావమును) బొందుగాక! ఈసప్తమాతృకలు నిప్పటినుండి జగమ్ములకు శ్రీసమృద్ధిగ సన్నిధిచేయుదురుగాక! క్షేత్రపాలకు లభీప్సితార్థదాత లయ్యెదరు గాక!" అనియె. శోణాచలనాథునియొక్కయు గిరిరాజకుమారి యొక్కయు నీసౌభాగ్య విభవంబు వినువారికి స్వర్గాపవర్గములు కర తలామలంకంబు లయ్యెడుగాక!

—; అరుణాచల ప్రదక్షిణ ప్రభావము ;—

వజ్రాంగదచరిత్ర.

(అధ్యా. ౨౨) ఇట్లు నందీశ్వరునిచే విని మార్కండేయుండు వెండియు పాండ్యరాజగు వజ్రాంగదుండు శోణాద్రినె ట్లతిక్రమించి చనియె నెట్లుమరల స్వీయసకలసంపదలంబడసె. కాంతిశాలి కళాధరు లను నా విద్యాధరేశ్వరులు దూర్వాసుశాపమునకు గురియై శోణాద్రి శంభునిచే నెట్లు సంరక్షింపబడిరి? తెలుపు మన నందికేశ్వరుం డిట్లనియె. భూతనాయకునెడ స్థిరభక్తియ కదా నీకీ దీర్ఘాయురారోగ్యమును ననుగ్రహించినది. వజ్రాంగదుండను పాండ్యదేశమున కొడయుండై పుడమియెల్ల తన భుజస్కందమ్మున నాటబొమ్మ యట్లు ధరించెను. అతడు సర్వసల్లక్షణలక్షితుండు. ఒకనాడు వేటకై యరుణాచలవనమున దరిసి యొక కస్తూరిమృగమున్ జూచి దానిబట్టు కొన గుట్టమున్ బర్వెత్తించె. ఆ హయమ్మును నరుణాద్రిచుట్టునుం దిరిగి పడిపోయెను. రాజును మిగులబడలి క్షీణపుణ్యుండ ట్లశ్వము నుండి క్రిందబడెను. భూతములోకినవానియ ట్లొకక్షణమొడలు తెలి యక పడియుండెను. అంతలో దెలిసి యా తురంగమ మేమైనదని

యనుకొని యాకసమువంక గనుగొని నంతట బశుయోనులం బాసి తురంగమసారంగములు దేవభావము నంది కానిపించెను. కిరీటములు హారకేయూరములు దాలిచి క్షౌమవసనధారులయి పుష్పమాలా కంధరులై కానిపించిన యా సుందరులు దమ పూర్వచరిత్ర మిట్లు వినిపించిరి

-: కలాధర - కాంతిశాలురను విద్యాధరుల చరిత్ర :-

రాజా! మున్ను మేము విద్యాధరనాయకులమైయుండి మదన వసంతు లట్లుండి యరుణగిరి చరియలందు దూర్వాసుని తపోవనంబున బుష్పావచయమ్ముసేయ నరిగితిమి. మాలో గాంతిశాలి గర్వితుడై గట్టిగ బాదఘట్టనమ్ముసేయుచు నవ్వనమ్మున నడచె. నేనచటి పూవుల పరిమళంబునకు మోహపడి విచ్చినపూలపై కేలుసాప శాండిల్య తరు మూలమున (మా రేడు) వ్యాఘ్రాసనమ్మునందుండి తపోరాశియై హుతా శనునట్లవెలుంగుచు నమర్షోత్కర్షంబున గంపమానాధరపుటుండై కరాళభ్రుకుటీబంధనమున సరళితవిశాలనిటలుండై ఘర్మజలాసిక్త గాత్రుండై దుర్నిరీక్ష్యతేజః పుంజమున దహించువాడుం బోలె మావంక జురచురజూచి ఓరీ! పాపులార! ఆ చారచ్యుతులై యిటు వచ్చితిరి. మీరెవ్వరు నా కోపాగ్నికి శలభంబులైరి? ఇది మత్తపోవనమ్ము. పావనమ్ము. సోమసూర్యులేని యిది పాదమ్ముల నంటరు. పురారిసప ర్యాపర్యాయ మిమ్మవ్వనంబున వాయువేని స్పందింపడు. షట్పదంబులే నిట పదముమోపవు. ఇట్టి పదంబుం దనపదమ్ముల దోషాస్పదమొనర్చిన పాతకి బరువులుమోయు గుఱ్ఱంబై యవనిం బుట్టుగాక! ఈ రెండవ పాపియు నద్రికందరమున పుష్పగంధలోభంబుచే మత్తిలిన లేడియై వ్రాలుంగాక! అన నమ్మని శాపవ్రజంబునకు గురియై యతనిన శరణంటిమి. అతడును గరుణాళువై "అరుణగిరి ప్రదక్షిణం బుచే మీకీశాపము వీడుంగాక" యని యనుగ్రహించె.

మున్ను పురారి కొలువుదీరి దిక్పాలకసేవ లందుచున్నతఱి నందనవనీదేవత వచ్చి యొక్క ఎర్రనిపండును స్వామి కుపాయనే

మ్మర్పించె. బాల్యచేష్టచే వేడుకపడి గజానన షడాననను లాపండుం దమ కిమ్మని తండ్రి నడిగిరి. గిరిశుండు నాపండును కరపుటంబున డాచి యల్లన నవ్వుచు లోకాలోకపర్యంతమ్మైన యీ భూమండలమ్ము నెవ్వడు ప్రదక్షిణముసేసి వచ్చునో వానికిది యిచ్చెద ననియె. స్కాందుండు భూప్రదక్షిణము సేయనరిగె. లంబోదరుండు శోణాద్రిరూపుండగు తండ్రిచుట్టుం దిరిగి ముందునిలిచిన హేరంబుని చాతుర్యమున కలరి త్రియంబకుడాతని శిరంబు మూర్కొని యీఫలంబతనికొసంగె. మతియు నింతటినుండి సర్వఫలముల కధినాయకుండవగుమని శంకరుండు వక్రతుండునకు వరమిచ్చె. వెండియు సభాసదులగు సురాసరులతో నీ స్థావరంబైన నా రూపమునకు శోణాద్రికి భక్తిమై ప్రదక్షిణము సేయువారికి సారూప్యసిద్ధియగును. ఈ ప్రదక్షిణంబున నెవని యడుగులు నొప్పిగొనును వాడు సమగ్రిట్టు కాగలడు. అనినంతట గీర్వాణు లట్లుసేసి యభీష్టముల నందిరి. మీరును మదమలినులై నా శిక్షకుం గురియై రిక మీకు శాపంబువాయును. వజ్రాంగదునితోడి యనుబంధముచే మీకును బశువుల కేని సిద్ధి లభింపగలదు.

అనిన విని దూర్వాసమహర్షి యనునంబుధిం బొడమిన శాప రూపంబగు హాలహాలమ్మున మేనులు శోషిల్ల నశ్వమ్ముకు వారి ణమ్ముగై యవనిం బడినారము

(అభ్యా. 23) కలాధరుండిట్లనియె. నృపతీ! నా మిత్రుడు కాంతిశీలుండు కాంభోజములందు గుట్టమై మీకు వాహనమయ్యె. నేను మదహరిణమై కస్తూరి జనింపజేయుచు నీ గిరియందు సంచరించెద. వేటకై వచ్చిన నీచేత శాపముక్తులమైతిమి. ఈ క్షేత్రమున వాహనమ్మెక్కి సంచరించిన తప్పిదముచే నీకు నీయవస్థ సంప్రాప్తమైనది. పాదచారులై తిరుగుటచే మాకు ముందటి స్థానమయందినది. రాజా! శుభంబగుగాక! అన విని రా జంజలిసేసి మీరు తరించిరి. నాగతి యే మనిన వారును ధరణీశ్వర! కరుణానిధియగు సరుణగిరి నాథుపై నీమనము లగ్నముసేయుము. ఇపుడు మీకనులయెదుటన యీమహిమ తెల్లంబయ్యెగదా! కాలినడకనే గిరిచుట్టు దిరిగి కస్తూ

రితో నరుణకమలములతో నీయీశు బూజింపుము. నీ సంపత్తి యెంత గలదంత సేవసేయుము. ప్రాకారగోపురాలయముల బునరుద్ధరింపుము. మను మాంధాతృనాభాగభగీరథాదులకన్న మిన్నయగు సిద్ధి నీకు గలుగును. అన నవ్విద్యాధరుల వచనమ్మున నిస్సంశయమ్మయిన మన మ్మునతో నన్న శేంద్రుం డరుణ గిరినాథభగవానునియం దచల భక్తి వహించె.

—: వజ్రాంగదుడు సిద్ధివడయుట :—

(అథ్యా. 3ర) మార్కండేయుం డిట్లనియె. నందికేశ్వర! శివమాహాత్మ్యరత్నాకరసుధాకర! నీవలన విద్యాధరుల చిత్రచారిత్రంబు వినగంటి. వజ్రాంగదుండెట్లు సిద్ధింబడసె. ఎట్లు భూజించె నది యెఱింగింపవే వినవేడుక యయ్యెడు నన నందీశ్వరుం డిట్లనియె. ఆరాజు నిజపురంబున కరుగవలెనన్న కోర్కె విడనాడి యరుణాచల దేవుని పాదములదరిన వసింపగోరెను. అతని చతురంగసేన హయం బుజాడన నరుణగిరి దరికరుదెంచిన నంద యాపి తన కోశంబును తన రాజ్యంబును నమ్మహాదేవునిసేవలకై యర్పించెను. గౌత మాశ్రమప్రాంతమున దాను నొక తపోవనము నిర్మించుకొని మంత్రి పురోహితులతో శివార్చన పరుండయ్యె. రత్నాంగదుడను తనయుని నిజపదమున నిలిపి యతడంపిన సంపదలచే శోణేశ్వరుం దృప్తుని గావిం చెను. అరుణాచలంబు దరి సరస్సులనుద్రవ్వించి యగ్రహారములను ద్విజులకొసంగెను. దిగుడు బావులు త్రవ్వించెను. తన పరివారమైన సుందరులను స్వామి సేవార్థమొసంగెను.

అంతట లోపాముద్రాసహాయుండై యే తెంచిన యగస్త్యునిచే నభినందింపబడి దినదినము నవతీర్థమను సరస్సుపం దానమాడి పాప నాశన ప్రవాళేశ్వరులసేవించి మహిషాసురమర్దినిం దుర్గ నుపాసించి జ్యోతిర్లింగమునకు నభిషేకాదులు నర్చనలు సలిపి పంచాక్షరి జపిం చుచు గిరిప్రదక్షిణముసేయుచు గార్తికపూర్ణిమం దీపోత్సవము గావిం చుచు సుగంధ సార కల్హార కరూర్వార జలపూరంబున సహస్ర స్వర్ణ

కుంభాభిషేకము లొనరించుచు బ్రతిపక్ష మాసోత్సవములు నిర్వర్తించుచు రథోత్సవముం గావించుచు మూడుయోజనములదూరము చుట్టును వలగొనుచు నరుణాంబాసనాథ! అరుణాచలనాథ యని సంభోధించుచు ఘంచామృతాదుల నాసేకించుచు కస్తూరీఘనసార శీతల చందన గంధ లేపమ్ములలందుచు నభినవకల్హారముల హారములు గైసేయుచు గుణ మూర్తిగ నరుణగిరిమూర్తిని వర్షత్రయ మ్మర్చించిన నాభూవరు వరి వస్యకు వశంబై యరుణగిరిజ్యోతి ప్రత్యక్షంబయ్యె. నీహారి శిఖరికి సరియగు వృషభమెక్కి యర్ధాంగమైన శుద్ధాంతముం గాఢాలింగమున నలరించుచు వశిష్ఠాదిబ్రహ్మర్షులు నారాదాదిసురర్షులు నికుంభ కుంభ ప్రముఖంబులగు గణమ్ములు దననుసేవింప కరుణాసింధు కల్లోలంబులు కమలానివాసములునగు కటాక్షమ్ముల జగమ్ముల కలుషమ్ములు వారించుచు దయసేసిన శశిఖండశేఖరుండగని సాష్టాంగ ప్రణతుండై ప్రాలి హర్షమ్మునం దేలి వజ్రాంగదమహీపతి నిజదశన కాంతి చంద్రికల చంద్రచూడు దివ్యచరణమ్ములం బ్రక్షాళించి నీరాజించువాడునుంబోలెనై పెక్కువిధముల వినుతించె.

దేవేశ! మోహమున నే నేమేమి నేరమ్ములొనరించితి నవి క్షమించి నన్నేలుకొన ప్రార్థించెద నని దీనుండై వాలిన వానింగని యకారణ కరుణావరుణాలయుండగు నరుణాచల నిలయుం డిట్లనియె. భద్రంబగుగాక! నీకు భయంబువలదు. నా కెనిమిదిమూర్తులు గలవు. అవి జీవులకారాధనీయంబులుగ గల్పింతములయ్యె. పురం దరుండవై మున్ను నీవు గర్వమున నైలాసగిరి నన్నవమానించి నాచే స్తంభింపంబడితివి. క్షణములో గర్వమ్ముడిగి సిగ్గువడి సక లైశ్వర్య నిదానమ్మగు శివజ్ఞానమ్ము నర్థించితివి. మిగుల ముగ్ధుండ వగు నీవు సుశిక్షితుండవైతివి. నాకుంగూర్చుభక్తుండ వైతివి. నేనును నీయెడ నెంతయు నానందించితి. వినుము! చరాచరం బిదియెల్ల నా మూర్తియ. నేను భూతాదిసకలతత్త్వమ్మునై తత్త్వాతీతుండను నయ్యెద. నాకంచె నొకటిలేదు. అపర్యంత చిదానంద సింధువున గొన్ని కెరటంబులు బ్రహ్మేంద్రోపేంద్రాదులని విజ్ఞులందురు. వానిం

లక్ష్మీకమాశ్రద్ధా ప్రజ్ఞాస్వాహాస్వధాదులగు శక్తులసంఖ్యయు మహా శక్తినగు నాదు విసృష్టశక్తులే. ఈ గౌరీనామక జగత్ప్రసవిత్రి జగమెల్ల నిండియున్నది. ఈ శక్తితోగూడి సృష్టిస్థితిలయరూపమైన యీ జగచ్చిత్రంబును నా యిచ్ఛం దిలకించుచుండెద. నామహిమచే మోహమ్మువాసి విమర్శింపుము. తిరిగి యింద్రుండవై భోగములు భుక్తమ్ములలో నదించికొని నాతోడియైక్యమ్మునిక్కమ్ముగ బడసెదవు. అని దేవదేవుం డంతర్హితుండయ్యె.

వజ్రాంగదుండును గృతియై శోణేశుం బూజించి సర్వభోగములనుభవించెను. గౌతమమునీంద్ర! నీ కీశివభక్తవిజృంభణమ్మును, శోణగిరి ప్రదక్షిణ ఫలంబునుం బలికితి. వేయేల? ఈస్వామి ప్రదక్షిణ మాశ్వమేధఫలమ్మునకంటె నెక్కువయది. విష్ణువాత్మ ముఖ పర్వంబుల విశేషఫలదంబు. అరుణేశ్వరముకంటె క్షేత్రంబు లేదు. అరుణేశ్వరునికంటె దేవుండులేడు. ప్రదక్షిణంబుకంటె దపం బులేదు. అని యిట్లు నందికేశ్వరుం డానతీయ మృకండు తనయుండు హర్ష బాష్పనయనుండై త్రిణయవభక్తిసుధాంబుధిం జల్లులాడెను.

ఇది స్కాందాన మహేశఖండమున స్వామీ! వ్యాసదేవోదిత మిద్ది శోణాచలనాథ మంత్రమహిమ మిశాన దివ్యాగమా స్పద నానారసవత్కథా మధురభాషా సార సర్వస్వ మి య్యది తెన్నించితి నిందుశేఖర! త్వదీయమ్మందు కో మిశ్వరా! పదము పదమ్మున నిగమ భావమె శైవమె వైష్ణవమ్మె సం పదయె యఖండభక్తివరిపస్యయె ధర్మరహస్యమో రసా స్పద మొక వ్యంగ్యకావ్య విభవంబు నిజస్ఫురణంబొ సత్త్వసం పదయె యపూర్వ వాఙ్మయవిపాకము పాకము సెంది నైష్కృతక.

అది వ్యాసోక్తి గభీరమైన యొక క్షీరాంభోధి, యం దీతనే
ర్పెదు నా బుద్ధికిఁ, బట్టునుఁ విడుపుగా విశ్వేశ ! నీయాత న
య్యది మున్గున్ మతి తేలుఁ, దప్పిదము నొప్పాదాన, నాత్మైక్య సం
పద నాద్వంద్వము దూరముఁ జలిపి దేవా! పార మందింపుమా!

కామాక్షీమధురాధరస్మితసుధాక్త స్వీయరుద్రాక్షమా
లా మూళి స్థగితేందుఖండరుచి హేలాఖేలనో న్మీలితో
ద్దామధ్వాంత గుహాగుహాశయ ! నిజధ్యానోదితైకామ్ర నా
థామంద ద్యుతిపుంజ పింజరిత స్వీయస్వాంత శాంతాకృతీ !

దయగొను మంగళమ్మిడె సదాశివ ! దాసుఁడ సర్వమంగళా
ప్రియసఖ ! బాదరాయణ కవిత్వరసప్రియ ! భక్తి భావనా
శ్రయ! కృతదీక్షితాభ్యుదయ! సర్వదయామయ ! ఆగమోక్తి సం
చయనిగమాంతనిశ్చయ ! నిజశ్రుతిమంగళ మంగళాలయా ?

ఇది ఆంధ్రస్కాంద మహాపురాణమున
మాహేశ్వర ఖండములో
అరుణాచల మాహాత్మ్యము - ఉత్తరార్ధము.
మహేశ్వరఖండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ